ANDHRA MAHA BHARATAMU

294.5923
TEV

ن

N.O.A.M.
AOUA105B109

శ్రీహయగ్రీవాయ నమః.

ఆనందముద్రాక్షరశాలాగ్రంథరత్నమాల.



శ్రీమదాంధ్ర మహాభారతము.

ప్రథమసంపుటము.

తం- తేవప్పెరుమాళ్లయ్య

గారిచే

బరిశోధితము.

రెండవకూర్పు.

మద్రాస్

శ్రీమదానందముద్రణాలయంబున ముద్రితము.

వారు వేంకటకృష్ణమసెట్టి అండ్ సన్సుచే

ప్రకటితము.

1907

(COPYRIGHT REGISTERED.)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No. 10124

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10124

294.5923
TEV

పం క్తి			తప్పం.	ఒప్ప.
		24	లూడ లయి	లు పొడ వయి
		6	నై జలోక	నిజనియోగ
		3	యాగ్ని సాక్షీకంబున	యగ్ని సాక్షీకంబున
)		19	యయ్యే|ననియె	యియ్యే|యనియె
7		9	నుండం గలదే	నుండఁగ లావే
53		29	బుత్రదానంబు	బుత్రాధానంబు
66		18	ఎల్లలోకంబులుఁ గమించి	ఎల్లలోకంబులు గమించి
			డనుభవింపక	డనుభవించితి
			నఁట	నటె
			త్రపట్టంబు	నేత్రపట్టంబునం దన నేత్రంబులు
			మునడు నడుంకుచు	నడనడ నడుంగుచు
			..ననినఁగొంతి	నీకోరిన...ననిన గొంతి
			త్రంబు	యిమ్మంత్రంబు
			నం గొంతి	ననిన గొంతి
			కించి	బెరిగించి
			పతులకు	మహీప్రజలకు
			చఱంగ జంపు	గ్రంచఱంగఁ జంపు
			ల...నిలువుండ యివి	వీరల...నీ వుండు మివి
			ంచు టరుదె	రక్షించు టుఱదె
			దీక్షితమానసుండై	మందీకృతమానమానసుండై
1		8	వా రనుటేమి	వా రగుటేమి
*129	194	30	పద్వృత్త...వాదింగా	తద్వృత్త...వాదుల్ గా
132	214	6	కాంచనపిండిఁ గొనంగ లేక యొం	కాంచనపీఠఁ గొనంగ నేర కొం
*133	224	8	బెనఁగెఁగదా యనుచు	బెనఁగెం దా ననుచు
*134	238	19, 20	దేసుబాణంబు లొక్కయమ్మేసిన ట్లక్కజంబుగా	దేడుబాణంబు లొక్కటఁ దొడిగి యక్కజంబుగా
138	4	24	విలంబితకదంక	విలంబితకదంబక
*140	15	7	వాదిత్రశబ్దంబు	వాదిత్రజనశబ్దంబు
*144	63	17	ప్రభాతసమయంబున నా	ప్రభాతసమయంబ యూ
150	127	25	మింత వాసిన	మింతఁ బాసిన
152	138	15	ముక్త జని	ముక్త సని
155	158	5	దనువుచు	దనుపుచు
160	211	23	తోతెంచు	తోఁతెంచు
163	233	29	యమునివరు	యమ్మునివరు[దగు సెయిట్టు లనిశోకింపన్.
*165	251	12	సంతా...సంతాపింపన్	సంతాపింపం గా	దని యెఱిఁగియుఁ
169	293	21,22	యంతకారంబున	యంతకాకారంబున

* 'అఁట'కు మాఱుగా 'అటె' 'అట్టె'యనియె నన్నయభట్టారకుఁడు ప్రయోగించినట్లు వ్రాత కులం గానిపించుచున్నది. కాన 'అఁట' యనుచోనెల్ల 'అటె' యని దిద్దుకొనుచున్నది.

పుట	పద్యము లేక గద్యము	పంక్తి	తప్పు.	ఒప్పు.
*176	38	22,23	యివ్వనంబును నంగారపర్ణంబు	యివ్వనంబును గంగాతీ
,,	41	32	పరమమూర్తి	పరమమూర్తిం
177	47	19	గురుకులేశ్వరుండు శరణ	గురుకులేశ్వరుం డశరణ
* ,,	48	20	నాశ్వాసించి విడిచిన	నాశ్వాసించి మందలవిడి
178	50	3	* జెటి నూతేసి	జెలు నూలు నేసి
,,	51	8,9	నయ్యె వజ్రం బన వాహంబులందు జవం బు వజ్ర। మయ్యె నట్టిజవంబున నభి మతంబు । లగుచు నున్నహాయంబు లెయ్యవని	నయ్యె వజ్రంబున వాహంబు నయ్యె । నట్టిజవమున గుచు నున్న యెయ్యవని
*180	73	6	నొప్ప లొల్కు	నొప్పకెంపు
*181	84	10	సమ్మతి	సన్మతి
192	176	24	మలంగక ప్రస్తానిపాట	మలువక మన్న
193	182	19	యురలనేసిన	యురులనే
*210	35	15	శోషింతు	శోభింతు
*212	49	2	బురోచనుండు దగ్ధం డయిన	బురోచనదిగ్ధ
,,	56	27	రవినిభ తెజుండై	రవినిభ తేజు
*213	64	22	రాజవిద్యావినోదంబుల	రాజ్యవిద్యా
*214	70	6	వరుణుని	వరుణేంద్రు
,,	75	26	గీడ్పతించి	గీడ్పరించి
215	85	31	ధర్మంబయి	ధర్మ్యంబ
218	115	31	వెలయగ	వెలయంగ
*220	134	29	భగవత్తీర్థగమనవ్రతనిమిత్తంబు	భవత్తీర్థాగమననిమిత్తంబును వ్రతంబును
*225	176	19	నొప్పితోడ	నొప్పం దోడ
231	233	20	యథార్హప్రదేశంబుల	యథారుచి ప్రదేశంబుగ
234	262	32	వాసవ	వానన
*245	36	5	నియోగ్యుల	నియోగ్యత
248	74	24	శరదంబు	శరదంబుదంబు
272	290	9,10	బ్రహ్మణ్యులుగా...సదస్యులుగా	సుబ్రహ్మణ్యుండునుంగా నారదాదిబ్రహ్మర్షులుసదస్యులుగా భీష్మాదిరాజర్షులు సహాయులుగా.
281	83	19	నిర్వహింప [వడయుదురు	నిర్వహింప [వడయుదురు
288	151	18,19	సుహృద్ధ్యాతంబున దేవసాయుజ్యంబు	సుహృద్ధ్యాతంబున దేవితలు ధర్మంబు
*289	162	22	మణిప్రకరావబద్ధ	మణిప్రకారానుబద్ధ
300	269	23	బురుషున	పురుషున
*301	277	15,16	రాజ్యంబున.....బూజించెం	రాజ్యంబును...బూనించెం

* 'చెటి'కి 'చెలు' అనియు 'ఏసి'కి 'నేసి'యనియు నన్నయప్రయోగములు చూపట్టుచున్నవి చూడు. సభా. ప్ర. ఆశ్వా. 14-వ పద్యము.

తం – తేవప్పెరుమాళ్లయ్య.

విజ్ఞాపన.

ఆంధ్రభాషయందు మనకుఁ దొలుదొలుత లభించిన గ్రంథములలో నీయాంధ్ర భారత మొకటి. అందును నన్నయభట్టారకుఁడు రచించినభాగ మన్నింటికిని బూర్వ మైనది. ఇది యిట్లతిపూర్వగ్రంథ మగుటచేతను, నిందలికవిత్వాదు లెంతయుఁ బ్రౌఢము లగుటచేతను, భాషావిషయమున దీనిప్రామాణ్యమును బరామర్శించుట కుఁ దగినమహాగ్రంథములుదీనికిఁ బూర్వములు గాని సమకాలీనములు గాని కానుపింపమిచేతను, నిదియ యాంధ్రభాషకుం గలలక్ష్యలక్షణస్వరూపమునకు నిరూపక మైననిబంధముగా నిఖిలపండితజనాంగీకృత మై యొప్పుచున్నది. ఇందలి ప్రయోగములు శబ్దలక్షణవిధులకంటెఁ బ్రామాణికము లన్నచో నింక దీనిప్రాశ స్త్యమును జెప్పనేల. ఇట్టిమహాగ్రంథమును నిర్దోషముగా ముద్రించుట యన్న మేధానిధు లైనయెట్టిపండితులకుఁగాని యెంతయుఁ గష్టమును నావంతయేనియుఁ గొంకును గలుగక పోవ దనుట నిర్వివాదము.

ఇట్టియీభారతము పెక్కేండ్లక్రిందటఁ బండితులు కొందఱిచే ముద్రిత మయ్యెను. అయినను లేఖకపాఠకులప్రమాదాదులవలనఁ గలుగుపాఠభేదము లక్షరవ్యత్యయములు గ్రంథపాతములు మొదలై నవానిచేఁ గలుగుబహుకష్టములను బట్టి మొట్టమొదటిముద్రణమునందుఁ దప్పులు వడుట సహజము. ఆతప్పులు గ్రంథవైపుల్యమును బట్టి పెక్కు లగుటయు నైజమే. ఇట్లు కలుగుతప్పులకుప్పలను తరువాతిముద్రణములందుఁ బండితులు గొంతకొంత తొలఁగించుచు వచ్చినయెడల గ్రంథ మింతకుఁ గడు శుద్ధమై యుండును. అయిన నిట్లు గాదయ్యె. ఏలనఁ, బండి తులు దమకు సందిగ్ధములుగాను మూలమునకు విరుద్ధములుగాను లేక న్యూనములు గాను నున్నట్టి పట్టులందుఁ దమకవనముతోఁ బాఠములను దోఁచినట్లు మార్చియుఁ గూర్చియు నున్నారు. కావున నీతప్పులు ప్రథమముద్రణమునందలికష్టబాహుళ్య మును బట్టియుఁ గ్రంథవైపుల్యమునుబట్టియుఁ బెక్కు లై యుండుటతోఁగూడఁ బండితులసొంతకవనమునుంబట్టి సవరింపరానంత చిక్కులు నైనవి. దీనిని వ్రాఁతప్రతు లను గొని మఱల శుద్ధముగా సవరణసేయఁ జాలినపండితు లందులకుఁ బూనుకుండుటచే తనో, పూనియు దానికి వలయునంతవ్యయప్రయాసముల కోపమిచేతనో, యోపియుఁ దగిన వ్రాఁతప్రతులు దొరకమిచేతనో, తరువాతి ముద్రణము లన్నియు మొదటిముద్ర ణము ననుసరించి గతానుగతికముగాఁ దప్పులకుప్ప లై నవి. ఇటీవల రెండొకముద్ర ణములు వ్రాఁతప్రతులతోడ్పాటుతోఁ దప్పులు లేకుండునట్లు చేయంబడిన వనుటేకాని

చాలవఱ కందును దప్పులు చూపట్టుచున్నవి. కనుక, నీగ్రంథమును మఱల వ్రాఁత ప్రతులతోఁ బోల్చి సవరించుట యావశ్యక మయ్యెను. గ్రంథమో యతివిపులము. మఱి వ్రాఁతప్రతులో దొరకుట యరిది. లక్ష్యలక్షణవిషయంబుల స్వయంప్రమాణ మై యున్నయిట్టిమహాగ్రంథము నొక్కదోషమేనియు లేకుండునట్లు దిద్దఁగూడుటయో తద్దయుఁ గష్టము. అయినను వ్రాఁతప్రతులఁ బెక్కింటినిగొని పరిశీలించి సొంతకవన ములఁ దీసివైచి కూడినంతవఱకు దీనిని గడుశుద్ధము సేయుతలంపుతో నీ పునర్ముద్ర ణము ప్రారంభింపఁబడినది.

ఇట్లుండ వ్రాఁతప్రతులు వలయునన్ని లభించినవికావు. లభించిన కొన్నిప్రతు లతోఁ బ్రాచ్యలిఖితగ్రంథభండారమునందలిప్రతులను దోడుచేసికొని దీనిని బరిశోధ నముసేయుతఱి నిందు లక్ష్యలక్షణవిశేషములు కొన్ని యపూర్వము లైనవి కానంబడిన వి గాని రెండొకయుదాహరణములచే విషయనిర్ణయము చేయ నయితిగామిం జేసి యి ప్పుడేవిశేషములను సిద్ధాంతములను బీఠికామూలమునఁ బ్రకటింపక గ్రంథము పూర్ణ ముగ ముద్రిత మైనపిదప వానిని ప్రకటింప నిశ్చయించినాఁడను. ఈసంపుటమును ముగించి యిట్లే తక్కిన సంపుటములును సంపూర్ణమగుటకు నీశ్వరానుగ్రహమును బండితజనసాహాయ్యమును బ్రార్థించుచున్నాఁడను.

ఈగ్రంథ మేడుసంపుటములుగా విభక్తము. ఇది మొదటిసంపుటము. తక్కినసంపుటములును దోడుతోడ వెలువడును.

తం. తే.

విషయసూచిక.

ఆదిపర్వము – ప్రథమాశ్వాసము.

అవతారిక. 1

భారతకథాప్రస్తావన. 4

పర్వానుక్రమణిక. 5

పర్వసంగ్రహము. 6

శమంతపంచకాక్షౌహిణీ సంఖ్యాకథనము. 14

ఉతంకుండు పౌష్యమహాదేవికుండలంబులం దేఁ బోవుట. 16

తక్షకుఁడు గుండలంబు లపహరించుట. 17

తక్షకుఁడు గుండలంబులం దెచ్చి యుతంకున కిచ్చుట. 18

చ్యవనునివలనఁ బులోముఁ డనురాక్షసుండు చచ్చుట. 21

ప్రమద్వర సర్పదష్టయై చచ్చి మరల బ్రదుకుట. 22

ఆదిపర్వము – ద్వితీయాశ్వాసము.

కద్రూవినతలు పుత్రులంగోరి పడయుట. 25

అనూరుఁడు వినతకు శాప మిచ్చుట. 26

దేవదానవులయుద్ధము. 27

కద్రూవినత లుచ్చైశ్శ్రవముం జూచుట. 28

కద్రూవినత లొండొరులు పందెములు సలుచుట. 29

వినతకు గరుడుండు జనియించుట. 29

గరుత్మంతుఁ డమృతంబు దెచ్చుటకుఁ దల్లియనుమతిఁ గొనుట. 31

గరుత్మంతుండు గజకచ్ఛపంబులంగొని కశ్యపునొద్దకుఁ బోవుట. 33

గరుడుఁ డమృతరక్షకులతో యుద్ధము సేయుట. 35

ఇంద్రుఁడు గరుడునిప్రభావంబునకు మెచ్చి స్నేహించుట. 36

బ్రహ్మాయనుజ్ఞవలన శేషుఁడు భూభారంబు దాల్చుట. 38

వాసుకి తల్లిశాపంబునకు వగచుట. 38

జరత్కారునిచరిత్రము. 39

జరత్కారుండు వివాహము చేసికొనఁ బూనుట. 40

జనమేజయునకుఁ బరీక్షిత్తుశాపకారణంబు మంత్రులు చెప్పుట. 42

కశ్యపునకుఁ దక్షకుఁడు గోరినధనం బిచ్చి మరల్చుట. 44

తక్షకవిపాగ్ని చేఁ బరీక్షితుండు హర్మ్యంబుతోడ దగ్ధుఁ డగుట. 45

జనమేజయమహారాజు సర్పయాగము సేయుట. 46

ఆస్తికుఁడు సర్పయాగము నివారించుట. 48

ఆదిపర్వము - తృతీయాశ్వాసము.

వ్యాసుఁడు జనమేజయునకు భారతకథం దెలుప వైశంపాయను నియోగించుట. ... 51
భారతమహిమము. 52
పాండవధార్తరాష్ట్రులభేదకారణసంగ్రహము. 52
ఉపరిచరవసుమహారాజువృత్తాంతము. 54
మత్స్యగంధివృత్తాంతము. 56
శ్రీవేదవ్యాసమునీంద్రునియవతారము. 57
భీష్మాదివీరులు దేవదానవాదులయంశంబులవలనఁ బుట్టుట. 57
దేవదానవప్రముఖులయుత్పత్తిక్రమము. 58
దేవదానవాద్యంశములచే భూమియందుఁ బుట్టినవారిక్రమము. 61
కారవవంశవివరణము. 63
యయాతిమహారాజుచరిత్రము. 64
కచుండు దానవహతుం డై మృతసంజీవనిచే బ్రదుకుట. 66
దేవయానియుఁ గచుండు నొకరినొకరు శపియించుట. 67
యయాతి నూతంబడిన దేవయాని నుద్ధరించుట. 68
శర్మిష్ఠ దాసి యై దేవయానిం గొలుచుట. 70
యయాతిమహారాజు దేవయానిని వివాహం బగుట. 70
యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానంబు సేయుట. 72
శుక్రుఁడు యయాతికి శాపం బిచ్చుట. 74
యయాతి యదుప్రముఖులకు శాపం బిచ్చుట. 74
యయాతి పూరునకు బోధించిననీతులు. 76
ఇంద్రుండు యయాతిని స్వర్గలోకభ్రష్టునిఁ జేయుట. 76

ఆదిపర్వము - చతుర్థాశ్వాసము.

పూరునివంశక్రమము. 79
దుష్యంతమహారాజుచరిత్రము. 80
శకుంతల దుష్యంతునకుఁ దనజన్మక్రమం బెఱిఁగించుట. 82
దుష్యంతుఁడు శకుంతలను వివాహంబు సేసికొనఁ గోరుట. 84
కణ్వమహాముని శకుంతలను దుష్యంతుపాలికిఁ బంపుట. 86
గంగావసువులసంభాషణము. 92
గంగాశంతనులసమయము. 94
గంగ భీష్మునిం దెచ్చి శంతనున కిచ్చుట. 96
భీష్ముఁడు బ్రహ్మచర్యవ్రతంబుఁ బూనుట. 98
సాల్వుఁడు భీష్మునితో యుద్ధంబు సేయుట. 100
దీర్ఘతమునివృత్తాంతము. 102

వేదవ్యాసముని సత్యవతియొద్దకు వచ్చుట. 104
ధృతరాష్ట్రపాండురాజులజననము. 106

ఆదిపర్వము – పంచమాశ్వాసము.

ధృతరాష్ట్రపాండుకుమారులు పెరుగుట. 109
ధృతరాష్ట్రుఁడు గాంధారిని వివాహంబు నేసికొనుట. 110
కుంతిచరిత్రము. 111
కర్ణుఁడు జనియించి సూతగృహము చేరుట. 112
పాండురాజు వివాహమై దిగ్విజయము సేయుట. 112
పాండురాజుసత్కృత్యములు. 113
వేఁటకుఁ బోయినపాండురాజునకు శాపంబు గలుగుట. 114
పాండురాజు శతశృంగంబునందుఁ దపోవృత్తి నుండుట. 116
వ్యుషితాశ్వుం డనురాజువృత్తాంతము. 118
కుంతీదేవియందు ధర్మరాజుజననము. 120
దుర్యోధనాదులజననము. 121
ఇంద్రప్రసాదంబునఁ గుంతి కర్జునుఁ డుదయించుట. 122
మాద్రికి నకులసహదేవు లుద్భవించుట. 123
వసంతవర్ణనము. 124
పాండురాజుమరణము. 124
పాండవులు హస్తిపురంబు సేరుట. 125
దుర్యోధనుఁడు భీమునిఁ జంపింపఁ దివురుట. 128
కృపాచార్యులజన్మవృత్తాంతము. 129
ద్రోణాచార్యులజన్మవృత్తాంతము. 130
ద్రోణుఁడు హస్తిపురంబునకు వచ్చుట. 131
ఏకలవ్యుఁడు ద్రోణునారాధించి విలువిద్య గఱచుట. 134
ద్రోణుఁ డస్త్రవిద్యం దనశిష్యులఁ బరీక్షించుట. 135

ఆదిపర్వము – షష్ఠాశ్వాసము.

కుమారాస్త్రవిద్యాసందర్శనకథాప్రారంభము. 138
భీమదుర్యోధనులు తమగదాకౌశలంబు చూపుట. 139
అర్జునుండు దనయస్త్రవిద్యాకౌశలంబు సూపుట. 140
కర్ణార్జునులద్వంద్వయుద్ధము. 142
కౌరవపాండవులు గురుదక్షిణార్థంబు ద్రుపదుం బట్టఁ జనుట. 144
అర్జునుఁడు ద్రుపదుం బట్టి కట్టి తెచ్చుట. 146
కణికుఁడు దుర్యోధనునకు రాజనీతిఁ జెప్పుట. ... ...
దుర్యోధనుఁడు తండ్రితోఁ దనమనోదుఃఖంబు దెల్పుట. ... ..

ధృతరాష్ట్రుండు పాండవులను వారణావతనగరంబునకుం బోవ నియమించుట. ... 151
పాండవులు జననీసహితంబుగా వారణావతంబుఁ జేరుట. 153
లాక్షాగృహదహనము. 154
పాండవులు లక్ష్యంయింటఁ జచ్చి రని ధృతరాష్ట్రుండు వగచుట. 156
భీముఁడు నిద్రితు లైనజననీసోదరులం జూచి చింతిల్లుట. 157
హిడింబ భీమసేనునిం జూచి మోహించుట. 158
భీమసేనహిడింబాసురులయుద్ధము. 159
పాండవులకు వ్యాసుఁడు హితోపదేశంబు సేయుట. 162
హిడింబయందు ఘటోత్కచుండు పుట్టుట. 163
భీమసేనుఁడు బకాసురుం జంపుట. 169

ఆదిపర్వము – సప్తమాశ్వాసము.

ధృష్టద్యుమ్నద్రౌపదులయుత్పత్తివృత్తాంతము. 172
ద్రౌపదీవివాహప్రయత్నము. 174
పాండవులు ద్రుపదపురంబున కరుగుచు వ్యాసమహర్షిం గనుట. 175
అర్జునుఁ డంగారపర్ణుని జయించుట. 176
తపతీసంవరణోపాఖ్యానము. 179
సంవరణుండు తపతిం జూచి మోహించుట. 179
అంగారపర్ణుఁ డర్జునునకు వసిష్ఠుమహిమ సెప్పుట. 182
శక్తిమహాముని కల్మాషపాదుని శపియించుట. 184
వసిష్ఠువలనఁ గల్మాషపాదుండు శాపవిముక్తిఁ జెందుట. 186
పితృదేవత లౌర్వుని శాంతచిత్తునిఁ జేయుట. 188
పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరియించుట. 189
అర్జునుఁడు మత్స్యయంత్రంబుఁ దెగనేయుట. 192
అర్జునుఁడు కర్ణునితో యుద్ధంబు సేసి జయించుట. 194
అర్జునుఁడు ద్రౌపదిం దెచ్చి తల్లికి నివేదించుట. 196
పాండవులు ద్రుపదమహారాజుగృహంబునకుఁ బోవుట. 198
వ్యాసమహాముని ద్రుపదునియొద్దకు వచ్చుట. 200
ద్రుపదునకు వేదవ్యాసుండు పంచేంద్రోపాఖ్యానంబు సెప్పుట. 201
ద్రౌపదీవివాహమహోత్సవము. 204

ఆదిపర్వము – అష్టమాశ్వాసము.

పాండవులు ద్రుపదరాజుపురంబున సుఖం బుండుట. 206
దుర్యోధనుఁడు తండ్రితో నాలోచించుట. 207
భీష్మద్రోణులు దుర్యోధనునకు బుద్ధి సెప్పుట. 209
[illegible]లు హస్తినపురంబునకు వచ్చుట. 213
[illegible]ద్రప్రస్థపట్టణమును నిర్మించుట. 213

సుందోపసుందోపాఖ్యానము. 216
సుందోపసుందు లొండొరులతోఁ బోరి చచ్చుట. 218
అర్జునుఁడు దీర్థయాత్రకుం జనుట. 219
అర్జునుఁడు చిత్రాంగదను వివాహం బగుట. 222
అర్జునుఁడు ద్వారకానగరంబునకుఁ జనుట. 224
అర్జునుఁడు యతిరూపంబున సుభద్రకడ నుండుట. 226
అర్జునుఁడు సుభద్రను వివాహం బగుట. 227
అర్జునుఁడు సుభద్రాసహితుం డై యింద్రప్రస్థపురంబునకుఁ జనుట. ... 229
శ్వేతకి యనురాజర్షి వృత్తాంతము. 232
అగ్నిదేవుండు కృష్ణార్జునులకుఁ జక్రకార్ముకాదు లొసంగుట. 233
కృష్ణార్జును లగ్నిహోత్రునిచే ఖాండవంబు దహింపఁ జేయుట. 234
ఇంద్రుండు గృష్ణార్జునులతోఁ బోరుట. 236
మందపాలోపాఖ్యానము. 237
ఇంద్రుం డర్జునునకు నాగ్నేయవారుణవాయవ్యాదిదివ్యబాణంబు లిచ్చుట. ... 239

సభాపర్వము – ప్రథమాశ్వాసము.

మయుం డొకసభను నిర్మించి ధర్మజున కిచ్చుట. 241
నారదుండు పాండవులయొద్దకు వచ్చుట. 243
నారదుండు ధర్మరాజును రాజనీతివిషయములం గొన్నిటి నడుగుట. 244
ఇంద్రసభావర్ణనము, యమసభావర్ణనము. 247
వరుణకుబేరసభావర్ణనము. 248
బ్రహ్మసభావర్ణనము. 249
హరిశ్చంద్రుమాహాత్మ్యము. 249
ధర్మరాజు రాజసూయయజ్ఞంబు సేయ నాలోచించుట. 251
కృష్ణుఁ డింద్రప్రస్థపురంబునకు వచ్చుట. 251
భీమసేనార్జునులు ధర్మరాజున కుత్సాహంబు గల్గించుట. 254
జరాసంధునియొద్దకుఁ జండకౌశికుండు వచ్చుట. 257
కృష్ణభీమపార్థులు జరాసంధుఁ జంపఁ బోవుట. 258
జరాసంధుఁడు కృష్ణభీమసేనార్జునుల కెదురువచ్చుట. 259
భీమసేనజరాసంధులమల్లయుద్ధము. 261
అర్జునుం డుత్తరదిగ్విజయంబు సేయుట. 264
భీమసేనుండు పూర్వదిగ్విజయంబు సేయుట. 265
నహదేవుండు దక్షిణదిగ్విజయంబు సేయుట. 266
నకులుఁడు పశ్చిమదిగ్విజయంబు సేయుట. 68

రాజసూయము సేయు మని ధర్మజున కతనియాప్తులు సెప్పుట. 269
ధర్మరాజు రాజసూయంబు సేయ నారంభించుట. 270

సభాపర్వము – ద్వితీయాశ్వాసము.

ధర్మజుండు కృష్ణున కర్ఘ్యం బిచ్చుట. 273
శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట. 274
భీష్మునకు భీష్ముండు శిశుపాలునివృత్తాంతంబు సెప్పుట. 278
చక్రాయుధముచే శిశుపాలుండు చచ్చుట. 280
పాండవసభామహిమకు దుర్యోధనుఁడు లజ్జితుం డగుట. 281
దుర్యోధనునిదురాలోచనము. 282
విదురుఁడు ధృతరాష్ట్రునితో జూద మాడఁ దగ దని చెప్పుట. 286
విదురుఁడు ధర్మరాజుం దోడ్కొని వచ్చుట. 288
ధర్మరాజు శకునితో జూదం బాడుట. 290
ప్రాతికామి ద్రౌపదిని సభకుఁ దోడ్కొని వచ్చుట. 293
దుశ్శాసనుండు ద్రౌపది గట్టినపుట్టం బొలుచుట. 296
ధృతరాష్ట్రుండు ద్రౌపది గోరినవరంబు లిచ్చుట. 299
ధర్మరాజు శకునితో రెండవమాఱు జూదం బాడుట. 301
విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ బాండవు లడవికిఁ బోయినరీతి చెప్పుట. ... 304

ఈ. మూఁపున వామకుండలము మోచి నొకించుక మోమ్ము నందముం
జూపెడునోరచూపు బొగసుంబోమ నొక్కట నిక్కఁగన్పడం
గోపులు బొక్కఁగల్పకముకింద దిగ్భంగిగ నిల్చి యంగుళీ
వ్యాపితవంశపూర్తి యయి వర్తిలు మోహనమూర్తిఁ గొల్చెదన్.

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - ప్రథమాశ్వాసము.

మంగళశ్లోకము.

వాణీగిరిజా శ్చిరాయ దధతో వక్త్రోముఖాజ్జేషు యే
లోకానాం స్థితి మాపహా న్తవ్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్
తే వేదత్రయమూర్తయ స్త్రిపురుషా స్సమ్యూజితా వస్సురై
ర్భూయాసుఃి పురుషోత్తమామ్బుజభవశ్రీకన్ధరా శ్శ్రేయసే. 1

అవతారిక.

వ. అని సకలభువనరక్షణప్రభువులై యాచ్య లైనహరిహరహిరణ్యగర్భపద్మోమా
వాణీపతుల స్తుతియించి తత్ప్రసాదసమాసాదితనిత్యప్రవర్ధమానమహామహీ
రాజ్యవిభవుండును నిజభుజవిక్రమవిజితారాతిరాజనివహుండును నఖిలజగజ్జేగీయ
మానసానాగుణరత్నరత్నాకరుండును నై పరఁగుచున్న రాజరాజనరేంద్రుండు.2

ఉ. రాజకులైకభూషణుఁడు రాజమనోహరుఁ డన్యరాజతే
జోజయశాలిశౌర్యుఁడు విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ డపరాజితభూరిభుజాకృపాణధా
రాజలశాంతశాత్రవపరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్. 3

క. విమలాదిత్యతనూజుఁడు, విమలవిచారుఁడు గుమారకవిద్యాధరుఁ డు
త్తమచాళుక్యుఁడు వివిధా, గమవిహితశ్రముఁడు తుహినగిరిఁ డురుకాంతిన్. 4

చ. ఘనదురితానుబంధకలికాలజదోషతుషారసంహతిం
దనయుదయప్రభావమున దవ్వుగఁ జోపి జగజ్జనానురం
జన మగురాజ్యసంతతవసంతనితాంతవిభూతి నెంతయుం
దనరుఁ జళుక్యమన్మథుఁడు ధర్మదయార్ద్రనిబద్ధబుద్ధి యై. 5

ఉ. ఆశ్రితపోషణంబున నసీనంతవిలాసమునఁ మనీషివి
ద్వాశ్రమతత్త్వవిత్త్వమున దానగుణాభిరతిఁ సమస్తన

ర్ణాశ్రమధర్మరక్షణమహామహిమ మహి నొప్ప సర్వలో
కాశ్రయుఁ డాదిరాజనిభుఁ డత్యకలంకచరిత్రసంపదన్. 6

సీ. నిజమహీమండలప్రజఁ బ్రీతిఁ బెంచుచుఁ, బరమండలంబులధరణిపతుల
నదిమి కప్పంబుల ముదముతోఁ గొనుచును, బలిమి నీయనిభూమివలయపతుల
నుక్కడఁగించుచు దిక్కులఁ దనయాజ్ఞ, వెలిఁగించుచును విప్రకులము నెల్లఁ
బ్రోచుచు శర ణన్నఁ గాచుచు భీతుల, నగ్రజన్ములకు ననుగ్రహమునఁ
ఆ. జారుతరమహాగ్రహారంబు లిచ్చుచు, దేవభోగముల మహావిభూతిఁ
దనరఁ జేయు చిట్లు మనుమార్గుఁ డగువిష్ణు, వర్ధనుండు వంశవర్ధనుండు. 7

వ. అఖిలజలధివేలావలయవలయితవసుమతీవనితావిభూషణం బై నవేఁగీదేశంబునకు నాయకరత్నంబునుం బోనిరాజమహేంద్రపురంబునందు మహేంద్రమహిమతోఁ బరమానందంబున ననవరతమహామహీరాజ్యసుఖంబు లనుభవించుచు సకల భువనలక్ష్మీవిలాసనివాసం బయినరమ్యహర్మ్యతలంబున మంత్రిపురోహితసేనా పతిదండనాయకదౌవారికమహాప్రధానానంతసామంతవిలాసినీపరివృతుం డయి యపారశబ్దశాస్త్రపారగు లైనవైయాకరణులును భారతరామాయణాద్యనేక పురాణప్రవీణు లైనపౌరాణికులును మృదుమధురరసభావభాసురనవార్థవచన రచనావిశారదు లయినమహాకవులును వివిధతర్కవిగాహితసమస్తశాస్త్రసాగర గరీయఃప్రతిభ లైనతార్కికులును నాదిగాఁ గలుగువిద్వజ్జనంబులు పరివేష్టించి కొలువ విద్యావిలాసగోష్ఠి సుఖోపవిష్టుం డయి యిష్టకథావినోదంబుల నుండి యొక్కనాఁడు. 8

సీ. తనకులబ్రాహ్మణు ననురక్తు నవిరళ, జపహోమతత్పరు విపులశబ్ద
శాసను సంహితాభ్యాను బ్రహ్మాండాది, నానాపురాణవిజ్ఞాననిరతుఁ
బాత్రు నాపస్తంబసూత్రు ముద్గలగోత్ర, జాతు సద్వినుతావదాతచరితు
లోకజ్ఞు నుభయభాషాకావ్యరచనాభి, శోభితు సత్ప్రతిభాభియోగ్యు
ఆ. నిత్యసత్యవచను మత్యమరాధిపా, చార్యు సుజను నన్నపార్యుఁ జూచి
పరమధర్మవిదుఁడు వరచళుక్యాన్వయా, భరణుఁ డిట్టు లనియెఁ గరుణతోడ.

చ. విమలమతిం బురాణములు వింటి ననేకము లర్థధర్మశా
స్త్రములతెఱం గెఱింగితి నుదాత్తరసాన్వితకావ్యనాటక
క్రమములు పెక్కు సూచితి జగత్పరిపూజ్యము లైనయీశ్వరా
గమములయందు నిల్పితిఁ బ్రకాశముగా హృదయంబు భక్తితోన్. 10

వ. అయినను నాకు ననవరతంబును శ్రీమహాభారతంబునందలియభిప్రాయంబు వినఁ
నభిలాష పెద్ద యై యుండు. 11

ఇవి యేనుఁ సతతంబు నాయెడఁ గరంబిష్టంబు లై యుండుఁ బా
భూదేవకులాభితర్పణమహీయఃప్రీతియుఁ భారత

శ్రవణాస క్తియుఁ బార్వతీపతిపదాంభోజధ్యానపూజామహో
త్సవము సంతతదానశీలతయు శాశ్వతాస్తిసాంగత్యమున్. 12

న. మఱి యదియునుం గాక. 13

చ. హిమకరుఁ దొట్టి పూరుభరతేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పినయస్మదీయవం
శమునఁ బ్రసిద్ధు లై విమలసద్గుణశోభితు లైనపాండవో
త్తములచరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట మెంతయున్. 14

చ. అమలసువర్ణశృంగఖుర యై కపిలం బగుగోశతంబు ను
త్తమబహువేదవిప్రులకు దానము సేసినఁ దత్ఫలంబు త
థ్యము సమకూరు భారతకథాశ్రవణాభిరతి మదీయచి
త్తము ననిశంబు భారతకథాశ్రవణప్రవణంబు గావునన్. 15

క. జననుతకృష్ణద్వైపా, యనమునివృషభాభిహితమహాభారతబ
ద్ధనిరూపితార్థ మేర్పడఁ, దెనుఁగున రచియింపు మధికధీయుక్తిమెయిన్. 16

క. బహుభాషల బహువిధముల, బహుజనములవలన వినుచు భారతబద్ధ
స్పృహ లగువారికి నెప్పుడు, బహుయాగంబులఫలంబు పరమార్థ మగున్.

వ. అని యానతిచ్చిన విని యక్కవివరుం డి ట్లనియె. 18

చ. అమలినతారకాసముదయంబుల నెన్నను సర్వవేదశా
స్త్రములయ శేషపారము ముదంబునఁ బొందను బుద్ధిబాహువి
క్రమమున దుర్గమార్థజలగౌరవభారతభారతీసము
ద్రముఁ దఱియంగ నీఁదను విధాత్రున కైనను నేరఁ బోలునే. 19

వ. అయినను దేవా నీయనుమతంబున విద్వజ్జనంబులయనుగ్రహంబునంజేసి నానేర్చు
విధంబున నిక్కావ్యంబు రచియించెద నని. 20

తరలము. హరిహరాజగజాననార్కషడాస్యమాతృసరస్వతీ
గిరిసుతాదిక దేవతాతతికి న్నమస్కృతి సేసి దు
ర్భరతపోవిభవాధికు గురుపద్యవిద్యకు నాద్యు నం
బురుహగర్భనిభుం బ్రచేతసుపుత్రు భక్తిఁ దలంచుచున్. 21

ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁ జేసి ఘోరసం
సారవికారసంతమసజాలవిజృంభము వాపి సూరిచే
తోరుచిరాబ్జబోధనరతుం డగుదివ్యుఁ బరాశరాత్మజాం
భోరుహమిత్రుఁ గొల్చి మునిపూజితు భూరియశోవిరాజితున్. 22

చ. పరమవివేకసౌరభవికాసితసద్గుణపుంజవారిజో
త్కరరుచిరంబు లై సకలగమ్యసుతీర్థము లై మహామనో

హరసుచరిత్రపావనపయోపరిపూర్ణము లైనసత్సభాం
తరసరసీవనంబుల ముదం బొనరం గొనియాడి వేడుకన్. 23

ఉ. పాయకపాకశాసనికి భారత ఘోరరణంబుసందు నా
రాయణునట్లు దానును ధరారామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁడుం దన కిష్టుఁడుఁ సహా
ధ్యాయుఁడు నైనవాఁ డభిమతంబుగఁ దో డయి నిర్వహింపగన్. 24

ఉ. సారమతిం గవీంద్రులు ప్రసన్నకథాకవితార్థయుక్తితో
నారసి మేలు నా నితరు లేలఁరమ్యత నాదరింప నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు డెనుంగునఁ మహా
భారతసంహితారచనబంధురుఁ డయ్యె జగద్ధితంబుగన్. 25

భారతకథాప్రస్తావన.

వ. తత్కథాప్రారంభం బెట్టి దనిన. 26

సీ. నైమిశారణ్యపుణ్యక్షేత్రమునఁ గుల, పతి శౌనకుం డనుపరమమౌని
బ్రహ్మర్షిగణసముపాసితుం డై సర్వ, లోకహితార్థంబు లోకనుతుఁడు
ద్వాదశవార్షికోత్తమసత్రయాగంబు, మొగిఁ జేయుచున్న నమ్మునులకడకు
వచ్చి తా నుగ్రశ్రవసుఁ డనుసూతుఁడు, రోమహర్షణి సుపుత్రుఁడైనవాఁడు

ఆ. పరమభక్తితోడఁ బ్రణమిల్లి యున్నయ, క్కథకువలన మునినికాయ మెల్ల
వివిధపుణ్యకథలు వినువేడ్క నతనిఁ బూ, జించి రపరిమితవినోదవిధుల. 27

వ. అక్కథకుండు వెండియు నమ్మునిసంఘంబునకు నమస్కారంబు సేసి యనేకపురాణ
పుణ్యకథాకథనదక్షుండ వ్యాసశిష్యుం డైనరోమహర్షణునకుఁ బుత్రుండ నా
వలన నెక్కథ విన వలతు రనిన నమ్మును లతని కిట్లనిరి. 28

క. ఏయది హృద్య మపూర్వం, బేయది యెద్దాని వినఁగ నిష్టము మాకున్. 29

వ. అనిన నుగ్రశ్రవసుం డట్లని మీకు నభిమతం బైన పుణ్యకథఁ జెప్పెద దత్తావ
ధానుల రై వినుం డని శౌనకాదిమహామునుల కిట్లని చెప్పం దొడంగె నాది
యుగంబునందుఁ గృష్ణద్వైపాయనుం డనుబ్రహ్మర్షి తొల్లి వేదంబు లేకీభూతంబు
లై యేర్పడకున్న ఋగ్యజుస్సామాథర్వంబులు గా విభాగించి తనశిష్యు లయిన
పైలవైశంపాయనసుమంతుజైమినులం బంచి క్రమంబునఁ జతుర్వేదసూత్రం
బులఁ జేయించి వేదవ్యాసుం డై నిజతపోమహత్త్వంబునంజేసి బ్రహ్మచేత నను
జ్ఞాతుం డై యష్టాదశపురాణంబులును ధర్మశాస్త్రార్థతత్త్వంబులును జతుర్వేద
వేదాంతాభిప్రాయంబులును జతుర్వర్గవర్గానుబంధబంధురకథేతిహాసంబులును
జతుర్యుగమహర్షిరాజవంశచరితంబులును జతుర్వర్ణాశ్రమధర్మక్రమంబులును
జతుర్ముఖప్రముఖనిఖిలసురమునిగణపూజితుం డైన శ్రీకృష్ణునిమాహాత్మ్యంబును

బాండవాదిభారతవీరులమహాగుణంబులును దనవిమలజ్ఞానమయం బై నవాగ్దర్ప
ణంబునం దేర్పడ వెలుంగు చుండ. 30

సీ. ధర్మతత్త్వజ్ఞులు గ ధర్మశాస్త్రం బని, యధ్యాత్మవిదులు వేదాంత మనియు
నీతివిచక్షణుల్ గ నీతిశాస్త్రం బని, కవివృషభులు మహాకావ్య మనియు
లాక్షణికులు సర్వలక్ష్యసంగ్రహ మని, యైతిహాసికు లితిహాస మనియుఁ
బరమపౌరాణికుల్ గబహుపురాణసముచ్చ, యం బని మహిఁ గొనిగ యాడుచుండ

ఆ. వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ, డాదిమునిపరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు గ విశ్వజనీన మై, పరఁగుచుండఁ జేసె గ భారతంబు. 31

పర్వానుక్రమణిక.

వ. అదియునుం బౌష్యంబు, పౌలోమం, బాస్తీకం, బాదివంశావతారంబు, సంభవ
పర్వంబు, జతుగృహదాహంబు, హైడింబంబు, బకవధ, చైత్రరథంబు, ద్రౌపదీ
స్వయంవరంబు, వైవాహికంబు, విదురాగమనంబు, రాజ్యార్ధలాభం, బర్జున
తీర్థయాత్ర, సుభద్రాకల్యాణంబు, హరణహారిక, ఖాండవదహనంబు, మయ
దర్శనంబు, సభాపర్వంబు, మంత్రపర్వంబు, జరాసంధవధ, దిగ్విజయంబు, రాజ
సూయం, బర్ఘ్యాభిహరణంబు, శిశుపాలవధ, ద్యూతం, బనుద్యూతం, బారణ్యంబు,
కిమ్మీరవధ, యింద్రకీలాభిగమనంబు, కైరాతంబు, ధర్మజతీర్థయాత్ర, జట
సురవధ, యక్షయుద్ధం, బాజగరంబు, మార్కండేయోపాఖ్యానంబు, సత్యా
ద్రౌపదీసంవాదంబు, ఘోషయాత్ర, ప్రాయోపవేశంబు, వ్రీహిద్రోణకా
ఖ్యానంబు, ద్రౌపదీహరణంబు, కుండలాహరణం, బారణేయంబు, వైరాటంబు,
కీచకవధ, గోగ్రహణం, బభిమన్యువివాహం, బుద్యోగంబు, సంజయయానంబు,
ధృతరాష్ట్రప్రజాగరణంబు, సానత్సుజాతంబు, యానసంధి, భగవద్యానంబు,
సేనానిర్యాత్ర, యులూకదూతాభిగమనంబు, సమరథాతిరథసంఖ్యానంబు, కర్ణ
భీష్మవివాదం, బంబోపాఖ్యానంబు, జంబూషండవినిర్మాణంబు, భూమిపర్వంబు,
భీష్మాభిషేకంబు, భగవద్గీత, భీష్మవధ, ద్రోణాభిషేకంబు, సంశప్తకవధ, యభిమ
న్యువధ, ప్రతిజ్ఞాపర్వంబు, జయద్రథవధ, ఘటోత్కచవధ, ద్రోణవధ, నారాయ
ణాస్త్రప్రయోగంబు, కర్ణపర్వంబు, శల్యపర్వంబు, హ్రదప్రవేశంబు, గదాయు
ద్ధంబు, సారస్వతంబు, సౌప్తికపర్వం, బైషీకంబు, జలప్రదానంబు, స్త్రీపర్వంబు,
శ్రాద్ధపర్వంబు, రాజ్యాభిషేకంబు, చార్వాకనిగ్రహంబు, గృహప్రవిభాగంబు,
శాంతిపర్వంబు, రాజధర్మానుకీర్తనం, బాపద్ధర్మంబు, మోక్షధర్మం, బాను
శాసనికంబు, భీష్మస్వర్గారోహణం, బాశ్వమేధికం, బనుగీత, యాశ్రమవాసంబు,
పుత్రసందర్శనంబు, నారదాగమనంబు, మూసలంబు, మహాప్రస్థానికంబు, స్వర్గా
రోహణంబు, హరివంశంబు, భవిష్యత్పర్వంబు ననుశతపర్వంబులు గలిగి. 32

సీ. ఆయురర్థులకు దీర్ఘాయురవాప్తియు, నర్థార్థులకు విపులార్థములును

ధర్మార్థులకు నిత్యధర్మసంప్రాప్తియు, వినయార్థులకు మహావినయమతియుఁ
బుత్రార్థులకు బహుపుత్రసమృద్ధియు, సంపదర్థుల కిష్టసంపదలుఁను
గావించు నెప్పుడు భావించి వినుచుండు, వారల కిమ్మహాభారతంబు
ఆ. భక్తియుక్తు లైనభాగవతులకు శ్రీ, వల్లభుండు భక్తవత్సలుండు
భవభయంబు లెల్లఁ బాపి యిష్టార్థసం, సిద్ధిఁ గరుణతోడఁ జేయు నట్లు. 33

పర్వసంగ్రహము.

వ. మఱియుఁ బౌష్యోతంకమాహాత్మ్యంబును, భృగువంశకీర్తనంబును, నాగగరుడ
సంభవంబును, సముద్రమథనంబు, నుచ్చైశ్శ్రవోజన్మంబును, సౌపర్ణోపా
ఖ్యానంబును, నాస్తిక చరితంబును, జనమేజయసర్పయాగంబును, శ్రీమహాభారత
కథాశ్రవణప్రవృత్తియు, వ్యాసజన్మంబును, దేవదైత్యదానవమునియక్షపక్షి
గంధర్వాదినానావిధభూతసంభవంబును, దదంశావతారంబును, రాజవంశాను
కీర్తనంబును, యయాతి చరితంబును, భారతవంశానుకీర్తనంబును, గంగాశంతను
సమాగమంబును, వసూత్పత్తియు, స్వర్గగమనంబును, దదంశసంభూతంబున
గాంగేయజన్మంబును, దద్రాజ్యనివర్తనంబును, బ్రహ్మచర్యవ్రతప్రతిజ్ఞాపరిపా
లనంబును, సత్యవతీవివాహంబును, జిత్రాంగదవిచిత్రవీర్యజన్మంబును, జిత్రాంగద
రాజ్యాభిషేకంబును, జిత్రాంగదమరణానంతరంబున భీష్ముండు విచిత్రవీర్యం
గౌరవరాజ్యంబున నభిషిక్తుం జేయుటయు, వానిపరోక్షంబునఁ గృష్ణద్వైపాయన
మునివలన ధృతరాష్ట్రపాండురాజులజన్మంబు, నాణిమాండవ్యోపాఖ్యానంబును,
ధర్ముండు మాండవ్యశాపంబున శూద్రయోనియందు విదురుండై పుట్టుటయును,
ధృతరాష్ట్రపాండురాజుల వివాహంబును, బాండవధార్తరాష్ట్రసంభవంబును,
బాండునిర్యాణంబును, గృపద్రోణజన్మకథనంబును, గుమారాస్త్రవిద్యాగ్రహ
ణంబును, గుమారాస్త్రసందర్శనంబును, గర్ణార్జునులపరస్పరక్రోధంబును, ద్రుపద
గ్రహణమోక్షణంబును, యుధిష్ఠిరు యువరాజ్యాభిషిక్తుం జేయుటయు, దుర్యో
ధనుదుర్మంత్రంబును, వారణావతయాత్రయు, జతుగృహదాహంబును, విదు
రోపదిష్టద్వారంబునఁ బాండవాపక్రమణంబును, హిడింబాదర్శనంబును, హిడింబు
వధయును, ఘటోత్కచసంభవంబును, బాండవుల కేకచక్రపురంబున విప్ర
గృహంబున నజ్ఞాతచర్యయు, బకవధయును, ధృష్టద్యుమ్నద్రౌపదీజన్మకథనంబును,
గృష్ణద్వైపాయనసందర్శనంబును, గంగాతీరంబున నంగారపర్ణనర్జునుండు జయిం
చుటయుఁ, దాపత్యవసిష్ఠోర్వోపాఖ్యానంబును, బాండవులు పాంచాలదేశం
బునకుం జనుటయు, ద్రౌపదీస్వయంవరంబును, బంచేంద్రోపాఖ్యానంబును,
ద్రౌపదీవివాహంబును, విదురాగమనంబును, గృష్ణసందర్శనంబును, రాజ్యార్ధ
లాభంబును, ఖాండవప్రస్థనివాసంబును, సుందోపసుందోపాఖ్యానంబును, నారదు
వచనంబున ద్రౌపదియందు సమయక్రియయును, నర్జునతీర్థాభిగమనంబును,

నులూపీసమాగమంబును, జిత్రాంగదయందు బభ్రువాహనుజన్మంబును, ద్వారకాగమనంబును, వాసుదేవానుమతంబున నర్జునుండు సుభద్ర వివాహంబగుటయు, సుభద్రాహరణంబును, హరణహారికయు, నభిమన్యుసంభవంబును, గాండీవదేవదత్తదివ్యరథాశ్వలాభంబును, ఖాండవదహనంబు, నగ్నిభయంబువలన మయభుజంగమోక్షణంబును, మందపాలోపాఖ్యానంబు ననువృత్తాంతంబుల నొప్పితొమ్మిదివేలుం దొమ్మన్నూటయెనుబదినాలుగుశ్లోకంబులు గలిగి. 34

క. మదిఁ బొప్యపర్వ మాదిగఁ, బదునెనిమిదిపర్వములను గీబర్వి మనఁగ్రీ
తిద మగుచు నాది పర్వం, బది వినఁగా నొప్పు భారగీతాద్యం బగుచున్. 35

వ. మఱియు ధర్మరాజునకు సభాప్రాప్తియుఁ, గింకరదర్శనంబును, నారదువలన లోకపాలసభాశ్రవణంబును, రాజసూయమహాధ్వరారంభంబును, జరాసంధవధయును, గిరివ్రజనిరుద్ధులైనరాజులఁ గృష్ణుండు విడిపించుటయును, దిగ్విజయంబును, రాజసూయంబు, నర్ఘ్యాభిహరణంబును, శిశుపాలవధయును, రాజసూయవిభూతికి దుఃఖితుండై సభాస్ఖలితుండై యున్నదుర్యోధనుం జూచి ద్రౌపదీభీమసేనులు నగుటయును, దత్కారణంబున జూదం బాడుటయు, నందు శకునికైతవంబున ధర్మరాజపరాజయంబును, ద్యూతదుఃఖార్ణవమగ్నులైనపాండవులం బొంచాలి యుద్ధరించుటయును, బునర్ద్యూతపరాజితులై పాండవులు వనవాసగతులగుటయు, నను వృత్తాంతంబుల నొప్పి నాలుగువేలుమున్నూటపదునొకొండు శ్లోకంబులు గలిగి. 36

క. పర్వి సభాప్రభృతిగ నవ, పర్వములను విస్తరిల్లి గీపండితచేతో
నిర్వృతిఁ జేయుచు రెండవ, పర్వము నా రమ్య మగు సగీభాపర్వ మిలన్. 37

వ. మఱియు మహారణ్యంబునందుఁ గిమ్మీరవధయును, గృష్ణపాంచాలాగమనంబును, సౌభకాఖ్యానంబును, యుధిష్ఠిరభీమసేనసంవాదంబును, గురూపదేశంబున నర్జునుండు దివ్యాస్త్రంబులు వడయఁ దపశ్చరణంబు సేయుటయు,నీశ్వరుతోడియుద్ధంబును, లోకపాలసందర్శనంబును, దివ్యాస్త్రలాభంబును, స్వర్గగమనంబును, నిట బృహదశ్వుం డనుమహాముని గాంచుటయు, యుధిష్ఠిరాదులపరిదేవనంబును, నలోపాఖ్యానంబును, దమయంతీపతివ్రతాస్తుతియు, యుధిష్ఠిరాదులకు నర్జునకుశలవార్త రోమశుండు సెప్పుటయును, ధర్మజుతీర్థాభిగమనంబును, జటాసురవధయును, బొంచాలీనియుక్తుం డై భీముండు సౌగంధికపుష్పహరణార్థంబు గంధమాదనంబునందలికొలనికిఁ జని యందు మణిమంతుఁడు మొదలుగాఁ గల యక్షరాక్షసులం జంపుటయు, నాజగరంబు, నగస్త్యోపాఖ్యానంబును, వాతాపిభక్షణంబు, నపత్యార్థం బగస్త్యమహాముని లోపాముద్ర నభిగమించుటయు, శ్యేనకపోతంబు లైనయింద్రాగ్నులు శిబిమాంసంబు గొనుటయు, ఋశ్యశృంగుచరితంబును, బరశురామచరితంబును, గార్తవీర్యవధయును, మాంధాతృజన్మం

బును, సౌకన్యాఖ్యానంబును, భార్గవుం డయినచ్యవనుండు శర్యాతియజ్ఞంబున నాశ్వినుల సోమపీథులం జేసి వారిచేత జవ్వనంబు వడయుటయు,జంతూపాఖ్యానం బును, యజ్ఞపుత్త్రుం డైనసోమకుండు బహుపుత్త్రార్థంబు యజ్ఞంబుసేసి పుత్త్ర శతంబును బడయుటయు,వంద్యష్టావక్రులవివాదంబును,సముద్రంబును జయించి తి త్తిరి యనుమహర్షి తనతండ్రిం బడయుటయు, దివ్యాస్త్రంబులు వడసి యర్జు నుండు హిరణ్యపురనివాసు లయినపౌలోమకాలకేయనివాతకవచాదులం జంపు టయు, గంధమాదనంబున కందఱుం గూడ వచ్చుటయు, మార్కండేయ బహువిధోపాఖ్యానంబును,గృష్ణసంవర్శనంబును, సత్యాద్రౌపదీసంవాదంబును, ఘోషయాత్రయుఁ, జిత్రసేనాదిగంధర్వులఁ బెక్కండ్ర జయించి దుర్యోధనుని విడిపించుటయు, దుర్యోధనప్రాయోపవేశంబును, వ్రీహిద్రోణకాఖ్యానంబును, గలియుగధర్మంబును,వామ్యాశ్వాహరణంబును, నింద్రద్యుమ్నోపాఖ్యానంబును, సరస్వతీగీతయు, ధుంధుమారుచరితంబును, జయద్రథుం డాశ్రమాంతరంబున ద్రౌపది నపహరించుటయు, భీముండు వానిం బరిభవించుటయు, నుద్దాలకో పాఖ్యానంబును, వైన్యోపాఖ్యానంబును, శ్రీరామాయణకథయును, సావి త్ర్యుపాఖ్యానంబును, బాండవులు క్రమ్మఱి ద్వైతవనంబునకు వచ్చుటయుఁ, గర్ణకవచకుండలంబు లింద్రుండు గొనుటయు, నారణేయోపాఖ్యానంబును, యముండు ధర్మజు ననుశాసించుటయు, యమువలన వరంబులు వడసి పాండవులు పశ్చిమదిక్కునకుం జనుటయు ననువృత్తాంతంబుల నొప్పి పదుమూఁడువేలు నాఱునూటయఱువదినాలుగుశ్లోకంబులు గలిగి. 38

క. ఆరణ్యపర్వ మనఁగా, నారణ్యప్రముఖపోడశాంతఃపర్వా
ధారమయి సకలసూరిస, భారమ్యం బగుతృతీయభాగపర్వము వెలయున్. 39

వ. మఱియు విరాటనగరంబునకుం జనుచుండి తత్సమీపశమీవృక్షంబునఁ బాండ వులు తమయాయుధంబులు నిక్షేపించి త మ్మెవ్వరు నెఱుంగ కుండ విరాటుం గొలిచి యునికియు, నందు భీముండు సింహబలుం దొట్టి సకలకీచకుల వధించుట యు,గోగ్రహణంబునఁ గురుబలంబుల నెల్ల నొక్కరుండ జయించి ధనంజయుండు గోగణంబులఁ గ్రమ్మఱించుటయు, విరాటరాజపుత్త్రి యైనయుత్తర నభిమ న్యుండు వివాహం బగుటయు ననువృత్తాంతంబుల నొప్పి మూఁడువేలునేనూఱు శ్లోకంబులు గలిగి. 40

క. పర్వచు నైరాటాదిక, పర్వచతుష్టయమునను సభాభారంజన మై
సర్వమనోజ్ఞము నాలవ, పర్వము నాఁ దగి విరాటభీపర్వము వెలయున్. 41

వ. మఱియు భారతరణోద్యోగు లైనపాండవు లుపప్లావ్యంబున విడియుటయు, నర్జున దుర్యోధనులు ద్వారకానగరంబునకుం జని శ్రీకృష్ణునిం గని సహాయత్వంబు నకుం బ్రార్థించుటయు, నారాయణుండు వారి నాశ్వాసించి నారాయణగోపాల

బలంబుల నిరూపించి వారలం గోరికొం డనుటయు, నారాయణగోపాలబలం బుల దుర్యోధనుండు గోరికొనుటయు, నారాయణుని నొక్కని నర్జునుండు గోరి కొనుటయు, ధృతరాష్ట్రుండు వనుప నుపశమనార్థం బుపప్లావ్యంబున సంజ యుండు పాండవులకడకుం బోవుటయు, వాసుదేవసహితు లయినపాండవుల రణప్రారంభంబు విని ధృతరాష్ట్రుండు నిద్రాహారంబులు విడిచి చింతాక్రాంతుం డగుటయు, హితవచనుం డైనవిదురుపల్కులు వినమియు, ధృతరాష్ట్రునకు మనస్తాపోపశమనంబు గా సనత్సుజాతుం డధ్యాత్మకథలు సెప్పుటయు, వాసుదే వార్జునులయత్యంతసాంగత్యం బెఱింగి వచ్చి సంజయుండు సకలరాజసమక్షంబున విస్తరించుటయు, సర్వభూతహితుం డైనశ్రీకృష్ణుండు పాండవధార్తరాష్ట్రులకు సంధి గావింపం దలంచి హస్తిపురంబునకుం జని యందుఁ గర్ణాదిదుష్టశిక్షితుం డైనదుర్యోధనుదుర్మంత్రం బెఱింగి విశ్వరూపంబుఁ జూపుటయుఁ, గృష్ణుండు కర్ణునిం దనరథం బెక్కించుకొని యుపాయంబున ననునయించి యొడంబఱుపనేరక కర్ణచేతం బ్రత్యాఖ్యాతుం డయి క్రమ్మఱి వచ్చుటయు, బలాతిబలసంఖ్యానంబు, నెల్లి యుద్ధంబు సేయవలయు నని కురుపతి వనుప నులూకుం డనుదూత పాండ వులపాలికి వచ్చి పరుసంబులు వలుకుటయు,సమరథాతిరథసంఖ్యానంబు,నర్ధరథుల లోనం గలయం ద న్నెన్నిన నలిగి కర్ణుండు భీష్మపదిదినంబులు సమరపరాఙ్ముఖుం డగుటయు, రామభీష్ములయుద్ధకీర్తనంబు, నంబోపాఖ్యానంబును, సంక్రందనో పాఖ్యానంబును, శ్వేతాభిషేకంబు ననువృత్తాంతంబుల నొప్పి యీయువేలుం దొమ్మన్నూటతొంబదియెనిమిదిశ్లోకంబులు గలిగి. 42

క. విదితం బై యుద్యోగము, మొదలుగఁ బదునొక్కపర్వములఁ నెంతయు నొ
ప్పిద మై యేనవపర్వం, బిది నా నుద్యోగపర్వ మిమ్మగు సభలన్. 43

వ. మఱియు జంబూషండవినిర్మాణంబు సంజయుండు ధృతరాష్ట్రునకుం జెప్పుటయు, భూవిస్తారంబును, భీష్మాభిషేకంబును, పాండవమధ్యవిషాదంబును, వాసుదే వుండు మోక్షదర్శనహేతువులం జెప్పి యర్జునమోహభ్రాంతిఁ జెఱుచుటయు, శిఖండిం బురస్కరించుకొని యర్జునుండు భీష్ముని వధియించుటయు ననువృత్తాం తంబుల నొప్పి యైదువేలునెనమన్నూటయెనుబదినాలుగుశ్లోకంబులు గలిగి. 44

క. జంబూషండవినిర్మా, ణం బాదిగ హృదయరోచకసము లగునేన్ప
ర్వంబులను భీష్మపర్వము, పంబి వినం బొలుచు షష్ఠపర్వం బగుచున్. 45

వ. మఱియు ద్రోణాభిషేకంబును, సంశప్తకు లర్జునుం బాసికొని పోయి యేకతంబు యుద్ధంబుసేయుటయు, నర్జునుచేత సుప్రతీకగజంబుతోడన భగదత్తుచావును, ద్రోణకర్ణాదులు పెక్కండ్రు గూడుకొని యధర్మయుద్ధంబున నభిమన్యుం జంపుట యు, నర్జును ప్రతిజ్ఞయు,నభిమన్యువధకుం గ్రుద్ధుం డై యర్జునుం డేడఱౌహిణుల బలంబుల నొక్కరుండ చంపి సైంధవుం దునుముటయును, దొమ్మిదిరోజ్లు

సంశప్తకుల నర్జునుండు నిశ్శేషంబు సేయుటయు, నలంబస శ్రుతాయు జలసంధ సోమదత్త భూరిశ్రవో బాహ్లీక విరాట ద్రుపద ఘటోత్కచ ధార్తరాష్ట్ర నారాయణ గోపాలాదివధయును, ద్రోణవధయు, నశ్వత్థామనారాయణాగ్నేయాస్త్రకీర్తనంబును, గృష్ణార్జునులమాహాత్మ్యంబును ననువృత్తాంతంబుల నొప్పి పదివేలుం దొమ్మన్నూటపందొమ్మిదిశ్లోకంబులు గలిగి. 46

క. వినఁ దేడగుపర్వము మే, లనఁగా ద్రోణాభిషేకకేమాదిగఁ గలయ
మ్యేనివిదిపర్వములను న, త్యనుపమ మై ద్రోణపర్వకేమమరుఁ సభలన్. 47

వ. మఱియుఁ గర్ణాభిషేకంబును, గర్ణునకు రథంబు గడప శల్యుం బూన్చుటయుఁ, ద్రిపురదహనోపాఖ్యానంబును, గర్ణశల్యులపరస్పరవివాదంబును, హంసకాకీయోపాఖ్యానంబును, యుధిష్ఠిరార్జునులపరస్పరక్రోధవచనంబులు, నర్జునానునయంబును, వృషసేనువధయును, దుశ్శాసనుం జంపి భీముండు తద్వక్షోరక్తం బాస్వాదించుటయు, విప్రశాపనిమిత్తంబునఁ గర్ణురథచక్రంబు భూమియందుఁ గ్రుంగుటయు, నాగాస్త్రభయంబున నర్జునురథంబు శ్రీకృష్ణుండు భూమియందుఁ జొనుపుటయు, నింద్రాదిత్యులపరస్పరసంవాదంబును, గర్ణువధయును ననువృత్తాంతంబుల నొప్పి నాలుగువేలుం దొమ్మన్నూఱుశ్లోకంబులు గలిగి. 48

క. అనుపమబలు లగుకర్ణా, ర్జునవీరులశౌర్యమహిమ కేశోభిల్లంగా
నెనిమిది యగుపర్వం బిది, యనఁ బరఁగుం గర్ణపర్వకేమతిహృద్యం బై. 49

వ. మఱియు భారతవీరులెల్లఁ బరలోకగతులయిన శల్యుండు రణభారంబు పూనుటయుఁ, గురుకుమారవధయును, ధర్మజరోషంబున శల్యుమరణంబును, గురుముఖ్యులవధయును, సహదేవునిచేత సపుత్రకుం డైనశకునిచావును, సంజయగ్రహణమోక్షణంబును, హ్రదప్రవేశంబును, భీమదుర్యోధనులగదాయుద్ధంబును, సరస్వత్యాదిపుణ్యతీర్థకీర్తనంబు ననువృత్తాంతంబుల నొప్పి మూఁడువేలునిన్నూటయిరువదిశ్లోకంబులు గలిగి. 50

ఆ. సభల విస్తరిల్లి కేశల్యాదికము లైన, నాల్గుపర్వముల వికేనంగఁ జాలి
నవమపర్వ మనఁగ కేనవ్యార్థరమణీయ, మగుచు శల్యపర్వకేమతిశయిల్లు. 51

వ. మఱియు భీముగదాభిఘాతంబున దుర్యోధనుండు దొడలు విఱిగి పడినఁ బాండవులు రణం బుపసంహరించి చనిననాఁటిరాత్రి కృపకృతవర్మాశ్వత్థామలు పాండవశిబిరంబుపయిం జనుటయు, నం దశ్వత్థామ కోపోద్దీపితుం డై తనప్రతిజ్ఞ దీఱ ధృష్టద్యుమ్నపురోగము లైనసర్వపాంచాలురను బ్రతివింధ్యాదిద్రౌపదేయులను బాండవామాత్యులను సుఖసుప్తులయినవారి వధియించుటయు, నందు శ్రీకృష్ణప్రసాదంబునఁ బాండవు లేవురు సాత్యకియుం దప్పుటయుఁ, బుత్రభ్రాతృవధదుఃఖిత యై పాంచాలి యనశనంబు సంకల్పించుకొనుటయుఁ, దద్వచనంబున భీముం డశ్వత్థామపైఁబడం జనుటయు, భీమసేనభయార్తుం డయి యశ్వత్థామ

యపాండవం బయ్యెడు మని శరమోక్షణంబుసేయుటయు, నట్లు గాకుండెడుమని శ్రీకృష్ణుండు దానిం బరిహరించుటయు, దానిం దునియ నర్జునుఁడు దనదివ్య బాణంబున నేయుటయు, వ్యాసాశ్వత్థామలయన్యోన్యశాపంబులు, నశ్వత్థామ శిరోరత్నంబుఁ బాండవులు గొనుటయు ననువృత్తాంతంబుల నొప్పి రెండువేలు నెనమన్నూటడెబ్బదినాలుగుశ్లోకంబులు గలిగి. 52

క. సుతసౌప్తికాదిపర్వ, త్రితయంబునఁ దనరి వసుమతీసురవరస
మ్మత మై సౌప్తికపర్వము, ప్రతిభ వినం బొలుచు దశమకపర్వం బగుచున్. 53

వ. మఱియు వీరపత్నీవిలాపంబును, గాంధారీధృతరాష్ట్రులకోపప్రసాదంబులును, ధర్మజుండు రణనిహతు లై నపితృపితామహ భ్రాతృపుత్రభృత్యామాత్యమాతు లాచార్యమిత్రాదులం బరీక్షించి యథావిధి సంస్కరింపం దగువారలం బంచుట యు, భారతవీరుల కుదకదానంబు సేయుటయుఁ, దత్సమయంబునఁ గుంతీదేవి పాండవులకుఁ గర్ణుండు గూఢోత్పన్నుండని యెఱింగించుటయు, ధర్మజువిలాపంబు ననువృత్తాంతంబుల నొప్పి వేయు నేడునూటడెబ్బదియెనుశ్లోకంబులు గలిగి. 54

క. పర్వుచు స్త్రీపర్వాదిక, పర్వంబుల నేనిటం గృపాయత మై స్త్రీ
పర్వంబు పదునొకం డగు, పర్వము నా వెలయు సుకవిపండితసభలన్. 55

వ. మఱియు బంధువర్గంబు నెల్లవధియించి పరమనిర్వేదనపరుం డై కృష్ణవచనంబుల శాంతుం డై యున్నధర్మజురాజ్యాభిషేకంబును, జార్వాకనిగ్రహంబును, గృహ ప్రవిభాగంబును, ధర్మజునకు శరతల్పగతుం డైనభీష్ముండు ధర్మవిదు లయిన రాజుల కెల్ల హితంబుగా రాజధర్మంబులు నాపద్ధర్మంబులు నేవాని నెఱింగిన సర్వజ్ఞానసంపన్నులగుదు రట్టిమోక్షధర్మంబులుఁ జెప్పటయు ననువృత్తాంతంబు ల నొప్పి పదునాలుగువేలు నేనూటయిరువదియెదుశ్లోకంబులు గలిగి. 56

క. సకలహితం బై శాంత్యా, దికపర్వచతుష్టయము విదిత మై సమ
ద్ధికిఁ బఱఁడొండవపర్వం, బకడుఁ మే లనఁగ శాంతిపర్వము వెలయున్. 57

వ. మఱియుఁ బితామహుం డగుగాంగేయువలన సర్వధర్మనిశ్చయంబును దాన విధులును నాచారవిధులును ధర్మరా జెఱుంగుటయుఁ, బుత్రానుశాసనంబును, భీ ష్మస్వర్గారోహణంబు ననువృత్తాంతంబుల నొప్పి పం డ్రెండువేలశ్లోకంబులు గలిగి.

క. ఒనరుఁ ద్రయోదశపర్వం, బనఁగా ననుశాసనాద్య మగుపర్వయుగం
బున మేలై విబుధశ్రే, ణినుతం బై యానుశాసనికపర్వ మిలన్. 59

వ. మఱియు నశ్వమేధారంభంబును, సంవర్తమరుత్తీయోపాఖ్యానంబును, స్వర్ణకోశ సంప్రాప్తియు,ను త్తరగర్భంబున నశ్వత్థామాస్త్రదగ్ధుం డై శ్రీకృష్ణుచేత సంజీవితుం డయినపరీక్షి.తునిజన్మంబు, నర్జునునశ్వానుసరణంబు, నెడనెడ రాజులతోడి యుద్ధంబును, జిత్రాంగదపుత్రుం డైనబభ్రువాహనుం డాహవంబున నర్జునుం బరిభవించుటయు, నశ్వమేధమహాయజ్ఞంబునందు నకులోపాఖ్యానంబును, నను

గీతయు, బ్రాహ్మణగీతయు, గురుశిష్యసంవాదంబును ననువృత్తాంతంబుల నొప్పి నాల్గువేలుననూ్నటయిరువదిశ్లోకంబులు గలిగి. 60

తే. అభిమతం బగునశ్వమేధాదికద్వి,పర్వయుత మై చతుర్దశపర్వ మనఁగ
నాశ్వమేధికపర్వ మత్యంతవివిధ, వస్తువి స్తర మగు బుధేశ్వరులసభల. 61

వ, మఱియు ధృతరాష్ట్రుండును గాంధారియు రాజ్యంబు విడిచి విదురసంజయ సహితంబుగా నాశ్రమవాసంబునకుఁ జనుటయు, సకలరాజ్యభారధౌరేయు లయినకొడుకుల విడిచి కుంతీదేవి గురుశుశ్రూషాపర యయి వారి పిఱుందన పోవుటయు, సమరనిహతు లైనపుత్రపౌత్రులనెల్ల ధృతరాష్ట్రుండు వ్యాసవర ప్రసాదంబునఁ గాంచి విగతశోకుం డయి గాంధారీకుంతీవిదురసంజయులతోఁ బరమసిద్ధికిం జనుటయును, బొండవులు నారదువలన నిఖలయాదవవ్యసనం బెఱుంగుటయు ననువృత్తాంతంబుల నొప్పి వేయునూటయాఱుశ్లోకంబులు గలిగి. 62

క. అమితార్థయుక్తితో నా, శ్రమవాసాదిత్రిపర్వసహితం బయి యా
శ్రమవాసపర్వ మత్యు, త్తమకథలను వెలయుఁ బంచదశపర్వం బై. 63

వ. మఱియు యాదవు లెల్ల మదిరాపానపరవశు లయి శాపనిమి త్తంబున సముద్ర తీరంబునఁ దమలోఁ బోరి పొడిచికొని పరలోకగతు లగుటయు, దాని నెఱిం గి రామకృష్ణాదియాదవవిరహితం బయినద్వారవతి కర్జునుం డరిగి విషణ్ణచిత్తుం డయి వసుదేవాదియాదవుల నెల్ల సంస్కరించి యాదవకళత్రంబుల నెల్లఁ దోడ్కొని వచ్చుచో గాండీవదివ్యబాణంబులశక్తి దఱిఁగినవనచరభయంబువలనఁ దత్కళత్రంబుల రక్షింప నోపమియు, నర్జునుండు ధర్మరాజుకడకు వచ్చి వ్యాస వాక్యప్రబోధితుం డై సన్న్యసించుటయు ననువృత్తాంతంబుల నొప్పి మూనూ్నఱు శ్లోకంబులు గలిగి పదియాఱవపర్వంబై మూసలపర్వంబు నాఁ బరఁగె. మఱియుఁ బరీక్షిద్రాజ్యాభిషేకంబును, రాజ్యపరిత్యాగము సేసి పాండవులేవురు ద్రౌపదీ సహితు లై పరమసిద్ధికిం జనుటయు, ననువృత్తాంతంబుల నొప్పి నూటయిరువది శ్లోకంబులు గలిగి పదియేడవపర్వం బై మహాప్రస్థానికంబు నాఁ బరఁగె.మఱియుఁ గర్ణునరకప్రాప్తియుఁ, దన్మోక్షణంబును, స్వర్గంబున భారతవీరులసంగమంబును, గర్మపరిపాకోపభోగంబు ననువృత్తాంతంబుల నొప్పి యిన్నూఱుశ్లోకంబులు గలిగి పదునెనిమిదవపర్వం బై స్వర్గారోహణంబు నాఁ బరఁగె ని ట్లష్టాదశ పర్వంబులు గలిగి. 64

మ. అమితాఖ్యానకశాఖలం బొలిచి వేదార్థామలచ్ఛాయ మై
సుమహావర్ణచతుష్కపుష్పవితతిం గ్రాశోభిల్లి కృష్ణార్జునో
త్తమనానాగుణకీర్తనార్థఫల మై గ్రైవ్యాయనోద్యానజా
తమహాభారతపారిజాత మమరుల్ గ్రీతాత్రిసుప్రార్థ్య మై. 65

వ. ఇట్టిమహాభారతంబు ననేకవిధపదార్థప్రపంచసంచితంబు నుపపర్వమహాపరోప
శోభితంబు నుపద్వీపమహాద్వీపసంభృతం బయినభువనం బజుండు నిర్మించినట్లు
కృష్ణద్వైపాయనుండు నిఖిలలోకహితార్థంబు దత్తావధానుం డై సంవత్సరత్ర
యంబు నిర్మించి దాని దేవలోకంబునందు వక్కాణింప నారదుం బనిచెఁ బిత్ర
లోకంబున వక్కాణింప నసితుం డైనదేవలుం బనిచె గరుడగంధర్వయక్షరాక్షస
లోకంబులందు వక్కాణింప శుకుం బనిచె నాగలోకంబునందు వక్కాణింప
సుమంతుం బనిచె మనుష్యలోకంబున జనమేజయునకు వక్కాణింప వైశంపాయ
నుని బనిచె నే నావైశంపాయనమహాముని వలన విని వచ్చితిఁ దొల్లి కృతత్రేతా
వసానసమయంబున దేవాసురరామరావణయుద్ధంబులునుంబోలె ద్వాపరాంతం
బునం బొండవధార్తరాష్ట్రులకు మహాఘోరయుద్ధం బయ్యె నందు. 66

తరలము. పదిదినంబులు భీష్ముఁ డాహవభారకుండు గురుండు పం
చదివసంబులు కర్ణుఁడున్ దివసద్వయంబు దినార్ధమం
దుదితతేజుఁడు శల్యుఁ డత్యధికోగ్రవీరగదారణం
బది దినార్ధముగాఁగ నిట్లు మహాభయంకరవృత్తితోన్. 67

క. పదిదినము లైదుప్రొద్దులుఁ, బదపడి రెన్నాళ్లు నొక్కపగలుఁ జేయఁ
మదమున రణ మొనరించిరి, నడిసుతగురుకర్ణశల్యనాగపురీశుల్. 68

శా. ఏ డక్షౌహిణు లెన్నఁ బాండవబలం బేకాదశాక్షౌహిణుల్
రూఢిం గౌరవసైన్య మీయుభయముఁ బోషాహితానోన్య మై
యీఁడంబోవక వీఁకమైఁ బొడువఁగా నేపారుఘోరాజి న
ల్లాడెఁ ధాత్రి శమంతపంచకమునం దష్టాదశాహంబులున్. 69

వ. ఇట్టిమహాభారతంబు కృష్ణద్వైపాయనమహాముని విరచితం బై ప్రవర్తిల్లుచుండు.

సీ. ఇమ్మహాభారతం బిమ్ములఁ బాయక, విహితావధాను లై వినుచునుండు
వారికి విపులధర్మారంభసంసిద్ధి, యగుఁ బరమార్థంబు నయశ్రవమున
వేదముల్ నాలుగు నాదిపురాణముల్, పదునెనిమిదియుఁ దత్ప్రమితధర్మ
శాస్త్రంబులును మోక్షశాస్త్రతత్త్వంబులు, నెటిఁగినఫల మగు నెల్లప్రొద్దు

ఆ. దానములను బహువిధక్రతుహుతజప, బ్రహ్మచర్యములను బడయఁబడిన
పుణ్యఫలము వడయఁ బోలు నశేషపా, పక్షయంబు నగు శుభంబు నెరుఁగు.

ఉ. సాత్యవతేయవిష్ణుపదసంభవ మై విబుధేశ్వరాబ్ధిసం
గత్యుపశోభితం బయి జగద్విదితం బగుభారతీయభా
రత్యమరాపగాఘము నిరంతరసంతతపుణ్యసంపదు
న్నత్యభివృద్ధి సేయు వినినం గొనియాడిన నెల్లవారికిన్. 72

వ. అనిన విని శౌనకాదిమహాములు శ్రీమహాభారతకథాశ్రవణపరు లయి యక్క-
థకున కిట్లనిరి. 73

శమంతపంచకాక్షౌహిణీసంఖ్యాకథనము.

మ. అనఘా మున్న శమంతపంచకము నక్షయ్యక్షౌహిణీసంఖ్యయుఁ
వినఁగా మా కెఱిఁగించి భారతకథాఁవిర్భూతికిం గారణం
బును దద్భారతవిస్తరోక్తివిభవంబుం బాండవాడంబరం
బును భీష్మాదికురుప్రవీరచరితంబుం జెప్ప ముద్యత్మతిన్. 74

క. అనిన విని రోమహర్షణ, తనయుం డమ్మునుల కతిముదంబున వినయా
వనతుఁ డయి గురులఁ దనహృ, ద్వనజంబున నిలిపి కొలిచి ఁ వాగ్గణపతులన్.

ఉ. ఇంబుగ సర్వలోకజను ఁ లెవ్వనియేనిముఖామృతాంశుబిం
బంబున నుద్భవం బయిన ఁ భారతవాగమృతంబు కర్ణరం
ధ్రం బనునంజలిం దవిలి ఁ త్రావుచు రట్టిమునీంద్రలోకవం
ద్యుం బరముం బరాశరసుతుం బ్రణమిల్లి కరంబు భక్తితోన్. 76

వ. అమ్మును లడిగినకథ యథాక్రమంబున సవిస్తరంబుగాఁ జెప్పం దొడంగె. 77

శా. త్రేతాద్వాపరసంధి నుద్ధతమదాంధీభూతవిద్వేషిజీ
మూతోగ్రశ్వసనుండు రాముఁ డలుక ఁ ముయ్యేడుమాఱుల్ రణ
ప్రీతిఁ వైరిధరాతలేశ్వరులఁ జంఁపెం బల్వార దీర్ఘని
ర్ఘాతక్రూరకుఠారలూననిఖలక్షత్రోరుకాంతారుఁ డై. 78

వ. అప్పరశురాముండు నిజనిశితకుఠారధారావిదళితసకలక్షత్రరుధిరాపూర్ణంబులు
గా నేనుమడుంగులు గావించి తప్రుధిరజలంబులఁ బితృతర్పణంబుసేసి తత్పితృగణ
స్తోత్రన మపశమితక్రోధుం డయ్యె దానఁచేసి తత్సమీపప్రదేశంబు శమంతపంచ
కంబు నాఁ బరంగె. మఱి యక్షౌహిణీసంఖ్య వినుండు. 79

సీ. వరరథమొక్కండు ఁవారణ మొక్కండు, తురగముల్ మూఁడు కాల్వురును నేవు
రనుసంఖ్య గలయది ఁ యగుఁ బత్తి యది త్రిగు, ణం బైనసేనాముఖంబు దీని
త్రిగుణంబు గుల్మంబు ఁ దీనిమున్నడుఁ గగు, గణము తద్గణము త్రిఁగుణిత మైన
వాహినియగుదాని ఁవడిమూఁటగుణియింపఁ,బృతననాఁబరఁగుఁదఁ త్పృతనమూఁట

ఆ. గుణిత మైనఁ జమువ ఁగు మఱి దానిము, న్నడుఁ గనీకినీస ఁమాఖ్య నొనరు
నదియుఁ బదివడుంగు ఁ లైన నక్షౌహిణి, యీ నిరంతర ప్రఁమానుసంఖ్య. 80

వ. ఇరువదియొక్కవేయునెనమనూఁటఁబ్బదిరథంబులు నన్నియేనుంగులు నఱువదేను
వేలునాఱునూటపదిగుఱ్ఱంబులు లక్షయుందొమ్మిదివేల మున్నూటయేఁబండ్రు
వీరభటులును గలయది యొక్కయక్షౌహిణి యయ్యె నట్టియక్షౌహిణులు పదు
నెనిమిదింట సన్నద్ధు లై కురుపాండవులు యుద్ధంబు సేయుటంజేసి యీశమంత
పంచకంబు కురుక్షేత్రంబు నాఁ బరంగె నట్టికురుక్షేత్రంబునందు. 81

చ. ప్రతిహతశత్రువిక్రముఁడు పాండవవంశవివర్ధనుండు సు
వ్రతుఁడు పరీక్షిదాత్మజుఁ డవద్యవిదూరుఁ డుదారకీర్తి ని
ర్మితవివిధాధ్వరుండు జనమేజయుఁ డవ్వజనపాలుఁ డుత్తమ
స్తుతమతి దీర్ఘసత్ర మజియింతుం డొనరించె శుభాభికాంక్షి యై. 82

వ. ఆప్రదేశంబునకు సరమ యను దేవశునికొడుకు సారమేయుం డనుకుర్కురకుమా
రుండు క్రీడార్థంబు వచ్చి క్రున్నురుచున్న నలిగి జనమేజయుతమ్ములు శ్రుతసేనుం
డును భీమసేనుండును నుగ్రసేనుండును ననువార లాసారమేయు నడిచిన నది
యజుచుచుం బఱతెంచి తమతల్లికిం జెప్పిన నాసరమయు నతికోపాన్విత యై జనమే
జయునొద్దకు వచ్చి యిట్లనియె. 83

క. క్షితినాథ కడు నకరుణా, న్వితు లై నీతమ్ము లతివివేకవిదూరుల్
మతిఁ దలఁపక నాపుత్త్రకు, నతిబాలకు ననపరాధు నడిచిరి పెలుచన్. 84

క. తగు నిది తగ దని యెదలో, నగవక సాధులకుఁ బేదవారల కెగ్గుల్
మొగిఁ జేయు దుర్వినీతుల, కగు ననిమిత్తాగమంబు లయినభయంబుల్. 85

వ. అని సరమ యదృశ్య యైన నతివిస్మితుండై జనమేజయుండు గొన్నిదినంబులకు
దీర్ఘసత్రంబు సమాప్తంబు సేసి హస్తిపురంబునకుం జని యందు సుఖం బుండి
యొక్కనాఁడు దేవశునీవచనప్రతికారార్థంబు శాంతికపౌష్టిక క్రియలు నిర్వర్తింప
ననురూపపురోహితు నన్వేషించుచు ననేకమునిగణాశ్రమంబులకుం జని యొక్క
మునిపల్లెం గని యందు శ్రుతశ్రవసుం డనుమహామునిం గని నమస్కరించి
యిట్లనియె. 86

క. కరుణించి యిండు నాకుం, బురోహితునిఁ గాఁగ మీసుపుత్త్రుఁ బవిత్త్రుం
బరమతపోనైష్ఠికు భా, సురయమనియమాభిరాము సోమశ్రవసున్. 87

వ. అని యడిగి వానియనుమతంబున సోమశ్రవసుం దనకుం బురోహితుం గావించు
కొని వాని నభీష్టసత్కారంబుల సంతుష్టునిం జేసి తదుపదేశంబున.

ఉ. ఆయతకీర్తితో వివిధయాగములన్ సురధారుణీసురా
మ్నాయము నాహుతాహుతి సమంచితదక్షిణ లిచ్చి తన్పుచుం
జేయుచు నుండె రాజ్యము విశిష్టజనస్తుతవర్ధమానల
క్ష్మీయుతుఁ డుత్తముండు జనమేజయుఁ డాదిన రేంద్రమార్గుఁ డై. 89

వ. ఇట్లనవరతశాంతికపౌష్టిక క్రియలు నిర్వర్తించుచు గురుదేవమహీదేవతర్పణాభి
రతుం డై యుండునంత. 90

క. పంకజభవసన్నిభుఁ డఘ, పంకక్షాళనమహాతపస్సలిలుఁ డనా
తంకమతి వైలశిష్యుఁ డు, తంకుం డనుమునివరుండు దద్దయు భక్తిన్. 91

క. గురుకులమునందు గురులకుఁ, బరిచర్య లొనర్చి తా నపరిమితనిష్ఠా
పరుఁడై జ్ఞానము వడసెను, గురుదయ నణిమాదికాష్ఠగుణములతోడన్. 92

ఉతంకుండు పౌష్యమహాదేవికుండలంబులం దేఁ బోవుట.

వ. అయ్యుతంకుండు గురుహితకార్యధురంధరుం డయి గురుపత్నినియోగంబునం బౌష్యం డనురాజుదేవికుండలంబులం బ్రతిగ్రహించి తేరం బూని వనంబులో నొక్కరుండ చనువాఁడుర నొక్కమహోక్షంబు నెక్కి చనుదెంచువాని నొక్కదివ్యపురుషుం గని వానిపన్నినవృషభగోమయభక్షణంబునేసి యమ్మహాత్ము ననుగ్రహంబు వడసి యతిత్వరితగతిం జని పౌష్యమహారాజుం గాంచి దీవించి గృహీతసత్కారుం డై యిట్లనియె. 93

తే. ఏను గుర్వర్థ మర్థి నై కమానవేశ, కడఁగి వచ్చితి నిపుడు నీకడకు వేడ్క
దండితారాతి నీదేవికుండలమ్ము, లిమ్ము నాపూనిక యిది సఫలమ్ము గాఁగ. 94

వ. అనినం బౌష్యం డిట్టిమహాత్మున కేఁ గాంచితిఁ గృతార్థుండ నైతి ననిమనంబున సంతసిల్లి యుతంకున కిట్లనియె నయ్యా మదీయధర్మపత్ని యక్కుండలంబులు దొడుగ నవసరం బై యున్నయది మద్వచనంబున వాని నిప్పించుకొమ్మనిన నుతంకుం డంతనిపురంబునకుఁ జని పౌష్యమహాదేవిం గానక క్రమ్మటి పౌష్యపాలికి వచ్చి నీదేవి నెందును గానక యిట వచ్చితి నీవ యక్కుండలంబులు దెప్పించి యిమ్మనిన నుతంకునకుఁ బౌష్యం డిట్లనియె. 95

క. భూవినుత నిన్నుఁ ద్రిభువన, పావను నశుచి వని యెట్లు గా పలుకఁగ నగు న
ద్దేవి పవిత్ర పతివ్రత, గావున నశుచులకు గానఁ గా దనవద్యా. 96

వ. అనిన విని యుతంకుం డప్పుడు దలంచి యావృషభగోమయభక్షణంబున నైన యశుచిభావంబునఁ గాకేమి యప్పరమపతివ్రత మదీయదృష్టిగోచర గా కున్న దయ్యె నని పూర్వాభిముఖుం డయి శుద్ధోదకంబులం బ్రక్షాళితపాణిపాదవదనుం డయి యాచమించి పౌష్యానుమతంబున నద్దేవియొద్దకుం జనిన నదియును నమ్మహా మునికి నమస్కరించి కుండలమ్ము లిచ్చి యిట్లనియె. 97

క. తనకుఁ డీకుండలము ల, పేక్షించుచు నుండువాఁ డగుభేద్యుఁడు మాయా
దక్షుండు వానివలన ను, రక్షితముగఁ జేసి చనుము గ రవినిభతేజా. 98

వ. అనిన నుతంకుం డట్ల చేయుదు నని యద్దేవి వీడ్కొని రాఁ బౌష్యం డయ్యా నీవతిథివి మాయింటఁ గృతభోజనుండ వై పొమ్మని తనియించిన నొడంబడి యుతంకుండు గుడుచుచో నన్నంబు కేశదుష్టం బై నరోసి కరం బలిగి యిట్లు పరీక్షితం బైనయశుద్ధాన్నంబు వెట్టినాఁడ వంధుండ వగు మని శాపం బిచ్చిన నల్పదోషంబున నాకు శాపం బిచ్చినవాఁడవు నీవనపత్యుండ వగు మని ప్రతి శాపం బిచ్చిన నుతంకుండు నేనపత్యుండఁ గా నోప దీనిం గ్రమ్మటింపు మనినఁ బౌష్యం డిట్లనియె. 99

ఉ. నిండుమనంబు నవ్యనవనీతసమానము పల్కు దారుణా
ఖండలశస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు నిక్క మీ
రెండును రాజులందు విపరీతము గావున విప్రుఁ డోపు నో
పం డతిశాంతుఁ డయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఁజేయఁగన్. 100

తక్షకుండు గుండలంబు లపహరించుట.

వ. కావున నా కశక్యంబు నీయిచ్చినశాపంబు గ్రమ్మఁజేయు మనిన నుతంకుం డట్లైని నీకు నల్పకాలంబున శాపమోక్షం బగునని పౌష్యునకు ననుగ్రహించి మగిడి పోవునెడ గురుపత్నికిఁ గుండలంబు లీఁ గంటి నని మనంబున సంతోషించి చనువాఁ డెదుర నొక్కజలాశయంబు గని శుచిప్రదేశంబునఁ దనచేతికుండలంబులు వెట్టి యాచమించు చున్నంతఁ దనతోడన వచ్చి తక్షకుండు నగ్నవేషధరుం డై యకుండలంబులు గొని పాతిన నుతంకుండును వానిపిఱుందన పాఱి పట్టికొనుడు.

క. విడిచి దిగంబరవేషము, విడువక మణికుండలములు గ్రేవి విషధరపతి యే
ర్పడ నిజరూపముతో న, ప్పుడ యహిలోకమున కరిగె భూవివరమునన్. 102

వ. ఉతంకుండును వానితోడన తగిలి యవ్వివరంబున నురగలోకంబున కరిగి నాగ పతులనెల్ల నిట్లని స్తుతియించె. 103

చ. బహువనపాదపాబ్ధికులశైలపర్వతపూర్ణ సరస్సరస్వతీ
సహితమహామహీధర మశేషజగత్సహనాళిఁ దాల్చి దు
స్సహతరమూర్తికిఁ జలధిశాయికిఁ బాయక శయ్య యైనయ
య్యహిపతి దుష్కృతాంతకుఁ డశేషుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్.

చ. అరిదితపోవిభూతి నమరాధిపులబాధలు వొంద కుండఁగా
నురగుల నెల్లఁ గాచినమహాహీంద్రగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్ర రత్నరుచిరాశోభితపాదున కద్రినందనే
శ్వరునకు భూషణం బయినవాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 105

ఉ. దేవమనుష్యలోకములఁ గ్రేవి గ్రమ్మరుచుఁ విపులప్రతాపసం
భావితశక్తిశౌర్యులు నపారవిషోత్కటకోపవిస్ఫుర
త్కానకతాపితాఖిలవిషద్రులు నైనమహానుభావు లై
రావతకోటి ఘోరఫణిరాజులు మాకుఁ బ్రసన్నులయ్యెడున్. 106

ఉ. గోత్రమహామహీధరనికుంజములఁ విపినంబులం గురు
క్షేత్రమునం బ్రకామగతిఖేలన నొప్పి సహాశ్వసేనుఁ డై
ధాత్రిఁ బరిభ్రమించు బలదర్పపరాక్రమదక్షుఁ డీక్షణ
శ్రోత్రవిభుండు దక్షకుఁడు శూరుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 107

వ. అని యిట్లు నాగకులంబునెల్ల స్తుతియించి యందు సితాసితతంతుసంతానప
ననువయించు చున్నవారి నిద్దఱ స్త్రీలను ద్వాదశారచక్రంబుం బరివ

చున్న వారి నార్వురఁ గుమారుల నతిప్రమాణతురంగంబు నెక్కినవాని మహా తేజస్వి నొక్క దివ్యపురుషుం గని విపులార్థవంతంబు లైనమంత్రంబుల నతి భక్తియుక్తుం డై స్తుతియించినం బ్రసన్నుం డై యద్దివ్యపురుషుం డయ్యుతంకున కిట్లనియె. 108

క. మితవచన నీయథార్థ, స్తుతుల కతిప్రీతమానసుఁడ నైతి ననిం
దితచరిత నీకు నభివాం, ఛిత మెయ్యది దానిఁ జెపుమ రే చేయుము ననినన్. 109

వ. ఉతంకుండు గరంబు సంతసిల్లి యిన్నాగకులం బెల్ల నాకు వశం బగునట్టులుగ ననుగ్రహింపు మనిన నప్పురుషుం డట్లేని నీయశ్వకర్ణరంధ్రస్థానంబు సేయు మనిన వల్లె యని తద్వచనానురూపంబు సేయుడుఁ దత్క్షణంబ. 110

శా. పాతాళైకనికేతనాంతరమునం రే బర్వెం దదశ్వాఖిల
స్రోతోమార్గవినిర్గతోగ్రదహనార్చుల్ పన్నగవ్రాతముల్
భీతిల్లెఁ భుజగాధినాథుమనముఁ రే భేదిల్లెఁ గల్పాంతసం
జాతప్రోద్ధతబాడబానలశిఖారేశంకాధికాతంక మై. 111

తక్షకుండు కుండలంబులం దెచ్చి యుతంకున కిచ్చుట.

క. శంకరనిభుఁ డగువిప్రుభ, యంకరకోపాగ్నియొక్కరే యనుచును జా తా
తంకుఁ డయి కుండలంబు లు, తంకునకును దెచ్చి యిచ్చెఁ రే దక్షకుఁ డంతన్. 112

వ. ఇట్లు నాగలోకంబునకెల్ల మహాక్షోభంబు గావించి తక్షకుచేతఁ గుండలంబులు గొని యుతంకుఁ డాత్మగతంబున. 113

సీ. కుండలమ్ములు వేగ రే కొనిరమ్ము నాలవ, నాఁటికి నని పూని రే నన్నుఁ బనిచె
గురుపత్ని నేఁడ యరేక్కుండలంబులు దొడ్డు, దివస మీదివస మరేతిక్రమింప
కుండంగఁ బోక యెరేట్లొడఁగూడు నిన్నాగ, భవన మెప్పాట వెరేల్వడఁగఁ బోలు
నేఁడు వ్రోవనినాఁడు రే నిష్ఫలం బిమ్మహీ, యత్నమంతయు నని రే యధికచింతఁ

ఆ. దవిలియున్న యయ్యురేతంకునభిప్రాయ, మెఱిఁగి దివ్యపురుషుఁ రే డిట్లు లనియె
నీహయంబు నెక్కి రే యేఁగుమ యిది వడి, గలదు మనసుకంటె రే గాడ్పుకంటె.

వ. అనవుడు నద్దివ్యపురుషువచనంబున నత్తురంగంబు నెక్కి తత్క్షణంబ యయ్యుతం కుండు గురుగృహంబునకు వచ్చె నిట గురుపత్ని యు శుచిస్నాత యై నూతనపరిధాన శోభిత యై యక్కుండలంబులు దొడుగ నవసరం బైన నుతంకాగమనంబు గోరు చున్న యప్పు డయ్యుతంకుం గని తద్దయు సంతసిల్లి తదానీతరత్నకుండలభూషిత యై బ్రాహ్మణులం బూజించి నిజసంకల్పితమహోత్సవం బొనరించె నట్లు గురు కార్యంబు నిర్వహించినయుతంకుం జూచి గురుం డిట్లనియె. 115

చున్న పౌష్యపోలికిఁ, బోయి కడుం బెద్దదవ్వు రే పోయినయ ట్లు
తవిమలతపోమహి, మా యిన్నిదినంబు లేల రే మసలితి చెపుమా. 116

వ. అనిన నుతంకుం డిట్లనియె నయ్యా మీయానతిచ్చినట్ల మసల వలవదు తక్షకుం డనుదుష్టోరగంబు సేసినవిఘ్నంబున నింత మసలవలసె వినుఁడు మిమ్ము వీడ్కొని చనువాఁడ నెదుర నొక్కమహోక్షంబు నెక్కి చనుదెంచువాని మహాతేజస్వి నొక్కదివ్యపురుషుం గని వానిపన్నినవృషభగోమయభక్షణంబు సేసి చని పౌష్య మహాదేవికుండలంబులు ప్రతిగ్రహించి వచ్చి తక్షకుచేత నపహృతకుండలుండ నై వానిపిఱుందన పాతాళలోకంబునకుం బోయి నాగపతుల నెల్ల స్తుతియించి యందు సితాసితతంతుసంతానపటంబు ననువయించు చున్నవారి నిద్దఱ స్త్రీలను ద్వాదశారచక్రంబుఁ బరివర్తింపించుచున్నవారి నార్వురఁ గుమారుల నతిప్రమాణతురగారూఢుం డైనయొక్కదివ్యపురుషుం గని తత్ప్రసాదంబునఁ గుండలంబులు వడసి తచ్చాదేశంబున నత్తురంగంబు నెక్కి వచ్చితి నిది యంతయు నేమి నా కైతింగింపుఁ డనిన గురుం డిట్లనియె. 117

సీ. అప్పురుషుం డింద్రుఁ డయ్యుఁ మైరావ, తంబు గోమయ మమృతంబు నాగ
భువనంబులోఁగన్నఁ బొలఁతు లిద్దఱు ధాత,యనువిధాతయువారియనయించు
సితకృష్ణతంతురాజితతంత్ర మది యహో, రాత్రంబు ద్వాదశారములుగలుగు
చక్రంబు మాసాత్మసంవత్సరంబు గు, మారు లయ్యార్వురమతియు ఋతువు

ఆ. లత్తురంగ మగ్ని యప్పురుషుండు ప, ర్జన్యుఁ డింద్రసఖుఁడు సన్నుతీంద్ర
యాది నింద్రుఁగాంచి యమృతాశి వగుట నీ, కభిమతార్థసిద్ధి యయ్యె నయ్య.

క. కర మిష్టము సేసితి మా, కరిసూదన దీన నీకు నగు సత్ఫలముల్
గురుకార్యనిరతు లగున, త్పురుషుల కగు టరుదె యధికపుణ్యఫలంబుల్. 119

వ. నీవలనం బరమసంప్రీతహృదయుండ నయితి నీవును గుర్వర్థంబునందు ఋణవిముక్తుండ వయితివి నిజేచ్ఛ నుండు మనినఁ దదనుజ్ఞ నడసి యుతంకుం డనేకకాలంబు దపంబుసేసె నట్టియుతంకుండు దక్షకుచేసినయపకారంబునకుం బ్రతీకారంబు సేయం జింతించి యొక్కనాఁడు జనమేజయుపాలికిం బోయి యిట్లనియె. 120

చ. మితహితసత్యవాక్య జనపమేజయ భూజనవంద్య యేను సు
స్థితి గురుదేవకార్యములు సేయఁగఁ బూను టెఱింగి వంచనో
న్మతమతి యై యకారణమ నా కపకారము సేసెఁ దక్షకుం
డతికుటిలస్వభావుఁడు పరాత్మవిశేషవివేకశూన్యుఁ డై. 121

వ. మఱి యదియునుం గాక. 122

చ. అనవరతార్థదానయజనాభిరతు భరతాన్వయాభివ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయసన్నిభు భవ
జ్జనకుఁ బరీక్షితు భుజగరాజాల్తుఁ డసహ్యవిషోగ్రధూమకే
తనహతిఁ జేసి చేసె నతిదారుణు గృతాంతనికేతనాతిథిన్. 1?

ఉ. కా దన కిట్టిపాటియపకారముఁ దక్షకుఁ డేకవిప్రసం

*బోదనఁజేసి చేసె నృపకోపుంగవ నీవు ననేకభూసురా
పాదితసర్వయాగమున కేభస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతిఁ హుతవహాహో గ్రసమగ్రశిఖాచయంబులన్. 124

ఉ. ప్రల్లదుఁ డైనయొక్కకులకోపంసనుచేసినదానఁ దత్కులం
బెల్లను దూషితం బగుటఁ జేయమియపూర్వము గావునఁ మహీ
వల్లభ తక్షకాధమునెోవంబున సర్వము లెల్ల నగ్నిలోఁ
ద్రెళ్ళఁగ సర్పయాగ మతికోధీయుత చేయుము విప్రసన్నిధిన్. 125

వ. అని యిట్లయ్యుతంకుండు జనమేజయునకు సర్పయాగబుద్ధి పుట్టించె ననిన విని
శౌనకాదిమహామును లక్కథకున కిట్లనిరి. 126

చ. అమితజగద్భయంకరవికోపాగ్నియు నప్రతిహన్యమానవీ
ర్యముఁ గలయట్టిసర్పముల కాజనమేజయుచేయుసర్పయా
గమున నుదగ్రపావకశిఖాతతులం దొరఁగంగఁ గారణం
బమలచరిత్ర యేమి చెపుమోమయ్య వినం గడువేడ్క యయ్యెడున్. 127

వ. అని యడిగిన వారికి నక్కథకుం డిట్లని చెప్పెఁ దొల్లి సర్పకులజనని యైనకద్రు
వశాపంబుకారణంబునంజేసి జనమేజయుసర్పయాగంబున సర్పభక్షకుం డైన
యగ్నియందు సర్పంబులకెల్ల నకాండప్రళయం బైన దాని భృగువంశజుం డైన
రురుండు గావించుసర్పఘాతంబు సహస్రపాదుం డుడిగించినట్లు జరత్కారుసుతుం
డైనయస్తికుం డుడిగించె దీని సవిస్తరంబుగాఁ జెప్పెద దత్తావధానుల వైవినుం
డని భృగువంశకీర్తనంబు నస్తికుచరితంబును జెప్పం దొడంగె. 128

సీ. భృగుఁ డనువిప్రుండు కేమగువఁ బులోమ యఁ, దాని గర్భిణీ దనకోధర్మపత్ని
నగ్నిహోత్రమునకు కే నగ్నులు విహరింపు, మని పంచి యభిషేచకానార్థ మరుగ
నంతఁ బులోముఁ డఁ కేవింతరక్కసుఁ డగ్ని, హోత్రగృహంబున కేఁ జొయ్య వచ్చి
యత్తన్వీఁ జూచి యుకోన్మత్తు డై యెవ్వరి, సతి యిది సెప్పుమా కే జాతవేద

ఆ. యనఁగ నగ్ని దేవుఁ కే డనృతంబునకు విప్ర, శాపమునకు వెఱచి కే శాపభయము
దీర్చుకొనఁగఁ బోలు కే దీర్వ రా దనృతాభి, భాషణమున నైనకోపచయము.

వ. అని విచారించి యప్పరమపతివ్రత భృగుపత్ని యని కలగూపుఁ జెప్పిన నప్పులో
ముండు నిది నాకుఁ దొల్లి వరియింపంబడిన భార్య పదంపడి భృగుండు పెండ్లి
యయ్యె నని వరాహరూపంబున నాసాధ్వి నతిసాధ్వసచిత్త నెత్తికొని పర్వం
బర్వం దద్గర్భంబున నున్నయర్భకుండు గరం బలిగి కుత్సిచ్యుతుం డై చ్యవనుండు
నాఁ బరఁగె నమ్మునికుమారుని. 130

---

* 'బుద-నిశామనే' అనుధాతువుననుండి సంబోదన అని తెలియునది. 'పాదనఁజేసి జేసె నృప
ని పాఠాంతరము. ఈపద్యము పెక్కుప్రతులందు నియ్యెడఁ గానుపింపకున్నది.

చ్యవనునివలనఁ బులోమునిఁడను రాక్షసుండు చచ్చుట.

క. సముదితసూర్యసహస్రో, పమదుస్సహతేజు జగదుపప్లవసమయా
సమదీప్తితీవ్రపావక, సముఁ జూచుచు ననుర భస్మసాత్కృతుఁ డయ్యెన్. 131

వ. పులోమయు నకొక్కడుకు భృగుకులవర్ధను నెత్తికొని నిజాశ్రమంబునకు వచ్చె ముందర నారక్కసునకు వెఱచి యకోకమలి యేడ్చుచుం బోయినఁ దదాబ్ప్ప ధారాప్రవాహంబు మహానది యై తదాశ్రమసమీపంబునం బాతిన దానికి వధూసర యనునామంబు లోకపితామహుండు సేసె నంతఁ గృతస్నానుం డై భృగుండు సనుదెంచి బాలార్కుండునుంబోనిబాలకు నెత్తికొని యున్ననిజపత్నిం జూచి యసుర సేసినయపకారంబున కలిగి యయ్యసుర ని న్నె ట్లెఱింగె నెవ్వరు సెప్పి రనిన విని పులోమ యిట్లనియె. 132

క. ఈయగ్నిదేవుఁ డసురకు, నోయన చెప్పటయు విని మహోగ్రాకృతితో
నాయసుర నన్ను సూకర, మై యప్పుడ యెత్తికొని రహీయంబునఁ జనుచోన్.

క. కుక్షిచ్యుతుఁ డై సుతుఁ డా, రాక్షసు భస్మంబు సేసి రా రాజితశక్తిన్
రక్షించె నన్ను ననవుడు, నాక్షణమ ముసీంద్రుఁ డగ్ని రా కతిరోషమునన్. 134

వ. నీ వతిక్రూరుండవు సర్వభక్షకుండవు గమ్మని శాపం బిచ్చిన నగ్నిదేవుం డిట్లనియె.

క. తనయెఱిఁగినయర్థం బొరుఁ, డనఘూ యిది యెట్లు సెప్ప రా మని యడిగినఁ జె
ప్పనినాఁడును సత్యము సె, ప్పనినాఁడును ఘోరనరకకోపంకమునఁ బడున్. 136

వ. కావున నే నసత్యభయంబునకు వెఱచి యకోకమలి భృగుపత్ని యని కలరూపుఁ జెప్పితి నఖిలజగత్కర్మసాక్షి నై యుండి యసత్యం బెట్లు వలుక నేర్తు నది నిమిత్తంబుగా నీవు నాకు శాపం బిచ్చిన నే నలిగి నీకుఁ బ్రతిశాపం బీ నోపనివాఁడను గాను వినుము. 137

చ. అడిచినఁ దిట్టినఁ మఱి మహాపరుషంబులు పల్క యల్కతోఁ
బొడిచిన నుత్తమద్విజులు రా పూజ్యులు వారల కెగ్గు సేసినం
జెడు నిహాముం బరంబు నిది రా సిద్ధము గావు సెఱింగి భక్తి నె
ప్పుడు ధరణీసురోత్తములఁ రా బూజలఁ దన్పుదు నల్ల నోడఁదున్. 138

వ. నీవు బ్రాహ్మణుండవు నీ వెద్ది సేసిన నీక చను లోకహితుండ నయిననాకు శాపం బిచ్చి లోకంబుల కెల్లఁ జెట్ట సేసితి వ దెట్లనిన వేదోక్తంబు లయిననిత్యనైమిత్తిక బలివిధానంబులందు మహాద్విజులచేత నాయందు వేల్వంబడిన హవ్యకవ్యంబులు నాముఖంబునన దేవపితృగణంబులుపయోగింతు రట్టియేను సర్వభక్షకుండ నై యశుచి నైనఁ గ్రియానివృత్తి యగుఁ గ్రియానివృత్తి యైన లోకయాత్ర లేకుండు నని యగ్ని భట్టారకుండు నిఖిలలోకవ్యాప్తం బైనతనమూర్తి నుప సంహరించిన. 139

సీ. త్రేతాగ్ను లెల్లను రా దేజరిల్లమిఁ జేసి, క్రతుకృత్యములు వినిర్గతము లయ్యె

నగ్నిహోత్రములందు నే నొపాసనాదిసా, యంప్రాతరాహుతు నే లంత నుడిగె
దేవతార్చనలందు నే దీపధూపాదిస, ద్విధులు వ ర్తిల్లక నే విరతిఁ బొందెఁ
బిత్కకార్యములఁ బిత్కపిండయజ్ఞక్రియ, లడఁగె విచ్ఛిన్నంబు నే లై ధరిత్రి

ఆ. నంత జనులు సంభ్రమాక్రాంతు లై మహా, మునులకడకుఁ జనిరి మునులు నమర
వరులకడకుఁ జనిరి వారును వారును, బ్రహ్మకడకుఁ జనిరి భయము వొంది.140

వ. బ్రహ్మయు భృగుశాపనిమి త్తంబున నగ్నిభట్టారకునుపసంహారంబును సకలలోక
వ్యవహారవిచ్ఛేదంబును నెఱింగి యగ్ని దేవు రావించి యిట్లనియె. 141

చ. ప్రకటితభూతసంతతికి నే భ ర్తవు నీవ చరాచర ప్రపృ
త్తికి మఱి హేతుభూతుఁడవు నే దేవముఖుండవు నీవ లోకపా
వకుఁడవు నీవ యిట్టియనవద్యగుణుండవు నీకు విశ్వభా
రకభువనప్రవ ర్తనపరాఙ్ముఖభావముఁ బొందఁ బాడియే. 142

వ. అమ్మహామునివచనం బమోఘంబు గావున నీవు సర్వభక్షకుండవయ్యును శుచుల
యం దెల్ల నత్యంతశుచి వై పాత్రులయం దెల్లఁ బరమపాత్రుండ వై పూజ్యు
లయం దెల్ల నగ్రపూజ్యుండ వై వేదచోదితవిధానంబులయందు విప్రసహా
యుండ వై భువనంబుల నడపు మని విశ్వగురుండు వైశ్వానరుం బ్రార్థించి
నియోగించి భృగువచనంబు ప్రతిష్ఠాపించె నట్టిభృగువకుఁ బుత్త్రుం డై పుట్టి
పరఁగిన. 143

క. చ్యవనునకు సుకన్యక కు, ద్భవ మయ్యె ఘనుండు ప్రమతి నే ప్రమతికి నమ్మౌ
ద్భవ యగుఘృతాచికిని భా, ర్గవముఖ్యుఁడు రురుఁడు వుట్టెఁ నే గాంతియుతుం డై.

వ. అట్టిరురుం డనుమునివరుండు విశ్వావసుం డనుగంధర్వరాజునకు మేనకకుం బుట్టిన
దాని స్థూలకేశుం డనుమహామునినివాసంబునఁ బెరుఁగుచున్న దాని రూపలావణ్య
గుణంబులఁ బ్రనుదాజనంబులయం దెల్లనుత్కృష్ట యగుటంజేసి ప్రమద్వర యన
నొప్పు చున్నకన్యక నతిస్నేహంబున వివాహంబు గా నిశ్చయించి యున్నంత.145

ప్రమద్వర సర్పదష్ట యై చచ్చి మరల బ్రదుకుట.

తే. కన్నియలతోడ నాడుచు నే నున్నదానిఁ, బొదమర్దిత మై యొక్కపన్నగంబు
గఱచెఁ గన్నియ లందఱు నేవెఱచి పఱచి,యఱచుచుండఁ బ్రమద్వర నేయవనిఁ ద్రెళ్లె.

వ. దాని నెఱింగి కరుణాకలితహృదయు లై గౌతమ కణ్వ కుత్స కౌశిక శంఖపాల
భరద్వాజ వాలఖి ల్యోద్దాలక శ్వేతకేతు మైత్రేయప్రముఖులు ప్రమతియు
రురుండు నున్నస్థూలకేశాశ్రమంబునకు వచ్చి విషవిగతప్రాణ యై పడియున్న
యక్కన్యకం జూచి దుఃఖితు లై యుండ నచ్చోట నుండ నోపక రురుండు
శోకవ్యాకులహృదయుం డై యేకతంబ వనంబునకుం జని. 147

చ. అలయక యేన దేవయజనాధ్యయనవ్రతపుణ్యకర్మముల్
సలుపుదునేని నేన గురునిసద్ద్విజభక్తుఁడనేని నేన య

త్యలఘుతపస్వినేని దివిజాధిపభూసురులార మన్మనో
నిలయకు నీప్రమద్వారకు నే నిర్విష మయ్యెడు నేఁడు మీఁదయన్. 148

చ. అపరిమితాజ్ఞఁజేసియు మహాపురుషుల్ విషత త్త్వసంహితా
నిపుణులు మంత్రతంత్రములు నే నేర్చి విధించియు దీనికిఁ విష
వ్యపగత మైనజీవ మది నే వచ్చునుపాయము సేయరొక్కొ నా
తపము ఫలంబు నధ్యయనమేదానఫలంబులు నిత్తు వారికిన్. 149

వ. అని దీనవదనుండై యాక్రోశించువానికి నాకాశంబున నుండి యొక్కదేవదూత
యిట్లనియె నయ్యా కాలవశం బయిన నెవ్వరికిం దీర్ఘం దరంబు గా దొక్క
యుపాయంబు గలదు చేయ నోపుదేనిఁ జెప్పెద వినుము నీయాయుష్యంబునం
దర్ధం బిక్కన్య కిమ్మనిన రురుం డట్ల చేయుమ నని తనయాయుష్యంబునం దర్ధం
బక్కన్యక కిచ్చిన నక్కోమలి దొల్లింటికంటె నధికశృంగారసమన్విత యై విష
నిర్ముక్త యయ్యె నట్లు దేవదూత ధర్మరాజానుమతంబునఁ దనచెప్పినయుపా
యంబునం బ్రమద్వరను బంచత్వంబువలనం బాపె రురుండును దాని వివాహం
బై యిష్టోపభోగంబుల ననుభవించుచు నుండి. 150

క. తనసతి కపకారము సే, సినపాముల కలిగి బాధ నే సేయుదు నని చి
క్కనిదండము గొని పాములఁ, గనినప్పుడ యముఁవఁ దొడఁగె నే గహనములోనన్. 151

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ నే ద్రిమ్మరుపాముల రోసి రోసి ని
ష్ఠురతరదీర్ఘదండమున నే డొల్లఁగ వ్రేయుచు వచ్చి వచ్చి య
య్యెర నొకడుండుభం బనునహిం గని వ్రేయఁగ దండ మెత్తుడున్
హరి హరి యంచు డుండుభమహాహి భయంపడి పల్కు భార్గవున్. 152

మత్తకోకిలము. ఏమికారణ మయ్య పాముల నే కేల యల్గితి వీవు తే
జోమయుండవు బ్రాహ్మణుండవు నే సుప్రతుండవు నావుడుం
బాము లె గ్గొనరించె మత్ప్రియభామ కేను రురుండ ను
ద్దామసత్త్వుఁడ నిన్ను నిప్పుడ నే దండతాడితుఁ జేసెదన్. 153

వ. అని రురుం డలిగి కృతాంతకరదండంబుంబోనితనదండం బెత్తికొనుచుఁ దత్క్షణంబ
డుండుభంబు మునియై యెదుర నిలిచినం జూచి రురుం డిట్లనియె. 154

క. ఉరగమ వై యుండి మునీ, శ్వరవేషముఁ దాల్చి యున్నవేవడు వెంతయు న
చ్చెరు విది యెట్టులు నావుడు, రురునకు నిట్లనియె మునివరేరుం డనురక్తిన్.

వ. ఏను సహస్రపాదుం డనుమునిముఖ్యుండ నాసహాధ్యాయుండు ఖగముఖుండను
మునిముఖ్యుం డగ్నిహోత్రగృహంబున నున్న నే నపహాసార్థంబు తృణమయ
సర్పం బమ్మునిపై వైచిన నతం డులికి పడి నా కలిగి నీవు నిర్వీర్యం బై నయుర
గంబ వగుమని శాపం బిచ్చిన నేనును మేలంబు సేసిన నాపయి నింత యలుగ

నేల తుమియింపు మనినం బ్రసన్నుం డై ఖగముఖుండు నావచనం బమోఘుంబు గావునఁ గొండొకకాలంబు డుండుభం బై యుండి భార్గవకులవర్ధనుం డైన రురుం గనినయప్పుడు శాపవిముక్తుండ వగుదు వని సహస్రపాదుండు రురునకుఁ దనవృత్తాంతం బంతయుం జెప్పి వెండియు నిట్లనియె. 156

ఉ. భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు గే వుట్టుడుఁ దోడన పుట్టు నుత్తమ
జ్ఞానము సర్వభూతహితగేసంహితబుద్ధియుఁ జిత్తశాంతియున్
మానమదప్రహీణము సగేమత్వము సంతతవేదవిధ్యను
ష్ఠానము సత్యవాక్యము దృఢవ్రతముం గరుణాపరత్వమున్. 157

న. అయ్యా నీవు బ్రాహ్మణుండవు భృగువంశసముత్పన్నుండవు సర్వగుణసంపన్నుండ విది యేమి దొడంగి తిట్టిదారుణక్రియారంభంబు క్షత్త్రియులకుం గాక బ్రాహ్మణులకుం జనునే బ్రాహ్మణు లహింసాపరు లొరులు సేయుహింసలు వారించుపరమ కారుణ్యపుణ్యమూర్తులు జనమేజయుం డనుజనపతిచేయుసర్పయాగంబునందుఁ గద్రూశాపంబున నయ్యెడుసర్పకులప్రళయంబును భవత్పితృశిష్యుం డయిన యస్తికుం డనుబ్రాహ్మణుండ కాఁడె యుడిగించె నని చెప్పి సహస్రపాదుండు రురునకు సర్పఘాతంబునం దుపశమనబుద్ధి పుట్టించె ననిన విని శౌనకాదిమహా
మును లక్కథకున కిట్లనిరి. 158

ఆ. ఒరులవలనఁ బుట్టుగేనోటమియును నెగ్గుఁ, బొరయ కుండ నరసి గే పుత్త్రవరులఁ
దగిలి కాచునట్టిగేతల్లి సర్పములకు, నేల యలిగి శాప గే మిచ్చె నయ్య. 159

వ. అని సౌపర్ణాఖ్యానశ్రవణకుతూహలపరు లై యడిగిన. 160

ఉ. రాజకులాగ్రగణ్య మృగగేరాజపరాక్రమ రాజరాజ వి
భ్రాజితశుభ్రకీర్తిపరిగేపాండురసర్వదిగంతరాళ ఘో
రాజిముఖోపలబ్ధవిజగేయప్రమదాశ్రితబాహుదండ ని
స్తేజితవైరివీర కులగేదీప మృడప్రియ విష్ణువర్ధనా. 161

క. ఆదిక్షత్త్రచరిత్ర ధ, రాదేవాశీఃపరంపగేరావర్ధితని
తోద్యదయ సతోద్యదిత విమ, లాదిత్యతనూజ విక్రమాదిత్యనిభా. 162

తోటకము. నిరవద్యనశేశ్వర గే నిత్యనిరం, తరధర్మమతీ గుణగేధామ జగ
త్పరిపూరితకీర్తివిగేభాసి విభా, కరతేజ నృపోత్తమ గే కాంతినిధీ. 163

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం దాదిపర్వంబున ననుక్రమణికయును బౌష్యోతంకమాహాత్మ్యంబును భృగువంశ కీర్తనంబు నన్నది ప్రథమాశ్వాసము. 164

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము – ద్వితీయాశ్వాసము.

వనితావల్లభ వేఁ
గీవిషయాధీశ కావ్యగీతప్రియ నా
నావనినాథకిరీటత
టీవిలసద్రత్నసంఘటితపదకమలా.

కద్రూవినతలు పుత్త్రులం గోరి పడయుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నాదియుగంబునం గశ్యప ప్రజాపతిభార్య లైనకద్రువయు వినతయు ననువారలు పుత్త్రార్థిను లై యనేక సహస్రవర్షంబులు గశ్యపు నారాధించినం గశ్యపుండును బ్రసన్నుం డై మీకోరిన వరంబు లిచ్చెద వేఁడుం డనిన. 2

తరలము. అనలతేజులు దీర్ఘదేహులు గా నైనయట్టితనూజులఁ
వినుతసత్త్వులఁ గోరెఁ గద్రువ గా వేవురం గడువేడ్కతో
వినత గోరె సుపుత్త్రులఁ భుజగావీర్యవంతుల వారికం
టెను బలాధికు లైనవారిఁ గగిడిందివీరుల నిద్దఱన్. 3

వ. కశ్యపప్రజాపతి దొల్లి పెద్దకాలంబు దపంబు సేసి పుత్త్రకామేష్టిఁ జేసిఁ గావునఁ గద్రువకు వేవురఁ గొడుకులను వినతకు నిద్దఱఁ గొడుకులను వారికోరినయట్లు యిచ్చి గర్భంబు లిమ్ముగా రక్షింపం బనిచిన నయ్యిద్దఱును సంతసిల్లి యున్నంత గర్భంబులు గొండొకకాలంబునకు నండంబు లైన నయ్యండంబులు ఘృత కుండంబులం బెట్టి రక్షించు చున్నంత నేనూ టొండ్లకుఁ గద్రూగర్భాండంబులు దరతరంబ యవిసిన నందు శేష వాసు కైరావత తక్షక కర్కోటక ధనంజయ కాళియ మణినా గాపూరణ పింజర కైలాపుత్త్ర వామన నీ లానీల కల్మాష శబ లాశ్వ కోగ్రక కలశపోతక సురాముఖ దధిముఖ . విమలపిండ కా ప్త కర్కోటక శంఖ వాలిశిఖ నిష్ఠానక హేమగుహ నహుష పింగళ బాహ్యకర్ణ హ స్తిపద

ముద్గరపిండక కంబ లాశ్వతర కాళీయక వృత్త సంవర్తక పద్మ శంఖముఖ
కూష్మాండక ఛేమక పిండారక కరవీర పుష్పదంష్ట్ర బిల్వక బిల్వపాండర మూష
కాద శంఖశిరఃపూర్ణభద్ర హరిద్ర కాపరాజిత జ్యోతిక శ్రీవహ కౌరవ్య
ధృతరాష్ట్ర శంఖపిండ వీర్యవ ద్విరజ సుబాహు శాలిపిండ హస్తిపిండ పిఠరక
సుముఖ కౌణపాశన కుఠర కుంజర ప్రభాకర కుముద కుముదాక్ష తిత్తిరి హలిక
కర్దమ బహుమూలక కర్కర కాకర్కర కుండోదర మహోదరు లాదిగాఁ
గలవేవురు నాగముఖ్యులు వుట్టిన. 4

క. తనగర్భాండంబుల రెం, టను బ్రియనందనులు వెలువఁడమి నతిలజ్జా
వనత యయి వినత పుత్త్రా, ర్థిని యొకయండంబు విగతధృతి నవియించెన్. 5

క. దాన నపరార్ధకాయవి, హీనుఁడు పూర్వార్ధతనుసహితుఁ డరుణుఁ డనం
గా నుదయించె సుతుండు వ, హోనీతియుతుండు దల్లి కిక ప్రియ మెసఁగన్. 6

అనూరుఁడు వినతకు శాపమిచ్చుట.

వ. ఇట్లు వికలాంగుం డై పుట్టినయనూరుండు వినతకు నలిగి నన్ను సంపూర్ణశరీరుం
గా నీక యండం బవియించినయవినీతవు కావున నీవు నీసవతికి దాసి వై యేనూ
ఱేం డ్లుండు మని శాపం బిచ్చి యింక నీ రెండవయండంబు దనకుఁ దాన యవియు
నంతకు నుండ ని మ్మందుఁ బుట్టెడుపుత్త్రుండు మహాబలపరాక్రమసంపన్నుండు
నీదాసీత్వంబు వాపు నని చెప్పి సూర్యరథసూతుం డయి యరిగె వినతయు
నయ్యండం బతిప్రయత్నంబున రక్షించుకొని యుండె నంత. 7

క. అమరాసురవీరులు ము, న్నమలపయోరాశిఁ ద్రచ్చి కి యమృతము వడయఁ
గమకట్టి సురేంద్రపురో, గము లై హరిహరహిరణ్యకిగర్భులతోడన్. 8

ఉ. మేరుమహామహీధరముకిమ్మీఁదికి నందఱుఁ బోయి యేక్రియఁ
వారిధిఁ ద్రచ్చువారము ధ్రువంబుగ దానికిఁ గవ్వ మెద్ది యా
ధారము దాని కెద్ది యని కి తద్దయు వెన్నడి యున్న నచ్యుతాం
భోరుహగర్భ లిద్దఱును కి బూనిరి సర్వము నిర్వహింపఁగన్. 9

చ. అరుదుగ సర్వశైలములకియంతతనర్పును నార్జవంబు సు
స్థిరతయు నోషధీరసవికి శేషతయుం గల దుత్తమంబు మం
దరకుధరంబు గవ్వ మగు కి దానికి నంచును నిశ్చయించి య
య్యిరువురు నంపఁగాఁ బెటికి కి యెత్తె ననంతుఁడు దద్గిరీంద్రమున్. 10

వ. ఇట్లు పదునొకండువేలయోజనంబులతనర్పును నంతియఁలోఁతునుం గలమందర
నగం బనంతుం డనంతశక్తిం బెటికి యెత్తిన నందఱును నప్పర్వతంబు దెచ్చి
సముద్రంబులో వైచి దానిక్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించి
యోక్త్రంబుగా వాసుకి నమర్చి. 11

శా. ఓణీచక్రభరంబు గ్రక్కదల దిగ్కుల్ మ్రోయఁగా నార్చి య
ణీనోత్సాహసమేతు లై రయమునఁ గీర్వాణులుం బూర్వగీ
ర్వాణవ్రాతము నబ్ధిఁ ద్రచ్చునెడఁ దద్వాళీకృష్టనాగానన
శ్రేణీప్రోత్థవిషాగ్నిధూమవితతుల్ గ్రేసెం బయోదావలిన్. 12

క. ఉరగపతితలలవల నురు, తరజవమున నసురు లూఁది గ్రత్పుచ్ఛము ని
ర్జరవరు లూఁది మహోమ, త్సరమున వడిఁ ద్రచ్చి త్రచ్చి గ్రేజవ మతి యున్నన్.

క. నారాయణుండు వారి క, వారితజవసత్త్వములు ధ్రువంబుగ నిచ్చెఁ
వారును దొల్లిటికంటె న, పారప్రారంభు లై రగ్రపరిమితశక్తిన్. 14

చ. ఉడుగక యొండొరుం జఱచి గ్రే యొక్కబలంబున దేవదానవుల్
వడిగొని వార్ధి నిట్లు దరుగ్రేవం దరువఁ విష ముద్భవిల్లి న
ల్గడలను విస్ఫులింగములు గ్రే గప్పఁగఁ బర్విన దానిఁ జెచ్చెరఁ
మృడుఁడు గడంగి పట్టుకొని గ్రే మ్రింగి గళంబున నిల్పెఁ బొల్పుగన్. 15

వ. మఱియు నమృతంబును శ్రీయును నుచ్చైశ్శ్రవంబును గౌస్తుభంబును ధన్వంతరి
యు నాదిగా ననేకంబు లుద్భవిల్లిన నందుఁ ద్రిభువనవంద్య యయిన శ్రీదేవియు
నిజప్రభాపటలపర్యుదస్తప్రభాకరగభస్తివిస్తరం బయిన కౌస్తుభంబును నారా
యణువక్షస్థలంబున విలసిల్లె నుచ్చైశ్శ్రవం బనుయుగ్యంబు సురరాజయోగ్యం
బయ్యె నంత నయ్యమృతంబు నసురులు సేకొనిన. 16

క. నారాయణుండు గృత్రిమ, నారీరూపమునఁ దన్మగ్రేనంబున కతిమో
హారంభకారుఁ డై యను, రారులచేఁ గ్రమ్మఱంగ గ్రే నమృతము గొనియెన్. 17

వ. ఇట్లుపాయంబున నసురుల వంచించి యమృతంబు గొని విష్ణుదేవుండు దేవతల
కిచ్చిన నయ్యమృతంబు దేవత లుపయోగించుచో దేవరూపంబు దాల్చి రాహువు
వేల్పులబంతి నయ్యమృతం బుపయోగింపం బోయినఁ దత్సమీపంబున నున్న
చంద్రాదిత్యులు వాని నెఱింగి నారాయణునకుం జెప్పిన నయ్యమృతంబు వాసికంఠ
బిలంబు సొరకముందర. 18

క. అమరారిమర్దనుఁడు చ, క్రము గ్రక్కున నేయ రాహుగ్రేకంఠము డెగి డె
హము ధరణిఁ బడియెఁ దన్ముఖ, మమృతస్పర్శమున నక్షగ్రేయం బై నిలిచెన్. 19

వ. నాఁటంగోలె రాహువునకుఁ జంద్రాదిత్యులతోడివిరోధంబు శాశ్వతం బయి
ప్రవర్తిల్లుచుండె. 20

దేవదానవులయుద్ధము.

సీ. అంత దేవాహితు గ్రే లమృతంబు గానక, యెంతయు నలిగి బగ్రేలీంద్రుఁ గూడి
మంతనం బుండి యగ్రేమర్త్యులతోడిపో, త్తింతియ చాలు నింగ్రేకేల యనుచు
సంతనకట్టి యుగ్రేత్సాహసమేతు లై, యంతంబు లేనిరగ్రేథాశ్వములను

దంతుల నమితపక్షదాతుల నొడఁగూర్చి, యంతకాకారు లై శ్రీయూర్చి యమర
ఆ. వరులఁ దాఁకి యేసి శ్రీ గురుతరశరపక్షి, జాతవాతరయవిధూత మగుచుఁ
జెదర జలదపం క్తిశ్రీబెదర వజ్రాయుధు, హృదయ ముదిలకొనఁగశ్రీద్రిదశగణము.
మహాస్రగ్ధర. అమరేంద్రారాతు లిట్లాశ్రీహవముఖమున నేయంగఁ దత్తీక్ష్ణబాణా
ఘము ఘోరం బై సురాసీశ్రీకముపయిఁ బెలుచం శ్రీ గప్పినం జూచి డై తోయ్
త్తములం గోదండచక్రోద్యతభుజులు మహాశ్రీదారుణుల్ వీరలత్తో
రమణుల్ దుర్వారవాత్యాశ్రీరయమున నరనాశ్రీరాయణుల్ దాఁకి రల్కన్. 22

మ. నరచాపప్రవిముక్తదారుణబృహశ్రీన్నారాచధారల్ భయం
కరడై తేయనికాయకాయములపైఁ శ్రీ గప్పెఁ దిశల్ నిండ బం
ధురధాత్రీధరతుంగశృంగతటసంశ్రీదోహంబుపైఁ గప్పుదు
ర్ధరధారాధరముక్తసంతతపయోశ్రీధారావళిం బోలుచున్. 23

మ. పతదుర్వీధరధాతునిర్ఝరజలాశ్రీభం బై మహాదేహాని
ర్గతసాంద్రారుణపూర మొక్కమొగి నోశ్రీల్కం ద్రెస్సి నారాయణో
న్నతదోర్దండవిముక్తచక్రనిహతిశ్రీన్నాకద్విషన్మస్తక
ప్రతతుల్ ఘోరరణాంబునం బడియె భూశ్రీభాగంబు గంపింపఁగన్. 24

వ. ఇట్లు సముద్రతీరంబున నమరాసురులకు నతిఘోరయుద్ధం బయ్యె నందు నర
నారాయణు లపారపరాక్రము లై యసురవీరులఁ బెక్కండ్రం జంపిన నుక్కడంగి
దెసచెడి యసురులు సముద్రంబు సొచ్చిన నమరులు సమరలబ్ధవిజయు లై
యమరపతి నమృతరక్షణార్థంబు ప్రార్థించి యథాస్థానంబున మందరనగంబుఁ
బ్రతిష్ఠాపించి తమతమనివాసంబుల సుఖం బుండి రంత. 25

కద్రూ వినత లుచ్చైశ్శ్రవముం జూచుట.

క. అమృతముతో నుద్భవ మై, యమరేశ్వరయోగ్య మైన శ్రీ హయరత్నము ద
ద్విమలోదధితీరంబునఁ, గొమరుగ నేకతమ యిచ్చఁ శ్రీ గ్రుమ్మరు చున్నన్. 26

వ. కద్రువయు వినతయు వినోదార్థంబు విహరించువారు కరిమకరనికరాఘూత
జాతవాతోద్ధూతతుంగతరంగాగ్రసముచ్చలజ్జలకణాసారచ్ఛటాచ్ఛాదితగగనతలం
బై నదాని నుద్యానవనంబునుంబోలె బహువిద్రుమలతాలంకృతం బై నదాని నా
టక ప్రయోగంబునుంబోలె ఘనరసపాత్రశోభితరంగరమ్యం బై నదాని దివంబునుం
బోలె నహిమకరభరితం బై నదాని మఱియు. 27

చ. అలఘుఫణేంద్రలోకకుహశ్రీరాంతరదీప్తమణిస్ఫురత్ప్రభా
వలి గలదాని శశ్వదుపశ్రీవాసమహావ్రతశీతపీడితా
చలమునిసౌఖ్యహేతువిలశ్రీసద్బడబాగ్నిశిఖాచయంబులఁ
బెలిఁగెడుదాసిఁ గాంచి రరశ్రీవిందనిభానన లమ్మహోదధిన్. 28

మ. వివిధోత్తుంగతరంగఘట్టనచలత్ఫేలావనై లావలీ
లవలీలుంగలవంగసంగతలతాలాస్యంబు లీక్షించుచున్
ధవళాతుళ్ సని కాంచి రంత నెదురం ద త్తీరదేశంబునం
దవదాతాంబుజఫేనపుంజనిభు నశ్వోత్తమున్ దవ్వులన్. 29

వ. కని కద్రువ వినతం జూచి చూడవె యల్లయతిధవళం బై నయశ్వంబునందు సం
పూర్ణచంద్రునందు నల్లయుంబోలె వాలప్రదేశంబునందు నల్లయై యున్నదియనిన
విని వినత నగి నీ వేకన్నులం జూచితే యక్క యెక్కడిది నల్ల యీయశ్వరాజు
మూర్తి మహాపురుషునిసతీకీర్తియుంబోలె నతినిర్మలం బై యొప్పుచున్నయది
యనిన విని నవ్వి వినతకుం గద్రువ యిట్లనియె. 30

కద్రూవినత లొండొరులు పందెములు సఱచుట.

తే. అమ్మహాశ్వంబుధవళదేహంబునందు, నల్ల గలిగిన నీ విష్టు కే నాకు దాసి
వగుము మఱి యందునల్ల లేదయ్యెనేని,నీకు నేదాసి నగుదుంబ కేన్నిదము సఱిము.

వ. అని యిట్లిద్దఱు నొండొరులకు దాసీత్వంబు పణంబుగా నొడివి పన్నిదంబు సఱి
చిన వినత యయ్యశ్వంబు డాసి చూతము రమ్మనినం గద్రువ యిప్పుడు పొ్రద్దు
లేదు రేపకడ చూత మని తమనివాసంబులకుం బోయి యున్నయప్పుడు. 32

సీ. కద్రువ కొడుకుల కే కడ కేగి యేను మి, మ్మందఱి వేఁడెద కే నన్నలార
నాపంపు సేయుండు కే నన్ను రక్షింపుఁడు, కామచారులకు దుష్కరము గలదె
యొడలు దెల్లనితురగోత్తమువాలంబు, నల్ల సేసితి రేని కే నాకు దాసి
యగు మనవినత మీ కే రట్లు సేయనినాఁడు, దానికి మఱి యేను కే దాసి నగుదు

ఆ. జంటపన్నిదంబు కే సఱచితి మిట్లుగా, ననినఁ బాము లెల్ల కే ననయ మిదియుఁ
దల్లి వనిచె నని యధర్మ్మవు సేయంగ, నగునె యెఱుక గలరె కే మగువ లెందు.

వ. అని యందఱుఁ దమలో విచారించి యధర్మారంభంబునకు సముఖులు గాకయు
న్నఁ గద్రువ కోపోద్దీపితముఖ యై. 34

క. అనుపమముగ జనమేజయుఁ, డనుజనపతి సేయుసర్పయాగనిమిత్తం
బునఁ బాములు పంచత్వము, సనియెడు మని యురగములకు శాపం బిచ్చెన్.

వ. అందు శాపానుభవభీతచిత్తుం డై కద్రూకటకుం డనువాఁడు దల్లి పంచినరూపంబున
నుచ్చైశ్శ్రవంబువాలంబునీలంబుగాఁ బట్టి ప్రవేలుచున్నమఱునాఁడు రేపకడ కద్రువ
యువినతయుంజనియత్తురంగంబుఁజూచి వినత యోటువడి కద్రువకు దాసియైనోపి
పనులు సేయుచున్నంతఁ బంచశతవర్షంబులు నిండి రెండవయండం బవిసిన నందు.

వినతకు గరుడుండు జనియించుట.

ఉ. ఆతతపక్షమారుతరయప్రవికంపితఘూర్ణితాచల
వ్రాతమహార్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వలప్రభా

భూతపతంగతేజుఁ డుదిగీతుం డయి తార్క్ష్యుఁడు దల్లికిఁ మనఁ
ప్రీతి యొనర్చుచుఁ నెగసె గీ భీమజవంబున నభ్రవీథికిన్. 37

క. దారుణకల్పాంతమరు, త్ప్రేరిత హవ్యనహశిఖలగీపె ల్లిది యని బృం
దారకమునిబృందస్తుతి, భోరనఁ దా నగ్నిసూక్తగీములతో నెగసెన్. 38

క. హరికులిశక్షతి యెఱుఁగని, గురుతరపక్షములతోడిగీకులగిరివ్రాలెఁ
గరుడుండు గగనగతి నురు, తరజవమున నరుగుదెంచి గీ తల్లికి మ్రొక్కెన్. 39

చ. తడయక మ్రొక్కి యున్నవినగీతానుతు నప్పుడు సూచి యాత్మలో
నిడుగడఁ జేయుచుం గడు సగీహింపక కద్రువ వానిఁ బిల్చి నా
కొడుకుల నెల్ల నెత్తికొని గీ క్రువ్వరు చుండుము యేమి పంచినఁ
మడవక చేయు మీవని సగీమర్పణ సేసెఁ బ్రభుత్వ మేర్పడన్. 40

వ. గరుడుండును గద్రువ పంచినపను లెల్లను వినతయనుమతంబున నతివినయపరుం
డై చేయుచు. 41

క. ఆపన్నగముఖ్యులఁ దన, వీపునఁ బెట్టికొని పఱచి గీ విపినములు మహా
ద్వీపములు గిరులు నఖిలది, శాపాలపురములుఁ జూపెఁ గీ జని వారలకున్. 42

వ. ఒక్కనాఁడు సప్తమారుతజవంబున సప్తాశ్వమండలంబుదాఁక నెగసిన నమ్మార్తాం
డు చండకిరణంబులవేఁడిమి దాఁకి గరుడునివీపున నున్నయురగులు దొరఁగి నేలం
బడి మూర్ఛవ్రోయినం జూచి కద్రువ గడు నలిగి గరుడునిం బదరి యతిభక్తి నిం
ద్రు నారాధించి. 43

చ. నరసురసిద్ధకింపురుషగీనాగనభశ్చరముఖ్యు లెల్ల నీ
కరుణయ వేచి మంద్రు త్రిజగీగంబులు నీకులిశాభిరక్షణ
స్మరణనచేసి సుస్థిరతఁ గీ బొందుఁ బురందర సర్వలోకసుం
దర శరణంబు నా కగుము గీ దానవసూదన పాకశాసనా. 44

వ. అని స్తుతియించి పర్జన్యప్రసాదంబున మహావృష్టి గొడుకులపయిం గురియించి
యయ్యురగుల విగతపరితాపులం జేసి కద్రువ గర్వంబున నుఱక గరుడుని విన
తనుం బనులు గొనుచున్నంత నొక్కనాఁడు గరుడుండు దల్లి కిట్లనియె. 45

ఉ. ఆయతపక్షతుండహతి గీ నక్కలనైలము లెల్ల నుగ్గుగాఁ
జేయుమహాబలంబును బ్రగీసిద్ధియునుం గలనాకు నీపనిం
బాయక యొమ్మునం దెవ్వడుఁగీబాముల మోవను వారికిం బనుల్
సేయను నేమికారణము గీ సెప్పుము దీనిఁ బయోరుహాననా. 46

వ. అని యడిగిన వినత దనకుం గద్రువతోడిపన్నిదంబున నైనదాసీత్వంబును దత్కా
రణం బైనయనూరుశాపంబునుం గొడుకున కేర్పడం జెప్పి యిట్లనియె. 47

క. నీకతమున నాదాస్యము, ప్రాకటముగఁ బాయు ననినగీపలు కెదలోనం
జేకొని యూఱడి నిర్గత, శోకస్థితి నున్నదానఁ గీ జూవె ఖగేంద్రా. 48

వ. కొడుకులు సమర్థు లైనం దల్లిదండ్రులయిడుములు వాయుట యెందునుం గల
యది గావున నీయట్టిసత్పుత్రుం బడసియు దాసి నై యుండుదాననే యనిన విని
వైనతేయుండు దద్దయు దుఃఖితుం డై యొక్కనాఁడు కాద్రవేయుల కిట్లనియె.

క. మాయీదాస్యము వాయును, పాయము సేయుండు నన్నుఁ బనుపుం డిష్టం
బేయది దానిన తెత్తు న, జేయుఁడ నై యమరవరులఁ జేకొని యైనన్. 50

వ. అనిన నయ్యురగులు గరుడున కిట్లనిరి. 51

చ. అమితపరాక్రమంబును రయంబును లావును గల్గుఖేచరో
త్తముఁడవు నీవు నీ దయినదాస్యము వాపికొనంగ నీకుఁ జి
త్తము గలదేని భూరిభుజదర్పము శక్తియు నేర్పడంగ మా
కమృతము దెచ్చి యి మ్మనిన నవ్విహగేంద్రుఁడు సంతసంబునన్. 52

గరుత్మంతుఁ డమృతంబు దెచ్చుటకుఁ దల్లియనుమతి గొనుట.

వ. అట్ల చేయుము నమృతంబు దెచ్చి మీ కిచ్చి యేనునుం దల్లియు దాస్యంబు
వలన విముక్తుల మగువార మని నొడివి తద్వృత్తాంతం బంతయుం దల్లికిం జెప్పి
యమృతహరణార్థం బరిగెద నని మ్రొక్కిన వినత సంతసిల్లి కొడుకుం గౌఁగి
లించుకొని. 53

చ. అనిలుఁడు పక్షియుగ్మ మమృతాంశుఁడు వీ పనలుండు మస్తకం
బినుఁడు సమస్తదేహమును నెప్పుడుఁ గాచుచు నీ కభీష్టముల్
ఘనముగఁ జేయుచుండెడు జగన్నత యున్నతియుఁ జయంబుఁ జే
కొను మని యిచ్చె దీవనలు నీ గోరి ఖగేంద్రునకుం బ్రియంబునన్.

వ. గరుడుండును దల్లిదీవనలు గైకొని గమనోన్ముఖుం డై యమృతంబు దెమ్ము
నప్పుడు లావు గలుగవలయు నా కాహారం బుపదేశింపు మనిన వినత యిట్లనియె.

క. విషనిధికుక్షి నసంఖ్యము, నిషాదగణ ముండి ధారుణీప్రజకుం గడుఁ
విషమమును జేయు దాని ని, మిషమున భక్షించి చను మమేమిత్రవిభూతీ. 56

వ. భక్షణవిషయంబున బ్రాహ్మణునిం బరిహరించునది యనిన గరుడుండు నాకు
బ్రాహ్మణు నెఱుంగు తెఱం గెఱిఁగింపు మనిన వినత యిట్లనియె. 57

క. రయమున మ్రింగుడు గాలము, క్రియ నెవ్వఁడు కంఠబిలమునం దిందికిఁ జన క
గ్నియుఁబోలె నేర్చు చుండును,భయరహితా వాని నెఱుఁగఁ బ్రాహ్మణకులుఁగాన్

తే. కోపితుం డై నవిప్రుండు ఘోరశస్త్రమగు మహావిష మగ్నిఁ బగ్నిఁ జేయగు న
యర్చితుం డై న జనులకు నభిమతార్థ, సిద్ధికరుఁ డగు గురుఁడగుఁ జేయ

వ. అని బ్రాహ్మణస్వరూపంబుఁ జెప్పిన నెఱింగి వినత విడ్కొని గ
త్వరితగతిం బఱచి సముద్రోదరంబున నున్ననిషాదుల ననేకశతస
వారిం బాతాళవివరంబునుంబోనితనకంఠబిలంబుఁ దెఱచి యఁ

మ్రింగిన నం దొక్కవిప్రుం డుండి కుత్తుకకు డిగక నిప్పనుంబోలె నేర్చు చున్న
నెఱింగి నాకంఠబిలంబున విప్రుం డున్నవాఁడేని వెలువడి వచ్చునది యనిన
గరుడున కవ్విప్రుం డిట్లనియె. 60

ఉ. విప్రుఁడ నున్నవాఁడ నపవిత్ర నిషాది మదీయభార్య కీ
ర్తిప్రియ దీనిఁ బెట్టి చనుఁడెంచుట ధర్మ్మవె నాకు నాఁపుడున్
విప్రులఁ బొంది యున్నయపవిత్రులుఁ బూజ్యులు గారె కావునన్
విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీనిషాదియున్. 61

వ. అనిన నాగరుడునియనుగ్రహంబున బ్రాహ్మణుండు నిషాదీసహితుం డై వెలువడి
వచ్చి గరుడుని దీవించి యథేచ్ఛం జనియె గరుడుండును గగనంబునం బఱచి
గంధమాదనంబునం దపంబు సేయుచున్నకశ్యపుం గని నమస్కరించి యస్మ
జ్జననీదాస్యనిరాసార్థం బురగుల కమృతంబుఁ దేర నరిగెద నిషాదభక్షణంబున
నాఁకలి వ్రోవ కున్నయది నా కాహారంబుఁ బ్రసాదింపు మనినఁ గొడుకుకడంకకు
మెచ్చి కశ్యపప్రజాపతి యిట్లనియె. 62

క. అనలనిభుండు విభావసుఁ, డనువిప్రుఁడు నియమవంతుఁ డర్థాఢ్యుం డై
తనరి సుఖ మున్న నాతని, యనుజన్ముఁడు సుప్రతీకుఁ డనువాఁడతనిన్. 63

క. మనపితృవర్గము వడసిన, ధనము విభాగించి యిమ్ము ధర్మస్థితి నా
కని యడుగం బోయిన న, య్యనుజునకు విభావసుం డహంకారమునన్. 64

క. తా నలిగి యిచ్చె శాపం, బేనుఁగ వై యుండు మని సహింపక వాఁడున్
మానుగఁ గూర్మ్మ వగు మని, వానికిఁ బ్రతిశాప మిచ్చె వసులోభమునన్. 65

వ. ఇట్లన్నయుం దమ్ముండును ననోన్యశాపంబులంజేసి యోజనత్రయోత్సేధంబు
గలిగి దశయోజనవృత్తం బైనకూర్మ్మంబును షడ్యోజనోత్సేధంబు గలిగి ద్వాదశ
యోజనవిస్తృతం బైనగజంబును నై సరోవరవిపినంబుల నుండి యర్థనిమిత్తం
బైనపూర్వవైరంబునఁ దమలో నిత్యంబు నొండొంటితోడం బెనఁగి పోరుచుండు
నవి నీ కాహారంబు సుమ్ముగుము కార్యసిద్ధి యయ్యెడు మనిన గరుడుండును
మనోవేగంబునం బఱచి యా రెంటినిం గాంచి. 66

చఱచి యొకచేతఁ గూర్మ్మముఁ, బెఱచేత గజంబుఁ బట్టి నభమునఁ బెనఁచి ఖగేంద్రుం
డిటికికొని గగనపథిం, బఱచె వియచ్చరవిమానకదంబ్తులు దూలన్. 67

వ్రతతీవితతులు, పెనఁగినసురభూరుహములఁ బెద్దయు బెడఁ గై
లంబతీర్థం, బున కరిగె నగంబు లొక్కటే మోఁగి గ్రక్కదలన్. 68

ణం బనుపాదపోత్తమంబు గరుడునిం గని సంభావించి శతయోజ
మదీయశాఖపై నుండి యిగ్గజకచ్ఛపంబుల భక్షించి పో మ్మనిన

గరుడుండు నట్ల చేయుదు నని యమ్మహాశాఖపై నూఁద సమకట్టి యందు. 69

గరుత్మంతుండు గజకచ్ఛపంబులం గొని కశ్యపునొద్దకుఁ బోవుట.

క. పాదంబులు వెట్టుఁడుఁ ద, త్పాదపఘనశాఖ విఱిగి భీబల్లన నుచ్చై
ర్నాదమున దిక్కు లద్రువఁగ, భేదిల్లె విహంగతతులు భీతిం బఱవన్. 70

వ. అమ్మహాశాఖ నవలంబించి తలక్రిందై యాదిత్యకిరణంబులు దమ కాహారంబు గాఁ దపంబు సేయు చున్న వాలఖిల్యమహాముని గణంబులం జూచి యిది భూమి పయిం బడిన నిమ్మునులకు బాధ యగు నని దానిం గఱచికొని గజకచ్ఛపంబు లం గరంబుల నిటికికొని గరుడుండు గగనంబునం బఱచి తనకు నూఁద ని మ్మగు ప్రదేశం బెందునుం గానక గంధమాదనంబునకుం జని యందుఁ దపంబు సే యుచున్న కశ్యపుం గనుంగొని మ్రొక్కి న. 71

చ. కనకమహీధరప్రతిమకాయు మహాజవనిర్జితప్రభం
జను నవిచింత్యభూరిబలసత్త్వసమన్వితు దీప్తహవ్యవా
హనసము నైనతేయునిఁ దదీదాస్యగతద్రుమశాఖ నున్నయ
త్యనఘుల వాలఖిల్యులను నమ్మునినాథుఁడుఁ జూచి నెమ్మితోన్. 72

వ. ఇగ్గరుడుండు భువనహితమహారంభుండు బలసమన్వితుండు మీకు బాధ యగునని యిత్తరుశాఖ విడువ నేర కున్నవాఁడు వీనిం గరుణించి మీరొండుగడ కరుగుం డనిన వాలఖిల్యులు కశ్యపుప్రార్థనంజేసి దాని విడిచి హిమవంతంబునకుం జనిరి గరుడుండును ముఖనిక్షిప్తశాఖాస్ఖలితవదనుం డగుచుఁ దండ్రి కిట్లనియె. 73

క. ధరణీసురవిరహిత మగు, నరణ్యదేశంబు నాకు నీ నాతియుం డి
త్తరుశాఖ విడువవలయును, గరమునిరోధ మిది యనినఁ గశ్యపుఁ డనియెన్.

క. హిమశైలకందరాభా, గముకడ నిష్పురుషనగము గల దచ్చో నీ
ద్రుమశాఖ విడువు మది దా, నమానుష మగమ్య మీశ్వరాదుల కైనన్.

వ. అది యిచ్చటికి లక్షయోజనంబులు గల దరుగు మనిన గరుడుండును మనోవేగం బునం బఱచి యానిష్పురుషనగంబునం దత్తరుశాఖ విడిచి హిమవంతంబుమీఁదికిం బోయి గజకచ్ఛపంబుల భక్షించి మహాసత్త్వసంపన్నం డై నాకలోకంబు న కెగయ సమకట్టి పటువిక్షేపంబుఁ జేసిన. 76

క. ఘనపక్షానిలచలితా, వనిరుహములవలనఁ దొరఁగె నీ వరపుష్పచయం
బనిమిషజయార్థ మరిగెడు, వినతాసుతుమీఁదఁ బుష్పవృష్టియుఁబోలెన్. 77

వ. ఇట్లమృతహరణార్థంబు గరుడుండు గగనంబున కెగసిన నట దేవలోకంబునందు.

మాలిని. సురపతిసభఁ జూడం నీ జూడ నంగారవృష్టుల్
గురిసెఁ గులిశధారల్ నీ గుంఠితం బయ్యె దిక్కుం.

జరమదము లడంగెఁ గ సర్వదిక్పాలకాంతఁ
కరణములు భయోద్వేగంబునఁ సంచలించెన్. 79

వ. ఇట్టిమహోత్పాతంబులు వుట్టిన సురపతి బృహస్పతిం జూచి యిది యేమినిమి త్తం
బని యడిగిన దాని నంతయు నెఱింగి బృహస్పతి సురపతి కిట్లనియె. 80

సీ. బ్రహ్మణ్యుఁ డగుకశ్యపబ్రహ్మవరమున, వినతకుఁ బుట్టినఁ గయనఘమూ ర్తి
వాలఖిల్యులదయ గ వరపక్షికులమున, కింద్రుఁ డై పరఁగినఁ గయిద్ధతేజుఁ
డుదధిలో నున్నయఁ గత్యుగ్రనిషాదుల, నారంగ మ్రింగిన గ ఘోరవీరుఁ
డిభకచ్ఛపముల రోగహీణశాఖతో నె త్తి, కొని దివిఁ బఱచిన గ యనిలవేగి

తే. వీఁగి తనతల్లి దాస్యంబుఁ గనీఁగఁబూని, తడయ కమృతంబు గొనిపోవఁ గడఁగివచ్చు
గామరూపసంపన్నుండు గ గామగమనుఁడతఁడు నీకు నసాధ్యుండు గ శతమఖుండ. 81

వ. అగ్గరుడునిమాహాత్మ్యంబు నీవును నెఱుంగుదు వది యెట్లనినఁ దొల్లి కశ్యప
ప్రజాపతి పుత్రార్థియై భవత్ప్రభృతులైన దేవగణంబులను వాలఖిల్యప్రముఖు లై
నమహామునిగణంబులను దనకు సహాయులను గాఁ బడసి పుత్రకామేష్టి సేయు
నాఁడు నీవు సీబలంబునకుం దగినయద్భారంబు మోచికొని యశ్రమంబున వ
చ్చువాఁడ వై యల్పకుశపలాశేధ్మభారంబులు మోచికొని వడవడ వడంకుచు
వచ్చువారి నల్పసత్త్వుల నంగుష్ఠప్రమాణదేహుల ననవరతోపవాసకృశీభూతశ
రీరుల వాలఖిల్యమహామునులం జూచి నగిన నమ్మునులు సిగ్గువడి కడు నలిగి. 82

క. రణవిజయుఁ డనలతేజుం, డణిమాదిగుణాఢ్యుఁ డుదితుఁ గ డయ్యెడు వీరా
గ్రణి శతమఖుకంటెను శత, గుణవీర్యుం డై నపుత్రగకుం డజితుం డై. 83

వ. వాఁడు రెండవయింద్రుం డయ్యెడు మని మహావీర్యవంతంబు లై నమంత్రంబుల
వేల్చు చున్నంత నంతయు నెఱింగి నీవు కశ్యపుపాలికిం బోయి నాకుం గరుణింపుం
డని వారిం బ్రార్థించినఁ గశ్యపప్రజాపతి యమ్మునుల కిట్లనియె. 84

ఉ. ఉండు నితండు పద్మజునిగ యోగమునం ద్రిజగంబులందు నిం
ద్రుం డయి భూతరాశిఁ దనగ దోర్బలశక్తిఁ గడంగి కాచుచున్
రెండవయింద్రుఁ డై న విపగరీత మగున్ భువనప్రవృత్తి మీ
రొండువిధంబు సేయు టిది గ యుక్తమె బ్రహ్మనియుక్తి యుండఁగన్. 85

వ. మీవచనం బమోఘంబు గావున నింక నాకు నుద్భవిల్లెడుపుత్త్రుండు పక్షికులం
బున కెల్ల నింద్రుం డయ్యెడు మని కశ్యపుండు వారల నొడంబఱిచి నీయింద్రత్వం
బేకాధిష్ఠితంబు సేసె నట్టికశ్యపప్రజాపతియజ్ఞమహిమను వాలఖిల్యులతపోమహి
మను వినతకుం బుట్టి విహగేంద్రుం డై నయాగరుడుం డిప్పు డమృతహరణార్థం
బరుగుదెంచుటంజేసి స్వర్గలోకంబున మహోత్పాతంబులు వుట్టెనని సురపతికి
బృహస్పతి సెప్పిన విని యింద్రుం డమృతరక్షకుల నెల్ల రావించి మీర లతిప్రయ
త్నంబున నమృతంబు రక్షించుకొని యుండుం డని పంచిన వల్లె యని. 86

క. వారలు బహుప్రకారా, కారులు వీరులు నిశాతకృఖడ్గాదిమహా
ధారుణశస్త్రధరులు కృ, ష్ణారుణసితపీతఘనతకారాంగత్రాణుల్. 87

క. సమకట్టి యొక్కమొగిన, ప్రమాదు లై నిలిచి రేయుఁ గబవలును రక్షా
క్షములై యమృతముచుట్టును, నమేయబలు లుండి రంత గనతిరభసమునన్. 88

మ. వితతోల్కాశనిపుంజమొక్కొ యనఁగా గవిస్ఫోది నుత్తి ప్తమ
ద్భుతవాతాహతిఁ దూలి తూలశకలాగ్నికారంబు లై వారిద
ప్రతతుల్ సాల్పడి నల్దడం జెదరఁగాఁ గ బాఱె మనోవేగుఁ డై
పతగేంద్రుం డమృతాంతికంబునకుఁ దగత్వాలుర్ భయం బందఁగన్. 89

వ. అంత. 90

గరుడుఁడమృతరక్షకులతో యుద్ధము సేయుట.

క. కల్పాంతానలకీలా, కల్పాయతపటుఁ బక్షిగణవిభు శౌర్యా
కల్పుఁ గని యమృతరక్షు ల, నల్పక్రోధు లయి తాఁకి గ రార్చ్చి కడంకన్. 91

క. తడఁబడ నేసియు వైచియుఁ, బొడిచియు వివిధాస్త్రశస్త్రగములనుద్ధతు లై
కడుకొని యుద్ధము సేసిరి, కడిమిమెయిఁ బిబుధవరులు గ గరుడునితోడన్. 92

వ. గరుడుండును నిజపటువిక్షిప్తరజోవృష్టి నమరవరుల దృష్టిపథంబు గప్పి స్వర్గ
లోకంబు నిరవలోకంబుగాఁ జేసిన నమరేంద్రుపనుపునం బవనుం డారజోవృష్టి
సెదర వీచె నంత. 93

మాలిని. పరశుకులిశ కుంత గ ప్రాస బాణాస నోద్య
త్పరిఘ కణప చక్ర గ ప్రస్ఫురద్బాహుసేనా
పరివృతుఁ డయి తాఁకెఁ గ భావనుం డన్మహాకిం
కరుఁడు సమరకేళిగర్వితుఁ వైనతేయున్. 94

క. బలవత్ఫ ణేంద్రకోపా, నలభస్మీభూతుఁ డై కృణంబున వాఁడుఁ
బలమటి క్రాఁగెనుదగ్ర, జ్వలనజ్వాలావలీఢ గశలభమపోలెన్. 95

సీ. పక్షితుండాగ్రనగ్నక్షతదేహు లై, బోరన నవర క్తగధార లొలుక
విహగేంద్రునకు నోడి గ నిహతులై సురవరుల్, సురరాజుమఱువుసొగ్చ్చిరి కడంగి
సాధ్య లనాయాసగసాధ్య లై పాఱిరి, పూర్వాభిముఖు లయి గ గర్వ ముడిగి
వసువులు రుద్రులు గ వసుహీనవిప్రుల, క్రియ దక్షిణాశ్రితు గ లయిరి భీతి

ఆ. వంది యపరదిక్కుఁ గ బొంది రాదిత్యు లా, శ్వనులు ను త్తరమున గ కొనరఁ బఱచి
రనల వరుణ పవన గ ధనద యమాసురుల్, వీకు దఱిగి కొందిగశీకు లయిరి. 96

క. తలరఁగ రేణుక కథన, ప్రలిహ ప్రరు జాశ్వకృంతగపదనఖు లనుర
శూలఁ గులిశనిశాతనఖా, వలిఁ బక్షీంద్రుండు వ్రచ్చి గ వందఱి లాడెన్. 97

న. ఇట్లు నిర్జరవరుల నెల్ల నిర్జించి యూర్జితుం డై గరుడుం డమృతస్థానంబున కరిగి
దానిం బరివేష్టించి ఘోరసమీర ప్రేరితం బై దుర్వారశిఖాజిహ్వాల నంబరంబు

నాస్వాదించు చున్నయనలంబుం గని తత్క్షణంబ సకలనదీజలంబుల నెల్లఁ బుక్కిలించుకొని వచ్చి యయ్యనలంబు నాఱుం జల్లి తీక్ష్ణధారం బై దేవనిర్మితం బై పరిభ్రమించు చున్నయంత్రచక్రంబునంతరాంతరంబున సంక్షిప్తదేహుం డై చొచ్చి యచ్చక్రంబు క్రింద. 98

ఉ. ఘోరవికారసన్నిహితరోషముఖంబులు దీప్తవిద్యుల్లా
రుణదారుణాక్షములు రై నిజదృష్టివిషాగ్ని సన్యులం
జేరఁగ నీక యేర్చుచుఁ బ్రసిద్ధముగా నమృతంబుచట్టు ర
క్షోరతి నున్నయుగ్రభుజగంబులఁ రెంటిని గాంచి చెచ్చెరన్. 99

వ. అయ్యురగంబులం దనపక్షరజోవృష్టి నంధంబులం చేసి వానిశిరంబులు ద్రొక్కి పరాక్రమం బెసంగ నమృతంబు గొని గరుడుండు గగనంబున కెగసిన. 100

క. కలహామున నిట్లు సురవీ, రులఁ బల్వార నోర్చి యొక్కరుఁడ యమృతముఁ దె
క్కలికొని యాస్వాదింపక, యలోలుఁ డగువానిఁ జూచి రి హరి యిట్లనియెన్.

క. నీవిజయోత్సాహమునకు, లావునకు జవంబునకు నరిలౌల్యమునకు స
ద్భావమునకు మెచ్చి వరం, బీ వచ్చితి వేఁడు మెద్ది రి యిష్టము నీకన్. 102

వ. అని ప్రసన్నుం డై యాన తిచ్చినయాదిదేవుం డగుశ్రీమన్నారాయణునకు నమస్కరించి గరుడుం డిట్లనియె. 103

సీ. అమృతాశనంబు నేరియకయును దేవ నా, కజరామరత్వంబు రి నందుటయును
నఖిలలోకంబుల రి కగ్రణి వైననీ, యగ్రంబునందు ని రి న్నధికభక్తిఁ
గొలుచుచు నునికియుఁ రి గోరితిఁ గరుణతో, దయసేయు ముద్ధతరి ద్వైత్యభేది
యనవుడు వానికి రి నభిమతంబులు ప్రీతుఁ, డై యిచ్చి హరి యిట్టు రి లనియె నాకు

ఆ. ననఘు వాహనంబ రి వై మహోధ్వజమ వై, యుండు మనినఁ బత్తిరి యును బ్రసాద
మనుచు మ్రొక్కి పలుచె రి నంత నాతనిమీఁద, వజ్ర మెత్తి వైచె రి వాసవుండు.

వ. అదియును నంబరంబున నగ్నికణంబులు నెదరం బఱతెంచి పక్షిరాజపక్షంబులు ఢాఁక వచ్చినం జూచి గరుడుండు నగి నీచేయువేదన నన్నుం ఢాఁక నోపదు నీవ్రమహాముని సంభవంబ వగుటను దేవేంద్రునాయుధంబ వగుటను నిన్ను నవమానింపరాదు గావున మదీయైకపర్ణశకలచ్ఛేదంబు సేయుము నాయందు నీశక్తి యింతియ యనిన సకలభూతసంఘుం బెల్ల నాతనిపర్ణంబుల సుస్థిరత్వంబునకు మెచ్చి సుపర్ణుం డని పొగడిరి సురేంద్రుండును నవ్వివాహగేంద్రమాహాత్మ్యంబునకు మెచ్చి యచ్చెరు వంది యిట్లనియె. 105

ఇంద్రుఁడు గరుడునిప్రభావంబునకు మెచ్చి స్నేహించుట.

ఆ. నిరుపమానశౌర్య రి నీతోడఁ జెలిమి సే, యంగ నా కభీష్ట రి మైనయదియు
నిట్టివిక్రమంబు రి నిట్టిసామర్థ్యంబుఁ, గలదె యొరుల కిజ్జ రి గంబునందు. 106

క. అమరుఁడ వజరుఁడ వజితుఁడ, వమేయుఁడవు సీకు నమృత మిది యేల ఖగో
త్తమ దీని నొరుల కిచ్చిన, నమరులకును వా రసాధ్యు లగుదురు పోరన్. 107

క. నీ వైరులకు నీయమృతం, బీ వలవదు నాకు మగుడ నిచ్చిన నీకి
ష్టావా ప్తి యగువిధం బే, గావించెద ననిన హరికి గరుడుం డనియెన్. 108

వ. ఏను మదీయమాతృదాసీత్వనిరాసార్థం బమృతంబు దెచ్చి యిత్తు నని కార్య వేయు
లతో నొడివి వచ్చినవాఁడ నీయమృతంబు గొనిపోయి వారల కిచ్చి మదీయజననీ
దాస్యంబు వాపికొనిన నురగు లీయమృతం బుపయోగింప కుండ ముందర నీవు
గొని చను మనిన నగ్గరుడునిమహానుభావంబునకు మెచ్చి నీబలపరాక్రమంబులు
వినవలతుం జెప్ప మనిన నయ్యింద్రునకు గరుడుం డిట్లనియె. 109

క. పరనిందయు నాత్మగుణో, త్కరపరికీర్తనముఁ జేయఁ గా నుచితమె స
త్పురుషుల కైనను నీక, చ్చెరువుగ నాకలతెఱుంగుఁ జెప్పెదఁ బ్రీతిన్. 110

ఉ. స్థావరజంగమప్రవితతంబగుభూపలయంబు నెల్ల నా
లావునఁ బూని తాల్తు నవిలంఘ్యపయోధిజలంబు లెల్ల రా
త్నావళితోన చల్లుదు బృహన్నిజపక్షసమీరణంబునన్
దేవగణేశ యీక్షణమ నీ త్రిన్మరి వత్తుఁ ద్రివిష్టపంబులన్. 111

వ. అని చెప్పిన గరుడునిజవసత్త్వసామర్థ్యంబులకు మెచ్చి సంతసిల్లి నీవు నాతో
నెప్పుడు బద్ధసఖ్యుండ వై యుండవలయు నని వెండియు దేవేంద్రుండు గరుడున
కిట్లనియె. 112

క. నా కభిమత మొనరించితి, నీ కిష్టము సెప్పికొను మనిన దుర్మదు లై
మా కిట్లహితముఁ జేసిన, యీకద్రువపుత్త్ర లశన మెయ్యెదు నాకున్. 113

క. భవదభిరక్ష్యము లగునీ, భువనంబులయందు సర్పకములు ద్రిన్మగుట్ట
దివిజాధిప నీ కెటేఁగిం, పవలసె నీయాజ్ఞ నాకుఁ బడయఁగ వలసెన్. 114

వ. అని గరుడుండు దనకు నురగభోజనత్వంబు సురపతిచేతం బడసి తదనుగమ్య
మానుం డై యురగులయొద్దకు వచ్చి మరకతహరితం బైనకుశాస్తరణంబున
నమృతకలశంబు నిలిపి యురగులకుం జూపి యిట్లనియె. 115

క. అనిమిషనాథసుగుప్త మ, యినయమృతము దెచ్చి మీకు నిచ్చితి నస్మ
జ్జననీదాస్యము వాసెను, దినకరపవనాగ్నితప్తహినగదీప్తుల కరిగాన్. 116

వ. మీరలు స్నాతాలంకృతుల రై వచ్చి దీని నుపయోగింపుం డని పంచి తల్లిం దనవీ
పెక్కించుకొని విహగేంద్రుం డురగుల కదృశ్యుం డై యున్నసురేంద్రు వీడ్కొని
చనియె నిట నురగులును నమృతోపయోగకుతూహలంబున నొండొరులం గడవఁ
గృతస్నానాలంకృతు లై చనుదెంచుటకు ముందర. 117

క. అమరాధిపుఁ డమృతము గొని, యమరావతి కరిగి తొంటియట్టుల సుస్థా
నమున నవిచలితరతుఁ, డుముఁ డై రక్షించుకొని సుఖస్థితి నుండెన్. 118

వ. అంత నయ్యురగులు నమృతం బుపయోగింపం గానక దానియున్నస్థానం బని దర్భలు నాకిన నాలుకలు రెండుగా ప్రయ్యుటంజేసి నాటంగోలె ద్విజిహ్వాలు నాఁ బరఁగిరి యమృతస్థితింజేసి దర్భలు పవిత్రంబు లయ్యె. 119

క. ఈసోపర్ణాఖ్యానము, భాసురముగ వినినపుణ్యకోపరులకు నధిక
శ్రీసంపద లగు దురితని, రాసం బగుఁ బాయు నురగకరక్షోభయముల్. 120

వ. ఇట్లురగు లమృతం బుపయోగింపం గానక చనిన శేషుండు దనతల్లియుం దమ్ములుఁ జేసినయధర్మంబునకు నిర్వేదించి వారల విడిచి కడునిష్ఠతో గంధ మాదన బదరీతపోవన గోకర్ణ పుష్కరారణ్య హిమవంతంబు లాదిగాఁ గల పుణ్య స్థానంబులం దనేకశతసహస్రవర్షంబులు బ్రహ్మ నుద్దేశించి తపంబు సేసిన బ్రహ్మయు బ్రత్యక్షుం జై వరంబు వేఁడు మనిన శేషుం డిట్లనియె. 121

బ్రహ్మాయనుజ్ఞవలన శేషుఁడు భూభారంబు దాల్చుట.

సీ. తల్లియు నాసహోదరులును మూర్ఖు లై, ధర్మ్మవు నుచితంబుఁ గ దప్పి వినత
కాఁవై నతేయున కపకారములు సేసి, రిప్పుడు వారు సహింప కెగ్గు
సేయుము రోసితి వారితోడిపొ, త్తొల్లఁ దపంబు సేయుచు శరీర
భారంబు విడిచెదఁ గ బరమేష్ఠి యనవుఁడు, నాతనిసమబుద్ధి కజుఁడు మెచ్చి

ఆ. నిత్యసత్యధర్మ్మనిరతుండ వఖిలంబు, దాల్చ నోపునట్టిధైర్యయుతుండ
విది యనన్యవిషయ మిమ్మహీభారంబు, నీవ తాల్పవలయు నెమ్మితోడ. 122

చ. వినతకు నాత్మజుం డయినవీరుఁడు గశ్యపవాలఖిల్యస
మ్మునులవరంబు గన్నఖగముఖ్యుఁడు వాసవు నోర్చి యున్నస
ద్వినుతబలుండు గావున వివేకమునన వినతాతనూజతో
ఘనముగఁ జెల్మి సేయు మిది కార్యము నీకు భుజంగమేశ్వరా. 123

వ. అని బ్రహ్మ నియోగించిన శేషుం డశేషమహీభారంబు దాల్చి గరుడునితో బద్ధ సఖ్యుం డై యుండె నిట వాసుకియుం దల్లిశాపంబున జనమేజయుసర్పయాగం బునం దయ్యెడుసర్పకులప్రళయంబునకు వెఱచి తనబాంధవుల నైరావతాది సహోదరుల రావించి విషణ్ణహృదయుం డై యిట్లనియె. 124

వాసుకి దల్లిశాపంబునకు వగచుట.

చ. చిరముగ బ్రహ్మకుం దపము కై సేసి యనంతుఁ డనంతధారణీ
భరగురుకార్యశక్తుఁ డయి కై పన్నగముఖ్యులపొత్తు వాసి చె
చ్చెరఁ దనయంత నుండి మదిఁ కై జేర్చి తలంపఁడ యొక్కనాఁడు దు
ర్భరతరదందశూకకులకోపవిభయప్రతిఘాతకృత్యముల్. 125

వ. మఱి యమృతమథనంబునాఁడు మందరనగేంద్రంబునకు వేత్రంబ నయినవా క్లేశంబునకు మెచ్చి యమరు లెల్లఁ బితామహుం బ్రార్థించి నాకు నవ్యయత్వం బును సకలభయమోక్షణంబునుం గా వరం బిచ్చి నైనను జననీశాపంబున నుగగ

కులప్రళయం బగుటకు మనోదుఃఖంబు దుస్సహం బై యుండు దాని నుడిగించు నుపాయం బెద్ది యేమి సేయువార మని చింతించు చున్నయన్నాగరాజునకు నాగ కుమారు లత్యుద్ధతు లై యిట్లనిరి. 126

సీ. జనమేజయునిచేయు సర్పయాగమునకు, విఘ్న మందఱముఁ గాఁగవింత మతఁడు
ధర్మార్థి గావున ధారుణీసురుల మై, యడుగఁగ మీ క్రతు వీవుడుగు మనియుఁ
గొందఱ మతనికిఁగూర్చుమంత్రులము నై, యీ క్రతుక్రియఁ జేసియిహపరముల
కగుఁ బెక్కుదోషంబులని హేతువులు సూపి, యుడిగింత మందఱునొక్కమొగిన

ఆ. భక్ష్యభోజ్యలేహ్యపానీయములమీఁద, సదములోనివి ప్రజలమీఁద
వెగడుపడఁగఁ బాటి వెఱపింత మొజ్జలు, తత్ప్రయోగవిధులు దప్పి పఱవ. 127

వ. అనిన వారలలోఁ గొందఱు బుద్ధిమంతు లయినభుజంగముఖ్యు లిట్లనిరి. 128

క. ఇవి మీ కన్నియుఁ జేయఁగ, నవు ననితలఁపకుఁడు భూసురాహుతిమంత్రో
ద్భవదారుణదహనశిఖల్, గవిసిన నెద్దియును జేయఁ గా నెడ గలదే. 129

వ. అనిన విని నాగరాజానుజుం డైనయేలాపుత్త్రుం డిట్లనియె. 130

ఆ. శాప మిచ్చునాఁడు జననియుత్సంగంబు, నందు నిద్రపోయినట్ల యుండి
యమరవరుల కజున కైనయన్యోన్యసం, భాషణంబు లెఱుకపడఁగ వింటి. 131

వ. అప్పలుకులు సెప్పెద వినుండు శాపానంతరంబ యనఁగరులెల్ల నజున కిట్లని రయ్యా
క ద్రువ యిట్టియసంతబలవీర్యసంపన్ను లయినకొడుకులం బడసి కడునిర్దయురా
లై వారి కకారణంబ దారుణం బై నశాపం బిచ్చె మీరును వారింపక యుపేక్షిం
చితిరి దీనికిం బ్రతీకారంబు గలదే యనిన నవఁగరులకుఁ గమలసంభవుం డిట్లనియె.

క. క్రూరాకారుల జగదప, కారులఁ బన్నగులఁ దాల్పఁ గా నోపఁయి
ద్ధారుణికి హితంబుగ దు, ష్టోరగసంహార మిప్పు డొడఁబడ వలసెన్. 133

వ. మఱియు సకలలోకహితాచారు లై ప్రసిద్ధు లైననాగముఖ్యుల నెల్ల వాసుకి
చెలియ లైనజరత్కారువునకు జరత్కారుం డనుమహామునికిం బుట్టిడువాఁ
డధికతేజస్వియా స్తీకుం డనుమహాముని జనమేజయసమారబ్ధసర్పకుల ప్రళయంబు
వలన రక్షించు నని పితామహుండు దేవతలకుం జెప్పినతెఱంగు సెప్పిన వాసుకి
ప్రముఖనాగముఖ్యు లెల్ల సంతసిల్లి యేలాపుత్త్రు నెత్తికొని సాధువాదంబుల నభి
నందించిరి వాసుకియు నాఁటంగోలె జరత్కారుమునీంద్రుం డెన్నండు దారపరిగ్ర
హంబు సేయునో యని తత్సమయం బపేక్షించి యుండునంత. 134

జరత్కారునిచరిత్రము.

క. పరమతపోనిధి యాయా, వరవంశో త్తముఁడు నియమవంతుఁడు లోకో
త్తరుఁడు జరత్కారుఁడు నా, బరఁగినమని బ్రహ్మచర్యపరిపాలకుఁ డై. 135

క. ఘోరవ్రతములు సలుపుచు, దారపరిగ్రహము సేయఁ దా నొల్లక సం
సారపునర్భవభీతి న, పారవ్యామోహపాశబంధచ్యుతుఁ డై. 136

వ. తపస్స్వాధ్యాయబ్రహ్మచర్యంబులంజేసి ఋషులఋణంబుల నీఁగుచుఁ బరిభ్రమిం
చువాఁడు వనంబులో నొక్కపల్వలంబు గని యందు మూషకవిలూనం బయి
యొక్కమూలంబ తక్కి యున్నవీరణస్తంబంబు నవలంబించి తలక్రిందై యాదిత్య
కిరణంబు లాహారంబుగా వ్రేలు చున్నఋషులం గొందఱం జూచి డాయం బోయి
జరత్కారుం డిట్లనియె. 137

క. కడు నుగ్రము దలక్రిందుగఁ, బడి వ్రేలుట యిదియు నొకతపంబొకొ నా కే
ర్పడఁ జెప్పుఁ డీతపం బేఁ, దొడఁగెద ననవుడును నయ్యధోముఖవిప్రుల్. 138

క. అనఘ యిది యేటితప మే, మనుపమదుష్కృతుల మగుట నాధారము లే
కను సంతానచ్ఛేదం, బున వ్రేలెద మధమలోకమున తెరువు సనన్. 139

వ. మందభాగ్యుల మయినమావంశంబున జరత్కారుం డనుపాపకర్ముఁడు పుట్టి దార
పరిగ్రహంబు సేయను సంతానంబు వడయను నొల్ల కున్నవాఁ డే మాతనిపిత్రు
పితామహులము మాపట్టినయవురుగంట వ్రేల్లెల్లం గాలుండు మూషకవ్యాజం
బునం దరతరంబ కొఱికిన నొక్కవేర తక్కియున్నయది యదియును జరత్కారుం
డనపత్యుం డైనం దెగు మే మధఃపాతుల మగుదు మాతం డపత్యంబు వడసెనేని
నూర్ధ్వగతుల మగుదుము. 140

తే. నీవు మాచుట్టమవపోలె నెమ్మితోడ, నవహితుండవై మాపల్కు లాదరించి
యాజరత్కారుఁ గని చెప్పు వయ్య వాని, నెఱుఁగుదేని మాపడియెడుఁ నీయవస్థ. 141

వ. అనిన విని జరత్కారుం డతికారుణ్యచిత్తుం డయి యపత్యార్థం బవశ్యంబు
వివాహంబు గావలయు నని యెంతయుం బ్రొద్దు చింతించి తనపితృవర్గంబున
కిట్లనియె. 142

క. మీరలు నాపితృదేవత, లారాధ్యుల రేను మీకు నాత్మజుఁడ జర
త్కారుఁ డనువాఁడ ముందర, దారపరిగ్రహము సేయఁ దగులదు బుద్ధిన్. 143

క. మి మ్మిట్లు సూచి మీకు హి, త మ్మెట్లగు నట్లుగా ముదంబున దార
ధర్మ్మ ప్రవర్తింపఁగఁ జి, త్త మ్మిప్పుడు పుట్టె నాకు ధర్మ్మస్థితిమై. 144

వ. అనిన విని యమ్మహామునులు జరత్కారుపల్కులకు సంతసిల్లి యిట్లనిరి. 145

చ. తగినసుపుత్త్రులం బడసి ధర్మ్మవు దప్పక తమ్ము నుత్తముల్
వెగడఁగ మన్మహామతులు వెందుగతుల్ గడు ఘోరనిష్ఠతోఁ
దగిలి తపంబు సేసియును దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్
నెగడఁగఁ జేసియుం బడయ నేర రపుత్త్రకు లైనదుర్మ్మతుల్. 146

జరత్కారుండు వివాహంబు చేసికొనఁ బూనుట.

వ. కావున నీవు కృతదారపరిగ్రహుండ వై సంతానంబు వడసి మమ్ము నూర్ధ్వగతులం
జేయు మనిన జరత్కారుం డట్లేని నాకు సనామ యయినదాని వివాహంబు

గావలయు ననివారికి నమస్కరించి వీడ్కొని సనామకన్యాన్వేషణపరుండై
భూవలయం బెల్లఁ గలయం గ్రుమ్మరి. 147

తరువ్వోజ. అనవరతవ్రతాయాసఖేదమునఁ గృశంబగు చున్నయంగంబు నందుఁ
దనరి యేర్పడి సిరల్ గదద్దయు ముదిమిఁ దల వడంకుచు నుండుతనపిత్రువరుల
ఘనముగా నూర్ధ్వాభిగమనుల జేయఁగడఁగి వివాహంబుగా జరత్కారుఁ
డనఘుండు దనకోర్కిఁ గనురూపయైనయట్టికన్యకఁ గానఁగడయ్యె మర్త్యమున. 148

వ. ఇట్లు జరత్కారుండు వివాహాపేక్షుం బ్రతీక్షించు చున్నవానుకియుం దనచారుల
వలన నంతయు నెఱింగి నిజసహోదరి యైనజరత్కారుం దోడ్కొని జరత్కారు
మహాముని పాలికిం బోయి యిట్లనియె. 149

శా. ధన్యం బయ్యె భవత్కులం బతికృతార్థం బయ్యె నస్మత్కులం
బన్యోన్యానుగుణాభిధానములఁ జిత్తానంద మొందెఁ వివే
కన్యాయాన్విత భూసురోత్తమ జరత్కారూ జగన్మాన్య యి
క్కన్యాభిక్షఁ బరిగ్రహింపుము జరత్కారుఁ మదీయానుజన్. 150

వ. అనిన విని యొడంబడి జరత్కారుండు సనామ యగుటంజేసి యక్కన్యకను
వివాహం బై ప్రథమసమాగమంబునం దసధర్మపత్నికి సమయంబు సేసె నాకు
నీ వెన్నండేని నవమానంబు దలంతువు నాఁడు నిన్నుం బాసి పోవుదు నని
నాఁటంగోలె. 151

క. వాలుపయి నడచున ట్లు, బ్బాలిక వడవడ వడంకి భయమున నియమా
భీలుఁ డగుపతికిఁ బవళుల్, సేలును నేమఱక పరిచరించుచు నుండెన్. 152

క. అనవరతభక్తిఁ బాయక, తనపతికిం బ్రియము సేసి తద్దయు గర్భం
బనురక్తిఁ దాల్చి యొప్పెను, దినకరగర్భ యగుపూర్వదిక్కనితిఁ బోలెన్. 153

వ. అక్కొమలి యొక్కనాఁడు దనకుఱువు దలయంపిగాఁ గృష్ణాజినాస్తరణంబున
నిజనాథుండు నిద్రితుండై యున్నయవసరంబున నాదిత్యుండస్తగిరిశిఖరాసన్నుం
డగుటయు సంధ్యాసమయోచితక్రియలు నిర్వర్తింపఁ దదాశ్రమవాసులైన
మునులు గడంగుటం జూచి యాత్మగతంబున. 154

సీ. సంధ్యలం దొనరించుసద్విధుల్ గడచిన, ధర్మలోపం బగుఁ దడయ కేల
బోధింప వై తని భూసురప్రవరుండు, పదరునో బోధింపఁబడి యవజ్ఞ
దగునె నా కిట్లు నిద్రాభంగ మొనరింప, నని యల్గునో దీని కిక్కలాసేని
నలుక నేఁ బడుదుఁగా కిగనె ధర్మక్రియా,లోపంబు హృదయంబులోఁ సహింప

ఆ. నని వినిశ్చితాత్మ యై నిజపతిఁ బ్రబో, ధించె మునియు నిద్ర దేఱి యలిగి
యేల నిద్రఁ జెఱిచి తీవు నావుడు జర, త్కారు విట్టు లనియెఁ గరము వెఱచి.

క. ఇనుఁ డస్తమింపఁ బోయిన, ననఘా బోధింప వలసె ననవుడు నామే
ల్కొనునంతకు నుండక యినుఁ, డొనరంగ నస్తాద్రి కేగ నోడఁడె చెపుమా.

వ. నీవు నా కవసూనంబు దలంచితివి నీయొద్ద నుండ నొల్లఁ దొల్లి నీకు నాఁచేసిన సమయంబు నిట్టిద నీగర్భంబున నున్నవాఁడు సూర్యానలసమప్రభుం డైనపుత్త్రుం డుభయకులదుఃఖోద్ధరణసమర్థుండు సుమ్ము నీవు వగవక నీయగ్రజునొద్ద నుండు మని జరత్కారువు నూరార్చి జరత్కారుండు దపోవనంబునకుం జనియె నిట జరత్కారువును దనయగ్రజుం డైనవాసుకియొద్దకు వచ్చి తద్వృత్తాంతం బంతయు నెఱింగించి యుండునంత. 157

క. ఆపూర్ణ తేజుఁ డపగత, పాపుఁ డపాకృతభవానుగబంధుఁడు నిజమా
తాపితృపక్షప్రబలభ, యాపహుఁ డాస్తీకుఁ డుదితుఁ గా డై వెరిఁగెఁ బ్రభన్.

తే. చ్యవనసుతుఁ డైనప్రమతితోఁగ జదివె సకల, వేదవేదాంగములు నిజగవిమలబుద్ధి
నెఱిఁగ సకలశాస్త్రంబులగనెల్లయందు, నధికసాత్త్వికుఁ డాస్తీకుఁగడనఁగ జనులు.

వ. అట జనమేజయుండును దక్షకవిషానలంబునం దనజనకుపంచత్వం బుతంకువలన నెఱింగి మంత్రులం జూచి యిది యేమినిమిత్తంబు దీని సవిస్తరంబుగాఁ జెప్పుం డనిన మంత్రు లిట్లనిరి. 160

జనమేజయునకుఁ బరీక్షితుశాపకారణంబు మంత్రులు చెప్పుట.

సీ. అభిమన్యునకు విరాగటాత్మజ యైనయ, త్తరకును బుట్టినగధర్మమూర్తి
కౌరవాన్వయపరిగతుయమున నుదయించి, ప్రభుఁ బరీక్షితుఁడు నాఁగబరఁగువాఁడు
ధర్మార్థకామముల్ గతప్పక సలుపుచుఁ, బూని భూప్రజ నెల్లఁగ బుణ్యచరిత
ననఘుఁ డై రక్షించి గయువదియేఁడులు, రాజ్యంబు సేసినగరాజవృషభుఁ

ఆ. డధికధర్మమార్గుఁ గై ననీయట్టిస, త్పుత్త్రుఁ బడసి యున్నగపుణ్యుఁ డన్య
నాథమకుటమణిగగణప్రభారంజిత, పాదపంకజుండు గ భరతనిభుఁడు. 161

వ. భవత్పితామహుం డైనపాండురాజునుంబోలె మృగయాసక్తుం డైయొక్కనాఁడు మహాగహనంబులఁ బెక్కుమృగంబుల నెగచి చంపి తనచేత నేటువడి పాఱినమృగంబువెంటం దగిలి మహాధనుర్ధరుం డైయజ్ఞమృగంబుపిఱుందం బఱచు రుద్రుండునుంబోలె. 162

పృథ్వీవృత్తము. అమిత్రమదభేది యొక్కరుఁడ గయమ్మృగాన్వేషణ
భ్రమాకులితచిత్తుఁ డై తగిలి గపాఱుచుఁ ముందటన్
శమీకుఁ డనువాని నొక్కమునిగసత్తమున్ సంతత
క్షమాదమసమన్వితుం గనియెఁ గా నన్నాంతంబునన్. 163

వ. కని మునీంద్రా నాచేత నేటువడి మృగం బమ్మతోన యిట వచ్చెనది యెక్కడం బాఱె నీ వెఱుంగుదేనిఁ జెప్పు మనిన నమ్మునిమానవ్రతుండుగావునఁ బలుక కున్నం గినిసి తత్సమీపంబున నపగతప్రాణం బై పడియున్నపాముం దనవింటికొప్పున నెత్తి యమ్మునియుత్తరం దగులవైచి క్రమ్మటి హస్తిపురంబునకు వచ్చి యున్నంత.

ఆ. ఆశమీకుపుత్రుఁ డంబుజసంభవు, గుఱిచి భక్తితోడ ఘోరతపము
సేయుచున్నసుప్రసిద్ధుండు శృంగి యఁ, వాఁడు శృంగిసముఁ డవంధ్యకోపి.

క. తనజనకునఱుతఁ బవనా, శనశవముఁ దగిల్చి రాజసమునఁ బరీక్షి
జ్జనపాలుచనుట కృశుఁ డను, మునివలన నెఱిఁగి కోపమూర్ఛాన్వితుఁ డై.

వ. శాపజలంబు లెత్తికొని విజనం బైనవిపినస్థానంబున విజితేంద్రియుం డై మెఱ
వులచన్నులు వత్సంబులు గుడుచునప్పు డుద్ధతం బగుపయఃపేనంబ తన కాహా
రంబుగా మౌనవ్రతంబునం దపంబు సేయుచున్నమహాత్ముఁ డదీయజనకు
నవమానించినపరీక్షితుండు నేఁడు మొదలుగా సప్తదివసంబులలోనఁ దక్షకవి
షాగ్నిదగ్ధుం డై యమసదనంబునకరిగెడు మని శాపం బిచ్చి తండ్రిపాలికిం జని.

క. ఉరగకళేబర మంసాం, తరమునఁ బడి వ్రేలు చునికిఁ గదలఁపక యచల
స్థిరుఁ డై పరమధ్యానా, వరతేంద్రియవృత్తి నున్నవాని శమీకున్. 168

వ. కని యయ్యురగకళేబరంబుఁ బాఱ వైచి తత్క్షణంబ ప్రబుద్ధనయనుం డైనతండ్రి
కభివందనంబు సేసి బాష్పపూరితనయనుం డై శృంగి పరిక్షితు నుద్దేశించి తన
చేసినశాపస్థితి సెప్పిన విని శమీకుండు గరం బడలి యిట్లనియె. 169

క. క్రోధమ తపముం జెఱుచును, గ్రోధమ యణిమాదు లైనగుణములఁ బాపుం
గ్రోధమ ధర్మక్రియలకు, బాధ యగుం గ్రోధి గాఁ దపస్వికిఁ జన్నే. 170

క. క్షమ లేనితపసితపమును, బ్రమత్తసంపదయు ధర్మబాహ్యప్రభురా
జ్యము భిన్నకుంభమునతో, యములట్టుల యధ్రువంబులగు నివి యెల్లన్. 171

వ. క్షమ విడిచి నీవు దృష్టాదృష్టవిరుద్ధం బైనక్రోధంబుఁ జేకొని సకలక్షమారక్షకుం
డైనపరీక్షితునకుం బరీక్షింపక శాపం బిచ్చి చెట్ట సేసితివి రాజరక్షితు లై
కాడె మహామును లతిఘోరతపంబు సేయుచు వేదవిహితధర్మంబులు నడపుచు
మహాశక్తిమంతు లయి యున్నవా రట్టిరాజుల కపకారంబు సేయునంతకంటె
మిక్కిలిపాతకం బొం డొద్ది మఱియు భరతకులపవిత్రుం డైనపరీక్షితు రాజ
సామాన్యుంగా వగచితే. 172

ఉ. క్షత్రియవంశ్యు లై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్ర లనఁగాఁ గలనాలుగుజాతులఁ స్వచా
రిత్రము దప్ప కుండఁగఁ బరీక్షితుకాచినయట్లు రామమా
ర్గాత్రరఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యేయుగంబులన్. 173

వ. అతండు మృగయావ్యసనంబున నపరిమితక్షుత్పిపాసాపరిశ్రాంతుం డయి యె
ఱుంగక నా కవజ్ఞఁ జేసె నేనుం దాని సహించితి నమ్మహాత్మునకు సేయిచ్చినశా
పంబుఁ గ్రమ్మఱింప నేర్తునె ల గ్గనిన శృంగి యిట్లనియె. 174

క. అలుకమెయి మున్న పలికితి, నలుకనె నాపలుకు తీక్ష్ణమై యింతకు ను
జ్జ్వలదహనాకృతిఁ దక్షకుఁ, దలరఁగఁ బ్రేరేప కేలఁతా నెడ నుడుగున్. 175

వ. నావచనం బమోఘుం బనిన శమీకుంతు శోకాకులితచిత్తుం డై తనశిష్యుం గౌరముఖుం డనువానిం బిలిచి దీని నంతయుఁ బరిక్షితున కెఱింగించి తక్షకు వలనిభయంబు దొలఁగునట్టియుపాయంబు సేసికో మ్మని చెప్పి ర మ్మనిన వాఁడు నప్పుడ పరీక్షితుపాలికిం జని యిట్లనియె. 176

సీ. అడవిలో నేకాంత మతిఘోరతపమునై, నున్నమాగుఱులపై నురగశవము
నైచుట విని యల్లి వారితనూజుండు, శృంగి యన్వాఁడు గార్కిచ్చునట్టి
శాపంబు నీ కిచ్చె సప్తాహములలోన, నాపరిక్షితుఁడు నాయలుకఁ జేసి
తక్షకవిషమున దగ్ధుఁ డయ్యెడు మని, దానికి గురులు సంతాప మంది
ఆ. భూతలేశ నన్నుఁ బుత్తెంచి రిప్పుడు, తద్భయంబు లెల్లఁ దలఁగునట్టి
మంత్రతంత్రవిధు లలమర్చి యేమఱ కుండు, నది నిరంతరంబు ననియుఁ గఱప. 177

వ. అని చెప్పి గౌరముఖుం డరిగినం బరిక్షితుండు పరిక్షీణహృదయుం డై తనచేసిన వ్యతిక్రమంబునకు సంతాపించి శమీకునుపశమనంబునకు మెచ్చి శృంగిశాపంబునకు వెఱచి మంత్రివర్గంబుతో విచారించి యాత్మరక్షయం దప్రమాదుం డై.

మ. సకలోర్వీశుఁ డతిప్రయత్నపరుఁ డై సర్వక్రియాదక్షత
తక్షకభీతిఁ రచియింపఁ బంచి దృఢరక్షఁ దానిలో నుండెఁ బా
యక రాత్రిందివజాగరూకహితభృత్యామాత్యవర్గంబుతోన్. 179

వ. మఱియు విషోపసంహారంబు లయి మహావీర్యవంతంబు లయినమంత్రతంత్రం బులు గలిగి యాజ్ఞాసిద్ధు లయినవిషవైద్యుల నొద్దఁ బెట్టికొని పరీక్షితుం డుండునంత నటఁ దక్షకుండు విప్రవచనప్రచోదితుం డయి పరీక్షితునొద్దకు నెవ్విధంబునఁ బోవ నగునో యని చింతించు చుండె నటఁ దొల్లి. 180

—•••◆ కశ్యపునకుఁ దక్షకుఁడు గోరినధనం బిచ్చి మరల్చుట. ◆•••—

మధ్యాక్కర. ధరణిఁ జరాచరభూతసంఘంబుఁ గ్రమవిషవహ్ని
నురగంబు లేర్చుచు నునికి కలిగి పరమోరుహగర్భఁ
డురగవిషాపేతజీవసంజీవకనోపదేశంబు
గరుణఁ గశ్యపునకు నిచ్చె నఖలలోకహితంబుపొంతఁ. 181

వ. అట్టికశ్యపుం డనుబ్రహ్మర్షి శృంగిశాపంబునఁ బరీక్షితుండు దక్షకదష్టుం డగు నేఁడు సప్తమదివసం బగు యేను వాని నపేతజీవు సంజీవితుం జేసి నావిద్యా బలంబు మెఱయుదు మటి యదియునుం గాక. 182

తే. ధరణి యెల్లను రక్షించుధర్మచరితు, నాపరిక్షితు రక్షించి యతనిచేత
నపరిమితధనప్రాప్తుండగునుదుఁగీర్తి,యునుధనముధర్మమును గొనుగటుజివుగాదె.

వ. అని విచారించి హస్తిపురంబునకుం బోవువానిఁ దక్షకుండు వృద్ధవిప్రుం డయి
వనంబులో నెదురం గని మునీంద్రా యెట వ్రాయె దేమికార్యంబునకనిన
వానికిం గశ్యపుం డిట్లనియె. 184

క. తక్షకుఁ డనుపన్నగుఁడు ప, రిక్షితుఁ గఱచునఁ జే డగరిందము నతనిన్
రక్షింపఁగఁ బోయెద శుభ, దక్షత నామంత్రతంత్రదాక్షిణ్యమునన్. 185

క. అనిన విని నగుచు వాఁ డి, ట్లనియెను దక్షకుఁడ నేన గ యశనినిపాతం
బున నైన బ్రదుక నగుఁ గా, కనఘా మద్విషనిహతుల కిక నగునే బ్రదుకన్. 186

వ. నీమందులు మంత్రంబులు నాయందు నీకుం బని సేయవు క్రమ్మఱి పొమ్ము కాదేని
నీవ చూడ నివ్వటవృక్షంబుఁ గఱచి నావిషానలంబున భస్మంబుసేసెద నోపుదేని
దీని సంజీవితంబుఁ జేయు మని తక్షకుం డావృక్షంబుఁ గఱచిన. 187

ఆ. అయ్యహీంద్రవిషమహాశనిదగ్ధ మై, విపులపత్రదీర్ఘవిటపతతుల
గగనమండలంబుఁ గప్పినయవ్వట, తరువు భస్మ మయ్యెఁ గ దక్షణంబ. 188

వ. కశ్యపుండు నాభస్మచయంబు గూడఁ ద్రోచి తనమంత్రతంత్రశక్తిం జేసి యెప్పటి
యట్లు వృక్షంబుఁ జేసినం జూచి తక్షకుం డతివిస్మయం బంది మునీంద్రా నీవిద్యా
బలంబున నిది సంజీవితం బయ్యెనేనియు నతికుపితవిప్రశాపవ్యపగతాయుష్యుం
డైనపరీక్షితుండు సంజీవితుండు గా నోపండు వానియిచ్ఛధనంబుకంటె నాయం
దధికధనంబు గొని పొమ్మనినఁ గశ్యపుండునుం దనదివ్యజ్ఞానంబున నట్లు కా నెఱిఁగి
తక్షకుచేత ననంతం బైనయర్థంబు గొని క్రమ్మఱి చనియె నిట్లు విజనం బైనవిపి
నాంతరంబున నైనయయ్యురువురవృత్తాంతంబు మీరె ట్లెఱిఁగితి రంచేని
వినుము. 189

తే. ఇప్పరంబునబ్రాహ్మణుం గడింధనార్థ, మేఁగి మున్న యావృక్షంబు గ నెక్కి-దాని
తోన దగ్ధుఁ డై మఱి దానితోన లబ్ధ, జీవుఁ డై వచ్చి జనులకుఁ గ జెప్పె దీని.

తక్షకవిషాగ్ని చే బరిక్షితుండు హర్మ్యంబుతోడ దగ్ధుం డగుట.

న. అట్లు కశ్యపుం గ్రమ్మఱించి తక్షకుండు దక్షణంబ నాగకుమారులం బిలిచి
మీరలు విప్రుల రయి సురభికుసుమస్వాదువన్యఫలంబులు పలాశపర్ణపుటికలం
బెట్టికొని పరీక్షితుపాలికిం జని యిం డని పంచి తానును వారితోడన యదృశ్య
రూపుం డయి వచ్చిన. 191

చ. ద్విజవరులం గుమారుల నతిప్రియదర్శను లైనవారి బు
గ్వజుషపదక్రమంబులు క్రియఁ గుణియించుచు వచ్చువారి న
గ్గజపురవల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ బిల్చి మెచ్చి భా
వజసుభగుండు సేకొనియె గ వారలు దెచ్చినవాని నన్నిటిన్. 192

క. వారల నర్హప్రియస, త్కారులఁ గావించి పుచ్చి గ కాలనియోగ
ప్రేరితుఁ డై యమరేంద్రా, కారుఁడు దద్వన్యఫలజిగ్ఘుత్సాపేక్షన్. 193

వ. మఱియు. 194

ఉ. సూరెల నున్నమంత్రులను గూజ్టములం గడుఁ గూర్చుమిత్రుల
సారబలుండు సూచి మునిశాపదినంబులు వ్రూవుడెంచె నం
భోరుహమిత్రుఁడస్తగిరిఁ గ్రేబొందెడు నం చొగిఁ దత్సలావలుల్
వారల కెల్లఁ బెట్టి యనఘవద్యుఁడు దా నొకపండు సెచ్చెరన్. 195

క. కొని వ్యచ్చుడు లోపల న, ల్లనిక్రిమి యై తోఁచి మఱియు గ్రేలత్తుకవర్ణం
బునఁ బొ యై విషనహ్నులు,దనుకఁగఁ గురుపీరుఁ గఱచి గ్రేతఱికుఁ డరిగెన్. 196

వ. తత్పరిజనంబు లందఱు నశనిపాతంబునం బెదరి చెదరినట్లు గనుకనిం బఱచి రయ్యేక
స్తంభహర్మ్యంబును దఱుకువిపాగ్ని దగ్ధం బయ్యె నట్లు భవజ్జనకుండు పరలోక
గతుం డైనం బురోహితపురస్సరానేకభూసురవరులు యథావిధిం బరలోక
క్రియలు నిర్వర్తించి రంత. 197

జనమేజయమహారాజు సర్పయాగము సేయుట.

క. ఆయుష్మంతుఁడ వై ల, క్ష్మీయుత బొల్యంబునంద గ్రేమాయన్వయరా
జ్యాయత్తమహీభారం, బొయతభుజ నీవు దాల్చి గ్రేతభిషిక్తుఁడ వై. 198

ఉ. పెంచితి ధర్మమార్గమునఁ గ్రేబ్రీతి యొనర్చుచు ధారుణీప్రజల్
మంచి తనేకయాగముల గ్రేమానుగ దక్షిణ లిచ్చి విప్రులన్
నించితి సజ్జనస్తుతుల గ్రేనిర్మల మైనయశంబు దిక్కులన్
సంచితపుణ్య సర్వగుణసంపద నెవ్వరు నీసమానులే. 199

ఉ. కా దన కిట్టిపాటియపకారముఁ దఱుకుఁ డేకవిప్రసం
బోదనఁజేసి చే సె నృపగ్రేపుంగవ నీవు ననేకభూసురా
పాదితసర్పయాగమునగ్రే భస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతిన్ హుతవగ్రేహోగ్రసమగ్రశిఖాచయంబులన్. 200

వ. అనిన విని జనమేజయుండు కోపోద్దీపితచిత్తుం డై సర్పయాగంబు సేయ సమకట్టి
పురోహితులను ఋత్విజులను బిలువం బంచి వారల కిట్లనియె. 201

చ. తనవిషవహ్ని మజ్జనకుఁ గ్రేదఱుకుఁ డిట్లు దహించె నట్ల యే
నును సహమిత్రబాంధవజగ్రేనుం డగుతక్షకు ను గ్రహవ్యవా
హనశిఖలన్ దహించి దివిగ్రేజాధిపలోకనివాసుఁ డై నమ
జ్జనకున కీయుతంకునకు గ్రే సాధుమతంబుగఁ బ్రీతిఁ జేసెదన్. 202

వ. సర్పయాగం బిట్టి దని శాస్త్రవిధానంబు గలదేనిఁ జెప్పుం డనిన ఋత్విజు లిట్లనిరి.

మత్తకోకిలము. నీతదర్థను కాఁగ దేవవిగ్రేనిర్మితం బిది యన్యలు
ర్వీతలేశ్వర దీనిఁ జేయరు గ్రే వింటి మేము పురాణవి

ఖ్యాత మాద్యము నావుఁగ వినిఁ కౌరవ ప్రవరుండు సం
జాతనిశ్చయుఁ డయ్యె నప్పుడు ఁ సర్వయాగము సేయఁగాన్. 204

వ. ఇట్లు కృతనిశ్చయుం డై జనమేజయుండు కాశిరాజపుత్రి యయినవపుష్ట యను మహాదేవి ధర్మపత్ని గా సర్వయాగదీక్షితుం డయి శాస్త్రోపదిష్టప్రమాణలక్షణ నిపుణశిల్పాచార్యవినిర్మితంబును యజ్ఞోపకరణానేక ద్రవ్యసంభారసంభృతంబును బ్రభూతధనధాన్యసంపూర్ణంబును స్వస్వనియుక్తక్రియారంభసంభ్రమపరిభ్రమ ద్బ్రాహ్మణనివహంబును నయినయజ్ఞాయతనంబున నున్నయారాజునకు నొక్క వాస్తువిద్యానిపుణుం డైనపౌరాణికుం డిట్లనియె. 205

క. అనఘా యీయజ్ఞము విధి, సనాథబుత్విక్ప్రియోగసంపూర్ణం బ
య్యును గడచన నేరదు నడు,నున యుడుగును భూసురోత్తమనిమిత్తమునన్.

వ. అనిన వానివచనం బవకర్ణించి రాజనియుక్తు లయి చ్యవనకులవిఖ్యాతుం డైన చండభార్గవుండు హోతగాఁ బింగళుం డధ్వర్యుండుగా శార్ఙ్గరవుండు బ్రహ్మగాఁ గౌత్సుం డుద్గాతగా వైశంపాయన పైల జైమిని సుమంతు సహాయుం డైన వ్యాసుం డుపద్రష్టగా శుక శ్వేతకేతు పూద్గ లోద్దాలక మాండవ్య కాశిక కౌండిన్య శాండిల్య క్రౌష్టుకి కోహ లాసితదేవల నారద పర్వత మైత్రే యాత్రేయ కుండజఠర కాలఘట వాత్స్య శ్రుతశ్రవో దేవశర్మ శర్మద రోమ శోతంక హరిత రురు పులోమ సోమశ్రవసు లాదిగాఁ గలమహామునులు సదస్యులుగా నీలాంబరపరిధానులును భూమసంరక్తనయనులును నై యాజ్ఞికు లగ్నిముఖంబు సేసి వేల్వం దొడంగిన. 207

క. ధరణిసురమంత్రహోమ, స్ఫురణను వివశు లయి భూరిభుజగప్రభు లొం
డొరుఁ బిలుచుచు నధికభయా,తురు లై కుండాగ్నులందుఁ దొరఁగిరి పెలుచన్.

వ. మఱియుఁ గోటిశ మానస పూర్ణ శల పాల హలీమక పిచ్ఛిల కౌణప చక్ర కాలవేగ ప్రకాలన హిరణ్యబాహు శరణ కక్షక కాలదంతకాదు లయినవాసుకికుల సంభవులును, బుచ్చాండక మండలక పిండసేక్త్ర రణేభ కోచ్ఛిఖ శరభ భంగ బిల్వతేజో విరోహణ శిలి శలకర మూక సుకుమార ప్రవేపన ముద్గర శిశురోమ సురోమ మహాహా న్వాదు లయిసతక్షకకులసంభవులును, బారావత పారిజాత పాండర హరిణ కృశ విహంగ శరభ మోద ప్రమోద సంహతాప నాదు లయిన ఐరావతకులసంభవులును, నేరక కుండల వేణి వేణీస్కంధ కుమారక బాహుక శృంగబేర ధూర్తక ప్రాత రాత కాదు లయినకౌరవ్యకులసంభవులును,శంకుకర్ణ పిఠరక కుఠార సుఖసేచక పూర్ణాంగద పూర్ణముఖ ప్రహాస శకుని దర్వ్యమాహ కామఠక సుషేణ మాన సాహ్వయ భైరవ ముండవేదాంగ పింగ చోద్రపారక వృషభ వేగవ త్పిండారక మహాహను రక్తాంగ సర్వసారంగ సమృద్ధ

పహ వాసక వరాహక వీరణక సుచిత్ర చిత్రవేగిక పరాశర తరుణక మణిస్కం
ధారుణ్యాదు లయినధృతరాష్ట్రకులసంభవులును, నయి యొక్కొక్కమొగి సహ
స్రాయుతసంఖ్యలు గలిగి. 209

మ. అతివేగాకులచిత్తు లై పడి రుదాత్తాశీవిషాగ్నుల్ సితా
సితపీతారుణవర్ణదేహులు నవాగ్నృగ్రక్తనేత్రుల్ మహో
న్నతు లేకత్రికపంచసప్తనవనాగనామస్తకుల్ పల్వు రు
ద్ధతనాగేంద్రులు బ్రహ్మదండహతి నార్తధ్వను లై వహ్నిలోన్. 210

క. తడఁబడఁ బడియెడురవమును, బడి కాలెడురవముఁ గాలి కెపలుదెఱఁగుల వ్ర
స్నెడురవమును దిగ్వలయముఁ, గడుకొని మ్రోయించె నురగకాధ్యోత్థిత మై. 212

వ. అంత. 212

క. తక్షకుఁ డతిభీతుం డై, యాక్షణమున నరిగె నురగకాధిప నన్నన్
రక్షింపుము రక్షింపును, రక్షింపుము యనుచు నప్సరోరందరుకడకున్. 213

వ. అప్సరందరుండును దొల్లి కమలజువాక్యంబున వాసుకిప్రముఖసర్పకులముఖ్యులకు
సర్పసత్రభయంబులేమి యెఱింగినవాఁడు గావున వాని నోడ కుండు మని చేకొని
యుండె నిటు వాసుకియు జనమేజయసమారబ్ధసర్పసత్రపరిత్రస్తుం డై ద్వియోజన
త్రియోజనాయామస్థూలవ్యాళనివహంబులు నిజవంశభ్రాతృవంశజనితంబు లయి
నవి జననీవాగ్దండపీడితంబు లయి యగ్నికుండంబులం బడుటకు శోకించి తనచెలియ
లిజరత్కారువుం జూచి యిట్లనియె. 214

క. ప్రస్తుతఫణిసత్రభయ, త్రస్తాత్ములమైనయస్మదాదుల కెల్ల
స్వస్తి యొనర్పఁగ నవసర, మాస్తీకున కయ్యె నిప్పుడంబుజనేత్రా. 215

క. విమలతపోవిభవంబునఁ, గమలజునట్టిండ విగతకల్మషుఁ డాస్తీ
కమహాముని యాతనివచ, నమున మహాహికులరక్షణం బగుఁ బేర్కొన్. 216

వ. బ్రహ్మవచనంబు నిట్టిద కా విని యేలాపుత్త్రుండు మాకుం జెప్పె జరత్కారుమహా
మునికి నిన్ను వివాహంబు సేయుటయు నేతదర్థంబ యిం కొకనిమేషంబేని
నుపేక్షించిన సకలసర్పప్రళయం బగుం గావున నాస్తీకుండు జనమేజయమహీపాలు
పాలికిం బోయి సర్పయాగం బుడిగించి రక్షింపవలయు ననిన నయ్యగ్రజు
వచనంబులు విని జరత్కారువు గొడుకు మొగంబు సూచి భవన్మాతులనియోగంబు
సేయు మనిన నాస్తీకుం డిట్లనియె. 217

ఆస్తీకుండు సర్పయాగంబు నివారించుట.

క. కడవఁబడి మున్ను వహ్నిం, గడుకొని పడినవియకాని కెకదూర్ణసుతులం
బడ నీనిఁక నవశ్యము, నుడిగింతును సర్పయాగ కెమోడకుఁ డింకన్. 218

వ. అని యాస్తీకుండు వాసుకిప్రముఖుల నెల్ల నాశ్వాసించి సకలవేదాంగపారగు
లయినవిప్రవరులతోడం జని జనమేజయసర్పసత్రసదనంబునకుం జనుదెంచి

స్వదేహకాంతి సభాంతరం బెల్ల వెలుంగుచుండ స్వస్తివచనపూర్వకంబుగా నిట్లని స్తుతియించె. 219

మ. రజనీనాథకులైకభూషణుఁడ వై రాజర్షి వై ధారుణీ
ప్రజ నెల్లఁ దయతోడ ధర్మచరితం బాలించుచుం దొంటిధ
ర్మజు నాభాగు భగీరథు దశరథు మాంధాతృ రాము రఘు
విజయుం బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాత పారిక్షితా. 220

తరలము. కువలయంబునవారికోరినకోర్కికిం దగ నీవు పాం
డవకులంబు వెలుంగఁ బుట్టి దృఢంబుగా నృపలక్ష్మితో
నవనిరాజ్యభరంబు దాల్చినయంతనుండి మఖంబులం
దివిరి యిష్టధనంబు లిచ్చుటఁ దృప్తు లైరి మహాద్విజుల్. 221

ఉ. అమ్మనుజేంద్రుఁ డైననలుఁయజ్ఞము ధర్మజురాజసూయయ
జ్ఞమ్మునఁ బ్రయాగఁ జేసినప్రజాపతియజ్ఞమునఁ బాశపాణియ
జ్ఞమ్మును గృష్ణయజ్ఞము నిశాకరుయజ్ఞము నీమనోజ్ఞయ
జ్ఞమ్మును నొక్కరూప విలసన్మహిమం గురువంశవర్ధనా. 222

చ. వితతమఖప్రయోగవిధివిత్తము లుత్తమధీయుతుల్ జగ
న్నుతసుమహాతపోధను లనుగ్రహనిగ్రహశక్తియుక్తు లీ
క్రతువునబుత్విజుల్ గమలఁగర్భసమానులు పూర్వదిక్పతి
క్రతువునయాజకోత్తములఁకంటెఁ బ్రసిద్ధులు సర్వవిద్యలన్. 223

శా. విద్వన్మఖ్యుఁడు ధర్మమూర్తి త్రిజగద్విఖ్యాత తేజుండు గృ
ష్ణద్వైపాయనుఁ డేఁగుదెంచి సుతశిష్యబ్రహ్మసంఘంబుతో
సద్వంద్యుండు సదస్యుఁ డయ్యె ననినఁ శక్యంబె వర్ణింప సా
హస్రద్విష్ణుండవ నీవు భూపతులలోఁ గౌరవ్యవంశోత్తమా. 224

ఉ. ఆర్తిహరక్రియాభిరతుఁ డై కృతసన్నిధి యై ప్రదక్షిణా
వర్తశిఖాగ్రహస్తముల వహ్ని మహాద్విజదివ్యమంత్రని
ర్వర్తితహవ్యముల్ గొనుచు వారిజవైరికులేశ నీకు సం
పూర్తమనోరథంబులును బుణ్యఫలంబులు నిచ్చుచుండెడున్. 225

వ. అని జనమేజయు నాతనియజ్ఞమహిమను బుత్విజులను సదస్యులను నగ్నిభట్టారకు
ననురూపశుభవచనంబులఁ బ్రస్తుతించిన నాస్తీకున కందఱును బ్రీతు లయి
రంత జనమేజయుం డాస్తీకుం జూచి మునీంద్రా నీ కెద్ది యిష్టంబు దానిన యిత్తు
నడుగు మనినఁ గరంబు సంతసిల్లి యాస్తీకుం డిట్లనియె. 226

[illegible]నితసత్యవాక్య యభిమన్యుకులోద్భవ శాంతమనుం
[illegible]డ వై దయాభినిరతస్థితి నీవు మదీయబంధ

తానమనోజ్వరం బుపరతంబుగ నాకుఁ బ్రియంబుగా మహో
ర్వీనుత సర్వయాగ ముపకల్పింపుము కావుము సర్వసంహతిన్. 227

చ. అనిన సదస్యు లందఱుఁ బ్రియంబున నిట్టివిశిష్టవిప్రము
ఖ్యునకు మహాతపోధనునకైనుం దగుపాత్రున కెద్ది యిచ్చినన్
ఘన మగు నక్షయంబు నగుఁ గావున నీద్విజనాథుకోర్కిఁ బెం
పున వృథ సేయఁగాఁ దగదు భూవలయేశ్వర యిమ్ము నెమ్మితోన్. 228

వ. అనిన సర్వజనానుమతంబుగా జనమేజయుం డాస్తీక ప్రార్థనంజేసి సర్వయాగం
బుడిగించె నయ్యవసరంబున. 229

మ. అతులోర్వీసురముఖ్యమంత్రహుతమాహాత్మ్యంబునన్ వాసవ
చ్యుతుఁడై ముందర తక్షకుం డురువిషాగ్నుల్ దూల వాత్యారయో
ద్ధతి నుద్భూతవివర్ధితాయతబృహద్దావాగ్ని వ్రేలె విచే
ష్టితుఁడై మేఘపథంబునం దిరుగుచుండెన్ విస్మితుల్ గా జనుల్. 230

క. ఆతని నత్యుగ్రానల, పాతోన్ముఖుఁ డైనవానిఁ బడకుండఁగ నో
హో తక్షక క్రమ్మఱు మని, యాతతభయుఁ గ్రమ్మఱించె నాస్తీకుఁ డొడన్.

మ. జననీశాపభయప్రపీడితమహోరగేంద్రులన్ సర్వయా
గనిమిత్తోద్ధతమృత్యువక్త్రగతులం గాకుండఁగాఁ గాచె నం
చును నాస్తీకమునీంద్రు నంచలసదగ్న్యుల్ సంతసం బంది బో
రనఁ గీర్తించిరి సంతతస్తుతిపదారావంబు రమ్యంబుగన్. 232

క. ఒనర జరత్కారుమునీం, ద్రునకు జరత్కారునకు సుతుం డైనమహా
మునివరు నాస్తీకుని ముద, మునఁ దలఁచిన నురగభయము లే వ్రెందదు జనులన్.

వ. మఱియు నయ్యాస్తీకుచరితంబు విన్న వారికి సర్వోపద్రవభయం బగు నని. 234

క. రాజమహేంద్ర కవీంద్రస, మాజసురక్షోజ రాజమార్తాండ ధరి
త్రీజననుతచారిత్ర వి, రాజితగుణరత్న రాజరాజనరేంద్రా. 235

వసంతతిలకవృత్తము. వీరావతార సుకవిస్తుత నిత్యధర్మ
ప్రారంభ శిష్టపరిపాలనసక్త రాజా
నారాయణాఖ్య కరుణారసపూర్ణ వీర
శ్రీరమ్య రాజకులశేఖర విష్ణుమూర్తీ. 236

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బయినశ్రీమహాభారతంబునం
దాదిపర్వంబున నాగగరుడోత్పత్తియు సముద్రమథనంబును నమృతసంభవం
బును సౌపర్ణాఖ్యానంబును జనమేజయసర్పయాగంబును నాస్తీకుచరితంబును
నన్నది ద్వితీయాశ్వాసము. 237

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము – తృతీయాశ్వాసము.

మచ్చళుక్యవంశశి
ఖామణి మనుమార్గ రాజగకంఠీరవ ధై
ర్యామరధరణీధర ధర
ణీమండన ధర్మనిరత గినిత్యాభ్యుదయా.

{ వ్యాసుఁడు జనమేజయునకు భారతకథం
దెలుప వైశంపాయను నియోగించుట. }

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు జనమేజయుం డుపసంహృత సర్పసత్త్రుండయి యథావిధి సంపూర్ణదక్షిణల ఋత్విజులను సదస్యులనుం బూజించి దీనానాథజనంబులకుఁ గోరినధనంబు లిచ్చి యనేకపురాణపుణ్యకథా శ్రవణకుతూహలపరుం డగుచు విద్వజ్జనగోష్ఠి నుండి యొక్కనాఁడు. 2

మ. పరమబ్రహ్మనిధిం బరాశరసుతున్ గ బ్రహ్మర్షిముఖ్యున్ దయా
పరుఁ గౌరవ్యపితామహున్ జనహితగ్ప్రారంభుఁ గృష్ణాజినాం
బరు నీలాంబుదవర్ణదేహు ననురూగపప్రాంశు నుద్యద్దివా
కరరుక్పింగజటాకలాపు గతరాగద్వేషు నిర్మత్సరున్. 3

వ. వైశంపాయనప్రభృతిశిష్యవర్గంబులతో ననేకమునిగణపరివృతుం డయి కనక మణిమయోచ్చాసనంబున నున్న వ్యాసభట్టారకు నతిభక్తి నర్ఘ్యపాద్యాదివిధులం బూజించి వినయవినమితశిరస్కుం డై నమస్కరించి జనమేజయుం డిట్లనియె. 4

సీ. ప్రీతితో మీరును గ భీష్మాదికురువృద్ధ, రాజులు నుండి భూగరాజ్యవిభవ
మెల్ల విభాగించి గ యిచ్చినం దమతమ, వృత్తుల నుండక గ వీఁగి పాండు
ధృతరాష్ట్రనందనుల్ గ ధృతి సెడి వా రేమి, కారణంబునఁ బ్రజాగక్షయముగాఁగ
భారతయుద్ధమగపారపరాక్రముల్, సేసిరి మీపంపు గ సేయఁ గారి
ఆ. యెఱిఁగి యెఱిఁగి వారి గ నేటికి వారింప, రిట్టిగోత్రకలహ గ మేలపుట్టు
దీనికల తెఱుంగు గ దెలియంగ నానతి, యిండు నాకు సన్ముగనీంద్రవంద్య. 5

వ. అని యిట్లు పాండవధార్తరాష్ట్రవిభేదనకథాశ్రవణకుతూహలపరుం డయి యడిగిన జనమేజయునకుం గరుణించి కృష్ణద్వైపాయనుండు వైశంపాయనమునిం జూచి శ్రీమహాభారతకథాఖ్యానం బాద్యంతం బితనికి సవిస్తరంబుగాఁ జెప్పుమని పంచిన. 6

భారతమహిమము.

క. జనమేజయుండు విద్వ, జ్జనపరివృతుఁ డై సమస్తజనపాలసభా
జనయోగ్యుని వైశంపా, యనమునిఁ బూజించె వినుతుఁ డై వినువేడ్కన్. 7

వ. ఆవైశంపాయనుండును నఖిలభువనవంద్యుం డయినకృష్ణద్వైపాయనమునీంద్రునకు నమస్కారంబు సేసి విద్వజ్జనంబులయనుగ్రహంబు వడసి. 8

సీ. కమనీయధర్మార్థకామమోక్షములకు, నత్యంతసాధనం బయినదాని
వేడ్కతోఁ దవిలి తఁ డిను చున్న వారల, కభిమతశుభకరం బయినదాని
రాజుల కఖలభూరాజ్యాభివృద్ధిని, త్యాభ్యుదయప్రదం బయినదాని
వాఙ్మనఃకాయప్రవర్తితానేకజ, న్మాఘనిబర్హణం బయినదాని
ఆ. సత్యవాక్పరిబంధశతసహస్రశ్లోక, సంఖ్య మయినదాని సర్వలోక
పూజ్య మయినదాని బుధనుతవ్యాసమ, హాముని ప్రణీత మయినదాని. 9

చ. వినుతపరాక్రముల్ ధృతవివేకులు సత్యసమన్వితుల్ యశో
ధనులు కృతజ్ఞులు త్తములు ధర్మపరుల్ శరణాగతానుకం
పను లనఁగా బ్రసిద్ధు లగుభారతవీరులసద్గుణానుకీ
ర్తనముల నొప్పుదాని విదితంబగుదాని సభాంతరంబులన్. 10

శా. ఆయుష్యం బితిహాసవస్తుసముదాయం బైహికాముష్మిక
శ్రేయఃప్రాప్తినిమిత్త ము త్తమసభాసేవ్యంబు లోకాగమ
న్యాయైకాంతగృహంబు నాఁ బరఁగి నా నావేదవేదాంతవి
ద్యాయుక్తం బగుదానిఁ జెప్పఁ దొడఁగెం దద్భారతాఖ్యానమున్. 11

పాండవధార్తరాష్ట్రుల భేదకారణసంగ్రహము.

సీ. పాండుకుమారులు పాండుభూపతిపరో, క్షంబున హస్తిపురంబునందు
ధృతరాష్ట్రునొద్ద నభ్యర్థితులతో నొక్కటఁ, బెరుఁగుచు భూసురవరులవలన
వేదంబులును ధనుర్వేదాదివిద్యలుఁ, గఱచుచుఁ గడ లేనిరయెఱుకఁ దనరు
చున్నఁ దద్విపులగుణోన్నతి సైఁపక, దుర్యోధనుండు దుష్కార్య మెత్తి
ఆ. దుర్నయమున శకునికర్ణదుశ్శాసనుల్, గలిపఁ బాండవులకు నజయ చేయఁ
గడఁగెఁ బాండవులును గదుర్ధార్షకులుగానఁ, బొరయ రై రి వారిదురితవిధుల.

వ. అది యెట్లనిన నొకనాఁడు జలక్రీడాపరిశ్రమవిచేష్టితుం డయి ప్రమాణకోటిస్థలంబున నిద్రితుం డైనభీమసేను నతిఘనలతాపాశబద్ధుం జేసి గంగమడువునం ద్రోచిన నాతం డనంతసత్త్వుండు గావునఁ దద్బంధంబు లెల్ల డెగ నీల్గి

మీఁదికి నెగసె మఱి యొక్కనాఁ డతివ్యాయామఖేదంబున సుప్తుం డైనవాని సర్వాంగంబులయందుఁ గృష్ణసర్పంబులం బట్టి కఱపించిన నాతండు వజ్రమయ దేహుండు గావునఁ దద్విషదంష్ట్రలు నాఁట వయ్యె మఱియు నొక్కనాఁడు భోజన సమయంబున వానికి విషంబు వెట్టిన నతండు దివ్యపురుషుండు గావునఁ దద్విషం బన్నంబుతోడన జీర్ణం బయ్యె మఱియు వారల కెల్ల నపాయంబు సేయ సమకట్టి.

సీ. వదలక కురుపతి కీ వారణావతమున, లక్కయిల్ గావించి కీ యక్కజముగ
నందఱఁ జొన్పి యం కీ దనలంబు దరికొల్పఁ, బనిచినం బొండఁనంకీదను లెఱిఁగి
విదురోపదిష్టభూకీవివరంబునం దప, క్రాంతు లై బ్రదికి నిశ్చింతు లయిరి
ధర్మ్మవు నుచితంబుఁ కీ దప్పనివారల, సదమలాచారులకీనుదితసత్య

ఆ. రతుల నఖిలలోకకీహితమహారంభుల, భూరిగుణుల నిర్జికీతారివర్గు
లై వెలుంగువారి కీ డైవంబ రక్షించు, దురితవిధుల నెపుడుఁ కీ బొరయ కుండ.

వ. ఇట్లు దుర్యోధనుండు సేయునపాయంబులవలనం బాయుచుఁ బాండవులు లాక్షా గృహదాహంబువలన నక్షతు లై జననీసహితంబుగా వనంబునకుం జనిన నందు భీమసేనుండు హిడింబాసురుం జంపి వానిచెలియలి హిడింబను వివాహం బై యేకచక్రపురంబున కేఁగి యందు బకాసురుం జంపి విప్రులం గాచె మఱి యందఱు విప్రవేషంబున ద్రుపదపురంబునకుం జని యందు ద్రౌపదీస్వయంవరంబున మత్స్యయంత్రం బర్జునుం డశ్రమంబున నురల నేసి సకలరాజలోకంబు నోడించి ద్రౌపదిం జేకొనిన దాని నేవురు గురువచనంబున వివాహం బై ద్రుపదపురంబున నొక్కసంవత్సరం బున్న నెఱిఁగి ధృతరాష్ట్రుండు వారి రావించి వారల కర్ధ రాజ్యం బిచ్చి యింద్రప్రస్థపురంబున నుండం బనిచిన నందుఁ బాండవులు రాజ్యంబు సేయు చున్నంత. 15

క. ద్వారవతి కేఁగి యర్జునుఁ, డారంగ సుభద్రఁ బెండ్లి కీయై వచ్చి మహా
వీరు నభిమన్యుఁ గులవి, స్తారకు సత్పుత్రు నతిముకీదంబునఁ బడసెన్. 16

వ. మఱియు నర్జునుండు నగ్ని దేవుచేత దివ్యరథంబును దివ్యాశ్వంబులును గాండీవ దేవదత్తంబులును నక్షయబాణతూణీరంబులుం బడసి సురగణంబులతో సురపతి నోర్చి ఖాండవదహనంబున నగ్ని దేవుం దనిపె మఱి మయువలన సభాప్రాప్తుం డై భీమునిచేత జరాసంధుం జంపించి దిగ్విజయంబు సేసి సార్వభౌముం డై ధర్మ్మరాజు రాజసూయమహాయజ్ఞంబు గావించె నిమొదలుగాఁ గలపాండవులగుణసంపదలు సూచి సహింపనోపక దుర్యోధనుండు శకునికైతవంబున మాయాద్యూతంబున ధర్మ్మరాజుం బరాజితుం జేసి పండ్రెండు డేఁడులు వనవాసంబును నొక్కయేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబునుగా సమయంబుసేసి భూమి వెలువడించినం జని పాండవులు వనవాసంబున నున్నంత. 17

చ. పరమగురూపదేశమునఁ బార్థుఁడు పార్థివరత్న శేఖరుం
డరిదితపంబునఁ భుజబలాతిశయంబున నీశుఁ బన్నగా
భరణుఁ బ్రసన్నుఁ జేసి దయఁ బాశుపతాదికదివ్యబాణముల్
హరసుకరాజదేవనివహంబులచేఁ బడసెం బ్రియంబునన్. 18

అక్కర. వనమునఁ బదియు రెం డేఁడు లజ్ఞాతవాస మొక్కేఁడు
జనపదంబున నుండి తపన నయ్యేండ్లు సలిపి సద్వ్రత్తు
లనఘులు మును వేఁడి కొనక మఱి భారతాజి సేయంగ
మొనసిరి పాండవకౌరవులభేదమూల మిట్టిదియ. 19

వ. ఇట్టి భరతకులముఖ్యులవంశ చరితానుకీర్తనంబునం జేసి యిక్కథ శ్రీ మహాభారతంబు నాఁ బరఁగె. 20

శా. ఆనారాయణపాండవేయగుణమాహాత్మ్యమలజ్యోత్స్నఁ జి
త్తానందం బొనరించుచుఁ జనుల కభీష్టాంశుప్రకాశంబుతో
మా నై సాత్యవతేయఫీవనధిజన్మశ్రీమహాభారతా
ఖ్యానాఖ్యామృతసూతి యొప్పు నిఖలాఘధ్వాంతవిధ్వంసి యై. 21

ఉపరిచరవసుమహారాజువృత్తాంతము.

వ. మఱియు నిట్టిశ్రీమహాభారతంబునకుం గర్త యయినశ్రీవేదవ్యాసునిజన్మంబు సవిస్తరంబుగాఁ జెప్పెద వినుము. 22

సీ. వాసవప్రతిముండు వసు వనునాతండు, చేదిభూనాథుండు శిష్టలోక
నుతకీర్తి మృగయావినోదార్థ మడవికిఁ,జని యొక్కమునిజనాశ్రమమునందు
నిర్వేదమున మహోనిష్ఠతో నన్నక్షస్త్ర, శస్త్రుఁ డై తప మొప్పఁ జేసలుపుచున్న
నాతనిపాలికిఁ జనుదెంచి తాఁనిట్టు లనియె
ఆ. ధరణిఁ బ్రజఁ గరంబు గైకొని దయతోడ వర్ణధర్మాభిరక్షఁ జేసి నీ యమలచరిత
నేలి రాజ్యవిభవ మిది యేల యని తప, శ్చరణ నునికి నీక నీ చనియె ననఘ. 23

వ. నీవర్ణధర్మప్రతిపాలనంబునకుఁ దపంబునకు మెచ్చితి నీవు నాతోడం జెలిమి సేసి నాయొద్దకు వచ్చుచుం బోవుచు మహీరాజ్యంబు సేయుచు నుండు మని వానికి దేవత్వంబును గనకరత్నమయం బైనదివ్యవిమానంబును నెద్దానినేనిఁ దాల్చిన నాయుధంబులు దాఁక నోడు నట్టివాడనివనజంబులు గలిగినయింద్రమాల యను కమలమాలికయును దుష్టనిగ్రహశిష్టపరిపాలనక్షమం బైనయొక్క వేణుయష్టియు నిచ్చిన నవ్వసువును దద్విమానారూఢుం డై యుపరిలోకంబునం జరించుటంజేసి యుపరిచరుండు నాఁ బరఁగి యక్కమలమాలికయుఁ దనకుం జహ్నంబుగా నవ్వేణుయష్టికి మహావిభవంబు మెఱయ నేఁటేఁట నింద్రోత్సవం బనునుత్సవంబు సేయుచు నీశ్వరునకు నింద్రాదిదేవతలకు నతిప్రీతి సేసె నది మొదలుగా రాజు లెల్లం బ్రతిసంవత్సరంబు నింద్రోత్సవంబు సేయుచుండుదురు. 24

క. ఘనముగ నయ్యింద్రోత్సవ, మొనరించుమహీపతులకు నొగి నాయుర్వ
ర్ధనము నగుఁ బెకుఁగు సంతతి, యనవరతము ధరణిఁ బ్రజకు నభివృద్ధి యగున్.

వ. అట్టియింద్రోత్సవంబున నతిప్రీతుం డయినయింద్రువరంబున నుపరిచరుండు బృహద్రథ మణివాహన సౌబల యదు రాజన్య లనియెడికొడుకుల నేవురం బడసి వారలం బెక్కుదేశంబుల కభిషిక్తులం జేసిన నయ్యేవురువసుపులు వేఱు వేఱు వంశకరు లయి పరఁగి రట్లుపరిచరుండు లబ్ధసంతానుం డయి రాజర్షి యయి రాజ్యంబు సేయుచు నిజపురసమీపంబునం బాతినశుక్తిమతి యనుమహా నదిం గోలాహలం బనుపర్వతంబు గామించి యడ్డంబు వడిన దానిం దనపాదంబు నంజేసి తలఁగం ద్రోచిన నన్నదికిఁ బర్వతసమాగమంబున వసుపదుం డనుకొడుకును గిరిక యనుకూఁతురునుం బుట్టిన నయ్యిరువురను శుక్తిమతి తద్దయు భక్తిమతి యై గిరినిరోధంబు వాయ నుపకారంబు సేసినయుపరిచరునకు మెచ్చి కానిక యిచ్చిన నాతండు వసుపదుం దనకు సేనాపతిం జేసికొని గిరికం దనకు ధర్మపత్నిఁగాఁ జేకొని యున్నంత నగ్గిరిక ఋతుమతి యయిన దీనికి మృగమాంసంబు దెచ్చి పెట్టు మని తనపితృదేవతలు పంచిన నప్పు డయ్యుపరిచరుండు మృగవధార్థంబు వనంబున కరిగి. 26

సీ. పలుకులముద్దును గలికిక్రాల్గన్నుల, తెలుపును వలుఁదచన్నులబెడంగు
నలఘుకాంచీపదస్థలములయొప్పును, లలితాన నేందుమండలముఱుచియు
నళినీలకుటిలకుంతలములకాంతియు, నెలజవ్వనంబున విలసనమును
నలసభావంబును బొలుపును మెలపును, గలుగునగ్గిరికను దలఁచి తలఁచి

ఆ. ముదితయందుఁ దనదుహృదయంబు నిలుపుటఁ, జేసి రాగ మడర భానురముగ
రమణతో వనాంతరమున రేతస్స్కంద, మయ్యె నవనిపతికి నెయ్య మమర. 28

వ. అయ్యమోఘవీర్యం బొక్కయజీర్ణ పర్ణపుటంబున నిమ్ముగా సంగ్రహించి యొక్క డేగయఱుతం గట్టి దీనిం గొనిపోయి గిరిక కిమ్మని యుపరిచరుండు వనిచిన నదియు నతిత్వరితగతి నాకాశం గడచి యాకాశంబునం బఱచునప్పుడు. 28

క. ఆమిష మని దానిం గొనఁ, గా మది సమకట్టి యొక్కకేళగ మాళగమ్ము
వ్యోమమునఁ దాఁక దివి సం, గ్రామం బొరెంటి కయ్యఁ గడురభసమునన్.

క. సునిశితతుండహతిని వ్ర, స్సినపర్ణపుటంబు వాసి చెదరుచు నృపసం
దనువీర్యము యమునానది, వనమధ్యమునందు వాయువశమునఁ బడియెన్. 30

వ. తొల్లి బ్రహ్మశాపనిమిత్తంబున నద్రిక యనునప్సరస యమునయందు మీ నయి క్రమ్మరుచున్న యది యవ్వనువీర్యబిందుద్వయంబు గ్రావి గర్భంబు దాల్చిన దశమమాసంబునందు. 31

తే. తెరలవల వైచి జాలరి కిచ్చి దాని,యుదరదళనంబు సేయ నం కిదొక్కకొడుకు
నొక్కకూఁతును గని వారి కొనరఁ దెచ్చి, దాశరాజున కిచ్చెను కిష్టదత్తుఁబ.

మత్స్యగంధివృత్తాంతము.

వ. అయ్యద్రికయు మానుషప్రసవం బొనరించినం దనకు శాపమోక్షణం బగు నని బ్రహ్మవచనంబు గలుగుటంజేసి మీనయోని విడిచి దివ్యవనిత యయి దేవలోకంబునకుం జనియె మఱియును మత్స్యోదరంబునఁ బుట్టినయక్కొడుకు మత్స్యరాజు నాఁ బరఁగి ధర్మపరుం డయి మత్స్యదేశంబున కధిపతి యయ్యెనక్కూఁతును దాశరాజు దనకూఁతుంగాఁ జేకొని పెంచినం బెరుఁగుచు. 33

క. అంబుజముఖి యక్కన్య ప్రి, యం బొనరఁగ మత్స్యగంధి కియనఁగా ధర్మా
ర్థంబుగఁ దనతండ్రినియో, గంబున నయ్యమున నోడఁ గిగడపుచు నుండెన్. 34

చ. గతమదమత్సరుండు త్రిజగద్వినుతుండు వసిష్ఠపౌత్రుఁ డు
న్నతమతి శక్తిపుత్రుఁ డఘనాశనఘోరతపోధనుండు సు
వ్రతుఁ డయి తీర్థయాత్ర సనుఁ వాఁడు పరాశరుఁ డన్మునీంద్రుఁ డ
య్యతివఁ దలోదరిం గనియె కి నయ్యమునానదియోడ రేవునన్. 35

వ. ఇ ట్లేకతంబ యేకవస్త్ర యై మోడనెక్క వచ్చువారి నిరీక్షించు చున్నసత్యవతిం జూచి యామునివరుండు మదనపరవశుం డై దానిజన్మంబు దనదివ్యజ్ఞానంబున నెఱింగి యయ్యోడ యెక్కి దానితో నొక్కటఁ జని చని. 36

సీ. చపలాక్షిచూపులకిచాడ్పున కెద మెచ్చుఁ, జిక్కనిచనుఁగవఁ కిజీఁ గోరు
నన్నువకౌఁదీగకియందంబు మది నిల్పు, జఘనతలంబుపై కిసలుపు దృష్టి
యభిలాష మేర్పడుకినట్లుండఁ గాఁ బల్కు, వేడ్కతో మఱుమాట కివినఁగఁ దివురు
నతిఘనలజ్జావకినత యగునక్కన్య, పైఁ బడి లజ్జయుఁ కిబాఁ గడఁగు
ఆ. నెంతశాంతు లయ్యు కినెంతజితేంద్రియు, లయ్యుఁ గడువివిక్త కిమయినచోట
సతులగోష్ఠిఁ జిత్తకిచలన మొందుదు రెందుఁ,గామశక్తి నోర్వఁకిగలరె జనులు.

వ. ఇట్లు విగతలజ్జాపరవశుం డయి మునివరుండు దనయభిప్రాయం బక్కన్యక కెఱిం గించిన నదియును దీని కొడంబడనినాఁడు నా కలిగి యిమ్మని శాపం బిచ్చునో యని వెఱచి యిట్లనియె. 38

తరలము. తనువు మీనోత్పలవల్లిజాలరికిదాన నట్లునుగాక యే
ననఘ కన్యకఁ గన్యకావ్రత కిమంతరించిన నెట్లు మ
జ్జనకు నింటికిఁ బోవ నేర్తుఁ బ్రకిసాదబుద్ధి యొనర్పు స
న్మునిగణో త్తమ నాకు దోషవికిము క్తి యె ట్లగు నట్లుగాన్. 39

వ. అనిన నమ్మునివరుండు గరంబు సంతోషించి నాకు నిష్టంబు సేసిన దాన నీకన్యా త్వంబు దూషితంబు గా దోడకు మని దానికి వరం బిచ్చి నీవు వసు వసురాజర్షి వీర్యంబునం బుట్టినదానవు గాని సూతకులప్రసూతవు కా వని చెప్పి దానిశరీర

సౌగంధ్యంబు యోజనంబునంగోలె జనులకు సేర్పడునట్లుగాఁ బ్రసాదించిన నది గంధవతి యనియు యోజనగంధి యనియుఁ బరఁగి తత్ప్రసాదంబున ననేక దివ్యాంబరాభరణభూషితయు నయి యమునానదీద్వీపంబున నోడ సేర్చి. 40

తే. ఎల్లవారును జూడంగ నిట్టిబయల, నెట్లు సంగమ మగు ననిఁ యింతి యన్న నమ్మునీంద్రుండు గావించెఁ నప్ప డఖిల, దృష్టిపథరోధినీహారతిమిర మంత. 41

శ్రీవేదవ్యాసమునీంద్రునియవతారము.

క. పరమేష్ఠికల్పుఁ డగున, ప్పరాశరుసమాగమమునఁ బరమగుణై కా
భరణకు ననవద్యమనో, హరమూ ర్తికి సత్యవతికి నమ్మునిశక్తిన్. 42

క. సద్యోగర్భంబున నహి, మద్యుతితేజుండు వేదమయుఁ డఖిలమునీం
ద్రాద్యుఁడు వేదవ్యాసుం, డుద్యజ్జ్ఞానఁబుతోడ నుదితుం డయ్యెన్. 43

క. ఆయమునాద్వీపమున న, మేయుఁడు కృష్ణుఁ డయి పుట్టి మెయిఁ గృష్ణద్వై
పాయనుఁ డనఁ బరఁగి వచ, శ్శ్రీయుతుఁడు దపంబునందుఁ జిత్తము నిలిపెన్.

వ. పరాశరుండు సత్యవతి గోరినవరంబు లిచ్చి నిజేచ్ఛ నరిగె నంతఁ గృష్ణద్వైపాయనుండును కృష్ణాజినపరిధానకపిలజటామండలదండకమండలుమండితుఁ డై తల్లిముందట నిలిచి కరకమలంబులు మొగిచి మ్రొక్కి మీకుం బని గలయప్పుడ నన్నుం దలంచునది యాఋణంబ వత్తు నని సకలలోకపావనుండు దపోవనంబునకుం జని యంచ ఘోరతపంబు సేయుచు. 45

ఉ. సంచితపుణ్యుఁ డంబురుహసంభవునంశము దాల్చి పుట్టి లో
కాంచితుఁ డైనవాఁడు నిఖిలాగమపుంజము నేర్పడ విభా
గించి జగంబులంచ వెలిఁగించి సమస్తజగద్ధితంబుగాఁ
బంచమవేద మై పరఁగుభారతసంహితఁ జేసె నున్నతిన్. 46

భీష్మాదివీరులు దేవదానవాదులయంశంబులవలనఁ బుట్టుట.

వ. మఱియు దేవ దైత్య దానవ ముని యక్ష పక్షి గంధర్వాదులయంశంబులు దాల్చి భీష్మాదివీరులు భారతయుద్ధంబు సేయ ననేకులు వుట్టిరి వారలకొలంది యెఱింగి చెప్ప ననేకకాలం బనేకసహస్రముఖంబులవారి కైన నలవి గా దనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 47

క. అమరాసురముఖ్యులయం, శములను మహిఁ బుట్టి సకలజనపాలకసం
ఘములకు భారతరణరం, గమునను లయ మొంద నేమికారణ మనినన్. 48

వ. అనినజనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 49

సీ. పరశురాముండు భీకరనిజకోపాగ్ని, నుగ్రుఁ డై యిరువదియొక్కమాఱు
ధాత్రీతలం బపక్షత్రంబు సేసినఁ, దత్క్షత్రసతులు సంతానకాంక్ష
వెలయంగ ఋతుకాలములమహావిప్రుల, దయఁ జేసి ధర్మవు దప్పకుండఁ

బడసిరి పలువురఁగొడుకులఁ గూఁతుల, నిప్పాటఁ దత్క్షత్త్రకెమెసఁగి యుర్వీ
ఆ. బర్వి రాజధర్మపథనీతి విడువక, జారచోరదుష్టజనులబాధఁ
బొరయ కుండ నిఖిలభూ ప్రజాపాలనఁ, జేయు చుండె శిష్టసేవ్య మగుచు.
వ. ఇట్లు బ్రాహ్మణవీర్యప్రభువు లయినక్షత్త్రియులు ధర్మమార్గంబునం బ్రజాభరక్షణంబు సేయుటంజేసి వర్ణాశ్రమధర్మంబులు దప్పక ప్రవర్తిల్లుటయు బ్రహ్మక్షత్త్రంబుల కాయుర్వర్ధనంబును ననవరతయాగతర్పితపర్జన్యప్రసాదంబునంజేసి కోరినయప్పుడు వానలు గురియుటయు సకలసస్యసమృద్ధియుఁ బ్రజావృద్ధియు నైన భూదేవి ప్రజాభారపీడిత యై సురాసురమునిగణపరివృత యై యున్న హరి హరహిరణ్యగర్భులకడకుం జని యిట్లనియె. 51
క. భూరిప్రజానిరంతర, భారము దాల్చు టిది గరముభారము దయతో
మీ రీభారమునకుఁ బ్రతి, కారము గావించి నన్నుఁ గావుం డనినన్. 52
క. వనజాసననుననుమతమున, వనరుహనాభుండు వాసవప్రముఖసుప
ర్వనికాయాంశంబులతోఁ, దనరఁగఁ బుట్టించె నుర్వి దనయంశమునన్. 53
క. దితిసుత దానవయక్షు, ప్రతతులయంశములఁ బుట్టి ప్రజలకు విహితా
హితు లగుచుండి రనేకులు, జితకాశులు ధరణిపతులు శిశుపాలాదుల్. 54
చ. అతులబలాఢ్యు లైనయమశకాంశసముద్భవు లెల్లఁ బాండుభూ
పతిసుతపక్షు మై సురవిపక్షుగణాంశజు లెల్ల దుర్మదో
ద్ధతకురురాజపక్షు మయి ధారుణిభారము వాయ ఘోరభా
రతరణభూమి నీల్గిరి పరస్పరయుద్ధము సేసి వీరు లై. 55
వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 56
క. ఆదిత్యదైత్యదానవు, లాదిగఁ గలభూతరాశి కెక్కుసంభవమున్
మేదినిఁ దదంశముల మ, ర్త్యోదయములు నాకుఁ జెప్పుఁ డెమ్మెయి నేర్పడఁగన్. 57

దేవదానవప్రముఖుల యుత్పత్తిక్రమము.

వ. అనిన విని జనమేజయునకు వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి సకలజగదుత్పత్తినిమిత్తభూతుం డైనబ్రహ్మకు మానసపుత్త్రు లైనమరీచియు నంగిరసుండును నత్రియుఁ బులస్త్యుండును బులహుండును క్రతువును ననునార్వ్వురు వుట్టిరందు మరీచికిఁ గశ్యపప్రజాపతి వుట్టెఁ గశ్యపువలనఁ జరాచరభూతరాశియెల్ల నుద్భవిల్లె నట్లనిన బ్రహ్మదక్షిణాంగుష్ఠంబున దక్షుండును వామాంగుష్ఠంబున ధరణి యనుస్త్రీయునుం బుట్టిన నయ్యిరువురకును. 58
క. సుతు లనఘులు వేవురు దమ, యుతు లై యుదయించి సాంఖ్యయోగాభ్యాసో
న్నతిఁజేసి ముక్తు లై భూ, రితేజు లందఱును నూర్ధ్వరేతసు లైనన్. 59
వ. పదంపడి యేఁబండ్రు గూఁతులుం బుట్టిన వారల నెల్ల దక్షుండపుత్త్రుండు గావునఁ బుత్త్రీకరణంబు సేసి యందుఁ గీర్తిలక్ష్మి ధృతి మేధా పుష్టి శ్రద్ధా క్రియా

బుద్ధి లజ్జా మతు లనువనితలఁ బదుండ్రను ధర్ముం డనుమనువున కిచ్చె నశ్వినీద్యు
లై నయిరువదేడ్వురను జంద్రున కిచ్చె నదితి దితి దను కాలా నాయు స్సింహికా
ముని కపిలా వినతా క్రోధా ప్రాధా క్రూరా కద్రువ లనుపదుమువ్వురను
గశ్యపున కిచ్చె నం దదితి యనుదానికి ధాతృ మి త్రార్యమ శక్ర వరు ణాంశు
భగ వివస్వ త్పూష సవిత్రృ త్వష్టృ విష్ణు లనంగా ద్వాదశాదిత్యులు వుట్టిరి
మఱియును. 60

క. దితి యనుదానికి నప్రతి, హతబలుఁడు హిరణ్యకశిపుఁ డనఁ బుట్టె సుతుం
డతనికి నేవురు వుట్టిరి, ప్రతాపగుణయుతులు సుతులు ప్రహ్లాదుల్. 61

వ. ఆప్రహ్లాద సంహ్లా దానుహ్లాద శిబి బాష్కలులయందుఁ బ్రహ్లాదునకు విరోచన
కుంభ నికుంభు లనంగా మువ్వురు వుట్టి రందు విరోచనునకు బలి వుట్టె బలికి
బాణాసురుండు వుట్టె దను వనుదానికి విప్రచిత్తి శంబర నముచి పులో మాసి
లోమ కేశి దుర్జయాదు లయినదానవులు నలువం డ్రు వుట్టిరి వారలపుత్రపౌత్ర
వర్గం బసంఖ్యాతం బై ప్రవర్తిల్లెఁ గాల యనుదానికి వినాశన క్రోధాదు లైన
మండ్రు వుట్టిరి. 62

ఆ. అజితశక్తియుతు * లగునాయు వనెడుదాని, కజరు లధికవీర్యు లతులభూరి
భుజులు శక్రరిపులు వుట్టిరి నలువురు, విక్రమ బల వీరవృత్రు లనఁగ. 63

వ. మఱియు సింహిక యనుదానికి రాహువు వుట్టె మని యనుదానికి భీమసే నో
గ్రసేనాదు లయినగంధర్వులు పదార్వురు వుట్టిరి కపిల యనుదానికి నమృతంబును
నోగణంబులును బ్రహ్మణులును ఘృతాచీ మేనకాదు లయిన యప్సరసలును
బుట్టిరి వినత యనుదానికి ననూరుండును గరుడుండును బుట్టి రం దనూరునకు
శ్యేని యనుదానికి సంపాతిజటాయువులు వుట్టిరి క్రోధ యనుదానికిఁ గ్రోధవశ
గణంబు వుట్టెఁ బ్రాధ యనుదానికి సిద్ధాదులు వుట్టిరి క్రూర యనుదానికి
సుచంద్ర చంద్రహంత్రాదులు వుట్టిరి కద్రువ యనుదానికి శేష వాసుకి పురో
గమానేకభుజంగముఖ్యులు వుట్టిరి. 64

సీ. మఱి యంగిరసుఁ డనుబ్రహ్మానసపుత్రున, కయ్యుతథ్యుండు బృహస్పతియును
సంవర్తుఁడును గుణాశ్రయ యోగసిద్ధి య,న్నాఁతుఁబుట్టి రబ్రహ్మకులందు
వినుము బృహస్పతికివేల్పుల కాచార్యుఁ, డై లోకపూజితుఁ డై వెలింగె
మానుగా నత్రి యబ్రహ్మానసపుత్రున, కుద్భవించిరి ధర్మయుతచరిత్రు

ఆ. లఖిలవేదవేది లాద్యు లనేకులు, దీప్తరవిసహస్ర తేజు లనఘు
లధికతరతపోమహత్వసంభృతవిశ్వ, భరులు సత్యపరులు పరమమునులు. 65

వ. మఱియుఁ బులస్త్యుం డనుమానసపుత్రునకు ననేకరాక్షసులు వుట్టిరి పులహుం

---

* సంస్కృతమున దనాయువు అనియుండియుఁ దెనుఁగునఁ దాటియాకుప్రతులయందెల్ల అనా
యువు అనియే యున్నది.

డనుమానసపుత్త్రునకుఁ గిన్నరకింపురుషాదులు వుట్టిరి క్రతు వనుమానసపుత్త్రునకు సత్యవ్రతపరాయణు లైనపతంగసహచరులు వుట్టిరి పైతామహుం డైన దేవుం డనుమనువునకుఁ బ్రజాపతి వుట్టె వానికి ధూమ్ర బ్రహ్మవిద్యా మన స్వినీకతా శ్వసా శాండిలీ ప్రభాత లనంగా నేడ్వురు భార్య లై రందు ధూమ్రకు ధరుండును బ్రహ్మవిద్యకు ధ్రువుండును మనస్వినికి సోముండును రతకు నహుండును శ్వసకు ననిలుండును శాండిలికి నగ్నియుఁ బ్రభాతకుఁ బ్రత్యూషప్రభాసు లనంగా నెనమండ్రు వసువులును బుట్టి రందు ధరుం డనువసువునకు ద్రవిణుండును హుతహా వ్యవహుండునుం బుట్టిరి ధ్రువుం డనువసువునకుఁ గాలుండు వుట్టె సోముం డను వసువునకు మనోహర యనుదానికి వర్చసుండును శిశిరుఁడును బ్రాణుఁడును రమణుండును బృథ యనుకూఁతురునుం బుట్టిరి పృథకుఁ బదుండ్రు గంధర్వ పతులు వుట్టిరి యహుం డనునసువునకు జ్యోతి వుట్టె ననిలుం డనువసువునకు శివ యనుదానికి మనోజవుండును నవిజ్ఞాతగతియునుం బుట్టిరి యగ్ని యనువసువునకుఁ గుమారుండు వుట్టెఁ బ్రత్యూషుం డనువసువునకు ఋషి యైనదేవలుఁడు వుట్టెఁ బ్రభాసుం డనువసువునకు బృహస్పతిచెలియ లైనయోగసిద్ధికి విశ్వకర్మ వుట్టె.

క. ఆవిశ్వకర్మ నిర్మిత, దేవనిమానుండు నిఖలగేదివ్యాభరణ
శ్రీనిరచనపరితోషిత, దేవుఁడు శిల్పప్రజాపతియు నై నెగడెన్. 67

వ. మఱియు స్థాణునకు మానసపుత్త్ర లైనమృగవ్యాధ శర్వ నిర్మృ త్యు జైకపా దహి ర్బుధ్న పినాకి దహ నేశ్వర కపాలి స్థాణు భర్గు లనంగా నేకాదశరుద్రులు వుట్టిరి మఱి బ్రహ్మదక్షిణ స్తనంబున ధర్మం డనుమనువు వుట్టె వానికి శమకామ హర్ష లనంగా మువ్వురు వుట్టిరి యామువ్వురకుఁ గ్రమంబునఁ బ్రాప్తి రతి నంద లనంగా మువ్వురు భార్య లైరి సవిత్రునకు బడబారూపధారిణి యైన త్వాష్ట్రికి నాశ్వినులు వుట్టిరి బ్రహ్మహృదయంబున భృగుండు వుట్టె వానికిఁ గవి వుట్టె వానికి శుక్రుండు వుట్టి యసురుల కాచార్యం డయ్యె వానికిఁ జండామర్క త్వష్టృ ధ రాత్రు లనంగా నలువురు గొడుకులు వుట్టిరి వా రసురులకు యాజ్ఞికు లైరి మఱియును. 68

సీ. విగతాఘుఁ డైనయాభృగునకుఁ బుత్త్రుఁ డై, చ్యవనుండు వుట్టె భార్గవవరుండు
జనవంద్యుఁ డతనికి నే మనుకన్యకకుఁ బుట్టె, నూరుల నౌర్వుండు నే భూరికీర్తి
యతనికి నూర్వునేసుతులు బుచీకాదు, లుదయించి రఖిలభూనేవిదిత తేజు
లందు బుచీకున నే కొందంగ జమదగ్ని, యనుముని వుట్టె నాతనికిఁ బుట్టి
ఆ. రలఘుమతులు సుతులునేనలువురు వారిలోఁ, బరశురాముఁ డాదినేపురుషమూ ర్తి
దండితాహితుండు నే గొండొక యయ్యును, దద్ద గుణములందుఁ నే బెద్ద యయ్యె.

వ. మఱియు బ్రహ్మకు ధాతయు విధాతయు ననంగా నిద్దఱు మనుసహాయు లై పుట్టిరి వారితోడను లక్ష్మి వుట్టె లక్ష్మికి మానసపుత్త్ర లనేకులు వుట్టిరి వరుణునకు

జ్యేష్ఠకు బలుండును సుర యనుకూఁతుఁనుం బుట్టిరి సురయం దధర్ముండు వుట్టె నాయధర్మునకు నిర్ఋతికి భయ మహాభయ మృత్యువు లనఁగా మువ్వురు వుట్టిరి మఱియుఁ దామ్రకుఁ గాకియు శ్యేనియు భాసియు ధృతరాష్ట్రియు శుకియు ననఁ నేవురు కన్యలు వుట్టిరి యందుఁ గాకి యనుదానికి నులూకంబులు వుట్టె శ్యేని యనుదానికి శ్యేనంబులు వుట్టె భాసి యనుదానికి భాసగృధ్రాదులు వుట్టె ధృత రాష్ట్రి యనుదానికి హంసచక్రవాకంబులు వుట్టె శుకి యనుదానికి శుకంబులు వుట్టె మఱియుం గ్రోధునకు మృగియు మృగమందయు హరియు భద్రమనసయు మాతంగియు శార్దూలియు శ్వేతయు సురభియు సురసయు ననఁ దొమ్మండ్రు వుట్టి రందు మృగి యనుదానికి మృగంబులు వుట్టె మృగమంద యనుదానికి ఋక్ష చమర సృమరాదులు వుట్టె భద్రమనస యనుదానికి నైరావణంబు వుట్టె. నైరా వణంబునకు దేవనాగంబులు వుట్టె హరి యనుదానికి వానరగణంబులు వుట్టె మాతంగి యనుదానికి గజంబులు వుట్టె శార్దూలి యనుదానికి సింహవ్యాఘ్రం బులు వుట్టె శ్వేత యనుదానికి దిగ్గజంబులు వుట్టె సురభి యనుదానికి రోహిణియు గంధర్వియు ననలయు ననం బుట్టి రందు రోహిణికిఁ బశుగణంబులు వుట్టె గంధర్వి యనుదానికి హయంబులు వుట్టె ననలకు గిరి వృక్ష లతా గుల్మంబులు వుట్టె సురసకు సర్పంబులు వుట్టె నిది సకలభూతసంభవప్రకారంబు. 70

చ. దివిజ మునీంద్ర దానవ దిగీతిప్రభ వాదిసమస్తభూతసం
భవముఁ గృతావధాను లయి భక్తిమెయిన్ వినుచున్నపుణ్యమా
నవులకు నిక్కువం బగు మనఃప్రియనిత్యసుఖంబులుం జరా
యువు బహుపుత్రలాభవిభవోన్నతియున్ దురితప్రశాంతియున్. 71

దేవదానవాద్యంశములచే భూమియందుఁ బుట్టినవారిక్రమము.

వ. మఱియు మర్త్యలోకంబునందు దేవదైత్యదానవులయంశావతారంబుల వివరిం
చెద వినుము. 72

క. యాదవవంశంబున జగ, దాదిజుఁ డగువిష్ణుదేవుకనంశంబున ను
త్పాదిల్లెఁ గృష్ణుఁ డపగత, ఖేదుఁడు వసుదేవదేవకీదేవులకున్. 73

క. శ్రీ వెలుఁగ రోహిణికి వసు, దేవున కుదయించె విష్ణుదేవాంశమునన్
భూవంద్యుఁ డనంతుఁడు బల, దేవుండు ప్రలంబముఖ్యదితిజాంతకుఁ డై. 74

వ. మఱియు లక్ష్మ్యంశంబున రుక్మిణి యుదయించె సనత్కుమారునంశంబునఁ బ్రద్యు
మ్నుండు వుట్టె నప్సరసలయంశంబులఁ గృష్ణునిషోడశసహస్రాంతఃపురవనితలు
వుట్టి రియ్యయివేల్పులయంశంబుల వృష్ణి యదు భోజాంధక వంశంబుల వీరు లనే
కులు వుట్టిరి మఱియు. 75

క. ముదమునఁ బ్రభాసుఁ డనునెని, మిదియవవసునంశమునను గామేదిని భీష్ముం
డుదయించె సర్వవిద్యా, విదుఁ డపజితపరశురామవీర్యుఁడు బలిమిన్. 76

క. అనఘుఁడు సురగురువంశం, బునను భరద్వాజుకలశజుమునఁ బుట్టె శరా
సనవిద్యాచార్యుఁడు భూ, విను తుఁడు ద్రోణుండు నిఖిలవేదవిదుం డై. 77

క. అలఘుఁడు గౌమక్రోధా, దులయేకత్వమునఁ బుట్టె ద్రోణనకు మహా
బలుఁ డశ్వత్థామ రిపు, ప్రళయాంతకుఁ డస్త్రశస్త్రపరిణతుఁ డగుచున్. 78

వ. మఱియు నేకాదశరుద్రులయంశంబునఁ గృపుండు పుట్టె సూర్యవంశంబునఁ గర్ణుండు పుట్టె ద్వాపరాంశంబున శకుని పుట్టె నరిష్టాపుత్త్రుండయినహంసుం డనుగంధర్వ విభుండు ధృతరాష్ట్రుం డయి పుట్టె మతి యనువేల్సు గాంధారి యై పుట్టె మఱియు నయ్యద్దఱకుం గలియంశంబున దుర్యోధనుండు పుట్టెఁ బౌలస్త్య భ్రాతృవర్గంబు దుర్యోధనానుజశతం బై పుట్టె హిరణ్యకశిపుండు శిశుపాలుం డై పుట్టె సంహ్లా ధుండు శల్యుం డై పుట్టె ననుహ్లాదుండు ధృష్టకేతుం డై పుట్టె శిబి యనువాఁడు ద్రుమసేనుం డై పుట్టె బాష్కళుండు భగదత్తుం డై పుట్టె విప్రచిత్తి యనుదాన వుండు జరాసంధుం డై పుట్టె నయశ్శిరుండును నశ్వశీర్షుండును నయశ్శంకుఁడును గగనమూర్ధుండును వేగవంతుండును ననువా రేవురు దానవులు గేకయరాజు లయి పుట్టిరి కేతుమంతుం డమితౌజుండై పుట్టె స్వర్భానుం డుగ్రసేనుండై పుట్టె జఁభుండు విశోకుండై పుట్టె నశ్వపతి గృతవర్మయై పుట్టె వృషపర్వుండు దీర్ఘప్రజ్ఞుం డై పుట్టె నజరుండు మల్లుం డై పుట్టె నశ్వగ్రీవుండు రోచమానుం డై పుట్టె సూర్యుండు బృహద్రథుం డై పుట్టెఁ దుహుండుఁ డనువాఁడు సేనాబిందుం డై పుట్టె నేకచక్రుండు ప్రతివింధ్యుం డై పుట్టె విరూపాక్షుండు చిత్రవర్మ యై పుట్టె హరుండును నరిహరుండును సుబాహు బాహ్లీకు లై పుట్టిరి చంద్రవక్త్రుండు ముంజకేశుం డై పుట్టె నికుంభుండు దేవాపి యై పుట్టె శరభుండు సోమదత్తుం డై పుట్టెఁ జంద్రుండు చంద్రవర్మయైపుట్టె నర్కుండు ఋషికుండై పుట్టె మయూరుం డు విశ్వుం డై పుట్టెఁ సుపర్ణుండు క్రోధకీర్తి యైపుట్టె రాహువు క్రోధుం డైపుట్టె జంద్రహంత శునకుం డైపుట్టె నశ్వుం డనువాఁడశోకుం డై పుట్టె భద్రహస్తుండు నందుం డైపుట్టె దీర్ఘజిహ్వుండు గాశిరా జై పుట్టెఁ జంద్రవినాశనుండు జానకి యై పుట్టె బలీనుండు పౌండ్రమత్స్యుం డై పుట్టె వృత్రుండు మణిమంతుం డై పుట్టెఁగాలా పుత్త్రులెనమండ్రు క్రనుంబున జయత్సేనాపరాజిత నిషధాధిపతిశ్రేణిమన్మహా జోఽభీరు సముద్రసేన బృహత్తు లై పుట్టిరి క్రోధవశగణంబువలన మద్రక కర్ణవేష్ట సిద్ధార్థ కీటక సువీర సుబాహు మహావీర బాహ్లీక క్రథవిచిత్ర సురథ శ్రీమ న్నీల చీరవా సోభూమిపాల దంతవక్త్ర రుక్మ జనమేజ యూపాక్ష వాయువేగ భూరితేజ ఏకలవ్య సుమిత్ర వాటధాన గోముఖ కారూషక క్షేమధూర్తి శ్రుతాయు రుద్వహ బృహత్సేన క్షే మాగ్రతీర్థ కుహర మతిమ దీర్ఘ

రాము లనేకులు వుట్టిరి కాలనేమి గంసుండై పుట్టె స్త్రీపుంసరూపధరుండైన
గుహ్యాకుండు శిఖండి యై పుట్టె మరుద్గణాంశంబునఁ బొండురాజు వుట్టె. 79

క. మనుతులయంశంబునఁ బు, ట్టిరి మువ్వురు వివిధరణపటిష్ఠబలులు సు
స్థిరయశులు ద్రుపద సాత్యకి, విరాటభూపతులు భువనవిశ్రుతచరితుల్. 80

క. మాండవ్యుం డనుమునివరు, చండతరక్రోధజనితశాపంబున ధ
ర్ముం డఖిలధర్మతత్త్వవి, దుం డై విదురుఁ డనఁ బేర్మితో నుదయించెన్. 81

క. ప్రియ మెనరఁగ సిద్ధియు బు, ద్ధియు ననుదేవతలు వసుమతిని గుంతియు మా
ద్రియు నై పుట్టిరి పాండు, ప్రియపత్నులు నిఖిలజగదభీష్టచరిత్రల్. 82

సీ. యమునంశమునఁ బుట్టె నధిపతి ధర్మజుం, డనిలాంశమునఁబుట్టె ననిలజుండు
శక్రాంశమున ధనంజయుఁ డుదయించె నా,శ్వినులయంశముల నూర్జితులు నకుల
సహదేవు లనవద్యచరితులు వుట్టిరి, శ్రీమూర్తి యై యాజ్ఞసేని వుట్టె
నగ్నియంశమున జితారి ధృష్టద్యుమ్నుఁ, డనఁ బుట్టె ద్రుపదరాజాన్వయముఁన
ఆ. ననఘ యిది సురాసురాంశావతారకీ, ర్తనము దీని వినినఁ దదవిలి భక్తిఁ
జదివినను సమస్తజనులకు నఖిలదే, వాసు రాదు లిత్తు రభిమతములు. 83

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 84

సీ. అభ్యస్తవేదవేదాంగులు విధిదత్త, దక్షిణాప్రీణితధరణిదేవు
లనవరతాశ్వమేధావభృథస్నాన, పూతమూర్తులు గృతపుణ్య లహిత
వర్గజయుల్ ప్రాప్తవర్గచతుష్టయుల్, సత్త్వాదిసద్గుణజన్మనిలయు
లాభరతాదిమహామహీపాలకు, లిద్ధయశోర్థు లెంతే దేనిఁ బుట్టి
ఆ. రట్టికారవాన్వయంబుఁ బొండవనృప, రత్నములకు వారిరాశి యైన
దాని వినఁగ వలతుఁ దద్దయుఁ బ్రీతితో, విప్రముఖ్య నాకు విస్తరింపు. 85

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 86

కౌరవవంశవివరణము.

చ. నిరుపమధర్మమూర్తపరినిష్ఠితు లై మహి నెల్లఁ గాచుచుం
బరఁగినతొంటిపూరుకురుపాండుమహీశుల పేర్మిఁ జేసి భూ
భరవహనక్షమం బగుచుఁ బౌరవకౌరవపాండవాన్వయం
బురుగుణసంపదం బెరిఁగి యొప్పె సమస్తజగత్ప్రసిద్ధ మై. 87

వ. అదియెట్లనినం దొల్లి దాక్షాయణి యైనయదితికిఁ గశ్యపునకుం బుట్టినవివస్వంతు
నకు వైవస్వతుం డనుమనువును యముండును శనైశ్చరుండును యమునయుఁ
దపతియు ననం బుట్టి రందు వైవస్వతుం డనుమనువునలన బ్రహ్మక్షత్త్రియ
వైశ్యశూద్రాదు లైనమానవులు వుట్టిరి మఱియు వానికి వేనప్రముఖు లైన
రాజు లేఁబండ్రు వుట్టి వంశకరు లై తమలోన యుద్ధంబు సేసి చనిరి మఱియు

నమ్మనుపుత్త్రి యైనయిల యనుదానికి సోమ పుత్త్రుం డైనబుధునకుఁ బురూర
వుండు పుట్టి చక్రవర్తి యై. 88

క. ఇమ్మహిఁ ద్రయోదశద్వీ, పమ్ములు దనశౌర్యశక్తిఁ బాలించి మదాం
ధ్యమ్మున విప్రోత్తనువి, త్తమ్ములు దా నపహరించె ధనలోభమునన్. 89

క. విని దాని నుడుపఁగా బ్ర, హ్మనియుక్తుం డై సనత్కుమారుఁడు మహికిం
జనుదెంచె బ్రహ్మలోకం, బుననుండి యనేకదివ్యమునిసంఘముతోన్. 90

వ. పురూరవుండును రాజ్యగర్వంబున నమ్మునులకు దర్శనం బీ నొల్లక యపహసించిన
నలిగి వారలు వాని నున్మత్తుంగా శపియించిన వాఁడు గంధర్వలోకంబున
నూర్వశీసహితుం డై యుండె నట్టిపురూరవునకు నూర్వశికి నాయువు ధీమంతుండు
నమావసువు దృఢాయువు వనాయువు శతాయువు ననునార్వురు గొడుకులు వుట్టి
రం దాయువునకు స్వర్భానవి యనుదానికి నహుష వృద్ధశర్మ గయానేనసు ల
నంగా నలువురు వుట్టిరి వారియందు నహుషుండు రాజ్యాభిషిక్తుం డై. 91

మ. చతురంభోధిసరీతభూవలయముక్ సక్ష్వేపసారణ్యస
క్షితిభృత్కుం బగుదాని భూరిభుజశక్తింజేసి పాలించుచుం
గ్రతువుల్ నూఱొనరించి కీర్తి వెలయంగా దిక్కులన్ నిర్జితా
హితుఁ డై యానహుషుండు దాఁ బడసె దేవేంద్రత్వముం బేర్మితోన్. 92

వ. అట్టినహుషునకుఁ బ్రియంవద యనుదానికి యతి యయాతి సంయా త్యాయా
త్యయతి ధ్రువు లనంగా నార్వురు వుట్టి రందు యయాతి రా జై యనేక
యాగంబులు సేసి శుక్రపుత్త్రియయిన దేవయానియందు యదు తుర్వసు లను
నిద్దఱు గొడుకులం బడసె వృషపర్వపుత్త్రి యయినశర్మిష్ఠయందు ద్రుహ్యా నను
పూరు లనంగా మువ్వురు గొడుకులం బడసి రాజ్యంబుసేయుచు శుక్రశాపంబున
జరాభారపీడితుం డై కొడుకుల నందంబిం బిలిచి యిట్లనియె. 93

సీ. విషయోపభోగాభిలషణ మింకను నాకు, వదలక పెరుఁగుచున్నదియుఁ గాన
నందనులార మీరేయం దొక్కరుండు నా, దగుజరాభారంబు దగిలి తాల్చి
తనజవ్వనంబు నాకొనరంగ నెవ్వఁ డీ, నోపు నాతండ సద్వీపసకల
ధారుణీసామ్రాజ్యభారయోగ్యుం డగు, నని యడిగిన నగ్రతనయుఁ డయిన

ఆ. యదువుఁ దొట్టి సుతులు మదిమికి నోపక, తలలు వాంచి యున్న వెలయఁ దండ్రి
పనుపుఁ జేసి మదిమి గొని జన్వనంబిచ్చెఁ, బూరుఁ డనుసుతుండు భూరియశుఁడు.

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 95

యయాతిమహారాజుచరిత్రము.

తే. వర్ణధర్మముల్ గాచుచు వసుధ యెల్ల, ననఘచరితుఁ డై యేలినయయ్యయాతి
భూసురోత్తమ భార్గవపుత్త్రి యైన, దేవయానిని దా నెట్లు దేవిఁ జేసె. 96

తే. విపుల తేజంబునను దపోవీర్యమునను, జగదనుగ్రహనిగ్రహశక్తియుక్తుఁ
డయినయట్టియయాతికిఁ గనలిగి యేమి, కారణంబున శాపంబుఁ గావ్యుఁ డిచ్చె.

వ. మఱియు నస్మద్వంశకరుం డయినయయాతిచరితంబు విన వలతుం జెప్పు మని యడిగిన వానికి వైశంపాయనుం డిట్లనియె. 98

క. మనుజాధిప వృషపర్వుం, డనుదానవపతికి శుక్రుఁ డాచార్యుం డై
యనిమిషవిరోధులకుఁ బ్రియ, మొనరించుచు వివిధవిధనఁ దోపాయములన్. 99

క. దేవాసురరణమున గత, జీవితు లగునసురవరులఁ జెచ్చెర మృతసం
జీవని యనువిద్యఁ బున, ర్జీవులఁగాఁ బ్రతిదినంబుఁ జేయుచు నుండెన్. 100

వ. దాని నెఱింగి దేవతలెల్ల నతిభీతు లై యసురుల నోర్వనోపక శుక్రువలన మృత సంజీవని వడసి తే నోపునట్టిమహాసత్త్వుం డెవ్వం డగునో యని విచారించి బృహస్పతిపుత్త్రుం డయినకచునికడకుం జని యిట్లనిరి. 101

క. పోరను మృతసంజీవని, కారణమున నిహతు లయ్యుఁ గా రసురవరుల్
వారల నోర్వఁగ మన కతి, భారము దుర్వారవీర్యబలయుతు లగుటన్. 102

క. మనపక్షంబునవా ర, ద్దనుజులచే నిహతు లయ్యుఁ దగ మృతసంజీ
వని లేమిఁ జేసి శమనుస, దనమున కరుగుదురు వీర్యదర్పితు లయ్యన్. 103

క. కావున మృతసంజీవనిఁ, దే వలయును శుక్రువలన ధృతిఁ బడసి తప
శ్శ్రీవిభవ దానిబలమునఁ, గావంగా వలయు సురనికాయబలంబున్. 104

క. బాలుండవు నియమవ్రత, శీలుండవు నిన్నుఁ బ్రీతిఁ జేకొని తద్వి
ద్యాలలనాదానముఁ గరు, ణాలయుఁ డై చేయు నమ్మహామునిఁ గొనుమా. 105

వ. దుహితృస్నేహంబునంజేసి యద్దేవయానిపలుకులు శుక్రుం డతిక్రమింపఁడు గావున నీనేర్చువిధంబున దానిచిత్తంబు వడసి శుక్రు నారాధించిన నీ కిష్టసిద్ధి యగు నని దేవతలు ప్రార్థించి పంచినం గచుండును దేవహితార్థంబు వృషపర్వ పురంబునకుం జని యచ్చట వేదాధ్యయనశీలుం డయి సకలదానవగణోపాధ్యాయుం డయి యున్నశుక్రుం గని నమస్కరించి యిట్లనియె. 106

క. ఏను గచుం డనువాఁడ మ, హానియమసమన్వితుఁడ బృహస్పతిసుతుఁడఁ బ్ర
మానుగ వచ్చితి నీకును, భానునిభా శిష్యవృత్తిఁ బని సేయంగన్. 107

వ. అనిన నమ్మునికుమారునిసుకుమారత్వంబును వినయప్రియవచనమృదుమధురత్వం బును ననవరతనియమవ్రతప్రకాశితప్రశాంతత్వంబునుం జూచి శుక్రుం డతి స్నేహంబున వీనిం బూజించిన బృహస్పతిం బూజించినయట్లు యని యభ్యాగత పూజల వాని సంతుష్టుంగాఁ జేసి శిష్యుంగాఁ జేసికొని యున్నంత నక్కచుండు.

సీ. పనియేమి వంచనఁ బడపడి చేసెద, ననక తఁ బంచిన నీయాజ్ఞణంబ
చేయుచు నిజగురుచిత్తవృత్తికిఁ గడు, ననుకూలుఁ డై వినయంబుతోడ
మనమునఁ జెయ్వులమాటుల భక్తి నే, కాకారుఁ డై మఱియంతకంటె

దేవయానికి సుఖోదేయుఁ డై ప్రియహిత, భాషణములఁ బుష్కలఫలవిశేష
ఆ. దానములను సంతతప్రీతిఁ జేయుచు, నివ్వితమునఁ బెక్కులేండ్లు నిష్ఠ
గురుని గురుతనూజఁ గొలిచి యయ్యిరువుర, నెమ్మి వడసెఁ దనదు నేర్పు పేర్మి.
వ. ఇట్లు గురుశుశ్రూషాకౌశలంబునఁ గచుఁడు శుక్రునకుం బ్రియశిష్యుం డై యున్న
నెఱింగి దానవులు సహింప నోపక బృహస్పతితోడియలుక నక్కచు నొక్క
నాఁడు హోమధేనువులం గాచుచు వనంబున నేకతంబ యున్నవాని వధియించి
విశాలసాలస్కంధంబున బంధించి చనిరంత నాదిత్యుండ స్తగిరిశిఖరగతుం డగుఁడు
మగిడి హోమధేనువు లింటికి వచ్చిన వానితోడన కచుండు రా కున్న దేవయాని
దనమనంబున మలమలమఱుంగుచుం బోయి తండ్రి కిట్లనియె. 110
ఉ. వాఁడిమయూఖముల్ గలుగు వాఁ డపరాంబుధిఁ గ్రుంకె ధేనువుల్
నేఁ డిటు వచ్చె నేకతమ నిష్ఠమెయిన్ భవదగ్నిహోత్రముల్
వ్రోఁడిగ వేల్వఁగాఁ బడియెఁ బ్రొద్దును బోయెఁ గచుండు నేనియున్
రాఁడు వనంబులోన మృగరాక్షసపన్నగబాధ నొందెనో. 111
కచుండు దానవహతుం డై మృతసంజీవనిచే బ్రదుకుట.
వ. అనిన విని శుక్రుండు దనదివ్యదృష్టి ననురవ్యాపాదితుం డైనకచుంగని వానిం
దోడ్కొని తేర మృతసంజీవనిం బంచిన నదియును బ్రసాదం నియతిత్వరితగ
తిం జని విగతజీవుం డయినకచు నప్పడ సంజీవితుం జేసి తోడ్కొనివచ్చినం
జూచి శుక్రుండును దేవయానియు సంతసిల్లి యున్నంతఁ గొన్నిదినంబులకు వెం
డియు నొక్కనాఁడు. 112
క. అడవికిఁ బువ్వులు దేరఁగ, వడిఁ జరిగినకచునిఁ జంపి వానిని దనుజుల్
వెడవు సెడఁ గాల్చి సురతో, డడయక యబ్ధిని శుక్రుఁ ద్రావించిరొగిన్.
వ. శుక్రుండును సురాపానమోహితుం డయి యున్నఁ దొల్లింటియట్ల దేవయాని
గచుం గానక దుఃఖిత యై నేఁడును గచుండు రాక మునలె ననురులచేత నిహతుం
డయ్యెం గావలయు ననిశోకించిన దానిం జూచి శుక్రుం డిట్లనియె. 114
క. వగవక సంజీవనివెం, పగణితగర్వమున ననుర లాకచుతోడం
బగఁ గొని చంపెద రాతఁడు, సుగతికిఁ జనుఁగాక యేల శోకింపంగన్. 115
వ. అనిన దేవయాని యిట్లనియె. 116
మ. మతిలోకోత్తరుఁ డైనయంగిరసుమున్నం డాశ్రితుం డబ్బృహ
స్పతికిం బుత్త్రుఁడు మీకు శిష్యుఁడు సురూపబ్రహ్మచర్యాశ్రమ
వ్రతసంపన్నుఁ డకారణంబ దనుజల్ వ్యాపాదితుం డైన న
చ్యుతధర్మజ్ఞ మహాత్మ యక్కచున కే శోకింప కెట్లుండుదున్. 117
వ. వానిం జూచికాని కుడువ నొల్ల ననిదేవయాని యేడ్చుచున్నఁ బెద్దయుంబ్రొద్దున
కుఁ బ్రసన్నుం డై శుక్రుండు దనయోగదృష్టిం జూచి లోకాలోకపర్యంతభువనాంత

రంబునఁ గచుం గానక సురాసమ్మిశ్రభస్మమయుం డై తనయుదరంబున నున్నయ
క్కచుం గని సుర సేసినదోషంబును నసురులవలన నైనయపకారంబును నెఱింగి.

ఆ. మొదలివెక్కుజన్మకృములఁ బుణ్యకర్మముల్, వరఁగఁ బెక్కు సేసి కీడుపడయఁబడిన
యట్టియెఱుక జనులకుఁ కాక్షణమాత్రన, చెఱుచు మద్యసేవకీసేయ నగునె. 119

క. భూసురు లాదిగఁ గలజను, లీసుర సేవించిరేని కీనిది మొదలుగఁ బా
పాసక్తిఁ బతితు లగుదురు, చేసితి మర్యాద దీనిఁ కీజేకొనుఁడు జనుల్. 120

వ. అని శుక్రుండు సురాపానంబు మహాపాతకంబుగా శపియించి తనయుదరంబున
నున్న కచు నప్పుడ సంజీవితుం జేసిన నంద యుండి కచుండు శుక్రున కిట్లనియె.

క. తనువును జీవము సత్త్వం, బును బడసితి నీప్రసాదకీమున నీయుదరం
బనఘా వెలువెడుమార్గం, బొనరింపుము నాకు భూసుకీరోత్తమ దయతోన్.

వ. అనిన నాయుదరంబు భేదిల్లినంగాని యిమ్మునికుమారుండు వెలువడ నేరం డుదర
భేదనంబున మూర్ఛితుండ నయిననన్ను సంజీవితుం జేయవలయు నని శుక్రుండు
కచునకు సంజీవని నుపదేశించిన. 123

క. ఉదరభిదాముఖమున న, భ్యుదితుం డై నిర్గమించె కీబుధనుతుఁడు కచుం
డుదయాద్రిదరీముఖమున, నుదితుం డగుపూర్ణహిమమకీయూఖుఁడపోలెన్. 124

వ. అంత. 125

తే. విగతజీవుఁ డై పడియున్నకీవేదమూర్తి, యతనిచేత సంజీవితుఁ కీడై వెలింగె
దనుజమంత్రి యుచ్చారణకీదక్షుచేత, నభిహితం బగుశబ్దంబు కీనట్లపోలె. 126

వ. ఇట్లతిప్రయత్నంబునఁ గచుండు శుక్రువలన సంజీవని వడసి వెడ్డకాలం బుండి
యొక్కనాఁడు శుక్రుచేత ననుజ్ఞాతుం డయి దేవలోకంబునకుం బోవుచుండి
దేవయాని కతిప్రియపూర్వకంబుగాఁ జెప్పిన నదియును దద్వియోగదుఃఖిత యై
కచున కిట్లనియె. 127

ఉ. నీవును బ్రహ్మచారివి వికీసీతుఁడ వేనును గన్యకఁ మహీ
దేవకులావతంస రవికీతేజ వివాహము సీకు నాకు ముఁ
భావజశక్తి నైనయదికీపన్నగ నన్నుఁ బరిగ్రహింపు సం
జీవనితోడ శుక్రుదయఁ కీజేయుము నాకుఁ బ్రియంబు నావుడున్. 128

క. ఆకచుఁ డత్యంతవిషా, దాకులుఁ డై లోకనింద్యకీమగునర్థము నీ
వాకునకుఁ దెచ్చుటుచితమె, నాకు సహోదరివి నీవుకీనాచిత్తమునన్. 129

క. గురులకు శిష్యులు పుత్త్రులు, పరమార్థమ లోకధర్మకీపథ మిది దీనిం
బరికింపక యీపలుకులు, తరుణీ గురుపుత్త్రి నీకుఁ కీదగునే పలుకన్. 130

దేవయానియుఁ గచుండు నొకరి నొకరు శపియించుకొనుట.

వ. అనిన నాకచునకు దేవయాని గరం బలిగి నీవు నామనోరథంబు విఫలంబుగాఁ
జేసినవాఁడవు నీకు సంజీవని పని సేయ కుండెడు మని శాపం బిచ్చినఁ గచుం డేను

ధర్మపథంబు దప్పనివాఁడను నీవచనంబున నాకు సంజీవని పని సేయ దయ్యెనేని నాచేత నుపదేశంబు గొన్నవారికిఁ బని సేయుంగాక మఱి నీవు ధర్మవిరోధంబు వలంచితివి కావున నిన్ను బ్రాహ్మణుండు వివాహంబు గా కుండెడు మని దేవ యానికిఁ బ్రతిశాపం బిచ్చి తత్క్షణంబ. 131

క. దేవగురునందనుం డమ, రావాసంబునకు నరిగి రేయమరులకును సం
జీవని యుపదేశించి సు, ధీవిభుఁ డొనరించు చుండె రేదేవహితంబుల్. 132

వ. ఇట వృషపర్వకూఁతురు శర్మిష్ఠ యనుకన్యక యొక్కనాఁడు కన్యకాసహస్ర పరివృతయయి దేవయానీసహితంబు వనంబునకుం జని యొక్కసరోవరతీరంబునఁ దమతమపరిధానంబులు వెట్టి జలక్రీడ లాడుచున్న నవి సురగురువలిచేతం బ్రేరితంబు లయి కలసిన నొండొరులం గడవఁ గొలను వెలువడు సంభ్రమంబున నక్కన్యక లన్యోన్యపరిధానంబులు వీడ్వడం గొని కట్టునెడ దేవయానిపుట్టంబు శర్మిష్ఠ గట్టికొనిన మఱి దానిపరిధానంబు దేవయాని వుచ్చుకొనక రోసి శర్మిష్ఠం జూచి ఇట్లనియె. 133

క. లోకోత్తరచరితుం డగు, నాకావ్యతనూజ నీకు రే నారాధ్యను నేఁ
బ్రాకటభూసురకన్యక, నీకట్టినమైల గట్ట రే నేర్తునె యనినన్. 134

వ. శర్మిష్ఠ యిట్లనియె. 135

క. మాయయ్యకుఁ బాయక పని, సేయుచు దీవించి ప్రియము రే సేయుచు నుండున్
మాయయ్య వెండి మహిమలు, నాయొద్దన పలుక నీకు రే నానయు లేదే. 136

వ. నాకట్టినపుట్టంబు నీకుం గట్టం గాదు గాకేమి యని గర్వంబున నెగ్గు లాడి దేవ యాని నొక్కనూతం ద్రోచి శర్మిష్ఠ గన్యకాసహస్రపరివృత యయి క్రమ్మటి నచ్చి నిజనివాసంబున నుండె నంత. 137

యయాతి నూతం బడిన దేవయాని నుద్ధరించుట.

ఉ. అనహుషాత్మజుం డగుయరేయాతి యధిజ్యధనుస్సహాయుఁ డై
యానతశాత్రవుండు మృగరేయాలసలోలనిబద్ధబుద్ధిఁ ద
త్కానన మెల్లఁ గ్రమ్మరి నిరేకామపథిశ్రముఁ డేఁగుదెంచె నం
దానలినాక్షి యున్నవిపిరేనాంతరకూపతటంబునొద్దకున్. 138

సీ. చనుదెంచి యమ్మహారేజనపతి జల మడే, గింపి యచ్చో విశ్రరేమించి చూచి
తతూక్పమున విలరేసతూక్లఘునవల్లి, యన్నిష్టసఖి నూఁది రే యున్న దాని
గుచకుచయుగము వైఁ రే బరువడిఁ దొరఁగెడు, కన్నీరు పూరించు రే చున్న దానిఁ
దనసమీపమునకు రే జనులయాగమనంబు, పన్నగాఁ గోరుచు రే నున్న దాని

ఆ. వరుణదేవుతోడఁ రే గర మల్లి జలనివా, సంబు విడిచి భూస్థరేలంబువలని
కరుగుదేర నున్న రే వరుణేంద్రదేవియుఁ, బోనిదాని దేవరేయానిఁ గనియె. 139

వ. కని నీ వెవ్వరిదాన వి ట్లేల యేకతంబ యివ్విపినాంతరకూపంబున నున్న దాన వనిన, విని దేవయాని యెప్పుడుం దమవిహారించుచున్న యవ్వనంబునకు మృగయా వినోదార్థంబు యయాతి వచ్చుటంజేసి తొల్లియుఁ జూచినది గావున నాతని నెఱింగి యిట్లనియె. 140

తరలము. అమరసన్నిభ యేను ఘోరసురాసురాహవభూమి న
య్యమరవీరులచేత మర్దితు లైనదానవులఁ గత
భ్రములఁగాఁ దనవిద్యవెంపునఁ బ్రాప్తజీవులఁ జేసి య
త్యమితశక్తిమెయిఁ వెలింగినయట్టిభార్గవుకూఁతుఁన్. 141

వ. దేవయాని యనుదానఁ బ్రమాదవశంబున నిన్నూతం బడి వెలువడ నేర కున్న దానను న న్నుద్ధరించి రక్షింపు మనిన నవ్విప్రకన్యకయందుఁ దద్దయు దయాళుండై. 142

చ. జలధివిలోలవీచివిలసత్కలకాంచిసమంచితావనీ
తలవహనక్షమం బయినదక్షిణహస్తమునం దదున్నమ
ద్గళదురుఘర్మవారికణకమ్రకరాబ్జము వట్టి నూతిలో
వెలువడఁ గోమలిం దిగిచె నవిశ్రుతకీర్తి యయాతి ప్రీతితోన్. 143

వ. ఇట్లు దేవయాని నుద్ధరించి యయాతి నిజపురంబున కరిగె నట్ట దేవయానియు శర్మిష సేసినయెగ్గువలన విముక్తయయి తన్ను రోయుచు నచ్చుదాని ఘూర్ణిక యనుపరిచారికం గని యేను వృషపర్వపురంబు సొర నొల్ల శర్మిషచేత నాపడిన యవమానంబు మదీయజనకున కెఱింగింపు మని పంచిన నదియును నతిత్వరితగతిం జని తద్వృత్తాంతం బంతయు శుక్రునకుం జెప్పిన శుక్రుండును నాక్షణంబ కోపఘూర్ణితబాష్పపూరితనయన యై యున్న దేవయానిం గని యిట్లనియె. 144

క. అనుపమనియమాన్వితు లై, యనూనదక్షిణలఁ గ్రతుసహస్రంబులు సే
సినవారికంటె నక్రో, ధనుఁడు గరం బధికుఁ డండ్రు ధీతత్త్వవిధిజ్ఞుల్. 145

క. అలిగిన నలుగక యెగ్గులు, వలికిన మఱి వినని యట్లు సేయ ప్రతివచనంబుల్
వలుకక బన్నము వడి యెదఁ, దలఁపక యున్నతఁడ చూవె ధర్మజ్ఞుఁ డిలన్. 146

వ. కావున బుద్ధి గలవారికిఁ గ్రోధంబు గొనియాడం దగదు శర్మిష రాచకూఁతురు గొండొకయది దానితోడి దేమి రవ్మనిన దేవయాని యిట్లనియె. 147

క. కడుననుర క్తియు నేర్పును, గడుకయుఁ గలవారి నుఱక కీడవఁగ నెగ్గుల్
నొడివెడువివేకశూన్యుల, కడ నుండెడునంతకంటెఁ గష్టము గలదే. 148

వ. ఈవృషపర్వపురం బేను జొర నొల్ల నెట కేనియుం బోదు ననిన శుక్రుండు నాకు నీవ గతివి నీతోడ నేనును వత్తు ననుచుఁ గూఁతు నొడఁబఱుచు చున్నంత నంతయుఁ జారులవలన నెఱింగి వృషపర్వుండు శుక్రునొద్దకు వచ్చి నమస్కరించి యిట్లనియె. 149

ఉ. దేవతలఁ జయించుచు నఖండితసిరసంపదలం ద్వదీయవి
ద్యావిభవంబు వెంపునను గే దానవు లుద్ధతు లైరి కానినాఁ
డీవనరాశిలోఁ జొరరె గే యింతకు నంతకుఁ గోపు లైనయ
ద్దేవపతాకినీపతులఁ గేదివ్యనిశాతమహాయుధాహతిన్. 150

క. వారణ ఘోటక భాండా, గారంబులు మొదలు గాఁగఁ గే గలధనములతో
సూరినుత యిందఱమును నీ, వారకములు గాఁగ మమ్ము గే వగవుము బుద్ధిన్. 151

శర్మిష్ఠ దాసి యై దేవయానిం గొలుచుట.

వ. ఈదేవయాని కెద్ది యిష్టంబు దానిన యిత్తు నడుగు మనిన దేవయాని సంత సిల్లి యట్లని శర్మిష్ఠ గన్యకాసహస్రంబుతో నాకు దాసి గావలయు నిదియ నా కిష్టంబు దీని నిచ్చునది యనిన వృషపర్వుం డప్పు డొక్కొఁతు రావించి కన్యకా సహస్రంబుతో దేవయానికి దాసిగా నిచ్చి శుక్రునకు మనఃప్రియంబు సేసిన శర్మిష్ఠయు నగ్గురువచనంబునఁ గన్యకాసహస్రంబుతో నిత్యంబును దేవయానిం గొలుచుచుండె నంత నొక్కనాఁడు. 152

క. వనకేళీకౌతుకమునఁ, జనియెను శర్మిష్ఠ దొట్టి గే సఖు లెల్ల ముదం
బునఁ గొలిచి రాఁగ విభవమ, దనకమరఁగ దేవయాని గే దద్వనమునకున్. 153

వ. ఇట్లరిగి దేవయాని యవ్వనంబునఁ గన్యకలుం దానును బుష్పావచయంబు సేయుచు విమలజలనిర్ఝరవిలసితం బైనయొక్క సెలయేటికెలన నవవికచకుసుమ సుకుమారకోరకనికరభరిత సహకార కురవక వకుళాశోకతమాల సాలచ్ఛాయా శీతలసికతాతలంబున నిష్టవినోదంబుల నున్నయవసరంబున. 154

సీ. అంగనాజనులయుఁ గత్తుంగసంగతకుచ, కుంకుమచందనఁ గేపంకములయు
వారివ ధమ్మిల్లఁ గేభారావకలితది, వ్యామోదనవపుష్పఁ గేదామములయు
వారివ ముఖసకఁ గేర్పూరతాంబూలాది, వాసనాసురభినిఁ గేశ్వాసములయు
వారివ పరిధానఁ గేచారుధూపములయు, విలసితసౌరభాఁ గేవళులు దాల్చి

తే. యనిలుఁడనుమాతఁ గ్రొయితోఁ గేడొక్కనియుఁ దెచ్చె, దేవయానిపాలికిమృగఁ గేతృష్ణఁ జేసి
కాననంబునఁ గ్రుస్తుఁ గేవాని వీరు, నతిపరిశ్రాంతుఁ డైనయఁ గేయాతి నంత. 155

క. తరళనయనాబ్జదళములు, నెరయఁగఁ బై మున్న చల్లి గే నృపసుతుఁ బూజిం
చిరి నవకుసుమమయాలం, కరణవిశేషముల నచటిఁ గేకాంతలు ప్రీతిన్. 156

యయాతిమహారాజు దేవయానిని వివాహం బగుట.

వ. అయ్యయాతియుఁ దత్ప్రదేశంబున సుఖోపవిష్టుం డై తొల్లి దేవయాని నెఱింగిన వాఁ డయ్యు నతిశయరూపలావణ్యగుణసుందరి యయినశర్మిష్ఠ నెఱుంగ వేఁడి మీ రెవ్వరివారలు మీకులగోత్రనామంబు లెఱుంగ వలతుం జెప్పుం డనిన రా జునకు దేవయాని యిట్లనియె. 157

తే. నన్ను మున్నయొఱుంగు దికేన్నాతి నాకు, దాసివృషపర్వుఁ డనుమహాకేదానవేంద్ర
కన్య నాయెద్ద నెప్పుడుఁ గేగదలకుండు, ననఘు మఱి దీని శర్మిష్ఠకేయండ్రు జనులు.

ఉ. నిగ్రహ మేది నన్ను ధరకేణీవర కూపము వెల్వరించునాఁ
డుగ్రమయూఖసాక్షిగ సకేమున్నతదక్షిణపాణిఁజేసి భూ
పాగ్రణి నాదుదక్షిణకకేరాబ్జము వట్టితి కాన మున్ను పా
ణిగ్రహణాఁబు సేసి తదికేనీయెద విస్మృతిఁ బొందఁ బాడియే. 159

ఉ. నన్ను వివాహ మై నహుషకేనందన యీలలితాంగిఁ దొట్టియీ
కన్నియ లందఱుక్ దివిజకేకన్యలతో నెన యైనవారు నీ
కున్నతిఁ బ్రీతి సేయఁగ నృకేపోత్తమ వాసవుఁ బోలి లీలతో
నిన్నరలోకభోగము లకేనేకము లందుము నీవు నావుడున్. 160

వ. క్షత్రియకన్యకల బ్రాహ్మణులు వివాహం బగుచురుగాక యధర్మోత్తరంబుగా
క్షత్రియులు బ్రాహ్మణకన్యకల వివాహం బగుదురే నీపలుకులు ధర్మవిరుద్ధం
బులు మఱియు సర్వవర్ణాశ్రమధర్మంబులు సంకరంబులు గా కుండ రక్షించు
చున్న యేన యిట్టియధర్మంబున కొడంబడితినేని జగత్ప్రవృత్తి విపరీతం బగు
ననిన నయ్యయాతికి దేవయాని యిట్లనియె. 161

క. వెలయఁగ ధర్మాధర్మం, బులు నడపుచు నిఖిలలోకకేపూజ్యం డైని
ర్మలుఁ డగుశు క్రుఁడు వంచిన, నలఘుభుజా నను వివాహ కేమగుదే యనినన్.

వ. అమ్మహాముని వచ్చి యిది ధర్మవిరుద్ధంబు గా దని చెప్పెనేని నిన్ను వివాహం
బగుదు నని యయాతి యొడంబడిన దేవయాని యప్పుడు శుక్రు రావించిన. 163

క. తనదివ్యతేజమున న, వ్వన మెల్ల వెలుంగు చుండ కేవచ్చెను భృగునం
దనుఁడు నిజనందనకుఁ బ్రియ, మొనరింపఁగఁ దలఁచి దానికేయొద్దకుఁ బ్రీతిన్.

క. అతిసంభ్రమమున నవనీ, పతి విహితోత్థానుఁ డై తకేపస్కృతిఁ బ్రజా
పతినిభుఁ డగుభార్గవునకు, నతిభక్తిం బ్రణమితోత్తకేమాంగుం డయ్యెన్. 165

వ. మఱియు దేవయానియు శర్మిష్ఠయుం గన్యకాసహస్రంబును నత్యంతభక్తితోఁ
గ్రనుంబున నమస్కరించి రంత దేవయాని శుక్రున కిట్లనియె. 166

ఆ. ఇన్నకేంద్రుచేత కేమున్న గృహీత మై, యున్ననాకరంబు కేగ్రన్న నింక
నొరున కర్పా మగునె కేపరిణయవిషయ మై, ధరఁ బరిగ్రహింపఁ కేబరమమూర్తి.

వ. కావున నాకు నీజన్మంబునఁ బతి యయాతియ యితండును భవద్వచనంబున
నన్ను వివాహం బగుదు ననియె నిందు ధర్మవిరోధంబు లే కుండునట్లుగాఁ బ్రసా
దింప వలయు ననిన శుక్రుండు గరుణించి యయాతికి నీకును నయినయీవివా
హంబునం దపక్రమదోషంబు లే కుండెడు మని వరం బిచ్చి యయ్యిరువురకుం
బరమోత్సవంబున వివాహంబు సేసి శర్మిష్ఠం జూపి యిది వృషపర్వనికూఁతురు
దీనికిం బ్రియంబున నన్నపానభూషణాచ్ఛాదనమాల్యానులేపనాదుల సంతో

షంబు సేయునది శయనవిషయంబునఁ బరిహరించునది యని పంచి కూఁతు నల్లునిం బూజించిన నయ్యయాతియు శుక్రుని వీడ్కొని దేవయానిని శర్మిష్ఠను గన్యకా సహస్రంబును దోడ్కొని నిజపురంబునకుం జని యంతఃపురవ్యాహార్యతలంబున దేవయాని నునిచి తదనుమతంబున నశోకవనికాసమీపంబున నొక్కగృహంబు నందుఁ గన్యకాసహస్రంబుతో శర్మిష్ఠ నునిచి దేవయానియందు సుఖోపభోగ పరుం డై యున్నఁ గొండొకకాలంబునకు దేవయానికి యదు తుర్వసు లను కొడుకులు వుట్టి రంత శర్మిష్ఠ సంప్రాప్తయౌవనయు ఋతుమతియు నై యాత్మగతంబున. 168

చ. అసదృశయౌవనం బిది యనన్యధనం బగునొక్కొ నాకు ని
క్కసుమసముద్గమంబును నగోచరదుర్గమదుర్గవల్లరీ
కుసుమసముద్గమం బగునొకో పతిలాభము లేమిఁ జేసి యొ
ప్పెసఁగఁగ దేవయాని పతి కే మితపం బొనరించి కాంచెనో. 169

క. పతిఁ బడసి సుతులఁ బడయఁగ, సతివలు గోరుదురు గోరికట్టుల తనకుం
బతిఁ బడసి సుతులఁ బడసెను, సతులీభార్గవికి భాగ్యసంపద నెనయే. 170

తరువోజ. ఈరాజునంద నాహృదయంబు దవిలియెప్పుడు నుండు నన్నీతఁడు గరము
కారుణ్యమునఁ బ్రీతి గలయట్లు సూచుఁ గమలాక్షి భార్గవకన్య దా నెట్లు
గోరి యీతనిఁ దనకును బతిఁ జేసికొనియె నట్టుల యేను గోరి లోకైక
భారధురంధరుఁ బరహితధర్మపరు నహుషాత్మజుం బతిఁ జేసికొందు. 171

—•••◆ యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానంబు సేయుట. ◆•••—

వ. అని విచారించు చున్నయవసరంబున దానిపుణ్యస్వరూపంబు సన్నిహితం బై నయ
ట్లొక్కనాఁడు యయాతి యశోకవనికాలోకనతత్పరుం డై వచ్చువాఁ డేకతంబ
యున్నశర్మిష్ఠం గనిన నదియును సంభ్రమవినయావనత యై తనవలన నమ్మహీపతి
ప్రసన్నచిత్తుం డగుట యెఱింగి కరకమలంబులు మొగిచి యిట్లనియె. 172

ఉ. నీలగళోపమాన కమనీయగుణోన్నతిఁ జెప్పఁ జాలు న
న్నేలినదేవయానికి నగేశ్వర భర్తవు గాన నాకునుం
బోలఁగ నీవ భర్త విది భూనుత ధర్మపథంబు నిక్కువం
బౌలును దాసియుఁ సుతుఁడు నన్నవి వాయనిధర్మముల్ మహిన్. 173

వ. అద్దేవయానిం బరిగ్రహించినప్పుడ తద్ధనం బగుట నేనును భవత్పరిగ్రహంబ
కావున నన్నుం గరుణించి నాకు ఋతుకాలోచితంబుఁ బ్రసాదింపవలయు ననిన
నయ్యయాతి యిట్లనియె. 174

క. లలితాంగి శయన మొక్కఁడు, వెలిగా రుచిరాన్నపానవివిధాభరణా
దుల శర్మిష్ఠకు నిష్టము, సొలయక చేయు మని నన్ను శుక్రుఁడు వంచెన్. 175

నంతకు నుండక జవ్వనంబునన పంచత్వంబున కరుగువారునుంగా శాపం బిచ్చి
యానలువురకుం గొండొకవాని శర్మిష్ఠాపుత్త్రుఁ బూరుం బిలిచి యడిగిన వాఁడు
దండ్రి కోరినయట్ల చేసిన నవయౌవనుం డై యయాతి యభిమతసుఖంబులు
సహస్రవర్షంబు లనుభవించి తృప్తుం డై పూరుజవ్వనంబు వానికి నిచ్చి తనజరా
భారంబు దాన తాల్చి నిజాజ్ఞావిధేయచతురంతమహీతల బ్రహ్మక్షత్త్రాదివర్ణ
ముఖ్యుల నెల్ల రావించి మంత్రిపురోహితసామంత పౌరజనసమక్షంబున సకల
క్షోణీచక్రసామ్రాజ్యంబునకుఁ బూరు నభిషిక్తుం జేసిన సర్వప్రకృతిజనంబు లా
రాజున కిట్లనిరి. 194

మ. అవిచారం బని పల్క నోడెదము ధర్మాభిజ్ఞ నీయగ్రసం
భవుఁ డత్యున్నతశక్తియుక్తుఁడు మహీభారప్రగల్భుండు భా
ర్గవదాహిత్రుఁడు పాత్రుఁ డీయదుఁడు లోకఖ్యాతుఁ డుండంగ నీ
భువనేశత్వభరంబుఁ బూన్పఁ దగునే ధీపూరక జహున్యాత్మజన్. 195

వ. అనిన వారల కయ్యయాతి యిట్లనియె. 196

క. యదుఁ డగ్రతనూజుఁడు నా, హృదయసముద్భవుఁడు వాఁ డఁటయిన మద్వచనం
బిది యేటిది యని కడు దు, ర్మదుఁ డై చేయక కృతావమానుం డయ్యెన్.

క. తనయుఁడు దల్లిదండ్రులు, వనిచినపని సేయఁడేనిఁ బలు కెదలోఁ జే
కొనఁడేని వాఁడు తనయుం, డనఁబడునే పితృధనమున కర్హుం డగునే. 198

క. పూయఁడు గొండొక యయ్యను, భూరిగుణజ్యేష్ఠుఁడును సుధీపుత్త్రుఁడు నవనీ
భారసహిష్ణుఁడు నాతఁడ, కోరినకార్యంబుఁ దీర్చి ధీకుశలుం డగుటన్. 199

వ. నాజరాభారంబుఁ దాల్చినపుత్త్రుండ రాజ్యంబున కర్హుఁడును వంశకర్తయు నగు
నని శుక్రువచనంబునకు నిట్టిద యని యయాతి ప్రకృతిజనంబుల నొడంబఱిచి
పూరు నఖిలభూభారధురంధరుం జేసి యదుప్రభృతులఁ బ్రత్యంతభూములకు
రాజులం జేసి తాను వేదవేదాంగపారగు లయిన బ్రాహ్మణులతోడం దపోవనంబు
బునకుం జని యందుఁ గందమూలఫలాశనుం డై వన్యంబు లయినఫలంబుల
హవ్యకవ్యంబుల నగ్నిభట్టారకుం బితృదేవతలం దనుపుచు వానప్రస్థవిధానంబుఁ
దప్పక శిలోంఛవృత్తినతిథిభుక్తశేషం బుపయోగించుచు నియతాత్ముం డయి జిత
క్రోధాదివర్గుండును నయి సహస్రవర్షంబులు దపంబు సలిపి సర్వసంగవిముక్తుం
డై సర్వద్వంద్వంబులును విడిచి ముప్పదియేండ్లు నిరాహారుం డయి యొక్కయేఁ
డు వాయుభక్షకుం డయి పంచాగ్నిమధ్యంబున నిల్చి యొక్కయేఁడు నీటిలో నే
కపాదంబున నిలిచి మహాఘోరతపంబు సేసి దివ్యవిమానంబున దేవలోకంబున
కుం జని యందు దేవర్షిగణపూజితుం డై బ్రహ్మలోకంబునకుం జని యందు బ్ర
హ్మర్షిగణపూజితుం డై యనేకకల్పంబు లుండి క్రమ్మఱ నింద్రలోకంబునకు వ
చ్చిన నింద్రుండు వానిం బూజించి యిట్లనియె. 200

ఆ. కొడుకుజవ్వనంబుఁ గొని నీవు నిజరాజ్య, భూరిభరము వానిఁ బూన్చునప్పు
డతని కెద్ది గఱపి తని యడిగినహారి, కయ్యయాతి యిట్టు లనుచుఁ బలికె. 201

—•••— యయాతి పూరునకు బోధించిననీతులు. —•••—

క. ఎఱుక గలవారిచరితలు, గఱచుచు సజ్జనులగోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిని, మఱువ కనుష్ఠించునది సమంజసబుద్ధిన్. 202

క. ఇచ్చునది ధనము పాత్రున, కచ్చుగ నొరు వేఁడ కుండు నది యభిముఖు లై
వచ్చినయర్థుల వృథ, వుచ్చక చేయునది సర్వభూతప్రీతిన్. 203

క. మనమునకుఁ బ్రియంబును హిత, మును బథ్యముఁదథ్యమునునఁ మోఘముమధురం
బును బరిమితమును నగుపలు, కొనరఁగఁ బలుకునది ధర్మయుతముగ సభలన్.

సీ. వదనబాణాసనవ్యక్తముక్తములైన, పలుకు లన్కడువాఁడివాణితతులఁ
బరమర్మలక్ష్యముల్ వాయక భేదించు, చుండెడుదుర్జనమోఘవరుల
కడ నుండ కున్నది కరుణ యార్జవ మతి, జయము సత్యంబును శమము శౌచ
మనునివి యెద నిల్పునది శత్రుషడ్వర్గ, జయ మంచునది శుద్ధి శాంతబుద్ధి [జ

తే.మదమఁగామంబుగ్రోధంబుమత్సరంబు,లోభమునుమోహమునుననుఁలోనిసహా
వైరివర్గంబు నొడిచినవాఁడ యెఱుఁగు, నశ్రమంబున వెలుపలిఁయహితతతుల.

వ. అని పూరుం గఱపితి నమ్మహాపురుషుం డొరులకుఁ గఱపునట్టి సర్వగుణసంపన్నుం
డనిన విని యింద్రుండు వెండియు నయ్యయాతి కిట్లనియె. 206

క. ఏమితపం బొనరించితి, భూమీశ్వర పుణ్యలోకభోగంబులఁ దే
జోమహిమ ననుభవించితి, సామాన్యమె శతసహస్రసంవత్సరముల్. 207

వ. అనిన నయ్యింద్రున కయ్యయాతి యిట్లనియె. 208

క. సుర దైత్య యక్ష రాక్షస, నర ఖేచర సిద్ధ మునిగణప్రవరులభా
సురతపములు నా దగుదు, ష్కరఘోరతపంబు సరియుఁ గా వమరేంద్రా. 209

—•••— ఇంద్రుండు యయాతిని స్వర్గలోకభ్రష్టునిఁ జేయుట. —•••—

వ. అని తనతపోభిమానంబున మహర్షులతపంబు లవమానించి పలికిన నయ్యయాతి
గర్వంబునకు సహింపక యింద్రుం డలిగి నీకు దేవలోకసుఖానుభవంబులందుఁ
బుణ్యసమాప్తి యయ్యె నీగర్వంబు ని న్నింత సేసె నింక నధోలోకంబునకరుగుఁ
మనిన వాఁడును మనుష్యలోకంబునకుం బోవ నోప నంతరిక్షంబున సద్భవనం
బున సత్సంగతి నుండునట్లుగా నాకుఁ బ్రసాదింపు మని యింద్రుననుమతంబు
వడసి. 210

తే. అంతరిక్షంబు నఖలదిగ్గంతములును, వెలుఁగఁ జనుదెంచు నాతనిఁవిమలదీప్తి
సూచిసద్గణములుగడుఁజోద్యమంది,రుగుతరద్యుతియిదియేమిఁయొకొ్కయనుచు.

వ. అంత నయ్యయాతిదౌహిత్రు లైనయష్టకుండును ప్రతర్దనుండును వసుమంతుం
డును శైబ్యశిబియు ననువారలు సద్భవననివాసులు దమయొద్దకుం

జనుదెంచినయయాతి నధిక తేజోమయు ననంతపుణ్యమూ ర్తిం గని నిసర్గస్నేహం
బున నభ్యాగతపూజల సంతుష్టుం జేసి నీ వెవ్వండ వెందుండి యేమికారణంబున
నిందులకు వచ్చి తని యడిగిన వారలకు నయ్యయాతి యిట్లనియె. 212

క. అనవద్యధర్మచరితం, బున నున్నతుఁ డైననహుషుఁపుత్రుఁడఁ బూరుం
డను మధ్యమలోకేశ్వరు, జనకుండ యయాతి యనఁగ నేసడి సనువాఁడన్. 213

క. అమితతపోవిభవంబునఁ, గమలజులోకంబు మొదలు నేగాఁ గలసురలో
కములందుఁ బుణ్యఫలములఁ, గ్రమమున భోగించి యింద్రుఁకడ కేఁ జనినన్. 214

క. సురపతి నాతపమున క, చ్చెరువడి నీతపముపేర్మిఁ నే జెప్పఁ యనినఁ
సురసిద్ధమునీంద్రతప, శ్చరణలు నాతపముతోడ నేసరి గా వంటిన్. 215

చ. అమరవిభుండు దాని విని యల్లి మఁడంబున నుత్తమావమా
నము దగునయ్య చేయ నని నన్ను నధోభువనప్రపాతసం
భ్రమవివశాత్ముఁ జేసె నది నేపాడియ యెందును నల్ప మయ్యు ద
ర్పము బహుకాలసంచితతపఃఫలహాని నొనర్ప కుండునే. 216

వ. ఇట్లు కుపితశతమఖవచనప్రపీడితుండ నయి తేదాదేశంబున సద్భవనంబునకు
వచ్చితి ననిన నాతండు దమకు మాతామహుం డగుటయు నతనిమహత్త్వంబును
సార్వలౌకికత్వంబును సర్వజ్ఞానసంపత్తియు నెఱింగి యష్టకాదులు సకలధర్మ
ధర్మంబులు సుగతి దుర్గతి స్వరూపంబులు జీవులగర్భోత్పత్తిప్రకారంబులు
వర్ణాశ్రమధర్మంబులు నడిగిన వారల కయ్యయాతి యిట్లనియె. 217

ఆ. సర్వభూతదయకు నే సత్యవాక్యమునకు, నుత్తమంబు ధర్మ మే మెం డెఱుంగ
నొరులనొప్పి కోడకుపతాప మొనరించు, నదియ కడు నధర్మ మే మనఁగఁబడియె.

ఆ. వేదవిహితవిధుల నే నాదరించుట యూర్ధ్వ, గతికిఁ దెనువు విధులఁ నే గడచి యెందు
నాఁగఁబడినవాని నే లోఁగక చేయుట, యధమగతికి మార్గ మే మనిరి మునులు.

వ. మఱియు గర్భయోనియందు ఋతుపుష్పరససంయుక్తం బగుచు రేతంబు గాడ్పు
చేతం బ్రేరితం బయి కలసిన నందుఁ బంచతన్మాత్రంబు లొడ లయి క్రమంబున
నవయవంబు లేర్పడి లబ్ధజీవు లయి యుద్భవిల్లి శ్రోత్రంబుల శబ్దంబును నేత్రంబుల
రూపంబును ఘ్రాణంబున గంధంబును జిహ్వను రసంబును ద్వక్కున స్పర్శంబును
మనంబున సర్వంబును నెఱుంగుచుఁ బూర్వకర్మనియోగంబున దుష్కృతంబును
సుకృతంబును జేయుచు దుష్కృతబాహుళ్యంబునఁ బుణ్యంబు గీడ్పఱిచి బుద్ధి
విరహితంబు లై నతిర్యగ్యోనులందుఁ బుట్టుదురు సుకృతబాహుళ్యంబునఁ బాపం
బు గీడ్పఱిచి బుద్ధియుక్తు లై మనుష్యయోనులందుఁ బుట్టి యుక్తాచారులును ద
త్త్వవిమలును నయి దేవత్వంబునం బొంది విశుద్ధజ్ఞాను లయి మఱి యుక్తాచా
మతి యుక్తాచారు లెవ్వ రనిన గురుశుశ్రూష సేయుచు నిర్వ్యాజ్యయనాగ్నికా
ర్యంబులయందప్రమత్తులయి శమదమశౌచంబులు దాల్చి యనిస్పృహులు నగు

NARASARAOPET LIBRARY
V.R. MEMORIAL
D. P. R. I.
Acc. No.

లయినబ్రహ్మచారులును బాపంబునకుఁ బరోపతాపంబునకు వెఱచి ధర్మంబై నవి
త్తంబున నతిథులం బూజించుచు యజ్ఞంబులు సేయుచుఁ బరులయీనిధనంబులు
పరిగ్రహింపకనిత్యానుష్ఠానపరు లయినగృహస్థులును నియతాహారు లై సర్వసం
గంబులు విడిచి జితేంద్రియు లైనవానప్రస్థులును వనంబులనుండి గ్రామ్యవస్తువు
ల నుపయోగింపక గ్రామంబులనుండి శరీరధారణార్థంబు నియతస్వల్పభోజనులయి
నగరప్రవేశంబు పరిహరించి కామక్రోధాదులం బొరయక శౌచాలంక్రియారహి
తు లయి సర్వద్వంద్వంబులు నొడిచి సర్వసంగవివర్జితు లయి యేకచరు లయి
యనేకనికేతను లయినయతులును ననువీరలు దమతమపుణ్యాచారంబులంజేసిక్రిం
దం బదిదరంబులవారిని మీఁదం బదిదరంబులవారిని దమ్మును నుద్ధరింతురుగావున.

క. మానాగ్నిహోత్రమును మఱి, మానాధ్యయనమును మానమేమానంబును వి
జ్ఞానమున మానయజ్ఞము, నా నియతార్థంబు లివియు నే నాలుగు నుర్విన్. 221

వ. అని యయాతి యష్టకాదు లడిగినవాని నెల్ల సంక్షేపరూపంబునం జెప్పుటయు
వార లిట్లనిరి. 222

తే. సకల ధర్మవిదుండవు నే సర్వలోక
వర్తనము లెఱిఁగినపుణ్యనికర్త వీవు
నెయ్య మొనరంగ నెఱిఁగింపు నే మయ్య మాకు
వెలయఁ బుణ్యాలోకంబులు నే గలవె యనిన. 223

వ. మాకుం బుణ్యాలోకంబులు గల వని యయాతి చెప్పిన విని యన్నలువురు సంతో
షించి యేము నీదౌహిత్రులము సుమ్ము మని త మ్మెఱిఁగించి వానికిఁ బుణ్యాలోకంబు
లిచ్చిన న ట్లయ్యయాతి సత్సంగతిం జేసి తానును దౌహిత్రులు నూర్ధ్వలోకంబు
నకుం జని రని. 224

క. ఆయతులపుణ్యునకు నన, సూయునకుఁ బరీక్షిదగ్రసుతునకు వైశం
పాయనుఁ డనంతపుణ్యుఁడు, లాయత్తము గాఁగఁ జెప్పెనని కడుఁ బ్రీతిన్. 225

క. వీరశ్రీవనితాశ్రిత, భూరిస్థిరబాహుదండ నే బుధనుతసుగుణా
ధార కలియుగపవిత్ర పు, రారాతిపదాబ్జపూజనేనాసక్తమతీ. 226

మత్తకోకిలము. దండితాహితవీర సూరినిధాన దానవినోద కో
దండపార్థ పరాక్రమప్రియనేధామ దిక్పరిపూరితా
ఖండపాండుయశోనిధీ పరనేగండభైరవ వైరివే
దండగండవిదారిఘోరతరేరాసిభాసిభుజార్గళా. 227

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బయినశ్రీమహాభారతమునం
దాదిపర్వంబున శ్రీమహాభారతకథాప్రారంభంబును వ్యాసుజన్మంబును దేవదైత్య
దానవ ముని యక్ష పక్షి గంధర్వాదినానావిధభూతసంభవంబును దదంశావతా
రంబును రాజవంశోత్పత్తియు యయాతిచరితంబును నన్నది తృతీయాశ్వాసము.

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము – చతుర్థాశ్వాసము.

లలనా స్తనఘటితవి
శాలోరస్థ్నల వివేక చతురానన వా
శ్లీలాస్పద విలస
చ్ఛాళుక్యాన్వయపయోధిసంపూర్ణశశీ.

పూరునివంశక్రమము.

వ. అక్కథకుండు శౌనకాది మహాములులకుం జెప్పె నట్లు యయాతికిఁ బుత్త్రుం డయినపూరుండు సకలమహీరాజ్యంబు సేయుచు వంశకర్త యయిన వానికిఁ గౌసల్య యనుదానికి జనమేజయుండు వుట్టి రా జై యశ్వమేధత్రయంబుఁ జేసి ప్రఖ్యాతి నొందె నాజనమేజయునకు ననంత యనుదానికిఁ బ్రాచిన్వంతుండు పుట్టి పరాక్రమంబున నుదయాచలపర్యంతంబు దిగ్విజయంబు సేసి ప్రాచీశుండు నాఁ బరఁగెఁ నట్టిప్రాచీశునకు నశ్మకి యనుదానికి సంయాతి వుట్టె వానికి వరాంగి యనుదానికి నహంయాతి వుట్టె వానికిం గృతవీర్యపుత్త్రి యైనభానుమతికి సార్వ భౌముండు వుట్టె వానికిఁ గేకయరాజపుత్త్రి యైనసునందకు జయత్సేనుండు వుట్టె వానికి వైదర్భి యైనసుశ్రవసకు నవాచీనుండు వుట్టె నయ్యవాచీనునకు విదర్భరాజ పుత్త్రి యైనమర్యాదకు నరిహుండు వుట్టె వానికి నాంగి యనుదానికి మహా భౌముండు వుట్టె నావమహాభౌమునకుం బ్రసేనజిత్పుత్త్రి యైనసుయజ్ఞకు నయుత నాయి వుట్టె వానికిం బృథుశ్రవసునిపుత్త్రి యైనకామకు నక్రోధనుండు వుట్టె వానికిం గాళింగి యైనకరంభ యనుదానికి దేవాతిథి వుట్టె వానికి వైదేహి యయినమర్యాదకు నరిహుండు వుట్టె వానికి నాంగి యైనసుదేవ యనుదానికి బుుక్షుండు వుట్టె బుుక్షునకుఁ దక్షకపుత్త్రి యయినజ్వాల యనుదానికి మతి నారుండు వుట్టి. 2

క. ఇమ్ముగ సరస్వతీతీ, రమ్మునఁ బండ్రెండువత్సరమ్ములు విధిమా
ర్గమ్మున సద్గుణసముదా, యమ్మెసఁగఁగఁ జేసె సత్త్రయాగము నిష్ఠన్. 3

క. అతనికి సరస్వతీనది, మతి సనుర క్త యయి వానిఁ గామానుగఁ దనకుం
బతిఁ జేసికొనియె ధర్మ, స్థితి వారికిఁ దంసుఁ డనఁగ ధీరుఁడు వుట్టెన్. 4

దుష్యంతమహారాజు చరిత్రము.

వ. ఆతంసునకుఁ గాళింది యనుదాని కీలినుండు వుట్టె వానికి రథంతరి యనుదానికి
దుష్యంతుండు వుట్టెఁ బుట్టి యనన్యసాధారణగుణయుక్తుం డై. 5

క. బాలహరిణములఁ బట్టెడు, లీలను విషమాటవీచరితకేసరిశా
ర్దూలేభశరభములఁ దన, బాలత్వమునంద యెగచి పట్టుచు మఱియున్. 6

క. ఉర్వీరుహనివహముతోఁ, బర్వతములు వెఱికి యొండుఁ బర్వతములపైఁ
బర్వఁగ వైచుచు యావన, గర్వంబున నొప్పె నుర్వి గడు నధికుం డై. 7

శా. ఆదుష్యంతుఁ డనంతసత్త్వుఁడు సమస్తాశాంతమాతంగమ
ర్యాదాలంకృత మైనభూవలయ మాక్రాంత్యా త్త మై యుండఁగా
నాదిత్యాంశుసమూహదుర్గమమహాగ్రారణ్యదేశాళితో
నావిక్షుత్ర్పచరిత్ర నేలె నజితుం డై బాహువీర్యంబునన్. 8

క. ఆతనిరాజ్యంబున ను, ర్వీతలము ప్రజాసమృద్ధి నెలసి రుజాళో
కాతంకక్షయశంకా, పేతం బై ధర్మచరితఁ బెరుఁగుచు నుండెన్. 9

వ. అమ్మహీపతి యొక్కనాఁడు మృగయావినోదార్థి యయి యాదిత్యహాయంబుల
కంటె వడి గలవాహంబులం బూన్చినరథం బెక్కి యాజానేయతురంగారూఢు
లై నయాశ్వికులు పరివేష్టించి రాఁగ ననంతకుంతశక్తిచాపకృపాణపాణు లయిన
వీరభటసహస్రంబులతోఁ జని వనంబులోనిమృగంబులం జట్టి ముట్టి. 10

క. కలయఁగ నార్పులబొబ్బల, యులిపున నవ్వీసిన మనుమహాహోదధిఁ బెలుచం
గలఁచెను దుష్యంతమహా, బలమందరనగము సత్త్వభయజననం బై. 11

క. సరభసపరిచలితమహా, శరభ ద్విపరిపు వరాహశార్దూల మద
ద్విరదాదిప్రకరభయం, కరవనమధ్యమున నృపతి గడుఁగడిమిమెయిన్. 12

క. ఓసరిలి పఱచుమృగముల, నేసియు డాసినమృగముల నెగచి భుజాసి
వ్రేసియుఁ జంపెను మృగయా, వ్యాసక్తి నపారఘోరవన్యమృగాలిన్. 13

వ. ఇట్లు వెక్కుమృగంబుల నెగచి చంపెడువేడుక నతిదూరంబున కరిగిన నాతని
రథవేగంబు ననుగమింప నోపక యధికక్షుత్పిపాసాపరవశు లయి పదాతు
లయ్యయి ప్రదేశంబుల విశ్రమించి రంత దుష్యంతుండు గతిపయామాత్యపరిజన
పురోహితసహితుం డై కొండొకనేల యరిగి ముందట నొక్కపుణ్యనదీతీరంబున
వివిధ సురభి కుసుమ ఫలభార వినమ్ర తరు లతా గుల్మపరిశోభితం బయినయొక్క
వనంబు గని. 14

క. అమరపతిఖాండవమునకు, రమణను వైశ్రవణుచైత్రరథమునకు సమా
నముగా దీనిని భూభా, గమునకు రచియించెనొకొక్కఁ కమలజుఁడు దయన్. 15

వ. అని దానిరమణీయభావంబుఁ బొగడుచుఁ జనుదెంచి యవ్వనంబు సొచ్చునప్పుడు.

చ. అతిరుచిరాగతుం డయినయాతనికిఁ హృదయప్రమోద మా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాపవ
ర్జితకుసుమాకతావళులు సేసలు వెట్టినయట్టి యైరి సం
పతదళినీనినాదమృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్. 17

క. కాఱడవిఁ బఱచుమృగముల, నూఱడకం దిగిచి డస్సియున్నతనిశ్రమం
బాఱఁగ నెడఁ బరితాపము, దీఱఁగఁ బై వీచె నన్నదీపవనంబుల్. 18

మానిని. ఏచి తనర్చి తలిర్చినక్రోవుల నిని మ్మగుతావుల జొంపములం
బూచినమంచియశోకముల సురపొన్నలఁ బొన్నల గేదఁగులం
గాది బెడంగుగఁ బండినయాసహకారములం గదళీతతులం
జూచుచు వీనుల కిం పెసఁగఁ వినుచుఁ శుకకోకిలసుస్వరముల్. 19

కవిరాజవిరాజితము. చని చని ముందట నాజ్యహవిర్ధృతసౌరభధూమలతాతతులం
బెనఁగినమార్గకులకొమ్మలమోద నవేతలతాంతము లైనను బా
యనిమధుపప్రకరంబులఁ జూచి జనాధిపుఁ డంత నెఱింగెఁ దపో
వన మిది యల్లఁ దె దివ్యమునీంద్రనివాసము దా నగు నంచు నెదన్. 20

వ. ఇట్లు హృదయసుఖావహం బగుచున్నయవ్వనంబులో నరిగి యరిగి యనవరత
పవక్రమమహాద్విజపర్యమానవేదధ్వనులను నవిచ్ఛిన్నహూయమానాగ్నిహోత్ర
స్వాహాశబ్దంబులను ననేకమునిగణప్రణీతవచనవిషయవిభాగవినిర్ణయన్యాయనిపు
ణవిపశ్చిద్భాషణఘోషంబులను బ్రతిపక్షదుర్వికల్పప్రమాణవిచార్యమాణవేదా
ర్థమీమాంసకగోష్ఠీవాదనాదంబులనుం జేసి మ్రోయుచు యజ్ఞప్రయోగప్రవీణు
లయినయాజ్ఞికులకును విహితానుష్ఠానాసక్తు లయినయనుష్ఠాతలకును నధికతపో
నిరతు లయినమహాతపోధనులకును నివాసం బయినపుణ్యనదీతీరంబునఁ దద్ధయు
రమ్యం బయినగంగాతీరంబున నరనారాయణస్థానంబునుంబోలె జగత్పావనం
బగు చున్నకణ్వమహాముని యాశ్రమంబు గని యందు. 21

సీ. శ్రవణసుఖంబుగాఁ సామగానంబులు, సదివెడుశుకములచదువు దగిలి
కదలక వినుచుండుకరులును గరికర, శీతలచ్ఛాయఁ దగిచ్ఛీకరాంబు
కణములచల్లనిగా డ్పాసపడి వానిఁ, జెంది సుఖం బున్నసింహములును
భూసుర ప్రవరులు భూతబలుల్ దెచ్చి, పెట్టునీవారాన్నపిండతతులు

తే. గడఁగి భక్షింప నొక్కటఁగలసి యాడు,చున్న యెలుకలుఁబిల్లులునొండుసహజ
వైరివర్గంబులయు సహావాస మపుడు, సూచి మునిశక్తి కెంతయుఁజోద్య మంది.

వ. ఇక్కాశ్యపుం డైనకణ్వమహామునీంద్రునకు నమస్కరించి వచ్చెద నావచ్చు
నంతకు నందఱు నిచ్చోటన యుండుమనది యని. 23

చ. వలయునమాత్యులం దగినకోవారల నుండఁగఁ బంచి ధారుణీ
తలవిభుఁ డొక్కఁడుండ చనిగే తన్వీఁ బయోజదళాయతాక్షి సం
కులమిళితాళినీలపరిగేకుంచితకోమలకుంతలఁ శకుం
తల యనుకన్యకం గనియెఁ గే దన్మునివల్లభుమందిరంబునన్. 24

వ. అదియును ననంతవిలాసంబున జయంతుండపోనిదుష్యంతు నెఱింగి యతిసంభ్ర
మంబున నాసనార్ఘ్యపాద్యాదివిధులం బూజించి కుశలం బడిగియున్న నక్కన్య
కం జూచి దుష్యంతుం డిట్లనియె. 25

ఉ. క్రచ్చఱ వేఁట వచ్చి యిటఁగే గణ్వమహామునిఁ జూచి పోవఁగా
వచ్చితి మెందుఁ బోయిరొకొ గే వా రనినఁ విని యూలతాంగి వా
రిచ్చటనుండి యూఱణమ గే యేఁగిరి కానకుఁ బండ్లు దేర మీ
వచ్చు నెఱింగిరేని జనగేవల్లభ వారును వత్తు రింతకున్. 26

వ. వారు వచ్చునంతకు నొక్కముహూర్తం బుండునది యనిన విని యక్కోమలివిన
యంబునకు మృదుమధురవచనంబులకు సంతసిల్లి దానిం గన్యకఁగా నెఱింగి మనో
జరాజ్యలక్ష్మియుంబోనిదానిసర్వలక్షణలక్షితంబు లయినసర్వావయవంబులుం
జూచి సంచలితహృదయుం డై నీవెవ్వరికూఁతుర విట్టిరూపగుణసుందరి విందుల
కేల వచ్చి తని యడిగిన నది యిట్లనియె. 27

—•◆• శకుంతల దుష్యంతునకుఁ దనజన్మక్రమం బెఱింగించుట. •◆•—

క. జగతీవల్లభ యే న, త్యగణితధర్మస్వరూపుఁ గే డని జనములు దఁ
బొగడఁగ జగదారాధ్యుం, డగుకణ్వమహాముసీంద్రుఁ గే నాత్మజ ననినన్. 28

చ. ఇది మునికన్యయేని మఱిగేయేలొకొ యీలలితాంగియందు నా
హృదయము దద్దయుం దవిలెఁ గే నిప్పలు కింకను నమ్మ నేర న
య్యెద విజితేంద్రియుం డనఁగ గే నిమ్మునిఁ బాయక విందు నంచు దా
నిది గలగూ పెఱుంగ నవగేసీపతి యుత్తుకుఁ డయ్యె నాత్మలోన్. 29

వ. ఇట్లు దుష్యంతుం డాశకుంతలజన్మం బెఱుంగ వెండియు దాని కిట్లనియె. 30

తే. ఉత్తమాశ్రమనిష్ఠితుఁ గే డూర్ధ్వరేతుఁ, డై నకణ్వమహాముని గే యనఘచరితుఁ
డట్టిముని కెట్లు గూఁతుర గే వై తి దీని, నాకు నెఱుఁగంగఁ జెప్పుము గే నలిననేత్ర. 31

వ. అని యడిగిన నారాజునకు శకుంతల యిట్లనియె. 32

క. ఇక్కమలాక్షి శకుంతల, యెక్కడియది దీనిజన్మ గే మెవ్విధ మని త
మ్మెక్కమునినాథుఁ డడిగిన, నిక్కాశ్యపు లర్థిఁ జెప్పి గే రేను వినంగన్. 33

వ. నాజన్మప్రకారంబు మాయయ్య యమ్మునికిం జెప్పినవిధంబు నెప్పెదఁ జిత్తగించి
వినుము మని యాదుష్యంతునకు శకుంతల యిట్లనియె. 34

సీ. అనఘుఁడు రాజర్షి గే యై తపశ్శక్తిమై, బ్రహ్మర్షి భావంబు గే వడసి యున్న
సన్మునీశ్వరుఁడు విగేశ్వామిత్రుఁ డతిఘోర, తపముసేయుచు నున్నఁ గే దత్తపమున

కెంతయు వెఱచి దేవేశ్వరుఁ డప్పరో, గణనులలో నగ్రగణ్య యైన
దాని మేనక యనుధవళాక్షిఁ బిలిచి వి, శ్వామిత్రుపాలికిఁ బనిచి తదీయ

ఆ. ఘోరతపము సెఱచి కోమలి నా డైన, దేవరాజ్యమహిమఁ దివిరి నీవు
గావు మనిన నదియుఁగడుభయంపడి యమ, రేశ్వరునకు మ్రొక్కి యిట్టులనియె.

చ. వనజభవప్రభావుఁ డగువాని వసిష్ఠు నపత్యశోక మ
న్వాననిధిలోన ముంచినయవారితసత్త్వుఁడు నిన్నుఁ దొట్టియా
యనిమిషు లెల్ల వానికి భయంపడు చుండుదు రట్టియుగ్రకో
పనుకడ కిప్పు డేఁగు మని పాడియె యిప్పని నన్నుఁ బంపఁగన్. 36

ఉ. అమ్మని యల్లి చూచుడును నాకుణనూత్రన గోత్రధారుణీ
ధ్రమ్ములు వ్రయ్యు నయ్యసుము దకఁగ నంబుధు లింకు మూఁడులో
కమ్ములు దిర్దిరం దిరుగుగాడ్పు చలింపఁగ నోడు నుగ్రతం
బమ్మినయట్టికోపపరుపాలికి భామలు వ్రోవ నోడరే. 37

వ. అయినను నానేర్చువిధంబున నమ్మునివరుచిత్తంబు మెత్తనయి చిత్తజాయత్తం
బగునట్లుగాఁ జేసెద నని వాసవు వీడ్కొని మేనక దనకు మందమలయానిలంబు
దోడుగాఁ జనుదెంచి హిమవత్పర్వతప్రదేశంబునం దపంబు సేయు చున్నవిశ్వా
మిత్రుతపోవనంబు సొత్తెంచె నంత. 38

క. చల్లనిదక్షిణమారుత, మల్లన వీతెంచెఁ దగిలి కోయాలలనాథ
మ్మల్లకుసుమాంగరాగస, ముల్లసనసుగంధి యగుచు మునివరుమీఁదన్. 39

చ. అనిమిషకాంతయుఁ నవలతాంతవిభూషణలీల నల్లన
ల్లన వనకేళిలాలసవిలాసగతిం జనుదెంచి ముందటం
గనియె మునీశ్వరప్రవరుఁ గౌశికుఁ గౌశికచిత్తభీతిసం
జననమహాతపశ్చరణసంయతచిత్తు నిరస్తచిత్తజున్. 40

క. అంబుజలోచన గని విన, యంబున నమ్మునికి మ్రొక్కి యనురాగముతో
డం బుప్పొవచయవ్యా, జంబున విహరించు చుండె సఖులుం దానున్. 41

చ. అలసత యొప్పఁగాఁ దరుణి యమ్మునివల్లభు మ్రోల నున్నచా
మిళితసుగంధబంధురసమీరవశంబునఁ దూలి బొల్వై
వలు వెడలఁ బయల్పడియె వల్దకుచంబులుఁ గప్పుయుగ్మముఁ
లలితకృశోదరంబుఁ దరళత్రివళీయుతరోమరాజియున్. 42

క. అంచుఁ దనదృష్టి నాఁటుడుఁ, గందర్పనిశాతసాయకంబులు వెలుచఁ
డెందమున నాఁట ధృతి సెడి, కంది ముసీంద్రుండు దానిఁ గవయం దివిరెన్.

వ. మేనకయు విశ్వామిత్రునిష్టంబునకుం దగినకామోపభోగంబులం బెద్దకాలంబు
రమియించిన నయ్యిద్దఱకు నిక్కన్నిక పుట్టిన దీని మాలిని యనునొక్కయేటి

పులినతలంబునం బెట్టి మేనక దేవలోకంబునకుం జనియె విశ్వామిత్రుండును దపోవనంబునకుం జనియె నంత నమ్మునిప్రభావంబున. 44

ఆ. చెలఁగి లేవ నేడ్చుచిఱుతకదానిఁ గ్రవ్యాదఘోరమృగము లేలశనబుద్ధిఁ
బట్టకుండఁ జెట్టుపలఁ గప్పి రక్షించు, గొని శకుంతతతులు గూడి యుండె.

వ. అంత నేము శిష్యగణంబులతోడ సమిత్కుసుమఫలాహరణార్థం ఒక్కడకుం జని యమ్మాలినీపులినతలంబున శకుంతరక్షిత యై యున్నకూఁతు నత్యంతకాంతి మతి నవనీతలంబున కవతరించినతరుణశశిరేఖయుంబోనిదాని నెత్తికొని వచ్చి శకుంతరక్షిత యగుటంజేసి శకుంతల యనునామం బిడి కరంబు గారవంబునం బెనిచితిమి. 46

మధురాక్కర. తసర జనకుండు నన్నప్రదాతయును భయత్రాత
యును ననఁగ నింతులకు మువ్వురొగిన గురువులు వీర
లనఘు యుపనేత మటియు నిరంతరాధ్యాపకుండు
ననఁగఁ బురుషున కియ్యెవు రనయంబును గురువులు. 47

వ. అనం బరఁగిన శాస్త్రార్థంబున నేము దీనికి భయత్రాతల మగుటంజేసి గురుల మిది యును మాచే నభివర్ధిత యగుటంజేసి మాకు హృదయానందని యైనకూఁతు రని కణ్వమహామును లమ్మునికిం జెప్పినవిధం బంతయు సవిస్తరంబుగా శకుంతల సెప్పిన విని దుష్యంతుం డాత్మగతంబున.

దుష్యంతుండు శకుంతలను వివాహంబు సేసికొనఁ గోరుట.

చ. ఇది మునినాథకన్య యని యేయెంతయు నిస్పృహవృత్తి నున్నచా
హృదయము రాజపుత్రి నని యిక్కమలాక్షి నిజాభిజాత్యసం
పద నెఱిఁగించినఁ మదనబాణపరంపర కిప్పుడుండ నా
స్పద మయి సంచలించె నళినీపాతవికంపితపంకజాకృతిన్. 49

వ. అనుచు మదనాతురుం డయి దుష్యంతుండు దనయం దక్కమలియనురాగం బుపలక్షించి యిట్లనియె. 50

క. ఈవల్కలాజినములకు, నీపణ్యఫలాశనముల కీకీవిటపకుటీ
రావాసములకు నుచిత మె, నీవిలసితరూపకాంతి కీనిర్మలగుణముల్. 51

ఉ. ఈమునిపల్లె నుండు టిది యేల కరం బనురాగ మొప్పఁగా
భామిని నాకు భార్య వయి భాసురలీల నశేషరాజ్యల
క్ష్మీమహనీయసౌఖ్యముల మేలుగ నందు మనింది తేఁదుపా
దామలతుంగహర్మ్యతలహారిహిరణ్మయకుట్టిమంబులన్. 52

సీ. బ్రాహ్మంబు దైవంబుఁబరఁగ నార్షంబుఁబ్రా, జాపత్యమును రాక్షసంబునాసు
రంబు గాంధర్వంబురమణఁ బై శాచంబు, ననునెనిమిదివివాహములయందుఁ
గడుఁబ్రశస్తములు సక్షత్త్రవంశ్యులకు గాం, ధర్వరాక్షసములు ధర్మ్యములి

నీకును నాకును గ నెమ్మి బరస్పర, ప్రేమంబు గాముండు గ వెంపఁ దొడఁగెఁ
ఆ. గాన నెడయుఁ జేయఁగ్గా నేల గాంధర్వ, విధి వివాహ మగుట గ వినవె యుక్త
మనిన లజ్జఁజేసి గ యవనతవదన యై, యూలతాంగి యిట్టు గ లనియెఁ బతికి. 53
క. కరుణానిరతులు ధర్మ, స్వరూపు లింతకు మదీయ గ జనకులు ననుదెం
తురు వారు వచ్చి నీ కి, చ్చిరేనిఁ బాణిగ్రహణము గ సేయుము నన్నున్. 54
వ. అనిన దానికి దుష్యంతుం డిట్లనియె. 55
తే. తనకు మఱి తానచుట్టంబు గ దానతనకు,గతియుఁ దన్నిచ్చుచోఁదాన గ కర్తయనఁగ
వనజనేత్ర గాంధర్వవి గ వాహ మతిర,హస్యమును నమంత్రకమును గ నగుచు నొప్పు. 56
వ. అని దుష్యంతుండు గాంధర్వవివాహస్వరూపంబు సెప్పి శకుంతల నొడంబఱిచిన
నది యిట్లనియె. 57
చ. నరనుత నీప్రసాదమున గ నా కుదయించిననందనుఁ డమీ
గురుతరయూవరాజ్యమున గ కుఁ దయతో నభిషిక్తుఁ జేయఁగా
వరము ప్రసన్నబుద్ధి ననగ వద్యముగా దయసేయు నెమ్మితో
నిరుపమదాన య ట్లయిన గ నీకును నాకును సంగమం బగున్. 58
వ. అనిన విని శకుంతల కెంతయు సంతోషంబుగా దానికోరినవరం బిచ్చి గాంధర్వ
వివాహంబున నభిమతసుఖంబు లనుభవించి యక్కోమలి వీడ్కొని నిన్నుఁ
దోడ్కొని రా నస్మత్ప్రథానవర్ణంబుఁ గణ్వమహాముని పాలికిం బు త్తెంచెద నని
యూఱడ నొడివి దుష్యంతుండు నిజపురంబునకుం జనియె నిట శకుంతలయుఁ
దనచేసినదాని మునివరుం డెఱిఁగి యలిగెడునో యని వెఱచు చుండె నంత
నస్మహాముని వనంబుననుండి కందమూలఫలంబులు గొని చనుదెంచి లలిత
శృంగారభావంబున లజ్జావనతవదనయు నతిభీతచి త్తయు నై యున్నకూఁతుం
జూచి తనదివ్యజ్ఞానంబున నంతవృత్తాంతంబు నెఱిఁగి క్షత్రియులకు గాంధర్వ
వివాహంబు విధిచోదితంబ యని సంతసిల్లి శకుంతల కిట్లనియె. 59
తే. తల్లి నీకులగోత్రసాంగ దర్యములకుఁ, దగినపతిఁ గంటి దానికిఁ గ దగఁగ గర్భ
మయ్యె నీదుగర్భమునవాఁ గ డఖిలభువన, వహనమహనీయుఁడగుచక్ర గ వ ర్తిసుమ్ము. 60
వ. నీధర్మచరితంబునకు మెచ్చితి నీవు గోరినవరం బిచ్చెద వేఁడు మనిన శకుంతలయు
నాచి త్తం బెప్పుడు ధర్మమునంద తగిలి యుండును నా కుద్భవిల్లెడుపుత్రుండు
దీర్ఘాయురైశ్వర్యబలసమన్వితుండును వంశక ర్తయుఁ గా వలయు ననిన నస్మ
హాముని గరుణించి దానికోరినవరం బిచ్చి యథాకాలవిధుల గర్భసంస్కా ర
రక్షణంబులు సేయించి యున్నంత వర్షత్రయంబు సంపూర్ణం బై న శకుంతలకు
భరతుం డుదయించి కణ్వనిర్వ ర్తితజాతక ర్మాదిక్రియాకలాపుం డయి పెరుఁగుచుఁ
గరతలాలంకృతచక్రుండును జక్రవ ర్తిలక్షణలక్షితుండును సింహసంహననుండును
దీర్ఘ బాహుండును ననంతజవస త్త్వసంపన్నుండును నై పరఁగుచు. 61

మ. అమితోగ్రాటవిలోనఁ గ్రుమ్మరువరాహా వ్యాళ శార్దూల ఖ
డ్గమదేభాదులఁ బట్టి తెచ్చి ఘనుఁ డై కణ్వాశ్రమోపాంతభూ
జములఁ దామెనఁ గట్టుచుం బలిమిమై కొ శాకుంతలుం డొప్పె వ
న్యమదేభంబుల నెక్కుచుం దగిలి నాకొనాశైశవక్రీడలన్. 62

వ. ఇట్లు వనంబులోనిసర్వసత్త్వంబులను దనమహాసత్త్వంబునంజేసి దమియించు
చున్నయాతనిం జూచి యాశ్చర్యం బంది యందలిమును లెల్ల నాతనికి సర్వ
దమనుం డనునామంబుఁ జేసిరి కణ్వమహాముని యు నక్కుమారు నుదారతేజో
రూపవిక్రమగుణంబులకు సంతసిల్లి వీఁ డఖిలభువనయౌవరాజ్యాభిషేకంబునకు
సమర్థుం డగుదెంచె నని విచారించి యొక్కనాఁడు గూఁతున కిట్లనియె. 63

ఆ. ఎట్టిసాధ్వులకును గొ బుట్టినయిండ్లను, బెద్దకాల మునికి గొ దద్ద తగదు
పతులకడన యునికి గొ సతులకు ధర్మ్మవు, సతుల కేడుగడయుఁ గొ బతుల చూవె.

కణ్వమహాముని శకుంతలను దుష్యంతుపాలికిం బంపుట.

వ. కావున నీ విక్కుమారునిం దోడ్కొని నీపతిపాలికి నరుగు మని మహాతపోధను
లైనతనశిష్యులం గొందఱఁ దోడు వంచిన శకుంతలయు డాష్యంతిం దోడ్కొని
దుష్యంతుపాలికి వచ్చి సకలసామంతమంత్రిపురోహితప్రధానపౌరజనపరివృతుం
డై యున్నయారాజుం గనుంగొని. 65

క. గురునాశ్రమంబుననుఁ ము, న్నరుదుగఁ బతివలనఁ గనినయీయనురాగము నా
దరణము ననుగ్రహంబును, గరుణయు సంభ్రమము నపుడు గొ గానక యెదలోన్.

క. ఎఱుఁగఁడొకొ నన్ను నెఱిఁగియు, నెఱుఁగనియట్లుండునొకొ గొయెడ వ్యగుటఁ
మఱచెనొకొ ముగ్ధు లధిపులు, మఱివరె బహుకార్యభారగమగ్నులు గారే. 67

చ. తలఁపఁగ నాఁడు వల్కనివిధం బెడఁ దప్పఁగ వేఁడెనొక్కొ చూ
డ్కులు వికసంబు లై కరము గొ క్రూరము లైననిమిత్త మేమియో
కలయఁగఁ బల్కరించి రుపకారులు నై రని నమ్మి యుండఁగా
వలవదు బుద్ధిమంతులు నవప్రియు లైనధరాధినాథులన్. 68

వ. అని తలంచి చింతాక్రాంత యై శకుంతల వెండియు నాత్మగతంబున. 69

క. మఱచినఁ దలఁపింపఁగ నగు, నెఱుఁగనినాఁ డెల్లపాట గొ నెఱిఁగింప నగున్
మఱి యెఱిఁగి యెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపంగఁగమలగొగర్భునివశమే. 70

వ. అయినను వచ్చి మిన్నక పోవంగాదు కావున నాపూర్వవృత్తాంతం బెల్ల నెఱిం
గించి యే నిక్కుమారుం జూపుదు నని మనంబున నిశ్చయించి శకుంతల యా
రాజున కిట్లనియె. 71

క. జననాథ వేఁటనెపమున, గొనకొని కణ్వాశ్రమమునగొకుఁ వచ్చి ముదం
బున నందు నాకు నీయి, చ్చినవరము దలంప వలయుఁ గొ జిత్తములోనన్. 72

క. బాలార్క తేజుఁ డగునీ, బాలుఁడు నీకొడుకు వీనిఁ బౌరవకులర
త్నాలంకారు నుదారగు, శాలయు యువరాజుఁ జేయు మభిషేకముతోన్. 73

వ. అనిన విని దుష్యంతుండు దాని నంతయు నెఱింగియు నెఱుంగనివాఁడపోలె నిట్లనియె. 74

క. ఏ నెఱుఁగ నిన్ను నెక్కడి, దానవు మిన్నకయ యనుచుఁ తంబులు వలుకం
గా నేల యరుగు మంబురు, హానన యెందుండి వచ్చి తందులకు వడిన్. 75

వ. అనిన విని వెలవెల్లనై వెచ్చ నూర్చి నిశ్చేష్టిత యై కెందమ్మిరేకులవలనం దొరంగు జలకణంబులువ్రోలెఁ గోపారుణితనయనంబుల బొప్పకణంబులు దొరఁగం దల వాంచి యూరాజుం గటాక్షించుచు హృదయసంతాపంబు దనకుఁదాన యుపశమించుకొని పెద్దయుంబొద్దు చింతించి శకుంతల యూరాజున కిట్లనియె. 76

ఆ. ఏల యెఱుక లేనియితరులయట్లనీ, వెఱుఁగ ననుచుఁ బలికె దెఱిఁగి యెఱిఁగి
యేన కాని దీని నెఱుఁగ రిం దొరు లని, తప్పఁ బలుక నగునె ధార్మికులకు. 77

చ. విమలయశోనిధీ పురుషవృత్త మెఱుంగుచు నుండుఁ జూవె వే
దములును బంచభూతములు ధర్మవు సంధ్యలు నంతరాత్మయుఁ
యముఁడును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్నహోపదా
ర్థము లివి యుండఁగా నరుఁడు దగొక్కన నేర్చునె తన్ను మ్రుచ్చిలన్. 78

క. నాయెఱిఁగినట్ల యిన్నియు, నీయిచ్చినవరము ధారుణీవర యెఱుఁగున్
నాయంముఁ దొంటియట్టుల, చేయు మనుగ్రహ మవజ్ఞసేయం దగునే. 79

క. సతియును గుణవతియుఁ బ్రజా, వతియు ననువ్రతయు నైనవనిత నవజ్ఞా
న్వితదృష్టిఁ జూచునతిదు, ర్మతి కిహముం బరమునుఁ గలఁపె మతిఁ బరికింపన్. 80

క. సంతతగృహమేధిఫలం, బంతయుఁ బడయంగ నోపు ననుగుణభార్యా
వంతుం డగువాఁడు క్రియా, వంతుఁడు దాంతుండు పుత్రవంతుండు నగున్. 81

వ. మతియును. 82

సీ. ధర్మార్థకామసాధన కుపకరణంబు, గృహనీతివిద్యకు గృహము విమల
చారిత్రశిక్ష కాచార్యకం బన్వయ, స్థితికి మూలంబు సద్గతికి నూత
గౌరవంబున కేక కారణం బున్నత, స్థిరగుణమణుల కాకరము హృదయ
సంతోషమునకు సంజనకంబు భార్యయ, చూవె భర్తకు నొండ్లుగావు ప్రియము

ఆ. లెట్టిపుట్టములను నెట్టియాపదలను, నెట్టితీఱములను మొట్టఁబడిన
వంత లెల్ల బాయు నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁ గనినజనుల కెందు.

వ. మతియు భార్య పురుషునం దర్ధం బగుటంజేసి పురుషునకు మున్న పరేత యైన పతివ్రత పరలోకంబునం దనపురుషుం గూడఁ దదాగమనంబు ప్రతీక్షించు చుండుఁ బురుషుండు మున్న పరేతుం డైనఁ బదంపడి తానును బరేత యై తనపురుషుం గూడ నరుగు నట్టిభార్య నవమానించుట యధర్మంబు మతియునుం

బురుషుండు భార్యయందుఁ బ్రవేశించి గర్భంబునఁ బుత్త్రుం డై తాన యుద్భవిల్లుఁ గావున నజ్జా దజ్జాత్మసంభవసి యనునిది యాదిగాఁ గలవేదవచనంబుల యందును జనకుండును బుత్త్రుండును ననుభేదంబు లేదు. 84

క. వినుఁ గార్హపత్య మనున, య్యనలము విహరింపఁబడి తగ్గార్హవనీయం
బున వెలుఁగునట్లు వెలుఁగును, జనకుఁడు దాఁ బుత్త్రుఁ డై నిగ్గజద్యుతితోడన్. 85

క. తాన తనసీడ నీళ్లుల, లో నేర్పడఁ జూచునట్లు గ్గలోకస్తుత త
త్సూనుం జనకుండు సూచి మ, హానందముఁ బొందు నతిశయప్రీతిమెయిన్. 86

వ. పున్నామ్నో నరకా త్త్రాయత ఇతి పుత్త్ర యనువేదవచనంబు గలదు గావునఁ బుణ్యాచారుం డయినపుత్త్రుం డుభయపక్షంబులవారి నుద్ధరించుఁ గావున. 87

క. నీపుణ్యతనువువలనన, యీపుత్త్రకుఁ డుద్భవిల్లి గ్గయెంతయు నొప్పున్
దీపంబువలన నొండొక, దీపము వుట్టించినట్లు గ్గతేజం బెసఁగన్. 88

మ. విపరీతప్రతిభాష లేమిటికి నుగ్గీర్వానాథ యీపుత్త్రగా
త్రపరిష్వంగసుఖంబు సేకొనుము ముగ్గౌక్తాహారకర్పూరసాం
ద్రపరాగప్రసరంబుఁ జందనముఁ జంగ్గద్రజ్యోత్స్నయుం బుత్త్రగా
త్రపరిష్వంగమునట్లు జీవులకు హృగ్గద్యంబే కడుఁ గ్గశీతమే. 89

క. అనఘుఁడు వంశకరుం డై, పెనుపున నీసుతుఁడు వాజగ్గపేయంబులు నూ
ఱొనరించు ననిసరస్వతి, వినిచె మునులు వినఁగ నాకు గ్గవినుపీదిదెసన్. 90

క. భూరిగుణు నిట్టికులవి, స్తారకు దారకు నుదారు గ్గధర్మప్రియు ని
ష్కారణము తప్పఁ జూడఁగ, సారమతీ చనునె నాఁటిగ్గసత్యము గలుగన్. 91

చ. సుతజలపూరితంబు లగుగ్గనూతులు నూటిటికంటె సూన్నృత
వ్రత యొకబావి మేలు మఱి గ్గ బావులు నూటిటికంటె నొక్కస
త్క్రతు వది మేలు తత్క్రతుశగ్గతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకగ్గసూన్నృతవాక్యము మేలు సూడఁగన్. 92

క. వెలయంగ నశ్వమేధం, బులు వేయును నొక్కసత్యగ్గమును నిరుగడలం
దుల నిడి తూఁపఁగ సత్యము, వలనన ములు సూపు గౌరగ్గవంబునఁ బేర్మిన్. 93

తే. సర్వతీర్థాభిగమనంబు గ్గ సర్వవేద, సమధిగమము సత్యంబుతోఁ గ్గ సరియుఁ గావ
యెఱుఁగు మెల్లధర్మంబులగ్గకెందుఁ బెద్ద,యండ్రుసత్యంబు ధర్మజ్ఞులై నవారు. 94

క. కావున సత్యము మిక్కిలి, గావిమలప్రతిభఁ దలఁచి గ్గకణ్వాశ్రమసం
భావితసమయస్థితి దయ, గావింపుము కొడుకుఁ జూడు గ్గకరుణాదృష్టిన్. 95

క. పుత్త్రవరుఁ డైనవిశ్వా, మిత్రునకుఁ బవిత్ర యైనగ్గమేనకకుఁ స
త్పుత్త్రి నయి బొంకు వఱుకఁగ, ధాత్రీతలనాథ యింతగ్గధర్మేతరనే. 96

వ. అనిన శకుంతలపలుకులు సేకొన నొల్లక దుష్యంతుం డిట్లనియె. 97

క. ఏ నెట నీ వెట సుతుఁ డెట, నే నెన్నఁడుఁ దొల్లి చూచి రే యెఱుఁగను నిన్నున్
మానిను లసత్యవచనలు, నా నిట్టు లసత్యభాషణం బుచితంబే. 98

క. పొడవునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁదిబలంబునను జూడఁగా నసదృశు నీ
కొడు కని యీతని నెంతయు, నెడమఁడుగుగఁ జూపఁ దెత్తె రే యిందఱు నగఁగాన్. 99

వ. ఇట్టిలోకవిరుద్ధంబుల కే మోడుదు మయుక్తంబు లయినపలుకులు వలుకక నీయా
శ్రమంబునకుం బొమ్మనిన శకుంతల యత్యంతసంతాపితాంతఃకరణ యై. 100

మధ్యాక్కర. తడయక పుట్టిననాఁడ తల్లిచే రే దండ్రిచే విడువఁ
బడితి నిప్పుడు పతిచేతను విడువఁబడియెదనొక్కొ
నుడువులు వేయు నిం కేల యిప్పాటిరోములు దొల్లి
కడఁగి నోఁచితిని గా కేమి యనుచును రే గంపె డెందమున. 101

వ. ఇట్లు దద్దయు దుఃఖించి విగతాశ యై బోరనఁ దొరఁగుబాష్పజలంబు లందంద
యొత్తికొనుచు నింక దైవంబ కాని యొండుశరణంబు లే దని యప్పరమపతివ్రత
దనయుం దోడ్కొని క్రమ్మఱి పోవ నున్నయవసరంబున. 102

చ. గొనకొని వీఁడు నీకును శకుంతలకుం బ్రియనందనుండు నే
కొని భరియింపు మీతని శకుంతల సత్యము వల్కె సాధ్వి స
ద్వినుత మహాపతివ్రత వివేకముతో నని దివ్యవాణి దా
వినిచె ధరాధినాథునకు రే విస్మయ మందఁగఁ దత్సభాసదుల్. 103

వ. ఇ ట్లెల్లవారలకు నతిహర్షంబుగా శకుంతలపతివ్రతాత్వంబును సత్యంబును భర
తోత్పత్తియుఁ బ్రశంసించువేలుపులపలుకు లతివ్యక్తంబు లయి యాకాశంబు
వలన వీతెంచిన విని దుష్యంతుండు సభాసదులు విన నిట్లనియె. 104

తే. ఏను నీయింతియును గానిరే యెఱుఁగ రన్య, లర్థిఁ గణ్వమహాముని రే యాశ్రమంబు
నందు గాంధర్వవిధి వివాహమునఁగరము, నెమ్మి జేసితి దీనిఁ బాణిగ్రహణము. 105

తే. అన్య లెఱుఁగమిఁ జేసి లో రే కాపవాద, భీతి నెఱిఁగియు ని త్తన్విఁ రే బ్రీతి దప్పి
యెఱుఁగ నంటిని నిందఱు రే కిప్పు డెఱుఁగఁ, జెప్పె నాకాశవాణి యరే చ్చెరువుగాఁగ. 106

వ. అని మహానురాగంబునం గొడుకు నెత్తికొని హర్షపులక లెసఁగ నాలింగనంబు
సేసి శకుంతలామహాదేవి నతిప్రణయగౌరవంబున సంభావించి యీవరాజ్యంబు
నకు భరతు నభిషిక్తుం జేసి పెద్దకాలంబు రాజ్యసుఖంబు లనుభవించి తనరాజ్య
భారం బంతయు భరతుం బూన్చి దుష్యంతుండు దపోవనంబున కరిగిన. 107

చ. [illegible]డ శేషభూభువనరే భారధురంధరుఁ డై వసుంధరం
[illegible]యనేకయాగములఁ రే బాయక భాస్కరజహ్నికన్యకా
[illegible]తీరదేశముల రే సుస్థితుఁ డై యెనరించి భూరిభూ
[illegible] నిచ్చె దక్షిణలు రే శుద్ధసువర్ణగవాశ్వహస్తులన్. 108

వ. మఱియు నతీతానాగతు లైననిజవంశంబునరాజుల కెల్ల వంశకర్త యయ్యె నట్టి భరతునకుఁ గైకేయి యైనసునందకు భుమన్యుండు వుట్టె వానికి దాశార్హాపుత్త్రి యైనవిజయకు సుహోత్రుండు వుట్టె వానికి నిక్వాకుకన్య యైనసువర్ణకు హస్తి వుట్టె నతనిపేరం గౌరవ్యరాజధాని యైననగరంబు హస్తిపురంబు నాఁ బరఁగె నట్టిహస్తికిం ద్రిగర్తరాజపుత్త్రి యైనయశోధరకు వికుంఠనుండు వుట్టె వానికి దాశార్హాపుత్త్రి యైనవసుదేవకు నజమీఢుండు వుట్టె నయ్యజమీఢునకుఁ గైకే యియు గాంధారియు ఋషియు ననుమువ్వురు స్త్రీలకు. 109

క. బలయుతులు నూటయిరువది, నలువురు సుతు లుద్భవిల్లి రానాదేశం
బులకుఁ బతు లైరి మఱి వా, రలలో సంవరణుఁ డఖిలరాజ్యోన్నతుఁ డై.

క. అనఘుఁడు పౌరవకులవ, ర్ధనుఁ డద్దినానాథతనయఁ గేదపతి వివాహం
బొనరంగ నయ్యె నిరువుర, కును వంశకరుండు వుట్టెఁ గేగురుఁ డున్నతుఁ డై .111

వ. వానిపేరం గురుక్షేత్రంబు నాఁ బరఁగె నట్టికురునకు దాశార్హి యైనశుభాంగికిని విదూరథుండు వుట్టె వానికి మాధవి యయినసంప్రియకు ననశ్వుండు వుట్టె నయ్య నశ్వునకు మాగధి యైనయమృతకుం బరీక్షితుండు వుట్టె వానికి బహుదానసుత యయినసుయశకు భీమసేనుండు వుట్టె వానికిం గైకేయి యయినకుమారికిఁ బ్రతి శ్రవసుండు వుట్టె వానికిఁ బ్రతీపుఁడు వుట్టెఁ బ్రతీపునకు శిబిపుత్త్రి యయినసునం దకు దేవాపి శంతను బాహ్లీకు లనఁగా మువ్వురు వుట్టి రందు దేవాపి బాల్యంబు నందు తపోవనంబున కరిగిన శంతనుండు రా జయ్యె వానికి గంగాదేవికి దేవ వ్రతుం డై నభీష్ముండు వుట్టెమఱి యాశంతనునకుయోజనగంధి యయినసత్యవతికిం జిత్రాంగద విచిత్రవీర్య లనంగా నిద్దఱు గొడుకులు వుట్టి రందుఁ జిత్రాంగదుండు బాల్యంబున గంధర్వనిహతుం డయిన వానికిం గొండొకవాని విచిత్రవీర్య రాజ్యా భిషిక్తుం జేసి భీష్ముండు గాశీరాజదుహితల నంబికాంబాలిక లనువారి నిద్దఱ విచి త్రవీర్యునకు వివాహంబు సేసిన. 112

చ. అతిశయరూపయౌవనగుణాధికసుందర మైనయాసతీ
ద్వితయమునందు సంతతరతిన్ వివశుం డయి రాజకృత్యముల్
మతి నొకనాఁడుఁ జేయ కహిమద్యుతితేజుఁడు రాజయక్ష్మ బా
ధితుఁ డయి దేవలోకసుగతిప్రియుఁ డయ్యె విచిత్రవీర్యుఁడున్. 113

వ. అంత దాష్యంతిసంతానవిచ్ఛేదంబు గా వచ్చిన సత్యవతీనియుక్తుం డై సకలధర్మ మూర్తి కృష్ణద్వైపాయనుండు దేవరన్యాయంబున నంబికయందు ధృతరాష్ట్రుని నంబాలికయందుఁ బాండురాజును నంబికాపరిచారికయందు విదురునిం బుట్టించిన నందు ధృతరాష్ట్రునకు గాంధారికి వ్యాసవర ప్రసాదంబున దుర్యోధనుం డాదిగా నూర్వ్వురు గొడుకులు వుట్టిరి పాండురాజునియోగంబునఁ గుంతీమాద్రులకు ధర్మానిలశక్రాశ్వినుల ప్రసాదంబున ధర్మజభీమార్జునకులసహదేవు లనంగా నేవురు

గొడుకులు వుట్టి రయ్యేవురకుం బొంచాలి ధర్మపత్ని యయ్యె దానియందు ధర్మ
రాజునకుఁ బ్రతివింధ్యుండును భీమసేనునకు శ్రుతసోముండును నర్జునునకు శ్రుతకీర్తి
యు నకులునకు శతానీకుండును సహదేవునకు శ్రుతసేనుండును ననఁ బంచోపపాండ
వులు వుట్టిరి మఱి ధర్మరాజునకు స్వయంవరలబ్ధ యైన దేవిక యనుదానికి యూధే
యుండు వుట్టె భీమసేనునకు జలంధరకు సర్వగుండు వుట్టె నర్జునునకు సుభద్రకు
నభిమన్యుండు వుట్టె నకులునకుఁ జైద్యయయినక రేణుమతికి నిరమిత్రుండు వుట్టె
సహదేవునకు స్వయంవరలబ్ధ యైనవిజయకు సుహోత్రుండు వుట్టె మఱియు భీమ
సేనునకు హిడింబకు ఘటోత్కచుండు వుట్టె నిప్పాటం బొండవపుత్త్రు లైనపదు
నొక్కండ్రయంచును వంశకరుం డైనయభిమన్యునకు విరాటపుత్త్రి యయిన
యుత్తరకుం బరీక్షితుండు వుట్టె. 114

క. అతనికి ననంతపుణ్యా, న్విత యనఁ దగుమాద్రవతికి నీ వఖిలజగ
న్నుత జనమేజయ వుట్టితి, ధృతిఁ బొండవవంశమునకుఁ గీడేజం బెసఁగన్. 115

వ. మఱియు నీకును వపుష్టనుకును శతానీకశంకుకర్ణులు వుట్టి రందు శతానీకునకు
వైదేహికి నశ్వమేధదత్తుండు వుట్టె. 116

క. వీరలలు బొరవులును, భారతులును గౌరవులును గీ బొండవులు ననఁ
వీరు లయి పరఁగి రిది నయ, పారగ భవదీయవంశగీపరిపాటి మహిన్. 117

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 118

క. నరవరుఁ డగుశంతనున క, మరనదికిని నెట్లు సంగగీమం బయ్యె మహా
పురుషుండు భీష్ముఁ డిట్లు, య్యిరువురకును బుట్టె దీని గీ నెఱిఁగింపు మొగిన్. 119

వ. మఱి పాండవధార్తరాష్ట్రసంభవంబును సవిస్తరంబుగా విన వలతుం జెప్పు మనిన
వానికి వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి యిక్ష్వాకువంశంబున మహాభిషుం
డనువాఁడు వుట్టి మహాధర్మశీలుం డై యశ్వమేధసహస్రంబును రాజసూయ
శతంబునుం జేసి యింద్రాదిదేవతలం దనిపి దేవలోకంబునకుం జని యందు దేవర్షి
గణంబులతోఁ బితామహుం గొల్చు చున్న యవసరంబున గంగాదేవి స్త్రీరూప
ధారిణి యయి బ్రహ్మసభకు వచ్చిన. 120

తే. ఊరుమూల మేర్పడఁగనగీయ్యువిదనలువ, దొలఁగెననిలంబుచేతవిగీధూత మగుచు
నమరు లెల్లఁ బరాఙ్ముఖులై రి దాని, సాభిలాషుఁ డై చూచె మగీహాభిషుండు.

ఆ. దాని నెఱిఁగి కమలగీయోని వానికిఁ గర, మల్గి మర్త్యయోనిగీయందుఁ బుట్టు
మనుచు శాప మిచ్చెగీనొనరంగ వాఁడును, గరము భీతిఁ గరయుగీగంబు మొగిచి.

వ. మర్త్యలోకంబున రాజర్షివంశంబులలోనఁ బుణ్యచరిత్రుండు ప్రతీపుండ కావున
వానికిం బుత్త్రుండ నై జన్మించెద నొరులయందు జన్మింప నోప నని కమలభవు
ననుమతంబు వడసె గంగయు నమ్మహాభిషునిమహానుభావంబును రూపసౌందర్యం

బులును దనయందలియభిలాషయు నెఱింగి తానును మనోజబాణబాధిత యయి
వానిన తలంచుచు మర్త్యలోకంబునకు వచ్చునది యెదుర. 123

గంగావసువుల సంభాషణము.

క. అనిమిషలోకవియోగం, బున దుఃఖితు లయి వసిష్ఠమునివరుశాపం
బున వచ్చువారి వసువుల, నెనమండ్రం గాంచి గంగ కేయెంతయుఁ బ్రీతిన్. 124

క. ద్యుతి దతిఁగి నై జలోక, చ్యుతిఁ బొందను మీకు నొండుచోటికి నరుగం
గత మేమి యనిన విని య, య్యతినకు సురనదికి నిట్టు కేలని రవ్వసువుల్. 125

వ. ఏము వసిష్ఠమునివరుశాపంబునం జేసి మర్త్యలోకంబునం దెయ్యేనియు నొక్క స్త్రీ
యందు జన్మింపు బోయెద మని దుఃఖించి తమశాపప్రకారంబు గంగాదేవికి నె
ఱింగించి యే మొండుచోట జన్మింప నోపము నీయందుఁ బుట్టెదము మఱి మహా
భిషుండు ప్రతీపునకు శంతనుండై పుట్టుఁ గావున వానికి నీకును సమాగమం
బగు మాజన్మంబునకు నిమిత్తం బాతండ యగు ననిన విని గంగ సంతసిల్లి
యిట్లనియె. 126

క. నా కభిమతంబు నిట్టిద, మీకును నుపకార మగు సకేమీహితబుద్ధిం
జేకొని చేసెద మీర ల, శోకస్థితి నుండుఁ డనుచు కేసురనది గరుణన్. 127

వ. వసువులకు మనఃప్రియంబుగాఁ బలికిన విని వారును గంగయను గ్రహంబు వడసి
నీవు మాకు నుపకారంబు సేయ నోపు దేని నేము నీకుఁ గ్రమక్రమంబునం బుట్టు
నప్పుడ మమ్ము నీళ్లవై చుచు మర్త్యలోకంబునం బెద్దకాలం బుండ కుండునట్లుగాఁ
జేయునది మాకు వసిష్ఠమహాముని యనుజ్ఞయు నిట్టిద యనిన గంగయు నట్ల
చేయుము మఱి మీ రెల్ల స్వర్గతు లైన నాకొక్కకొడుకు దీర్ఘాయుష్మంతుం డై
యుండెడువిధం బె ట్లనిన దానికి నసువు లిట్లనిరి. 128

క. మాయం దొకొక్కళ్లతు, రీయార్ధముఁ దాల్చి శుభచరిత్రుం డై దీ
ర్ఘాయుష్యుం డష్టమవసు, వాయతభుజుఁ డుండు మీకు కే నాత్మోద్భవుఁ డై. 129

వ. అని యిట్లు గంగావసువు లొండొరులు సమయంబు సేసికొని చని రంత నిక్కడ.

క. వీరుఁడు ప్రతీపుఁ డఖిల, క్ష్మారాజ్యసుఖములఁ దనిసి కే మానుగ గంగా
తీరమునఁ దపము సేయుచు, భారతకులుఁ డుండె ధర్మకేపరుఁ డై నిష్ఠన్. 131

వ. ఇట్లు యనునియమవ్రతపరాయణుం డైయున్న వానికిం బ్రత్యక్షుంబై యొక్కనాఁడు.

ఉ. గంగ నిజాంగదీప్తి లెసఁగఁగ జనుదెంచి లతాంగి సంతతో
త్తుంగపయోధరద్వితయ కేతోయరుహాయతచారునేత్ర ది
వ్యాంగన యై ప్రతీపవసుకేథాధిపుసాలవిశాలదక్షిణో
త్సంగమునందు మన్మథవశంబున నుండెఁ గరంబులీలతోన్. 133

వ. ప్రతీపుండును దానిం జూచి యచ్చెరు వంది నీ వెందులదాన విట్లేల నాకుఱు
వెక్కి తనిన నది యిట్లనియె. 134

ఆ. ఏను జహ్నుకన్యకే నింద్రసమాన నీ, సద్గుణావళులకు నే సంతసిల్లి
భానుతేజ నీకు నే భార్యగా వచ్చితి, నిష్టమునఁ బరిగ్రహింపు నన్ను. 135

చ. అనినఁ బ్రతీపుఁ డిట్లనియె నే సంబురుహానన యాగ్ని సాక్షికం
బునఁ బరిణీత యైనసతిఁ నే బొల్పుగ నొక్కతఁ గాని యన్యకా
మనమున నేనియుం దలఁప నే మానిని యిట్టిజితాత్మ నన్ను ని
ట్లని పలుకంగ నీ కగునె నే యన్యులఁ బల్కినయట్లు బేల వై. 136

వ. మఱి యదియునుం గాక స్త్రీభాగం బయినడాపలికుఱు వెక్కుక పురుషభాగం
బై పుత్త్రారోహణయోగ్యం బైననావలపలికుఱు వెక్కితి గావున నాపుత్త్రునకు
భార్య వగు మనిన నదియు నట్ల చేయుము ననియదృశ్య యయ్యె నంతం బ్రతీపుఁ
డును బుత్త్రార్థి యై సకలతీర్థంబులయందు సునందాదేవియుం దానును వేదవి
హితవ్రతంబులు సలుపుచుఁ బెద్దకాలంబు దపంబు సేసిన. 137

ఆ. అధికపుణ్యమూర్తి నే లైనయయ్యిరువుర, కమరనిభుఁడు గౌర నే వాన్వయంబు
వెలుఁగు చుండఁ బుట్టె నే వీరాగ్రగణ్యుండు, సంతతార్థదాని నే శంతనుండు. 138

వ. ఇట్లుదయించి వెరిఁగి సంప్రాప్తయౌవనుం డైనకొడుకుం జూచి ప్రతీపుండు
దనకు నత్యపుణ్యాలోకంబులు గలిగె నని సంతసించి సకలరాజ్యభారధౌరేయుఁ
గా నభిషిక్తుం జేసి కొడుకున కిట్లనియె. 139

మధ్యాక్కర. తనుమధ్య దా నొక్కకన్య సురనదీతటమున నన్నుఁ
గనిన నక్కన్యకఁ జూచి నీ విట్టికేకమనీయరూప
వైనర నాసుతునకు భార్య వగు మన్న నే నొడఁబడి యయ్యె
ననియెఁ గావునను దానిని దగ వివాహ మగుము నెయ్యమున. 140

వ. మఱి యక్కోమలికులగోత్రనామంబు లడుగక దానియిష్టంబు సలుపు మని
కొడుకుం బంచి ప్రతీపుఁడు దపోవనంబునకుం జనియె నిట శంతనుండు రాజ్యంబు
సేయుచు నొక్కనాఁడు మహాధనుర్ధరుం డై మృగయావినోదంబులఁ దగిలి
యొక్కరుండ వనమ్ములోఁ గ్రుమ్మరువాఁ డనిలాలోలకల్లోలమాలాస్ఫాలనసము
చ్చలజ్జలకణాసారశిశిరం బగు చున్నగంగాపులినతలంబున. 141

క. తరళాయతలోచన న, త్యురుతరతేజోభిరామ నే ను త్తమదివ్యాం
బరమాల్యమణిమయాలం, కరణోజ్జ్వలవేష నొక్కకేకన్యకఁ గనియెన్. 142

చ. కసి మునికన్యయో దనుజకేకన్యకయో భుజగేంద్రకన్యయో
యనిమిషకన్యయో యిది విహేయచ్చరకన్యకయో యపూర్వ మీ
వనమున కిట్టు లేకతమ నే నచ్చునె మానవకన్య యంచు న
య్యనఘుఁడు దానిఁ జిత్తమున నే నాదట వ్రోవక చూచెఁ బ్రీతితోన్. 143

వ. అదియు నమ్మహీపతిరూపయౌవనసౌందర్యవిలాసంబుల కోటువడి మహానురా
గంబున వానిన చూచు చున్నంత. 144

క. ఇరువురు నొండొరులను గడు, సుచిరముగఁ జూచువాఁడిచేచూడ్కులు దనకుఁ
శరములుగాఁ గొని యే సెను, మరుఁ డయ్యిరువురమనోభిమానచ్యుతిగాన్ .145

వ. శంతనుండు దానిం జూచి నీ వెందులదాన వి ట్లేల యేకతంబ యున్నదాన వని యడుగ నోడి మిన్నక యున్న నాతండు దనయంసుఁ దృష్ణానురాగుం డగుట యెఱింగి యది యిట్లనియె. 146

క. భూనాథ నీకు భార్యం, గా నన్నుఁ బరిగ్రహింపఁ గోరఁడుకొని యిష్టం
బేని సమయంబు సేయుము, మానుగ నాకిష్ట మయినకార్యముఁ బ్రీతిన్. 147

గంగాశంతనులసమయము.

వ. అది యె ట్లంచేని నే నెద్ది సేసినను దానికి నొడంబడి వారింప కుండను సన్న సప్రియంబులు వలుకక యుండను వలయు నట్లైన నీకు భార్య నై యభిమత సుఖంబు లొనరింతు నటుగాక నీ వెప్పుడేని నన్ను సప్రియంబులు వలుకు దప్పు డ నిన్నుఁ బాసి పోదు ననిన శంతనుండు నొడంబడి దానిం బరిగ్రహించె గంగయు మనుష్య స్త్రీరూపధారిణి యై వాని కిష్టోపభోగంబులు సలుపు చుండె నంత.148

సీ. వరుణుఁడాదిగఁ గలకవసువ్రులు దోడ్తోన, పుట్టుచు నున్న నక్కొప్పాలఁతి వారి
నల్లన పుట్టినకయప్పుడ కొనిపోయి, నిర్దయ యై గంగకోటిలోన
వైచిన నెఱిఁగి యక్వసుమతీనాథుండు, దనయుల నిట్లేల కీదయయు లేక
గంగలో వైచెదు కీకడునధర్మం బేల, చేసెదు నా నోడుఁ కీ జెలువ దన్నుఁ

ఆ. బాసి పోవు ననియుఁ కీ బలుకక యెప్పటి, యట్ల నెమ్మి నుండు కీనంతఁ బుట్టుఁ
దనయుఁ డష్టముండు కీ దల్లిదండ్రుల కతి,ప్రీతియును ముదంబుఁ కీ బెరుఁగుచుండ.

వ. అక్కొడుకుం జూచి పుత్రమోహంబునఁ జంప నీ నోపక శంతనుండు గంగ కిట్లనియె. 150

క. పడయంగ రానికొడుకులఁ, గడుఁ బలువురఁ బడసి పుత్రకీఘాతిని వై తీ
కొడుకు నుదయాక్కతేజుని, విడువఁగ నే నోప ననుచు కీ వేడుకతోడన్. 151

వ. దాని సప్రియంబులు వలికి వారించిన నదియుం దొల్లిచేసినసమయంబు దలంచి నీతోడిసంగతి నాకు నింతియ యేను బుణ్యాజలప్రవాహపవిత్రతం ద్రిభువన పావని యనం బరఁగినగంగఁ జు మ్మీవసువ్రులు వసిష్ఠశాపంబున మను మతిం బుట్టి వచ్చు చుండి యే మెండుచోట జన్మింప నోపము నీయంద పుట్టెదము మర్త్యంబునం బెద్దకాలం బుండ కుండ మమ్ము ముక్తులం జేయు మ ని నన్నుం బ్రార్థించిన దేవహితార్థంబు మనుష్యస్త్రీరూపంబు దాల్చి నీవలన వసువులం బుట్టించితి దీన నీకుం బుణ్యలోకంబు లక్షయంబు లగు మఱియు నియ్యష్టమపుత్రుండు వసువులయం దొక్కొక్కభాగార్థంబులు దాల్చి సకల

ధర్మమూర్తి యయి పుట్టినవాఁడు లోకహితార్థంబుగా మర్త్యంబునం బెద్ద
కాలం బుండు ననిన గంగకు శంతనుం డిట్లనియె. 152

క. వసువు లనువారఁ బేత, వ్యసనులు దేవతలు లోకవంద్యులు వారిఁ
వసుమతిఁ బుట్టఁగ శాపము, వసిష్ఠముని యేల యిచ్చెఁ వారిజనేత్రా. 153

వ. మఱి వసువులు వుట్టుచు స్వర్గంబునకుం జనుటయు నీయష్టమవసువు మర్త్యం
బునం బెదకాలం బునికియు నేమికారణం బని యడిగిన వానికి గంగ యిట్లనియె.

చ. అతులతపంబునఁ వరుణుఁ డొడన్మునిచే బహుపుణ్యకర్మసు
స్థితిఁ బ్రభవింపఁగాఁబడినఁదివ్యమునీంద్రుఁ డశేషలోకపూ
జితుఁడు వసిష్ఠుఁ డాశ్రమముఁ జేసి తపం బొనరించె బ్రహ్మస
మ్మితుఁ డురురత్నరాజితసుమేరుమహీధరకందరంబునన్. 155

వ. మఱియు దక్షప్రజాపతిపుత్త్రియయిన సురభికిం గశ్యపునకుం బుట్టిననందిని దనకు
హోమధేను వయి కోరినవస్తువులు గురియు చుండఁ దపంబు సేయు చున్నవసి
ష్ఠునాశ్రమంబునకు వసువు లెనమండ్రును భార్యాసహితు లై క్రీడార్థంబు వచ్చి
వసిష్ఠహోమధేనువుం జూచి దానిశీలంబునకు విస్మయం బందఁ చున్నచో నం ద
ష్టమవసువుభార్య పతి కిట్లనియె. 156

ఆ. దీనిపాలు ద్రావి మానవుల్ పదియువే, లేండ్లుజరయు రుజయు లేనెఱుఁగ కమర
భావమున సుఖంబు లీ జీవింతు రఁట దీని, నేలఁ గనినవాఁడ లేమెందుఁ బెద్ద.

వ. మర్త్యలోకంబున నుశీనరనరపతికూఁతు రుజతవతి యనుకోవలి నాప్రియసఖి యే
నెప్పుడు దానికిఁ బ్రియంబు గోరుచుండుదు నిమ్మొడవు నమ్ముదిత కిచ్చి పుత్త
మనినఁ బ్రణయినివచనంబుల కనుగుణంబుగాఁ బ్రభాసుండు నిజభార్యాచోది
తుం డయి వసిష్ఠహోమధేనువుం బట్టికొని పోయిన నమ్మునియుఁ దనహోమధే
నువుం గానక వనంబెల్లఁ గలయ రోసి తన యోగదృష్టిం జూచి దాని వసువులు
గొనిపోక యెఱింగి. 158

ఆ. మనుజయోనిఁ బుట్టుఁ డని వాని కప్పుడు, గోప మడర మునియు శాప మిచ్చె
భయము వొంది వివశులయి వచ్చి వారును, వినయ మెనర నిట్టు లనిరి మునికి.

వ. నీవు ధర్మమూర్తివి మాచేసినయజ్ఞానంబు సహించి మర్త్యంబునం బెద్దకాలం
బుండ కుండ మా కనుగ్రహింప వలయు నని ప్రార్థించిన నమ్ముని ప్రస
న్నుం డయి మీకోరినయట్ల యగు నిర్ధయుం డయినయీ ప్రభాసుండు పెద్దయు
నపరాధంబుఁ జేసెం గావున వీఁడు మర్త్యలోకంబునం బెద్దకాలం బుండు నన
పత్న్యుండు నగు ననియెననిగంగాదేవితనస్వరూపంబుఁ జూపి వసూత్పత్తియు స్వర్గగ
మననిమిత్తంబును గాంగేయుజన్మస్థితియునుం జెప్పి దేవవ్రతుం డయినయిక్ష్వా
కారుండు వెరుఁగునంతకు నాయొద్దన యుండెడుమని శంతను నొడంబఱిచి

కొడుకుం దోడ్కొని యరిగిన విస్మయం బంది శంతనుండు దానితోడియిట్లోపభో
గంబులం బెద్దకాలంబు సనిన నల్పకాలంబ కావగచుచు హస్తిపురంబునకువచ్చి.

మ. తన కాజ్ఞావశవర్తి లై మటి సమస్తక్షత్రవంశేశు లె
ల్లను భక్తిం బని సేయుచుండఁగ విశాలం బైనసతీకీర్తి ది
గ్వనితావక్త్రికదామలీల వెలుఁగఁ గే వారాశిపర్యంతభూ
జనరక్షాపరుఁ డయ్యె శంతనుఁడు రాజద్రాజధర్మస్థితిన్. 161

వ. ఇట్లు లోకం బెల్లఁ దనధర్మమార్గంబ పొగడు చుండ సుఖం బుండి యాతం
డొక్కనాఁడు మృగయావ్యాజంబున గంగాసమీపంబునం జనువాఁడు దన్నుం
బాసి తనుత్వంబుఁ దాల్చినట్లు గడునల్పప్రవాహం బైయున్న దాని గంగానదిం
జూచి యిది యేమినిమిత్తంబో యనుచుం గొండొకనేల యరిగి. 162

తరలము. కనియె ముంవట నన్మహీపతి కే గాంగసైకతభూములం
బనుగొనఁ దను నభ్యసించుచుఁ బాణసంహతి నేతుగా
ఘనముగా నమరాపగౌఘముఁ గట్టియున్నకుమారు న
త్యనఘు నాత్మసమానుఁ నాత్మజు కే నాపగేయు మహాయశున్. 163

వ. కని పుట్టినవాఁడ చూచినవాఁడు గావున నప్పు డెఱుంగ నేరక విస్మయాకులిత
చిత్తుం డయి యుండెఁ గుమారుండు నాతనిం జూచి తండ్రిగా నెఱుంగ నేరకయు
నిసర్గస్నేహమోహితుండు నయి యుండె నంత. 164

గంగ భీష్మునిం దెచ్చి శంతనున కిచ్చుట.

తే. దివ్యభూషణాలంకృతదేహుఁడైన, కొడుకువలపలిచే యూఁది కోమలాంగి
దివ్యనది ప్రీతితోఁ జనుదెంచి పలికిఁ, జూపి భూనాథ వీఁడు నీసూనుఁ డనియె.

వ. మఱియు. 166

సీ. సాంగంబు లగుచుండసకలవేదంబులు, నదివె వసిష్ఠతో సకలధర్మ
శాస్త్రాదిబహువిధశాస్త్రముల్ శుక్రబృ, హస్పతుల్ నేర్చినయట్ల నేర్చెఁ
బరమాస్త్రవిద్య నప్పరశురాముం డెంత, దట్టుఁ డంతియ కడుదట్టుఁ డయ్యె
నాత్మవిజ్ఞానంబునందు సనత్కుమా, రాదులయట్టిఁడఁ గే యనఘమూర్తి

ఆ. నొప్పగొనుము వీని కే నుర్వీశ యని సుతు, నిచ్చి గంగ సనిన కే నెఱిఁగి తనయు
నెమ్మిఁ దోడుకొనుచు కే నిధిఁ గన్నచేదయ, పోలె సంతసిల్లి కే భూవిభుండు.

వ. తనపురంబునకు వచ్చి సకలరాజన్యప్రధానసమక్షంబున గాంగేయునకు యౌ
వరాజ్యాభిషేకంబు సేసి కొడుకుతోడివినోదంబులం దగిలి నాలుగు వత్సరంబు
లనన్యవ్యాపారుం డై యుండి యొక్కనాఁడు యమునాతీరంబున వేఁటలాడుచు
గ్రుమ్మరువాఁ డపూర్వసురభిగంధం బాఘ్రాణించి దానివచ్చినవల నారయుచు
నరిగి యమునానదీతీరంబున. 168

క. కనకావదాతకోమల, తనులతఁ దనుమధ్యఁ గమలగేదళ నేత్రను మో
జనగంధి నవనినాథుఁడు, గనియెను సురకన్యఁ బ్రోనిగేకన్నియ నంతన్. 169

ఉ. దానిశరీరసౌరభము గే దానివిలోలవిలోకనంబులుఁ
దానిమనోహరాకృతియు గే దానిశుచిస్మితవక్త్రకాంతియుఁ
దానివిలాసముం గడు ముగేదంబునఁ జూచి మనోజబాణసం
తానహతాత్ముఁ డై నృపతి గే దానికి ని ట్లనియెఁ ముదంబునన్. 170

ఉ. ఎందులదాన వేకతమ గే యియ్యమునానది నోడ సల్పుచుఁ
సుందరి నీకు నున్కి యిది గే సూడఁగఁ దా నుచితంబె నావుడుఁ
మందమనోజ్ఞహాసముఖగేమండల మెత్తి మృగాక్షి సూచి సం
క్రందనసన్నిభుఁ నృపతిఁ గే గన్యక యిట్లని పల్కెఁ బ్రతితోన్. 171

వ. ఏను దాశరాజుకూఁతురఁ దండ్రినియోగంబున నిక్కార్యంబు ధర్మార్థంబు సేయు
చుండుదు ననిన దానియభినవరూపసౌందర్యంబులు దొల్లియు విని యెఱింగిన
వాఁడై యకోమలిం గామించి దాశరాజుకడకుం జని తనయభిప్రాయం బెఱిం
గించిన నతండును సంతసిల్లి శంతను నత్యంతభక్తిం బూజించి యిట్లనియె. 172

తే. పుట్టినప్పుడ కన్యకఁ గే బోలునట్టి, వరున కిచ్చుట యిది లోకగేవర్తనంబు
వసుమతీనాథ నీయట్టిగేవరున కిచ్చి, ధన్యులము గామె యిక్కన్యఁ గే దద్ద పేర్మి.

వ. అయినను నాడెందంబునం గలదానిం జెప్పెద నిక్కన్యక నీకు ధర్మపత్నిఁగాఁ
జేయునట్టియిష్టంబు గల దేని నావేఁడినదాని ని మ్మనిన శంతనుండు దాని నీ నగు
నేని నిచ్చెదఁ గానినాఁ డీ నేర నది యేది సెప్ప మనిన దాశరా జిట్లనియె. 174

మధ్యాక్కర. భూపాల నీకు నికోమలివలనఁ గే బుట్టినసుతుఁడు
నీపరోక్షంబున రాజు గావలె గే నెమ్మి ని ట్లీఁగ
నోపుదే యనిన శంతనుఁడు గాంగేయు గే యువరాజుఁ దలఁచి
యీపల్కు దక్కఁగ నొండు వేఁడుమ గే యిచ్చెద ననిన. 175

వ. నా కొం డెద్దియు నిష్టంబు లే దనిన విని యద్దాశరాజుచేతం బ్రతిహతమనోరథుం
డయి క్రమ్మటి వచ్చి శంతనుండు చింతాక్రాంతుం డయి సత్యవతిన తలంచుచు
వీతకార్యావసరుం డయి యున్న నొక్కనాఁడు గాంగేయుండు దండ్రిపాలికి వచ్చి
యిట్లనియె. 176

చ. భవదభిరక్షితక్షితికి గే బాధ యొనర్పఁగ నోపునట్టిశా
త్రవనివహంబు లేదు వసుగేధాప్రజ కెల్ల ననంతసంతతో
త్సవముల రాజు లెల్ల ననిగేశంబు విధేయుల నీకు నిట్లు మా
నవవృషభేంద్ర యేలుకొ మగేనఘపరితాపముఁ బొంది యుండఁగన్. 177

వ. అనిన విని పెద్దయుం బ్రొద్దు చింతించి శంతనుండు గొడుకున కిట్లనియె. 178

క. వినవయ్య యేకపుత్త్రుఁడు, ననపత్యుఁడు నొక్కరూప కే యని ధర్మ్మవుల్
వి ని నీకుఁ దోడు పుత్త్రుల, ననఘా పడయంగ నిష్ట కే మయినది నాకున్. 179

క. జనవినుత యగ్నిహోత్రం, బును సంతానమును వేదకోములు నెడ తెగఁగాఁ
జన దు త్తమవంశజులకు, ననిరి మహాధర్మ్మనిపుణు కే లైనమునీంద్రుల్. 180

క. నీ వస్త్రశస్త్రవిద్యా, కోవిదుఁడవు రణములందుఁ కే గూ రుఁడ వరివి
ద్రావణసాహసికుండవు, గావున నీయునికి నమ్మఁ కేగా నోప నెడన్. 181

వ. బహుపుత్త్రార్థంబు యత్నంబు సేయ వలయు వివాహం బయ్యెద ననిన విని గాంగేయుండు వృద్ధామాత్యపురోహితసుహృజ్జనంబులతో విచారించి యోజన గంధి రాజుచి త్తంబునం గలుగుట యెఱింగి యనేకరాజన్యసమన్వితుం డయి దాశరాజు కడకుం జని మారాజునకు సత్యవతిని దేవింగా నిచ్చునది యని యడిగిన నాతండును దేవవ్రతుం బూజించి నీవు ధర్మ్మశీలుండ వర్థానర్థవిదుండవు సకల కార్యసమర్థుండవు గుర్వర్థంబు గన్యార్థి వై వచ్చితివి కావునం గృతార్థుండ నైతి నెవ్వనియేనివీర్యంబున నిక్కన్య యుద్భవిల్లె నట్టియుపరిచరుం డనురాజర్షి యీ సత్యవతి నోరుల కీ వలవదు శంతనునక యిచ్చునది యనుటంజేసి తొల్లి యసితుం డయినదేవలుండు గన్యార్థి యయి వచ్చి ప్రత్యాఖ్యాతుం డయ్యె నిట్టిసంబంధ మెవ్వరికిఁ బడయ నగు. 182

క. విను మైనను సాపత్న్యం, బనుదోషము గలదు దీన కే నదియును నీచే
తన సంపాద్యము నీ వలి, గిన నడ్డమె పురహరాజ కేశవు లయినన్. 183

వ. ఆదోషం బెట్లు పరిహృతం బగు నట్లు గా నీచి త్తంబునం దలంచి వివాహంబు సేయు మనిన గాంగేయుం డిట్లనియె. 184

భీష్ముఁడు బ్రహ్మచర్యవ్రతంబుఁ బూనుట.

చ. వినుఁడు ప్రసిద్ధు లైనపృథివీపతు లందఱు నే గురుప్రయో
జనమునఁ జేసితిఁ సమయకసంస్థితి యీలలితాంగి కుద్భవిం
చినతనయుండు రాజ్యమును కే జేయఁగ నర్హుఁడు వాఁడ మాకు నె
ల్లను బతి వాఁడ కారవకు కేలస్థితికారుఁ డుదారసంపదన్. 185

వ. అని సభాసదుల కెల్ల మహాహర్షంబుగా సత్యవ్రతుం డయినదేవవ్రతుండు వలికిన వెండియు దాశరా జిట్లనియె. 186

క. నీ వఖిలధర్మ్మవిదుఁడవు, గావున నీ కిట్ల చేయఁ కేగా దొరకొనియెఁ
భావిభవత్సతు లిట్టిరె, నీవిహితస్థితియు సలుప కే నేర్తురె యనినన్. 187

క. ధృతిఁ బూని బ్రహ్మచర్య, వ్రత మున్నతిఁ దాల్చితిని ధ్రువంబుగ ననప
త్యత యైనను లోకము లా, యతిఁ బెక్కులు గలవు నాకు కే ననుభావ్యము లై.

వ. అని యిట్లు సత్యవతిం దనతండ్రికి వివాహంబు సేయుపొంకు నిజరాజ్యపరిత్యాగం బును బ్రహ్మచర్యవ్రతపరిగ్రహంబునుం జేసిన దేవవ్రతు సత్యవ్రతంబునకు మరు

కార్యధురంధరత్వంబునకు మెచ్చి దేవర్షిగణంబులు నాతనిపయిం బుష్పవృష్టిఁ గురిసి భీష్ముం డని పొగడిరి దాశరాజును గరంబు సంతసిల్లి శంతనునకు సత్యవతి నిచ్చె నంత. 189

మ. ఇనతేజుం డతిభక్తిఁ గాంచనరథం బెక్కించి యక్కన్యఁ దో
డ్కొని తెచ్చెం దనతల్లి సత్యవతినిఁ జూ జోణీజనుల్ దన్ను బో
రనఁ గీర్తింపఁగ శంతనుం డతిమనోహారాగంబునం బొంద శాం
తనవుం డాతతకీర్తి హస్తిపురికిం దత్కాతుకారంభుఁ డై. 190

వ. శంతనుండును బరమానురాగంబున సత్యవతిని వివాహం బై యతిమానుషం బయినయాభీష్మ సత్యవ్రతంబునకు సంతసిల్లి యాతనికి స్వచ్ఛందమరణంబు గా వరం బిచ్చి సత్యవతియందుఁ జిత్రాంగదవిచిత్రవీర్యు లన నిద్దఱు గొడుకులం బడసి వారలు సంప్రాప్తయౌవనులు గా కుండఁ బరలోకగతుం డైనఁ దండ్రికి భీష్ముండు పరలోకక్రియలు నిర్వర్తించి చిత్రాంగదు రాజ్యాభిషిక్తుం జేసిన నాతండును నతివ్యాలోలుండై గర్వంబున నెవ్వరి నుఱక సుర దనుజ మనుజ గంధర్వాదుల నాక్షేపించు చున్న వాని కలిగి చిత్రాంగదుం డనుగంధర్వపతి యుద్ధార్థియయి వచ్చినం గురుక్షేత్రంబునందు. 191

క. నరగంధర్వాధిపు ల, య్యిరువురు చిత్రాంగదులు సహింపక యని నొం
డొరుఁ దాఁకి వీఁకఁ బొడిచిరి, హిరణ్వతీతీరమున సహీనబలాఢ్యుల్. 192

క. వదలక మాయాయుద్ధా, తిదక్షుఁ డయి వంచనోన్నతిఁ గంధర్వం
డుదితరవితేజుఁ జిత్రాం, గదుఁ జంపె విచిత్రపత్రి కార్ముకహస్తున్. 193

వ. ఇట్లు చిత్రాంగదుండు గంధర్వనిహతుం డైనఁ దత్పరోక్షంబున భీష్ముండు విచిత్ర వీర్యుం గౌరవరాజ్యంబున కభిషిక్తుం జేసిన. 194

క. వసునిభుఁడు పైతృకం బగు, వసుధారాజ్యంబు భీష్మవచనమున గత
వ్యసనుఁ డయి తాల్చెఁ దేజం, బెసఁగంగ విచిత్రవీర్యుఁ డిడ్డయశుం డై. 195

వ. అట్టివిచిత్రవీర్య నారూఢయౌవనుం జూచి భీష్ముండు వివాహాయత్నపరుం డయి తనచారులవలనం గాశీరాజుకూఁతులస్వయంవరోత్సవంబు విని ధనుర్ధరుం డయి రథం బెక్కి యొక్కరుండ వారణాసీపురంబునకుం జని యందు స్వయంవరంబు నకు మూఁగినరాజలోకం బెల్ల వెఱచి వెఱఁగుపడి చూచు చుండ నక్కన్యకలఁ దనరథం బెక్కించికొని యెల్ల వారలు విన నిట్లనియె. 196

క. నాయనుజునకు వివాహము, సేయఁగఁ గన్యాత్రయంబుఁ జేకొని బలిమిం
బోయెద నడ్డం బగువా, రాయతభుజశక్తి నడ్డ రేమగుఁ డాజిమొనన్. 197

వ. బ్రాహ్మంబు మొదలుగాఁ గలయెనిమిదివివాహంబులయందు కన్యాత్రయులకు గాంధర్వరాక్షసంబు లుత్తమంబులు స్వయంవరంబున జయించి వివాహం బగుట యంతకంటె నత్యుత్తమంబు గావున నిమ్మూఁగినరాజలోకంబు నెల్ల నోడించి

యిక్కన్యలం దోడ్కొని నాచనుట యిది ధర్మంబ యని కాశీరాజనకుం జెప్పి
వీడ్కొని భీష్ముండు వచ్చునప్పుడు. 198

మ. నరనాగాశ్వవరూథయూథములతో నే నానావనీనాథు లు
ద్ధురు లై యొక్కట నొండొరుం జుఱుచి యుగ్రత్వంగానిలోద్ధూతసా
గరసంక్షోభసమంబుగాఁ గలఁగి వీఁకన్ వీరులై తాఁకి యే
సిరి దేవవ్రతుపై నభోవలయ మాచ్ఛిద్రంబు గా నమ్ములన్. 199

క. వారల నందఱి రౌద్రా, కారుం డై కసిమసంగి నే గాంగేయుఁడు దు
ర్వారపటుబాణనిహతిని, వీరాహవరంగమునకు నే విముఖులఁ జేసెన్. 200

క. నెఱి నుఱిక వైరివీరుల, నెఱఁకులు దూఱంగ నేయు నేనృపపుంగవునం
పఱి కోర్వక పిఱికిసని రని, వెఱచి విషణ్ణులయి సకలనీవిషయాధిపతుల్. 201

వ. ఇట్లు నిఖిలక్షత్రియక్షయార్థం బలిగినపరశురాముండునుంబోలెఁ గడు నలిగి
పరశురామశిష్యుం డాక్షత్రవర్గంబు నెల్లఁ దనశరవర్షంబున ముంచి యోడించి
యేకవీరుం డయి వచ్చువానిపిఱుంద సమరసన్నద్ధుం డయి సాల్వుండు సనుదెంచి.

సాల్వుఁడు భీష్మునితో యుద్ధంబు సేయుట.

ఉ. ఈవసుధాధినాథుల జయించినయట్టిద కాదు సక్కనై
పోవక నిల్వ నా కెదిరి నే పొర మదీయధనుర్విముక్తనా
నావిధమార్గణోగ్రగహనంబున దిగ్భ్రమఁ బొంద కెమ్మెయిం
బోవఁగఁ బోలు నీకనుచుఁ నే బూరుకులోత్తముఁ డాఁకె వీఁకతోన్. 203

వ. భీష్ముండును తనరథంబు నివర్తింపించి సంవర్తసమయసమవర్తియుంబోలె నతి
రౌద్రాకారుం డయి నిలిచిన. 204

చ. అనిలజవంబునం బఱచునే నమ్మదనాగ మెదిర్చి క్రమ్మటిం
చినపరికాఁడపోలెఁ గురునే సింహవరూథము నిట్లు గ్రమ్మటిం
చునె యితఁ డంచునుం దగిలి నే చూపఱు సాల్వమహాశువిక్రమం
బొనరఁగ నల్లడం బొగడునే చుండిరి విస్మయసక్తచిత్తు లై. 205

వ. అంత. 206

క. ధృతిమెయి శతసంఖ్యయు దశ, శతసంఖ్యయు శతసహస్రసంఖ్యయు ను శతా
యుతసంఖ్యయుఁ గా దేవ, వ్రతుమీఁదను సాల్వుఁ డేసె నే వాఁడిశరంబుల్. 207

క. ఘనభుజుఁ డన్నియు నడుమన, తునియఁగ వడి నేసి వానినే తురగచయస్యం
దనసూతుల నొక్కొకయ, మ్మునఁ ద్రెళ్ళఁగ నేసె భరతనీముఖ్యుఁడు వ్రౌరన్. 208

క. రథమును రథ్యంబులు సా, రథియును వృథ యైన భగ్ననీరథుఁ డై భాగీ
రథికొడుకుచేత వినతో, రథుఁ డై సాల్వుండు నిజపురీరంబున కరిగెన్. 209

వ. ఇట్లు సకలరాజలోకంబు నెల్ల నశ్రమంబున నోడించి సాల్వరాజు మందలవిడిచి పరాక్రమలబ్ధ లయినకాశీరాజదుహితలం దోడ్కొని వచ్చి భీష్ముండు విచిత్రవీర్యునకు వివాహంబు సేయ నున్న నందుఁ బెద్దయది యైనయంబ యిట్లనియె. 210

ఆ. పరఁగ నన్ను సాల్వపతి వరియించినఁ, దండ్రిచేతఁ బూర్వదత్త నైతి
నమ్మహీశునకు నయంబున నెయ్యేది, ధర్మ మెటింగి దానిఁ దలఁపు మిపుడు. 211

వ. అనిన విని భీష్ముండు ధర్మవిదు లయిన బ్రాహ్మణులయనుమతంబున దాని సాల్వ రాజున కిచ్చి పుచ్చి మహోత్సవంబున నయ్యిరువురుకన్యకల విచిత్రవీర్యునకు వివాహంబు సేసిన. 212

ఉ. లాలితరూపయౌవనవిలాసవిభాసిను లైనయంబికాం
బాలికలఁ వివాహ మయి భారతవంశకరుండు గామలీ
లాలలితానుభోగరసలాలసుఁ డై నిజరాజ్యభారచిం
తాలసుఁ డయ్యెఁ గామికి నయంబున నొండు దలంపఁ బోలునే. 213

వ. ఇట్లు సకలవ్యాపారరహితుం డై కాశీరాజదుహితల నయ్యిరువుర నతిప్రణయగౌ రవంబునం దగిలి. 214

సీ. అమలసుధారమ్యవిహార్యతలంబుల, నవకుసుమామోదనందనములఁ
గృతకాద్రికందరక్రీడాగృహాంగణ, వివిధరతోజ్జ్వలవేదికలను
గలహంసకలనాదకమనీయకమలినీ, దీర్ఘికాసైకతతీరములను
రమియించుచును గామరాగాధికాస్తిఁ, జేసి శోషించి విచిత్రవీర్యుఁ
ఆ. డమరపురికిఁ జనిన నతనికిఁ బరలోక, విధుల శాస్త్రదృష్టి నెలయఁ జేసె
నాపగాతనూజుఁ డఖిలబాంధవులయు, బ్రాహ్మణులయుఁ దోడ భానునిభుఁడు. 215

వ. మఱియు నత్యంతశోకార్ణవంబున మునింగినతల్లిని మఱఁదండ్రను నాశ్వాసించి యరాజకం బయినరాజ్యం బకళంకంబుగాఁ బ్రతిపాలించు చున్నకొడుకు నఖిల ధర్మవిదు గాంగేయుం జూచి సత్యవతి యిట్లనియె. 216

క. శంతనుసంతానంబును, సంతతకీర్తియును బిండసంస్కృతియును న
త్యంతమహీభారమును బ, రంతప నీయంద చిరతరం బై నిలిచెన్. 217

చ. జననుత సర్వధర్మవులు సర్వజగత్పరివర్తనక్రమం
బును మఱి సర్వవంశములుఁ బుట్టినమార్గము నీవ నిక్కువం
బనఘ యెఱుంగు దున్నతగుణాఢ్యుఁడవుర్వి భరతాన్వయావలం
బనుఁడవు నీవ ని న్నొకఁడు పంచెదఁ జేయుము మత్ప్రియంబుగన్. 218

ఇక్ష్వాకువంశంబున నీ, వొక్కరుఁడవ యున్నవాఁడ వుర్వీరాజ్యం
టి సేకొని తేజము, దిక్కుల వెలిఁగింపు సంతతియుఁ బడయు మొగిన్.

క. నిరతంబు బ్రహ్మ మొదలుగ, వరుసన యెడ తెగక యిట్లు గ వచ్చినవంశం
బురుభుజ నీ వుండఁగ నీ, తరమున విచ్ఛిన్న మగుట గ ధర్మ్మ వె యనినన్. 220

క. విని భీష్ముఁ డనియె మీ కి, ట్లని యానతి యీయఁ 'దగునె గ యమ్మెయి నాప
ల్కినపల్కును మఱి నా తా, ల్చినవ్రతమును జెఱుప నంత గ చిఱుతనె చెపుమా. 221

క. హిమకరుఁడు శైత్యమును న,ర్యముఁడు మహా తేజమును హుగ తాశనుఁ డుష్ణ
త్వము విడిచి రేని గుర్వ, ర్థము నాచేకొనినసద్వ్రగ తంబు విడుతునే. 222

వ. పృథివ్యాదిమహాభూతంబులు గంధాదిగుణంబుల నెట్లు విడువ వట్ల యేనును గురుకార్యంబున మీశుల్కార్థంబుగా సర్వజనసమక్షంబున నాచేసినసమయ స్థితి విడువ నది యట్లుండె మీయానతిచ్చినట్లు నాయెఱుంగనిధర్మ్మవులు లేవు శంతనుసంతానంబు శాశ్వతం బగునట్లుగా క్షత్రధర్మ్మంబు సెప్పెద నాచెప్పినదా ని ధర్మ్మార్థవిదు లయి లోకయాత్రానిపుణు లయినపురోహిత ప్రముఖనిఖిలబ్రాహ్మణ వరులతో విచారించి చేయునది యని భీష్ముం డందఱు విన నిట్లనియె. 223

చ. పితృవధజాతకోపపరి గ పీడితుఁ డై జమదగ్నిసూనుఁ డు
ద్ధతబలు హైహయు సమర గ దర్పితుఁ జంపి యశేషధారుణీ
పతులను జంపె గర్భగత గ బాలురు నాదిగ నట్టిచోటఁ ద
త్సుతులకు దొల్లి ధర్మ్మవిధి గ సంతతి నిల్పరె భూసురోత్తముల్. 224

దీర్ఘతమునివృత్తాంతము.

వ. మఱి యదియునుం గాక యుతథ్యుం డనుమునివరుధర్మ్మపత్ని మమత యనుదాని గర్భిణి సభ్యాగతుం డయి బృహస్పతి దేవరన్యాయంబున నభిలషించినఁ దదీయ గర్భస్థుం డనునపుత్త్రుం డెఱింగి యిది ధర్మ్మవిరుద్ధం బని యాక్రోశించిన వానికి నలి గి బృహస్పతి సర్వభూతేప్సితం బైనయిక్ష్వాకార్యంబునందు నాకుఁ బ్రతికూలుం డ వయితివి కావున దీర్ఘతమంబును బొందు మని శాపం బిచ్చిన వాఁడును దీర్ఘత ముండు నాఁ బుట్టి సకలవేదవేదాంగవిదుం డయి జాత్యంధుం డయ్యును దనవిద్యా బలంబునఁ బెద్దకాలంబునకుఁ బ్రద్వేషిణి యనునొక్కబ్రాహ్మణి వివాహం బయి గౌతమాదు లయినకొడుకులం బెక్కండ్రం బడసిన నది లబ్ధపుత్త్ర యై తన్ను మె చ్చకున్నని క్లేల నన్ను మెచ్చ వని దీర్ఘతముండు ప్రద్వేషిణి నడిగిన నది యిట్లనియె.

తే. పతియు భరియించుఁ గావున గ భర్త యయ్యె
భామ భరియింపఁబడుఁ గాన గ భార్య యయ్యెఁ
బరఁగ నవి మనయందు వీ గ డ్వడియె నిన్ను
నేన యెల్ల కాలము భరి గ ఎుంతుఁ గాన. 226

ఆ. ఎంతకాల మయిన గ నిప్పాట భరియింప, నోప నింక నరుగు గ మొండుగడకు
ననిన నిర్దయాత్మ గ లని దీర్ఘతముఁ డల్గి, సతుల కెల్ల సపుడు గ శా

క. నీకారణమున వంశ మ, నాకుల మై నిలుచుటయుఁ దగ్గదా ప్తులుఁ బ్రజలున్
శోకభయంబులు విడుతురు, నాకును భీష్మునకుఁ గడు మగ్గనఁగ్రియ మెసఁగన్.
క. అని సత్యవతి నియోగిం, చిన వేదవ్యాసుఁ డట్లఁ చేయుదు నిది యెం
దును గలధర్మ్మ మె యెప్పుడు, వినఁబడు నానాపురాణవివిధశ్రుతులన్. 245
వ. ఇక్కాశీరాజదుహితలయందు ధర్మ్మస్థితిం బుత్రోత్పత్తిఁ గావించెద వీరలు నాచె
ప్పినవ్రతం బొకసంవత్సరంబు సేసి శుద్ధాత్మ లగుదు రేని సత్పుత్రులు పుట్టుదు
రనిన సత్యవతి యిట్లనియె. 246
క. ప్రకటముగ వంశవిస్తా, రకు లగుపుత్త్రకులఁ జెచ్చెరం బడయు మరా
జక మయినధారుణీప్రజ, కొకనిమిషం బయినఁ బ్రకృతి కేనుండం గలదే. 247
చ. అవని యరాజకం బయినయప్పుడ భూప్రజలందు సర్వధ
ర్మ్మవులుఁ దొలంగు దేవమునిముఖ్యులు వాయుదు రోలి వృష్టి లే
దవు మటి యగ్నువుల్ దఱుఁగు నందురు గావునఁ గాలయాపనం
బవితథవాక్య చేయక నయంబున రాజ్యము నిల్పు మిత్తటిన్. 248
క. దయ నీచే నుత్పాదితు, లయినసుతులు ద మ్మెఱుంగునంతకు భీష్ముం
డయనయశాలి సమర్థుం, డయి చేకొని రాజ్యభారకమారయు చుండున్. 249
వ. అని సత్యవతి కృష్ణద్వైపాయను నియోగించి బుతుమతియు శుచిస్నాతయు నై
యున్నయంబికకడకుం జని క్షేత్రజుం డైనవాఁడు సుపుత్త్రుండు గావున ధర్మ్యం
బైనవిధానంబున నీవు రాజ్యధురంధరుం డయినకొడుకుం బడసి భరతవంశంబు
నిలుపు మెల్లధర్మ్మంబులకంటెఁ గులంబు నిలుపుటయ మిక్కిలి ధర్మ్మంబు నేఁటిరాత్రి
నీకడకు దేవరుండు వచ్చుం దదాగమనంబుఁ బ్రతీక్షించి యుండునది యని కోడలి
నొడంబఱిచి యనేకసహస్ర మహీసురులను దేవతలను బుషులను నిష్టభోజనంబు
లం దనిపి యున్న నారాత్రియందు. 250
క. తివిరి సుతజన్మ మెట్టిం, డవునొకో దేవరుఁడు నాకు నెనుచును నవప
ల్లవకోమలాంగి యంబిక, భవళేక్షణ విమలశయనతలమున నున్నన్. 251
మధ్యాక్కర. అవసరజ్ఞుం డయి వ్యాసుఁ డేతెంచె నంత న త్తపసి
కవిలగడ్డంబును గవిలజడలును గవిలకన్నులును
దవినయన్నవనల్ల నైనదీర్ఘపుంగేదనువును జూచి
యునిద గన్నంగవ మొగిచి తెఱవక యుండె భయమున. 252
వ. కృష్ణద్వైపాయనుండును దానికిం బుత్రదానంబు సేసి యాయంబికయందు బల
పరాక్రమవంతుం డయినకొడుకు పుట్టు వాఁడు మాత్రదోషంబున నంధుం డగు
ననిన విని విషణ్ణచిత్త యయి సత్యవతి వెండియుం గృష్ణద్వైపాయనుం బ్రార్థించి
యింక నంబాలికయం దొక్కకొడుకుం బడయు మని నియోగించిన నెప్పటియట్ల
నమ్మునివరుండు నంబాలికకడకుం జనిన నదియుం దనవేషంబునకు వెఱచి వెల్ల నై

యున్న నకో్కమలికిం బుత్త్రదానంబు సేసి యీాయంబాలికయందు మహాబల పరాక్రమగుణవంతుండు వంశకరుండు నగునుపుత్త్రుండు పుట్టు వాఁడును మాతృ దోషంబునఁ బాండురోగియుం డగు నని చెప్పి యరిగిన. 253

ధృతరాష్ట్రపాండురాజులజననము.

క. బలవన్మదనాగాయుత, బలయుతుఁడు సుతుండు పుట్టుఁ గా బ్రహ్మాచర్యుం
డలఘుఁడు ధృతరాష్ట్రుం డా, లలనకు నంబికకుఁ గురుకులప్రవరుం డై. 254

క. అంబాలికకును గుణర, త్నాంబుధి పాండురవిరాజితాంగుఁడు ప్రభవిం
చెం బాండురాజు గురువం, శంబు ప్రతిష్ఠింప ధర్మసర్వజ్ఞుం డై. 255

వ. ఇట్లు క్రమంబునం బుట్టినధృతరాష్ట్రపాండుకుమారులకు బ్రాహ్మణసమేతుం డై భీష్ముండు జాతకర్మాదిక్రియ లొనరించె నంత నాంబికేయు జాత్యంధుం జూచి దుఃఖిత యయి సత్యవతి వెండియుఁ బారాశర్యుం దలంచుఁడు నాతఁడంబ యమ్మునివరుండు వచ్చి పని యేమి యని యన్న నీయంబికకుఁ బ్రథమపుత్త్రుం డంధుండయ్యె నింక నొక్కకొడుకు రూపవంతుం బడయు మనిన నది నియతాత్మయగునేని సుపుత్త్రుండు పుట్టు ననుపుడు సత్యవతి తొల్లింటియట్ల కోడలి నియోగించిన నక్కోమలి యమ్మునివరువికృతవేషరూపగంధంబుల కోపక రోసి తనదాసి ననేకభూషణాలంకృతం జేసి యాశయనతలంబున నుండం బంచినఁ వ్యాసభట్టారకుండు వచ్చి దానిచేసినయిష్టోపభోగంబులం దుష్టుం డై దానికిం బుత్త్రదానంబు సేసిన.

ఆ. చండకోపుఁ డయినఁ మాండవ్యమునివరుఁ, శాపమున జముండు సంభవిల్లె
విదురుఁ డనఁగ ధర్మవిదుఁడు పారాశర్య, వీర్యమున నవార్యవీర్యబలుఁడు. 257

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 258

ఆ. సకలజీవరాశిసుకృతదుష్కృతఫల, మెఱిఁగి నడపు చున్నయిట్టిధర్మ
డొంద శూద్రయోనియందుఁ మాండవ్యుచే, శప్తుఁ డై యదేల సంభవించె.

వ. అని యడిగిన వానికి వైశంపాయనుం డిట్లని చెప్పె మాండవ్యుం డనుబ్రహ్మర్షి దొల్లి మహీవలయంబునం గలతీర్థంబు లెల్ల నేకచారి యయి సేవించి యొక్కనగరంబున కెడ గలుగునడవిలో నాశ్రమంబు గావించి తద్ద్వారవృక్షమూలంబున నూర్ధ్వబాహుం డయి మౌనవ్రతంబునం దపంబు సేయు చున్న నన్నగరంబు రాజునర్థంబు మ్రుచ్చిలి కొని మ్రుచ్చు లారెకులచేత ననుధావ్యమా ను లై మాండవ్యాసమీపంబునం బాటి యయ్యాశ్రమంబులో డాఁగిన వారి వెనుదగిలి వచ్చిన యారెకు లమ్మునిం గని రాజధనాపహారు లయిన చోరులు నీయొద్దన పాటి రెట వ్రోయి రెఱుంగుదేనిఁ జెప్పు మనిన నమ్ముని మౌనవ్రతుండు గావునఁ బలుక కున్న నయ్యాశ్రమంబులోఁ జొచ్చి వెదకి ధనంబుతోడ నామ్రుచ్చులం బట్టికొని. 260

ఆ. తాన చోరులకును గాదాపికాఁ డై వేష, ధారి మిన్న కేనిఁ గాదపము సేయు

చున్నయట్లు వలుక కేకున్నవాఁడని యెగ్గు, లాడి యూరెకులు నేయంబు లేక.

వ. మాండవ్య నామ్రుచ్చులతోన కట్టకొని వచ్చి రాజనకుం జూపి ధనం బొప్పించిన రాజు నామ్రుచ్చులం జంపించి తపోవేషంబున నున్నమ్రుచ్చని యమ్మాండవ్యునిఁ బురంబువెలి శూలప్రోతుం జేయించిన. 262

క. మునివరుఁ డట్లుండియుఁ దన, మనమున నతిశాంతుఁ డయి సకామత్వమునఁ దప
మ్మొనరించె ననశనుం డ, య్యును బహుకాలంబు ప్రాణనేయుక్తుం డగుచున్.

వ. ఇట్లు శరీరదుఃఖంబు దలంపక తపంబు సేయు చున్నయమ్మునితపంబు పేర్కికి మెచ్చి మహాములులు పక్షులయి రాత్రి వచ్చి మునీంద్రా యిట్టిమహాతపస్వివై ననీ కిట్టి దుఃఖంబు గావించినవా రెవ్వ రని యడిగిన వారికి నమ్మాండవ్యుం డిట్లనియె.

తే. ఎతిఁగియెతిఁగినన్నడుగంగనేల దీని,సుఖముదుఃఖంబుఁ బ్రాప్తించుఁజోటనరుండు
దగిలి తనకర్మవశమునఁ గాదనకుఁ దాన, కర్తగా కన్యులకు నేమికారణంబు.

వ. అని యమ్మహాములతో మాండవ్యుండు వలికినపలుకు లన్నగరరక్షకులు విని వచ్చి రాజున కెటింగించిన రాజునుం బటుతెంచి శూలప్రోతుం డయి యున్న మాండవ్యునకు నమస్కరించి నాచేసినయజ్ఞానంబు సహించి నాకుం బ్రసాదింప వలయు నని శూలంబువలన నమ్మునిం బాచుచో నది పుచ్చరాకున్న దానిమొదలు మెత్తన తునిమించినఁ దక్కంతపార్శ్వంబునఁదు శూలశేషం బంతర్గతం బై యుండె దానంజేసి యణిమాండవ్యుండు నాఁ బరఁగుచు నమ్మహాముని ఘోరతపం బు సేసి యెల్లలోకంబులుఁ గవించి యొక్కనాఁడు యమునిపురంబునకుం జని ధర్మరాజున కిట్లనియె. 266

క. దండధర యిట్టిదారుణ, దండమునకు నేమిదుష్కృతముఁ జేసితి ను
గ్రుండ వయి తగనిదండము, దండింపఁగ బ్రాహ్మణుండఁ దగునే నన్నున్. 267

వ. అనిన మాండవ్యునకు ధర్మరా జిట్లనియె. 268

క. సాలయక తూనిఁగలం గొ, ట్రులఁ బెట్టితి నీవు నీచికీటకాలము ద
త్ఫల మిప్పు డనుభవింపక, తొలఁగునె హింసాపరులకు నీదుఃఖప్రాప్తుల్. 269

వ. అనిన మాండవ్యుం డలిగి జన్మంబు మొదలుగాఁ బదునాలుగువత్సరంబులు దాఁ టునంతకుఁ బురుషుండు బాలుండు వాఁ డొద్ది సేసినఁ బాపంబుం బెద్ద పొరయండు వానికి నొరు లెగ్గు సేసినఁ బాతకు లగుదురిది నాచేసినమర్యాద నీ విట్టిధర్మంబు దలంపక బాల్యంబున నల్పదోషంబుఁ జేసిన నాకు బ్రాహ్మణోచితంబు గాని క్రూరదండంబు దండించినవాఁడవు మర్త్యంబున శూద్రయోనిం బుట్టు మని శాపం బిచ్చుటంజేసి వాఁడు విదురుం డై పుట్టె. 270

క. అని మాండవ్యాఖ్యానము, జనమేజయునకు నుదారచరితునకుఁ బ్రియం
బునఁ జెప్పెను వైశంపా, యనుఁ డవితథపుణ్యవచనుఁ డడని కడుభక్తిన్. 271

క. సత్యాశ్రయ కులశేఖర, నిత్యోదయ రాజరాజనృప సుకవిజన
స్తుత్యమహాగుణ విమలా, దిత్యాగ్రతనూజ విమలగీధీరమణీయా. 272

ద్రుతవిలంబితము. త్రిభువనాంకుశగీదీప్తినిధీసమ, స్తభువనాశ్రయగీధర్మ్మధురంధరా
శుభయశఃపరిగీశోభిత పూర్వాది, క్ష్మీభువిలాస కృగీపారసబంధురా. 273

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బై నశ్రీమహాభారతంబునం
దాదిపర్వంబునం గౌరవవంశకీర్తనంబును గంగాశంతనుసమాగమంబును వసూ
త్పత్తియు స్వర్గగమనంబును దదంశసంభూతంబున గాంగేయుజన్మంబునుద్రాజ్య
నివర్తనంబును బ్రహ్మచర్యవ్రతప్రతిజ్ఞాపరిపాలనంబును సత్యవతీవివాహంబును
జిత్రాంగదవిచిత్రవీర్యులజన్మంబును జిత్రాంగదమరణానంతరంబున భీష్ముండు
విచిత్రవీర్య రాజ్యంబున నిలుపుటయు విచిత్రవీర్యునివివాహంబును వానిపరో
క్షంబునఁ గృష్ణద్వైపాయనువలన ధృతరాష్ట్రపాండురాజులజన్మంబును మాం
డవ్యశాపంబున విదురుజన్మంబును నన్నది చతుర్థాశ్వాసము. 274

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము–పంచమాశ్వాసము.

నాథమూర్తి విబుధని
ధాన మహాదానతర్పితద్విజవర వే
గీనాథ పార్థనిభ యభి
మానమహార్ణవ మహేంద్రవిమహిమాతిశయా.

ధృతరాష్ట్రపాండుకుమారులు పెరుగుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములకుం జెప్పె నట్లు ధృతరాష్ట్రపాండుకుమారులు భీష్మాభిరక్షితు లై పెరుగుచు నుపనయనానంతరంబున నధ్యయనం బొనరించి రాజవిద్యలయందు జితశ్రము లై యున్నంత. 2

సీ. అమరాపగాసూనునీనుశాసనంబునఁ, గౌరవరాజ్యంబు నిగడు వెలింగెఁ
గురుభూములు త్తరకురువులకంటెను, నధికలక్ష్మియుక్తి నతిశయిల్లె
ధర్మాభిసంరక్షితం బై నభూప్రజ, కెంతయు నభివృద్ధి యెసఁగు చుండె
వలసినయప్పుడ వానలు గురియుట, సస్యసమృద్ధి ప్రశస్తమయ్యెఁ

ఆ. బాఁడి సేఁపెఁ బుష్పఫలభరితంబు లై, తరువనంబు లొప్పె ధర్మకర్మ
నిరతిఁ జేసి కరము నెమ్మితో నన్యోన్య, హితముఁ జేయుచుండి రెల్లజనులు. 3

మ. అమలాచారపవిత్రభూసురనరేణ్యాగారపుణ్యప్రదే
శములం దధ్యయనారవంబు విధివత్తాన్వాహ్యస్వధాస్వస్తిశ
బ్దములుఁ మంగళతూర్యఘోషములు నుద్యత్పౌరకాశీర్వినా
దములుఁ రమ్యతరంబు లయ్యె ధరణిం దద్రాజ్యసంవృద్ధితోన్. 4

వ. ఇట్లు బ్రహ్మోత్తరంబుగాఁ బ్రజావృద్ధియు సస్యసమృద్ధియు నగు చుండ నాంబికేయు ధృతరాష్ట్రు రాజ్యాభిషిక్తుం జేసి భీష్ముండు దనకు విల్లును విదురుబుద్ధియును సహాయంబులు గా రాజ్యంబు రక్షించు చున్నంత. 5

ఉ. ఆయము గర్వముఁ విడిచి నియన్యపతుల్ పని సేయ నిట్లు గాం
గేయభుజాబలంబున నిరాకృతవిరోధిసమాజుఁ డై కుమా

రాయితశక్తిశాలి ధృతరాష్ట్రుఁడు రాజ్యము సేయు చుండె న
త్యాయతకీర్తితోఁ దనకు హస్తిపురం బది రాజధాని గాన్. 6

వ. ఇట్లు రాజ్యంబు సేయుచు నారూఢయౌవనుం డైనయాధృతరాష్ట్రునకు వివాహంబు సేయ సమకట్టి భీష్ముండు గాంధారపతి యయిననుబలుకూఁతు గాంధారి యనుదాని నతిశయరూపలావణ్యశీలాభిజాత్యసమన్వితఁగా బ్రాహ్మణులవలన విని విదురున కిట్లనియె. 7

క. ఈవంశము విచ్ఛేదము, గా వచ్చినఁ గులము నిలుపఁగాఁగా సత్యవతీ
దేవివచనమున సంతతి, గావించెను వ్యాసుఁ డనుజకృగత్కర్తదయన్. 8

క. ఈకులము వివర్ధింపఁగ
నేకాకభిమత మేను వింటి కృనలినేక్షణ దా
నేకశతసుతులఁ బడయఁగ, నాకన్యక వరము వడసె కృనఁట హరుచేతన్. 9

వ. కావున ధృతరాష్ట్రునకు గాంధారిని వివాహంబు సేయుడము గాంధారపతి మన తోడి సంబంధంబునకుం దగు నని నిశ్చయించి సుబలుపాలికిఁ దగు మఁడుసళ్ళం బంచిన సుబలుండును సుముఖుం డై కురుకులవిస్తారకుం డయిన ధృతరాష్ట్రుండ యిక్కన్యకకు నర్హుండు గావున నారాజునకు గాంధారి నిచ్చితిననిన వానిబంధుజ నంబు లెల్లఁ దమలో నిట్లనిరి. 10

తే. అంగములలోన మేలుత్తమాంగ మందు, నుత్తమంబులు గన్నులకృయుర్విజనుల
కట్టికన్నులు లేవను కృటంతెకాక, యుత్తముఁడు గాఁడె సద్గుణకృయుక్తి నతఁడు.

ధృతరాష్ట్రుఁడు గాంధారిని వివాహంబు సేసికొనుట.

వ. అనిన వారిపలుకులు విని గాంధారి ధృతరాష్ట్రునకుఁ బితృవచనదత్తఁగాఁ దన్ను నిచ్చయించి నాకుఁ బతి యమ్మహీపతియ కాని యొకుల నొల్ల నని పరమపతి వ్రత పరపురుషదర్శనంబు పరిహరించి తనపతి కనుగుణంబుగా నేత్రపట్టంబు గట్టికొని యుండె నంత నక్కన్యం దోడ్కొని దానిసహోదరుం డయినశకుని మహావిభూతితో హస్తిపురంబునకు వచ్చిన ధృతరాష్ట్రుండును బరమోత్సవంబున గాంధారిని వివాహం బై దానితోఁ బుట్టినకన్యకల సత్యవ్రతయు సత్యసేనయు సుదేష్ణయు సంహితయుఁ దేజశ్శ్రీవయు సుశ్రవయు నికృతియు శుభయు సంభవయు దశార్ణయు ననుపదుండ్ర నొక్కలగ్నంబున వివాహం బయి మఱియును.

క. కులమును రూపము శీలముఁ, గలకన్యలఁ దెచ్చి తెచ్చి కృగాంగేయుం డీ
నలఘుఁడు ధృతరాష్ట్రుఁడు గుల, తిలకుండు ప్రతిగ్రహించె కృ దేవీశతమున్. 13

వ. అంత. 14

సీ. వేదంబులందుఁ బ్రకృవీణుఁ డై మఱి సర్వ, శాస్త్రంబులందుఁ గాకృశలము మెఱసి
యసికుంతకార్ముకాకృద్యాయుధవిద్యల, యందు జితశ్రముఁ కృడై తురంగ
సింధురారోహణకృశిక్షల దఱుఁ డై, నీతిప్రయోగముల్ కృనెఱయ నేర్చి
యతిమనోహరనవకృయౌవనారూఢుఁ డై, కడ లేనిహిమరశ్మికృకాంతి దాల్చి

ఆ. పెరుఁగు చున్నకొడుకుఁబృథువక్షునాయత, బాహు దీర్ఘ దేహుఁ బాండుఁ జూచి
వీనివలనఁ గులము వెలుఁగు నంచును నెడ్డ, జాహ్నవీసుతుండు సంతసిల్లి. 15

వ. ఇక్కుమారున కెందు వివాహంబు సేయుద మని విదురతో విచారించు చుండె నంతఁదొల్లి. 16

కుంతిచరిత్రము.

సీ. యాదవకులవిభుఁ డగుశూరుఁ డనువాని, యాత్మతనూజలయందుఁ బెద్ద
దాని నంబుజముఖి ధవళాక్షి వసుదేవు, చెలియలిఁ బృథ యనుచెలువఁ బ్రీతిఁ
దనమేనయత్తనందనుఁ డపుత్రకుఁ డైన, యాకుంతిభోజున కర్థితోడఁ
గూఁతుఁగా నిచ్చినఁ గోమలి యాతని, యింటఁ దా నుండి యనేకవిప్ర
తే. వరుల కతిథిజనులకు నవారితముగఁ, దండ్రిపని నిష్టమృష్టాన్న దాన మొనరఁ
జేయు చున్న దుర్వాసుఁ డక్షసిద్ధమునియు, వచ్చె నతిథి యై భోజనవాంఛఁ జేసి.

వ. కుంతియు నమ్మునివరుకోరినయాహారంబు వెట్టిన సంతుష్టుం డై యమ్మునివరుం డిట్లనియె నీమంత్రంబున నీ వెయ్యేని నొక్కవేల్పు నారాధించి తవ్వేల్పు నీకోరిన యట్టిపుత్రకుల నిచ్చునని యాపద్ధర్మంబుగా నొక్కదివ్యమంత్రంబుఁ బ్రసాదించి చనిన నమ్మంత్రశక్తియెఱుంగ వేఁడి కుంతి యొక్కనాఁ డేకాంతంబ చని గంగనీ
ళ్లఁ గాళ్లు మొగంబుఁ గడిగికొని. 18

క. అమ్మంత్రము దన దగుహృద, యమ్మున నక్కన్య నిల్పి యాదిత్యున క
ర్ఘ మ్మెత్తి నాకు నిమ్ము ప్రి, యమ్మున నీయట్టికొడుకు నంబుజమిత్రా. 19

క. అని కేలు మొగిచి మ్రొక్కిన, వనజాయతనేత్రకడకు వచ్చెను గగనం
బుననుండి కమలమిత్రుఁడు, దనతీవ్రకరత్వ ముడిగి తరుణద్యుతితోన్. 20

వ. అక్కన్యకయు నట్టితేజోరూపంబు సూచి విస్మయంబునను భయంబునను గడు సంభ్రమించి నడునడు నడుంకుచున్న దాని నోడ కుండు మని సూర్యుండు ప్రస న్నుం డై నీగోరినవరం బీ వచ్చితి ననినఁ గొంతియు లజ్జావనతవదన యై యొక్క బ్రహ్మవిసుండు నాకుం గరుణించి యిమ్మత్రం బుపదేశించిన దానిశక్తి నెఱుంగ వేఁడి యజ్ఞానంబున నిన్నుం ద్రిలోకైకదీపకుం ద్రిపురుషమూర్తిం ద్రివేదమ
యు రావించినయీయపరాధంబు నాకు సహింపవలయు. 21

ఆ. ఎఱుక లేమిఁ జేసి యింతు లెప్పుడు నప, రాధయుతలు సాపరాధు లయిన
వారిఁ గరుణ నెల్లవారును రక్షింతు, రనుచు సూర్యునకు లరితాంగి మ్రొక్కె.

వ. సూర్యుండును నీకు దుర్వాసుం డిచ్చినవరంబును మంత్రంబుశక్తియు నెఱుంగుదు మదీయదర్శనంబు వృథ గాదు నీయభిమతంబు సేయుదుననినం గొంతి యిట్లనియె.

ఆ. ఏను మంత్రశక్తి యెఱుఁగక కోరితిఁ, గన్య కిదియు గుణము గాదు నాక
నాకు గర్భ మయిన నాతల్లిదండ్రులుఁ, జుట్టములును నన్నుఁ జూచి నగరె.24

వ. అనిన విని సూర్యుండు దానికిఁ గరుణించి నీకు సద్యోగర్భంబునఁ బుత్త్రుఁ డుద్భవిల్లు నీకన్యాత్వంబును దూషితంబు గా దని వరం బిచ్చినఁ దత్క్షణంబ యక్కన్యకకు నంశుమంతునంశంబునం గానీనుం డై . 25

కర్ణుఁడు జనియించి సూతగృహంబు సేరుట.

చ. సలలిత మైనపుట్టుఁగవకీచంబు నిసర్గజ మైనకుండలం
బులయుగళంబు నొప్పఁగ సుకీపుత్త్రుఁడు కర్ణుఁడు వుట్టె సూర్యమం
డలమొకో భూతలంబున బెకీడం గయి దీప్తిసహస్రకంబుతో
వెలిఁగెడు నా నిజద్యుతి సకీవిస్తరలీల వెలుంగు చుండఁగన్ . 26

వ. అంత నాదిత్యుం డాకాశంబున కరిగినఁ గొడుకుం జూచి కుంతి దద్దయు విస్మయం
బంది యెద్దియుం జేయునది నేరక . 27

తరువ్వోజ. ఏల యమ్మని నాకు కీనిచ్చెనిమ్మంత్రకీవిమ్మంత్రశక్తి యే కీనెఱుఁగఁ వేఁడి
యేలపుత్త్రకుఁ గోరి కీయెంతయు భక్తికీనినుఁ దలంచితిఁ బ్రతి కీనినుఁడును నాకు
నేల సద్యోగర్భ కీమిచ్చెఁ గుమారుఁ కీడేల యప్పుడ ముదకీయించె నిం కెట్టు
లీలోకపరివాద కీమే నుడిగింతు కీనింతకు నింతయు కీనెఱుఁగరె జనులు. 28

వసంతతిలకము. ఈబాలు నెత్తికొని కీయిటికిఁ జన్న నన్నుఁ
నాబంధు లందఱు మకీనంబున నే మనా రె
ట్లీబాలు సూర్యనిభు కీనిట్టుల డించి పోవం
గా బుద్ధి వుట్టు నని కీకన్య మనంబులోనన్ . 29

వ. వందుని వగచుచున్న దానిపుణ్యంబున నాదిత్యప్రేరితం బయి యనర్ఘరత్నవసు
భరితం బయినయొక్క..మంజస నదీప్రవాహవేగంబునం దనయొద్దకు వచ్చిన
దానిలోఁ జెచ్చెరఁ దనకొడుకుం బెట్టి కుంతి నిజగృహంబునకుం జనియె నంత. 30

ఆ. ఘనభుజుండు రాధకీయనుదానిపతి యొక్క, సూతుఁ డరుఁగుదెంచి కీచూచి రత్న
పుంజభరిత మయినమంజసలో నున్న, కొడుకు దానితోన కీకొనుచు వచ్చి. 31

క. తనభార్యకు రాధకు ని, చ్చిన నదియును గరము సంతకీసిల్లి కుమారుం
గని చన్నులు సేఁపి ముదం, బునఁ బెనిచెను సుహృదు లెట్టికీపుణ్యమొ యనఁగన్ .

వ. ఇట్లు వసునివహంబుతో వచ్చుటంజేసి వసుసేనుం డను నామంబునం బరఁగి కర్ణుండు
రాధేయుం డై సూతగృహంబునం బెరుఁగు చుండె నంత నిట. 33

పాండురాజు వివాహ మై దిగ్విజయము సేయుట.

సీ. యదుకులవిమలపకీయఃపయోనిధిసుధా, కరరేఖఁ గమనీయకీకాంతినిలయ
ననవర తాన్న దాకీనాభితర్పితమని, విప్రజనాశీఃపకీవిత్రమూర్తి
వినయాభిమానవికీవేకసౌజన్యాది, సదమలగుణరత్నకీజన్మభూమిఁ
బరమపతివ్రతాకీభరణాభిశోభితఁ, దామరసేక్షణఁ కీదాల్మ్యయందుఁ

ఆ. బృథివిఁ బోనిదానిఁ గ బృథ యనుకన్యక, నధికవీరుఁ డై స్వయంవరమునఁ
బడసి పరనరేంద్రపరిభావి యప్పాండు, వరుఁడు పేర్మితో వివాహ మయ్యె.

వ. మఱియు భీష్మానుమతంబున మద్రరాజతనయ మాద్రి యనుదాని మహోత్స
వంబున వివాహం బై పాండురాజు భరతకులరత్నాకరుం డై పరాక్రమంబున
నెవ్వరిని మెచ్చక యపారచతురంగబలసమన్వితుం డై. 39

మ. ధ్వజినీపాతభరంబునం దలరఁగా గ ధాత్రీధరాహీంద్రమూ
ర్ధజరత్నప్రకరంబు లున్నతగజేంద్రస్యందనప్రోల్లస
ద్ధ్వజవాతాహతిఁ దూలఁగా జలదబృంగదం బీక్రియ సర్వది
గ్విజయార్థం బరిగెం గురుప్రభుఁడు దోర్వీర్యప్రకాశార్థి యై. 40

క. అతులప్రతాపలీలా, యుతుఁ డై ప్రాగ్దక్షిణాపరోత్తరదిగ్భా
పతుల నిజశాసనవశీ, కృతులం గావించెఁ దనదుకీర్తి వెలుంగన్. 41

మహాస్రగ్ధర. అతిధాద్రాకారలీలాగ్నియతదవదహనోగ్రాగ్రసేనానిపీడా
హతు లై నానావిధోపాయనములు గొని సోగహార్దవాంఛ జయశ్రీ
శ్రితబాహుం గానఁగా వగ్చ్చిరి సకలజగత్సేవ్యమానుఁ మహేంద్ర
ప్రతిముం గౌరవ్యవంశగ్ప్రభు నఖిలమహీగపాలు నాంబాలికేయున్. 42

చ. లలితహయద్విపంబుల వికాసినులఁ మణిరూప్యకాంచనా
వలుల నజావిగోమహిషగ్వర్గములఁ బహుభూషణంబులఁ
బలువిసిఁ గప్పముల్ ధరణిగపాలురచేఁ గొని నూఱువేల్ గజం
బులఁ బెఱికించి తెచ్చెఁ గురుగ్ముఖ్యుఁ డకుప్యధనమ్ము లిమ్ములన్. 43

క. శరనిధిపరివృతవిశ్వం,భరఁ గలభూపతులు పాండుగపతికృతమునఁ గిం
కరు లై ప్రతిసమకల్పిత, కరు లై రది మొదలు గాఁగఁ గౌరవ్యులకున్. 44

పాండురాజు సత్కృత్యములు.

వ. ఇట్లు పాండురాజు దిగ్విజయంబు సేసి తదుపార్జితంబు లైనయపరిమితధనంబులఁ
దెచ్చి ధృతరాష్ట్రననుమతంబున భీష్మునకు సత్యవతికిం దమతల్లు లైనకౌసల్యలకు
విదురునకు సుహృజ్జనులకు బ్రాహ్మణులకు నిచ్చి వారలవలన ననేకాశీఃప్రశంస
లు వడసి సుఖం బున్నంత. 45

చ. వినుతయశుండు పాండునృపగ్వీరుఁడు దిగ్విజయంబు సేసి వెం
పునఁ గొని వచ్చి యిచ్చినయగ్పూర్వమహాధనరాశిపేర్మి వా
రనివిభవంబుతోడ ధృతగ్రాష్ట్రుఁడు సేసె శతాశ్వమేధముల్
దనరఁగ భూసురేశులకు గ్దక్షిణ లిచ్చి యథోచితంబుగన్. 46

వ. మఱియు నప్పాండురాజు వినయవిధేయత్వంబున ధృతరాష్ట్రున కభిమతకార్య
కరణంబున బాంధవులకు ననుకూలత్వంబున సుహృజ్జనులకుఁ బరిశ్రమజ్ఞానం

బున విద్వాంసులకుఁ గారుణ్యదానంబున ననాథులకు నయంబున మహీపతులకు సంతోషంబు సేయుచు. 47

క. మండితగుణసంపద నధి, కుం డగుచుం బూరుభరతకురుపతులకుఁ దు
ల్యుం డయి వంశకరుం డగుఁ, బొండుమహీశుఁ డని బుధసభలు దనుఁ బొగడన్. 48

క. నానాద్రవ్యనిరంతర, దానముల ననూనయజ్ఞకేదక్షిణలను థా
త్రీనాథుఁడు బ్రాహ్మణులను, శ్రీనిలయులఁ జేయు చుండెఁ శిష్టప్రియుఁ డై. 49

వేఁట వోయినపాండురాజునకు శాపంబు గలుగుట.

వ. మఱియు ననేకవిధవినోదంబులను ననవరతకామానురూపవిషయసుఖానుభవంబు లనుం బ్రొద్దు వుచ్చుచు నాతండు మృగయావ్యసనంబునం దగిలి. 50

ఉ. వాసవసన్నిభుండు హిమకన్నగదక్షిణపార్శ్వభూములఁ
శ్రీసతిఁ బోనికుంతియును గే జెల్వగుమాద్రియుఁ దోడ రాఁగ బా
ణాసనబాణభాసితమగేహభుజుఁ డై విహరించు చుండె ని
చ్చాసదృశంబు గా గజవగేశాద్వయమధ్యగజేంద్రలీలతోన్. 51

వ. మఱియుఁ దనకు ధృతరాష్ట్రుం డిష్టాన్నపానమాల్యానులేపనభూషణాదులు నిత్యం బునుం బుత్తెంచు చుండ వనవాసవ్యాసంగంబున నుండి యొక్కనాఁడు పెక్కు మృగంబుల నెగచి యొక్కటినేనియు నేయం గానక కినిసి యొక్కయెడ. 52

క. మనసిజరాగంబునఁ బెనఁ, గినయిట్టిని లేడిఁ జూచి కృతహస్తుఁడు పె
ల్చన యేనమ్ముల నారెం, టిని ద్రెళ్ళఁగ నేసెఁ గడుఁ గఠినహృదయుం డై. 53

వ. ఇ ట్లేసి యబ్బాణంబులు పుచ్చికొని యున్నయప్పాండురాజుం జూచి యమ్మిథునం బునం దల్పావశిష్టజీవం బై పడియున్నమృగంబు మనుష్యవచనంబుల నిట్లనియె.

తరలము. హరిపరాక్రమ నేను గిందమఁ గడన్మునిఁ మృగముల్ నిరం
తరము నిట్లు రమింపఁ బోయినఁ గే దద్రతం బెదఁ గోరి సుం
దరమృగాకృతి నేను భార్యయు గే దారుణాటవిఁ గామభో
గరతి నుండితి మిష్టచారిమృగవ్రజంబులపొత్తునన్. 55

వ. మృగంబుల మై యున్నమమ్ము వధియించిన దీన నీకు దోషంబు లేదు వేఁట లాడు టయు మృగంబుల జంపుటయు రాజులకుఁ గర్తవ్యంబ యయినను. 56

తే. పఱవ నోపక యున్న మైథేమఱచి పెంటిఁ
బెనఁగి యున్నను బ్రసవింప గే మొనసి యున్నఁ
దెవులుగొని యున్న మృగములఁ గే దివిరి యేయ
రెఱచి యాహారముగ మనుగేనెఱుకు లయిన. 57

చ. ఇనసమతేజు లై ధరణి గే నెన్నఁడు ధర్మపథంబు దప్పఁ ద్రొ
క్కని భరతాదిరాజులజగేగన్నతవంశమునందుఁ బుట్టి య

త్యనఘచరిత్ర యిట్లు దగు నీ నయ్య యధర్మ్మపు సేయ నీయెఱుం
గనినృపధర్మ్మముల్ గలవె నీ కౌరవపుంగవ గౌరవస్థితిన్. 58

వ. అని తన్ను నిందించి పలికిన నామృగంబుపలుకుల కలిగి పాండురా జిట్లనియె. 59

తే. పగఱఁ గనిసైఁతు రేనియు నీమృగకులంబుఁ, గని సహింపరురాజులు నీ మొనసి వానిఁ
గ్రంచఱంగ జంపుదురు నీమ్మించి చంపఁ, జనదు మాయాబలంబునఁ నీ జనదుసంప.

వ. తొల్లి యగస్త్యమహాముసీంద్రుండు మృగమాంసంబున నిత్యశ్రాద్ధంబు సేయు
చుండి రాజులకు మృగవధ దోషంబు లే కుండ నిర్మించె దీని నీకు నిందింపందగు
నే యనుచున్న నామృగంబు బొణఘూతతప్తవేదన సహింప నోపక సర్వప్రాణులకు
సాధారణం బయి యిష్టం బగుసుఖావసరంబున నున్నమమ్ము ననపరాధులవధించితి
గావున నీవునుం బ్రియాసంగమం బయినయప్పుడ పంచత్వం బొందెడు మని
నీప్రియయు నిన్ను ననుగమించు నని పాండురాజునకు శాపం బిచ్చి గతప్రాణము
లై పడియున్నమృగంబులం జూచి శోకించి పాండురాజు పరమనిర్వేదనపరుం డయి.

క. ఎట్టివిశిష్టకులంబున, బుట్టియు సదసద్వివేకకములు గల్గియు మూఢ
గట్టినకర్మ్మఫలంబులు, నెట్టన భోగింప కుండ నే నేర్తురె మనుజుల్. 62

వ. కామవ్యామోహితుం డయి కొండొకనాఁడు మదీయజనకుండు పరలోకగతుం
డైన దత్తేత్రంబున ధర్మ్మమయుం డయినకృష్ణద్వైపాయనమునివలన నుద్భవిల్లి
ధర్మ్మప్రవృత్తుండ నై యున్నా కిట్టిదుర్వ్యసనంబు కర్మ్మవశంబున సంభవించె
నింక మునివృత్తియ యుచితంబు గావున సర్వసంగమంబులు విడిచి సర్వభూతం
బులయంసు సమచిత్తుండ నై హింస దలంపక నిత్యంబును నొక్కొక్కవనస్పతి
యంసు నొక్కొక్కవన్యఫలభిక్షు గొని యసంభవం బయిననాఁ డుపవాసంబు
సేసి వృక్షమూలంబున నుండి పాంసుపరిచ్ఛన్నదేహుండ నయి. 63

సీ. ఇంద్రియార్థంబులం నీ దింద్రియవ్యాపార, ముడిగించి క్రియ లెల్ల నీ విడిచి పుణ్య
పాపబంధంబుల నీ నోపి బంధింపంగఁ, బడక మనోవృత్తి నీ నొడిచి నాకు
నిది ప్రియం బప్రియం బీబిది నింద యిది మహా, స్తుతి యిది యనక సంతతనితాంత
సంతోషయుతుఁడ నై నీ వంతయు భయమును, శీతాతపంబులు నీ వాతగతియు

ఆ. నెఱుఁగ కివ్విధమున నీ మఱచి శరీరంబు, మరణజీవితముల నీ కుఱవిషాద
తోషవృత్తు లుడిగి నీ భీషణాటవి నుండి, చేసెదను దపంబు నీ భాసురముగ. 64

వ. అని నిశ్చయించి గొంతిని మాద్రినిం జూచి మీర లిందుండి నవయక హస్తిపురం
బునకుం జని నాతపోవృత్తి నునికి రాజునకు సత్యవతీదేవికి భీష్మునకు విదురునకుం
గౌసల్యలకు వృద్ధపుకోహితబ్రాహ్మణులకుం జెప్పి యందుండుం డనిన వారలు బా
ష్పపూరితనయన లయి యిట్టియుగ్రతపంబు విడిచి మమ్ము విడువనియట్టియాశ్ర
మంబున నుండి తపంబు సేయునది యేము నిన్నువిడిచి పోవ నోపము మమ్ము విడి

చితేని యిప్పుడ ప్రాణంబుల విడుతు మనిన వారలనిశ్చయం బెఱింగి యట్లేని నా
యొద్దన యుండుం డేను వానప్రస్థాశ్రమంబున వల్కలంబులు గట్టి కేపును మ
ధ్యాహ్నంబునప్పుడును స్నానంబు సేసి వేల్చుచుం గందమూలఫలాశనుండ నై పితృ
దేవతల వాక్కులీలవన్యఫలంబులం దనుపుచుఁ గ్రమంబున దేహమోక్షణంబు
సేయుదు నని. 65

పృథ్వి. అమూల్యమణిభూషణాంబులు గజాశ్వబృందంబులున్
సమృద్ధధనధాన్యరాసులుఁ బ్రశస్తగోవర్గముం
గ్రమంబునను భూసురేంద్రుల కగణ్యపుణ్యార్థి యై
యమర్త్యనిభుఁ డిచ్చెఁ బాండువిభుఁ డుదత్యుదారస్థితిన్. 66

వ. మఱియుం గలవస్తువు లెల్లను ధృతరాష్ట్రున కిచ్చి పుచ్చి మమత్వాహంకారవిము
క్తుం డై ధర్మపత్ను లయ్వురువురుఁ దనయట్ల తపస్విను లై తోడ రా నుత్తరా
భిముఖుం డై యరిగి నాగశైలంబును జైత్రరథంబును హిమవంతంబునుం గడచి
సురసిద్ధసేవితం బయినగంధమాదనంబునం గొండొకకాలంబుండి యింద్రద్యుమ్నం
బనుకొలనును హంసకూటంబును నతిక్రమించి.

పాండురాజు శతశృంగంబునందుఁ దపోవృత్తి నుండుట.

మ. యతిసంఘంబులసంగతిన్ దురితకర్మాపేతుఁ డై యేఁగి సం
తతసిద్ధామరయక్షసేవితసముద్యచ్ఛృంగ మై యున్నయా
శతశృంగం బనుపర్వతంబున శుభాకారుండు నిత్యవ్రతో
ద్యతుఁ డై ఘోరతపంబు సేసె మునిబృందేందం బద్భుతం బందఁగన్. 68

వ. ఇట్లు శతశృంగంబున నుత్తరభాగంబునందుఁ దపంబుసేయుచు బ్రహ్మఋషిసమా
నుం డై దివ్యవిమానంబు లెక్కి వచ్చుచుఁ బోవుచున్న దేవగణంబులచేత సంకీర్ణం
బై నస్వర్గమార్గంబున నూర్ధ్వలోకంబున కరిగెడుమునిసహస్రంబుం జూచి మీర
లెందులకుఁ బోయెద రని యడిగిన నప్పాండురాజునకు వార లిట్లనిరి. 69

క. అమవస గావున నేఁ డ, క్కమలజుఁ గొలువఁగ మహర్షిగణములు పిత్రసం
ఘములును బోదురు బ్రహ్మం, డమునం గలవార లం దొకేడంగూడంగాన్. 70

వ. అది కారణంబుగా నేమును బ్రహ్మలోకంబునకుం బోయెద మనిన నమ్మునుల
పిఱుంద భార్యాద్వయసహితుం డై సమవిషమప్రదేశంబులం జను చున్నయప్పాం
డురాజుం జూచి ఋషు లిట్లనిరి. 71

క. మీర లతిలలితమృదులా, కారులు గిరివిషమగహనగహ్వరముల రా
నేరరు గావున నిటుఁ జను, దేరక నిలువుండ యివియ దేవపథంబుల్. 72

క. అనిన విని నరుల కక్కడఁ, జనఁ బోలమి యెఱిఁగి పాండుజనపాలకుఁ డి
ట్లనియెను స్వర్గద్వారం, బనపత్యులు గాన నోప రిరటి మునులయ్యున్. 73

వ. అపుత్రస్య గతిర్నాస్తి యనువేదవచనంబుం గలదు గావున నే నపుత్రకుండ నేమి సేయుదు ననిన మునులు గరుణించి యోగదృష్టి ననాగతం బెఱింగి నీ వపుత్రకుండవు గావు ద్వైవాధిష్ఠితం బైనసంతానంబు నీకు ధర్మానిలశక్రాశ్విను లవరంబున నగు నట్లయోకంబులుం బడయుదువు గావున సంతానార్థంబు యత్నంబు సేయు మనిన విని పాండురా జాత్మగతంబునఁ బురుషుండు వుట్టు చుండి దేవఋషి పితృమనుష్యులఋణంబులు నాలిగింటితోడం బుట్టి యథాకాలవిధుల వానివలన విముక్తుండు గావలయు నట్లు గానివానికిఁ బుణ్యాలోకంబులు లేవు యజ్ఞంబులంజేసి దేవతలఋణంబును దపస్స్వాధ్యాయబ్రహ్మచర్యవ్రతంబులం జేసి ఋషులఋణంబును శ్రాద్ధపుత్రలాభంబులంజేసి పితరులఋణంబును నాన్యశంస్యంబునంజేసి మనుష్యులఋణంబునుం బాప వలయు నందుఁ బితరుల ఋణంబు దక్కఁ దక్కినమూఁడుఋణంబులవలన విముక్తుండ నయితి. 74

తే. దేహనాశంబుతోడన కీర్తి నెల్ల, వారిఋణములు మఱి పితృకీనరులఋణము
నాశ మయినను దీఱదు కీ నాకు నదియుఁ,దక్కియున్నది యే నెట్లు కీ దానిఁబాతు.

వ. అని దుఃఖించి మృగశాపంబు దలంచి తనవలన సంతానం బయ్యెడువిధంబు లేమి యెఱింగినవాఁడై యొక్కనాఁ డేకాంతంబ గొంతి కిట్లనియె. 76

ఉ. దానములం దపంబుల సకీదక్షిణయజ్ఞములక విహీనసం
తానుల కూర్ధ్వలోకసుపకీథంబు లవశ్యము గావు లబ్ధసం
తానుల యెందుఁ బూజ్యు లిది కీ తథ్యము గావున నొండు దక్కి సం
తానము నాకు నయ్యెడువికీధం బొనరింపుము ధర్మసంస్థితిన్. 77

క. అనపత్యుఁడ నై జీవిం, చిన మృతిఁ బొందినను నిర్వికీశేషంబ యిహం
బును బరమును నఫలము గా, వున సంతతి వడయు ధర్మకీవున ధర్మసతీ. 78

వ. ఔరస క్షేత్రజ దత్తక కృత్రిమ గూఢోత్ప న్నాపవిద్ధు లనునార్వ్వురు పుత్త్రులు బంధువులు దాయాదులు నగుదురు కానీన సహోఢ క్రీత పౌనర్భవ స్వయందత్త పారశవు లనునార్వ్వురు పుత్త్రులు బంధువు లగుదురు గాని దాయాదులుగా రట్టిపుత్త్రులలో నౌరసున కించుకయ తక్కువ గాని తక్కటిపుత్త్రులకంటె క్షేత్రజుం డుత్కృష్టుం డందును దేవరన్యాయజాతుం డుత్తముం డంద్రు గావున నస్మన్ని యోగంబునంజేసి ధర్మమార్గంబున క్షేత్రజులం బడసిన నేనును బుత్రవంతుల పుణ్యాలోకంబులు వడయ నేర్తు నిచ్చలుం గేకయరా జైనశారదండా యని పుత్రోత్పాదనంబునం దశక్తుం డయి తనధర్మపత్ని నీచెలియలి శ్రుతసేనం బుత్రార్థంబు నియోగించిన నది బ్రాహ్మణవచనంబునం బుణ్యస్నాతయై పుంసవనహోమంబు సేయించి ఋత్విజులవలన దుర్దమాదు లయినకొడుకులముప్పున్నూరం బడసెఁ బుత్రలాభంబున ననంతపుణ్యఫలం బగుట నది ధర్మ్యం బయినయాచారం బనిన విని కుంతి యిట్లనియె. 79

క. భరతకుల శ్రేష్ఠుఁడ వయి, పరఁగిన నీ కేము ధర్మపత్నుల మయి యిం
కొరుల మనుష్యుల నంతటి, కరణంబులఁ దలఁపఁ బొందఁ గా నోపుదుమే. 80

వ. భవత్ప్రసాదంబున మాయంబుఁ బుత్రోత్పత్తి యగు నెట్లనిన దీని కనుగుణం బయి నది యొక్కపుణ్యకథఁ దొల్లి పౌరాణికులవలన నావినినదానిం జెప్పెదఁ జిత్తగిం చి వినుమని పాండురాజునకుఁ గుంతి యిట్లని చెప్పె. 81

వ్యుషితాశ్వుం డనురాజువృత్తాంతము.

చ. అతులబలప్రతాపమహిమాధికుఁ డై వ్యుషితాశ్వుఁ డన్మహీ
పతి నయధర్మతత్పరుఁడు గా పౌరవవంశజుఁ డశ్వమేధముల్
శత మొనరించు చుండి భుజగేశ కి జయించె మహేశులం బ్రవ
ర్ధితయశుఁ డై ప్రతీచ్యుల నుదీచ్యులఁ బ్రాచ్యుల దాక్షిణాత్యులన్. 82

క. ఆతనియజ్ఞంబునఁ బురు, హూతపురస్సరమరుద్గణోత్తము లధిక
ప్రీతిఁ జనుదెంచి హవ్యము, లాతతహస్తములఁ గొందు రగ్నిముఖమునన్. 83

వ. అట్టివ్యుషితాశ్వుండు కాపీవతి యైనభద్ర యనుతనభార్యయందు సనవరతకామా
సక్తిం జేసి యష్టకురుజాక్రాంతుం డయి యస్తమించిన నది పుత్రాలాభదుఃఖిత
యయి పతి వియోగంబు సహింప నోపక. 84

తే. పతియు లేక జీవించు నట్యతివ కయిన, జీవనముకంటె దానికిఁ జావ లగ్గ
గాన నీతోన చనుదెంతుఁ గాని నిన్నుఁ, బాసి యిందుండఁగానోప వాసవాభ. 85

వ. కాదేని నాకుఁ బుణ్యమూర్తు లైనపుత్త్రులం బ్రసాదింపు మని దర్భాస్తరణశా
యిని యై యాశవంబుఁ గౌఁగిలించుకొని విలాపించు చున్న దానికి వానిశరీరము
ననుండి యొక్కదివ్యవాణి యిట్లనియె. 86

క. విదితముగ నీకు వర మి, చ్చెద నోడకు లెమ్ము గుణవశీకృతభువనుల్
సదమలచరిత్రు లాత్మజు, లుదయింతురు వగవ కుండు మిది తేఁద ముఖీ. 87

వ. ఋతుమతి వయినయష్టమదివసంబున నేనిం జతుర్దశదివసంబున నేని శుచిశయనంబు
న నుండి నన్నుఁ దలంపు మనిన నదియుం దద్వచనానురూపంబు సేసి మువ్వురు
సాల్వులును నల్వురు మద్ర లనంగా నేడ్వురు గొడుకులం బడసె నది గావున నీవు
మాయందు నై వానుగ్రహంబున నపత్యంబు వడయు మనిసం గుంతిం జూచి
పాండురాజు ధర్మ్యం బయినయొక్కపురాణకథఁ జెప్పెదఁ దొల్లి స్త్రీలు పురుషు
లచేత ననావృత లయి స్వతంత్రవృత్తి నఖిలప్రాణిసాధారణం బై నధర్మంబునం
దమితమనర్ణంబులయందు ఋతుకాలంబు దప్పక నియతానియతపురుష లయి
ప్రవర్తిల్లు చున్న నుద్దాలకుం డనునొక్కమహాముని భార్య నతిసాధ్వి నధికతపో
ధి యైన శ్వేతకేతుతల్లి ఋతుమతి యైనదాని నొక్కవృద్ధవిప్రుం డతిథియై వచ్చి పు
త్రార్థంబు గామించిన శ్వేతకేతుం డలిగి యిది ధర్మవిరుద్ధం బని దానిసహింపక.

సీ. ఇది యాదిగా సతు ల్ తెన్నండుఁ బరపురు, షార్థినుల్ గాఁ జన ్ దన్యపురుష
సంగమంబునఁ జేసి ్ సకలపాతకములు, నగుఁ బరిగ్రహభూత ్ లయినసతుల
కిట్టిది మర్యాద ్ యిస్తనుష్యుల కెల్లఁ, జేసితి లోక ప్ర ్ సిద్ధి గాఁగ
నని ధర్మ్య మైనమ ్ ర్యాద మానవులకుఁ, దద్దయు హితముగా ్ ధర్మమూ ర్తి
ఆ. యబ్జభవసమానుఁ ్ డగు శ్వేతకేతుండు, నిలిపె నదియు ధారు ్ ణీజనంబు
నందు లోకపూజ్య ్ మై ప్రవ ర్తిల్లుచు, నుండె శిష్టసంప్ర ్ యు క్తి నొప్పి. 89

వ. మఱియుఁ దిర్యగ్యోనులయందును నుత్తరకురుదేశంబులయందును మొదలింటిధ
ర్మ్మంబ యిప్పుడుం బ్ర వ ర్తిల్లు చుండు నట్లు మనుష్యులయందు శ్వేతకేతుండు సేసి
నమర్యాదకారణంబున నాఁటంగోలె. 90

క. పురుషులచే ధర్మ్మస్థితిఁ, బరిగ్రహింపంగఁ బడిన ్ భార్యలకు నిరం
తరము నిజపురుషభ ్ క్తియుఁ, బరపురుషవిసర్జనంబుఁ ్ బరిచిత మయ్యెన్. 91

తే. భ ర్తచేత నియోగింపఁ ్ బడక సతికి, నెద్దియును జేయఁ గాఁ దగ ్ దెద్ది యైన
భ ర్తచేత నియోగింపఁ ్బడినదానిఁ, జేయ కునికి దోషం బని ్ చెప్పె మనువు. 92

వ. పతి నియోగించినదానిం జేయనినాఁడు భార్యకుం బాతకం బని యెఱింగి కాదె
తొల్లి సౌదాసుం డై నకల్మాషపాదుం డనురాజర్షి చేత నియు క్త యై వానిభార్య మ
దయంతి యనునది వసిష్ఠువలన నశ్మకుం డనుపుత్త్రుం బడసె నస్మజ్జన్మం
బెట్టిద మహాముని యయినకృష్ణద్వైపాయనునలనఁ గురుకులవృద్ధిపొందెఁ నే ము
ద్భవిల్లితిమి గావున నీ విన్నిగారణంబులు విచారించి నానియోగంబు సేయుము.

చ. అలయక ధర్మ్మశాస్త్రములయందుఁ బురాణములందుఁ జెప్ప ను
త్పలదళనేత్ర వింటిమ యపత్యముమే లని కావున యశో
నిలయులఁ బుత్త్రులం బడయు ్ నీ కొనరించెద సంగతాంగుళీ
దళవిలసన్మ దీయకర ్ తామరసద్వయమోజితాంజలిన్. 94

వ. అని పుత్త్రముఖావలోకనలోలత్వంబున దీనవదనుం డై దేవిం బ్రార్థించినఁ గుం
తియుఁ బుత్రోత్పాదనోన్ముఖ యై కుంతిభోజునింటఁ దన కొండొకనాఁడు దుర్వా
సుం డిచ్చినమంత్రంబు పతి కెఱింగించి యమ్మంత్రంబున కిది యవసరం బయ్యె
నే వేల్పు నారాధింతు నాన తిమ్మనిన సంతసిల్లి కుంతీదేవికిం బాండురా జిట్లనియె.

క. లలితాంగి యెల్లలోకం, బులు ధర్మ్మవునంద నిలిచెఁ ్ బొలుపుగ ధర్మ్మం
దలఁపుము మఱి యాతఁడె వే, ల్పులలోపలఁ బెద్ద ధర్మ్మ ్ మున సత్యమునన్. 96

వ. అని నియోగించినఁ గుంతియుం బతికిఁ బ్రదక్షిణంబుఁ జేసి సమాహితచి త్త యై
మహాముని యిచ్చినమంత్రంబు విధివంతంబుఁ జేసి ధర్మ్మని నారాధించిన నాధర్మ్మం

డును యోగమూర్తిధరుండై వచ్చి వరం బిచ్చినం గుంతియుఁ దత్ప్రసాదంబున గర్భంబు దాల్చి సంవత్సరంబు పరిపూర్ణంబైన. 97

కుంతీదేవియందు ధర్మరాజుజననము.

ఉ. శాత్రవజైత్రతేజమున సర్వదిశల్ వెలుఁగంగ నైంద్రన
క్షత్రయుతుండు గా శశిప్రకాశజయోన్నత మైనయట్టిమి
త్రముఖగ్రహప్రతతి మేలుగ నాభిజితోదయంబునం
బుత్త్రుఁడు ధర్మనంశమునఁ బుట్టె నతిస్థిరధర్మమూర్తియై. 98

క. ధరణీసురు లాదిగ ను, ర్వరలోఁ గలసర్వభూతవర్గం బెల్లం
బరమోత్సవ మొందెను గుణ, శరణ్యుఁ డగుధర్మజన్మజన్మదినమునన్. 99

క. శతశృంగనిలయు లగుసం, శితవ్రతులు విప్రవరులు సేసిరి ధర్మ
స్థితి జాతకర్మమత్స్య, న్నతిఁ బొండుప్రథమపుత్త్రునకు హర్షముతోన్. 100

క. కురుకులవిభుఁ డగు ధర్మ, స్థిరమతి యగు నీతఁ డనుచు ధృతిఁజేసి యుధి
ష్ఠిరుఁ డనునామముఁ దా ను, చ్చరించె నాకాశవాణి జనవినుతముగాన్. 101

వ. ఇట్లు పుత్త్రోదయంబునఁ బరమహర్ష సంపూర్ణహృదయుండై పాండురాజు కుంతీ మాద్రీసహితుండై శతశృంగంబున నున్నయవసరంబున నట ముందర ధృతరాష్ట్ర వలన గాంధారి గృష్ణద్వైపాయనువరంబున గర్భంబుదాల్చి యొక్కసంవత్సరంబు నిండినఁ బ్రసూతి గాకున్నం బదరుచుఁ బుత్త్రులాభలాలస యయి యున్నయది యప్పు డయ్యుధిష్ఠిరజన్మంబు విని మన్యుతాపంబున నుదరతాడనంబుఁ జేసికొనిన గర్భపాతం బగుడు. 102

క. దాని నెఱిఁగి పరాశర, సూనుఁడు సనుదెంచి సుబలసుతఁ జూచి మనో
హీన వయి గర్భపాతము, గా నిట్టులు సేయు టిదియుఁ గర్తవ్యంబే. 103

క. ఇమ్మాసపేసి నేకశ, తమ్ములదయింతురు సుతులు ముదమ్మున నిది త
థ్యమ్మిక నైన నతియ, త్నమ్మున రక్షింపు దీని నావచనమునన్. 104

వ. అని గాంధారిం బదరి తొల్లి వేదంబులు విభాగించినమహానుభావుం డమ్మాంసపేసి నేకోత్తరశతఖండంబులుగా విభాగించి వీని వేఱువేఱ ఘృతకుండంబులం బెట్టి శీత లజలంబులం దడుపుచు నుండునది యిందు నూర్వురు గొడుకులు నొక్కకూఁతురుం బుట్టుదురని చెప్పి చనినఁ దద్వచనప్రకారంబు సేయించి గాంధారీధృతరాష్ట్రులు సంతసిల్లి యున్న నిట శతశృంగంబున. 105

చ. నికుపమకీర్తి పాండుధరణీపతి వెండియుఁ గుంతిఁ జూచి యం
బురుహదళాక్షి యింక నొకపుత్త్రు నుదారచరిత్రు నుత్తమ
స్థిరజవసత్త్వ నయ్యనిలదేవుదయం గలిగింపు వెంపుతోఁ
గురుకులరక్షకుం డతఁ డగుగుఁ బలవద్భుజవిక్రమోన్నతిన్. 106

వ. అని పనిచిన నెప్పటియట్ల కుంతీదేవి వాయుదేపు నారాధించి తత్ప్రసాదంబున
గర్భంబు దాల్చి సంవత్సరంబు సంపూర్ణం బగుడు. 107

చ. సుతుఁడు నభస్వదంశమున నసుస్థిరుఁ డై యుదయించినఁ మహా
యతికృతజాతకర్ముఁ డగునానాతని కాతతవీర్యవిక్రమో
న్నతునకు భీమసేనుఁ డనునానామముఁ దా నొనరించె దివ్యవా
క్కతి శతశృంగవాసి లనివసన్ముని సంఘము సంతసిల్లఁగన్. 108

దుర్యోధనాదులజననము.

క. అనిలజుపుట్టినదివసము, నన యట దుర్యోధనుండు నరనుత ధృతరా
ష్ట్రునకుఁ గాంధారికి న, గ్రనందనుఁడు ఘనుఁడు పుట్టెఁ గలియంశమునన్. 109

శా. ఆదుర్యోధనుఁ డుద్భవిల్లుడును గ్రవ్యాదరవంబుఁ శివా
నాదంబుఁ మదఘూకఘూంకృతియు నానానారాసభధ్వానముఁ
భూదిక్కంపము గాఁ జెలంగె విగతాంభోభృన్నభోవీథియం
దాదిత్యద్యుతి మాయఁగాఁ గురిసె నుగ్రాసృజ్మహావర్షముల్. 110

వ. మఱియు దుర్యోధనుజన్మానంతరంబున ధృతరాష్ట్రునకు వైశ్యాపుత్త్రుం డయిన
యుయుత్సుండు పుట్టె నంత గాంధారికి నొక్కొక్కదివసంబున నొక్కొక్కరుండు
గాఁ గ్రమంబున దుశ్శాసన దుస్సహ దుశ్శల జలసంధ సమ సహ విం దానువింద
దుర్ధర సుబాహు దుష్ప్రధర్షణ దుర్మర్షణ దుర్ముఖ దుష్కర్ణ కర్ణ వివింశతి వికర్ణ
శల సత్త్వ సులోచన చిత్రోపచిత్ర చిత్రాక్ష చారుచిత్ర శరాసన దుర్మద
దుర్విగాహ వివిత్సు వికటానన ఊర్ణనాభ సునాభ నందోపనందక చిత్రబాణ
చిత్రవర్మ సువర్మ దుర్విమోచ నాయోబాహు మహాబాహు చిత్రాంగ చిత్ర
కుండల భీమవేగ భీమబల బలాకి బలవర్ధ నోగ్రాయుధ సుషేణ కుండధార
మహోదర చిత్రాయుధ నిషంగి పాశి బృందారక దృఢవర్మ దృఢక్షత్ర సోమకీ
ర్త్యనూదర దృఢసంధ జరాసంధ సద సువా గ్రశ్రవ ఉగ్రసేన సేనానీ
దుష్పరాజ యాపరాజిత కుండశాయి విశాలాక్ష దురాధర దృఢహస్త సుహస్త
వాతవేగ సువర్చ ఆదిత్యకేతు బహ్వాశి నాగదత్తాగ్రయాయి కవచి క్రథన కుండ
ధనుర్ధరోగ్ర భీమరథ వీరబాహ్వాలోలు పాభయ కౌద్రకర్మ దృఢరథాశ్రయా
నాధృష్య కుండభేది విరావి ప్రమథ ప్రమాథి దీర్ఘరోమ దీర్ఘబాహు వ్యూఢోరు
కనకధ్వజ కుండాశి విరజసు లనంగా నూర్వురు గొడుకులు పుట్టిన. 111

తే. ఆతనూజుల కందఱి నేకనుజ యై ల, తాంగి దుశ్శల యనుకూఁతు నేరమరఁ బుట్టె
నందు దౌహిత్రవంతులనైనపుణ్య, గతియుఁ గాంతు నే నని పొంగెనగారవుండు.

వ. ఇ ట్లేకోత్తరశతపుత్త్రులం బడసి కృతార్థుం డై యున్న ధృతరాష్ట్రునకుఁ భీష్మవిదు
రాదిబంధుజనంబులుఁ బురోహిత ప్రముఖబ్రాహ్మణవరులును వచ్చి యొక్కనాఁ
డేకాంతంబ యిట్లనిరి. 113

క. మనదుర్యోధనుజన్మం, బునఁ బెక్కులు దుర్నిమిత్తములు వుట్టె జగ
జ్జనసంక్షయజననుం డగు, ననిపలికెద రెట్టుక గలమహోత్పాతంబుల్ వానిన్. 114

క. కులమునకు నఖిలలోకం, బులకు నపాయంబు సేయుపురుషాధము ని
మ్ముల దూషించి జగంబును, గులమును రక్షించుటరుదె కువలయనాథా. 115

వ. కావున నిప్పుడు దుర్యోధను దూషింతము నీకు వెండియు బుత్రశతంబు సంపూ
ర్ణం బయి పెరుఁగుచున్న యది యనిన ధృతరాష్ట్రుండు పుత్రమోహంబున నప్ప
లుకులు విన నోప కుండె నంత నట శతశృంగంబునఁ గుంతీదేవి భీమసేను సుపుత్రుం
బడసి దశమదివసంబున వేల్పులకు మ్రొక్కఁ గొడుకు నెత్తికొని దేవగృహం
బునకుఁ బోవునెడ నతివిషమగహనగిరిగహ్వరంబుననుండి యొక్కపులి వెలువడి
యామిషార్థి యయి పయికి లంఘించిన. 116

క. వీరుఁడు పాండుమహీపతి, దారుణబాణత్రయమునఁ దదాత్వఘ్నంబున్
ధారుణిఁ ద్రెళ్లఁగ నడుమన, భూరిభుజుం డేసి కాచెఁ బుత్రుం దేవిన్. 117

క. ఊరుశార్దూలభయంబునఁ, బరవశ యై కుంతి యున్నఁ బాలకుఁడు శిలో
త్కరముపయిఁ బడియెఁ దద్భా, సురతనుహతిఁ జేసి రాలుఁ జూర్ణం బయ్యెన్.

వ. దానిం జూచి పాండురాజు సంభ్రమంబునఁ బఱతెంచి విస్మితుం డై కొడుకు నెత్తి
కొని కుంతీదేవిం దోడ్కొని వేల్పులకు మ్రొక్కించి మగిడి నిజాశ్రమంబునకు
వచ్చి సుఖం బుండి గాంధారీధృతరాష్ట్రులకుఁ బుత్రశతంబు వర్ధిల్లుట విని ఋషుల
వలన దివ్యమంత్రోపదేశంబుఁ గొని. 119

ఇంద్రప్రసాదంబునఁ గుంతి కర్జునుఁ డుదయించుట.

క. కొడుకుం ద్రిలోకవిజయుం, బడయుదు నని ఘోర మగుతపం బొనరింపం
దొడఁగె సురరాజు నెడలో, నిడికొని యేకాగ్రబుద్ధి నేకాంతమునన్. 120

వ. ఇట్లతినిష్ఠ నేకపాదస్థితుం డయి తపంబు సేయుచుఁ గుంతి నొక్కసంవత్సరంబు
వ్రతంబు సేయం బంచి యున్న నప్పాండురాజున కింద్రుండు ప్రత్యక్షుం బై. 121

క. పుత్రుఁడు నీ కుదయించు న, మిత్రక్షయకరుఁడు బంధుమిత్రాంబుజస
న్మిత్రుం డని వర మిచ్చిన, ధాత్రీపతి వెంగి పృథకుఁ దా నిట్లనియెన్. 122

క. ధనమున విక్యను సంతతిఁ, దనిసినవా రెందుఁ గలరె ధవళేక్షణ కా
వున నా కింకను బలువురఁ, దనయులఁ బడయంగ వలయు ధర్మవు పేర్మిన్. 123

చ. అమరగణాబులోనఁ బరమార్థమ యింద్రుఁడు పెద్ద సర్వలో
కములకు వల్లభుం డతఁడ కావున నయ్యమరాధిపప్రసా
దమున సుతుఁ సురేంద్రసమధర్మసమన్వితు నస్మదీయవం
శము వెలిఁగింపఁగాఁ బడయు సర్వజగత్పరిరక్షణక్షమున్. 124

వ. అని నియోగించినఁ గుంతియుఁ దొల్లిటియట్ల దుర్వాసునిచ్చినమంత్రంబున
నింద్రు నారాధించినఁ దత్ప్రసాదంబునఁ గుంతికి. 125

క. స్థిరపౌరుషుండు లోకో, త్తరుఁ డు త్తరఫల్గునీ ప్రథమపాదమునఁ
సురరాజునంశమున భా, సురతేజుఁడు వంశకరుఁడు సుతుఁ డుదయించెన్. 126

వ. అయ్యవసరంబున. 127

సీ. విను కార్తవీర్యుకంకొను వీరుఁ డగుట న,ర్జుననామ మీతండ కొయెనరఁ దాల్చి
నీతండ యనిఁ బురుకుహూతాదిసురుల నో, డించి ఖాండవము దహించు బలిమి
నీతండ నిఖలావనీతలేశుల నోర్చి, రాజసూయము ధర్మకరాజు ననుచు
నీతండ వేల్పులచేత దివ్యాస్త్రముల్, వడసి విరోధుల కొడుచుఁ గడిమి

ఆ. ననుచు నవపయోదనినదగంభీర మై, నెగసె దివ్యవాణి గగనవీథిఁ
గురిసెఁ బుష్పవృష్టి సురదుందుభిధ్వనుల్, సెలఁగె సకలభువనవలయ మద్రువ. 128

వ. మఱియు మరీచ్యాదిప్రజాపతులును ధాత్రాదిద్వాదశాదిత్యులును మృగవ్యా
ధాదిరుద్రులును వరుణాదివసువులును భరద్వాజాదిమహర్షులును భీమసేనాదిగం
ధర్వులును శేషాదిమహానాగముఖ్యులును వైనతేయాదిఖచరులును మేనకాద్య
ప్సరసలును నాశ్వినులును విశ్వేదేవతలును జనుదెంచిన. 129

క. శతశృంగనగేంద్రము శత, ధృతిసర్గదినంబువ్రాలెఁ ద్రిభువనభూత
ప్రతతిఁ బరిపూర్ణశోభా, ధృతి నింద్రతనూజుజన్మదినమున నొప్పెన్. 130

మాలిని. సరససురవధూలాస్యంబులుఁ హృద్యవిద్యా
ధరపటుపటహాతోద్యంబులుం గిన్నరీ కిం
పురుషలలితగీతంబుల్ మహారమ్య మయ్యెఁ
వరమునిదివిజాశీర్వాదనాదంబుతోడన్. 131

వ. పాండురాజు పరమోత్సవంబునం గుంతివలనఁ బురుషత్రయసమానం బయిన
పుత్రత్రయంబు వడసి త్రిభువనరాజ్యంబు వడసినంతియ సంతసిల్లి కుమారులతో
డివినోదంబులం దగిలి యున్నంత మాద్రి దనయందుఁ బుత్రజన్మంబు వడయు
నుపాయంబు లేమికి దుఃఖించి యాత్మగతంబున. 132

ఉ. కోరినకోర్కికిం దగఁగఁ గుంతి సుతత్రితయంబుఁ గాంచె గాం
ధారియు నక్కడన్ సుతశతంబు ముదం బొనరంగఁ గాంచె నే
బోరచియాఁడుఁబుట్టువునఁ బుట్టి నిరర్థకజీవ నైతి సం
సారసుఖావహం బయినసత్సుతజన్మముఁ గానఁ బోలమిన్. 133

మాద్రికి సకులసహదేవులు పుట్టుట.

వ. అని వగచుచు నొక్కనాఁ డేకాంతంబ పతియొద్ద గద్గదవచన యై తనమనోవాం
ఛితంబుఁ జెప్పి కుంతీదేవియనుగ్రహంబుం బడయ నగునేనిఁ గొడుకులం బడయు
దు నట్లయిన నాకును నీకును లోకంబులకును హితం బగుఁ గావున నాకుఁ బుత్రో
త్పాదనంబుదయసేయంగుంతీదేవికినాసతియిమ్మనిన మాద్రికిఁ బాండురాజిట్లనియె.

క. నావచనమున సపత్నముఁ, గావించును గుంతి నీకుఁ గడు నెయ్యముతో

నీవగచినయీయర్థము, చూవె మనంబునఁ దలంతుఁ గొలువక యేనున్. 135

వ. అని పలికి యప్పుడ కుంతీదేవిం బిలిచి మద్రరాజపుత్రి దయినమనోవాంఛితంబుఁ జెప్పి సకలలోకకల్యాణకారు లాశ్వినులు గావున వారి నారాధించి యపత్యంబు పడయు మనినఁ గొంతియుంబతివచనానురూపంబు సేసి మాద్రికినపత్యంబువడసిన.

తే. కవలవారు సూర్యేందుప్రకాశతేజు, లాశ్వినులయంశములఁ బుట్టిరమరగుణులు వారలకుఁ బ్రీతి నాకాశవాణిసేసె, నకులసహదేవు లనియెడునామయుగము.

క. ఊర్జితులు యుధిష్ఠిరభీ, మార్జుననకులసహదేవులన నిట్లు వివే కార్జితయశు లుదయించిరి, నిర్జరులవరప్రసాదనిర్జితశక్తిన్. 138

ప. అంత. 139

సీ. మృగశాపభయమున జగతీశుఁ డస్వాండు, పతి శతశృంగపర్వతమునందుఁ బత్నీసమేతుఁ డై యత్నంబుతోఁ ఘోర, తప మొనరించుచు విపులశక్తి నమరవరప్రసాదమున ధర్మస్థితిఁ, గొడుకుల నేవురఁ బడసె ననియు విని వసుదేవుండు మనమున హర్షించి, యనుజన్మ మఱఁదిని ఘనుఁడు సూడఁ

తే. దనపురోహితుఁ గశ్యపుం డనుమహాత్మఁ, జీరఁ బుత్తెంచె నవ్విప్రుచేత భాగి నేయులకుఁ గుమారులకు నమేయరత్న, భూషణావళు లిచ్చి విశేషలీల. 140

వ. అక్కశ్యపుండును జనుదెంచి పృథామాద్రీసహితుం డయి యున్నయప్పాండు రాజుఁ గని వసుదేవుసందేశంబుఁ జెప్పి కుమారులకుం గ్రమంబునఁ జౌలోపనయనంబు లొనరించి వేదాధ్యయనంబు సేయించు చున్నంత వసంతసమయం బు నఖిలజీవలోకానందజననం బై యేర్పడు దెంచిన. 141

వసంతవర్ణనము.

లయగ్రాహి.

కమ్మనిలతాంతములకొమ్మసి వచ్చువధూపమ్ములసుగీతనినాదమ్ము లెసఁగం జూతమ్ములలసత్కిసలయమ్ముల సుగంధిముకుళమ్ములనునాసుచుమోదమ్మొనరవాచాలమ్ము లగుకోకిలకులమ్ములరవమ్ము మధుకరమ్ము గుచు విన్పె ననిశమ్ము సువనోభారమ్ముల నశోకనికరమ్ములునుజంపకచయమ్ములునుగింశుకవనమ్ములును నొప్పెన్.

లయగ్రాహి.

చందనతమాలలతకలంబ నగరుద్రుమముకలందుఁ గదళీవనముకలందు లవలీమాకందతరుషండములకయంబ ననిమిషాలదరవిందసరసీవనముకలందు వనరాజీసందళితపుష్పమకరందరసమున్ దగులుచుం దనువుసౌరభమునొంద జనచిత్తానందముగఁ బ్రోషితులకడెందములలందురఁగవిహంగమాలయానిల మనినింగతి వీ

పాండురాజుమరణము.

[చెన్.

వ. ఇట్లు సర్వభూతసమ్మోహనం బయినవసంతసమయంబునం బాండురాజు మదన సమ్మోహనమార్గణమందీకృతమానసుం డై మద్రరాజపుత్రి నై నమనోహరాకృతి

యందు మనంబు నిలిపి యున్న నొక్కనాఁడు కుంతీదేవి బ్రాహ్మణభోజనంబున కాయితంబు సేయు చుండి మాద్రీరమణంబునం దేమటి మఱచి యున్న యవస రంబున. 144

ఉ. చారుసువర్ణహాసినవచంపకభూషయు సిందువారము
క్తారమణీయయ్యు వకుళదామవతంసయు నై యపూర్వశ్యం
గారవిలాసలీల యెసఁగం దనముందట నున్నమాద్రి నం
భోరుహనేత్రఁ జూచి కురుపుంగవుఁ డంగజరాగమత్తుఁ డై. 145

క. కిందము శాపము డెందము, నం దలఁపక శాపభయము లేక మాద్రి గడున్
వందురి వారింపఁగ బలి, మిం దత్సంభోగసుఖసమీహితుఁ డయ్యెన్. 146

వ. దానంజేసి విగతజీవుం డైన యప్పాండురాజుం గౌఁగిలించికొని మాద్రి యఱచు చున్న దానియాక్రందనధ్వని విని వెఱచి కుంతీదేవి గొడుకులుం దానునుం బఱతెంచి పతియడుగులపయిం బడి యేడ్చు చున్న నెఱింగి శతశృంగనివాసు లగు మును లెల్లం దెరలి వచ్చి చూచి విస్మయాకులితచిత్తు లయి రంతఁ గుంతీదేవి మాద్రి కిట్లనియె. 147

ఉ. నా కెడ యిమ్ము లెమ్ము కురునాథుమనఃప్రియధర్మపత్ని నే
నేకత మెట్టు లుండుదు మహీపతితోడన పోదుఁ బుత్త్రులం
జేకొని పెన్పు నాపనుపు సేయుము నావుడు మాద్రి దద్దయుఁ
శోకపరీతచిత్త యగుచుం బృథ కిట్లనియెం బ్రియంబునన్. 148

తరువోజ. కురువంశవిస్తారకులధర్మ యుక్తిగొడుకులఁబడసియిక్కురుకుంజరునకుఁ
గరము మనఃప్రీతిగావించుపుణ్యగతికిఁ గారణమ వై కమలాక్షి నీవు
దిరముగా నిష్టంబు దీర్చి తే నిందు ధృతిఁ బతియిష్టంబు దీర్పన కాన
యరిగెదఁ బతితోడ నన్యలోకంబునంజైనఁ బ్రీతిసేయఁగఁ గాంతు ననియు. 149

వ. మృగశాపభయం బెఱింగియు ని ట్లేమఱినయతిప్రమత్తురాలఁ బుత్త్రుల రక్షిం పఁ నేర నన్ను వారింప వలవదు కొడుకుల నేమఱక రక్షించునది యని మొక్కి కుంతీదేవి వీడ్కొని మొక్కి మద్రరాజపుత్రిపతితోడనచితారూఢ యై యగ్ని శిఖల నపగతప్రాణ యయ్యె నంత నయ్యిరువురయంగంబులు సంగ్రహించుకొ ని మహామునులు గుంతీదేవిం గొడుకుల నూరార్చి. 150

క. ధరణీరాజ్యవిభూతియుఁ, బరిజనులను బాంధవులను బ్రజ విడిచి తప
శ్చరణం దపసుల తనకున్, శరణం బని నమ్మి పాండుజనపతి నెమ్మిన్. 151

క. కొడుకుల నందఱి నిల్లడ, యిడి పరలోకమున కరిగె నెడ సేయక యి
ప్పుడ వీరలఁ గురువృద్ధుల, కడకుం గొని పోవవలయు నిగజపురమునకున్. 152

పాండవులు హస్తిపురంబు సేరుట.

వ. అని తమలో విచారించి కుంతీదేవినిం గుమారులం దోడ్కొని మును లెల్ల హస్తిపురంబునకు వచ్చి రంత. 153

చ. సురలవరప్రసాదమునఁ గే జూవె సుపుత్త్రులఁ బాండురాజు భా
సురముగఁ గాంచెఁ దత్సుతులఁ గే జూతము రండని పౌరు లెల్ల నొం
డొరులకుఁ జెప్పుచుం దెరలి కే యొండొరులం గడవంగఁ బాటీ చూ
చిరి భుజవిక్రమాధరితకేసరికిశోరులఁ బాండవేయులన్. 154

ఉ. వీరలు దైవశక్తిఁ బ్రభకేవించినవా రను టేమిసందియం
బీరమణీయకాంతి నుపకేమింపఁగ వేల్పుల కాక యిట్టియా
కారవిశేషసంపదఁ బ్రకాశితతేజము పేర్మిఁ జూడ సా
ధారణమర్త్యకే యని ముకేడంబునఁ బౌరులు దమ్ముఁ జూడఁగన్. 155

వ. మునిసహస్రపరివృతు లయి జననీసహితంబు పాండురాజకుమారులు రాజమా
ర్గంబు దటియ వచ్చి రాజమందిరద్వారాసన్న లగునంత మంత్రిపురోహితబ్రా
హ్మణనివహంబును దుర్యోధన దుశ్శాసనప్రముఖధార్తరాష్ట్రశతంబును నెదురు
వచ్చి పాండవులం దోడ్కొని తెచ్చిన భీష్మవిదుర ధృతరాష్ట్ర సత్యవత్యంబికాంబా
లికలు మొదలుగా నమ్మునులకు నమస్కరించి రంతం దమకు మ్రొక్కినకుమారుల
నతిస్నేహంబున నెత్తికొని కుంతిని ప్రియపూర్వకంబుగా సంభావించి పాండు
రాజవియోగదుఃఖితు లయి మహాశోకంబునం దేలు చున్నవిదురధృతరాష్ట్రుల
గాంధారీసహితం బూరార్చి యమ్మునులయం దొక్కవృద్ధతపస్వి మునిసహస్రాను
మతంబున నిట్లనియె. 156

ఉ. భానువిభుండు పాండుజనకేపాలుఁడు ఘోరతపంబు సేసి ధ
ర్మానిలవాసవాశ్వినుల కే డైనవరంబునశక్తి పేర్మితో
నీనరనాథనందనుల కే నేవుర వంశవివృద్ధిపొందఁ బం
చాననసత్త్వులం బడసె కే నాశతశృంగమహీనగంబునన్. 157

క. త్రిదశాధినాథసదృశుఁడు, ద్రిదశాలయమునకు మాద్రికేదేవియుఁ దానున్
ముద మొనర నరిగె నేఁటికిఁ, బదియేడగునాఁడు దురితకేబంధచ్యుతుఁ డై. 158

క. రమణీయలీల నొక్కట, నమరపురంబునకుఁ జనినకేయయ్యిరువురయం
గను లివి పిత్రమేధవిధి, క్రమ మొనరఁగ సంస్కరింపఁ కే గడఁగుఁడు వీనిన్. 159

వ. ఈదేవియును బతితోడన పోవ సమకట్టినం బుత్త్రరక్షణార్థంబు మునిగణప్రార్థి
త యై యెట్టకేనియు ధృతప్రాణ యయ్యె నికుమారులు గురుకులవిస్తారకులు దే
వమార్తులు యుధిష్ఠిరభీమార్జునకులసహదేవు లనంగా దేవాధిష్ఠితనామంబులు
దాల్చి బ్రహ్మర్షిప్రణీతోపనయను లై శ్రుతాధ్యయనసంపన్న లగుచుఁ బెరుఁగు
చున్నవారు వీరలం జేకొని కురువృద్ధులు ధర్మబుద్ధి రక్షించునది యని చెప్పి సిద్ధ

చారణగణంబులతో మహామును లంతర్ధానంబు సేసి రంత వ్యాసభీష్మధృతరాష్ట్రుల యనుమతంబున. 160

సీ. వెలయంగఁ బితృమేధకవిధివిచక్షణశీల, సద్భాసురోపదేశక్రమమున
నధికవిభూతితో నతిపవిత్రప్రదే, శమున నయ్యంగముల్ సంస్కరించి
పుణ్యాస్వధామృతంబుల నొప్పఁగా శ్రాద్ధ, విధి యొనరించి సద్విప్రతతికి
నగ్రహారములు దివ్యాంబరాభరణశ, య్యాసనచ్ఛత్రగవాశ్వకరుల
ఆ. నిచ్చి సర్వజనుల కెల్లను భోజన, దాన మొనరఁ జేసి ధర్మవిదుఁడు
విదురరాజు పాండుసుతవిభునకుఁ జేయించె, నన్యలోకహితము లై నవిధులు. 161

వ. అంతఁ గృష్ణద్వైపాయనుండు వారి కందఱకు దుఃఖోపశమనంబు సేసి యొక్కనాఁడు సత్యవతికి నేకాంతంబున నిట్లనియె. 162

క. మతిఁ దలఁపఁగ సంసారం, బతిచంచల మెండమావులట్లుల సంప
త్ప్రతతు లతిక్షణికంబులు, గతకాలము మేలు వచ్చుఁ గాలముకంటెన్. 163

క. క్రూరులు విలుప్తధర్మా, చారులు ధృతరాష్ట్రసుతు లసద్వృత్తులు ని
ష్కారణవైరులు వీరల, కారణమున నెగులువుట్టుఁ గౌరవ్యులకున్. 164

వ. దాని ధృతరాష్ట్రుండు దాన యనుభవించుం గాని మీ రీదారుణంబుఁ జూడక వీరి విడిచి తపోవనంబునకరుగుండని చెప్పి చనిన సత్యవతియుఁ బారాశర్యానుపదేశంబు భీష్మవిదురుల కెఱిఁగించి కోడండ్రఁ నంబికాంబాలికలం దోడ్కొని వనంబునకుం జని తానును వారు నతిఘోరతపంబుసేసి కొండొకకాలమునకు శరీరంబులు విడిచి పుణ్యగతికిం బోయి రిట ధృతరాష్ట్రుండును. 165

క. తనసుతులు పాండుసుతు లని, మనమున భేదింప కతిసమంజసభావం
బున నొక్కరూపకాఁ జే, కొని యుండెం బాండురాజుకొడుకులఁ బ్రీతిన్.

క. ధృతరాష్ట్రునెయ్యమున సం, తతవర్ధితు లగుచుఁ బాండుతనయులు వినయా
న్వితులు గుమారక్రీడా, రతు లయి రొడఁగూడి ధార్తరాష్ట్రులతోడన్. 167

క. కలిచునెడ నేయునెడ వడిఁ, బలిచునెడం బెనఁగునెడ నసారబలంబుల్
మెలియునెడ భీమునకు నం, దొలుఁ గీడ్పడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్.

క. వదలక పెనఁగి పదుండ్రం, బదియేవుర నొక్కపెట్ట పట్టి ధరిత్రిం
జెదరఁ బడ వైచి పవనజుఁ, డదయుం డయి వీపు లూలియ నందఱ నీడ్చున్.

సీ. కూడి జలక్రీడ కేలాడుచోఁ గడఁగి యా, ధృతరాష్ట్రతనయుల కెతులశక్తి
లెక్కించియుఁ బదుండ్రనొక్కొక్కభుజమున, నెక్కించుకొనివారియక్కడంగఁ
గ్రంచఱ నీరిలో నిముంచుచు నెత్తుచుఁ, గారించి తీరంబు కేరఁబెట్టుఁ
గోరి ఫలార్థు లై వారలయెక్కిన, మ్యాఁకులమొదళుల వీఁకఁ బట్టి
ఆ. వడిఁ గదల్చుఁ బండ్లు దడఁబడి వారల, తోన ధరణిమీఁదఁ దొరఁగుచుండ
నిట్టిపాట గావ్పఁబట్టిచే దుశ్శాస, నాదు లెల్ల బాధితాత్ము లైరి. 170

వ. దాని సహింపఁ జాలక యొక్కనాఁడు దుర్యోధనుండు శకునిదుశ్శాసనాదులతో విచారించి యిట్లనియె. 171

పృథ్వి. ఉపాంశువధఁ జేసి మధ్యము మఱిదోర్ధ్రతుం జంపి ని
స్సపత్నముగ ధర్మనందను నశక్తు బంధించి యే
నపాండవముగా సముద్రవలయాఖిలక్షోణి మ
త్కృపాణపటుశక్తి సత్యధికకీర్తి నై యేలెదన్. 172

—●●◆ దుర్యోధనుఁడు భీమునిఁ జంపింపఁ దివురుట. ◆●●—

వ. అని పాపబుద్ధియందుఁ గృతనిశ్చయుం డై దుర్యోధనుండు భీష్మవిదురు లెఱుంగకుండ భీమున కషాయంబు సేయ నంతరం బన్వేషించు చున్నంత నొక్కనాఁడు జలక్రీడావసరంబున. 173

ఉ. వేడుక నొక్కరుండు శతకోవీరకుమారులతోడఁ జల్లుఁబో
రాడి జయించి యంచఱి నశేనంతపరిశ్రమపారవశ్యముం
గూడి ప్రమాణకోటి ననఘుండు సవిూరణనందనుండు మే
యాడక నిద్రవ్రోయె శిశిరానిలముల్ పయివీచు చుండఁగన్. 174

క. ఆపవనజు నతిఘనలతి, కాపాశావలుల నంటఁ గట్టించి మహా
కోపమున గంగమడువునఁ, ద్రోపించె సుమోధనుండు దుష్టాత్ముం డై. 175

క. అనిలసుతుం డంతన మే, ల్కని నీల్గుడు నతనివ జ్రాఘనకాయముఁ బొం
దినలతికాజాలము లె, ల్లను ద్రెస్సె మృణాళజాలకలలితము లగుచున్. 176

ఆ. కర్మబంధనములు గ్రక్కునఁ బాయుడుఁ, బుణ్యగతికి నెగయుపురుషునట్లు
బంధనంబు లెల్లఁ గొ బాయుడు భీముండు, నీరిలోననుండి గొ నెగయుదెంచె. 177

వ. మఱియు నొక్కనాఁడు. 178

క. జనపతి పంపఁగ సారథి, ఘనవిషకృష్ణోరగములఁ గొఁజఱిపించె శ్రమం
బున నిద్రితుఁ డైనప్రభం, జనసుతుసర్వాంగమర్మసంధుల నెల్లన్. 179

క. అవిరళవిషఫణిదంష్ట్రలు, పవనజువజ్రమయతనువుఁ గొపయిఁతోలును నో
పవ భేదింపఁగఁ బాప, వ్యవసాయులచెయ్వు లర్థవంతము లగునే. 180

చ. అలఘుబలుండు భీముఁడును గొ నంతన మేల్కని యవ్విషోరగం
బులఁ జరణంబులం జమరి గొ ముక్కున వాతను నెత్తు రొల్కఁగాఁ
దలరఁగ సారథిం జఱచెఁ గొ దా నవహస్తమునఁ వసుంధరా
తలమునఁ ద్రెళ్లి సారథియుఁ గొ దత్క్షణమాత్రన ముక్తజీవుఁ డై. 181

క. మఱియును నొకనాఁ డెవ్వరు, నెఱుంగ కుండంగఁ గొరవేంద్రుఁడు ధర్మం
బెఱుఁగక విష మన్నముతో, గుఱుకొని పెట్టించె గాడ్పుగొకొడుకున కలుకన్.

క. సముఁ డై యుయుత్సుఁ డయ్య, న్నము దుష్టం బగుటఁ జెప్పఁగొనం గుడిచె విషా
న్నము నాఁకటిపెలుచను నది, యమృతాన్నం బయ్యె జీర్ణగొ మై మారుతికిన్.

వ. ఇట్లు దుర్యోధనుండు భీమునకుఁ దనచేసినయెగ్గు లెల్లను గృతఘ్ననకుం జేసినల
గ్గునుంబోలె నిష్ఫలంబు లైన సిగ్గువడి వెండియుఁ బాండవుల కెల్ల నపాయం
బుసేయ నుపాయంబుఁ జింతించు చుండె నంత భీష్మునియోగంబున. 184

క. విలువిద్యఁ గఱచు చుండిరి, బలయుతులు గుమారకులు కృపద్రోణాచా
ర్యులతోడఁ గలసి యొక్కట, నలఘుపరాక్రమసమేతు లేలధికస్ఫూర్తిన్. 185

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 186

తే. కృపుఁడు ద్రోణుండు ననఁగ సత్కీర్తు లైన,వారిజన్మప్రకారంబు వారువచ్చి
కారవులకెల్ల గురు లైనకారణంబు, విప్రముఖ్య నా కెఱుఁగంగ వివరింపు. 187

వ. అని యడిగిన వైశంపాయనుం డిట్లనియె. 188

కృపాచార్యులజన్మవృత్తాంతము.

సీ. విన వయ్య గౌతముం డడనఁ బ్రసిద్ధుం డైన, మునికి శరద్వంతుఁ డనుమహాత్ముఁ
డురుతరతేజుఁ డై శరసమూహంబుతో, నుదయించి వేదముల్ సదువ నొల్ల
కతిఘోరతపమున నతభూసురోత్తముల్, వేదముల్ సదువున ట్లాదరమున
సర్వాస్త్రవిదుఁడు ధనుర్వేద మొప్పంగఁ, బడసి మహానిష్ఠఁ గడఁగి తపము

ఆ. సేయు చున్న దివిజనాయకుఁ డతిభీతి, నెఱిఁగి వానితపముఁ జెఱుపఁ బనిచె
జలజనయనఁ దరుణి జానపది యనెడు, దాని నదియు వచ్చె వానికడకు. 189

క. అమ్ముదితఁ జూచి కామశ, రమ్ములచే విద్ధుఁ డై శరద్వంతుఁడు చి
త్తమ్ములరి మదనరాగర, సమ్మునఁ దన్నెఱుఁగ కుండఁ జలంచలతనుఁ డై. 190

క. ఆతరుణికటాక్షేక్షణ, పాతము గౌతమున కపుడు పటుబాణధనుర్ధి
పాతముతోడన రేఁచి, పాతము గావించె రాగపరవశుఁ డగుటన్. 191

వ. దాని నెఱిఁగి శరద్వంతుం డయ్యాశ్రమంబు విడిచి చని యొండుచోటం దపంబు
సేయు చుండె నవ్వీర్యం బొక్కశర స్తంబంబున ద్విధం బయి పడిన నం దొక
కొడుకునుం గూఁతురుం బుట్టి రంత శంతనుండు మృగయావినోదార్థం బరిగిన వా
నిసేనాగ్రచరుం డాశర స్తంబంబున నున్నకొడుకుం గూఁతుఁ దత్సమీపంబున
నున్నశరచాపకృష్ణాజినంబులుం జూచి యివి యెయ్యేనియు నొక్కధనుర్వేదవిదుం
డయినబ్రాహ్మణునపత్యం బగు నని శంతనునకుం జూపిన శంతనుండును వారలఁ
జేకొని కృపాయత్తచిత్తుం డయి పెనుచుటంజేసి యయ్యిరవురఁ గృపుఁడును గృ
పియు ననం బెరుఁగు చున్నంత. 192

క. చనుదెంచి శరద్వంతుం, డనవద్యుఁడు దనయపత్య మని వారిని శం
తనున కెఱిఁగించి కృపు న, త్యనుపము నుపనీతుఁ జేసె నధికప్రీతిన్. 193

శా. వేదంబుల్ సదివించె భూసురులతో విఖ్యాతి గా నాత్మసం
వేదిం జేసెఁ జతుర్విధం బగుధనుర్వేదంబు నానాస్త్రవి
ద్యాదాక్షిణ్యముతోడఁ దాన కఱపెం దద్వృత్తముల్ సూచి సం

వాదిం గాఁ దననందనుం గృపు శరద్వంతుండు దాంతాత్మఁ డై. 194

వ. అట్టికృపాచార్య రావించి భీష్ముం డతిభ క్తిం బూజించి వానితోడఁ దనమనుమ
లనందఁ బిలువిద్యఁ గఱుపం బంచిన. 195

క. సవిశేషముగ ధనుర్వే, దవిశారదు లైరి కదుజగతశ్రము లై పాం
డవధృతరాష్ట్రాత్మజయా, దవు లాదిగ రాజసుతులు గదత్కృపశిక్షన్. 196

ద్రోణాచార్యుల జన్మవృత్తాంతము.

వ. మఱియు వారల కాచార్యుం డై నద్రోణుజన్మంబును వానిచరిత్రంబును జెప్పెద
విను మని జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 197

క. సద్వినుతచరిత్రుండు భ, రద్వాజుం డనుమునీశ్వరప్రవరుఁడు గం
గాద్వారమునఁ దపంబు జ, గద్వంద్యుఁడు సేయు చుండె గతకల్మషుఁ డై.

సీ. అమ్మని యొక్కనాఁ డభిషేచనార్థంబు, గంగకుఁ జని మున్న కరముపేడ్క
నందు జలక్రీడ లాడుచు నున్నయ, ప్సరస ఘృతాచి యన్నదమలాంగి
పటుపవనాపేతపరిధాన యైనయ, య్యవసరంబునఁ జూచి యమ్మగాఁకి
గామించి యున్నఁ దత్కామరాగంబున, యతిరేకమునఁ జేసి యాక్షణంబ

తే. తనకు శుక్లపాతం బైన దానిఁ దెచ్చి, ద్రోణమునసంగ్రహించిన ద్రోణుఁడనఁగఁ
బుట్టెశుక్రునంశంబునఁ బుణ్యమూర్తి, ధర్మతత్త్వజ్ఞుఁ డై భరద్వాజమునికి.

వ. మఱియు ననంతరంబ భరద్వాజసఖుం డై నపృషతుం డనుపాంచాలపతి మహా
ఘోరతపంబు సేయుచు నొక్కనాఁడు దనసమీపంబున వాసంతికాకుసుమావ
చయవినోదంబున నున్నయప్సరస మేనక యనుదానిం జూచి మదనరాగంబున రే
తస్కందం బయిన దాని దనపాదంబునఁ బ్రచ్ఛాదించిన నందు ద్రుపదుండను
కొడుకు మరుదంశంబునఁ బుట్టిన వాని భరద్వాజాశ్రమంబునం బెట్టి చని పృష
తుండు పాంచాలదేశంబున రాజ్యంబు సేయు చుండె ద్రుపదుండును ద్రోణుని
తోడ నొక్కట వేదాధ్యయనంబు సేసి విలువిద్యయుం గఱచి యాపృషతుపరో
క్షంబునం బాంచాలదేశంబున కభిషిక్తుం డయ్యె ద్రోణుం డగ్నివేశుం డను
మహామునివలన ధనుర్విద్యాసారగుం డై తత్ప్రసాదంబున నాగ్నేయాస్త్రం బా
దిగాఁ ననేకదివ్యబాణంబులు వడసి భరద్వాజునియోగంబున బుత్రలాభా
ర్థంబు గృపునిచెలియలిఁ గృపి యనుదాని వివాహం బయి దానియం దశ్వత్థామ
యనుకొడుకుం బడసి యొక్కనాఁడు. 200

క. అనవరతము బ్రాహ్మణులకుఁ, దనియఁగ ధన మిచ్చు జామదగ్న్యుఁడు రాముం
డనుజనవాదపరంపర, విని యరిగెను వానికడకు గవిత్తాపేక్షన్. 201

క. అరిగి మహేంద్రాచలమునఁ, బరమతపోవృత్తి నున్న భార్గవు లోకో
త్తరు భూరికర్మనిర్మల, చరితుని ద్రోణుండు గాంచె సద్వినయమునన్. 202

వ. ఏను భారద్వాజుండ ద్రోణుం డనువాఁడ నర్థార్థి నై నీకడకు వచ్చితి ననినఁ బర
శురాముం డిట్లనియె. 203

చ. కలధన మెల్ల ముందర జగన్నుత విప్రుల కిచ్చి వార్ధిమే
ఖల నిఖిలోర్వి యంతయును గశ్యపుఁ డన్మని కిచ్చితిఁ శరం
బులును శరీరశస్త్రములుఁ గొబొల్పుగ నున్నవి వీనిలోన నీ
వలసినవస్తువుల్ గొను ధ్రువంబుగ నిచ్చెద నీకు నావుడున్. 204

క. ధనములలో నత్యుత్తమ, ధనములు శస్త్రాస్త్రములు ముదంబున వీనిం
గొనికృతకృత్యుఁడ నగుదును, జననుత నా కొసఁగు మస్త్రశస్త్రచయంబుల్.

వ. అని పరశురాముచేత దివ్యాస్త్రంబులు ప్రయోగరహస్యమంత్రంబులతోడం
బడసి ధనుర్విద్యయు నభ్యసించి ధనార్థియయి తనబాలసఖుం డైనద్రుపదుపా
లికిం జని యేను ద్రోణుండ నీసహాధ్యాయుండ నన్ను నెఱుంగుదే యని ప్రణయ
పూర్వకంబుగాఁ బలికిన విని యప్పలుకులు విన సహింపక ద్రుపదుం డిట్లనియె.

చ. కొలఁది యెఱుంగ కిట్టిపలుగాకుల్ వలుకం దగుఁ గాదు నాక నఁ
బలుగుఁదనంబునం బలుకఁ గాడియె నీసఖి సంచుఁ బేద వి
ప్రులకును ధారుణీశులకుఁ బోలఁగ సఖ్యము సంభవించునే
పలుకక వేగ పొ మ్మకట పాఱుఁడు సంగడికాఁడె యెందునున్. 207

చ. ధనపతితో దరిద్రునకుఁ దత్త్వవిదుం డగువానితోడ మూ
ర్ఖునకుఁ బ్రశాంతుతోడఁ గడుఁ గ్రూరునకున్ రణశూరుతోడ భీ
రునకు వరూథితోడ నవగీరూథికి సజ్జనుతోడఁ గష్టదు
ర్జనునకు నెవ్విధంబునను సఖ్యము దా నొడఁగూడ నేర్చునే. 208

క. సమశీలశ్రుతయుతులకు, సమధనవంతులకు సమసుచారిత్రులకుం
దమలో సఖ్యమును వివా, హము నగుఁ గా కగునె రెండు నసమానులకున్.

వ. మఱి యట్లుం గాక రాజులకుఁ గార్యవశంబునంజేసి మిత్రామిత్రసంబంధంబులు
సంభవించుం గావున మాయట్టిరాజులకు మీయట్టిపేదపాఱువారలతోఁ గార్య
కారణం బైనసఖ్యం బెన్నండును గానేర దని ద్రుపదుం డైశ్వర్యగర్వంబున
మెచ్చక పలికిన విని ద్రోణుం డవమానజనితమన్యుఘూర్ణమానమానసుం డయి
యెద్దియుంజేయునది నేరక పుత్రకళత్రాగ్నిహోత్రశిష్యగణంబులతోఁ హస్తిపురం
బునకు వచ్చె నంత నప్పురబహిరంగణంబున ధృతరాష్ట్రపాండునందను లందఱుఁ
గ్రీడాపరు లయి వేడుకతో నాడు చున్నకాంచనకందుకం బొక్కనూతం బడి.

ఆ. నీరిలోనఁ దోఁచుతారక ప్రతిబింబ, మెఱుంగు చున్నయపుడు
రాచకొడుకు లెల్లఁ జూచుచు నుండిరి, దానిఁ బుచ్చుకొనువిధంబు లేక. 211

వ. అట్టియవసరంబున. 212

ద్రోణుఁడు హస్తిపురంబునకు వచ్చుట.

క. నానావిధశరశరధుల, తో నున్నతచాపధరుఁడు ద్రోణుఁడు వారిం
గానఁ జనుదెంచి యంతయుఁ, దా నప్పు డెటింగి రాజతనయుల కనియెన్. 213

చ. భరతకులప్రసూతులరు భాసురశస్త్రమహాస్త్రవిద్యలం
గరము ప్రసిద్ధుఁ డై పరఁగుగౌతమిశిష్యుల రిట్టిమోకు దు
ష్కరముగ నూతిలోఁ బడినగాంచనపిండఁ గొనంగ లేక యొం
డొరులమొగంబు సూచి నగు చుండఁగఁ జన్నె యుపాయహీనతన్. 214

వ. దీని బొణపరంపరంజేసి పుచ్చి యిచ్చెదఁ జూడుఁ డీవిద్య యెరు లెవ్వరు నేర రని ద్రోణుం డొక్కబొణం బభిమంత్రించి దృష్టిముష్టిసౌష్ఠవంబు లొప్ప నక్కందు కంబు నాఁటఁ నేసి దానిపుంఖంబు మఱియొకబొణంబున నేసి తత్పుంఖం బొం డొకబొణంబున నేసి వరుసన బొణరజ్జువు గావించి దానిం దిగిచికొని యిచ్చినం జూచి రాజకుమారు లెల్ల విస్మయం బంది ద్రోణుం దోడ్కొని చని భీష్మున కంత యు నెటింగించిన నాతండును. 215

క. ఆసన్నపలితు ననఘు శ, రాసనగురు భూరిసత్త్వ రసితకృశాంగున్
భూసురవరు ద్రోణు గుణో, ద్భాసితు వినినట్లు చూచి రి పరమప్రీతిన్. 216

క. ఎందుండి వచ్చి తిందుల, కెం దుండఁగ నీకు నిష్ట రి మెటిఁగింపుము స
ద్వందిత యని యడిగిన సా, నందుఁడు ద్రోణుండు భీష్మునకు నిట్లనియెన్. 217

వ. నగ్నివేశుం డనుమహాముని వరునొద్ద బ్రహ్మచర్యాశ్రమంబున వేదాధ్యయనంబు సేసి ధనుర్వేదం బభ్యసించుచున్నవాఁడు పాంచాలపతి యైనపృషతుపుత్త్రుండు ద్రుపదుం డనువాఁడు నాకిష్టసఖుం డయి యెల్లవిద్యలు గఱచి యేను బాంచాల విషయంబునకు రాజ నయినవాఁడు నాయొద్దకు వచ్చునది నారాజ్యభోగంబులు నీవు ననుభవింప నర్హుండ వని నన్నుఁ బ్రార్థించి చని పృషతుపరోక్షంబునఁ దద్దేశంబునకు రా జయి యున్న నేను గురునియుక్తుండ నై గౌతమిం బాణిగ్రహణంబు సేసి యిక్కుమారు నశ్వత్థామ నధికతేజస్వి నాత్మజుం బడసి ధనంబు లేమిం గుటుం బభరణంబునం దసమర్థుండ నయి యుండియు. 218

క. పురుషవిశేషవివేకా, పరిచయు లగుధరణిపతులరపాలికిఁ బోవం
బరులందు దుష్ప్రతిగ్రహ, భర మెదలో రోసి ధర్మపథమున నున్నన్. 219

క. ధనపతులబాలురు ముదం, బున నిత్యముఁ బాలు ద్రావఁ బోయిన నన్నా
త్తనయుండు వీఁడు బాల్యం, బున నేఁడైనను బాలు నాకుఁ బోయుం డంచున్.

వ. దానిఁ జూచి దారిద్ర్యంబునకంటుఁ గష్టం బొం డెద్దియు లేదు దీని నాబాలసఖుం డగుపాంచాలుపాలికిం బోయి పాపికొందు నాతండు దనదేశంబున కభిషిక్తుండు గాఁ బోపు చుండి నన్ను రాఁ బనిచి పోయె. 221

మత్తకోకిలము. వేఁడు చెంతయుఁ గష్ట మైనను పే మేటు లేనిసుహృజ్జనుఁ

వేఁడికో లుచితంబ కావున నీ వేడ్క-తోఁ జని సోమకుఁ
వేఁడినఁ ధన మోపఁ డేనియు నీ వీనిమాత్రకు నాలుగే
పాఁడికుట్టుల నీఁడె వీనికిఁ నీ బాలు ద్రావుచు నుండఁగాన్. 222

వ. అని నిశ్చయించి ద్రుపదునొద్దకుం బోయి నన్నెఱింగించిన నాతండును ధనరాజ్య మదంబున నన్నును దన్నును నెఱుంగక యేను రాజను నీవు వేదపాఱుండవు నాకును నీకును నెక్కడిసఖ్యం బని పలికిన వానిచేత నవమానితుండ నయి వచ్చితి నని ద్రోణుండు దనవృత్తాంతం బంతయుఁ జెప్పిన. 223

క. విని రోయుతీఁగ గాళ్లం, బెనఁగెఁ గదా యనుచుఁ బొంగి నీ భీష్ముఁడు ద్రోణున్
ఘనభుజు నభీష్టపూజా, ధనధాన్యవిధానముల ముదంబునఁ దనిపెన్. 224

వ. మఱియును. 225

చ. మనుమల నెల్లఁ జూపి మతినేమంతుఁడు శాంతనవుండు వీరిఁ జే
కొని గురువృత్తిమెఁ గఱపు నీ ఘోరశరాసనవిద్య లెల్లఁ బెం
పున జమదగ్నిసూనుఁడును నీ బోలఁడు ని న్నని విందు విల్లునే
ర్పున నయనై పుణంబునను నీ భూరిపరాక్రమగర్వసంపదన్. 226

వ. అని కుమారుల నెల్లం జూపి ద్రోణునకు శిష్యులంగా సమర్పించిన ద్రోణుండును వారలం జేకొని యందఱి కిట్లనియె. 227

తే. అస్త్రవిద్యలు గఱచి నానీ వైనయిష్ట, మెసగిన తీర్పంగ నిం డెవ్వఁ డీ పు ననినఁ
బాయ మెఱగి మిడికారవుల్ గవలుక కుండి, రేను దీర్చెద నని పూనె నీ నింద్రసుతుఁడు.

వ. ఇట్లు దనయిష్టంబు దీర్పం బూనినయర్జును నాచార్యుం డతిస్నేహంబునఁ గౌఁగిలించికొని కరంబు సంతసిల్లి కుమారుల కెల్ల విలువిద్యఁ గఱపు చున్న నానాదేశంబులం గలరాజపుత్రులెల్ల వచ్చి వారితోడఁ గలసి కఱచు చుండి రంత. 229

క. నరుఁ డస్త్రశస్త్రవిద్యా, పరిణతి నధికుఁ డయి వినయపరుఁ డయి శశ్వ
ద్గురుపూజాయత్నంబునఁ, బరఁగుచు సంప్రీతుఁ జేసె నీ భారద్వాజున్. 230

వ. అయ్యాచార్యసుతుతోడివిద్యామత్సరంబునఁ జీకటి నాతం డేయ నేర కుండ వలయు ననితలంచి యశ్వత్థామ రహస్యంబున నన్నసాధకుం బిలిచి యెన్నండును నరునకు నంధకారంబునఁ గుడువం బెట్టకుమీ యని పంచిన వాఁడును దద్వచనానురూపంబు సేయు చున్న నొక్కనాఁటిరాత్రియందు. 231

ఉ. వాసవనందనుండు గుడునీవం గుడువం బటుమారుతాహతిం
జేసి చలించి దీపశిఖ నీ చెచ్చెరఁ బోవుడు భోజనక్రియా
భ్యాసవశంబునం గుడిచి నీ పన్నగ నిట్టుల విద్య లెల్ల న
భ్యాసవశంబునం బడయ నీ భారము లే దని నిశ్చితాత్ముఁ డై. 232

క. పాయక చీకటియంపును, నేయం దా నభ్యసించె నీ నిట్టియెడం గొం

తేయుఘనుర్జ్యాధ్వని విని, ధీయుక్తుఁడు ద్రోణుఁ డరుగుదెంచి ముదమునన్.

సీ. ఆతనియస్త్రవిద్యాభియోగమునకుఁ, బ్రియశిష్యవృత్తికిఁ బెద్ద మెచ్చి
యన్న ధనుర్ధరులన్యులు నీకంచె, నధికులు గా కుండునట్లు గాఁగఁ
గఱపుచు విలువిద్యఘనముగా ననిపల్కి, ద్వంద్వసంకీర్ణయుద్ధముల తెఱఁగు
రథమహీవాజివారణములపైనుండి, దృఢచిత్రసౌష్ఠవస్థితుల నేయ

తే. బహువిధవ్యూహభేదనోపాయములను, సంప్రయోగరహస్యాతిశయముగాఁగఁ
గఱపె నర్జునుఁ దొంటిభార్గవుఁడు వింట, నిట్టిఁడే యని పొగడంగ నెల్లజనులు.

ఏకలవ్యుం డనువాఁడు ద్రోణు నారాధించి విలువిద్య గఱచుట.

వ. మఱియు గదాకార్ముకప్రాసాసితోమరకుంతశక్త్యాదివివిధాయుధంబులయందును గుమారుల నందఱ జితశ్రములం జేయు చున్నద్రోణాచార్యులమహాప్రసిద్ధి విని హిరణ్యధన్వుం డనునెఱుకురాజుకొడు కేకలవ్యుం డనువాఁడు ధనుర్విద్యాగ్రహణార్థి యయి వచ్చిన వాని నిషాదపుత్రుం డనుచు శిష్యుంగాఁ జేకొన కున్న వాఁడును ద్రోణుననుజ్ఞ వడసి చని వనంబులోన. 235

తే. వినయమున ద్రోణురూపు మన్నన నమర్చి, దానికతిభక్తితోడఁ బ్రదక్షిణంబుఁ
జేసి మ్రొక్కుచు సంతతాభ్యాసశక్తి, నస్త్రవిద్యారహస్యంబు నలర్చి బడసె.

క. ఇటఁ బాండవకౌరవు లొ, కొఁటనందఱు గురుననుజ్ఞ నగొని మృగయాలం
పటు లై వనమున కరిగిరి, పటుతరజవసారమేయహటనివహముతోన్. 237

వ. మఱియు నం దొక్కభటునికుక్కతోడు దప్పి పఱచి యొక్కెడ నేకతంబ యేయుచున్న నేకలవ్యసమీపంబున మొఱఁగిన నయ్యేలుంగు విని దానిముఖంబునం దేను బాణంబు లొక్కయ మ్మేసినయట్లక్కజంబుగా నతిలాఘవంబున వాఁ డేసిన నదిశరపూరితముఖం బయి కురుకుమారులయొద్దకుం బోతిన దానిం జూచి విస్మయం బంది యట్లేసినవాఁ డెవ్వఁడో యని రోయుచు వచ్చువారు ముందర. 238

ఉ. తేజితబాణహస్తు దృఢదీర్ఘభుజుం బ్రతిసక్తకృష్ణదేహుఁ గృ
ష్ణాజినవస్త్రు నస్త్రవిషయాప్తవిషాదు నిషాదుఁ జూచి యా
రాజకుమారు లందఱుఁ బరస్పరవక్త్రవిలోకనక్రియా
వ్యాజమునం దదీక్షణనివారితు లై రతిమత్సరంబునన్. 239

వ. అక్కుమారులు వానిశరలాఘవంబునకు మెచ్చి నీ వెవ్వండ వెవ్వరిచేత విలువిద్యఁ గఱచి తని యడిగిన వారికి నయ్యేఱు కిట్లనియె. 240

క. వినుఁ డే హిరణ్యధన్వుం, డనువనచరనాథుకొడుక నాచార్యుఁడు ద్రో
ణునకుఁ బ్రశిష్యుఁడ నెందును, ననవద్యుఁడ నేకలవ్యుఁ డనువాఁడ మహిన్. 241

వ. అనిన విని కురుకుమారు లందఱు మగిడి వచ్చి ద్రోణుని కంతయుఁ జెప్పి రంత నర్జునుఁ డొక్కఁ డే కాంతంబున నాచార్యున కిట్లనియె. 242

క. విలువిద్య నొరులు నీ క, గ్గలముగ లేకుండ నిన్నుఁ గాఁగఱపుదు నని ముఁ
బలికితిరి నాక కా దీ, త్రిలోకముల కధికుఁ జూచికొతిమి యొకయెఱుకున్. 243

క. నాకంటెను మీకంటెను, లోకములో నధికుఁ డతిబలులుండు ధనుర్వి
ద్యాకౌశలమున నాతఁడు, మీకుం బ్రియశిష్యుఁ డఁట యఁటమిథ్యావచనా. 244

వ. అనిన విని యుదరిపడి ద్రోణుండు వానిం జూతము రమ్మని యర్జునుం దోకొని యనవరతశరాసనాభ్యాసనిరతుం డయి యున్న యేకలవ్యుకడ కేఁగిన నెఱింగి వాఁడు నెదురు పఱతెంచి ద్రోణునకు మ్రొక్కి తనశరీరంబు సర్వస్వంబును నివేదించి యేను మీశిష్యుండ మిమ్మారాధించి యివ్విలువిద్యఁ గఱచితి నని కరంబులు మొగిచి యున్నం జూచి ద్రోణుం డట్లని మాకు గురుదక్షిణ యిమ్మని సంతసిల్లి వాఁ డిట్లనియె. 245

క. ఇడె దేహం బిడె యర్థం, బిడె నాపరిజనసమూహ మిమ్మిటిలో నె
య్యది మీ కిష్టము దాని, ముద మొదవఁగ నిత్తుఁ గొనుఁ డఁటమోహుం బనినన్.

క. నెమ్మని నీదక్షిణహ, స్తమ్మున పెనువ్రేలు దునిమి దక్షిణ యిమ్మి
ష్ట మ్మిది నా కనవుడు విన, యమ్మున వాఁ డిచ్చె దాని కాచార్యునకున్. 247

తే. దక్షిణాంగుష్ఠ మిచ్చిన దానఁజేసి, బాణసంధానలాఘవ భంగ మయిన
నెఱుకు విలువిద్యకలిమికిఁ హీనుఁ డయ్యెఁ, బార్థునకు మనోరుజయునుఁ బాసె నంత.

క. విలువిద్య నొరులు నీ క, గ్గలముగ లేకుండ నిన్నుఁ గాఁగఱపుదు నని ముఁ
బలరిపుసుతునకుఁ బలికిన, పలు కప్పుడు గురుఁడు సేసెఁ బరమార్థముగన్. 249

మత్తకోకిలము. భూపనందను లివ్విధంబున భూరిశస్త్రమహాస్త్రవి
ద్యోపదేశపరిగ్రహస్థితి నున్న నందఱయందు వి
ద్యోపదేశము దుల్య మైనను నుత్తమోత్తముఁ డయ్యె వి
ద్యాపరిశ్రమకౌశలంబున దండితారి నరుం డిలన్. 250

క. అనిలాత్మజబలమును న, ర్జునుకార్ముకకౌశలంబు శూరగుణంబుల్
మనమున సహింప నోపక, వనరుచు ధృతరాష్ట్రసుతులు వందిరి తమలోన్. 251

ద్రోణుఁ డస్త్రవిద్యం దనశిష్యులఁ బరీక్షించుట.

వ. అక్కుమారులధనుర్విద్యాకౌశలం బెఱుంగ వేఱి యొక్కనాఁడు ద్రోణుండు గృత్రిమం బయినభాసం బనునొక్కపక్షి వృక్షశాఖాగ్రంబున లక్ష్యంబుగా రచియించి దాని నందఱకుం జూపి మీమీధనువుల బాణంబులు సంధించి నాపంచినయప్పుడ యిప్పక్షితలఁ దెగ నేయుం డే నొకళ్లొకళ్లం బంచెద నని ముందర ధర్మనందనుం బిలిచి యీవృక్షశాఖాగ్రంబున నున్నపక్షి నిమ్ముగా

నీక్షించి మద్వచనానంతరంబున శరమోక్షణంబు సేయు మనిన నతండును వల్లె
యని గురువచనంబు సేసి యున్న నయ్యుధిష్ఠిరునకు ద్రోణుం డిట్లనియె. 252

తే. వృక్షశాఖాగ్రమున నున్న పక్షిశిరము, దెల్లముగఁ జూచి తే మహీపవల్లభుండ
యనిన నిమ్ముగఁ జూచితి ననిన వెండి, యును గురుఁడు ధర్మజున కిట్లు లనియెఁ బ్రీతి.

క. జననుత యాభ్రూనిని న,న్నును మఱి నీభ్రాతృవరులనుం జూచి తె నీ
వనవుడుఁ జూచితి నన్నిటి, ననఘా వృక్షమున నున్న యవ్విహగముతోన్. 254

వ. అనిన విని ద్రోణుండు ధర్మజుం బదరి నీదృష్టి చెదరె నీవు దీని నేయ నోపవు
పాయు మని యివ్విధంబున దుర్యోధనాదు లైనధార్తరాష్ట్రులను భీమసేననకుల
సహదేవులను నానాదేశాగతు లయినరాజపుత్త్రులను గ్రమంబున నడిగిన
వా రలు ధర్మనందనుచెప్పినట్ల చెప్పిన నందఱి నిందించి పురందరనందనుంబిలిచి
వారి నడిగినయట్ల యడిగిన నాచార్యునకు నర్జునుం డిట్లనియె. 255

క. పక్షిశిరంబు దిరంబుగ, నీక్షించితి నొండు గాన నెన్దియు ననినన్
లక్షించి యేయు మని సూ, క్ష్మేక్షణు ద్రోణుండు వనిచె నింద్రతనూజున్. 256

క. గురువచనానంతరమున, నరుఁ డప్పుడు శరవిమోక్షణము సేయుడుఁ జె
చ్చెరఁ బక్షిశిరము దెగి త, ద్ధరణీరుహశాఖనుండి ధారుణిఁ బడియెన్. 257

వ. ఇట్లశ్రమంబునఁ గృత్రిమపక్షితలఁ దెగ నేసినయర్జునచలితదృష్టికి లక్ష్యవేధి
త్వంబునకు మెచ్చి ద్రోణుం డాతనికి ధనుర్వేదరహస్యంబు లుపదేశించె నంత.

క. మానుగ రాజకుమారుల, తో నొక్కట నొక్కనాఁడు ద్రోణుఁడు గంగా
స్నానార్థ మరిగి యందు మ, హానియమస్థుఁ డయి నీళు లాడుచు నున్నన్. 259

క. వెఱచఱవ నీరిలో నొ, క్కెఱిగా నొక మొసలి సూడ్కి కికి నగోచర మై
పఱ తెంచి కుంభసంభవు, చిఱుదొడ వడిఁ బట్టికొనియె శిష్యులు బెదరన్. 260

క. దాని విడిపింప ద్రోణుఁడు, దా నపుడు సమర్థుఁ డయ్యుఁ దడయక పనిచెన్
దీని విడిపింపుఁ డని నృప, సూనుల శరసజ్యచాపశోభితకరులన్. 261

శా. దానిన్ నేరక యందఱున్ వివశు లై తా రున్న నన్నీరిలోఁ
గానం గానిశరీరముం గలమహోగ్రగ్రాహమున్ గోత్రభి
త్సూనుం డేనుశరంబులన్ విపులతేజుం డేసి శక్తి మహా
సేనప్రఖ్యుఁడు ద్రోణుఁజంపు విడిపింపంచెఁ విక్రమం బొప్పఁగన్. 262

వ. అమ్మహోగ్రగ్రాహంబు పార్థబాణపంచకవిభిన్నదేహం బయి పంచత్వంబుఁ బొంది
నం జూచి ద్రోణుం డర్జునుధనుఃకౌశలంబునకుఁ దనయం దతిస్నేహంబునకు
మెచ్చి వీనిచే ద్రుపదుండు బంధుసహితంబు పరాజితుం డగు నని తనమనంబున
సంతోషించి వానికి ననేక దివ్యబాణంబు లిచ్చె నని యర్జునుఁ గొండొకనాఁటి పరా
క్రమగుణసంపదలు వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె నని. 263

క. వ్యసనవివర్జిత మాన, వ్యసగోత్రపవిత్ర విష్ణుగవర్ధననృప స
ప్తసముద్రముద్రితాఖిల, వసుధాజనగీతకీర్తి గవాసవమూర్తీ. 259

వనమయూరము. రాజకులశేఖర పగరంతప వివేక
భ్రాజిత జగద్వలయగభాసురసముద్య
తేజ నిరవద్య యువగతీమదన వీరో
గ్రాజివిజయా త్రిభువగనాంకుశ నరేంద్రా. 260

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్ట ప్రణీతం బైన శ్రీమహాభారతంబునం
దాదిపర్వంబున ధృతరాష్ట్రపాండురాజులవివాహంబును బాండురాజదిగ్విజయం
బును బాండవధార్తరాష్ట్రసంభవంబును బాండురాజనిర్యాణంబును గృపదోణ
జన్మకథనంబును గుమారాస్త్రవిద్యాగ్రహణంబును నన్నది పంచమాశ్వాసము.

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము-పంచాశ్వాసము.

జయవిభాసి వినమ
ద్రాజన్యకిరీటమణివిరాజితపాదాం
భోజ భువనైకసుందర
రాజాన్వయతిలక రాజరాజనరేంద్రా.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములకుం జెప్పె నట్లు కృతాస్త్రశస్త్ర లయిన రాజకుమారులవిద్యాకౌశలంబు వ్యాస గాంగేయ విదుర కృప శల్య శకుని సోమదత్తాదులసమక్షంబునం జూప సమకట్టి యొక్కనాఁడు ద్రోణుండు ధృతరాష్ట్రున కిట్లనియె. 2

కుమారాస్త్రవిద్యాసందర్శనకథాప్రారంభము.

క. ఘోరాస్త్రశస్త్రవిద్యల, నారూఢములందు నిపుణు లై రి కుమారుల్
వీరలయవిరలవిద్యా, పారమునను మెఱుఁగ వలయు నీ భవదీయసభన్. 3

వ. అనిన నట్ల చేయుదు నని ధృతరాష్ట్రుండు గుమారులవిద్యాసందర్శనరంగంబు రమ్యంబుగాఁ జేయింపు మని విదురుం బంచిన నతండు వల్లెయని శాస్త్రవిహిత ప్రమాణోపేతవృత్తాయామంబునునపాకృతవృక్షగుల్మవల్మీకవల్మీకంబునునంగీకృత పూర్వోత్తరప్లవంబును సమీకృతనిమ్నోన్నత ప్రదేశంబును దూరీకృతకంటకపాషాణశల్యశకలంబును విరజీకృతరజోధూసరస్థలంబును విరచితబహువిధప్రేక్షాగారమంచక ప్రపంచంబును నానాధ్వజనవపల్లవతోరణచందనమాలాలంకృతద్వారదేశంబును బ్రతిదిశనిర్వర్తితశాంతికబలివిధానంబునుంగాఁ జేయించిపంచాంగశుద్ధదినంబున సుముహూర్తంబున ధృతరాష్ట్రుండు గాంధారీపురస్సరదేవీశతపరివృతుం డై వివిధభూషణభూషితానేకవిలాసినీనివహంబుతోఁ జను దెంచి విలంబితకదంకస్థూలముక్తాఫలదామరమణీయం బై యాబద్ధమరకతవజ్రవైడూర్యపద్మరాగప్రవాళప్రభాప్రకరవ్యతికరవిరచితాపూర్వసురచాపచారుగౌరవం బై యతిమనోహరం బైనశాతకుంభమయప్రేక్షాగారంబున నున్న. 4

తే. అందుఁ గర మొప్పి సుందరీబృంద మఖిల, రత్నరాజితకనకధరాధరేంద్ర
కందరాంతరమున నున్నసుందరాస్య, తాశనాంగనాబృందంబు ననుకరించె.
తే. సుతులవిద్యాప్రవీణతఁ జూచువేడ్క, నెంతయును సంతసంబునఁ గుంతిదేవి
రాజసన్నిధి గాంధారరాజపుత్రి, కెలన నుండె నుసీ్మలితనలిననేత్ర. 6
సీ. వ్యాసపురస్కృతావనిదేవనివహంబుఁ, గృపశల్యశకునిగాంగేయవిదుర
సోమదత్తాదిభాసురగురుబాంధవ, మిత్రవర్గంబు నమేయమంత్రి
సామంతమండలేశ్వరసమూహంబును, గాయకవైతాళికప్రవరులుఁ
దమతమనియమితస్థానంబులం దోలి, నుండిరి బోరన నిలిసె భేరు
ఆ. లస్త్రదర్శనాగతాఖిలక్షత్రియ, వైశ్యశూద్రవివిధవర్ణజనుల
కలకలంబు ప్రళయకాలసంక్షోభితాం, భోనిధిస్వనంబుఁబోలెఁ జెలఁగె. 7
వ. అట్టియవసరంబున నాచార్యుండు శుక్లాంబరాభరణమాల్యానులేపనయజ్ఞోపవీత
పలితకేశశ్మశ్రుశోభితదేహుండై రంగమధ్యంబున నశ్వత్థామసహితుండై విమ
క్తజలదజాలవియన్మధ్యంబున నంగారకసహితుండై నయూదిత్యుండునుంబోలెను
న్న నగణ్యభూసురవరేణ్యపుణ్యాహవాచనానంతరంబున. 8
శా. ద్రోణాచార్యుపిఱుంద నొప్పి కృతహస్తుల్ బద్ధగోధాంగుళి
త్రాణుల్ మార్గణపూర్ణతూణులు మహాధన్వుల్ గుమారుల్ దను
త్రాణోపేతులు రంగమధ్యమున నంతిక్క నిల్చి రుద్యద్గుణ
శ్రేణీరమ్యులు ధర్మజప్రముఖులై జ్యేష్ఠానుపూర్వంబుగాన్. 9
వ. అట్లు నిలిచి యాచార్యుననుమతంబున. 10
సీ. అసిచర్మకౌశలంబమరంగఁ జూపెడు, వారును దృఢసౌష్ఠవంబు లొప్పఁ
దమతమనామాంకితము లైనశరముల, నేర్పడ లక్ష్యంబు లేయువారు
హయముదద్విరదరథారూఢదక్షత, బ్రకటించువారును బ్రాసశక్తి
కుంతతోమరగదాకుశలత్వ మెఱిఁగించు, వారును గా నిట్లు వసుధలోన
ఆ. రాజసుతులతోడ రమణఁ బాండవధృత, రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ
దద్దయును ముదమునఁ దమతమవిద్యలు, మెఱసి రెల్లజనులు మెచ్చిపొగడ. 11

భీమదుర్యోధనులు దమగదాకౌశలంబు సూపుట.

వ. అంత ననంతబలపరాక్రము లగుభీమదుర్యోధను లుద్యద్గదాహస్తులయి మహా
మత్సరంబుతోఁ నేకశృంగసముత్తుంగశైలద్వయంబు ననుకరించుచు వశానిమి త్త
క్రుద్ధగంధసింధురంబులుంబోలె నొండొరులం దాఁకి సవ్యాపసవ్యమండలమార్గం
బుల గదాకౌశలంబు మెఱయునెడ. 12

మ. అవనీచక్రము పాదపాతహతి నల్లాడంగ నత్యుగ్రభై
రవహుంకారరవంబునన్ వియదగాధరం బెల్ల భేదిల్లఁ బాం

డవకారవ్యగదావిఘుట్టన మకాంకడప్రోత్థ మై భావిపాం
డవకారవ్యరణాభిసూచనపటిష్ఠం బయ్యె ఘోరాకృతిన్. 13

క. ఆరాజసుతులవిద్యా, పారగపటుచేష్టితములఁ బరువడి నగ్గాం
ధారీధృతరాష్ట్రుల కతి, ధీరుఁడు విదురుండు సెప్పి తెలుపుచు నుండెన్. 14

వ. అంత భీమదుర్యోధనులగదాకౌశలంబు సూచుజనులపటుపాతజనితపరస్పరక్రోధ వచనంబులు విని ద్రోణుండు రంగభంగభయంబున నశ్వత్థామం బంచి వారి నిద్దఱి వారించి వారాశియుంబోలె బోరన మ్రోయు చున్నవాదిత్రశబ్దంబు లుడిచి నాప్రియశిష్యుం డయినయర్జునుధనుఃకౌశలంబుఁ జూడుం డనిన నయ్యాచార్య వచనానంతరంబున. 15

ఉ. హారివిచిత్ర హేమకవచావృతుఁ డున్నతచారుచాపదీ
ర్ఘోరుభుజుండు భాస్వదసితోత్పలవర్ణుఁడు సేంద్రచాపశం
పారవిమేఘుమో యనఁగఁ బొండవమధ్యముఁ డొప్పె బద్ధతూ
ణీరుఁడు రంగమధ్యమున నిల్చి జనంబులు దన్నుఁ జూడఁగన్. 16

క. నరు నింద్రాత్మజు నింద్రా, వరజసఖున వీరుఁ బొండవప్రవరు ధను
ర్ధరుఁ జూచి చూప ఱెల్లం, బరమాద్భుతచిత్తు లగుచుఁ బలికిరి దవులోన్. 17

తే. వీఁడె కృతహస్తుఁ డఖిలాస్త్రవిద్యలందు, వీఁడె యగ్రగణ్యుఁడు ధర్మవిదులలోన
వీఁడె భరతవంశం బెల్ల నేలుఁగఁ గుంతి, కడుపు చల్లగాఁ బుట్టినఘనభుజుండు. 18

క. అని పలుకుజనులపలుకులు, విని గొంతి యనంతహర్ష వివిస్తారితలో
చన యై నందను నృపనం, దనసంఘములోనఁ జూచి తద్దయుఁ బొంగెన్. 19

క. చారుమనస్సన్మదరస, పూరము వెలి వేర్చునట్లు పొలఁతికి విగళ
ద్భూరి స్తనజనితపదో, ధారలు నానందబాష్పధారలు నొప్పెన్. 20

వ. అయ్యర్జును స్తుతివచనంబు లొక్కట జనసంఘంబువలన నెగసి వియత్తలవిదళనం బయిన నమ్మహాధ్వని విని యుదరిపడి ధృతరాష్ట్రుం డిది యేమిరభసం బని విదురు నడిగిన నాతం డిట్లనియె. 21

క. భూరిభుజుం డర్జునుఁ డతి, శూరుఁడు దనయస్త్రవిద్యఁ జూపఁగ రంగ
ద్వారంభుఁ డయిన నతని న, వారితముగఁ బొగడుజనరవం బిది యధిపా. 22

క. అనవుడు ధృతరాష్ట్రుఁడు దన, మనమున సంతోష మంది మానుగ వీనుల్
గనినఫలమునకు నిప్పుడు, వినఁ గంటిని బొండుసుతులవిద్యాశక్తుల్. 23

క. భూరినిజద్యుతితోడఁ బృ, థారణిసంభూతపాండవాగ్నిత్రితయం
బారఁగ నస్మత్కులదురి, తోరుతరారణ్యదాహ మేమున్నతిఁ జేయున్. 24

—•◆• అర్జునుండు దనయస్త్రవిద్యాకౌశలంబు సూపుట. •◆•—

వ. అని పొగడు చుండ నర్జునుం డాచార్యననుమతంబున నస్త్రలాఘవవిచిత్రప్రకాశ నపరుం డయి యెల్లవారును జూచు చుండ. 25

సీ. ఆగ్నేయశరమున నతిభీకరాగ్నియు, వారుణాస్త్రమున దుర్వారజలము
ననిలబాణంబున నధికానిలంబును, మేఘాస్త్రమున మహామేఘచయముఁ
బుట్టించు మఱియును భూమిబాణంబున, భూప్రవిష్టుం డగు భూరిఘోర
శైలబాణంబున శైలరూపము దాల్చు, వీరుఁ డదృశ్యాస్త్రవిద్యపేర్మిఁ

తే. దానదృశ్యదేహుండగుఁదత్క్షణంబ, హ్రస్వుఁడగుదీర్ఘుఁడగుసూక్ష్ముఁడగురయంబు
తోడ రథమధ్యగతుఁడగుధూర్గతుండు, నగు మహీతలగతుఁ డగునద్భుతముగ.

వ. మఱియుం బొదమసింహవ్యాఘ్రవరాహాదిమృగంబులముఖంబులం దొక్కొక్క
యమ్మేసినట్లయేనేసియమ్ము లతిలాఘవంబున నేసియు రజ్జుసమాలంబితంబయినగో
శృంగంబునం దేకవింశతిశరంబులు వరుసన నాఁటనేసియు నిట్లస్త్రవిద్యావైచి
త్ర్యంబు మెఱసి గదాఖడ్గాదివివిధాయుధదక్షతం జూపి యర్జునుండు జనుల కా
శ్చర్యంబు సేయు చున్నంతఁ గర్ణుండు నిజవిద్యాకౌశలంబు మెఱయ సమకట్టి
రంగద్వారంబున నిలిచి భుజాస్ఫాలనంబు సేసిన. 27

మ. జను లెల్లం గడు సంభ్రమింపఁగ నజస్రం బై భుజాస్ఫాలన
ధ్వని శైలప్రకరంబుపైఁ బడుమహోదంభోళిశబ్దం బయో
యన వీతెంచినఁ బాండవుల్ సనిరి ద్రోణాచార్య డాయఁ సుయో
ధను వేష్టించిరి తమ్ము లందఱును దద్ద్వారంబు వీక్షించుచున్. 28

వ. అంత. 59

శా. సాలప్రాంశు నిజోజ్జ్వలత్కవచు శశ్వత్కుండలోద్భాసితు
బాలార్కప్రతిమున్ శరాసనధరున్ బద్ధోగ్రనిస్త్రింశు శౌ
ర్యాలంకారు సువర్ణవర్ణుఁ ఘనుఁ గర్ణాఖ్యున్ జగత్కర్ణపూ
ర్ణాలోలద్గుణుఁ జూచి చూపఱు ప్రభూతాశ్చర్యు లై రచ్చటన్. 30

వ. కర్ణుండును జనుల నందఱి నదల్చి చొత్తెంచి రంగమధ్యంబున నిలిచి కలయం జూచి
కృపద్రోణాచార్యులకు నమస్కరించి సజలజలధరధ్వానగంభీరరవంబున నర్జును
నాక్షేపించి యిట్లనియె. 31

క. నీవ కడు నేర్పుకాఁడవు, గా వలవదు వీనిఁ గొన్ని గఱచితి మేమున్
నీవిద్య లెల్లఁ జూపుదు, మే వీరులు సూచి మేలు మే మని పొగడన్. 32

క. అనిన నినతనయుపలుకులు, జనులకు విస్మయము సవ్యసాచికిఁ గోపం
బును సిగ్గును మఱి దుర్యో, ధనునకుఁ బ్రీతియును జేసెఁ దత్క్షణమాత్రన్. 33

వ. అంత ద్రోణుచేత ననుజ్ఞాతుం డయి కర్ణుం డర్జునుచూపినయస్త్రవిద్యలెల్ల నశ్ర
మంబునఁ జూపినఁ జూచి దుర్యోధనుండు దానుం దమ్ములును గర్ణునిం గౌఁగిలించు
కొని నాతో బద్ధసఖ్యుండ వయి నాకును బాంధవులకును హితంబు సేసి నన్నంగ
రరాజ్యంబును నుపయోగింపు మనిన నట్లచేయుదు నని కర్ణుం డొడంబడి యిమ్మా
గినరాజలోకంబును నీవ్రను జూడఁ బార్థతోద్వంద్వయుద్ధంబు సేయ నలయు ననిన

భా ర్తరాష్ట్రమధ్యంబున నున్నయక్కర్ణుం జూచి పార్థుం డిట్లనియె. 34

క. పిలువంగఁబడక సభలకు, బలిమిం జని పలుకుపాపకభాగుల లోకం
బులకుఁ జన వేఁడి పలికెదు, పలువ యెఱుంగవు పరాత్మకపరిమాణంబుల్. 35

క. అనిన విని పార్థునకు ని, ట్లనియె నినాత్మజుఁడు దుర్బకలాయాసక్షే
పనిబంధమ్ములు వలుకక, ఘుననిశితాస్త్రములఁ బలుకఁ గగడఁగుము నాతోన్. 36

క. ఈరంగభూమి యస్త్రవి, శారదు లగువారి కెల్ల కసామాన్యము గా
కారయ వీరికిఁ జొర నగు, వీరికిఁ గా దనువిచారకవిషయము గలడే. 37

వ. అని గర్వించి దుర్యోధనానుమతంబునఁ బార్థతోఁ బూని రణసన్నద్ధుం డయి రవి
తనయుండు రంగమధ్యంబున నున్నంత నర్జునుండును నాచార్యభృత్యచోదితుం
డై యుగాంతకాలానలుండునుంబోలెఁ బ్రతిఘటించి నిలిచిన. 38

కర్ణార్జునులద్వంద్వయుద్ధము.

మ. జనితామర్షణుఁ డంతఁ బార్థపయిఁ బకర్జన్యాస్త్ర మక్కర్ణుఁ డే
సె నపారం బయి భూనభోంతరముఁ దకజ్జీమూతయూథంబు గ
ప్పినఁ దద్ధ్వాంతతిరోహితాపఘనుఁ డై కబీభత్సుఁ డుండెఁ బిరో
చనుఁ డాత్మద్యుతి విస్తరించె సుతుపై కసంప్రీతచేతస్కుఁ డై. 39

వ. అయ్యవసరంబున దుర్యోధనుం దొట్టి ధృతరాష్ట్రనందను లందఱుఁ గర్ణువలన నుం
డిరి భీష్మద్రోణకృపపాండవులు పార్థువలన నుండి రంత. 40

క. రవిసుతపార్థులఘోరా, హవమునకును వెఱచు చున్నకయది కుంతి తదుద
ద్భవఘనతరశరతిమిరా, వృతాంగుఁ దనూజుఁ జూడఁ కగానక వంతన్. 41

క. ధృతి దఱిఁగి మోహమూర్ఛా, న్విత యైనను సంభ్రమించి కవిదురుఁడు ప్రత్యా
గతజీవఁ జేసె నప్పుడ, యతిశీతలచందనోదకకాసేకమునన్. 42

వ. అంత నర్జునుం డనిలబాణంబున నమ్మేఘపటలంబు పఱవ నేసి యాదిత్యసమతేజుం
డయి యున్న విదురదర్శితు లై నయకర్ణార్జునులం జూచి కుంతి సంతసిల్లె నపుడు
ధర్మవిదుం డఖిలద్వంద్వయుద్ధసమాచారనిపుణుండు కృపాచార్యుం డయ్యిద్దఱను
డుమ నిలిచి కర్ణున కిట్లనియె. 43

చ. కురుకులజుండు పాండునకుఁ కగుంతికిఁ బుత్రుఁడు రాజధర్మబం
ధురచరితుండు నీ వితనికతోడ రణం బొనరించెదేని వి
స్తరముగ నీదువంశమును కదల్లిని దండ్రిని జెప్ప చెప్పినఁ
దొర యగు దేని నీ కెదిరి కదోర్బలశక్తి నితండు సూపెడిన్. 44

వ. అనిన విని కర్ణుండు దనకులంబును దల్లిదండ్రులను జెప్ప సిగ్గువడి తల వాంచి యు
న్నం జూచి దుర్యోధనుండు గృపున కిట్లనియె. 45

క. కులము గలవాఁడు శౌర్యము, గలవాఁడును నధిక సేన గలవాఁడును భూ
తలమున రా జనునామము, విలసిల్లఁగఁ దాల్చుమూఁడుగవిధములపేర్మిన్. 46

తే. రాజవరుఁ డైనపార్థతో గ రాజు గాని, యాతఁ డని సేయఁగాఁ దగఁ డేని వీని
నెల్ల వారును జూడంగ నీతిణంబ, రాజుఁ జేసెద నే నంగ రాజ్య మిచ్చి. 47

వ. అని యప్పుడ భీష్మధృతరాష్ట్రులకుం జెప్పి వారియనుమతంబున మహామహీసురస
హస్రంబునకు గోసహస్రాయుతంబు దానంబు సేసి యంగరాజ్యంబున కర్ణుం
డయ్యెడు మను బ్రాహ్మణవచనంబు వడసి కర్ణుం గాంచసభీతంబున నునిచి యం
గరాజ్యమున కభిషిక్తుం జేసినఁ గర్ణుండును మణిమకుట కేయూరహారాదిభూషణ
భూషితుం డై సకలరాజచిహ్నంబుల నొప్పి పరమహర్షంబుతోడం గురుపతి
కిట్లనియె. 48

క. బృహదబ్ధిమేఖలాఖిల, మహీతలక్షత్రవరస మక్షమున మహా
మహిమాన్వితుఁగా నన్నను, మహీశుఁగాఁ జేసి తతిస మర్థత వెలయన్. 49

క. దీనికి సదృశముగా మఱి, యే నేమి యొనర్తు నీకు నిష్టం బనినన్
మానుగ నాతోఁ జెలిమి మ, హీనుతముగఁ జేయు మిదియ యిష్టము నాకున్.

వ. అనిన విని దుర్యోధనునకు సంతోషంబుగాఁ గర్ణుం డతనితోడ నిష్టసఖత్వంబున కొ
డంబడి యె నంతఁ గొడుకురాజ్యాభిషేకోత్సవంబు సూచి హర్ష పరవశుం డయి
సూతుండు రథంబు డిగ్గి కర్ణునొద్దకుం. బఱతెంచినఁ గర్ణుండును బిత్రుగౌరవంబున
సంభ్రమించి వినయవినమితోత్తమాంగుం డయిన. 51

తే. కడఁగి సూతుండు పుత్రకుఁ గాఁగిలించి, కొని తదీయమూర్ధాఘ్రాణ మొనరఁ జేసి
యంగరాజ్యాభిషేకార్ద్ర మైనశరముఁ, దడిసె వెండియు హర్షాశ్రు తతులఁ జేసి.

వ. చానిం జూచి భీముండు గర్ణుని సూతకులసంభవుంగా నెఱింగి నగుచు నిట్లనియె. 53

క. నీదుకులమునకుఁ దగఁగఁ బ్ర, తోదము గొని రథము గడపఁ దొడఁగుము నృపధ
ర్మోదయుఁ డగునర్జునతోఁ, గా దనక రణంబు సేయఁ గా నీకగునే. 54

వ. మఱి యదియునుం గాక. 55

తే. ఉత్తమక్షత్రియప్రవరోపభోగ్య, మైనయంగరాజ్యంబు నీ కర్హ మగునె
మంత్రపూత మై గురుయజమానభక్ష్య, మగుపురోడాశ మది గుక్క కర్హమగునె.

వ. అనినం గర్ణుండు వెల్ల నయి యెద్దియుం జేయునది నేరక దీర్ఘోష్ణనిశ్వాసవ్యాకులిత
వదనుం డయి యాకాశంబువలన నున్నయాదిత్యుం జూచుచు మిన్నకుండె నంత
నతివ్రీడితుం డయినయక్కర్ణుం, జూచి భ్రాతృపద్మవనమధ్యంబుననుండి దుర్యోధన
మదాంధగంధసింధురంబు వెలువడి వచ్చి కమలినలిగి భీమున కిట్లనియె. 57

త. అనిలజ నీ కిట్లని ప, ల్కను దలఁపను నగునె లేటిగకడుపునఁ బులి వు
ట్టునె యిట్టిదివ్యతేజం, బునవాఁ డధమాన్వయమునఁ బుట్టునె చెపుమా. 58

సీ. శూరులజన్మంబు సురలజన్మంబును, నేఱులజన్మంబు నెఱుఁగ నగుని
మొగిని దధీచియెమ్మునఁ బుట్ట దయ్యెనే, వాసవాయుధ మైనవజ్ర మదియు
గాంగేయుఁ డనమఱి కార్తికేయుం డన, నాగ్నేయుఁ డనరాముఁడనఁగ శరవ
ణోద్భవుం డన గుహుం డుద్భవిల్లఁడె శర, స్తంబజన్ముఁడు గాఁడె ధర్మవిదుఁడు
తే.గృపుఁడుఘటసంభవుఁడుగాఁడెకీర్తిపరుఁడు,వరుఁడుదోణుండువిప్రులవలనఁబుట్ట
రైరె సత్పుత్రప్రభులవనిఁ గావఁ,గడఁగి మీజన్మములు నిట్లు కావె వినఁగ.

వ. వానితోడిదేమి దివ్యలక్షణలక్షితుండును సహజకవచకుండలమండితుండును బ్రకృతిపురుషుండు గాఁడు దనబాహుబలంబున నీయంగరాజ్యంబునకు కాదు సకలమహీరాజ్యంబునకు నర్హుం డగు ననుచున్నయంత నాదిత్యుం డస్తగతుం డై నన్నక్షత్రసందర్శనరంగంబు వెలువడి దుర్యోధనుండు గర్ణుం దోడ్కొని కరదీపికాసహస్రంబుతోఁ నిజమందిరంబునకరిగెఁ బాండవులును భీష్మద్రోణవిదురకృపాచార్యులతోఁ నిజనివాసంబుల కరిగిరి. 60

ఆ. కుంతి యంత సహజకుండలకవచాభి, రాముఁ గర్ణుఁ జూచి రవిసమానుఁ
బ్రత్యభిజ్ఞ నెఱిఁగి ప్రథమపుత్రస్నేహ, మెఱుకపడక యుండ నింతి యుండె.

క. వినుతధనుర్విద్యావిదు, ఘనుఁ గర్ణు సహాయుఁ బడసి కౌరవవిభుఁ డ
ర్జునువలనిభయము సెడి తొ,మ్మునఁ జేయిడి నిద్రవోయె ముదితాత్ముం డై.

వ. అంతఁ బ్రభాతసమయంబున నాచార్యుండు శిష్యుల నెల్లరావించి నాకు గురుదక్షిణయిం డనిన నందఱు మొగ్గక్కి యెదుర నిలిచి మీ కెద్ది యిష్టంబు సెప్పుం డనిన విని యవివేకకారణదారుణైశ్వర్యావలిప్తుం డైనమ్మిపదు నొడిచి పట్టి తెండిది య నాకు గురుదక్షిణ యని పంచిన. 63

కౌరవపాండవులు గురుదక్షిణార్థంబు ద్రుపదుం బట్టఁ జనుట.

క. వల్లెయనిరాజనందను, లెల్లను సమకట్టి రథము లెక్కి దిశల్ భే
దిల్లఁగ గర్జిల్లి నిశా, తోల్లసితకృపాణకార్ముకోద్యతకరు లై. 64

ఉత్సాహము. ఏల దీని నెడయుఁ జేయ నీక్షణంబ యేఁగి పాం
చాలుఁ బట్టి తెత్త మధికశౌర్యలీల మెఱయఁగాఁ
బోలు ననుచుఁ బెరిఁగి రాజపుత్రు లరిగి యార్చి పాం
చాలపురము ముట్టికొని రసంఖ్యబలసమేతు లై. 65

వ. పాండవులును రథంబు లెక్కి దోణుం బరివేష్టించి పిఱుంద నరిగి రంత నర్జునుండాచార్యున కిట్లనియె. 66

క. వడిగొని కౌరవు లొండొరుఁ, గడవఁగ మును చనిరి వారికిగర్వము సూడం
గడిమిని ద్రుపదాధిపుతోఁ,బొడుఁవగఁ దమ కలవి యగునె భుజవీర్యమునన్.

క. అతఁగులచే ద్రుపదుఁడు బల, హ్మతుఁ డై పట్టువడ నంతఁ హీనుఁడె శౌర్యో
న్నతుఁ డధికధనుర్విద్యా, న్వితుఁడు భవత్సఖుఁ డనంగ వినరొకొ వానిన్. 68

వ. అనుచుఁ బాంచాలుపురం బాసన్నంబుగాఁ జనుదెంచునంతకు ముందర చని దుర్యోధన యుయుత్సు దుశ్శాసన వికర్ణ జలసంధాదు లైనధార్తరాష్ట్రు లనేక నృపకుమారసహితు లై పాంచాలుపురం బవరోధించినఁ బాంచాలపతి యలిగి యపారచతురంగబలసమేతుం డై కారవులం దాఁకి.

క. శరనికరసహస్రంబులఁ, బరువడి నందఱను గప్పఁ గ్రౌవృష్ధారా
ధర మురుధారాజలముల, సరసిజములఁ గప్పునట్లు సంరంభమునన్. 70

క. కలయ నసిముసలదండం, బులు గొని కాంపిల్యనగరపమునజను లెల్లన్
నలిఁకేఁగి యార్చి కౌరవ, బలసుభటులఁ బొడిచి రాజి బడలువడంగన్. 71

క. ధృతరాష్ట్రకుమారులు నవ, హితు లై పాంచాలుమీఁద నేసిరి సాంద్రా
తతబాణప్రకరతిరో, హిత మై రవికిరణజాల మేర్పడ కుండన్. 72

క. వారలశరములు నడుమన, వారించుచు నధికలాఘవంబున వారిన్
ఘోరశరవిద్ధమర్మ్ములఁ, గా రణమున సోమకుండు ఘనుఁ డై యేసెన్. 73

క. నానావిధమార్గణముల, నానామార్గముల నేసి నం గురువీరుల్
వానిం జూచి భయంపడి, నానాతనుఁగా మనంబు నన వగచి రనిన్. 74

వ. ఇట్లు పాంచాలుబాణవృష్టికి నిలుపోపక కురుకుమారులు గుమారశరనిహతసు రారికుమారులుంబోలె వెఱచఱచి పాండవులయొద్దకుం బఱతెంచినం జూచి యర్జునుం డాచార్యధర్మ్మజులకు నమస్కరించి మీర లింద యుండుం డే నీక్షణంబ యప్పాంచాలుం బట్టి తెచ్చెద నని విజృంభించి సంరంభంబున భీమసేనుండు దన కు సేనాగ్రచరుండు గా మాద్రేయులు దనరథచక్రరక్షకులు గా ద్రుపదరాజవా హినీసముద్రంబు దటీయం బొచ్చిన. 75

క. కరిఘటలఁ దాఁకి భీముఁడు, గరటతటీకుంభబింబకరముఖముల జ
ర్జరితములఁ జేసె నిష్ఠుర, తరవజ్రనిపాతపటుగదాఘాతములన్. 76

ఉ. దారుణమై వృకోదరుగదాకులిశాహతి నన్యవాహినీ
వారణసంచయం బభినవక్షతశోణితధార లొప్ప సం
చారితధాతునిర్ఝరవిశాలశిలోచ్చయసంచయాభ మై
వీరరణంబునం బఱియె వీటితహస్తిపవృక్షపంక్తితోన్. 77

చ. అనిలజుఁ డుగ్రుఁ డై ద్రుపదుహస్తిఘటావలి నశ్వసంహతిఁ
ఘనరథకోటి భగ్నములుగా సమరంబునఁ జేసి పేదదు
ర్మ్మనుజులఁ జంప నేల యని మానుగ గోపుఁడు గోగణంబులఁ
గొనకొని రొప్పునట్లు లధికంబుగ నొప్పుఁ డై. 78

స్రగ్ధర. అంతం గొంతేయుఁ డత్యాహితభుజుఁడు నగుం గడల్గి పాంచాలుదంతి
ధ్వాంతంబుఁ వానివాహోత్తమతుహినతతిం గదబ్భటోదారతారా
సంతానంబుఁ శరాంశూత్కృష్టవిభవమునఁ శాంతిఁ బొందించి యుద్య
ద్ధ్వాంతారాతిప్రభుం డై తనరుచు వెలిఁగెం దద్రణవ్యోమవీథిన్. 79

క. ఆతనిఁ జూచి సహింపక, యాతతకార్ముకుఁడు ద్రుపదుతనుజుఁడు శౌర్యో
పేతుఁడు సత్యజితుం డను, నాతఁడు ధీరుఁ డయి తాఁకె నతిరభసమునన్. 80

క. కడఁగి ద్రుపదాత్మజుఁడు నె, వ్వడిఁ గవ్వడి నేసె నూఁతువాఁడిశరములం
గడు నలిగి వాని నన్నియు, నడుమన తునియంగ నేసె నరుఁ డస్త్రములన్. 81

క. విని ధాస్త్రకోవిదుఁడు వా, సవి వానిరథంబుఁ బార్ష్ణిసారథుల మహిం
గువలువడ నేసె నుగ్రా, హవమునకును వాఁడు విముఖుఁ డై చెడి పఱవన్. 83

వ. అంత. 83

క. శరమోక్షణవేగనిరం, తరమండలితోరుచాపదండుఁ డకాండో
ద్ధురదండధరుఁడపోలెను, హరినందనుఁ డాఁకె ద్రుపదుఁ డత్యుద్ధతుఁ డై. 84

మ. పరమాస్త్రైకవిశారదుల్ బలయుతుల్ పాంచాలకౌంతేయు లొం
డొరులన్ మార్కొని యేయునప్పుడు తదీయోగ్రాజిరంగంబు దు
స్తరనీరంధ్రనిశాతసాయకతమఃస్సంఛన్న మైనం బర
స్పరయుద్ధంబులు దక్కఁ యోధులు దిశాభ్రాంతాత్ము లై రచ్చటన్. 85

అర్జునుఁడు ద్రుపదుం బట్టి కట్టి తెచ్చుట.

వ. అట్టిమహాద్వంద్వయుద్ధంబున విజిగీషుం డయి పాంచాలుండు పాండవమధ్యము
ధనుర్మధ్యంబు భగ్నంబుగా నొక్కబాణంబున నేసి యార్చిన నలిగి వాసవసుతుం
డుద్యత్తాసిహస్తుం డయి శైలస్థలంబుమీఁదికి లంఘించుసింహంబునుంబోలె ద్రు
పదురథంబుమీఁదికి లంఘించి వానిం బట్టికొనినఁ దత్సైన్యంబు హాహాధ్వను లె
సంగ మహార్ణవంబునుంబోలె మ్రోయు చుండె నంత. 86

క. ప్రక్షీణదర్పు ద్రుపదు ర, థాక్షమతోఁ గట్టి తెచ్చి నేయర్జునుఁడు క్రియా
దక్షుం డయి గురునకు గురు, దక్షిణ గా నిచ్చి చేసెఁ దత్సన్మదమున్. 87

వ. ద్రోణుండు నర్జునుచేసినపరాక్రమంబునకుఁ బరమహృష్టహృదయుం డై ద్రుపదుం
జూచి నగుచు నిట్లనియె. 88

క. వీ రెవ్వరయ్య ద్రుపదను, హారాజులె యిట్లు కృపణు లేలయి పట్టువడ
వీరికి వలసెనె యహహా మ, హారాజ్యమదాంధకార మది వాసెనొకో. 89

ఆ. ఇంక నైన మమ్ము నెఱుఁగంగ నగునొక్కొ, యనుచు నుల్లసంబు లేఁడిద్రుపదు
విడిచి పుచ్చె గురుఁడు వివ్రులయలుకయుఁ, దృణహుతాశనంబు దీర్ప మగునె.

వ. ఇట్లు ద్రుపదుండు ద్రోణుచేత విముక్తుం డయ్యుఁ గోపపాశబద్ధుం డయి యప్పరిభవంబునకుం బ్రతీకారంబు సేయ సమకట్టి బ్రాహ్మణోపాస్తి సేయు చుండెనిట ధృతరాష్ట్రుండు యుధిష్ఠిరు రాజ్యభారధురంధరుంగా నెఱింగి భీష్మవిదురులతో విచారించి యౌవరాజ్యాభిషిక్తుం జేసిన. 91

చ. నలువురు దమ్ములుఁ బలిమి నాలుగుదిక్కులు నోర్చి సర్వభూ
తలమున రాజనందనులఁదర్ప మడంచుచు భూరివస్తురా
సులు గొని వచ్చి యీఁ గొని విశుద్ధయశోనిధి యెొప్పె ధర్మజుం
డలఘుఁడు యౌవరాజ్యయుతుఁ డయ్యును బెంపున సార్వభౌముఁ డై. 92

వ. మఱియును. 93

క. బద్ధపరంపర నొప్పె మ, దోద్ధతగజరథతురంగయుద్ధముల గదా
యుద్ధమునఁ జూడ నెఱుఁగు బ్ర, సిద్ధుఁడు మధ్యముఁడ యనువిశిష్టస్తవముల్.

చ. అనుపమకార్ముకాదివివిధాయుధవిద్యలయందుఁ గోవిదుం
డనఁగ నజయ్యుఁ డై పరఁగునర్జునుఁ బోలఁగ నన్యుఁ డెందు లే
రనుజనఘోష ముచ్చరిత మయ్యె మరుచ్చలితోచ్చవీచిని
స్వనముఖరాబ్ధివేష్టితవిశాలమహీపలయాంతరంబునన్. 95

క. యము లమితశౌర్య లరినృప, యము లమలచరిత్రనిరతు లలనఁగా నత్యు
త్తమభక్తి నన్నలకు విన, యము మెఱయుచు నుండి రధికులై బహుకళలన్.

వ. ఇట్లు పాండుకుమారు లపారగుణంబుల నెల్లవారికి నారాధ్య లయి పరఁగు చున్న నంచు ధనుర్విద్యనర్జునుదృఢముష్టిలాఘవలక్ష్యవేధిత్వదూరాపాతజితశ్రమత్వంబు లకు నసిగదాశక్తితోమరాదిప్రహరణప్రవీణతకుం బరమహీపాలపరాజయోత్పాదితపరాక్రమంబునకుఁ దనవలనిభక్తిస్నేహంబులకు మెచ్చి భారద్వాజుండు వానికిఁ బ్రహ్మశిరం బనుదివ్యబాణంబు సప్రయోగనివర్తనంబుగా నిచ్చి యిట్లనియె. 97

ఉ. దీని నగస్తి నాఁ బరఁగుదివ్యమునీంద్రుఁడు దొల్లి ప్రీతితో
భూనుత యగ్ని వేశుఁ డనుభూరిమునీంద్రున కిచ్చె వారలుఁ
మానుగ నాకు నిచ్చిరి క్రమంబున నేనును నీకు నిచ్చితిఁ
దీనికి నీవ యర్హుఁడవు తేజమునం గడుఁబెద్ద గావునన్. 98

వ. దీని మానవులయందుఁ బ్రయోగింప కుండునది యల్ప తేజులయందుఁ బ్రయుక్తం బయి యిది జగంబులఁ గాల్చు నిన్ను బాధించునట్టిమానవులు గలిగిరేనిఁ బ్రయోగించునది వారి నశ్రమంబున సాధించు నని దానిమహిమ సెప్పి నీవు నీబంధుసమ ఱుంబున నాకు గురుదక్షిణ యిమ్ము నాయుద్ధంబుసేయునపుడు నాతోఁ బ్రతియుద్ధంబు సేయకుండు మిదియ నాకు గురుదక్షిణ యనిన సర్జునుండు వల్లె యని యాచార్యునకు నమస్కరించి దాని కొడంబడియె నంత దుర్యోధనుండు యుధి

స్థిరయౌవరాజ్యాభిషేకంబునకు భీమార్జునయమబలపరాక్రమంబునకు సహిం
పక కర్ణశకునిసుశ్శాసనులతో మంతనం బుండి యిట్లనియె. 99

సీ. ఆయుధవిద్యలయందు జితశ్రమము, లనియును రణశూరులనియు సంత
తోత్సాహులనియు నత్యుద్ధతు లనియును, భయ మందుచుండుదుఁగాబాండవులకు
దానిపై నిప్పుడు ధర్మజు యువరాజుఁ, జేసె రా జే నేమి సేయువాఁడ
నృపనీతి యెయ్యది నిరతంబుగా మీర, నా కెఱిఁగింపుఁడు నయముతోడ

ఆ. ననిన వినియుఁ గణికుఁ డనువాఁడు సౌబలు,నాప్తమంత్రి నీతులందుఁ గరము
కుశలుఁ డైనవాఁడు కురుకులవల్లభు, నిష్టమునకుఁ దగఁగ నిట్టు లనియె. 100

కణికుఁడు దుర్యోధనునకు రాజనీతిఁ జెప్పుట.

తరువోజ. ధరణీశుఁ డుద్యతదండుఁ డై యుచితదండవిధానంబుఁ దప్పక ధర్మ
చరితులఁగా మహీజనుల రక్షించి సద్వృత్తుఁ డగునది సర్వవర్ణములు
వరుసన తమతమవర్ణధర్మముల వర్తిల్లుదురు గడవనిక దండభీతి
నరిమిత్రవర్జితుఁడై సమబుద్ధి యగుమహీవల్లభునిశాసనమున. 101

క. గుఱుకొని కార్యాకార్యము, లెఱుఁగక దుశ్చరితుఁ డై యహితుఁ డగునేనిన్
మఱవక గురు నైనను జను, లెఱుఁగఁగ శాసించునది మహీశుఁడు బుద్ధిన్.

క. ధీరమతియుతులతోడ వి, చారము సేయునది మును విచారితపూర్వ
ప్రారబ్ధ మైనకార్యము, పారముఁ బొందును విభూతిపదదూరం బై 103

క. జనపాలుఁడు మృదుకర్మం, బున నైనను గూరకర్మ మున నైనను నే
ర్పున నుద్ధరించునది ద, న్ననపాయతఁ బొంది చేయునది ధర్మంబుల్. 104

క. అమలినమతి నాత్మచ్ఛి, ద్రము లన్యు లెఱుఁగకుండఁ దా నన్యచ్ఛి
ద్రము లిమ్ముగ నెఱుఁగుచు దే, శముఁ గాలము నెఱిఁగి మిత్రసంపన్నుం డై.

క. బలహీను లైనచో శ, త్రులఁ జెఱుచుట నీతి యధికదోర్వీర్యసుహృ
ద్బలు లైన వారిఁ జెఱుపఁగ, నలవియె యక్లేశసాధ్య మగుదురె మీఁదన్. 106

క. అలయక పరాత్మకృత్యం, బుల మది నెఱుఁగునది దూతముఖమునఁ బరభూ
ములవృత్తాంతము లెఱుఁగఁగఁ, బలుమఱుఁ బుచ్చునది వివిధపాషండతతిన్. 107

క. నానావిహారశైలో, ద్యానసభాతీర్థదేవతాగృహమృగయా
స్థానముల కరుగునెడ మును, మానుగ శోధింప వలయు మానవపతికిన్. 108

తే. వీరు నమ్మంగఁ దగుదురు వీరు నమ్మఁ, దగరు నాఁగను వలవదు తత్త్వబుద్ధి
నెవ్వరిని విశ్వసింపక యెల్లప్రొద్దు, నాత్మరక్షాపరుం డగునది విభుండు. 109

ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధియించువిధంబున మంత్రరక్ష య
త్నమ్మునఁ జేయఁగా వలయుఁ దత్పరిరక్షణాక్తి నెల్లకా
ర్యమ్ములు సిద్ధిఁ బొందుఁ బరమార్థము మంత్రవిభేద మైనఁ గా
ర్యమ్ములు నిర్వహింపఁగ బృహస్పతి కైనను నేరఁ బోలునే. 110

క. పలుమఱు శపథంబులు నం, జలియును నభివాదనములు సేసామ్రియభా
షలు మిథ్యావినయంబులుఁ, గలయవి దుష్టస్వభావకాపురుషులకున్. 111

క. తన కిమ్మగునంతకు దు, ర్జనుఁ డిష్టుఁడపోలె నుండి సేసర్పముఁబోలెం
దన కిమ్మగుడును గఱచును, ఘనదారుణకర్మగరళకేఘనదంష్ట్రలచేన్. 112

క. కడునలుకయుఁ గూర్మ్యము నే, ర్పడ నెఱిఁగించునది వానికేఫలకాలము పె
న్నిడుగును గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు నెఱుకకేపడియెడుభంగిన్. 113

క. తటి యగునంతకు రిపుఁ దన, యటుకడఁ బెట్టికొని యుండుకేనది దటి యగుడుం
జెఱుచునది తాతిమ్మాఁదను, వఱలఁగ మృద్ఘటము నెత్తికేవైచినభంగిన్. 114

క. తన కపకారము మదిఁ జే, సిన జనుఁ డల్పుఁడని నమ్మికేచేకొని యుండం
జన దొకయించుకము ల్లయి, నను బాదతలమున నున్నకేనడవఁగ నగునే. 115

క. బాలుఁ డని తలఁచి రిపుతో, నేలిదమునఁ గలసి యునికికేయిది కార్యమె యు
త్కీలానలకణ మించుక, చాలదె కాల్పంగ నుగ్రకేశైలాటవులన్. 116

క. మొనసి యపకారిఁ గడ నిడి, కొనియుండెడుకుమతి దీర్ఘకేకుజశాఖాగ్రం
బున నుండి నిద్రవోయెడు, మనుజునకు సమానుఁ డగుఁ బ్రకేమత్తత్వమునన్.

చ. తడయక సామభేదముల కేదానములక దయతోడ నమ్మఁగా
నొడివియు సత్య మిచ్చియుఁ జకేనక జననాథకృతాపకారులం
గడఁగి వధింపఁగా ననుట కేకావ్యమతం బిది గాన యెట్టులుం
గడుకొని శత్రులం జెఱుపఁ కేగాంచుట కార్యము రాజనీతిమై. 118

వ. కావున సర్వప్రకారంబుల నపకారు లయినవారిం బరుల నయిన బాంధవుల నయి
న ననుపేక్షింపక యాత్మరక్షాపరుండ వయి దూరంబు సేసి దూషించునది యని
నకణికుమతంబు విని దుర్యోధనుండు సంతోషించి చింతాపరుండై యొక్కనాఁ
డు ధృతరాష్ట్రున కిట్లనియె. 119

దుర్యోధనుఁడు దండ్రితోఁ దనమనోదుఃఖంబు దెల్పుట.

తే. వీరు లని పాండుసుతులకుకేవెఱతు నేను, వెఱచుటకుఁ దగఁగ నిపుడుకేవిభుఁడ నీవు
పాండవజ్యేష్ఠునకుఁ బ్రీతిఁ కేబరమయితివ, రాజ్య మిచ్చితి కురువృద్ధకేరాజులొద్ద.

వ. దానంజేసి పౌరజానపదబ్రాహ్మణప్రధానవరులు ధర్మజున కనురక్తు లయి నిన్నును
భీష్ముని నాదరింపక ప్రజ్ఞాచక్షుండు రాజ్యంబు సేయ సమర్థుండు గాఁడు భీష్ముండు
సమర్థుం డయ్యును ముందర రాజ్యనివర్తనంబునందుఁ గృతప్రతిజ్ఞుం డయ్యెం గావు
నఁ బాండవజ్యేష్ఠుం డైనయుధిష్ఠిరునకు రాజ్యాభిషేకంబు సేయుద మతండు తరు
ణుం డయ్యును గుణవృద్ధుండు ధర్మశీలుండు పరాక్రమవంతు లైనతమ్ములు గలవాఁ
డు రాజ్యప్రతిష్ఠితుం డయ్యె నేని వృద్ధుల నమాత్యుల బంధుమిత్రులను దొల్లింటికం
టె మిక్కిలిగాఁ బూజార్హుల నెల్లం బూజించుఁ బితామహుం డైనభీష్ముని సపు
త్రకుం డైనధృతరాష్ట్రుని నతిభక్తి నభీష్టభోగానుభవపరులంగా సుఖం బును

చు దీనికి విదురుండు నొడంబడు నని యెప్పుడుఁ దమలో విచారింతురు దీని వింటె కర్ణశూలాయమానంబు లై నమూర్ఖప్రకృతులపలుకులు విన నోపఁ బాండవుల నిప్పరంబువలనఁ బాయునట్లుగాఁ జేయ వలయు ననినఁ గొడుకునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 121

చ. జనపతి యైనవానికిఁ బ్రచండమహాతుములాహవాంతరం
బున మృతిఁ బొంది యెండె మటి కే పుత్త్రులపైఁ దనరాజ్యభార మె
ల్లను నియమించి యేఁగి గిరికేలం దప మెప్పుడుఁ జేసి యెండెఁ గా
కనిమిషలోకభోగసుఖ కే మందఁగఁ బోలునె శాశ్వతంబుగన్. 122

వ. రా జయ్యెడువాఁడు దనరాజ్యభారంబు దాన చూచి యరయ వలయు నేను షడంగ సహితంబుగా వేదాధ్యయనంబుసేసి యర్థశాస్త్రంబులందుఁ గృతనిశ్చయుండ ను యి బలంబు గలిగియు నంగవైకల్యంబునం బరచక్రంబులకుం బ్రతివ్యూహంబులు రచియింప నేరమిం జేసి రాజ్యంబునకుఁ దగ కున్న. 123

ఉ. లోకనుతుండు పాండుఁ డమకేలుండు మహాగుణరత్నపూర్ణర
త్నాకరుఁ డత్యుదారమతి కే యంధుఁడ నై నను నన్ను రాజుఁగాఁ
జేకొని నాకు భ క్తిఁ బని కే సేయుచు సర్వజగజ్జిగీషుఁ డై
యీనుపవంశరాజ్యభర కే మింతయుఁ దాల్చెఁ బరాక్రమంబునన్. 124

క. పరచక్రపతులచే భీ, కరుఁ డై ధనరాసు లదిమి కే కప్పము గొని చె
చ్చెరఁ దెచ్చి యిచ్చి నన్నును, భరతకులశ్రేష్ఠుఁ డనిచె కే బహాయజ్ఞంబుల్. 125

వ. మఱియు వానికంటె గుణంబులు మిక్కిలి యయి జనంబులకు ననురక్తు లై పరఁ గుచున్న పాండురాజుకుమారుల నెవ్విధంబునఁ బాప నేర్తు నని దుఃఖించినధృతరాష్ట్రునకు దుర్యోధనుం డిట్లనియె. 126

సీ. పైతృకం బగులక్ష్మి కే పాండుభూపతి మున్న, తాల్చుటఁజేసి తఁ కే త్తనయుఁ డై న
ధర్మజుఁ డిప్పుడు కే దాల్చిన నాతని, తనయుండు మఱి దానిఁ కే దాల్చు మీఁద
నిప్పాటఁ బాండువంశేశుల వసుమతీ, రాజ్యార్హు లగుదురు కే రాజ్యమునకుఁ
బరువడి మే మింత కే వాసిన మాపుత్త్ర, పౌత్త్రివర్గంబునుఁ కే బాయు నింక

ఆ. నొరులఁ గొలిచి కుడువ కే నోప మేమట్లు గా, కుండ మమ్ముఁ జేయ కే నోపుదేనిఁ
బాండురాజుతోంటికే భక్తియు నప్పాండు, తనయులందు దయయుఁ కే దలఁపకుండు.

వ. ఈరాజ్యంబు మొదలింటఁగోలె భవదీయం బయినం బ్రకృతిజనులు వశ్యులు గా కున్నను గ్రమాగతం బయి మాకు నప్రయత్నలభ్యం బగుఁ దొల్లి పాండురాజు రా జై గుణంబులం బ్రజానురాగంబు వడయుటంజేసి యెల్లవారు ను ధర్మరాజురాజ్యంబు వలతురు దాని నెఱింగి కాడె దానసమ్మానంబులం బ్రకృతిజనంబులకు సంతోషంబుసేయుచు నుండుదు నిందులదుష్టజనులపక్షపాతవచనం బు లుడుగునంతకు నుపాయంబున గొంతినిం బాండవులను దదీయభృత్యామాత్య

వర్గంబుతో వారణావతంబునకుం బు త్తము మనకు రాజ్యంబు సుప్రతిష్ఠితం బై న మఱి వార లింపులకు వత్తు రనిన దుర్యోధనునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 128

తరువోజ. ఏనెల్లప్పొద్దు నాకయెడలోనఁదలఁతుకనీయభిప్రాయంబుకొ యిదిదారుణంబు
గాన వాకునకుఁ జుకొల్కఁ నతేర నోపఁకొగడఁగి పాండవుల నేకకత మెట్టు లనుప
గా నగు మఱి దీనికొగాంగేయవిదురకృపశల్యద్రోణాశ్వత్థామకొగౌతముల్ బుద్ధి
గా నొడంబడుదురె కొకాదయ్య యనినఁ కొగౌరవజ్యేష్ఠుండు కొఘనుఁ డిట్లనియె.

వ. భవదాజ్ఞాగౌరవంబున గాంగేయాదులు దీనికి నొడంబడుదురు వారు కౌరవుల కెల్ల సములై యుండియు నావారల యెట్లనిన నశ్వత్థామ నాకిష్టుం డగుటంజేసి పుత్రస్నేహంబున ద్రోణుండు నన్ను విడువఁడు భారద్వాజుని భాగిసేయునిం బాయ నేరమింజేసి కృపాచార్యుండును నాయొద్దన యుండు మఱి భీష్ముండు మధ్యస్థుం డగుటఁ బాండవులం బరిగ్రహింపఁడు విదురుండు పాండవపక్షపాతి యయ్యును నొక్కరుండు నా కహితంబు సేయ నోపండు గావున నిక్కార్యంబున దోషంబు లేదు వినిద్రకరణం బయిననాహృదయశల్యంబు నుద్ధరింపు మని ధృతరాష్ట్రు నెట్టకేని నొడంబఱిచి దుర్యోధనుం డప్పుడు. 130

క. వలను గలమంత్రివరులం, బిలిచి పృథానందనులకుఁ గొబ్రియముగ మీ రి
మ్ములవారణావతంబును, వెలయఁగఁ బొగడుండు వారుకవిని తగుల నెడన్.

వ. అని పంచిన వారును వారణావతంబు ననవరతసురభికుసుమఫలభారనమ్ర శాఖా విశాలతరువనరేఖాలంకృతం బనియును వనజలకేళీకందుకమృగయాదివివిధ విహారహారి ప్రదేశాభిశోభితం బనియును నవసుధాధౌతసౌధసుధాకరనికర ప్రభాపటలప్రధ్వంసితాసితపక్షదోషం బనియును నిరస్తదోషానుషంగమంగళమహారత్నరాజివిరాజితవిపులవిపణివీథీవిహసితాలకావిలాసం బనియును మనోరమానేక సుఖానుభోగభాగిమహాభాగజనసమృద్ధం బనియును వర్ణించి యప్పురంబునంద పాండునందనుల జాతకౌతూహలచిత్తులం జేసి యున్నఁ గొండొక కాలంబునకు ధృతరాష్ట్రుండు దుర్యోధనదుష్టవచనప్రబోధితుం డయి యొక్కనాఁడు.

{ ధృతరాష్ట్రుండు పాండవుల వారణావత నగరంబునకుం బోవ నియమించుట. }

ఉ. పాండుకుమారులం బిలువఁ గొబంచి సుహృన్నివహంబునొద్ద న
ప్పాండుఁ దలంచి నిర్గళితకొబాష్పకరాళకపోలయుగ్మఁ డై
పాండుమహీశుకంచె నతికొభక్తుల మి మ్మొకఁ డేను బంచెదం
బాండుయశోర్థులార యిది కొపథ్యమ కాఁగఁ దలంపుఁ డాత్మలోన్.

క. విదితంబుగఁ బుణ్యామర, నదీసమీపమున వారకొణావతనగరం
బది సర్వసుఖాస్పద మని, వదలక వర్ణింతు రెల్లకొవారును దానిన్.

క. మీరును గుంతియు సహపరి, వారమహామాత్యభృత్యకోవర్గుల రై నా
నారాజ్యలీలతోఁ జని, సారమతిం జేయుఁ డందు కే సతతోత్సవముల్. 135

వ. పశుపతినివాసం బయినయప్పుణ్య స్థానంబునం బొండుహితంబుగా నగణ్యగో
హిరణ్యాదిమహాదానంబుల బ్రాహ్మణతర్పణంబు సేసి యందుఁ గొండొక
కాలం బుండి వచ్చునది యని పంచిన వల్లె యని పాండవులు గాంధారీధృతరాష్ట్ర
లకు మ్రొక్కి వీడ్కొని దుర్యోధనాదుల నందఱం బ్రియపూర్వకంబుగ సంభా
వించి భీష్మద్రోణవిదురకృపాదులకు మ్రొక్కి యనేకవృద్ధబ్రాహ్మణులకు న
మస్కారంబు సేసి వారలవలన దీర్ఘాయురారోగ్య స్వస్తివచనంబులతోఁ బునర్ద
ర్శనం బయ్యెడు మని దీవనలు సేకొనుచు జననీసహితంబుగా వారణావతంబున
కు గమనోన్ముఖు లయిన. 136

క. తనవగచినకార్యము దొర, కొనుటకు ధృతరాష్ట్రపుత్రకుఁడు వెంగి పురో
చనుఁ బిలిపించి రహస్యం, బున వానికిఁ గరమునెయ్యకొమున నిట్లనియెన్. 137

తరలము. అలఘుతేజుల వారణావత కేమన్నరంబునఁ బొండవే
యులఁ బ్రియంబున నుండఁ బంచె గుకోణో త్తరుండు గురుప్రభుం
డలయ కిప్పుడ నీవు ముఁ జని కేయందు వారికి నుండఁగా
నిలయముల్ రచియింపు నీ దగుకేర్పుఁ జూతము చెచ్చెరన్. 138

వ. నాకుం బరమవిశ్వాసవిషయుండ వీ వెక్కరుండ విది యనన్యవిషయం బయినకా
ర్యంబు గావున నీవ దీనిం జేయ వలయు వాయుజవంబు లయినరాసభంబులం
బూనినయరదం బెక్కి నేఁడ చని వారణావతంబున లాక్షాసర్జకరససమ్మిశ్రం బై
ఘృతతైలార్ద్రం బయినమృత్తికాపుంజంబున నొక్కచతుశ్శాల విశాలంబుగా
నాయుధశాలసమీపంబున మనోహరంబుగా నవిరళసుధాధవళితంబుగా నిర్మించి
యందుఁ బొండవుల నునిచి వార లేమఱి నమ్మి కొండొకకాలం బుండ ని మ్మొన
లెఱుఁగ కుండ ని మ్మయినయవసరంబునం దద్గృహద్వారంబునందు దహనంబు
దరికొలిపి పగఱపంచత్వం బెటింగి రమ్ము. 139

క. ఈకార్యసిద్ధి యగుఁడును, నీకతమున నఖిలధారుణీరాజ్యము నా
కేకాధిష్ఠిత మగు నిది, నీకును నిత్యోపభోగనిలయమ కాదే. 140

వ. అని పంచినం బురోచనుం డతిత్వరితగతి నరిగి దుర్యోధనుకఱినరూపునవా
రణావతంబున లాక్షాగృహంబు రచియించు చుండె నిట యుధిష్ఠిరభీమార్జున
యములుం గ్రమంబునం దొల్లి షోడశపంచదశచతుర్దశత్రయోదశవర్ష వయస్కు
లయి శతశృంగంబున నుండి హస్తిపురంబునకు వచ్చి యందుఁ గౌరవులం గలసి
యస్త్రవిద్యలం గఱచుచుం బదుమూఁడేం డ్లుండి యపుడు ధృతరాష్ట్రునియోగం
బున వారణావతంబునకు జననీసహితంబుగాఁ బోవసమకట్టి మహాజవసత్త్వసమేతం
బులయినహయంబులంబూనినరథంబు లెక్కి ధనుర్ధరు లయి హస్తిపురంబు వెలువడు

నపు డప్పురంబునం గలబ్రాహ్మణక్షత్రియ ప్రముఖానేకజనంబులు శోకసంతప్త
హృదయు లయి. 141

సీ. ఇప్పాండుపుత్త్రుల కేలొకో ధృతరాష్ట్రుఁ, డేకత మనుపంగ నిచ్చగించె
నిది యధర్మం బని యెఱిఁగి గాంగేయుఁడు, లేల వారింపరో యెఱుఁగరొక్కొ
పితృపితామహులచే భృతపూర్వమై క్రమా, గతమైనరాజ్యంబుఁ గరమునెమ్మి
బాండుసుతజ్యేష్ఠు భరతకులశ్రేష్ఠు, ధర్మజుఁ బూన్పక ధర్మ వుడిపి

ఆ. యేల వృద్ధరాజు లెడ సేసి రో పార్థు, నరిగినెడక మనము నరిగి యతని
యున్నచోన ప్రీతి నుండుద మిం దుండ, నేల యనుచుఁ బొరు లెల్లఁ డెరలి. 140

వ. తనపిఱుందన వచ్చువారిం బ్రియపూర్వకంబున నూరార్చి పితృవచనంబు
సేయ కునికి ధర్మవిరుద్ధంబు గావున వారణావతంబునకుం బోయి వచ్చెద మని
యందఱం గ్రమ్మఱించి చను చున్నధర్మనందనుపిఱుంద నొక్కింతనేల యరిగి
విదురుం డొరులు వినియును నెఱుంగ రానివచనంబుల బహుప్రకారవచనరచనా
విశారదుం డైనయుధిష్ఠిరున కెల్ల కార్యంబులు గఱపి కొడుకులం గౌఁగిలించుకొని
కుంతిదేవికి మ్రొక్కి పాండురాజుం దలంచి బాష్పపూరితనయనుం డై క్రమ్మటి
చనియె నిటఁ గుంతియు ధర్మరాజు డాయ వచ్చి యిట్లనియె. 143

తే. విదురుఁడే తెంచి యొరులకు వినియు నెఱుఁగఁ, గానియట్లుండఁ బలికి నిగ్గఱుపెబుద్ధి
నట్ల సేయుము నంటివీ వతనిమతము, సెప్ప నగునేని నెఱుఁగంగఁ జెప్పవయ్య.

వ. అనిన నగుచుధర్మతనయుండువిదురువచనంబులయభిప్రాయంబులు దల్లి కిట్లనిచెప్పె.

ఆ. ఎల్లకార్యగతులు నెఱుఁగుదు రయినను, నెఱుఁగఁ జెప్పవలయు నెఱిఁగినంత
పనియు లేక మిమ్ముఁ బాపినకురుపతి, హితుఁడపోలె మీఁద నెగ్గుసేయు. 146

వ. కావున మీర లేమఱక విషాగ్నులవలన నప్రమాదుల నై బుద్ధి గలిగియుండునది
యని కఱపి మఱియు దుర్యోధనుచేసెడుదుష్క్రియ లిమ్ముగా నెఱిఁగి వానికిం
బ్రతీకారంబు సెప్పి పుత్తెంచెద ననియె నని చెప్పిన విని విదురబుద్ధికిఁ దమవలని
నెయ్యంబునకు సంతసిల్లుచుఁ బాండవులు గతిపయప్రయాణంబుల వారణావతం
బున కరుగునంత. 147

పాండవులు జననీసహితంబుగా వారణావతంబుఁ జేరుట.

సీ. వారణావతమునఁ వా రెల్లఁ బొండవా, గమనంబు విని సంతసమున బెరిఁగి
కర మొప్పఁ గరిరథతురగబలాఢ్యు లై, యెదురువచ్చిరి మహాముదముతోడఁ
గలయంగ గృహములఁ గలువడములు గడు, విలసిల్లె నంబరతలము గప్పి
మలయజమృగమదావిలసలిలంబుల, నిమ్ముగా నార్ద్రీకృతమ్ము లయిన

తే. యంగళుల నొప్పెఁ గర్పూరరంగవల్లు, లంగనలు గయిసేసి యుత్తుంగహార్మ్యశ
తలము లెక్కిరి తత్పురీవిలసనంబుఁ, జూచుపాండుకుమారులఁ జూచువేడ్క.

వ. పాండుకుమారులు ననేకభూసురాశీర్వాదనాదాభినందితు లై ఫాల్గునమాసంబున

శుక్లపక్షాష్టమీచంద్రోహిణినాఁడు వారణావతంబు సొచ్చి సర్వాలంకారసుందరం
బైనరాజమందిరంబుననున్నకొన్నిదినంబులకుం బురోచనుండు దనచేసినచతుశ్శాల
సకలజననయనాభిరామం బైనదానిం జూపినం జూచి పాండుసుతులు సంతసిల్లి
పురోచనశిల్పాచార్యులం బూజించి పుణ్యాహపురస్సరంబుగా గృహప్రవేశంబు సే
సి రంతం బరాభిప్రాయమాయోపాయప్రయోగవిదుం డైనధర్మతనయుండు దా
నికృత్రిమరమణీయత నుపలక్షించి యల్లన భీమున కిట్లనియె. 149

క. ఈగృహకుడ్యంబులు లా, క్షాగర్భము లాజ్యతైలగంధులు మఱి శ
స్త్రాగారసమీపము మా, యాగృహ మగు నిది యవశ్య మీ మాగ్నేయం బై. 150

క. దీని తెఱఁ గెఱిఁగినట్ల మ, హానిపుణుఁడు విదురుఁ డురువిశేషాగ్నులవలన్
మానుగ నేమఱకుం డని, తాను బ్రబోధించె నేక మీతమ నను బ్రీతిన్. 151

వ. కావున మన మిందు విశ్వసించి యుండవలవ దగ్నిభయం బగు ననిన విని భీముం
డిట్లనియె. 152

ఆ. ఇట్టి దైన మనకు నీనిం దుండఁగా నేల, యరిగి ముంద ఱున్నయేయంద యుండి
యెఱిఁగి దీనితోన యీయప్పురోచనుఁ గాల్చి, పోద మనిన ధర్మనీపుత్రుఁ డనియె. 153

క. ఎఱిఁగితిమి దీని తెఱఁ గే, మఱ కెఱుఁగనియట్లు గూఢమతి నుండుద మిం
దఱ మింద పురోచనుకృతి, నెఱి నేర్పడునంతకును వినీతాత్ములఁ మై. 154

వ. ఇప్పాపగృహప్రకారంబు మన మెఱుంగుట పురోచనుం డెఱిఁగిన దుర్యోధను
నియోగంబు విఫలంబు గా కుండ శీఘ్రకారి యై దీని దహించిన నక్కడ భీష్మ
విదురాదులు విని కోపించినం గురుకులసముద్రక్షోభం బగు మఱి దాహభయం
బున మన మొండుగడకుం బోయిన నెఱిఁగి మనయంతరంబ రోయుచు నున్న
దురాత్ముండు దుర్యోధనుండు మన కపాయంబు సేయు నెట్లనిన. 155

సీ. రాజ్యపదస్థుం డరిరాజ్యపదస్థులఁ, బఱుబలాఢ్యుఁ డరిపఱుబలుల
విపులార్థవంతుఁడు నీ విగతార్థసార్థుల, నవసరం బెఱిఁగి వాఁ డశ్రమమున
దూష్యులఁ దుదిదాఁక నీ దూషించు మనల న, న్నిష్ఠురునకు నది నీతి గాన
కావున నొరు లెఱుంగకయుండఁ గడునమ్మి, నట్టుల యుండుద మని దివంబు

తే. లెల్ల వేఁట లాడుచు రాత్రులెల్ల నుద్య, తాయతాయుధహస్తు లై యనుదినంబు
నప్పురోచను వంచించి యసఘు లుండి, ర ప్రమూదు లై పాండవు లలస్థలమున.

లాక్షాగృహదహనము.

వ. అట హస్తిపురంబున విదురుండు దుర్యోధనుదుర్మంత్రం బంతయు నిమ్ముగా
నెఱిఁగి కడువిశ్వాసి నొక్కఖనకు నతికుశలుం బొండవులపాలికిం బుత్తెంచిన
వాఁడును వచ్చి రహస్యంబునం బొండవులం గని తన్ను నమ్మునట్లుగా విదురు
సాభిజ్ఞానవచనంబు లెఱిఁగించి యీకృష్ణచతుర్దశినాఁటిరాత్రి పురోచనుండు ల
క్కయింట దహనంబు దరికొల్పుం గావున నిందుండి మీకు వెలువడి పోవునట్టి

యుపాయంబు మారాజునియోగంబునం జేయ వచ్చితి నని చెప్పి లక్కయిల్లు వెలువడునట్లుగా నొక్కబిలంబు నెవ్వరు నెఱుంగ కుండం జేసి వారల కెఱింగించిన భీముండు దాని నిమ్ముగా శోధించి యెఱింగి యుండునంత. 157

క. ధనదానములను బ్రియభో, జనదానములను విశిష్టసద్ద్విజ తతులం
దనువుచు నుండఁగఁ దత్పుర, మున షణ్మాసములు భరతముఖ్యుల కరిగెన్. 158

వ. ఆకృష్ణచతుర్దశినాఁడు కుంతీదేవి పురంబునం గలపుణ్యాంగనల కెల్ల నిష్టాన్నదానంబులం దుష్టి సేసి దేవపూజ గావించి యున్నెడం బురోచనుపంపిననిషాదవనిత సపుత్ర యై బహువిధవన్యమూలఫలంబులు దెచ్చి యిచ్చుచుం గుంతీదేవిం బాయక సేవించి పాండవకృత్యంబులు నిత్యంబును నెఱింగించు చుండెడునది నాఁటిరాత్రియుత్సవంబునం గాలచోదిత యై తానునుం దనయేవురుగొడుకులు నధికమధుపానమదంబున మెయి యెఱుంగక లక్కయింటిపక్కంబున నిద్రవోయి ననర్ధరాత్రంబునప్పుడు భీముండు మేల్కని పురోచనుకంటె ముందర తాన యుత్సహించి వానిశయనగృహద్వారంబున ఘోరానలంబు దరికొలిపి చెచ్చెరఁ దల్లిని నన్నను దమ్ములను బిలంబులోని కనిచి యాయుధాగారంబుతోడన లాక్షాగారంబు హుతాశనున కశనంబు సేసి ఖనకునకుం దమకుశలగమనం బెఱింగించి బిలప్రవిష్టుం డయి కుంతిని ధర్మార్జునయమళసహదేవులను బిలంబు వెలువరించి తోడ్కొని చనునప్పుడు. 159

సీ కడునిద్రఁ గానమిం కే దొడరుచు వడిగొని, నడవంగ నేరక కే తడయు చున్న
నెఱిఁగి చెచ్చెరఁ దల్లి కే నఱికడ నిడి ధర్మ, సుతవిజయులఁ దనకే వితతబాహు
యమళంబు నెక్కించికే యముల నుత్సంగంబు, లెక్కించికొని భీముఁకేడక్కజముగ
నరిగెడురయమునఁ కే దరులు సొల్వడి మొగ్గఁ, బదఘట్టనంబులఁ కే జదిసి తూలు
ఆ. నుఱుముగాఁగ నిట్లు కే నెఱయంగ సత్త్వంబు, మెఱసి రాతిరెల్ల కే నుఱక పవన
తనయుఁ డరిగెఁ బవలు కే సనినట్లు చీకటి, యనక ముండ్లు గండ్లు కే ననక తెరలి.

వ. ఇట వారణావతంబున. 161

చ. అనుపమనిత్యసత్యరతు కై లై వినయాన్వితు లై నపాండునం
దనులకు ధర్మమూర్తులకు కే ధర్ము వెఱుంగక యిట్లు లెగ్గు సే
సినధృతరాష్ట్రజాధము నకే శేషసుహృత్సుతబంధుదాహసూ
చన మయి లక్కయిల్లతికృకే శానుశిఖాహతిఁ గ్రాఁగె గ్రక్కునన్. 162

వ. తదనంతరంబ ప్రభాతసమయం బగుడును. 163

చ. అతిదురితక్రియాభిరతుఁ కై డై నపురోచనుతోడ భస్మసా
త్కృత మయి చెడ్డతద్విపులకే హముఁ దత్క్షణదగ్ధ మైనయా
కృతకవిభూతిజాతుషనికే తనముఁ బటి శస్త్రవేశ్మముఁ
ధృతి సెడి చూడఁగా నరుగుకే దెంచి జనుల్ గడుసంభ్రమంబుతోన్. 164

మధ్యాక్కర. ప్రో వైనభస్మంబు వాయఁ ద్రోచి యగ్బూబ్బాదిలో నడఁగి
యేపురు గొడుకులతోడ నం దొక్కఁ డయింతి యత్యుగ్ర
పావకదగ్ధ యై యున్నఁ జూచి యగ్గిప్పారులు దాని
భావించి కుంతియు సుతులు నని శోకపరవశ లగుచు. 165

మ. బలవంతుల్ భరతాన్వయస్థితికరుల్ గ్ భాస్వద్భుజావీర్యని
ర్దళితారాతులు భూరిభూభరమహోగ్రధారేయకుల్ పాండవే
యులు నిష్కారణ మిట్లు వచ్చి ధృతరాగ్ట్రోపాయమాయోత్థిత
జ్వలనజ్వాలలఁ గ్రుగిరే యనుచు సంగ్జాతార్తు లై రెంతయున్. 166

వ. అంత విదుర ప్రేషితుం డయినఖనకుండు పౌరులం గలసి భస్మంబు వాయఁ ద్రోచు
వాఁడపోలె నెవ్వరు నెఱుంగకుండఁ దనచేసినబిలంబుద్వారంబు గప్పి లక్కయిం
ట నొక్కనిషాదవనిత యేపురు గొడుకులతో దగ్ధ యగుట యెఱింగి గజపు
రంబునకుం జని తద్వృత్తాంతంబును బాండవులకుశలగమనంబును విదురునకుం జె
ప్పి నిట వారణావతమ్మునవా రెల్ల నిట్టిదారుణంబు దుర్యోధనకారితంబ కా నె
ఱింగి శోకించి కుంతీపాండవులపంచత్వంబు ధృతరాష్ట్రునకుం జెప్పి పుచ్చిన. 167

{పాండవులు లక్కయింటఁ జచ్చిరని
ధృతరాష్ట్రుండు దుఃఖించుట.}

ఉ. బాధితశత్రువర్గ లగుపాండుకుమారులదుఃఖవార్త మ
ర్త్యాధము లైనసౌబలదిగ్నాధిపసూనులయొద్ద నప్డు దు
ర్యోధనుఁ డాది గాఁగ సుతులున్నసభ వినిదుఃఖితాత్ముఁ డై
యాధృతరాష్ట్రుఁ డా లజుచిగిన ట్లజుచెఁ వివిధప్రలాపుఁ డై. 168

వ. మఱియు గాంధారిందొట్టి దేవీజనులయాక్రందనధ్వను లంతఃపురంబున నెగసె
భీష్మాదికురువృద్ధులును విప్రులుం బౌరులును శోకాక్రాంతు లయిరి విదురుండు
పాండవులకుశలస్థితి యెఱింగియు నెఱుంగనియట్లుండఱుం గలసి దుఃఖితుండపోలె
నుండె నంత ధృతరాష్ట్రుండు గొడుకులుం దానును బాంధవులును గుంతీపాండ
వుల కుదక దానంబు సేసి సంస్కారాదిపరలోక క్రియలు గంగాతీరంబునం జేయ
సమకట్టించి తగువారి బ్రాహ్మణుల నపారధనంబులతోడం బుచ్చిన. 169

క. మతిఁ బాండుకుమారులపం, చత విని దుర్యోధనుండు గ్ సంతసపడియెఁ
హితుఁ డయినపురోచనుపం, చత కెంతయు జాతదుఃఖగ్సంచలుఁ డయ్యెన్.

వ. అటఁ బాండవులును భాగీరథి లంఘించి దక్షిణాభిముఖు లయి మారుతమార్తాండ
మరీచిగోచరంబు గానిగహనంబున నరుగుచు నధికతృట్క్షుత్పిపాసాపరవశు లయి నడ
వ నోపక యున్న నెప్పటియట్ల యందఱు నె త్తికొని వాయుతనయుండు వాయువేగం
బునఁ జని సాయాహ్నంబున నొక్కవటమహీజాతశీతలశిలాతలంబున నునిచి దాని
యగ్రవిటపం బెక్కి నీ రారయు చున్నంత ననతిదూరంబున. 171

మ. ప్రమదాపాదిపయఃప్రపూర్ణ మిదియో కపద్మాకరం బంచుఁ ద
త్కమలామోదసుగంధమారుతము వీఁకక్ము న్నెటిం గించె న
న్నిమణా బిల్చె సరోవరం బనిలజుక్ కరాజీవరాజీవస
త్తనుదాళిప్రజచక్రవాకబకహంసక్రాంచనాదంబులన్. 172

వ. ఆదిక్కున కాక్షణంబ యరిగి యక్కొలను గని యందుఁ గృతావగాహనుం డై క
డుపు నిండ నీళ్లు ద్రావి యచ్చిద్రకమలపత్రపుటికల నీళ్లు గొని భీముండు గ్రమ్మ
ఱి వచ్చునంత. 173

క. ధరణీదిశాప్తసారిత, గురుకరనికరంబు లుడిచికొని దీర్ఘనిరం
తరగతి ఖిన్నుఁడపోలెను, హరిదశ్వుఁడు విశ్రమించె కనస్తాద్రిదరిన్. 174

ఉ. అంబురుహాప్తుఁ డస్తశిఖరాంతరితుం డగుడుక్ సమస్తజీ
వంబులు నెల్లచో నిజనివాసముఁ బొందునెడం దమిస్రపుం
జంబులు వ్రాలె వెల్వడియె శైలవిశాలగుహాలినుండి నా
గంబులయూథముల్ సరసగాహసపరిగ్రహణోత్సుకంబు లై. 175

భీముఁడు నిద్రితు లైనజసనీసోదరులం జూచి చింతిల్లుట.

వ. భీమసేనుండును దద్వటవృక్షంబు క్రింద నధికపథశ్రాంతు లయి పయిపుట్టంబులు
పఱచుకొని తమబాహుదండంబులు దలగడలుగా నిద్రితు లయి యున్నసహో
దరులం దల్లినిం జూచి పరమదుఃఖితుం డై యాత్మగతంబున. 176

క. త్రిభువనసామ్రాజ్యశ్రీ, ప్రభుఁ డగుధర్మాత్మజుండు కప్రాకృతజనున
ట్లభిరూక్షతలంబున ని, ట్లభిభూతుం డగునె నిద్ర కనతిఖిన్నుం డై. 177

సీ. కుంతిభోజాధిపుకీకూఁతురు వసుదేవు, చెలియలు మఱియు విచిత్రవీర్య
కోడలు కారవకీకులవిభూషణుఁ డైన, పాండుమహాదేవి కపరమధర్మ
పరు లైనకొడుకులఁ కబడసినయది పుష్ప, సుకుమారతరమూర్తి కశుచిపరార్థ్య
శయనతలంబున కశయనించియును నిద్ర, వ్రోవనియది డప్పిఁ కబొంది కటికి

ఆ. నేలఁ గండ్లు లొత్త కనిద్ర వ్రోయినయది, తల్లికంటె నిద్రఁ కదగిలి సుతులు
వాల్మగముల ఘోరకీవన మని వగవక, మఱచియుండి రేమి కమాడ్కి యొకొ్క.

వ. వీరికి నిద్రాభంగము సేయ నోపఁ దమకుం దార మేల్కని నీళ్లు ద్రావుదురుగాక
యని యక్కమలపత్రపుటికల నీళ్లిమ్ముగా సంగ్రహించి వెండియుం దనమనంబున.

క. ఖలుఁ డై ధృతరాష్ట్రుఁడు పు, త్రులు దానును గూడి మమ్ము కదూరస్థులఁగా
నిలు వెలువరించి లాక్షా, నిలయంబునఁ జొనిపెఁ బాపకనిష్ఠితబుద్ధిన్. 180

క. కులపాంసను లై యహితం, బులు సేయుచు నుండుచుట్టకములఁ బొందక యి
మ్ముల నుండువాఁడ పుణ్యుఁడు, వెలయఁగ గ్రామస్థి లై కవృక్షమపోలెన్. 181

క. పరహితఫలవంతులు సు, స్థిరమూలాన్వితు లపాపకధీరతులు పర

స్వరసంశ్రయమున జీవిం, తురు మనుజులు వనములోనిఁ ద్రుమములపోలెన్.

వ. అని ధృతరాష్ట్రబాంధవత్వంబు నిందించుచు నిబిడాంధకారనీరంధ్రంబు లయిన దిశలు సూచి యున్నంత జనరభసంబు దవ్వుల వీతెంచిన ముందటం బురంబు గలుగ వలయు నిచ్చోట నేమటియునికి యుచితంబు గా దని. 183

క. ఆకాననాంతరంబునఁ, బ్రాకటభుజవిక్రముండు పాండవనవ్ర
ప్రాకారుఁడు జా ముండెను, శోకమనస్కుఁడయి పవనసూనుం డంతన్. 184

వ. తత్సమీపంబున బొలసాలతరుషండమండపంబున నుండి హిడింబుం డనునొక్క రక్కసుండు వారి దవ్వులం జూచి మై వెంచి రూక్షకేశంబులు విద్రిచి యావులించి నీల్గి నీరసవన్యమృగమాంసఖాదనజాతనిర్వేదనపరుండ నయి పెద్దకాలంబునకు మానవమాంసం బాస్వాదింపం గంటి నని తనచెలియలి హిడింబ యను దానిం బిలిచి యిట్లనియె. 185

ఉ. ఇందుల కిమ్మెయిన్ మనుజు లేలెన్నఁడు వత్తురె వచ్చిరేని నా
నందముఁ బొంది నిర్భయముగాఁ శయనింతురె యిట్లు నంటయిల్
గుందెలు సొచ్చె వేగ చనిగోమలి వారలఁ జంపి తెచ్చి నా
కొందఁగ వండి పెట్టుము రసోత్కటమానవమాంసఖండముల్. 186

హిడింబ భీమసేనునిం జూచి మోహించుట.

వ. అని పనిచిన నదియును నతిత్వరితగతిం జని ముందర వారల డాయ శంకించి యొక్కవృక్షంబుమఱువునం గొంతప్పొద్దుండి. 187

మ. పనజాతాయతనేత్ర నున్నతబృహద్వక్షస్థలుల్ సింహసం
హననుం బొండవసింహముల్ హృదయజన్మాకారు నుద్యన్మహా
శనికల్పస్థిరబాహుఁ జూచుచు మనోజాతాగ్నిసంజాతవే
దన మై రాఁకసి కామరూపధర మర్త్యస్త్రీస్వరూపంబుతోన్. 188

క. విలసబహురత్నరుచిశో, భితభూషణములు వెలుంగఁ బెడఁ గగునవపు
ష్పితజంగమలతక్రియ ను, న్నతకుచ సనుదెంచెఁ బవనసునందను డాయన్. 189

క. రమణి నిజభ్రాతృనియో, గముఁ దలఁపక యపుడు భీముఁ గదిసెఁ బతిన్నే
హమ కామినులకు బలవం, తము వెఱనెయ్యములు వేయుఁ దత్సదృశములే.

వ. ఇట్లు మన్మథవ్యథాశిథిలితమానమానస యయి తనయొద్దకు వచ్చుదానిం బవమానసూనుం డవమానపూర్వకంబున నీ వెందులదాన వింతప్పొద్దేల వచ్చి తెట వ్రాయె డెడ గలిగి పొ మ్మనిన విని హిడింబ యిట్లనియె. 191

క. జననుత యేను హిడింబుం, డనురాకుసుచెలియలం బ్రియంబున నినుఁ జూ
చినయప్పటఁ గోలెను గడు, మనోభవనిపీడ్యమానమానస నయితిన్. 192

క. నాకుఁ బతి వయిన నిన్నుం, జేకొని మాయన్న యెగ్గు సేయక కాచుఁ

నాకు మఱి నీవ పతివి గు, ణాకర యిజ్జన్మమున మహాస్నేహమునన్. 193

చ. ఉఱుఁడు సురేంద్రు నైన బలియుండు హిడింబుఁడు వానిఘాతికిఁ
వెఱవనివారలుం గలరె వీరలు ముంద రెఱుంగ రక్కటా
యెఱిఁగిర యేని నిట్లు దమయిండుల నుండినయట్లు మెచ్చ కే
మఱి శయనింతురే కడుఁ బ్రమాదము సేసిరి బుద్ధిహీను లై. 194

వ. ఇది హిడింబువనంబు దీనిం జొచ్చి వెలువడుట జముకుత్తుకఁ జొచ్చి వెలువడునట్ల
యాతం డింతకు వచ్చు వీరితోడి దేమి నీవు నాకుం బతి వై ప్రాణంబు రక్షించు
కొని నావలన నిష్టోపభోగంబు లందు మేనును గామచారిణిని నీ కిష్టం బై న
చోటికి నిన్నుఁ దోడ్కొని పోవ నేర్తు ననిన దానికి భీముం డిట్లనియె. 195

క. విను బేల యెట్టికష్టుఁడుఁ, దనపురుషగుణంబు సెడఁగఁ దగిలినిదోఁబు
ట్టినవారి విడిచి రాగం, బునఁ జపలస్త్రీసుఖంబు కై వ్రుందునె చెపుమా. 196

వ. అనిన విని హిడింబ వీరి నిందఱి రక్షించుట నీకుఁ బ్రియం బేని యప్పురుషా
దుండు రాకుండ ముందర వీరి నెత్తికొని పోయెద వీరినందఱుం బ్రబోధింపు మనిన
భీముం డిట్లనియె. 197

తే. అధికవీరుండు రక్కసుఁ డరుగుదెంచు, ననిమనంబున భయ మంది వనజనేత్ర
వీరి సుఖసుప్తు లై యున్నవారి నిద్ర, సెడఁగ బోధింప నోప నాకడిమి వినుము. 198

ఉ. క్రచ్చఱ నొక్కరక్కసుఁడ కాఁడు సురాసురు లెల్ల నొక్కఁ డై
వచ్చిన నీవ చూడఁగ నవార్యబలోన్నతిఁ జేసి వారలఁ
వ్రచ్చి వధింతుఁ గాక యిటు వచ్చి శ్రమంపడి యున్ననిచ్చటఁ
మె చ్చగు వీరి దైనసుఖనిద్రకు భంగము సేయ నేర్తునే. 199

వ. పెక్కులు వలుకక యూరక్కసు రాఁ బనుపు మని భీమసేనుండు విజృంభించి
పలుకు చున్నంత నట హిడింబుండు హిడింబ మసలుటకుఁ మహాగ్రోధానల
జ్వలితచిత్తుం డయి. 200

సీ. కాలమేఘంబునుబోలె విశాల మై, నీల మై దేహంబు గ్రాలు చుండ
ఘనతటిల్లతలయ ట్లెనిమిదిదంష్ట్రలు, మెఱవంగఁ బండులు గొఱికి చెలుచ
నతిరోషలోహితాయతవృత్తనేత్రముల్, దిరుగంగఁ బెట్టుచుఁ బరుషకేశ
జాలంబు గాడ్పునఁ దూలంగఁ గాలోప, మానుఁ డై చను దెంచి మానుషాదుఁ

ఆ. డనుజఁ జూచి కష్టమనుజులఁ గూడి నా, పనుపు సేయ కుండఁ జనునె నీకు
ననుచు నుదరి పలుక వినిహిడింబయుఁ గడు, వెఱచి భీమసేనుఁ డిట్లు సొచ్చె. 201

భీమసేనహిడింబాసురులయుద్ధము.

ఉ. పన్నగవైరివిక్రముఁడు పాండవసింహుఁడు దానిఁ జూచి మీ
యన్నను నన్నుఁ జూడుము భయంపడ కుండుమ యంచు వాని న

త్యున్నతుఁ దాఁకి రాక్షస వధోచిత నీబలగర్వ మీదఁగా
నిన్ను వధించి యివ్వనము నే నెట్టన చేసెద నిర్భయంబుగాన్. 202

క. చక్క నగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ బెరిఁగి యియ్య నే యగు నిప్పుడు నీ
యుక్కను బీరముఁ జూచెదఁ, జిక్కన నిల్వ మని కడు విజృంభించి వడిన్.

క. చే సమరికొంచుఁ బొడుచువఁగ, డాసినఁ దద్భుజముతోడ నే డగ్గఱిఁగ జయో
ద్యాసి యయి పట్టికొనియె మ, హాసత్త్వుఁడు భీమసేనుఁ డమ్మనుజాదున్. 204

క. నిరుపద్రవసుఖనిద్రా, నిరతాత్మకు లయినవీరి నిద్రకు నస్మ
చ్చరణభుజఘాతశబ్దం, బరుదుగ విఘ్నంబు సేయ నే నని వగచి మదిన్. 205

క. వడముడి యూరక్కసు న, య్యెడ కష్టధనుఃప్రమాణ నే మెడ గలుగఁగ నె
వ్వఁడి నీఁడ్చె నల్పమృగమును, విడువక గజవైరి యీడ్చు నేవిధమునఁ బెలుచన్.

చ. చరణహతిఁ బ్రతాతరులు నే సాల్వఁడి జర్జరితంబు లై మహిం
దొరఁగఁగ నిట్టు లొండొరులఁ దోడ మదోద్ధతషష్టిహాయన
ద్విరదములట్లు ఘోరరణవీరులు సేసిరి మల్లయుద్ధ ము
ద్ధురబలు లై సమీరణసుతుండు హిడింబుఁడుఁ దద్వనంబునన్. 207

క. భూరిపదఘాతజాతధ, రారేణుప్రకరధూసరీకృతశరీరకు లై
వా రిద్దఱు నొప్పిరి నీ, హారచ్ఛన్నంబు లయినయెయద్రులవ్రాలెన్. 208

క. ఆరాక్షసుండు భీము న, పారభుజాబంధనమున నే బంధించి మహా
ధీరధ్వని రోదోంతర, పూరిత మగునట్లు గాఁగ నే బొబ్బిడి యార్చెన్. 209

వ. అమ్మహాధ్వని విని కుంతియుఁ గొడుకులును మేల్కని తమసమీపంబున నతి
మానుషం బై నరూపసౌందర్యంబులతో నున్నహిడింబం జూచి యిది వనదేవత
యో సురకన్యయో యనుచు విస్మయం బంది రంత గుంతి శాంతవచనంబుల
నీ వెవ్వరిదాన విట కేల వచ్చి తని యడిగిన నదియిట్లనియె. 210

సీ. నీలజీమూతంబునీలీల నాక్షేపించి, నల్ల నై తోఁచెంచునల్లగృహము
గలహిడింబుం డనునబలితంపురక్కసు, చెలియల నాతండు నే వెలయ మీకు
రోయక యహితంబునేయ నట బంచినఁ, జనుదెంచి యేను మీనితనయునందు
బతిబుద్ధిఁ దాల్చి యునస్మతమన్మథార్త నై, మసలితి మసలిన నే ననుర వచ్చి
తే. యలిగి మీతోడ నన్ననునే గలయఁ బట్టి,మ్రింగ నున్న నయ్యసురతోఁ డడం గడంగి
మల్లయుద్ధంబు సేయుచునల్లచోట,నున్న వాఁడు మీసుతుఁడు దనిర్వోన్నతుండు.

వ. నన్నును మిమ్మును నుద్ధరించి యూరక్కసు నుక్కడంగ నశ్రమంబున నిప్పుడ
చంపుం జూడుం డనిన నందఱు లేచి యుద్ధతు లై మల్లయుద్ధంబు సేయు చున్న
భీమహిడింబులం జూచి రంత నచ్చోటికిం జని యర్జునుండు భీమసేనున కిట్లనియె.

ఉ. తూర్పరుణాంబు గాఁ దొడఁగె నే దుష్టనిశాచరవేళ యయ్యెడున్
మార్పము కాలయాపన మనేమర్పక యిప్పిశితాశిఁ బట్టి పా

లార్వఁగనేల నావుడు బలాఢ్యుఁడు భీముఁడు మల్లవిద్య నే
ర్పేర్పడఁగా హిడింబు బలహీనపరాక్రముఁ జేసెఁ జెచ్చెరన్. 213

క. వడి ననురవాత ముక్కున, నుడుగక రక్తప్రవాహ మొలుకఁగ నలుకం
గడకాలు వట్టి వానిని, మడవక పవనజుఁడు నూఁకుమూఁకులు వీచెన్. 214

ఆ. లావు సెడఁగ నిట్లు వీవంగఁ బడి గత, జీవుఁ డయినయసురఁ జిక్కఁ బట్టి
నేలఁ బెట్టి వాని కోలెమ్ము బ్రల్లన, విఱిచి నడుము ద్రుంచి వీచి వైచె. 215

వ. అట్టిచిత్రవధం జూచి చిత్రీయమాణచిత్తు లై భీమసేనుపరాక్రమంబు వ్రేగడుచు
నందఱు హిడింబానుగమ్యమాను లై చని రట్లరుగునెడ భీముండు హిడింబరాక
కొడంబడక రాక్షసులు వైరంబుఁ దలంచి మాయలు సేయుదురు కావున నీవు
మాతోడ రా వలవదు నిన్ను విశ్వసింపము నీవును మాయన్న ఖ్యాయిన తెరువునన
పొమ్మనిన నది భయంపడి వడవడ వడంకు చున్న దానిం జూచి కరుణారసార్ద్ర
చిత్తుం డయి ధర్మరాజు భీమున కిట్లనియె. 216

తే. వధకు నర్హుఁడై వచ్చినవానిఁ జంపి, తదియు ధర్మ్మవ యిది చాల నబల దీని
కలుగఁ జన దాత్మరక్షకు నగ్గలంబు, ధర్మరక్షయ యుత్తమోత్తమార్థికులకు. 217

క. ఆపద యయినను ధర్మ్మవ, ప్రాపుగ రక్షింప వలయుఁ బరమార్థము ధ
ర్మాపాయమ తార్థికులకు, నాపద జన్మాంతరమున ననుగత మగుటన్. 218

వ. దీనియందు రాక్షసభావం బుపలక్షింప వలవదు మాకు నాత్మీయబుద్ధియ యుండు
నని న హిడింబ ధర్మరాజునకుం గుంతిదేవికిని మ్రొక్కి యేకాంతంబు కుంతి కిట్ల
నియె నవ్వా సర్వప్రాణులకు సామాన్యం బయ్యును మనోజరాగంబు వనితల
కసహ్యం బయి విశేషం బయి యుండు నేను వృకోదరునిమిత్తంబు మదనబాణబా
ధిత నయి నాచుట్టంబులనుం జెలులను విడిచితి నాయిష్టంబు మీరు గావింపని
నాఁ డప్పుడ ప్రాణంబులు విడుతు నన్ను రక్షించిన మీకు నిష్టంబు లయిన దాని
నెల్లం దలంచి చేయుదు నిమ్ము గానియెడల మి మ్మందఱ నెత్తికొని మీ మెచ్చిన
చోటికిఁ బోవ నేర్తు నాపలుకులు నమ్మునది యే నతీతానాగతవర్తమానంబు
లెల్లను డెల్లంబుగా నెఱుంగుదు వలయునేని ననాగతంబు సెప్పెద వినుండు
ముందట నొక్కసరోవరంబును నొక్కవనస్పతియునుం గల వవి రెండును శాలి
హోత్రుం డనుమహాముని చేతం దపఃప్రభావంబునం బడయంబడినయవి యొక్కొ
లనినీళ్లు ద్రావినవారికి నెన్నండును నాఁకలియును నీరువట్టును లే వవ్వనస్పతియు
శీతవాతాతపవర్షంబులవలన రక్షించు మీర లం దున్న మీకడకుఁ గృష్ణుఁడై వ్య
పాయనుండు వచ్చి మీకు హితోపదేశంబు సేయు నని చెప్పిన. 219

క. విని కుంతియుఁ బాండవులును, మనమున విస్మయముపడి సగౌరవసభావం
బున దాని దివ్యవనితయ, యని తద్దయు నాదరించి రప్పుడు కరుణన్. 220

వ.అంత దానివినయంబునకు ననాగతం బెఱుంగుటకు సంతసిల్లికుంతి భీమున కిట్లనియె.

క. అన్న యిది ధర్మ్మ వని మీ, యన్నను నన్నును నతిప్రియంబున నెదలో
మన్నించి యేమి వనిచిన, గ్రన్నన మీపనుపు సేయఁ గడఁగుము బుద్ధిన్ .222

క. ఇది పరమసాధ్వి దీనిని, మది నొండుగఁ దలఁప వలదు గీ మానుగఁ బుత్రో
భ్యుదయ మగుఁ బొండుహితముగ, నిది కార్యమ యని పరిగ్రహింపుము నెమ్మిన్.

వ. అని భీమసేను నొడంబఱిచి హిడింబ కనురాగంబుగాఁ జెప్పి నీవు శుచి వయి యుత్తమస్త్రీగుణంబులు దాల్చి భీమునకు మనఃప్రియంబు సేయుము పగ ల్లెల్లను మీయిష్టంబున విహరించి రాత్రులు మాయొద్దన యుండునది యని నియమించిన భీముండును బుత్రజన్మం బగునంతకు దీని మీవచనంబునఁ బరిగ్రహించెద నని వారలసమక్షంబున సమయంబు సేసె నంతఁ బాండవులు జననీసహితంబు శాలిహోత్రునాశ్రమంబునకుం జని ప్రభాతసమయం బక్కొలనఁ గృతస్నానులయి సంధ్యావందనంబులు దీర్చి శాలిహోత్రుచేతం బూజితులయి తద్వనస్పతితలంబున విశ్రమించి విగతక్షుత్పిపాసులై సుఖం బున్నంత. 224

పాండవులకు వ్యాసుఁడు హితోపదేశంబు సేయుట.

ఉ. పుణ్యతపోమయుండు మునిపూజ్యుఁడు బ్రహ్మసమప్రభుండు బ్ర
హ్మణ్యుఁడు ప్రావృషేణ్యజలదాసితవర్ణుఁడశేషకిల్బిషా
రణ్యదవానలుం డగుపరాశరనందనుఁ డేగుదెంచెఁ ద
త్పుణ్యచయస్వరూపమునుఁబోలెఁ గరంబు మనోముదంబుగన్. 225

వ. ఇట్లు వచ్చినవ్యాసమునీంద్రునకు నందఱు నతిభక్తి నమస్కరించి యాసనార్ఘ్యాదివిధులం బూజించి యున్న వారలం గరుణార్ద్రదృష్టిం జూచి కృష్ణద్వైపాయనుం డిట్లనియె. 226

పద్మకము. కొడుకుపల్కు వినిఁ గూడదు నాక దురాత్ముఁ డై
కడఁగి మీకు నపకారము సేసి ధరిత్రి వె
ల్వడఁగఁ బంచెఁ గడుఁ బాపమతిక్ ధృతరాష్ట్రుఁ డె
య్యెడల దుర్జనులఁ నేమఱి నమ్మఁగఁ బోలునే. 227

వ. దీని నెఱింగి మీకు హితోపదేశంబు సేయ వచ్చితి నిఖిలధర్మ్మవిదుల రయి వినీతుల రయినమీకు బాంధవవియోజనం బయినయాకర్మ్మంబు పురాకృతంబు దీనికి శోకింప వలవదు కొండొకకాలంబునకు మీరును బాంధవులునుం గలసి యెప్పటియట్ల రాజ్యంబు సేయుదు రిది శాలిహోత్రుతపఃప్రభావంబున నైనకొలను దీని జలంబు లుపయోగించినవారికి బుభుక్షాపిపాసలు లే వివ్వనస్పతియును శీతవాతాతపవర్షంబులవలన రక్షించు నిం దొరు లెఱుంగకుండఁ గార్యార్థులై కతిపయదినంబు లుండి యేకచక్రపురంబున కేగి యందు బ్రాహ్మణభావంబున బ్రాహ్మ

ణగోష్ఠి నుండి నారాక ప్రతీక్షించి యుండునది యని కఱపి తనకు వినయావనతు
లయి కృతాంజలు లయినమనుమల దీవించి కౌగిలించుకొని బాష్పపూరితనయన
యయి మొక్కి-యున్నకోడలి నూరార్చి నీకొడుకు ధర్మనిత్యుండీయుధిష్ఠిరుండు
నారాయణభుజంబులంబోని తననలువురు దమ్ములబలంబున సర్వపార్థివుల శాసించి
సార్వభౌముం డై రాజసూయాశ్వమేధాదిక్రతువులు సేసి పిత్రృవై తామహం బైన
రాజ్యలక్ష్మి ననుభవించుచుం గురుకులంబు నెల్ల బవిత్రంబు సేయు నని శోకోప
శమనంబుఁ జేసి హిడింబం జూచి దీనిపేరు కమలపాలిక యిది భీమునకు వశవర్తిని
యయి పరిచరించి మహాసత్త్వం డయినకొడుకుం గాంచు నాతండు మి మ్మందఱి
నాపద్విషయంబున నుద్ధరించు నని చెప్పి మునివరుండు దిరోహితుం డైన. 228

క. అమ్మునివరుకఱపినమా, ర్గమ్మునఁ బొండవులు విగతకల్మషు లవిపా
దమ్మున సుఖ ముండిరి విన, య మ్మెప్పుగ శాలిహోత్రుకేనాశ్రమభూమిన్. 229

వ. అంత. 230

చ. పవనతనూజుఁ డక్కమలపాలిక చేత వినీతుఁ డై మహా
ర్ణవవృతభూమిలోఁ గలవనంబుల హంసబలాకసారసా
రవరుచిరాపగావరసరఃపులినంబులఁ బర్వతంబులఁ
వివిధవిహారుఁ డై యనుభవించె నభీష్టమనోజభోగముల్. 231

హిడింబయందు ఘటోత్కచుండు పుట్టుట.

చ. నరవరుఁ డైన భీమువలనం బ్రభవించె హిడింబకుఁ గుతుం
డురుతరభీమరూపుఁడు ఘటోత్కచనాముఁడు విస్ఫురద్భయం
కరవదనంబు శంఖనిభకర్ణములుఁ బిక్కటిళ్ళులుం బయో
ధరవరవర్ణముఁ బికటకేదారుణదంష్ట్రలు నొప్ప చుండఁగన్. 232

వ. ఇట్లు సద్యోగర్భంబునం గామరూపధరుం డైనఘటోత్కచుండు పుట్టి తత్క్షణంబ
నవయౌవనుండును ననేకాస్త్రశస్త్రకుశలుండును నపరిమితరాక్షసపిశాచబలపరి
వృతుండును నై తల్లిదండ్రులకుం గుంతీదేవికి మొక్కిన నగ్రనందనుం డగుట
నందఱును గరంబు గారవంబునఁ గొనియాడం గొన్నిదినంబు లుండి యొక్కనాఁ
డంజలిపుటఘటితమస్తకుం డయి తండ్రుల కిట్లనియె రాక్షసపిశాచబలంబుల
తోడ నాయిమ్ముల నుండెదం బని గలయప్పుడు నన్నుఁ దలంచునది యప్పుడ వత్తు
నని తల్లిం దోడ్కొని యుత్తరాభిముఖుం డయి యరిగె నిటఁ బొండవులును
శాలిహోత్రునొద్ద ననేకధర్మశాస్త్రనీతిశాస్త్రంబు లభ్యసించి యమునివరు వీ
డ్కొని చని విదర్భమత్స్యత్రిగర్త కీచకవిషయంబులు గడచి యేకచక్రం బను
నగ్రహారంబు గని. 233

క. లలితజటాజినకుశవ, ల్కలధరు లై వేద మొప్పుగాఁ జదువుచు ని
మ్ముల బ్రహ్మచారివృత్తిని, వెలయఁగ నం దుండి రొక్కవిప్రగృహమునన్.

క. ధృతిఁ జదువుచు భిక్షార్థము, ప్రతిగృహముల కరుగు చున్నఁ బ్రభవ్యుల మూన
వ్రతులం బ్రీతులఁ జేసిరి, సతతము నందులగృహస్థసద్ద్విజులు దయన్. 235

క. జలజప్రియతేజుల యవి, రలవీరుల ధరణివలయరాజ్యశ్రీయో
గ్యుల ని ట్లిలోలోఁ భిక్షా, శులఁ జేసె విధాతృఁ డంచు శోకింప జనుల్. 236

క. పరమాన్నభైక్షభిన్నా, పరిపూర్ణతరంబు లయినపాత్రము లయ్యే
వురు నిత్యంబు నివేదిం, తురు దల్లికిఁ గరము భక్తితో వినయమునన్. 237

వ. కుంతియును దాని రెండుభాగంబులు సేసి యం దొక్కభాగంబు భీమునకుం బెట్టి తక్కినభాగంబు గడమకొడుకులుం దానును గుడుచుచు నిట్లు ప్రచ్ఛన్నులై యేక చక్రపురంబున నున్నంత నొక్కనాఁడు ధర్మార్జునయములు భిక్షార్థం బరిగిన నిటఁ గుంతియు భీముండును దమవిడిసినవిప్రగృహంబున నున్నంత నం దొక్కపెట్ట యార్తధ్వని నెగసిన విని కుంతీదేవి యెంతయు సంతాపించి భీమున కిట్లనియె.

తే. ఇంపు సుఖముండితివి యొరులకు లెఱుఁగకుండ, నేలొకో యిప్పు డీవిప్రునింట నార్త
రవము వీతెంచె దీని నారసి యెఱుంగ, వలయుఁ దత్ప్రతీకారంబువలయుఁ జేయ.

వ. పరమోపకారి యైనయీబ్రాహ్మణునకు నేమి ప్రియము సేయ సమకూరునో యని చింతించు చున్నచో నిప్పు డొద్దియేనియు నొక్కదుస్తరం బయినదుఃఖం బీగృహస్థున కయ్యెం గా వలయు నామనంబు మలమల మఱఁగెడుఁ గావున దీనిం దలిగి వీరికి మనఃప్రియంబు సేయ వలయు. 240

క. కృత మెఱుఁగుట పుణ్యము స, స్మృతి దానికి సమము సేతకు మధ్యము మఱి త
త్కృతమున కగ్గలముగ స, త్కృతి సేయుట యుత్తమంబు కృతబుద్ధులకున్. 242

వ. అనిన విని భీమసేనుం డిట్లనియె.

ఆ. ఎఱిఁగి నాకుఁ జెప్పఁ కిడిది యేమి యెవ్వరి, వలన నింత యయ్యె కివగవ నేల
యెంతకడిఁది యైన కినిది యేను దీర్చి యీవిప్రునకుఁ బ్రియంబు కివిస్తరింతు. 244

వ. అనినం గుంతి యట్ల చేయుము నని చని దుఃఖపరవశు లయి పరిదేవనంబుసేయు చున్నవారలం జూచి యడుగ నేరక మిన్న కున్నంత బ్రాహ్మణుండు దనబాంధవు లు విన నిట్లనియె.

క. నలసారము సంసార మ, ఖిలదుఃఖావహము భయనికేతన మతిచం
చలము పరాధీనం బిం, దులజీవన మేల నమ్ముకిదురు తత్త్వవిదుల్. 245

క. ఆదిని సంయోగవియో, గాదిద్వంద్వములు దేహి కి యగువానికి సం
పాదిల్లక తక్కువ పూ, ర్వోదయకర్మమున నెట్టికియోగికి నయినన్. 246

తరువోజ. ఏనును బ్రజలును కినీధర్మసతియు కినేయుపాయంబున కినిబ్బారిఁ గడవఁ
గానేర్తు మెయ్యది కిగర్జ మిం దుండఁగిగా దేఁగుదము రొండు కిగడకని ముంద
రే నెంత సెప్పిన కినెన్నండు వినద కియిది యిట్టిదారుణ కిమిమ్మెయిఁ జేయఁ
గా నున్న విధి యేల కికడవంగ నిచ్చుఁ కిగర్మవిపాకంబు కిగడవంగ లావె. 247

సీ. మంత్రయుక్తంబుగా నీ మత్పరిణీత యై, ధర్మచారిణి యగునీదాని వినయ
వతిఁ బ్రజావతి ననునీవ్రత నెట్టు లనురకు, భక్త్యంబ వగు మని నీ పనుప నేర్తు
ధర్మాభివృద్ధిగాఁ నీ దగువడువునకు నీ, నిల్లడ బ్రహ్మచే నీ నిడఁగఁబడిన
యీకన్య యతిబాలయీయిం దుద్భవం బగు, దౌహిత్ర లాభంబు నీ దలఁగ నెట్లు
ఆ. దీనిఁ బుత్తు మటి మనీదీయపిండోదక, నిధిఁ దనూజుఁ గులము నీ నిస్తరించు
వానిఁ బితృగణంబునీవలనిఋణంబుఁ బా, చినమహోపకారిఁ నీ జిఱుతవాని. 248

ఆ. ఎట్లు సూచి చూచి నీ యిది పాప మనక య, య్యసురవాతఁ ద్రోతునీనదయవృత్తి
నరిగి యేన యిప్పు నీ డసురకు నాహార, మగుదు వీరిఁ బుచ్చ నీ నగునె నాకు. 249

వ. అని యాత్మపరిత్యాగంబునందుఁ గృతనిశ్చయుం డై యున్నబ్రాహ్మణుం జూచి బ్రాహ్మణి యిట్లనియె. 250

క. మనుజులకు నెవ్విధంబున, ననతిక్రమణీయ మైననీయాపద్విషయం
బున సంతాపింపంగాఁ, జన దని యెఱిఁగియును దగునె నీ సంతాపింపన్. 251

వ. ఆరక్కసున కే నశనం బయ్యెద మీరు వగవ కుండుఁడు భార్యయందుఁ బడయం బడునపత్యంబు నాయందు మున్నపడసితి రేనును ఋణవిముక్త నయితిం బ్రాణవి యోగంబు సేసి యయినను భార్య పతికి హితంబు సేయ వలయు మటియట్లుంగాక.

ఆ. పురుషుకంటె మున్ను నీ పరలోక మేఁగిన, సతియ నోఁచినదియు నీ సతులలోనఁ
బురుషహీన యగుచుఁ నీ బరమపతివ్రత, యయ్యు జగముచేతఁ నీ బ్రయ్యఁబడదె.

ఆ. పడినయామిషంబు నీ పక్షు లపేక్షించు, నట్లు పురుషహీన నీ యయినయువతిఁ
జూచి యెల్లవారుఁ నీ జులుక నపేక్షింతు, రిదియుఁ బాప మనక నీ హీనమతులు.

ఆ. సతి విముక్త యయినఁ నీ బతికిఁ బునర్దార, సంగ్రహంబు సేత నీ శాస్త్రమతము
పతి విముక్తుఁ డయిన నీ సతి కన్యపురుషసం,గ్రహము సేత లోక నీగర్హితంబు.

వ. కావున నేను భవద్విహీన నయి యొక్కనిమిషం బేనియు జీవింప నేర నేర్చితి నేనియు నిక్కుమారుల రక్షింప నేర నెట్లనిన శూద్రులు వేదశ్రుతిం బ్రార్థించు నట్లు కులాచారసదృశులు గానివా రిక్కన్యం బ్రార్థించినం దత్ప్రతీకారంబు సేయను నిక్కుమారునందు గుణాధానంబు సేయను నాకొలంది గాదు మత్పరోక్షంబునం బునర్దారపరిగ్రహంబు సేసి గృహస్థధర్మంబును నగ్ని హోత్రంబునుం బుత్రులను రక్షించునది యనుచు మరణవ్యవసాయంబునం దున్న తల్లిని దండ్రిం జూచి కూఁతు రిట్లనియె. 256

ఆ. ఒలసి యెంతకాల నీ ముండిన నేను మీ, దానఁ గాన యెరుల నీధనమ నన్ను
నెన్నఁ డయిన నొరుల నీ కిచ్చుచో నసురకు, భోజనముగ నిచ్చి నీ పుచ్చుఁ డిపుడ.

తే. తండ్రి చేయుతిలోదక నీదానవిధులు, వెందుఁ బరలోకగత యైన నీపుత్రియందుఁ
బుత్రి చేసినవిధులు దన నీత్పురుషుఁ గాని, తల్లిదండ్రులఁ బొందవు నీ ధర్మయుక్తి.

వ. మీకు నాయం దయ్యెడుదాహిత్రలాభంబునకంటె మీ రిద్దఱు జీవించిన ననేక పుత్రపౌత్రలాభం బగు దానంజేసి కులంబు నిలుచుం గావున నన్నుఁ బుచ్చుం డనినఁ గూఁతుం గౌఁగిలించుకొని యేడ్చు చున్న వారలకన్నీళ్లు దుడుచుచు.259

తే. బాలు డొక్కండు కొండొకకేకోల చేతఁ
బట్టికొని యేను రక్కసుఁ గిట్టి చంపి
చులుక వత్తు మీ రేవ్వఁగా కేవలవ దనుచుఁ
గలయ నూరార్చెఁ దనతొక్కుఁబలుకు లొప్ప. 260

వ. వానియవ్యక్తవచనంబులు విని యందఱు నే డ్పుడిగిన నయ్యవసరంబునం గుం తీదేవి వారల డాయం బోయి. 261

క. ఇది యేమిదెఱఁగు దీనికి, మొద లెయ్యది నాకుఁ దెల్లకేముగఁ జెప్పుఁడు తీ
ర్చెద ననిన విగతాసులఁ దన,మృదువచనప్రశ్న మునకేమృతమున నెత్తెన్. 262

వ. ఇట్లడిగినఁ గుంతీదేవికి నవ్విప్రుం డిట్లనియె. 263

సీ. ఏ నేమి సెప్పుదు కే దీని నెవ్వరికిని, మానుషంబునఁ దీర్పకేరానిదాని
నయినను జెప్పెదఁ కే బ్రియహితవచన యీ, ప్రోలికి నామడకేనేల నల్ల
యమునానదీగహ్వాకేరమున బకుం డను, రక్కసుం డుండు వాఁ కే డక్కజముగ
నిందులకాఁపుల కే నందఱఁ దొల్లి యి, ల్వారుస మ్రింగుచు నున్నఁ కే బరమసాధు

ఆ. లగుధరామరేంద్రు కే లగణితజపహోమ, దానవిధులఁజేసి కే వానివలనఁ
గ్రమము వడసి యొక్కకేసమయంబుఁ జేసిరి,యొనర దాని తెఱఁగుకేవినుము తల్లి.

వ. నిత్యంబు నిలువరుస నొక్కమానిసి రెం డెనుపోతులం బూనినశకటంబున నపరి మితభక్ష్యపిశితమిశ్రాన్నం బునిచికొని పోయిన దానిని వానిని నయ్యేనుపోతుల ను భక్షించుచు. 265

ఆ. మనుజభక్షుఁ డిదియ కే తనకు నప్పనముగా, నొరులవలనిబాధ కే వెరయ కుండ
దీనిఁ గాచుచుండుకే నీనాఁటిరాజునుఁ, దలఁప డసుర నోర్వ కే బలిమి లేమి. 266

ఉ. పోలఁగ ధర్మశీలుఁ డయి కే భూరిబలాధికుఁ డై నధారుణీ
పాలకురక్షముఁ వడసి కే భార్యను బుత్రుల నర్థయుక్తితో
నోలిన మేలుగాఁ బడసి కే యూళ్లుల నున్నది యట్లు గానినాఁ
డేల గృహస్థవృత్తి సుఖ కే మేఁగి వనంబున నున్కిఁ గష్టమే. 267

క. అరి యని విప్రులచేతను, ధరణీశులు పోఁకయును మొదలుగాఁ గొన రె
వ్వరు నిప్పాపుఁడు మానిసి, నరి గొనియెడు భక్షణార్థి కే యై విప్రులచేన్. 268

వ. పెద్దగాలంబునకు నీయిలువరుస నేఁడు మాకు వచ్చిన నిచ్చిఅుతవాని నారాక్షసునకు భక్ష్యంబుఁగాఁ బుచ్చ నోప నేన పోయెద నని దుఃఖించి పలికిన బ్రాహ్మణునకుఁ గుం తి యిట్లనియె నయ్యా దీనికి సంతాపింప వలవ, దీయాపద దలుగునట్టియుపాయం

బు గంటి నీకుం గొడు కొక్కరుండ వాఁడును గడుబాలుండు బలి గొనిపోవ
నర్హుండు గాఁడు నా కేవురు గొడుకులు గలరు వారలలో నొక్కరుం డారకక్కు
నకు భవదర్థంబుగా బలి గొని పోయెడు ననిన దాని విన నోడి బ్రాహ్మణుండు
చెవులు మూసికొని యిట్లనియె. 269

మధ్యాక్కర. అతిథి యై వచ్చినబ్రాహ్మణుఁ జీవితార్థి నై నాకు
హితముగా రక్కసువాతఁ ద్రోవ నేనె ట్లొడంబడుదు
మతి నవమానింపఁ గా దనిన విప్రుఁ జేమరణంబు దలఁచు
టతిపాతకము పాతకములలో బ్రహ్మహత్యయుఁ బెద్ద. 270

క. ధృతి సెడి వేఁడెడువానిని, నతిథిని నభ్యాగతుని భయస్థుని శరణా
గతుఁ జంపఁగ నొడఁబడు దు, ర్మతి కిహముం బరముఁ గలదె యీ మదిఁ బరికింపన్.

వ. మఱి యాత్మఘాతంబు మహాపాతకంబు దాని కెట్లొడంబడి తంచేని నది యనతి
క్రమణీయం బయి యొరులచేతం జేయంబడుటంజేసి నాకుం బాతకంబు లేదు
దానిం జేసినవానికి మహాపాతకం బగుం గావున బ్రాహ్మణహింస కే నొడంబడ
నోప ననినఁ గుంతి యిట్లనియె. 272

క. ఏనును దీనిన తలఁచి మ, హీనుత విప్రవధ యెద సహింపక మఱి నా
సూను సమర్పించితి మ, త్సూనుఁ వధింపంగ రక్కసునకు వశంబే. 273

క. ఖలు ననుర నోర్వ నోపెడు, బలయుతుఁగా నెఱిఁగి కొడుకుఁ బంచితిఁ గా కి
మ్ముల శతపుత్త్రులు గలధ, న్యుల కైన ననిష్టుఁ డగుతకేనూజుఁడు గలఁడే. 274

వ. ఈతనిచేత నొల్లియుఁ బెక్కుం డ్రసురలు నిహతు లయిరి వీఁడు మహాబలవంతుం
డు మంత్రసిద్ధుం డని భీముం బిలిచి యీబ్రాహ్మణునాపదం దలిగి నాకు మనఁ
ప్రియంబు సేయు మనిన వల్లె యని భీముం డారకక్కుఁ జంపం బూనె బ్రాహ్మణుం
డును దనబంధువర్గంబుతో సంతసిల్లె నంత ధర్మాత్మజననకులసహాదేవులు వచ్చి పర
మహర్షపరిపూర్ణహృదయుం డై యున్నపవనతనయు నాకారం బుపలక్షించి విస్మ
యము లగు చుండఁ దల్లికి ధర్మతనయుం డిట్లనియె. 275

చ. నరనుతకీర్తి యియ్యనిలనందనుఁ డొవ్వరితోడనేని భీ
కరసమరంబు సేయ సమకట్టినయట్లు మహానురాగని
ర్భరమున నున్నవాఁ డితనిభావము సూడఁగ వేఱు వీని సు
స్థిరబలు మీరు వంచితిరొ చెచ్చెరఁ దాన యుపక్రమించెనో. 276

వ. అని యడిగిన ధర్మతనయునకుఁ గుంతీదేవి యీయేకచక్రంబున బ్రాహ్మణుల బకా
సురుండు బాధించుటయుఁ దమవిడిసినయింటిబ్రాహ్మణుఁ డైనయాపదయు దానిం
దీర్పం బవనతనయు బ్రాహ్మణార్థంబుగాఁ దనసమర్పించుటయుం జెప్పిన విని ధ
ర్మజుండు దుఃఖించి యిది యేమిసాహసంబు సేసితి రొడ్లకొడుకులకుంగాఁ దమ

కొడుకుల విడుచు దుర్బుద్ధులునుం గలరె యిది లోకాచారవిరుద్ధంబు మతి భీమసేనుఁడు మీకు విడువం దగియెడికొడుకే. 277

సీ. ఇతనివిక్రమ మాశ్రయించియకాదె య, య్యెడ లక్కయిల్లు వెల్వడఁగఁగంటి
మడవిలో నిద్రావశార్తుల మై యున్న, మనని ద్రఁ జెఱుపఁ గాఁదని హిడింబు
నెడ గల్గఁ గొనిపోయి యమెక్కటి సంపిన, దండితశత్రుఁ డీతండ కాఁడె
యితనిబల్మి న కాదె యమెంతయు భీతు లై, ధృతరాష్ట్రనందనుల్ ధృతి దలంకి

ఆ. నిద్ర లేక తమకు నిలుచునుపాయంబు, లొండు దక్కఁ వెదకుచున్నవారు
బలియు నిట్టిభీముఁ బ్రాహ్మణార్థమ్ముగా, నసురవాతఁ ద్రోతు రవ్వ యిట్లు. 278

వ. అక్కట దుస్సహాతిశయంబున మతిభ్రమణం బయ్యెం గా కేమి యనినఁ గొడుకునకుఁ గుంతి యిట్లనియె. 279

ఆ. భ్రమవిమోహలోభభయపరిభూత నై, కొడుకు విడువ నంతవెడఁగనయ్య
యేను వీనిశక్తి యెఱుఁగక పంచిన, దానఁ గాను వినుము వీనిశక్తి. 280

తే. వీఁడు వుట్టినపదియగునాఁడు వెలుచఁ, బడియె నాచేతనుండి యప్పర్వతమునఁ
బడినవడిఁ జేసి బాలకునొడలు దాఁకి, యూఁకుణంబ రా లెల్ల ను గ్గయ్యెఁ జూవె. 281

వ. అట్టివజ్రకాయుండు వజ్రధరు నయిన నోర్వ నోపునట్టిసమర్థుం డారక్కసు నశ్రమంబునం జంపి యిందులబ్రాహ్మణులబాధ యుడుచుం బవనతనయు నుద్దేశించి సంతాపింప వలవదు మనకు సుఖనివాసంబు సేసి పరమోపకారి యైనయీబ్రాహ్మణునకుఁ బ్రత్యుపకారంబు సేయ సమకూరె. 282

సీ. ఉత్తమక్షత్త్రియుం డొరులదుఃఖంబులు, దలుగంగఁ బుట్టినధర్మశీలుఁ
డలయక మృత్యుభయం బైనచో విప్రుఁ, గాచి సత్పుణ్యలోకములు వడయు
ధన్యుఁ డై క్షత్త్రియు దయఁ గాచి బుధలోక, కీర్తనీయం బగుకీర్తి వడయు
వైశ్యశూద్రులఁ గాచి వసుధాతలస్థిత, సర్వప్రజానురంజనము వడయు

ఆ. ననఘ సన్మనీంద్రుఁ డయినవేదవ్యాసు, వలన దీని నిక్కువమున వింటి
బ్రాహ్మణులకుఁ బ్రియముగావాయక చేయంగఁ,గాన్న చూవె పుణ్యకర్మఫలము.

క. జనుత బ్రాహ్మణకార్యము, సనఁ జేసినబ్రాహ్మణప్రసాదంబున నీ
కును నీతమ్ములకును నగు, ననవరతశ్రీసుఖాయురైశ్వర్యంబుల్. 284

వ. అనిన విని ధర్మతనయుండు గుంతీదేవికారుణ్యబుద్ధికి బ్రాహ్మణభక్తికి ధర్మచిత్తయగుటకు సంతసిల్లి తానును భీమసేను నియోగించె నంతభీముండవ్విప్రున కిట్లనియె.

ఆ. కడుపు నిండఁ గుడువఁ గానమి చేయెల్లఁ, గన్ను వ్రెంద కున్నఁ గరము డస్సి
యున్నవాఁడ నాకు నోపుదు రేని నా, హారతృప్తి సేయుఁ డట్టు లయిన. 286

ఆ. బలము పెద్ద గలిగి పాపిష్ఠు రక్కసుఁ, జంపి యిప్పరమున జనుల కెల్ల
హర్ష మే నొనర్తు ననవుడు విప్రుఁడు, దాను జుట్టములును దత్క్షణంబ. 287

తరలము. పలుదెఱంగులపిండివంటలుఁ బ్పఁ బప్పుఁ గూడును నేతికుం
డలు గుడంబు దధిప్రపూర్ణఘృటంబులుం గొని వచ్చి యీ
నలఘుసత్త్వుఁడు మారుతాత్మజుఁ డన్నిట్ల గతఖేదుఁడై
బలము గల్గికడంగె నప్పుడు బ్రాహ్మణార్థము సేయఁగాన్. 288

వ. ఇట్లు భీముసేనుం డిష్టాన్నోపభోగంబునం దృప్తుం డయి భక్ష్యాన్నపూర్ణం బయిన శకటంబు నెక్కి దక్షిణాభిముఖుం డయి బకాసురుం డున్న చోటికిం జని యార్ద్ర శుష్కకళేబరదుర్గంధనిందితం బయినబకస్థానంబు డాయక యెడ గలిగి యమునాతీరంబున శకటంబు నిలిపి యారక్కసుం బిలుచుచు వానివచ్చునంతకు మిన్న కుండనేల యని కాళ్లు గడిగికొని యాచమనంబు సేసి యాశకటంబు పయి కూడు గుడుచు చుండె నట బకాసురుండును. 289

ఆ. ప్రొద్దు నేఁడు పెద్ద పొయ్యె నిత్యము నిటఁ, దెచ్చి యిచ్చుబలియుఁ దెచ్చి యీఁగ
నొల్ల కెలుఁగులిచ్చు చున్న వాఁ డమ్మను, జాధముండు మెచ్చఁ డయ్యె ననుచు. 290

ఆ. అలిగి యీడు గఱచి యీఁకటి వెలుచన, నిలువ లేక యసుర నింగి దాఁక
బెరిఁగి యరుగుదెంచె భీమరూపంబుతో, నుగ్రభంగిభీముఁ డున్న దెసకు. 291

సీ. చనుదెంచి ముందట శకటంబుపై నుండి, యోడక కుడుచుచు నున్న భీము
దవ్వులఁ జూచి నిత్యము నాకు నియమించి, కొని వచ్చుకూడేల కుడిచె దీవు
గడుఁ గ్రొవ్వి రేకచక్రంబునవారల, కే నింతయెల్లిద మేల యైతి
నని డాయ వచ్చి యయ్యనిలనందనువీఁపుఁ, బిడికిటఁ బొడిచిన బెదర కసుర

ఆ. వలను సూడ కొండు వగవక యెప్పటి, యట్ల కుడుచు చున్న నలిగి బకుఁడు
వీనిబాగు సూడ వే అంచు డాసిన, తరువుఁ బెఱికికొనుచుఁ దాఁకుదెంచె. 292

వ. అంతకు ముందర భీమసేనుం డంతకూడునుం గుడిచి యనంతబలసమేతుం డై యం
తకాయంబున మల్లసజ్జుకొని యార్చుచు. 293

ఉ. ఇంచుక యేనిఁ బాపమున నెన్నఁడు రోయక యెల్లవారి బా
ధించి మనుష్యమాంసములు దించును గ్రొవ్వితి వానినెల్లఁ గ్ర
క్కించెద నీమదాంధ్య ముడిగించెద నిప్పుడ కాలుప్రోలి కేఁ
గించెదఁ జక్క నై నిలుము గిట్టి రణంబున రాక్షసాధమా. 294

భీమసేనుఁడు బకాసురుం జంపుట.

వ. అనుచు సమీరణసుతుండు దనసమీపంబున నున్నవిశాలసాలవృక్షంబు వెఱికికొ
ని రక్కసుపైవై చిన వాఁడును దనచేతి వృక్షంబున దాని భగ్నంబుఁ జేసె నిట్లి
రువురు నొక్కవడి వృక్షయుద్ధంబుసేసి యాసన్నమహీరుహంబులు సమసిన మల్ల
యుద్ధసన్నద్ధు లై. 295

చ. పరువడి నొండొరుం బెనఁగి పట్టుచుఁ ద్రొచుచు నీడ్చుచుం బర
స్పరజయకాంక్షు లై నబకపాండవవీరులపాదఘట్టన

ధరణితలంబు గ్రక్కదలెఁ గదన్నికటద్రుమవల్లు లెల్ల జ
ర్జరితము లయ్యె నిష్ఠురవిశాలశిలల్ నుఱు మయ్యె నయ్యెడన్. 296

ఉ. ఇద్దఱహుంకృతిధ్వనులు గ నిద్దఱభూరిభుజారవంబు న
య్యిద్దఱముష్టిఘాతజనిగ తేరిత దారుణనిస్వనంబు న
య్యిద్దఱపాదఘట్టితమగహీరవమ్ము విని చూప లెల్లనుం
దద్దయుభీతి నచ్చటికిఁ గదా రెఢ గల్గఁగఁ బాఱి రొక్కఁ డై. 297

వ. ఇట్లు భీమబకాసురు లాసురంబునం బెనంగి మల్లయుద్ధంబు సేయునెడ. 298

క. కడఁగి వృకోదరుఁ డసురం, బడఁగ వడిఁ వై చి వామగపాదంబునఁ జే
డ్పడ వానిఱొమ్ముఁ దాఁచెం, గడుకొని యసురయును లేచి గకడు నుద్ధతుఁ డై.

క. అనిలసుతుఁ బట్టికొని పె, ల్చిన త్రోచి కడంగి కనకగశై లనికుంజం
బునుబోనివానివటమును, దనదృఢతరముష్టిఁ బొడిచెఁ గదద్దయు నలుకన్. 300

వ. భీముండు వాని హీనసత్త్వంగా నెఱింగి సురహస్తిహస్తానుకారంబు లైనసవ్య
దక్షిణహస్తంబుల నమ్మనుజకంటకు కటికంత ప్రదేశంబులు వట్టికొని. 301

ఉ. దారుణజానుదండమున గ దండధరప్రతిముండు భీకరా
కారుఁడు వానివీఁపు విఱుగగం బొడిచెం బిశితంబుతోఁ నవ
ద్వారములఁ మహారుధిరగధారలు బోరని యొల్కి మాంసపం
కారుణవారిఘోరనదు గ లై పఱివ్ర విపినాంతరంబునన్. 302

వ. ఇట్లు బకాసురుండు భీముచేత నిహతుం డయి విగతజీవితుం డగు చుండి యఱచిన
నమ్మహాధ్వని విని వానిబాంధవు లైనరక్కసులు పఱు తెంచిన వారలం జూచి భీముం
డిట్లనియె. 303

తే. ఇంక నెన్నండు రక్కసు గ లిద్దురాత్ము, నట్లుమనుజులఁ దిన కుండుఁ గ డడరి మనుజ
భక్షణము సేసితిర యేని గ బకునియట్లు, చత్తు రని రక్కసులకెల్లఁ గ జాఱె వినఁగ.

వ. అంత నారాక్షసులు భీతులై భీముచేసినసమయంబున కొడంబడి నాఁటంగోలె
నేక చక్రనివాసులకు నుపద్రవంబుఁ జేయ నోడి రట్లు భీముండు బకాసురుం జంపి
తత్కళేబరం బీడ్చుకొని వచ్చి నగరద్వారసమీపంబున వైచి యందులవిప్రులకు
సంతోషంబు సేసి నిజనివాసంబునకుం జని తద్వృత్తాంతం బంతయుఁ దల్లికి స
హోదరులకుం జెప్పి యున్నంత. 305

ఉ. వీఁ డొకమంత్రసిద్ధుఁ డగుగవిప్రుఁ డసాధ్యబలుఁ బకాసురుఁ
నేఁ డనిఁ జంపె నట్టియితగనిం జని చూతము యంచుఁ జెచ్చెరం
బోఁడిగ వేత్రకీయమున గ భూసురు లాదిగ వచ్చిచూచి ర
వ్వాఁడిమగంటిమిఁ వెలయుగవాని వృకోదరు నెల్లవారలున్. 306

క. అని యిట్లు పాండునృపనం, దనులచరిత్రంబు సెప్పెఁ గదా వైశంపా
యనుఁడు జనమేజయున కని, జనవినుతచరిత్రపాత్ర గ సౌజన్యనిధీ. 307

క. మలహారినాథ విలస, చ్చళుక్యకులతిలక రాజకేసర్వజ్ఞ రిపు
ప్రలయ ప్రతాప పరనృప, లలనాననకమలహరిణకలాంఛనమూ ర్తీ. 308

మాలిని. ప్రణమదఖిలధాత్రీపాలకాలోలచూడా
మణిగణకిరణశ్రీమండితాంఘ్రి నరేంద్రా
గ్రణి నిఖిలమహీరక్షామణీ రాజనారా
యణ విమలమతీ శీతాంశువంశ ప్రకాశీ. 309

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం
దాదిపర్వంబునం గుమారాస్త్రసందర్శనంబును ద్రుపదగ్రహణమోక్షణంబును
దుర్యోధనుదుర్మంత్రంబును వారణావతయాత్రయు జతుగృహదాహంబును విదు
రోపదిష్టద్వారంబునఁ బొండవాపక్రమణంబును హిడింబువధయును హిడింబా
వివాహంబును ఘటోత్కచసంభవంబును విప్రగృహంబున నజ్ఞాతచర్యయును
బకాసురవధయును నన్నది షష్ఠాశ్వాసము. 310

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము-సప్తమాశ్వాసము.

రాజరాజవీర
శ్రీరమణీరమ్య గంధగసింధురహయశి
తౌరూఢదతు దతుమ
ఖారిదయాలబ్ధసుస్థిరైశ్వర్యపదా.

ధృష్టద్యుమ్న ద్రౌపదుల యుత్పత్తివృత్తాంతము.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములకుం జెప్పె నట్లు పాండవులు విప్రవేషంబున నేకచక్రపురంబునందు వేదాధ్యయనంబు సేయుచు విప్రగృహంబున నున్నకొన్ని దినంబులకు నొక్కబ్రాహ్మణుండు ద్రుపదపురంబుసనుండి చనుదెంచి విశ్రమార్థియైన నాగృహస్థుండు వాని నభ్యాగతపూజల సంతుష్టుం జేసి యున్నంతఁ గుంతీదేవి గొడుకులుం దాను నవ్విప్ర నతిప్రీతి నుపాసించి యయ్యా యెందుండి వచ్చితిరే దేశంబులు రమ్యంబు లెందులరాజులు గుణవంతు లని యడిగిన నవ్విప్రుం డిట్లనియె. 2

చ. సొలవక యెల్లదేశములుఁ గ్రీజూచితి నందుఁ బ్రసిద్ధు లైనరా
జులసుచరిత్రసంపదలుఁ గ్రీజూచితి నాద్రుపదేశుదేశమున్
బొలుపుగ నొండుదేశములు గ్రీపోల్పఁగ నెవ్వియులేవు సద్గుణం
బులఁ బతు లెవ్వరుఁ ద్రుపదుఁ గ్రీబోలఁగ లేరు ధరాతలంబునన్. 3

వ. ఆద్రుపదుండు దనకూఁతు నగ్నికుండసముద్భవ యైనదాని నయోనిజ నగణ్య పుణ్య లావణ్య గుణసమన్విత నభిమతుం డైనరాజపుత్త్రునకు వివాహంబుసేయం గానక స్వయంవరంబు రచియించుచున్నవాఁ డనినం గుంతియు ధర్మతనయుండును విస్మితు లైయది యేమికారణంబున నయోనిజ యయ్యె నక్కన్య నెవ్విధంబున ద్రుపదుండు వడసె దీని సవిస్తరంబుగాఁ జెప్ప మనిన నవ్విప్రుండు వారల కిట్లనియె.

సీ. ఆది భరద్వాజుఁ డనుమునికలశంబు, నం దుద్భవించినయసఘుమూర్తి
ద్రోణుండు మఱి పృషతుఁడు కుద్భవించిన, ద్రుపదుండు నొక్కటఁ దొడఁగి యిష్ట
సఖు లయి వేదముల్ సదివి ధనుర్వేద, మగ్నివేశులతోడ నర్థిఁ గఱచి
చని ద్రుపదుండు పాంచాలభూములకు రా, జైనభారద్వాజుఁ డతనికడకు
ఆ. నరిగి వానిచేత నవమానితుం డయి, హస్తిపురికి వచ్చి యఖిలకురుకు
మారవరుల నెల్ల మానుగా శస్త్రకో, విదులఁ జేసె లోకవిదితయశుఁడు. 5

వ. ఇట్లు దనవలన విలువిద్య గఱచినపాండవకౌరవకుమారులం జూచి ద్రోణుండు నా
కవమానంబు సేసినయప్పాంచాలు నోడించి పట్టికొని తెం డిదియ నాకు గురుదక్షిణ
యగు నని పంచిన వల్లె యని యందఱు నా ద్రుపదుపయిం బోయి వానిచేత నిర్జితు
లయిననర్జునుండు ద్రుపదుతోడ మహాయుద్ధంబు సేసి వానిం బట్టికొని వచ్చి ద్రో
ణున కొప్పించిన నతండును. 6

ఆ. ఉల్లసంబు లాడి యోడకు పో మ్మని, ద్రుపదు విడిచి పుచ్చె ద్రోణుచేత
నట్లు విడువఁబడి తగదవమానత పొం దై, పృషతనందనుండు నెద్ద యలిగి. 7

వ. రణరంగంబున ద్రోణు వధియించునట్టికొడుకు నర్జునునకు దేవి యగునట్టికూఁతు
నుం బడయుదు నని బ్రహ్మవిదు లయినబ్రాహ్మణులనివాసంబులకుం జని నిత్యం
బును బ్రాహ్మణోపాస్తి సేయుచు నొక్కనాఁడు గంగాకూలంబునందు వానప్రస్థ
వృత్తి నున్నయాజోపయాజు లనువారి నిద్దఱ ననవరతవ్రతవ్యాసక్తులం గాశ్యప
గోత్రులం గని వారికి నమస్కరించి యందుఁ గొండొక యయ్యును దపోమహిమ
నెవ్వరికంటెఁ బెద్ద యైనవాని నుపయాజు నుపాసించి యిట్లనియె. 8

క. మునినాథ నాకు సత్సుత, జననం బగునట్టిక్రతువు నెసద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొను మిచ్చెద నీకు లక్షగోధేనువులన్. 9

వ. అనిన నుపయాజుం డే నిట్టిఫలంబు నపేక్షింప నెవ్వరేని ఫలార్థు లగుదు రందు
ల కేఁగు మనిన ద్రుపదుండు వాని వెండియు నొక్కసంవత్సరం బారాధించిన
నమ్మని వాని కిట్లనియె. 10

తే. అనఘచరితుఁడు మాయన్న కవనములోనఁ
జనుచు నొక్కనాఁ డొక్కపం డొనరఁ గాంచి
కొనియె శుచి యగు శుచియుఁ గా దని యెఱుంగఁ
బడనిభూమితలంబు పైఁ బడినదాని. 11

వ. ఫలార్థి యయినవాఁడు తత్ఫలానుబంధంబు లయినదోషంబులు పరికింపండు గావున
నమ్మునివరుండు నీయభిమతంబు సేయుం బొ మ్మనిన ద్రుపదుం డరిగి సంహితాధ్య
యనాదు లయినపంచమహాయజ్ఞంబులు సేయుచు శిలోంఛవృత్తి భైక్షసంధారి
ంబభారుం డై ఘోరతపోవృత్తి నున్నయాజుం గని నమస్కరించి యి
12

క. మునినాథ నాకు సత్సుత, జననం బగునట్టిక్రతువు కి సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొను మిచ్చెద నీకు లక్ష కిగోధేనువులన్. 13

క. భారతవంశాచార్యుఁడు, భారద్వాజుండు నా కకిపాయము సేసెఁ
ఘోరాజి నతని నోర్చున, పారపరాక్రము సుపుత్రు కి బడయఁగ వలతున్. 14

క. షడరత్నిధనుర్ధరుఁ డొ, య్యెడ నజితుఁడు గాన వాని కి హీనుంగాఁ జే
యుము నాకుఁ జతుర్వర్గము, వడయుట యని పృషతసుతుఁడు కి ప్రార్థించె మునిన్.

వ. యాజుండును యాజకత్వంబున కొడంబడి నీకోర్కి కిం దగినయట్టికొడుకునుం గూఁ
తుకుం బుట్టుదు రోడ కుండు మనిన యజ్ఞోపకరణద్రవ్యంబులు సమకట్టికొని
యథావిధి నుపయాజుండు సహాయుండుగా సౌత్రామణి యయినకోకిలాదేవి పత్ని
గా ద్రుపదుండు పుత్రకామేష్టి సేయించిన నందు మంత్రాహుతులం దృప్తుం
డయినయగ్ని దేవువలన. 16

క. జ్వాలాభీలాంగుఁడు గర, వాలబృహచ్చాపధరుఁడు కి వరవర్మకిరీ
టాలంకారుఁడు వహ్నాయ, పోలె రథారూఢుఁ డొక్క కిపుత్రుఁడు వుట్టెన్. 17

వ. మఱియు. 18

తరలము. కులపవిత్ర సితేతరోత్పలకిసోమలామలవర్ణ యు
త్పలసుగంధి లసన్మహోత్పలకిపత్ర నేత్ర మదాలికుం
తలవిభాసిని దివ్యతేజముఁ కి దాల్చి యొక్కకుమారి ద
జ్జ్వలనకుండమునందుఁ బుట్టెఁ బ్రకిసన్నమూర్తి ముదంబుతోన్. 19

వ. ఇట్లు పుట్టినకొడుకునకుం గూఁతునకు ధృష్టద్యుమ్నుండును గృష్ణయు ననునామం
బు లాకాశవాణి జనవినుతంబు గా నుచ్చరించె నట్లు ద్రుపదుండు లబ్ధసంతో
షుం డయి సంతసిల్లి యాజునకు యథోక్తదక్షిణ లిచ్చి బ్రాహ్మణులం బూజించి
ధృష్టద్యుమ్నుని ధనుర్వేదపారగుం జేయించి యున్నంత నక్కన్య యిపుడు వివా
హసమయప్రాప్త యయిన. 20

ద్రౌపదీవివాహప్రయత్నము.

ఉ. మానితు లైనపాండవకు కిమారులుఁ గుంతియు లక్కయింట ను
గ్రానలదగ్ధు లై రని ధకిరామరముఖ్యు లెఱింగి చెప్పఁగా
నానరనాయకుండు విని కి యాతతశోకమహానలజ్వాల
న్మానసుఁ డయ్యె బంధుజనకిమంత్రిపురోహితవిప్రసన్నిధిన్. 21

వ. మఱియును.

సీ. ఇంద్రసమానున కి కిందీవరశ్యామ, సుందరాంగున కింద్రకినందనునకు
డేవిఁగాఁ బ్రీతితో కి దీని నీఁ గాంచితి, నని యున్నచో విధాకితృనకు
పాడియె విఘ్న మాకిపాదింప నిమ్మహా, ధ్వరమునఁ బుట్టిన కిసరసిజా

నే నెట్టు లొరులకు నీ నేర్తు నని దుఃఖి, పరవశుఁ డయి యున్న నిధరణిపతికిఁ
ఆ. దత్పురోహితుండు నీ దా నిట్టు లనియె న, ప్పాండవులగుఱితించి నీ బహువిధంబు
లగునిమి త్తములు నీయంబునఁ జూచితి, నెగ్గు లేదు వారి కెల్ల లగ్గు. 23
వ. తొల్లి దేవేంద్రుండు గొండొక కాలం బదృశ్యుం డై యుండిన నతనిం గానక శచీ
దేవి శోకింపం బోయిన నుపశ్రుతిం జేసి బృహస్పతి దానికి దేవేంద్రాగమనంబు సె
ప్పె నని వేదవచనంబుల వినం బడుం గావున నేను నుపశ్రుతిం జూచితి నిది దప్పదు
పాండవులు పరలోకగతులు గారు పరమానందంబున నున్నవారు వార లెందుండి
యు నిందులకు వత్తురు నీవును సుచిత్తుండ వయి స్వయంవరం బిప్పరంబున
ఘోషింపం బంపు మిది కన్యాదానంబునందు రాజులకు శాస్త్రచోదితం బనినం
బురోహితువచనంబునం జేసి యూఱడి ద్రుపదుండు నేఁటికి డెబ్బదియే నగుదివ
సంబునం బౌషమాసంబున శుక్లపక్షంబున నష్టమియు రోహిణినాఁడు స్వయంవ
రం బని ఘోషింపం బంచి. 24
క. ఎవ్వరికిని మోపెట్టను, దివ్వను శక్యంబు గాని దృఢకార్ముకమున్
ద వ్వి దివమునఁ దిరిగెడు, నవ్విలసత్కనకమత్స్యయంత్రముఁ జేసెన్. 25
క. ధరణిఁ గలరాజులెల్లను, బురుడునఁ గాంపిల్యనగరమున కరిగెద రొం
డొరులం గడవఁగ నని భూ, సురవరుఁ డెటిఁగించెఁ బృషతసుతుకథయెల్లన్. 26
వ. దాని విని పాండునందను లందులకుం బోవ నున్నఁ గొడుకులయభిప్రాయం బెటిం
గి కుంతీదేవి యిట్లనియె. 27
క. కడుఁ బెద్దగాల ముండితి, మొడఁబడి యిం దెంతకాల మున్నను మన క
య్యెడులాభ మేమి మఱి యె, ప్పుడు నుచిత మె యొరులయిండ్ల నిపొత్తున నుండన్.
వ. దక్షిణపాంచాలంబు గరంబు రమ్యంబనియును బాంచాలపతి పరమధార్మికుండని
యును వింటిమి మఱి యట్లుంగాక. 29
క. అడుగకయు విప్రవరులకు, నడరఁగ నద్దేశమున గృహస్థులు భక్తిం
గుడువఁగఁ బెట్టుదు రెప్పుడుఁ, గడుహృద్యము లయిన మోదకంబులతోడన్. 30
వ. అందులకుం బోవుద మనినం గొడుకు లెల్ల వల్లె యని మీపంచినవిధంబ చేయంగల
వార మని యొడంబడి తమయున్న యింటిబ్రాహ్మణునకుం జెప్పి వీడ్కొ ని. 31

పాండవులు ద్రుపదపురంబున కరుగుచు వ్యాసమహర్షి ం గనుట.

చ. ఉరుసరసీవనంబులు మహోగ్రనగంబులు నేఱులుఁ గుదు
స్తరవిపినంబులుం గడచి నీ ధన్యులు పాండుకుమారకుల్ నిరం
తరగతి నేఁగుచుం గనిరి నీ ధర్మసమేతుఁ బితామహుం దమో
హరు హరిమూర్తి నార్తిహరు నీ నాదిమునీంద్రుఁ బరాశరాత్మజున్. 32
వ. కని వినయమ్మున నమ్మునీంద్రునకు నందఱు నమస్కారంబు సేసిన వారలం జూ
చి కరుణారసపూరితాంతఃకరణుం డయి వ్యాసభట్టారకుం డిట్లనియె. 33

క. ధర్మసుతుఁ డున్న చోటను, ధర్మువునకు హాని గలదె ధారుణినైనన్
ధర్మవ తాత్పర్యముగా, నిర్మలమతి నెగడునది విసీతాత్ములకైన. 34

సీ. తా నొక్కమునికన్య కిదనకర్మవశమునఁ, బతిఁ బడయంగ నోపక యుపేత
దౌర్భాగ్య యై ఘోరతప మొనరించిన, దానికి శివుఁడు ప్రత్యక్ష మయ్యి
వేఁడుము వర మన్నఁ వేడ్కతోఁ బతిదాన,మని యేను మాఱు లయ్యబల వేఁడ
నట్లని నీకు దేహాంతరంబునఁ బతు, లగుదు రేవురు పరమార్థ మనియు

ఆ. హరుఁడు గరుణ నిచ్చె నిది యిప్డు పాంచాల,పతికిఁ గృష్ణ యనఁగఁ బంకజాక్షి
యుద్భవిల్లి పెరుఁగుచున్నది తత్న్యాయం, వరము సేయుచున్న వాఁడు వాఁడు.

వ. మీరు ద్రుపదుపురంబునకు నరుగునది యందు మీకు లగ్గగునని చెప్పి కృష్ణ
ద్వైపాయనుం డరిగినఁ బాండునందనులు జననీసహితం బనవరతంబు రాత్రు
లుం బగళ్లును బయనంబు వోవువా రొక్కనాఁ డర్ధరాత్రంబున గంగయందు
సోమశ్రవం బనుతీర్థంబున స్నానార్థు లై యర్జునుండు ప్రకాశార్థంబును రక్షణా
ర్థంబునుం గా నొక్కొకొఱవి చేతఁ బట్టుకొని ముందరం బోవ నందఱు నరుగునె
డ నంగారపర్ణుఁ డనుగంధర్వుం డంగనాసహితంబు గంగకు నంతప్రొద్దు జలక్రి
డార్థంబు వచ్చినవాఁ డప్పాండవులపాదధ్వని విని యలిగి విల్లు గొని గుణధ్వనిఁ జేసి
వారి కిట్లనియె. 36

క. ఇల నర్ధరాత్రమును సం, ధ్యలు రెండును భూతయక్షదానవగంధ
ర్వులత్రిమ్మరియెడుప్రొద్దులు, వెలయఁగ నం దవనిచరులు వెఱతురు నడవన్. 37

అర్జునుఁ డంగారపర్ణుని జయించుట.

వ. ఇవ్వేళలయందుఁ గ్రుమ్మరియెడువారి నేము బలవంతుల రాజుల నయినను నిగ్రహిం
తుము నన్ను డాయకుం డెడగలిగి పొం డే నంగారపర్ణుం డనుగంధర్వుండఁ గుబే
రుసఖుండ నెప్పుడు నిందు విహరించు చుండుదు న న్నెఱుంగరె యివ్వనంబును
నంగారపర్ణంబు నా జగద్విదితంబు దీని మానవులు సొర నోడుదురు ననిన వాని
కర్జునుం డిట్లనియె. 38

క. నడు రేయి సంధ్యలందును, నడవఁగ నోడుదు రశక్తినరు లొరులు భయం
పడుదురు మే మెయ్యెడ నె, ప్పుడు నడతుమ యధికశక్తిపురుషుల మగుటన్.

క. అడవులు నేఱులు నవి నీ, పడసినయవి యెట్లు పుణ్యభాగీరథి యి
ప్పుడమిఁ గలజనుల కెల్లను, నెడపక సేవ్యంబ కాక యిది నీయదియే. 40

సీ. హైమవతోత్తుంగహేమశృంగంబున, నుండి భూమికి వచ్చి యుదధిఁ గూడె
గంగ నా నేడుదెఱఁగుల నదియు మం, దాకిని నా సత్పథంబునందు
సురసిద్ధమునివియచ్చరసేవ్య యయ్యె న, య్యధమలోకంబునయందు భోగ
వతి యన నొప్పె నున్నతి నిట్లు త్రిభువన, పావని యైనయిప్పరమమూర్తి

ఆ. పార్వతీశమకుటకబంధబంధురతరా, వాస గంగ నాడ కే వచ్చి నీవు
వలవ దనిన నుడుగుకేవారము గాము నీ, విష్ణువచనములకు కే వెఱతు మెట్లు. 41

వ. అని జననీభ్రాతృసహితుం డయి గంగాభిషేకార్థంబు చను దెంచునయ్యర్జునుపయి నంగారపర్ణుం డతినిశితసాయకంబు లేసిన నర్జునుం డలిగి తనచేతికొఅవి విదిర్చి య య్యస్త్రములు దన్నుం దాక కుండం గాచికొని వాని కిట్లనియె. 42

ఆ. వెడఁగ యిట్టిపాటికే వెఱపించుటలును మా, యలును నేమి సేయు కే నస్త్రవిదులఁ
బెక్కు లయ్యు నీవికభీషికల్ నుఱువులు, విరియునట్టు లిందు కే విరియుఁ జూవె.

సీ. అగ్ని దేవుండు బృహస్పతి కిచ్చెము, న్నతఁడు భరద్వాజుఁ కే డనఁగఁ బరఁగు
ముని కిచ్చె నగ్నివేశ్యుని భార్గవున కిచ్చె, భార్గవుండును గుంభకభవున కిచ్చె
నగ్నివేశ్యుండు నా కే కతిదయ నిచ్చె ని, య్యస్త్ర మని దాని కే నగ్నివేశ్యాగ్ర
గంధర్వపై వై చె కే ఘనుఁ డింద్రసుతుఁ డంతఁ, దద్రథం బప్పుడ కే దగ్ధ మయిన

ఆ. నగ్ని దాహభీతి కే నంగారపర్ణుండు, బమ్మరిల్లి నేలఁ కే బడిన వానిఁ
గొప్పు వట్టి యీడ్చికొని వచ్చె ధర్మజు, కడకు నింద్రసుతుఁడు కే గడిమి మెఱసి.

క. వానిమనోవల్లభ కుం, భీనసి యనునది గరంబు కే భీతి నశేషో
ర్వీనాథులార దయఁ బతి, దానము నా కిండు మీకు కే ధర్మ్యపు పెరుఁగున్. 45

క. అని యఱచు చున్న దానికి, ననఘుఁడు గరుణించి పాండకేవాగ్రజుఁ డయ్యా
ర్జునుఁ జూచి వీని విడువుమ, యని నోడినవాని హీను కే నయశోవీర్యున్. 46

ఆ. అనిన నరుఁడు వల్లె కే యని వాని కనియె గం, ధర్వ నిన్నుఁ గరుణ కే ధర్మరాజు
గురుకులేశ్వరుండు కే శరణశరణ్యుండు, విడువఁ బనిచె నింక కే వెఱవ కుండు. 47

వ. అని వాని నాశ్వాసించి విడిచిన నట్లు నిర్జితుం డై యర్జునున కంగారపర్ణుం డిట్లనియె.

మ. అని నీచేతఁ బరాజితుండ నయి నాకేయంగారపర్ణత్వ మిం
కను దాల్పఁ బది నంతనిస్త్రపుఁడనే కే గర్వం బడంగఁ రణం
బున ము న్నోడియుఁ బూర్వనామమునఁ బెంకెపుఁ గర్వముం దాల్చువాఁ
డనఘా సత్సభలందు మెచ్చఁబడునే కే హాసాస్పదీభూతుఁ డై. 49

వ. నీయాగ్నేయాస్త్రంబున దగ్ధరథుండ నయ్యును గంధర్వమాయ ననేకరత్నవిచి త్రితం బై నరథంబు వడసి యిది మొదలుగాఁ జిత్రరథుండ నయ్యెద నీపరాక్రమం బునకు మెచ్చితి నీతోడిసఖ్యంబు నా కభిమతం బయినయది నాతపంబునం బడయంబడినచాక్షుషి యనువిద్య నీ కిచ్చెద దీనిం దొల్లిమనువువలన సోముండు వడసె సోమునివలన గంధర్వపతి యయినవిశ్వావసుండు వడసె నాతనివలన నేను బడసితి నెవ్వం డేని మూఁడులోకంబులం జూడ నిచ్చగించు నాతండు దనయిచ్చకుం దగ నివ్విద్యవెంపున సర్వంబునుం జూచు నేము దీననచేసి కాదె మానవులకు విశేషితుల మై వేల్పులచేత శాసింపంబడక జీవించెద మిది కాపురుషప్రాప్తం బై ఫలియింపదు నీవు తాపత్యవంశవర్ధనుండవు మహాపురుషుండవు నీకు సఫలం బగు నీ

దివ్యవిద్య గొను మిచ్చెద దీనిఁ గొనునప్పుడు షణ్మాసవ్రతంబు సేయవలయు నీవు నాకు నాగ్నేయాస్త్రం బిచ్చునది మహాజవసత్త్వంబులుఁ గామవర్ణంబులుఁ గామగమనంబులు నయినగంధర్వహయంబుల మీకేవురకుం జెఱి నూఱేసి యిచ్చెద.

సీ. వృత్తుపై గీర్వాణవిభుఁడు ముఖ వజ్రంబు, వైచిన నది వానివజ్రకఠిన
పటుమస్తకంబునఁ బడి పాతరయమునఁ, బదివ్రయ్య లైనఁ దద్గాత్రచయము
క్రమమున బ్రాహ్మణక్షత్రవిట్శూద్రుల, యందు వేదంబును నాయుధమును
హలము శుశ్రూషయు నయ్యె వజ్రం బన, వాహంబులందు జవంబు వజ్ర
తే. మయ్యె నట్టిజవంబున నభిమతంబు, లగుచు నున్నహయంబు లెయ్యవనిపతుల
కఖిలభువనముల్ రక్షించునపుడు సకల, సాధనములలో నుత్తమసాధనంబు. 51

వ. అనిన వాని కర్జునుం డిట్లనియె. 52

ఆ. ఎంతమిత్రు లైన నెన్నండు నొరులచే, విద్యయును శ్రుతంబు విత్తచయముఁ
గొనఁగ నొల్ల నాకుఁగూర్తేని ననలాస్త్ర,మనఘ నీవు గొనుము హాయము లిమ్ము. 53

వ. నీతోడ బద్ధసఖ్యంబుఁ జేసెద మటి మమ్ముఁ బరమధార్మికులం బరమబ్రహ్మణ్యుల నే
మిగొరణంబున నుదరి పలికి తనిన గంధర్వుం డిట్లనియె. 54

క. విమలము లయి లోకత్రిత, యమునఁ బ్రవర్తిల్లుమీమహాగుణములు ని
త్యము విందు నారదప్రము, ఖమునీశ్వరసిద్ధసాధ్యగణములవలనన్. 55

క. మేరునగోత్తంసమహీ, భారధురంధరుల మిమ్ముఁ బాండవుల గుణో
దారుల ధీరుల నెఱుఁగని, వా రెవ్వరుఁ గలరె భరతవంశోత్తములన్. 56

వ. ఏను మిమ్ము నెఱింగియు మీకు నగ్నిపరిగ్రహంబును బ్రాహ్మణసంగ్రహంబును
లేమిం జేసి పరుసంబులు వలికితి మటియును. 57

ఉ. ఇంతులగోష్ఠి నున్ననరుఁ డెంతవివేకము గల్గెనేని న
త్యంతమదాభిభూతుఁ డగు ధర్మ్మను దప్పుఁ బ్రియం బెఱుంగఁ డే
నెంతవివేకి నయ్యును సహింపక యింతులయొద్ద బల్కితిఁ
వింతయె కామశక్తి యుడిగింపఁగ శక్యమె యెట్టివారికిన్. 58

క. సురగరుడవిషోరగయ, క్షరాక్షసపిశాచభూతగంధర్వులు నో
పరు ధిక్కరింప బ్రాహ్మణ, పురస్కృతులఁ బుణ్యమతుల భూతలపతులన్. 59

సీ. అనవద్యవేదవేదాంగవిశారదు, జపహోమయజ్ఞప్రశస్తు సత్య
వచను విప్రోత్తము వర్ధచతుష్టయ,సాధనసఖు సదాచారు సూరి
సేవ్యుఁ బురోహితుఁ జేసినభూపతి, యేలు నుర్వీతలం బెల్ల నిందుఁ
బరలోకమునఁ బుణ్యపరులలోకంబులు, వడయు జయస్వర్గఫలము సూవె
ఆ. రాజ్య మదియు నుర్వరాసురవిరహితుఁ, డయినపతికిఁ గేవలాభిజాత్య
శౌర్యమహిమ వడయ సమకూరునయ్య తా, పత్య నిత్యసత్యభాషణుఁడ. 60

వ. మీరు ధర్మానిలశక్రాశ్వినులవరంబునం బాండురాజునకుం గుంతికిం బుట్టినవారలు ధర్మవిదులరు వేదవేదాంగధనుర్వేదపారగుం డయినభారద్వాజశిష్యుల రక్షలలోక హితులరుం గావునం బురోహితరహితులరై యుండఁ దగదు. 61

ఆ. పాండుపుత్ర నీవు బ్రహ్మచర్యస్థుండ, వగుటఁజేసి మన్మథార్తు నన్ను
నొడిచి తిందు రాత్రి యుద్ధంబు సేసి కా, మోపభోగనిరతుఁ డోటు వడఁడె.

వ. మఱియుఁ గామప్రవృత్తుం డయ్యును మహీపతి మహీసురవరపురస్సరుం డగునేని నెల్లయుద్ధంబుల శత్రుల జయించు. 63

ఉ. వేదము వేదియుం గలుగు విప్రవరేణ్యుఁ డగణ్యపుణ్యసం
పాది పురోహితుం డయినఁ బాపము వొందునె భూపతిం బ్రతా
పోదయ కాన మీ దగుగుణోన్నతికిం దగ ధర్మతత్త్వసం
వేదిఁ బురస్కరింపుఁడు పవిత్రచరిత్రు మహీసురోత్తమున్. 64

తే. అనిన వానికి నర్జునుం డనియె మమ్ము,ననఘ తాపత్య లని పల్కితతిముదమున
నేము కాంతేయులము మఱి యెట్లు సెప్పు,మయ్య తపతి కపత్యులమైన తెఱఁగు.

తపతీసంవరణోపాఖ్యానము.

వ. అనిన నర్జునునకు నంగారపర్ణుం డిట్లనియె. 66

సీ. ఆదిత్యునకుఁ బుత్రి యనఘ సావిత్రికి, ననుజ యుత్తమలక్షణాభిరామ
తపతి యన్యకన్యకాసురుచిరగుణముల, కనుగుణుం డగునిర్మలాభిజాత్యుఁ
బతి నెవ్వింధంబునఁ బడయుదునో యని, తలఁచుచు నున్నయత్తపనుగుఱిచి

ఆ. భక్తిఁ దపము సేసెఁ బ్రభుఁ డజామీఢనం,దనుఁడు భరతకులుఁడు ధర్మవిదుఁడు
సర్వగుణయుతుండు సంవరణుం డను, వాఁడు కృతజపోపవాసవిధుల. 67

చ. గగనమునందు నెందు నధికప్రభ నేను వెలుంగునట్టు లీ
జ్జగతిఁ బ్రసిద్ధుఁ డై వెలుఁగుసంవరణుండ నదీయపుత్రికిం
దగుపతి వీని కిచ్చెద ముదంబున నీలలితాంగి నంచు మా
నుగ నెడ నిశ్చయించెఁ దపనుండు దదీయతపఃప్రసన్నుఁ డై. 68

వ. అంత నొక్కనాఁడు సంవరణుండు మృగయావినోదార్థి యయి వనంబునఁ బరిభ్ర మించి తృట్పిపాసాపీడితపతితతురంగుం డయి యేకతంబ పాదచారి యై చని యొక్కపర్వతప్రదేశంబునందు. 69

క. కనియె నొకకన్యఁ గోమల, కనకప్రభ నిజశరీరకాంతి నుపాంతం
బున వృక్షలతావలిఁ గాం, చనమయముగఁ జేయు చున్నచంద్రనిభాస్యన్. 70

సంవరణుండు దపతిం జూచి మోహించుట.

వ. కని యనిమిషలోచనుం డయి మనంబున నిట్లని వితర్కించె. 71

సీ. త్రిభువనలక్ష్మి యేఁ దెంచి యేకాంత మి, ట్లేలొకో యున్నది యివ్వనమున

గగనమణిప్రభ గగనంబునందుండి, యవనీతలప్రాప్త యయ్యె నొకొక
శంభుండు లావణ్యగుణసముదాయ, మింద యిమ్ముగ సంగ్రహించెనొకొక
దీనియంగమునఁ బొంగిదినయివ్విభూషణ, శ్రీ యేమిపుణ్యంబుఁ జేసె నొకొక
ఆ. యమరకన్యయొకొక యక్షకన్యకయొకొక, సిద్ధకన్యయొకొక శ్రీసమృద్ధి
సర్వలక్షణప్రశస్తాంగి యిది దివ్య, కన్య యగు ననంతకాంతిపేర్మి. 72

చ. నెఱిగురులుఁ విలోలసితనేత్రయుగంబును నొప్ప లొల్కువా
లెఱయును దీనియాననముఁ దెల్పుఁ గరంబుమనోహరంబు నా
యెఱిఁగినయంతనుండి సతి నిట్టిలతాలలితాంగిఁ జూచి యే
నెఱుఁగ సురేంద్రకన్యకలు నిట్టిరె రూపవిలాససంపదన్. 73

వ. అని వితర్కించుచు మదనకర్కశమార్గణలక్ష్మీభూతచేతస్కుండయి తదీయగుణ
మయపాశబద్ధుండునుంబోలెఁ గదల నేరక తన్నివేశితచేతనుండునుంబోలెఁ దన్నె
ఱుంగక తదూర్ధ్వపాన్యామృతపానంబున ననిమిషత్వంబునం బొందినతననయనంబులు
దానియంద నిలిపి యక్కన్యక కిట్లనియె. 74

ఆ. ఎఱుఁగఁ జెప్పు మబల యెవ్వరిదాన వి, ట్లేల యున్న దాన వేకతంబ
క్రూరవనమృగములు గ్రుమ్మరు చున్నయీ, విజనవిషమశైలవిపినభూమి. 75

క. అని పలుకు చున్ననృపనం, దనునకు మఱుమాట యీక తామరసనిభా
నన మేఘుమధ్యసౌదా, మనివ్రోలె నడంగె దృష్టిమార్గము గడవన్. 76

వ. ఇట్లదృశ్య యయినయక్కన్యకం గానక మానవపతి మానరహితుండయి మహీ
తలంబుపయిం బడి విలాపించు చున్న నాతని నభినవయౌవనవిభ్రమోద్భాసితు
నంగజాకారుం జూచి తపతియుం దానును మదనబాణబాధిత యై తనరూపంబుఁ
జూపి మధురవచనంబుల ని ట్లేల మోహగతుండ వయి తని పలికిన దానికి సంవ
రణుం డిట్లనియె. 77

చ. ధరణి నతిప్రతాపబలదర్పమునన్ విన నేన పెద్ద నె
వ్వరికిని ముక్ భయంపడనివాఁడ భయార్తుఁడ నైతి నిష్ఠుపం
కరుహదళాయతాక్షి దయఁ గావుము నన్ను భవన్నిమిత్తదు
ర్భరతరపంచబాణహతిఁ బంచతఁ బొందక యుండునట్లుగాన్. 78

వ. నన్ను గాంధర్వవివాహంబున వరియింపు మనిన సంవరణునకుఁ దపతి యిట్లనియె.

క. భువనైకదీపకుం డగు, సవితృనకుఁ దనూజ మఱియు సావిత్రికి నే
నవరజ నవినయవర్జిత, నవనీశ్వర వినుము తపతి యనుసురకన్యన్. 80

వ. నాయందు నీకుం బ్రీతి గలదేని మదీయజనకు నడుగుము న న్నిచ్చు నింతులకు స్వా
తంత్ర్యంబు లేమి నీ వెఱుంగుదువుగాదె కావున ననవరతజపనీయమప్రణిపాతం
బుల నాదిత్యు నారాధింపు మని చెప్పి తపతి యాదిత్యమండలంబున కరిగె నంత
సంవరణుండు మూర్ఛాగతుం డయి పడి యున్న నాతనియమాత్యుండు వచ్చి

శీతలజలంబులం బరిపేచనంబు సేసిన మూర్ఛదేటి యమ్మహీపతి మహాభక్తి
నప్పర్వత ంబుననుండి సూర్యు నారాధించుచు. 81

నతిభ. ప్రతిహతరాగకోపభయుఁ బంకరుహప్రభవ ప్రభావు డూ
డయి రితదురితుఁ మునీశ్వరవరిష్ఠు వసిష్ఠమహాముని ం బురో
న్నసరంవగాఁథు నతిభక్తితోఁ దలంచె నిష్ట మెఱింగి వసిష్ఠుఁడుఁ సమా
ధి ంగణితమేదమతి నేగుదెంచి కనియెం బ్రభు సంవరణుం బ్రియంవదున్. 82

నరోహిదలంచినపండ్రెం డగుదివసంబునకు వచ్చి వసిష్ఠుం డవిరతవ్రతోపవాసకృశ
సీ. వరునకు డయి యున్నసంవరణుం జూచి యాతండు తపనసుత యయినతపతి
గాఁ మ బద్ధానురాగుం డగుట తనయోగదృష్టి నెఱింగి. 83

వ. సూసనివంద్యుఁ డాఁటుణమ నిసమ్మతి సంవరణప్రయోజనం
జన ంనరింపఁగా నియతనియోజనముల్ సనిలోకలోచనుం

సీ. అగుదిననాథు నాతతసహస్రకరుం గని సంస్తుతించె న
త్యగణితవేదమంత్రముల నిసమ్మునినాథుఁ డతిప్రియంబుతోన్. 84

వ. సూర్యుండు వసిష్ఠమహాముని నతిగౌరవంబున సంభావించి భవదాగమనప్రయో
జనంబు సెప్పు మనిన వసిష్ఠుం డిట్లనియె. 85

సీ. అలఘుండు పౌరవకులశేఖరుండు సం, వరణుఁ డన్వాఁ డనఁవరతకీర్తి
విదితుండు ధర్మార్థవిదుఁడు నీపుత్రికి, నగణితగుణములఁ దగువరుండు
గావున నతనికి దేవిఁగాఁ దపతి నీ, వలయుఁ గూఁతులఁ గన్నఫలము దగిన
వరులకు సద్వరచరితుల కీఁ గాన్ప, కాదె నావుడు సూర్యుఁ డాదరించి
ఆ. వరుఁడు రాజవంశకరుఁడు సంవరణుండ, యనుగుణుండు దీని కని కరంబు
గారవమున నిచ్చి యాఋషితోడఁ బు, త్తెంచెఁ దపతిఁ గురుకులాంచితునకు.

వ. ఇట్లొక్కనిమిషంబున మున్నూటయఱువదినాలుగుయోజనంబులు పఱచు నాది
త్యరథంబుతో నశ్రమంబున నరిగి తపనదత్త యయినతపతిం దోడ్కొని
వచ్చి వసిష్ఠుండు విధివంతంబుగా సంవరణునకుం దపతి వివాహంబు సేయించెఁ
గావున మహత్తు లయినపురోహితులం బడసినరాజుల కభీష్టంబు లయినశుభంబు
లగుట నిశ్చయంబ యిట్లు సంవరణుండు మహోత్సవంబునం దపతి వివాహం
బయి. 87

క. ఆతరుణియందుఁ జేతో, జాతసుఖప్రీతిఁ దగిలి శైలాటవుల
వీతనృపకార్యధర్మ, వ్రాతుం డయి పదియు రెండువర్షము లుండెన్. 88

వ. దానంజేసి మహీతలంబున కనావృష్టి యయిన నెఱింగి వసిష్ఠుండు శాంతికపౌష్టిక
విధు లొనరించి సంవరణుం దోడ్కొని హస్తిపురంబున కరిగిన నఖిలప్రజకు నను
రాగం బయ్యె ననావృష్టిదోషంబునుం బాసె నంత సంవరణునకుం దపతికిం

దాపత్యుం డై కురువంశకరుండు కురుండు వుట్టె నదిమొదలుగా మీరును దా
పత్యుల రయితి రని గంధర్వుండు సెప్పిన నర్జునుండు వెండియు నిట్లనియె. 89

క. నుతముగ నస్మత్కులభూ, పతులకు నాద్యులకుఁ బుణ్యభాగులకుఁ బురో
హితుఁ డయినవసిష్ఠుమహా, త్మతఁ జెప్పుము వినఁగ వలతు మీ మది నేర్పడఁగాన్. 91

వ. అనిన గంధర్వుం డిట్లనియె. 91

క. ధృతి నెవ్వని నేనిఁ బురో, హితుఁగాఁ బుణ్యమునఁ బడసి రీయిక్ష్వాకుకులో
దితు లైనపతులు రాజ్యా, న్నతి నొప్పం జేసి రుర్వి రీనాక్రతువుల్. 92

క. బల మతి కామక్రోధం, బులు రెండు జయింపఁబడి తరిపోవీర్యబలం
బులఁజేసి చేయునవి ని, చ్చలు నెవ్వనియేనిపాదరీసంవాహంబుల్. 93

సీ. శమహీనుఁ డై నవిరీశ్వామిత్రుచేసిన, యపకారమునఁజేసి రీయాత్మసుతులు
యమసదనంబున రీకరిగిన వారలఁ, దనతపోవీర్యసరీత్త్వములపేర్మిఁ
గ్రమ్మఁజింపఁగ శ క్తిరీగలిగియు వేల న, య్యంబుధి గడవనిరీయట్ల శాంతుఁ
డయి యెవ్వఁడేనిఁ గృరీతాంతకుఁ గడవంగ, నొల్లండ యట్టియరీత్యుగ్రతేజుఁ

ఆ. డగువసిష్ఠమునిమరీహాత్మతఁ జెప్ప నా, యలవి యయ్య యనిన రీనవ్యసిష్ఠ
గాధిసుతుల కేమిరీగారణంబున నిట్టి, వైర మయ్యె నెఱుఁగ రీవలతు దీని. 94

—•—◆ అంగారపర్ణుఁ డర్జునునకు వసిష్ఠుమహిమ సెప్పుట. ◆—•—

వ. చెప్ప మని యర్జునుం డడిగిన గంధర్వుం డిట్లని చెప్పెఁ దొల్లి కన్యాకుబ్జంబున
గాధిపుత్త్రుండు విశ్వామిత్రుం డనురాజు నిరమిత్రంబుగా ధాత్రి నేలుచు నొక్క-
నాఁడు మృగయార్థం బరిగి యపారబలసమేతుం డయి ఘోరారణ్యంబునఁ గ్రమ్మరి
వడ వడి కడు డస్సి వసిష్ఠునాశ్రమం బాశ్రయించిన నమ్మునివరుండు విశ్వామిత్రు
నతిప్రీతిం బూజించి వానికిని వానిసేనకు నభిమతంబు లైనయూహారంబులు
గురియ నందిని యనుతనహోమధేనువుం బంచిన నదియు. 95

క. ఘృతనదులును నోదనప, ర్వతములు దధికుల్యములు నరీవారితరసపూ
రితబహువిధోపదంశో, న్నతపుంజంబులును దత్ప్రీణంబునఁ గురిసెన్. 96

వ. ఇట్లు చతుర్విధాహారంబుల నందఱుం దృప్తులం జేసి యున్నయానందినిం జూచి
విశ్వామిత్రుండు విస్మితుం డయి యాత్మగతంబున. 97

మధ్యాక్షర. మృదురోమములును శంఖనిభకర్ణముల్ రీమెత్తనివలుఁద
పొదుఁగును నిడుదచన్నులును గుఱుచ లై రీపొలుచుకొమ్ములును
సదమలశరదిందుశంఖనిభ మైనరీచాయయుఁ గలుగు
మొద విది నిధి సేరినట్లు సేరె నిరీమ్మునికిఁ బుణ్యమున. 98

వ. అని పెద్దయుం బ్రొద్దు చింతించి తత్పరిగ్రహకుతూహలహృదయుం డయి విశ్వా
మిత్రుండు వసిష్ఠున కిట్లనియె. 99

తే. దీనికంటెను నొవ్వెడిగోవాని నొక్క, లక్ష మొదవుల నిచ్చెద గోనయముగ
రాజ్య మయిన నిచ్చెద జగత్ప్రాజ్య నాకు, నిమ్ము నీహోమధేనువు గెమ్మితోడ.
చ. అనిన వసిష్ఠుఁ డిట్లనియె గంతధనంబును నట్టిరాజ్యముం
గొన నగునయ్య యిచ్చిడిపిగుట్టికి నీ కిది యేల యేను దీ
నన పితృదేవతాతిథిజగనంబులఁ దృప్తులఁ జేయు చుండుదుఁ
జననుత దీనిఁ బ్రోచుటయె గా చాలుఁ దపస్వుల కేల సంపదల్. 101
వ. దీని నొరుల కీఁ గాదనిన నలిగి విశ్వామిత్రుండు నేను క్షత్రియుండ నిగ్రహాను
గ్రహసమర్థుండ నీవు బ్రాహ్మణుండవు శాంతుండ వేమి సేయ నోపుదు దీనికి లక్ష
మొదవుల నీఁ బోయిన నొల్ల వయిమ్మొదవు నవశ్యంబును బలిమిం బరిగ్రహింతు
నని నందినిం బట్టికొనం బంచినం బలుకక వసిష్ఠుండు సూచు చుండె. 102
ఆ. పగులవలన బాధ గెరయ కుండఁగ సాధు, జనులధనము గాచుగెజనవిభుండు
గరుణ దప్పి తాన గెహరియించువాఁ డగు, నేని సాధులోక గెమేమి సేయు. 103
వ. ఇట్లు విశ్వామిత్రుండు వసిష్ఠహోమధేనువుం బట్టికొనఁ బంచిన నది పట్టిక జను
లవలనిక శాదండతాడనంబులం బిడింపంబడి యఱచుచు వసిష్ఠునొద్దకు వచ్చి యి
ట్లనియె. 104
క. నన్నేల యుపేక్షించితి, రిన్నరుల కధర్మపరుల గెకిచ్చితిరే వి
ద్వన్నాథ యిదియు ధర్మ్మవె, యన్నను విని పలుక కుండె గెనమ్మని యంతన్. 105
వ. తదీయాభిప్రాయం బెఱింగి నందినియుఁ దనవత్సంబుఁ బట్టికొన వచ్చినజనుల క
లిగి చిందఱ లేఁగి నిదాఘసమయమధ్యందినదినకరమూర్తియుం బోలె దుర్నిరీక్ష
యయి యంగవిక్షేపంబున నంగారవృష్టిఁ గురియుచు వాలంబున శబరులను శక్ర
న్యాత్రంబుల శకయవనపౌండ్రపులిందద్రవిళసింహళులను ఫేనంబున దరదబర్బ
రులను బుట్టించిన. 106
క. నలిలేఁగి కలఁగి తద్బల, ములు విశ్వామిత్రసైన్యగెముల కేనుమడుం
గులు వెరిఁగి మూఁడుయోజన,ములు వాఱఁగ నెగచె నొక్కగెమొగిఁ బ్రతిబలమున్.
వ. అట్టిబ్రహ్మతేజోజనితం బయిన ప్రభావంబుఁ జూచి విశ్వామిత్రుండు విలక్షముఖుం
డై క్షాత్రబలంబు నిందించి యెల్లబలంబులకు మిక్కిలి తపోబలంబ యని. 108
చ. పొలు పగురాజ్యసంపదుపగెభోగము లెల్లఁ దృణంబుగా మదిం
దలఁచి విరక్తుఁ డై విడిచి గె దారుణశైలవనాంతరంబులక్
వెలయఁ దపంబు సేసి గుణగెవిశ్రుతుఁ డై పడసెక మహాతపో
బలమున సర్వసంపదలు గె బ్రహ్మఋషిత్వము దివ్యశక్తియున్. 109
వ. ఆవిశ్వామిత్రుం డిక్ష్వాకుకులసంభవుం డయినకల్మాషపాదుం డనురాజునకు యూజ
కత్వం బపేక్షించి తత్పురోహితుం డయినవసిష్ఠుతో బద్ధవైరుం డయి తదప
కారంబు రోయుచున్నంత నొక్కనాఁడు కల్మాషపాదుండు వేఁటపోయి రమ్యారణ్య

భక్షణఖిన్నుం డయి విశ్రమార్థంబు వసిష్ఠాశ్రమంబునకుం జనువాఁడు దన కభిముఖుం డయి వచ్చువాని వసిష్ఠపుత్త్రుం బుత్త్రశతాగ్రజు నధికతపశ్శక్తియుక్త శక్తి యనుమహాముని గని తెరువు దొలంగు మని రాజాభిమానంబున మెచ్చక పలికిన నమ్మునివరుం డిట్లనియె. 110

ఆ. ఎట్టిరాజులును మహీసురోత్తము లెదు, రరుగుదెంచునప్పు డధికభక్తి
నెరఁగి ప్రియము వలికి తెరు విత్తు రిట్టిద, ధర్మ మీవు దీనిఁ దలఁప వెట్టు. 111

శక్తిమహాముని కల్మాషపాదుని శపియించుట.

వ. ఏను ధర్మపథంబున నున్నవాఁడ నేల తొలఁగుదు ననిన నలిగి కల్మాషపాదుండు దనచేతికశకోల నమ్మునీంద్రుని ప్రేసిన నవమానితుం డయి కోపారుణితనయనం బుల నతనిం జూచి నీవు రాక్షసాకారంబున నకారణంబ నాకు నికారంబు సేసితి కావున రాక్షసుండ వయి మనుష్యపిశితంబ యశనంబుగా నుండు మని శాపం బిచ్చినఁ గల్మాషపాదుం డమ్మహాముని వరు వసిష్ఠతనయుంగా నెఱింగి నాకు శాప వ్యపాయంబు ప్రసాదింప వలయు నని ప్రార్థించు చున్న నచ్చోటికి విశ్వామిత్రుం డు వచ్చి వారలు దన్నెఱుంగ కుండ నంతర్హితుం డయి కల్మాషపాదునంతర్గతుం డయి యుండ నొక్కరక్కసుం గింకరుం డనువానిం బంచిన వాఁడు విశ్వామి త్రునాదేశంబునను శక్తిశాపంబుననుంజేసి కల్మాషపాదునంతరాత్మ నావేశించి యున్నంత. 112

క. రాక్షసావిష్టుఁ డైనపు డీ రాజ్యలీల, విడిచి తన్నెఱుంగక తదాగ్రవేశరహితుఁ
డైనయప్పుడు రాజ్యకార్యంబులందు, బద్ధబుద్ధి యై కల్మాషపాదుఁ డుండె. 113

వ. ఆకల్మాషపాదు నొక్కనాఁ డొక్కబ్రాహ్మణుం డధికక్షుధార్తుం డయి వచ్చి స మాంసం బయినభోజనం బడిగిన నిచ్చి పోయి వాఁ డంతఃపురంబున నుండి మఱుచి యర్ధరాత్రంబునప్పుడు దలంచి దనబానసంబువానిం బిలిచి యే నొక్కబ్రాహ్మణు నకుం గుడువ నిచ్చి వచ్చి మఱచి యుండితిం జెచ్చెర నవ్విప్రునకు మాంసంబు తోఁ గుడువం బెట్టు మని పంచిన వాఁడు నింతప్పాస్థ మాంసంబు వడయ నేర ననిన నప్పుడు రాక్షసాధిష్ఠితుం డగుటంజేసి మనుష్యమాంసంబుతోనయినం బెట్టు మనిన సూపకారుండు వధ్యస్థానంబునకుం జని మనుష్యమాంసంబు దెచ్చి యిమ్ముగా వండి పెట్టిన నవ్విప్రుండు దనదివ్యదృష్టిం జూచి దాని మానవమాంసం బుగా నెఱింగి కడు నలిగి. 114

క. తివిరి యభోజ్యం బగుమా, నవమాంసముతోడ భోజనము వెట్టినవా
డవు నీవు మనుష్యాదుఁడ, వవు మని వాఁ డిచ్చె శాప మన్నరపతికిన్. 115

వ. ఇట్లు బ్రాహ్మణశాపంబునం గల్మాషపాదుండు మానుషభావంబు విడిచి రాక్షసుం డై శక్తియొద్ద వచ్చి నీకారణంబున నిట్టిశాపవ్యాపారంబు సంభవించె దీనిఫలంబు

ముందర నీవ యనుభవింపు మని శక్తి నపగతప్రాణుం జేసి విశ్వామిత్రుచేతఁ
బ్రచోదితుం డయి పదంపడి వసిష్ఠపుత్త్రుల నందఱ వధియించిన. 116

తే. సుతుల రాక్షసనిహతులఁగాంచి పరమ, యోగధరుఁ డయ్యుఁబుత్త్రవియోగశోక
భరము దాల్చె వసిష్ఠుం డపారభూరి, ధరణిభరము నగేంద్రుండు దాల్చునట్లు.

చ. అమితవివృద్ధశోకవివశాత్మకుఁ డై యది నాత్మఘాతదో
షమును దలంప కెంతయు విషాదమునఁ బలవద్దవాగ్నిమ
ధ్యము వడిఁ జొచ్చినఁ బృహదుదగ్రశిఖానల మాక్షణంబ యు
ష్ణము సెడి శీత మయ్యె ముని నాథున కుగ్రతపంబు పెంపునన్. 118

ఉ. పంబినశోకభారమునఁ బ్రాణవిమోక్షముఁ గోరి కంధరే
శంబున రాయి గట్టిగొని సన్ముని నాథుఁడు నిశ్చితాత్ముఁ డై
యంబుధిఁ జొచ్చినం గడు భయంపడి వార్ధి లసత్తరంగహ
స్తంబుల నెత్తి పెట్టె దన కైకతతీరముఁ జేర నమ్మునిన్. 119

చ. సుతశతవర్జితాశ్రమము సూడఁగ నోపక మేరుపర్వతో
న్నతపృథుశృంగ మెక్కి పడినఁ బడినఁ బ్రాణసహాయదేహబంధ మ
క్షతముగఁ దూలసంచయనికాశత నొప్పె ననంత సంతత
వ్రతనియమప్రభావు లగువారలఁ బొందునె దేహదుఃఖముల్. 120

మధ్యాక్కర. వదలక మరణార్థి యగుచు మునినాథవరుఁడు దా నొక్క
నది నుదగ్రగ్రాహవతిఁ బ్రవేశించినను ముని నంట
నది యోడి శతవిధంబులఁ బరిద్రుత యయి స్థలం బయిన
నది యూది గాఁగ శతద్రునామ యై యన్నది యొప్పె. 121

మధ్యాక్కర. ఘనపాశములఁజేసి యెల్ల యంగముల్ గలయ బంధించి
కొని యొక్కనదిఁ జొచ్చి మునిఁగినను వంతఁ గూరి యన్నదియుఁ
దనదివ్యశక్తి నప్పాశముల విడిచి తన్మునినాథుఁ
బనుగొనఁ దీరంబు సేరఁ బెట్టి విపాశ నాఁ బరఁగె. 122

వ. ఇట్లు పెక్కువిధంబుల శరీరపరిత్యాగంబునఁదుఁ గృతనిశ్చయుం డయ్యును నప్రా
प्తమరణుం డయి వసిష్ఠుండు నిజాశ్రమంబునకు వచ్చువాఁడు దనపిఱుంద వచ్చు
కోడలి నదృశ్యంతి యనుదాని శక్తిభార్య నప్పు డెఱింగి దానియుదరంబుననుండి
షడంగాలఁకృతవేదధ్వని గరంబు మధురం బై వీతెంచిన విని విస్మితుం డయి.

తే. శక్తిచదువునుబోలె సుస్పష్టమగుచు, వీనులకు నిది యమృతోపమాన మయ్యె
వేదనాదంబు దీనిపుణ్యోదరమున, నున్నవాఁడు సుతుండు విద్వన్నుతుండు.

వ. అనవరతవేదాధ్యయనశీలుం డయినశక్తిచదువు వినుచుం బండ్రెండేఁడులు గర్భం
బున నుండి సకలవేదంబులు ధరియించినవాఁ డీపౌత్రుముఖంబు సూచి యేను గృ
తార్థుండ నగుదు నని వసిష్ఠుండు మరణవ్యవసాయనివృత్తుం డై నిజాశ్రమంబున

నుండునంత నొక్కనాఁడు రాక్షసరూపధరుం డై కౌద్దాలకారంబున వచ్చుక ల్మాషపాదుం జూచి యదృశ్యంతి వెఱచిన దాని నోడ కుండు మని మునివరుండు హుంకారంబున రాక్షసు వారించి వానిపయి మంత్రపూతంబు లై నకమండలు జలంబు లొలికిన. 125

వసిష్ఠువలనఁ గల్మాషపాదుండు శాపవిముక్తిఁ జెందుట.

క. భూపాధముండు బ్రాహ్మణ, శాపంబునఁ బదియు రెండుసంవత్సరముల్
పాపమతి నుండి రాక్షస, రూపము సెడి యపుడు మనుజరూపముఁ దాల్చెన్.

వ. ఇట్లు శాపవిముక్తుం డై కల్మాషపాదుండు వసిష్ఠునకు నమస్కరించి ముకుళితకర కమలుం డై మునీంద్రా నీప్రసాదంబున శాపంబువలనం బాసి కృతార్థుండ నయితి ననిన వానికి వసిష్ఠుం డిట్లనియె. 127

చ. గుణముల నొప్పి బ్రాహ్మణులకుం గడు భక్తుఁడ వై సమస్తధా
రుణిప్రజ గూర్చఁగా విగతరోషుఁడ వై సుఖ ముండు మింక బ్రా
హ్మణుల కవజ్ఞ సేయక శమత్వము సేకొను మింద్రుఁ డైన బ్రా
హ్మణుల కవజ్ఞ సేసి యవమానముఁ బొందుఁ బ్రతాపహీనుఁ డై. 128

వ. అని కఱపిన నట్ల చేయుదు నని యమ్మహీపతి వసిష్ఠుం దోడ్కొని యయోధ్యా పురంబున కరిగి సకలప్రజానురాగకరుం డయి యమ్మునివరు నతిభక్తిం బూజించుచుఁ దొల్లి రాక్షసుం డయి మదయంతీసహితంబు వనంబునం గ్రుమ్మరియెడి కాలం బొక్కబ్రాహ్మణమిథునంబు ఋతుకాలప్రవృత్తి నున్నం గని యాఁకంటి వెల్లున నందు బ్రాహ్మణుం బట్టికొని భక్షించిన నతిదుఃఖిత యై యా బ్రాహ్మణభార్య పరమపతివ్రత యాంగిరసి యనునది పురుషవియోగంబునకుం బుత్రార్థం బయిననిజప్రయత్నంబు విఫలం బగుటకును శోకించి వని తాసంభోగంబున నీవును నా పురుషునట్ల పంచత్వంబుం బొందుఁ మని శాపం బిచ్చి వసిష్ఠువలన నీకుఁ బుత్ర లాభం బగు నని చెప్పి యగ్నిప్రవేశంబు సేసినం బదంపడి దీని నంతయు మదయం తివలన నెఱిఁగినవాఁడై తనకుఁ బుత్రోత్పాదనసామర్థ్యంబు లేమిం దలంచి క ల్మాషపాదుండు పుత్రార్థి యయి వసిష్ఠున కిట్లనియె. 129

క. మనుకులపవిత్రుఁ బుత్రకు, ననసన్నిభు నాకుఁ బడయు కే మెట్లయినన్
మునినాథ నీప్రసాదం, బునఁ బితరులవలన ఋణవిముక్తుఁ డగుదున్. 130

వ. అని తనభార్య యైనమదయంతి యనుదానిని ఋతుమతి సమర్పించిన నదియు వసిష్ఠుప్రసాదంబున గర్భిణి యయి పండ్రెండు దేఁడులు గర్భంబు మోచి వేసరి యొక్కయశ్మశకలంబున నుదరభేదనంబుఁ జేసిన నశ్మకుం డనురాజర్షి పుట్ట నట నదృశ్యంతికిం బరాశరుం డుదయించి వసిష్ఠనిర్మితజాతకర్మాదికుం డయి వెరుఁగుచు నొక్కనాఁడు రాక్షసభక్షణంబునం దనజనకుపంచత్వంబు దల్లివలన

విని కోపదహనదందహ్యమానహృదయుం డయి తపోమహత్త్వంబున నఖిలలోక సంహారంబు సేయుదు నని యున్న మనుమని వారించి వసిష్ఠుం డిట్లనియె. 131

సీ. వినవయ్య కృతవీర్యుఁడనుజనపతి దొల్లి, భృగువంశ్యయాజ్యుఁ డై యేకుక్రతువు
లొనరించి యగణితధనదానముల వారిఁ, దృప్తులఁ గావించి యేదివికిఁ జనిన
నతనివంశమునవా రెరతిధనలుబ్ధు లై, కృతవీర్యధనమెల్లఁ గ్రక్కి సేసి
కొని డాఁచి యున్నవా రెరనిభార్గవుల నెల్లఁ, బలికిన భార్గవుల్ భయను వ్రేంది
తే. కొంత అర్థము వారిక కూర్చి యిచ్చి, రవనిసురవంశ్యులకు నిచ్చి రందుఁ గొంద
ఱవ్వారికి నీక తమతమ యిండ్లఁబాఁతి, కొని సుఖంబుండి రధము లై కొంద అందు.

వ. అంత నాక్షత్త్రియు లొక్కభార్గవునియిల్లు గొల్చి యనంతం బయినయర్థంబుం గని యలిగి రాజధనవంచకు లై రని భార్గవుల నెల్ల నిగ్రహించి గర్భంబులను న్నయర్భకులు మొదలుగా వధియించిన వెఱచి భార్గవులభార్య లెల్ల హిమవంతం బునకుం బాతిన నం దొక్కభృగుపత్ని భయంపడి తనయూరుదేశంబున గర్భంబు ధరియించిన నెఱింగి క్షత్త్రియులు దాని భేదింప సమకట్టివచ్చిన నంతకు ముందర.

క. భువనోపప్లవసమయో, ద్భవభానునిభ ప్రభావి భాసితుఁ డయి భా
ర్గవుఁ డూరుదేశమున ను, ద్భవించె మహి వెలుఁగు చుండఁ బ్రభ నౌర్వుఁ డనన్.

మ. అమితౌజుం డగువానిఁ జూచి కృతవీర్యాన్వాయజక్షత్త్రియా
ధము లెల్లన్ హతదృష్టు లై కృపణతం దత్పర్వతారణ్యదే
శములం గ్రుమ్మరు చుండి రంధు లయి నిశ్శంకం బతిక్రూరక
ర్మములం దుద్యతు లైనవారికి నశరీర్మప్రాప్తి గా కుండునే. 135

వ. అట్లాక్షత్త్రియు లందఱు భృగుపత్నియొద్దకు వచ్చి మాకు దృష్టిదానంబుఁ బ్రసా దింప వలయు నని వేఁడిన నది వారల కిట్లనియె. 136

మధ్యాక్కర. ఏను మీదృష్టులు గొన్నదానఁ గా నేనిక్కమారుండు
భానుతేజుండు మీచేఁ దనగురులు నే పరిభూతు లయిన
దానికి నలిగి మీపాపబుద్ధికిఁ దగ నిట్లు సేసె
వీని మీ రెఱుఁగరె భార్గవకులము నే వెలిఁగించువాని. 137

వ. ఇక్కమారుండు నూఱుసంవత్సరంబులు నాయూరుగర్భంబున నుండి సకలవేద వేదాంగంబులు నేర్చినవాఁడు మహాతపోనిధి మీకుం గరుణించు నితనిం బ్రార్థింపుం డనిన నాక్షత్త్రియులు సతిభక్తు లై యూర్వుం బ్రార్థించి తత్ప్రసాదం బున దృష్టులు వడసి చని రంత నౌర్వుండు దనపితృబంధుజను లెల్ల నొక్కటుం బరలోకగతు లగుటకు దుఃఖించి సకలలోకప్రళయార్థంబుగా ఘోరతపంబు సే యం దొడంగిన. 138

చ. అతనితపంబుపెంపునఁ జరాచరసంభృత మైనవిష్టప
త్రితయము భీతిఁ బొందిన ధృతిం బితృలోకనివాసు లైనత
త్పితృవరు లెల్ల వచ్చి కడుఁ గ్రీ బ్రీతి నపాకృతగర్వ నౌర్వ న
ప్రతిమతపోవిభాసిఁ గని గ్రిపల్కిరి తద్దయు శాంతచిత్తు లై. 139

పితృదేవత లౌర్వుని శాంతచిత్తునిఁ జేయుట.

వ. అయ్యౌర్వ నీతపోమహత్త్వంబుఁ జూచి లోకంబు లెల్ల భయంపడియెడు లోకానుగ్రహంబుగా నీకోపంబు విడువుము నేమసమర్థులమై క్రూరత్రియులచేత వధియింపంబడినవారము గాము ధనలుబ్ధులమయి ధనంబు దాఁచినవారము గాము ధనము వలసినం గుబేరుండు దాన మాకుఁ దెచ్చి యిచ్చుం దపోమహత్త్వంబున మాకు నాయువు గడుం బెద్ద యైన నిశ్చేదించి మనుష్యలోకంబున నుండ నొల్లక యాత్మఘాతంబునం బుణ్యలోకంబులు లేకుం జేసి దానిం బరిహరించి యాక్రూరత్రియులతో వైరం బొనర్చికొని తన్నిమిత్తంబున దేహంబులు విడిచితిమి భార్గవుల తేజంబు నొరులు పరిభవింప నోపుదురె కావున నీవు దీనికింగా సర్వజనోపద్రవంబు సేయ వలవ దిది మా కభీష్టం బని నౌర్వుండు వారల కిట్లనియె.140

మత్తకోకిలము. మానితం బగునాతపోమహిమం ద్రిలోకపరాభవం
బేను జేయఁగఁ బూని చేసితి గ్రినిట్టి దొక్కప్రతిజ్ఞ ముఖ్
దీని నెట్టులు గ్రమ్మతింతు మగ్రీయభాషిత మెన్నఁ డు
న్నేని మోహము గాదు దిగ్ధరణీరవీందు లెఱుంగఁగాన్. 141

క. మతిమఱచి యని స్త్రీర్ణ, ప్రతిజ్ఞుఁ డగువానిఁ గ్రోపగ్రహటుదహన మని
ర్గత మయి వడి నరణిసము, త్థితదహనమపోలె నాత్మగ్రదేహము నేర్చున్. 142

క. అలయక నిమిత్తజం బగు, నలుకను క్రుమియించి శాంతుఁ గ్రడగుపురుషుం డి
మ్ముల రక్షింపఁగ నోపునె, పొలుపుగ ధర్మార్థకామగ్రములు సమములుగాన్. 143

తే. పాపు లై క్రూత్రియాధమముల్ గ్రభార్గవులకు, నట్లు హింసగావించునాఁగ్రడా ర్తనాద
మూరుగర్భగతుండ నై గ్రయుండి వినిన,నాఁడ కోప మసహ్యమై గ్రనన్నఁ బొండె.

తే. ఎఱుక గలఁడేని మఱి శక్తుఁగ్రడేని నన్యులన్యులకు హింస గావించుగ్రనపుడ దానిఁ
బూని వారింప కున్నగ్రప్పురుషుఁ డేఁగు, హింస సేసినవారలగ్రయేఁగుగతికి. 145

వ. కావున లోకంబులయందు సామర్థ్యంబు గలిగి పాపప్రతిషేధంబు సేయనివారల నుద్దేశించి యలిగితి నేనును మీవచనం బతిక్రమింప నోడుదు సకలలోకదహనోద్యతం బయిననాకోపదహనంబు నిగృహీతం బయిన నన్ను దహించు నేమిసేయువాఁడ మీరు సర్వలోకహితులరు నాకును లోకంబులకును హితం బగునట్లుగానుపదేశింపుఁ డనిన నౌర్వునకుం బితరు లిట్లనిరి. 146

ఆ. జలములంద యుండు గ్రసర్వలోకంబులు, గాన నీమహోగ్రగ్రకలుషవహ్ని
జలధిలోన విడిచి గ్రసత్యప్రతిజ్ఞుండ, వగుము జలధిజలము గ్రనది దహించు. 147

వ. అనిన నౌర్వుండు పితృదేవతాదేశంబునఁ దనకోపనలంబు సముద్రంబులో వై
చిన నది యూర్వానలం బనా నశ్వముఖంబున నబ్ధిజలంబులు ద్రావు చుండు నిది
వేదంబులయందు వినంబడియెడుకథ గావున నీవును నౌర్వునట్ల ధర్మ్మవిదుండవు భువ
నపరిభావి యైనయీక్రోధంబు విడువు మనిన వసిష్ఠువచనంబునం బరాశరుండు
గోపం బుపసంహరించి రాక్షసవినాశార్థంబుగా సత్త్రయాగంబు సేయం గడంగిన.

తే. శక్తి రాక్షసనిహతుఁ డై చనిన శోక, దహనహతుఁ డై వసిష్ఠుండుఁ దానిఁ దలఁచి
కడుఁ బ్రశాంతాత్ముఁ డయ్యుఁ రాక్షసవినాశ, మొలసిమనుమునివారింపఁకుండెనంత.

క. ఘోరాకారులు కృతహా, హారవులు సబాలవృద్ధుఁ లయి పడిరి దురా
చారులు రాక్షసులు ముని, ప్రారబ్ధాధ్వరసమిద్ధిపావకశిఖలన్. 150

వ. ఇట్లు పరాశరుండు గావించుసత్త్రయాగంబున నై నరాక్షసకుల ప్రళయంబుఁ జూచి
పుల స్త్యపులహక్రతువులు మహామునిసంఘంబుతో వసిష్ఠాశ్రమంబునకు వచ్చి.

క. అగ్నిహతిఁ జేసి మానవ, భుగ్నివహాము మరణబాధఁ బొందించుచు మాఁ
డగ్నులయొద్దను నాలవ, యగ్ని యనఁ వెలుఁగు చున్నయీయమ్మునినాథున్. 152

క. పరమతపోనిలయు దినే, శ్వరదీప్తిసహస్రతేజుఁ శాక్తేయుఁ బరా
శరుఁ గని యందఱుఁ బ్రార్థిం, చిరి రాక్షసమారణంబుఁ జేయకు మనుచున్.

వ. పరాశరుండును బులస్త్యాదిమహాముని ప్రార్థితుం డై రాక్షససత్త్రయాగం బుప
సంహరించి తన్నియోగంబున నయ్యగ్ని హిమవదుత్తరపార్శ్వంబున వైచిన నది
యును బర్వంబుల నందు వృక్షరాక్షసశిలాభక్షణంబు సేయు చుండె నని యిట్లు గం
ధర్వుండు దాపత్యవసిష్ఠారోప్యాఖ్యానంబు నెప్పిన విని యర్జునుండు వాని కిట్లనియె.

ఉ. మాకు నతిప్రియుండవు సమస్తవిదుండవు చెప్ప మయ్య యీ
లోకములోనివర్తనములుం దగువారి నెఱుంగు దెవ్వనిం
బ్రాకటధర్మతత్త్వవిమతిబ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ
జేకొనువార మట్టిబుధసేవితుఁ గానఁగ మాకు నెం దగున్. 155

వ. అనిన గంధర్వుండు పెద్దయుంబ్రొద్దు విచారించి యిచ్చోటికిం గుఱుంగట నుత్క
చం బనుపుణ్యతీర్థంబునం దపంబు సేయు చున్న వాని ధౌమ్యుం డనుబ్రాహ్మణునిఁ
బురోహితుఁగాఁ బ్రార్థింపుం డమ్మహాత్ముండు మీకుఁ బురోహితుం డైన సర్వార్థ
సిద్ధి యగు ననిన సంతసిల్లి వానికి నాగ్నేయాస్త్రంబు విధియుక్తంబుగా నిచ్చి మాకు
నీ యిచ్చినహాయంబుల నీయంద సంగ్రహించి యుండుము ప్రయోజనంబు గల
నాఁడు గొనిపోయెద మని గంధర్వు వీడ్కొని పాండవులు భాగీరథి నుత్తరించి
యుత్కచం బనుపుణ్యతీర్థంబున కరిగి యందు. 156

పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరియించుట.

ఉ. వీతసమస్తదోషుఁ డయి వేడ్కఁ దపం బొనరించు చున్న వి
ఖ్యాతుఁ బురోహితప్రవరుఁ గా వరియించిరి భక్తితో జగ

పూతచరిత్రు సాధుజనపూజితు ధార్మికు ధౌమ్యు దేవల
భ్రాతృవరుఁ మహోత్సహితభాషణు భూసురవంశభూషణున్. 157

వ. ఆధౌమ్యుండును వారి నతిప్రీతిం బూజించి పురోహితత్వంబుం బ్రతిగ్రహించె నట్లు తేజోరూపబుద్ధివిభవంబుల బృహస్పతిసదృశుం డై వేదవేదాంగవిదుం డైనధౌమ్యుం బురోహితుంగాఁ బడసి పాండవు లశేషమహీరాజ్యంబు వడసినంతియ సంతసిల్లి తత్కృత స్వస్త్యయను లయి జననీసహితంబు దక్షిణపాంచాలంబున కరుగువారు ముందర ద్రుపదుపురంబునకుఁ బోవుబ్రాహ్మణులం గని మీ రెందు లకుం బోయెద రని యడిగిన వా రిట్లనిరి. 158

సీ. యజ్ఞసేనప్రభుఁయజ్ఞమహావేదిఁ, గవచశరాసనఖడ్గబాణ
రథయుక్తుఁ డై మహారథుఁడు ధృష్టద్యుమ్నుఁ, డన నుదయించిన నతనిచోడ
నొక్కటిఁ బుట్టినయక్కన్యకను గృష్ణ, నసితోత్పలశ్యామలాలామలాంగి
మెఱపునుంబోలెను వటులునుత్పలగంధి, బంధురతనుసౌరభంబు గలుగు

ఆ. దాని ద్రుపదరాజతనయఁ దవీయస్వ, యంవరోత్సవంబునపుడు సూడఁ
గనిన వారు దృష్టిగనినఫలం బెల్లఁ, గనినవారు పరమకౌతుకమున. 159

వ. అట్టిమహోత్సవంబు సూడ ద్రుపదుపురంబునకుం బోయెద మందులకు నుత్సవద
ర్శనోత్సుకు లై దర్శనీయులుం దరుణులును నపారభూరిదక్షిణయజ్ఞకరులును ననేక
శస్త్రాస్త్రవిదులును నయినానాదేశాధిపతులు నింతకుఁ జనుదెంతు రనంతధనం
బును బ్రాహ్మణులకు వా రిత్తు రఁట మీరును వారిం జూడ వచ్చెద రేని నొక్కటిఁ
బోదము రండు. 160

క. మాయంచును గృష్ణు నుదం, సాయతభుజుఁ జూచి తాన హర్షముతోడం
దోయజముఖి వరియించును, మాయెఱిగినకార్య మిది సమంజసబుద్ధిన్. 161

వ. అని మాటలాడుచు వచ్చుబ్రాహ్మణులతోడఁ బాండవులు ద్రుపదుపురంబున కరు
గువా రెదుర. 162

క. కృష్ణమృగాజినధరుఁ దరు, ణోష్ణద్యుతితేజుఁ బంకజోద్భవసదృశుం
గృష్ణద్వైపాయను గత, తృష్ణామయుఁ గాంచ నరుగుదెంచుమహాత్మున్. 163

వ. కని వినయమ్మున నమ్మునీంద్రునకు నమస్కరించి కృతాంజలు లై యున్న వారికి హృ
దయానందంబుగా సత్యవతీనందనుం డాగామిశుభంబు లావేదించి చనినఁ బాండ
వులును గతిపయదినంబుల ద్రుపదపురంబు సొచ్చి నాలుగుసముద్రంబులుంబో
లె ఘూర్ణిల్లి మ్రోయుచుం బురంబునాలుగుదిక్కుల విడిసియున్న నానాదేశాగత
మహీనాథులబహువిధస్కంధావారంబులఁ జూచుచుం జని యొక్కకుంభకార
గృహంబున విడిసి త మ్మెవ్వరు నెఱుంగ కుండ బ్రాహ్మణవృత్తి నుండు నంతఁ
బాంచాలపతి పార్థునకుఁ గూఁతు నీ సమకట్టి పాండవుల నన్వేషించి యెందు
నుం గానక. 164

సీ. వైహాయసం బైనకీవరమత్స్యయంత్రంబు, నివ్విల్లు మోపెట్టి కీయెవ్వఁ డేను
శరముల నేయు నక్రమమున నతఁడ నా, తనయకు వరుఁ డగుఁధర్మ్మయు క్తి
నని చాటఁ బంచినకీనాఘోషణము విని, యుర్వీశులెల్ల నొంగిడొరులఁ గడవఁ
గమువేడ్కఁ దొడి పూసికీకట్టి విభూతితోఁ, దవుతమచిహ్నాముల్ కీదనరి యెఱుక
ఆ. పడఁగ వేఱువేఱ కీపన్ని భూతలము గ్ర, క్కదల సైన్యపాదకీఘట్టనమునఁ
బొలుచుద్రుపదరాజకీపుత్రిస్వయంవర, రంగమునకుఁ జనిరి కీరమణతోడ. 165

వ. అదియును బురంబుపూర్వోత్తరదిగ్భాగంబునం జందనోదకసంసిక్తసమీకృతస్థలం బయి యగాధోన్నతపరిఖాప్రాకారంబులను విశాలద్వారతోరణంబులను శైలవిలాసాపహాసిభాసురగగనతలోల్లేఖి శిఖర రమ్యహర్మ్యతలంబులను బహు ప్రకారంబు లైనసారువులనుంజేసి యొప్పుచున్న నంచ యథాస్థానంబుల నానా దేశాధిపతుల నుండం బంచి ద్రుపదుండు వారల నెల్లం బూజించెఁ బరమబ్రహ్మణ్య లైనపాండవులును బ్రాహ్మణసమూహంబులోనుండి పాంచాలరాజసమృద్ధి నిం జూచి సంతసిల్లి రంత. 166

సీ. ధవళవిభూషణకీదామానులేపనా, మలినాంగి సితపుష్పకీమాల సేతఁ
గొని పుష్పసాయకుకీకుసుమేతరం బైన, యాఁబగుసాయకం కీబనఁగఁ జనులు
ధవళాక్షి రంగమకీధ్యంబునఁ దనుమధ్య, దా నొప్పి పాంచాలకీతనయ యున్న
భూసుర ప్రవరులకీపుణ్యాహ ఘోషంబు, వినిల్లె నాశీర్వకీవృద్ధితోడ
ఆ. ద్రుపదపతిపురోహితకీతుండును గృతపరి, స్తరణుఁ డై ప్రయోగకీదక్షుఁ డగ్ని
ముఖముసేసి వేల్వ కీమొనసి వివాహోప, కరణవస్తుచయముకీగాచి యుండె.

వ. అట్టియవసరంబున భోరని మ్రోయుజనులయులివ్రును వాదిత్రనాదంబును వారించి ధృష్టద్యుమ్నుండు మూఁగినరాజలోకంబు నెల్లం జూచి యగ్నిసమీపంబున గంధ పుష్పధూపదీపార్చితం బైనవిల్లును నమ్ములును వైహాయసం బైనలక్ష్యంబును వారలకుం జూపి యిట్లనియె. 168

తరువోజ. ఈవిల్లు మోపెట్టి కీయేనుబాణముల కీనీయంత్రమత్స్యంబుకీనేసినవాఁడ
భావజప్రతిముఁడికీబ్బలకుఁ దగినపతి యిది మునిశక్తిఁ కీబడసినవిద్య
గావున మీరిప్డు కీగావింపుఁ డిదియ కీఘనతరకార్ముకకీక్షాలోన్నతియు
లావును గలవారకీలకు నవసరముకీలలితయశంబుఁ గకీల్యాణంబుఁ బడయ.169

వ. అని ధృష్టద్యుమ్నుండు మూఁగినరాజపుత్రులకు నెల్ల నెఱుంగం జెప్పి ద్రుపదరాజ పుత్రిం జూచి యఖిలజలధివేలావలయవలయితమహీతలంబునం గలరాజనందను లు సీస్వయంవరంబునకు వచ్చినవారు వీరలం జూడు మని దుర్యోధన దుశ్శాసన దుర్ముఖ ప్రముఖు లయినధృతరాష్ట్రనందనుల నూర్వ్వరం, దత్సమీపంబున నున్న కర్ణాశ్వత్థామ సోమదత్త భూరిశ్రవ శ్శ్రుతసేనాదులను, బుత్రభ్రాతృసమేతు

లయి యున్న శల్య విరాట జరాసంధ గాంధారపతులను, నక్రూర సారణసాత్యకి సాంబసంకర్షణ ప్రద్యుమ్న కృష్ణ కృతవర్మానిరుద్ధ యుయుధానప్రముఖు లైన యను వృష్ణి భో జాంధకవరులను, సుమిత్ర సుకుమార సుశర్మ సుదక్షిణ సుషే ణ సేనాబిందు చంద్రసేన సముద్రసే నాశీనర చేకితాన శిశుపాల శ్రేణిమజ్జనమే జయ జయద్రథ భూరిద్రథ సత్యవ్రత చిత్రాంగద శుభాంగద భగీరథ భగదత్త పౌండ్రక వాసుదేవ వత్సరాజప్రభృతు లయిననానాదేశాధీశులను వేదధ్వని సనా థం బై యొప్పు చున్న బ్రాహ్మణసమూహంబునుం జూపి. 170

ఆ. ఇంప లక్ష్య మెవ్వఁ డే సె నాతని వరి, యింపు నెమ్మితోడ నిందువదన
యనిన రాజపుత్త్రు లవ్విల్లు మో పెట్టి, యేయఁ గడఁగి కదలి రెల్లవారు. 171

సీ. అగ్నిహోత్రవము నెయ్యమ్మునఁ జూడంగఁ, దివిరి యే తెంచినదివిజఖచర
గరుడగంధర్వకిన్నరులవిమానముల్, విలసిల్లె నంబరతలమునందుఁ
బణవవీణావేణుకణితానుసార మై, రసగీతరవ మెల్లడెసల నెసఁగె
బోరని వివిధతూర్యారవంబులు మహా, వననిధిధ్వానంబు ననుకరించె

ఆ. దివ్యమాల్యములయు దివ్యానులేపన, ములయు సౌరభంబు వెలయఁ దాల్చి
రంగమధ్యజనులకుం గడు ముదముగాఁ, జేరి వీఁచె దివ్యమారుతంబు. 172

చ. అవిరళభస్మసుధ్యమున నగ్నికణంబులుపోలె బ్రాహ్మణ
ప్రవరులలోన నేర్పడక పాండవు లేవురు నున్నఁ జూచి యా
దవవృషభుండు కృష్ణుఁడు ముదంబున వారి నెఱింగి పార్థుఁ డీ
యువతిఁ బరిగ్రహించు ననియుం దలఁచెఁ హృదయంబులోపలన్. 173

వ. అంత నారాజనందనులు ద్రుపదరాజనందనం జూచి కందర్పబాణబాధితు లయి తమ్మును దమసామర్థ్యమ్ము నెఱుంగక యర్థిత్వంబున నవ్విల్లు మోపెట్టఁ బోయి.

క. వడి నొడు గఱచి వలకేల్, నిడుచన గనయమునఁ బెనఁచి నీల్గి బలం బే
ర్పడ విల్లు వంప నోపక, యుడిగిరి నృపసుతులు గొంద రొయ్యన లజ్జన్. 175

క. బలవంతులు బల మఱిఁగా, మలఁగక మ్రాన్పాటి మాయామోహను వి
మ్ములఁ జేసిన మోపెట్టఁగఁ, గొలఁదియె యని డాయరైరి కొందఱు దానిన్.

మ. ఇది యెట్లుఁ సమకూర దెవ్వరికి ము నీవిల్లు మోపెట్టఁ బో
లదు మోపెట్టియు నంతరిక్షమున నాకలక్ష్యంబు భేదింపఁగా
నది బ్రహ్మాదుల కైన నిం దలవి గా దంచుఁ విచారించి ని
ర్మదు లై కొందఱు రాజు లేఁగిరి నిజోత్సాహార్గముల్ సూచుచున్. 177

అర్జునుఁడు మత్స్యయంత్రంబుఁ దెగ నేయుట.

వ. ఇట్లు రాజపుత్త్రులు మోపెట్ట నోపక నివృత్తు లయిరి మఱియు వృష్ణిభోజాంధకులు గృష్ణానుమతంబున సజ్యకర్మంబునం దనారబ్ధు లయి మిన్న కుండి రంత శిశుపాల

జరాసంధ శల్య కర్ణులు దర్పితు లై తమతమలావులు మెఱసి క్రమంబున నలువురు మాషయవముద్గరోమమాత్రంబులు దక్క గొనయం బెక్కించియు మోపెట్ట నశక్యం బయిన నుక్కుసెడి వెక్కిన వారలం జూచి యగ్రజుననుమతంబున విప్రసభ వెలువడి విజయుండు ధనుస్సమీపంబున కరిగిన నాతనియుత్సాహం బున కచ్చెరుపడి కొందఱుబ్రాహ్మణులు దమలో నిట్లనిరి. 178

ఉ. ఇమ్మనుజేంద్రనందను లతీహీనబలుల్ దృఢదీర్ఘ బాహువీ
ర్యమ్ములవార లోపర శరాసనకర్మమునం దయుక్తద
ర్పమ్మున నిప్డు నవ్వు పఱుపఁగ సమకట్టె నితండు విప్రవం
శమ్మునవారి కెల్లఁ దనశక్తి యెఱుంగక దుర్విదగ్ధుఁ డై. 179

క. అనువారు నందుఁ గొందఱు, ఘనుఁ డీతఁడు వీరికంటెఁ గార్తకవిద్యం
దనరినవాఁ డయి దీనికి, మొనసెం గా కన్యఁ డిట్లు మొనయం గలఁడే. 180

మ. అమితోత్సాహుఁడు దీర్ఘ బాహుపరిఘుం డత్యంత తేజస్వి స
ద్విమలాచారుఁడు విప్రభక్తిపరుఁ డీవిప్రుండు విప్రప్రసా
దమునఁ విప్రుల కెల్ల సంతసముగాఁ దత్కర్మసంసిద్ధి ను
త్తముఁ డై పొందెడు మంచు నుండిరి దయఁ గాత్రీసురుల్ ప్రీతు లై. 181

వ. అంత నయ్యర్జునుండు నవ్వింటిసమీపంబునకు వచ్చి గురువ్రలకు నమస్కారంబు సేసి ధనువునకుఁ బ్రదక్షిణంబుఁ జేసి మ్రొక్కి దాని నెత్తికొని పూర్వపరిచితం బై నవిల్లు మోపెట్టిన ట్లశ్రమంబున మోపెట్టి జను లాశ్చర్యంబునం బొందుచుండ నేనమ్ముల నమ్మత్స్యయంత్రంబు నాకుణంబ యురల నేసినం జూచి బ్రాహ్మణక్షత్రియప్రముఖు లయినజను లెల్ల విస్మితు లయి. 182

చ. ఫలపవనాంబుభోజనశుభవ్రతవృత్తులఁ జేసి చూడ దు
ర్బలతను లయ్యు బ్రాహ్మణు లపారతపోబలసంపదఁ మహా
బలయుతు లట్టివారలకు భవ్యుల కెందు నసాధ్య మెద్దియుం
గలదె చరాచరాఖిలజగంబులఁ బెద్దలు గారె సద్ద్విజుల్. 183

క. నిమిషాంతరమున ని ట్లు, శ్రమమున మర్త్యులకు నేయ సమకూరునె యు
త్తముఁడీతఁడు బ్రాహ్మణరూ, పమునసురేశ్వరుఁడొహరుఁడొభానుఁడొగుహుఁడో.

క. అని ధరణినుండి పొగడెడు, జనులనిరంతరరవంబు జలధరమార్గం
బుననుండి పొగడుదివ్యుల, యసవరతరవంబు నొక్కఁ డయి కడు నొప్పెన్.

క. చెలఁగె సురదుందుభిస్వన, ములు ముదమున భూసురోత్తమములు పయిపుట్టం
బులు విడిచి వీఁచి యార్చిరి, వెలయఁగ నరుమీఁదఁ బుష్పవృష్టియుఁ గురిసెన్.

వ. అయ్యవసరంబున ధర్మనందనుండు నకులసహదేవానుగమ్యమానుం డయి నిజ నివాసంబునకుం జనియె నిట ధృష్టద్యుమ్నసహితుం డయి యజ్ఞసేనుండు మహా సేనతో నర్జునునకు సహాయుండుగా నరిగె నంత. 187

సీ. ధరణీశనందనుల్ గ దన్నతిప్రీతితో, జూచుచు నుండంగ సుందరాంగి
తోయజదళనేత్ర ద్రుపదరాజాత్మజ, కమనీయగజరాజగమనలీల
జనుదెంచి సురరాజసన్నిభ నభినవ, యౌవనోద్భాసితు నసితరత్న
రుచిరాంగు నంగజరూపు ధనంజయు, దనచేతిసితపుష్పదామకమునఁ
ఆ. బొలఁతి ముదముతోడఁ బూజించె నట్టియు, త్సవముఁ జూచి దానిసైఁపకపుడు
కారవేంద్రుఁ డాదిగాఁ గలభూపతు, లెల్ల నలిగి కలయ నేపు రేఁగి. 188

మత్తకోకిలము. ఏల రాఁ బనిచెఁ మహీశుల నెల్లఁ జుట్టమపోలెము
న్నేల సత్కృతిఁ జేసె నిందఱ నిమ్మహారథు లుండఁగా
నేల కన్యక నిచ్చె విప్రున కిందు నేఁడు శతుండు పాం
చాలుఁ డిప్పుడ వీని నిర్జితసత్త్వఁ జేయుద మాజిలోన. 189

క. తనవిద్య పేర్మి నృపనం, దనఁ బడసెను విప్రుఁ డితనిఁతప్పేకడుదు
ర్జనుఁ డీద్రుపదుఁడు నృపతుల, ననయంబున మెచ్చుఁ డయ్యె నతిగర్వితుఁ డై.
వ. ఏమిదోషంబు సేసియు బ్రాహ్మణుండు వధ్యుండు గాఁడు మనరాజ్యంబును నర్థంబు
ను బ్రాహ్మణార్థంబ కావున నవ్విప్రుతోడి దేమి యని ద్రుపదుపయి నెత్తుడెంచిన
ద్రుపదుండును భీతుం డై బ్రాహ్మణులమఱువు సొచ్చె నిట్లు శరణాగతుం డయిన
ద్రుపదు నోడ కుండు మని బ్రాహ్మణులు దమతమదండాజినంబు లెత్తికొని ప్రతిబ
లంబులపయి వీఁచుచున్న వారలం జూచి నగుచు నర్జునుం డిట్లనియె. 191

క. కడఁగి మదీయాస్త్రము లని, యెడుపటుమంత్రముల నిప్పుడీనృపురిపుల
న్గడిఁదివిపాహులదర్పం, బుడిగించెదఁ దొలఁగి చూచుచుండుఁడు మీరల్.

అర్జునుండు గర్ణునితో యుద్ధంబు సేసి జయించుట.

వ. అని తానును భీమసేనుండును గ్రమ్మటి రిపుబలంబుపయి నమితశరంబు లేసె
భీమసేనుండు నొక్కవృక్షంబు వెఱికికొని దండహస్తుం డయినదండధరుండునుంబో
లె నర్జునునకు సహాయుం డయి నిలిచె నంత నయ్యిద్దఱుమహాసంరంభంబుఁ జూచి
కృష్ణుండు బలదేవున కిట్లనియె. 193

సీ. తాలాభ మగువిల్లు దాల్చి విరోధుల, నెగచుచు నున్నవాఁ డింద్రతనయుఁ
డాతని కెలన మహావృక్షహస్తుఁ డై, యున్నవీరుండు వృకోదరుండు
యంత్రంబు నరుఁ డేసినప్పుడు పోయిన, యగ్గౌరవర్ణుండు యమతనూజుఁ
డాతనితోడన యరిగినయిరువురుఁ, గవలవా రర్కప్రకాశతేజు
ఆ. లనిన లక్కయింట నగ్నిదాహంబున, నెట్లు బ్రదికిరొక్కొ యిమ్మహాత్ము
లెట్టిపుణ్యదినమొ యేవురఁ జూచితి, మనుచు సంతసిల్లె హలధరుండు. 194

క. కురుపతి సూడఁగఁ గర్ణుఁడు, నరుఁ దాఁకెను శల్యుఁ డనిలనందనుఁ దాఁకెఁ
సరభసమున విస్మయ మం, దిరి ధరణీదేవమనుజదేవప్రవరుల్. 195

శా. కర్ణుండుఁ విజయుండు నొండొరులఁ జూఁకిం దాఁకి చాపంబు లా
కర్ణాంతంబులుగా వడిం దిగిచి యుగ్రక్రోధు లై యేసి రా
పూర్ణం బయ్యెఁ దదీయబాణతతి నంభోభృత్పథం బెల్ల నా
స్తీర్ణం బయ్యె ధరిత్రి యెల్ల నవిసెఁ గేదిక్చక్ర మెల్లఁ వడిన్. 196

క. వీరుఁ డగునరునియేయున, పారశరావలుల నడుమ నే వారింపంగా
నేరక యే టుడిగి మహా, శూరుఁడు రాధేయుఁ డింద్రసూనుజు కిట్లనియెన్. 197

క. నాయెసురఁ జక్క నై యని, సేయఁగ భార్గవునకును శచీవరునకుఁ గాం
తేయుఁ డగువిజయునకుఁ గా, కాయతభుజశక్తి నొరుల కేకలవియె ధరణిన్. 198

క. నీ వప్రాకృతబలుఁడవు, నీవిక్రమమునకు విల్లు నేర్పునకు మహీ
దేవకులోత్తమ మెచ్చితి, నావుడుఁ బార్థుండు గర్ణునకు ని ట్లనియెన్. 199

మధ్యాక్క. ఏను నీచెప్పినవారిలోపల నెవ్వఁడఁ గాను
గానీన సర్వశస్త్రాస్త్రవిద్యలఁ గడుఁ బ్రసిద్ధుండ
భూనుత బ్రహ్మతేజోధికుఁడ నిన్నుఁ బోరిలో నోర్వఁ
గా నున్నవీరుండ నొండు దక్క లోఁగక చక్క నిలుము. 200

వ. అనిన విని కర్ణుండు బ్రాహ్మణతేజం బజేయం బని విజయుతోడియుద్ధం బొల్లక క్ర
మ్మఱియె మఱి శల్యభీమసేనులు వెనంగి మల్లయుద్ధంబు సేయునెడ భీముండు
భీమబలంబునం బట్టికొని శల్యుం ద్రిళ్ళ వైచిన. 201

ఆ. సెల్లుఁ డట్లు నేలఁ ద్రిళ్ళి చెచ్చెర లేచి, యొడలు దుడిచికొనుచుఁ నొయ్యఁ జనియె
వానిఁ జూచి నగుచుఁ మానుగా విప్రులు, భూరిసత్త్వ భీముఁ బొగడి రంత.

ఆ. పరశురాముఁడొండెఁ హరుఁడొండె నరుఁడొండెఁ, గాకయొరులు గలరె కర్ణునోర్వ
బలిమి భీముఁడొండెఁబలదేవుఁడొండెఁ గా, కొరులు నరులు శల్యుఁ నోర్వఁగలరె.

వ. వీ రెవ్వరో యెం దుండుదురో యెఱుంగ వలయు నని దుర్యోధనాదు లయినరాజ
పుత్త్రు లెల్ల విస్మితు లయి యున్న వారలం జూచి కృష్ణుం డిట్లనియె. 204

చ. పరులకు దుష్కరం బయినభాసురకార్యము సేసి తత్స్వయం
వరమునఁ బత్నిఁగాఁ బడసె వారిరుహాయతనేత్ర గృష్ణనీ
ధరణిసురాన్వయో త్తముఁడు ధర్మవిధిం జెపుఁ డయ్య యింక నె
వ్వరికిని జన్నె వీని ననవద్యపరాక్రము నాక్రమింపఁగన్. 205

వ. వలవ దుడుగుం డని వారించిన నట్లు కృష్ణుచేత నివారితు లయి రాజపుత్త్రులు దమ
తమదేశంబులకుం జని రంత భీమార్జునులు బ్రాహ్మణపరివృతు లయి ద్రుపదరాజ
పుత్త్రిం దోడ్కొ ని వచ్చునంత. 206

సీ. ఉత్సవసందర్శనోత్సుకు లై పోయి, కడుఁబెద్దపొ ద్దయ్యేఁ గొడుకు లేల
మసలిరో కారవుల్ విసువక వైరంబు, గావించుపాపస్వభావు లెఱిఁగి
క్రందునఁ జంపిరో యందుల కేవురు, లీలతో నొక్కట నేల యరిగి

రవ్యయుం డయినవేదవ్యాసువచనంబు, నిక్కంబు గా కుండు నొక్కొవేల్పు

ఆ. లార భూసురేశులార మీశరణంబ, కాని యొండుగతియుఁ గాన నాకు
శరణ మగుఁడు సుతులఁగరుణతో రక్షింపుఁ, డనుచుఁ గుంతి వగచిపనరుచుండె.

అర్జునుండు ద్రౌపదిం దెచ్చి తల్లికి నివేదించుట.

వ. అట్టియవసరంబునఁ దల్లియొద్దకు ధర్మరాజును గవలవారు వచ్చియున్నఁ దదనంతరంబ భీమార్జునులు ద్రౌపదీసహితు లయి చనుదెంచి మ్రొక్కి మే మొక్క భిక్ష దెచ్చితి మని తల్లికి నివేదించిన నెఱుంగక యెప్పటియట్ల కా వగచి కుంతీదేవి సంతసిల్లి దాని మీరేవురు నుపయోగింపుం డని కొడుకుల నియోగించి భువనత్రయరాజ్యలక్ష్మియుంబోలె నున్నయక్కన్యకం జూచి లజ్జించి యధర్మభీతయయి ధర్మతనయున కిట్లనియె. 208

సీ. ఈతన్విఁ దోడ్కొని నీతమ్ము లిరువురు, ప్రీతి నేతెంచి యీభిక్ష మెప్పుగొను మని నాకుఁ జెప్పినను నేవురునుప, యోగింపుఁ డంటి నాయుక్తిదొల్లి
యనృత మెన్నఁడుఁ గాదనఘ మీ రెప్పుడు, మద్వచనాతిక్రమంబు సేయరిది లోకమున లేనియది యేమి సేయంగ, నగు నని చింతాకులాత్మయైనఁ

తే. దల్లి నూరార్చి వాసవతనయుఁ జూచి, పార్థ నీచేతఁ బడయంగఁబడినదీని
నగ్నిసన్నిధిఁ బాణిగ్రహంబు నీవ, చేయు మన ధర్మజునకును జిష్ణుఁ డనియె.

వ. పెద్దవాఁ డుండఁ గొండొకవాఁడు వివాహం బగుట ధర్మవిరుద్ధంబు గావున దీని నీకగ్రమహిషిఁగాఁ బరిగ్రహింపుము మానలుపురయనుమతంబును నిట్టిద యనుచున్నయవసరంబున విధిప్రేరణవశంబున. 210

ఉ. ఆలలితాంగియందు హృదయంబులు దృష్టులు నిల్పి పాండుభూ
పాలతనూజపంచకము పంచశరాహతిఁ బొందె నొక్కతెఁ
బాలికఁ దొల్లి యేపురకు భామినిఁగా సృజియించి యున్నయ
య్యాలరి బ్రహ్మచెద్ది పరమార్థము గా కది యేల యెం డగున్. 211

వ. ఇట్లు పాంచాలియందు బద్ధానురాగు లయి యున్నతమయేపురయభిప్రాయం బెఱింగి వేదవ్యాసవచనంబులుం దలంచి ధర్మతనయుండు దమ్ముల కిట్లనియె. 212

క. గురువచనస్థితి మన కే, గురకును నిది పత్ని గాఁ దగుఁగావున ని
త్తరుణిని బరిగ్రహింతము, తిరముగ గురువచన మొండుకీడెఱుఁగ యగున్.

వ. అని పలుకునవసరంబున. 214

శా. రాజీవ్యక్షులు వచ్చి కాంచి రనఘుల్ రామాముండుఁ గృష్ణుండు న
య్యాజామోఘు నజాతశత్రు నృపలోకారాధ్యు నుద్యద్గుణ
భ్రాజిష్ణుం దమమేనయత్తకొడుకున్ బాలార్కతులోజ్జ్వల
త్తేజున్ భ్రాతృచతుష్కమధ్యగతుఁ గాంతేయాగ్రజున్ ధర్మజున్. 215

వ. కని త మ్మెఱింగించి యతిస్నేహంబున నయ్యుధిష్ఠిరునకుం గుంతీదేవికి మ్రొక్కి. తము
కు మ్రొక్కినభీమార్జుననకులసహదేవులం గౌగిలించుకొని పరమసమ్మదరసపూరి
తహృదయు లై యున్న వారలకుశలం బడిగి ధర్మరా జిట్లనియె. 216

క. ఒవ్వమిఁ గౌరవులకుఁ గడు, ద వ్వయి మఱి విప్రవేషధారుల మయి మ
మ్మెవ్వరు నెఱుంగ కుండఁగ, నివ్విధమున నున్న నెట్టు లెఱిఁగితి రీరల్. 217

వ. అనిన నగుచు వాసుదేవుం డిట్లనియె. 218

ఉ. అంబుజమిత్రుఁ డంబుదలతావాంతరితుం డగుడుం దదీయతే
జంబు జగజ్జనంబులకు శక్యమె కప్పఁగ మీరు గూఢభా
వంబున నున్న మీ దగునివారిత తేజము భూజనప్రసి
ద్ధం బగుఁ గాక దానిఁ బిహితంబుగ నెవ్వరుఁ జేయ నేర్తురే. 219

వ. సకలరాజసమక్షంబున నట్టియతిమానుషం బయినయద్భుతకర్మం బర్జునునకుఁ గా
కన్యులకుఁ జేయ శక్యంబె యని యెఱింగితిమి మీపరాక్రమంబ మిమ్ము నెఱింగిం
చె నధర్మనిరతు లగుధృతరాష్ట్రదుర్యోధనులు సేసినలాక్షాగృహప్రయోగంబువ
లన విముక్తుల రయితి రింక మీకు ల గ్గగు నని చెప్పి బలదేవసహితుం డయి వాసు
దేవుం డరిగిన నిట ద్రుపదుండు దనకూఁతునకు వరుం డై నవాఁ డెవ్వఁడో యే
వంశంబునవాఁడో వానిచరితం బెట్టిదో యెఱింగి ర మ్మని ధృష్టద్యుమ్నుం బనిచిన
నతండు భీమార్జునద్రౌపదులపిఱుందన వచ్చి త న్నొరు లెఱుంగ కుండ నక్కుంభ
కారగృహంబున నుండి యంతయు నెఱింగి పోయి ద్రుపదున కిట్లనియె. 220

సీ. అయ్యిద్దఱును గృష్ణకిన ట్లూప్పఁ దోడ్కొ ని, చని యొక్కముదుసలికిసాని కపుడు
మ్రొక్కియకన్యనుకిమ్రొక్కించి మఱియొక్క, గౌరవర్ణుఁడు వంపఁగిగడఁకతోడ
నలువురు భూసురకినాథగృహంబుల, కరిగి భైక్షము దెచ్చికియంతగూడు
నొగిన యయ్యువ్వకునొప్పించి యున్న న, య్యువ్వయు ద్రౌపది కినర్థిఁ బిలిచి

ఆ. బలివిధానములకు కిబ్రాహ్మణాతిథులకు, నన్న కాంక్షు లైనకియధ్వగులకు
నగ్రమందుఁ బుచ్చికియయ్యగ్ర శేషంబుఁ, జెలువ రెండు పాళ్లకిసేయు మొనర.

క. వెడఁదయురంబును నన్నువ, కడుపును దృఢకఠినతనువుఁ కిగలయాతని కిం
జడర నొకపాలు వెట్టుము, వడి నాగాయుతబలంబుకివాఁ డతఁ డబలా. 222

వ. మఱియు రెండగుపా లన్నలువురకుం బెట్టి తద్భక్తశేషం బీవును నేనును నుపయో
గింత మని పంచినఁ గృష్ణయు నయ్యువ్వపంచినరూపున నందఱకుం గుడువం బెట్టి
తానును గుడిచి దర్భపూరులు విస్తరిచి యందఱకు వేఱువేఱ శయనమ్ము లిమ్ముగా
రచియించి వానిపయి వారలకృష్ణాజినంబులు పఱిచిన నందఱు సుఖశయను లై
యున్న వారిపాదంబులకు నుపధానభూత యై శయనించి. 223

ఆ. కఱికుదర్భపూరికిపఱిపులు భిన్నాన్న, మశన మట్టివారికినతిముదమున
నాదరించెఁ బ్రీతికినాదిగర్భేశ్వరి, యయ్యు నేవగింపకిదయ్యెఁ గృష్ణ. 224

క. కడవసములుఁ గోలలుఁ గ, ప్పడములు వీరలధనంబు గోపరికింపఁగ నె
క్కడిదేశికు లని వగవక, మడవక తనుమధ్య నిండుగోమనమున నుండెన్. 225

సీ. అంత నయ్యేవురుగోనయ్యాయికథ లొప్పఁ, జెప్పుచు మఱి రథగోసింధురాశ్వ
విషయంబులును సమగోవిషమమహావ్యూహ, నిర్భేదనోపాయగోనిపుణవిధులు
నాయుధవిద్యారగోహస్యప్రయుక్తులుఁ, బలికిరి పలికినగోబాసఁ జూడ
నత్యుత్తమక్షత్త్రిగోయాన్వయు లగుదురు, చరితఁ జూడఁగ విప్రగోజాతు లగుదు

ఆ. రెఱుఁగ రాదు వారిగోనీరెండుజాతుల, వార కాని కారుగో వైశ్యశూద్ర
హీనజాతు లనినగో నెంతయు సంతస, మందెఁ బృషతపుత్త్రుఁగోడాత్మలోన. 226

వ. వెండియు వారల నిమ్ముగా నెఱుంగ వేఁడి తనపురోహితుం బుత్తెంచినం బురోహి
తుండును బ్రాహ్మణసమూహంబుతోడ వచ్చి పాండవులం గని ధర్మరాజునియో
గంబున భీమసేనుచేత నర్ఘ్యాదివిధుల నర్చితుం డయి యిట్లనియె. 227

ఉ. మీకులగోత్రనామములుగో మిమ్మును నెమ్మి నెఱుంగ వేఁడి చిం
తాకులుఁ డైనవాఁడు ద్రుపగోదాధిపుఁ డతనికిం బ్రియంబుగా
నా కెటేఁగింపు డింతయు ఘగోనంబుగ నాతతయంత్రమత్స్యమూ
వీకున నట్టు లేసిన సుగోవిక్రము నాతఁడు గోరుఁ జూడఁగన్. 228

వ. అనిన విని నగుచు ధర్మతనయుండు ద్రుపదపురోహితున కిట్లనియె. 229

క. ఇవె వ్యాహ్యాయసలక్ష్యం, బివ్వలు మోపెట్టి నెట్టగోనేసినవీరుం
డివ్వనితకుఁ బతి యగు నని, నెవ్వగ మీరాజు సులుకగోనియమము సేసెన్. 230

తే. అతఁడునియమించి నట్టు లగోయ్యంత్ర మేసి, యీతఁ డిక్కన్యఁ బడసెనుగోర్వీశులొద్ద
నేల తా మమ్ము నెటేఁగెడుగోనెటేఁగి యేమి, సేయువాఁ డింక మీపతిగోసెప్పుమయ్యా. 231

క. బలహీనుఁ డైనవానికి, నలవియె మోపెట్టి తివియగో నక్కార్ముకమున్
గులహీనున కక్కృతాస్త్రున, కలవియె యీలక్ష్యమేయగో నశ్రమలీలన్. 232

పాండవులు ద్రుపదమహారాజుగృహంబునకుఁ బోవుట.

వ. మీరాజుమనోరథంబు సఫలం బయ్యె వగవ నేల యనిన ధర్మరాజుపలుకులు విని
పురోహితుండు వ్రోయి ద్రుపదున కెటేంగించిన ద్రుపదుండు ధృష్టద్యుమ్నుం జూ
చి చాతుర్వర్ణ్యోచితంబు లయినరథంబులు గొని పోయి వారలం దోడ్కొని రమ్మని
పంచిన వాఁడును నాక్షణంబ పాండవులపాలికి వచ్చి యీరథంబు లెక్కి మీరా
జునొద్దకు రం డనిన నాక్షణంబ పాండవులు రాజయోగ్యంబు లయి రత్నాంచితం
బు లయినకాంచనరథంబు లెక్కి కుంతీదేవిని ద్రౌపదిని నొక్కరథం బెక్కించి
తోడ్కొని ధృష్టద్యుమ్నుతో ద్రుపదరాజనివేశంబున కరుగుదెంచి రంత ద్రు
పదుండును వారల కనేకవిధంబు లైనవస్తువు లతిప్రీతిం బుత్తెంచినఁ బరార్థ్యంబు
లైనయొండువస్తువులఁ బరిగ్రహింపక సాంగ్రామికంబు లైనయసిచర్మకార్ముకబా
ణతూణీరరథవరూథవాజివారణంబులఁ బరిగ్రహించి తనయొద్దకు వచ్చువారి. 233

సీ. అజినోత్తరీయుల నతిసంభృతబ్రహ్మ, తేజుల సముదితాదిత్యసముల
నాజానులంబిమహాబాహుపరిఘుల, నత్యున్నతాంసుల నతివిశాల
వక్షుల నవిరళవ్యాయామదృఢకఠి, నాంగుల వృషభాక్షు లయినవారఁ
బాండుకుమారుల భరతవంశేశులఁ, జూచి సుతభ్రాతృసుహృదమాత్య
ఆ. బంధుజనులతోడఁ బరమవిద్వన్మహీ, సురగణంబుతోడ సోమకుండు
గరము సంతసిల్లి ఘనుల నత్యుత్తమ, క్షత్రవంశవరులఁ గాఁ నెఱింగి. 234

వ. మఱియుం దనయొద్దకు వచ్చి యశంకితు లయి క్షత్రియోచితంబు లై నమహాస్త్రా
సనంబుల నున్నవారల రాజపుత్త్రులంగా నెఱింగి సంశయాపనోదనపరుం డై ధర్మ
తనయునకు ద్రుపదుం డిట్లనియె నయ్యా మీరు క్షత్రియులలో బ్రాహ్మణులలో
మాయావు లయి క్రుమ్మరు చున్న మంత్రసిద్ధులలో కాక కృష్ణాపరిగ్రహణార్థంబు
దివంబుననుండి వచ్చినదివ్యులలో యెఱుంగము మాకు సందేహం బయి యున్న
యది మీకలరూ పెఱిఁగి కాని యిక్కన్య వివాహంబు సేయ నేర మనిన ద్రుపదు
నకు ధర్మతనయుం డిట్లనియె. 235

క. క్షత్రియులము పాండుప్రియ, పుత్త్రుల మే నగ్రజుండ భూనుతులు మరు
త్పుత్రార్జునయము లమలచ, రిత్త్రులు నలువురను వీ రరిందము లెందున్. 236

వ. వీరు కుంతీమహాదేవు లని తన్ననుం దమ్ములనుం దల్లిని నెఱింగించిన ద్రుపదుం
డతిహర్ష రసావేశపరవశుం డయి పెద్దయుం బ్రొద్దునకుఁ దెలిసి యానందజలభరిత
నయనుం డగుచు నాపుణ్యంబున లాక్షాగృహదాహంబువలన విముక్తుల రయితి
రని సంతసిల్లి తద్వృత్తాంతం బంతయు ధర్మతనయువలన విని ధృతరాష్ట్రదుర్యో
ధనుల నిందించి సామప్రియభాషణంబుల నభీష్టసత్కారంబులను వారిం బూజిం
చి యొక్కనాఁడు పుత్త్రమిత్రబాంధవబ్రాహ్మణపరివృతుం డయి ద్రుపదుండు సు
ఖాసీను లయి యున్నపాండవుల కిట్లనియె. 237

క. సుత్రామపుత్త్రుఁ డభిజన, పాత్త్రుండు విచిత్రవీర్యపౌత్త్రుఁడు శుభచా
రిత్త్రుం డీవిజయుఁడు మ, త్పుత్త్రికి వరుఁ డయ్యె నెట్టిపుణ్యోదయమో. 238

వ. స్వయంవరలబ్ధ యయినయిక్కన్యక నర్జునుండు ధర్మవిధిం బాణిగ్రహణంబు సేయు
వాఁ డనిన ద్రుపదునకు ధర్మతనయుం డిట్లనియె నది యె ట్లగు ననిన ద్రుపదుండు
బదంపడి భీమసేనుండు వివాహం బయిన మఱి యర్జునుండు వివాహం బగుఁ గాక
ముంద ర్జునునకుఁ బాణిగ్రహణంబు సేయ నె ట్లగు ననిన ద్రుపదుండు ధర్మ
తనయున కిట్లనియె. 239

తే. అట్ల యగునేని నిక్కన్య నభిమతముగ, వసుమతీనాథ నీవ వివాహ మగుము
ధర్మమార్గ మెవ్వరికిని దప్ప నగునె, యనిన నాతని కనియె ధర్మాత్మజుండు.

వ. ఏన కా దిక్కన్యక నే మేవురము వివాహం బయ్యెద మస్మన్నాథునియోగం బిట్టిద

యది మాకు నలంఘనీయం బనిన విని విస్మితుం డై ద్రుపదుం డిట్లనియె. 241

క. ఒక్కపురుషునకు భార్యలు, పెక్కం డ్రగు టెందుఁ గలదు గే పెక్కండ్రకు నా
లొక్కత యగు టేయుగముల, నెక్కథలను వినియు నెఱుఁగ గే మెవ్వరివలనన్.

వ. నీవు లౌకికవైదికధర్మస్వరూపవిదుండవు ధర్మాత్మజుండవు నీపలుకు ధర్మవిరుద్ధం బన నోడుదు మయినను లోకంబున నిది యశ్రుతపూర్వంబు దీని నింక నీవును నే నును గుంతీదేవియును ధృష్టద్యుమ్నుండును విచారించి యెల్లి నిశ్చయింత మని.

వ్యాసమహాముని ద్రుపదునియొద్దకు వచ్చుట.

ఉ. ఈహితకార్యసిద్ధి యిది గే యెట్లొకో తా సమకూరు నంచు సం
దేహముఁ బొంది సోమకయుగేధిష్ఠిరు లున్నఁ దదీయధర్మసం
దేహనివృత్తిపొంచెఁ జనుగేదెంచెఁ బరాశరసూనుఁ డాత్మతే
జోహృతసూర్యతేజుఁ డగుగేచుఁ దిశ లెల్ల వెలుంగు చుండఁగన్. 244

వ. ఇట్లు వచ్చినకృష్ణద్వైపాయనునకుఁ గుంతీదేవియుఁ బాండవులును బాంచాలుండు నతిభక్తి మ్రొక్కి యమ్మహాముని గాంచనమణిమయోచ్చాసనంబున నునిచి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి యున్న వారలకుశలం బడిగి హితమధురసత్యసం భాషణామృతరసప్రవాహసందోహంబున నందఱం బరమానందహృదయులం జేసి యున్న యమ్మునీంద్రునకు ముకుళితకరకమలుం డయి ద్రుపదుం డిట్లనియె. 245

క. తనపలుకు లోక మెల్లను, గొనియాడఁగఁ దగినలోకగురుఁ డీయమనం
దనుఁ డే మేపురమును నీ, తనుమధ్య వివాహ మయ్యెఁ దమ నని పలికెన్. 246

క. మీ రెఱుఁగనట్టిలోకా, చారము గలదయ్య తొల్లిగే చన్నమహాత్మున్
ధీరమతు లిట్లు సేసిన, వా రెవ్వరుఁ గలరె యీ ప్తగే వచనానుమతిన్. 247

క. విమలమతి యన్యులకు విష, యమె ధర్మాధర్మనిర్ణగేయము సేయఁగ ది
వ్యమునీంద్ర దీని సువిచా, రము సేయుము ధర్మసంకగేరము గా కుండన్. 248

వ. అనిన నాద్రుపదునకుఁ గృష్ణద్వైపాయనుసమక్షంబున ధర్మజుం డిట్లనియె. 249

చ. నగియును బొంకునందు వచగేనంబు నధర్మనునందుఁ జిత్తముం
దగులదు నాకు నెన్నఁడును గే ధర్మ వనశ్యము నట్ల కావునన్
వగవక మాకు నేపురకు గే వారిజలోచనఁ గృష్ణ నీఁ దగుం
దగ దనునీవిచారములు గే దక్కి వివాహ మొనర్ప మొప్పఁగన్. 250

వ. మఱియుం దొల్లి గౌతముం డయినజటిలుఁ డనుఋషికూఁతురు తపఃప్రభావంబున నేఁబ్వారు ఋషులకు నొక్కతియ భార్య యయ్యె ననియును దాక్షాయణి యను మునికన్యక యేకనామంబునఁ బ్రచేతసు లనం బరఁగినపదుం డ్రకు నొక్కతి య భార్య యయ్యె ననియును గథల వినంబడు మఱి యట్లుం గాక. 251

ఆ. గురులలోనఁ బరమగురువు దల్లియ యట్టి, తల్లివచనమును విధాతృకృతము
నన్యథాకరింప నలవియే యనిన నం, దొఱకు నిట్టు లనియె ద్రుపదవిభుఁడు.

వ. ధర్మసూక్ష్మత నిర్ణయింప మన కశక్యంబు త్రిలోకవంద్యుండు త్రికాలప్రవర్తన
జ్ఞాననిధి యీకృష్ణద్వైపాయనుండు విచారించి యెద్ది యానతిచ్చె నదియ యిప్పు
డు కర్తవ్యం బనిన విని యమ్మునివరుండు ద్రుపదున కిట్లనియె. 253

సీ. ధర్మతత్త్వజ్ఞుఁ డీధర్మతనూజుండు, ధర్మమార్గం బేల తప్పఁ బలుకు
దేవతామూర్తి యీద్దేవి మాధవి యేల, తా నెఱుంగక యన్యతంబు వలుకు
వీరలపలుకులు వేల్పులమతమును, నొక్కండ కావున నొండు దక్కి
యీయేపురకుఁ గూఁతు నిచ్చి వివాహంబుఁ, గావింపు మటి దీనికిఁకల దెఱంగు
ఆ. వినఁగ నిష్ట మేని విను మని ద్రుపదు చే, యూఁది యింటిలోని కొనర నరిగి
తాను నతఁడు నేక తమ యుండి వాని కం,తయును జెప్పఁ దొడఁగెఁధర్మవిదుఁడు.

ద్రుపదునకు వేదవ్యాసుండు పంచేంద్రోపాఖ్యానంబు సెప్పుట.

వ. ఇది దొల్లి నాలాయని యైనయింద్రసేన యనం బరఁగినపరమపతివ్రత మాద్గల్యుం
డనుమహామునికి భార్య యయి కర్మవశంబున నమ్మునిం గుష్ఠవ్యాధిబాధితత్వగస్థి
భూతశరీరు వయోవృద్ధు వలీపలితధరు దుర్గంధవదను దుఃఖజీవు నతికోపను విశీర్ణ
మాణనఖత్వచుం బరమభక్తి నారాధించి తదుచ్ఛిష్టంబు కుడుచు చున్న నొక్క
నాఁడు. 255

తే. కుడుచునెడ వానిపెను వ్రేలు గూటిలోన, దునిసిపడియున్న వ్రేల్వుచ్చి తోయజాక్షి
యేవగింపక యుచ్ఛిష్ట మిష్టలీలఁ, దగిలి కుడుచు చున్నంత నత్తరుణిఁ జూచి.

వ. దాని దయినపతిభక్తిగుణంబునకు మెచ్చి మాద్గల్యుండు ప్రసన్నుం డయి నీ కెద్ది
యిష్టంబు వేఁడు మిచ్చెద ననిన నది యిట్లనియె మునీంద్రా నాకుం గామభోగే
చ్ఛ లెవిద్ద గలదు నీవునుం దపశ్శక్తిఁ గామరూపధరుండ వయి యీబీభత్సం బగు
రూపం బుడిగి మనోహరం బయినరూపంబునం బంచధావిభక్తుండ వయి న
న్ను రమియించి కామభోగంబులం దనుపు మనిన నమ్ముని దాని కిష్టం బై నవిధం
బున నేను దేహంబులు దాల్చి మర్త్యదేవలోకంబులయందు బ్రహ్మర్షి దేవర్షి పూ
జితుం డై సూర్యరథం బెక్కి చని యాకాశగంగాజలంబుల నాప్లుతదేహుం డయి
శీతాంశునంశుజాలంబుల వసియించి మేరుకైలాసంబులయందుఁ గ్రీడించుచు ననే
కస్థానంబుల ననేకసహస్రవర్షంబులు నాలాయని యైనయింద్రసేన నుపభోగించి
తృప్తుం డై మాద్గల్యుండు దాని విడిచి ఘోరతపంబు సేసి బ్రహ్మమయుం డైన
నది కామభోగంబులం దనియక కాలవశంబున శరీరంబు విడిచి కాశిరా జనురా
జర్షికిం బుట్టి పెరుఁగుచుం గన్యాత్వమునఁ బెద్దగాలం బుండి తనదౌర్భాగ్యం
బునకు నిర్వేదించి పతిం గోరి పశుపతినుద్దేశించి యుగ్రతపంబు సేయు చున్నంత.

తే. దానికడకుఁ బ్రత్యేకంబ గ్ధర్మ్మవాయు, వాసవాశ్వినుల్ ప్రీతు లై గవచ్చి దాని
నాత్మ దేహాంశుజులకు దేగ్ధహాంతరమునఁ, బత్నిఁగాఁ గోరి రధిక సౌగ్ధభాగ్యయు క్తి.
వ. అదియును గొండొకకాలంబు జలానిలాహార మై కొండొకకాలంబు నిరాహార మై కొండొకకాలం బేకపాదంబున నిల్చి కొండొకకాలంబు పంచాగ్ని మధ్యంబున నిల్చి యత్యుగ్రతపంబుసేసిన నీశ్వరుండు ప్రసన్నుం డయి వరంబు వేఁడు మనిన నక్కన్యక నాకుం బతిదానంబుఁ బ్రసాదింపు మని యర్థిత్వంబున నేను మాఱులు వేఁడినం గరుణించి నీకు దేహాంతరంబున నేవురుపతు లగుదు రనిన నది యిట్లనియె.
ఆ. సతికి నొక్కఁడుండ గ్ధ పతి గాక యెందును, బతులు పలువు రవుట గ్ధకతలఁ గలదె
లోకనాథ యిట్టిగ్ధలోకవిరుద్ధంపు, వరము వడయ నమరగ్ధవరద యెల్ల. 260
వ. అనిన దానికి రుద్రుం డిట్లనియె. 261
క. నావచనంబున నీక, య్యేవురుపతులందు ధర్మ్మ గ్ధ వెడపక యుండుం
గావున నిట్టివరం బిం, దీవరదళ నేత్ర యిచ్చి గ్ధతిని దయతోడన్. 262
వ. అనిన నట్లని నయ్యేవురు పతులయందును బ్రత్యేకసంగమంబుననుం నాకుఁ గామా రత్వంబును బతిశు శ్రూషాసిద్ధియుఁ గామభోగేచ్ఛయు సౌభాగ్యంబునుం బ్ర సాదింప వలయు ననిన రుద్రుండు దానిఁ గోరినవరంబు లెల్ల నిచ్చి గంగాతీరంబున నున్నయింద్ర నాయొద్దకుం దోడ్కొ ని రమ్మని పంచిన వల్లె యని. 263
క. దక్షాధ్వరమథనునకుఁ బ్ర, దక్షిణపూర్వమున మ్రొక్కి గ్ధ తడయక చని ప
ద్మేక్షణ సహస్రచక్షుఁ బ్ర, తీక్షించుచు నుండె సురనగ్ధదీతీరమునన్. 264
వ. అట్ల వైవస్వతుండును నైమిశారణ్యంబున సత్రయాగదీక్షితుం డయి ప్రాణి హింస సేయ కుండుటంజేసి మానవు లప్రాప్తమరణు లయి వర్తించు చున్న దాని సహింప నోపక యింద్రాదిదేవత లందఱు బ్రహ్మాలికిం జని భట్టారా మర్త్యు లమర్త్యు లయి వర్తిల్లువా రయిన వారికిని మాకును విశేషం బ్బది యని దుఃఖిం చిన నయ్యమరుల కమరజ్యేష్ఠుం డిట్లనియె. 265
క. ఇంతకుఁ గృతకార్యుం డగు, నంతకుఁ డీ రంతకును భగ్ధయం బందక ని
శ్చింతమున నుండుఁ డాతం, డంతము నొందించుఁ దొంటిగ్ధయట్టుల నరులన్.
క. ఆవైవస్వతువీర్యము, మీవీర్యముఁ దాల్చి సూర్యగ్ధమిత తేజులు దా
శేవు రుదయింతు రాతని, కావించువిధానములకుఁ గ్ధ గారణ మగుచున్. 267
వ. అనిన నమరపతిపురోగము లయినయమరు లెల్ల నమరాపగాసమీపంబునకుం జనునప్పుడు తత్సలిలమధ్యంబున నొక్కకన్యక యేడ్చు చున్న దానికన్నీళ్లు కనక కమలంబు లయినం జూచి వేల్పులుం దానును విస్మ్మయం బంది యక్కన్య యొ ద్దకుం జని యేల యేడ్చెద వెందులదాన వని యడిగిన నది యింద్రున కిట్లనియె.
ఆ. నాచుగోదనంబు గ్ధ నన్ను నెఱుంగఁగ, వలత యేని నమరగ్ధవల్లభుండ
నాపిఱుంద రమ్ము గ్ధ నాపుడు నప్పు డ, వ్వనితపజ్జ నరిగె గ్ధ వాసవుండు. 269

వ. ఇట్లక్కన్యకపిఱుంద నరుగువాఁడు ముందర హిమవదచలకందరారచితరత్నవేదికా
తలంబున సింహాసనాసీనుం డయి*వరుణరూపంబున నొక్కతరుణితో జూదం బా
డు చున్నయాదిదేవుం గని వరుణుండ కా వగచి సురపతి కరం బలిగి యిట్లనియె.

మ. అమితస్థావరజంగమం బయినబ్రహ్మాండంబు దా నంతయుఁ
మమతాగోచర మాత్రిలోకములు నాకస్మద్బాహువజ్రానుపా
ల్యము లే నింద్రుఁడ నిట్టిన న్నొకఁ డొకీలక్ జూద మాడంగ ను
త్తమసింహాసన మెక్క నీకుఁ జనునే కిదర్పించి నాముందటన్. 271

వ. అనిన రుద్రుం డలిగి రౌద్రాకారంబున వానిం జూచి మదీయక్రీడారసభంగంబుఁ
జేసినయిద్దురద్దుం బట్టి తెమ్మని యక్కన్యకం బంచిన నప్పుడు దానికరస్పర్శనం
బున విచేష్టితుం డయి మహీతలంబుపయిం బడినయయ్యింద్రునకు రుద్రుం
డిట్లనియె. 272

క. గర్వించి పలికి తగు నీ, గర్వము భుజవీర్యమును బ్రకాశంబుగ నీ
పర్వతవివరము దెర్చి వి, గుర్వింపుము చూత మనిన కిగోత్రభిదుండున్. 273

సీ. హరువచనమున నాకగిరిరాజవివరంబు, గరములఁ బట్టి చెక్కెర దినేశ
చండమయూఖముల్ కి రెండువిధంబు లై, యుండంగఁ దెర్చి యాకిఖండలుండు
దనయట్టివారల కి ఘనశరీరుల నందు, నలువుర నన్యుల కి వెలయఁ జూచి
యే నిట్టు లేలొకో కియేను ప్రకారంబు, లయతి నిం దనుచు వికిస్మయముఁ బొంది

ఆ. యున్నఁ జూచి హరుఁడు కి గ్రన్న నయ్యింద్రుల, నేవురను మహానుకిభావ మెసఁగ
మనుజయోనిఁ బుట్టుఁ కిడని పంచె గీర్వాణ, హితము సేయుపొంచెకిమతిఁ దలంచి.

వ. వారలు ధర్మానిలశక్రాశ్వినులవీర్యంబు దమకు నాధారంబు గా ధర్మజభీమార్జున
కుల సహదేవు లయి పుట్టిరి మఱి కమలభవప్రముఖనిఖిలసురగణప్రార్థితుం డయిన
నారాయణుసితాసితకేశద్వయంబు బలదేవవాసుదేవు లై దేవహితార్థం బుద్భ
వించిన నందు వాసుదేవుండు వారలకుఁ గార్యసహాయుం డయ్యె నయ్యింద్రుల కే
పురకును నేకపత్నిగాఁ దపంబు సేసి శ్రీమూర్తి యయినయజ్ఞసేని యజ్ఞవేదిం
బుట్టినప్పుడే వీరలపూర్వదేహంబులఁ జూడు మని కృష్ణద్వైపాయనుండు ద్రు
పదునకు దివ్యదృష్టి యిచ్చి చూపిన. 275

ఉ. చారుమణిప్రభాపటలకిజాలవిచిత్రకిరీటమాలికా
భారములక్ సముద్యదినకిపావకవర్ణములక్ సువర్ణకే
యూరవిభూషణావళుల కి నొప్పుచు నున్నతదీయదేహముల్
ధీరుఁడు సూచెఁ దాళసమకిదీర్ఘతఁ బొల్చినవాని నేనిటిన్. 276

వ. మఱియు సకలలావణ్యమూర్తి యై వారల కేవురకుఁ బత్నిగాఁ దపంబు సేసిన

---

* మూలమున 'తరుణమ్' అని యున్నను దెనుఁగున వ్రాఁతప్రతులందెల్ల వరుణుఁ డనియే కా
న్పించెడి.

యక్కన్యకపూర్వదేహంబును జూచి విస్మితుం డయి హర్షించి యున్నద్రుపదు
నకు నెండియుం గృష్ణద్వైపాయనుం డిట్లనియెఁ దొల్లి నితంతుం డనురాజర్షి
కొడుకు లనంతబలపరాక్రములు సాల్వేయ శూరసేన శ్రుతసేన బిందుసారాతి
సారు లనువా రేవురుం బరస్పరస్నేహవినయంబుల నతిప్రసిద్ధు లయి పెరుఁగుచు
నాశీనరపతికన్యక నజిత యనుదాని స్వయంవరంబునఁ బడసి వివాహం బయి.

క. కాంతివిశేషవిలాసా, నంతశ్రీ దనరునజిత కేయం దనఘులు నై
తంతువు లేవురుఁ బడసిరి, సంతానము వేఱువేఱ సత్కులమెసఁగన్. 278

వ. తొల్లింటిమహోత్సులయందును నిట్టిచరితంబులు గలవు కావునఁ బాండవుల కేవురకుం ద్రౌపదిం గ్రమంబునఁ బాణిగ్రహణంబు సేయింపు మిది మనచేసినయదిగాదు దైవాధిష్ఠితం బని ద్రుపదు నొడంబఱిచి కుంతియుఁ బాండవులు నున్నచోటికి ద్రుపదసహితుం డయి కృష్ణద్వైపాయనుండు వచ్చి యుధిష్ఠిరున కిట్లనియె. 279

ద్రౌపదీవివాహమహోత్సవము.

ఆ. నేఁడు పుణ్యదినము గ నెమ్మితో రోహిణీ, యుక్తుఁ డయి శశాంకుఁడున్న వాఁడు
మంత్రవంతముగఁ గ్రమంబున నేవురుఁ, బెండ్లి యగుఁడు కృష్ణఁ గ్రీతితోడ.

వ. అని నిశ్చయించి పంచినం బాంచాలపతియును గరం బనురాగంబునఁ బురం బట్ట శోభనంబు సేయించి సమారబ్ధవివాహోత్సవుం డయ్యె నంత నిరంతరక్రముక కదళీస్తంభసంభృతనవాశ్వత్థపల్లవమాలాలంకృతద్వారతోరణంబులను జందనోద కసంసిక్తప్రాంగణరంగవల్లీకృతకర్పూరమాక్తిక ప్రకరంబులను గాతుకోత్సవమం గళశృంగారవరాంగనాప్రవర్త్యమానస్వనియోగకృత్యంబులను నుత్సవసందర్శ నాగతానేకరాజన్యసుహృద్బాంధవసంకులత్వంబుననుం జేసి యొప్పుచున్నద్రుపద రాజమందిరంబునం బూర్వోత్తరదిగ్భాగంబున విచిత్రక్షేత్రవితతవితానమాక్తిక కుసుమమాలాలంబనాభిరామంబును సమాచీనచీనాంశుకవిరచిత స్తంభవేష్టనంబు ను బ్రత్యగ్రపల్లవశాల్యక్షతాంచితకాంచనపూర్ణకలశోపశోభితంబును లాజాద్య పూర్ణపాత్రసమిత్కుశాశ్మశమ్యాభిరమ్యంబును నవగోమయశ్యామమరకతమణి ప్రభాపటలవిలిప్తహిరణ్మయవేదీమధ్యసమిద్ధాగ్నికుండమండితంబును నయినవివా హమండపంబునకుం జని నిజపురోహితుం డయినధౌమ్యుం డాదిగా ననేకవిద్వన్మ హీసురనివహంబుతోఁ గరం బొప్పి. 281

సీ. అనఘులు గృతమంగళాభిషేకులు ధృత, సముచితవేషప్రశస్తరత్న
భూషణుల్ కారవకపుంగవు లేవురు, నే తెంచి రంతఁ బూర్ణేందువదన
యజ్ఞకవిదగ్ధపుణ్యాంగనావిరచిత, లలితప్రసాధనాలంకృతాంగి
కమలాక్షి కమనీయకాంతాసహస్రంబు, తోఁ జనుదెంచె నాద్రుపదతనయ

ఆ. భూరిభూసురేంద్రపుణ్యాహరవమును, మంగళప్రగీతమధురరవము
వివిధతూర్యవేణువీణారవంబును, విస్తరిల్లె విపులవిభవయుక్తి. 282

క. వితతప్రదక్షిణావ, ర్తితదీప్తశిఖానలమున ధృతి వేల్చెఁ బురో
హితుఁ డగుధౌమ్యుఁడు బుధస, మ్మతుఁడు వివాహప్రయుక్తమంత్రాహుతులన్.

వ. ఇట్లు వేల్చి ముందర ధర్మపుత్రునకు ద్రుపదరాజపుత్త్రిం బాణిగ్రహంబు సేయించి తొల్లి యేవురకు వివాహంబు సేయునప్పుడు కన్యాత్వంబు దూషితంబుగా కుండ నీశ్వరువరంబునం గౌమారత్వంబు వడసినయక్కన్యకం గ్రమంబున భీమార్జునన కులసహాదేవులకుం బాణిగ్రహంబు సేయించిన. 284

తే. జనులయాశీరవంబునుఁ జదలఁ దివురు, దేవదుందుభినాదంబు దివ్యగంధ
మందగంధవహామోదమానకుసుమ, వృష్టియును మహాముదమునో విస్తరిల్లె. 285

వ. అని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె ననిన. 286

క. విద్యావిలాసపార్థివ, విద్యాధర నిఖిలరాజవిద్యానిధి శీ
తద్యుతివిశదయశఃప్ర, సరద్యోతితసర్వలోకరాజమహేంద్రా. 287

స్వాగతము. రాజరాజ గుణరాజిత రాజ, తేజ రాజకులదీప విశిష్టాం
భోజమిత్ర నృపపూజితపాదాం, భోజ భూవినుత పుణ్యవరేణ్యా. 288

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం దాదిపర్వంబున ధృష్టద్యుమ్నద్రౌపదీసంభవకథనంబును గృష్ణద్వైపాయనసం దర్శనంబును గంగాతీరంబున నంగారపర్ణ నర్జునుండు జయించుటయుఁ దాపత్యవసి ష్ఠోపాఖ్యానంబును ద్రౌపదీస్వయంవరంబును బంచేంద్రోపాఖ్యానంబును ద్రౌపదీవివాహంబును నన్నది సప్తమాశ్వాసము. 289

20

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము-అష్టమాశ్వాసము.

విభవనిత్యనిలయ ద

యావర్ధితధారుణీసుకీరాన్వయ వరవే

గీవల్లభ నిఖిలజగ

త్పావనశుభచరిత భావభవనిభసుభగా.

పాండవులు ద్రుపదరాజపురంబున నిష్టోప
భోగంబు లనుభవించుచు సుఖం బుండుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు పాండవులేవురకుం బాంచా
లిం బరమోత్సవంబున వివాహంబు సేసిద్రుపదుం డయ్యింపురకు వేఱువేఱయనర్ఘ్య
మణిఖచితంబు లై నయాభరణంబులను నపరిమితంబు లై నయర్థరాసులను సౌవ
ర్ణంబు లయినశయ్యాసనపరికరంబులను నూఱేసిభద్రగజంబులను నూఱేసికాంచ
నరథంబులను వేయేసికాంభోజహయంబులను పదేసివేలుదాసీజనంబులను నూఱే
సివేలుపాఁడిమొదవులను నగ్నిసాక్షికంబున నిచ్చిన. 2

క. చతురుదధివలయనిఖిల, క్షితితలసామ్రాజ్యలక్ష్మికిని మూలం బై
సతి యాజ్ఞసేని పతులకు, నతిముద మొనరించెఁ దుల్య మగుశుశ్రూషన. 3

సీ. కోడలియుత్తమగుణముల కెంతయు, సంతుష్టచిత్త యై కుంతిదేవి
లలితాంగి హరియందుఁలక్ష్మిని మతి చంద్రు, నందు రోహిణి నింద్రునందు శచిని
నవ్వసిష్ఠమునీంద్రునం దరుంధతిఁ బోలి, సుందరి నీపతులందుఁ బ్రీతిఁ
బతిభక్తి యొప్ప నపత్యంబుఁ బడయుము, గురువృద్ధబాంధవాదరవిశిష్ట

ఆ. జనుల నతిథిజనుల సతతంబుఁ బూజింపు, మన్నదానమున ధరాధిపేంద్ర
వరులఁ దనుపు మఖిలవసుమతీప్రజ కెల్లఁ, గరుణ గలుగు మమ్మ కమలనేత్ర. 4

ఉ. పూని పరాక్రమం బెసఁగ భూతలనాథుల నోర్చి వీరు లై
యీనవఖండమండితమహీతల మేలుచు నీపతుల్ పయో

జానన రాజసూయమఖకీమాదిగ నధ్వరపంక్తి సేయుచో
మానుగఁ బత్ని వీ వగుము కీమానితధర్మవిధానయుక్తితోన్. 5

క. ఇందీవరలోచన నీ, యం దే నభినందితాత్మ కీ నై నట్లులు నీ
నందనులయందుఁ బౌత్రుల, యందును నభినంద్య వగుమ కీ యని దీవించెన్. 6

వ. అట వాసుదేవుండు ద్రౌపదిని బాండవు లేవురు వివాహం బగుట విని సంతసిల్లి వా శేవురకు వజ్రైడూర్యమరకతమాక్తికవిభూషణంబులును నానాదేశవిచిత్ర వస్త్రంబులును ననేకకరితురగరథరత్నశిబికావిలాసినీనివహంబులుం బుత్తెంచిన.

చ. విలసితరాజ్యలీలఁ బరకీవీరభయంకరు లై గుణంబులక్
వెలయుచుఁ బాండవుల్ విదితకీవిక్రము లుండుటఁజేసి దేవతా
దులవలనక్ భయంబు ద్రుపకీదుం డెఱుఁగండు తదీయదేశముల్
దలరక యొప్పె కోగభయకీతస్కరడామరవర్జితంబు లై. 8

—•◆• దుర్యోధనుఁడు దండ్రితో నాలోచించుట. •◆•—

వ. ఇట్లు పాండవులు ద్రుపదుపురంబున నఖలరాజ్యవిభవసమన్వితు లయి యొక్క సంవత్సరం బుండునంత సంతయు నెఱింగి దుర్యోధనచారు లరిగి కర్ణదుశ్శాసన సౌబలసోమదత్తసహితుం డయి యున్న దుర్యోధనున కిట్లనిరి. 9

సీ. కర్ణశల్యులమొదల్ కీగాఁ గలభూపతు, లత్యంతబలవంతు కీ లస్త్రవేదు
లుద్ధతుల్ మోపెట్ట, నోపనిచాప ము, శ్రమమున మోపెట్టి కీ చదలఁ దిరుగు
నయ్యంత్ర మేసి మికీయందఱముందటఁ, గృష్ణఁ దోడ్కొని యొక్కకీకృష్ణవర్ణుఁ
డొక్కటి గానీనుకీనేపు రణంబులో, నోడించి జయలీల కీ నున్నయాతఁ

ఆ. డర్జునుండు మఱి మకీహాబాహుబలమున, శల్యుఁ ద్రెళ్ళ వైచి కీ శత్రువరుల
నెల్లఁ దల్లడిల్ల కీ నెగచినయాతండు, భీమసేనుఁ డమితకీభీమబలుఁడు. 10

చ. అనిమొన నట్లు చాఁకినమకీహారథుల్ ధృతరాష్ట్రరాజనం
దనుల బలాఢ్యుల్ దళితకీదర్పులఁ జేసినవారు ధర్మనం
దనయము లుగ్రవీరు లని కీ తద్విధ మంతయు నేర్పడంగఁ జె
ప్పిన విని కౌరవప్రభుఁడుఁ కీ బెల్కుటి తద్దయు దుఃఖితాత్ముఁ డై. 11

వ. అక్కట పురోచనుం డొక్కరుండ లక్కయింట దగ్ధుం డయ్యెం గా కేమి వై వానుకూల్యంబు లేక మానుషం బెంత యయ్యు నేమి సేయుఁ బాండవు లేమి వై వసంపన్న లైరో యని వగచి యీయవసరంబున ద్రుపదు భేదించి పాండవుల నుత్సాదింప వలయు నెట్లనిన. 12

ఉ. యాదవవృష్ణిభోజవరు కీ లందఱుఁ బాండవపక్షపాతు ల
చ్చేదివిభుండు వారలను కీ జేకొనువాఁ డగు వీర లెల్ల నా

తోదయవృద్ధిపొంచెను దగిదున్నతిఁ గోరుదు రట్లు గావునన్
భేదము సేయఁగా వలయుఁ బెల్చిన యందఱుఁ గూడ కుండఁగన్. 13

వ. అని దుర్యోధనుండు పాండవపాంచాలవిభేదనోపాయంబుఁ జింతించు చుండె నంత విదురుండు పాండవాభ్యుదయంబును బాంచాలీస్వయంవరంబును దుర్యోధనాదులు భగ్న దర్ప లగుటయు విని సంతసిల్లి పాండవులు ద్రుపదరాజపుత్త్రిం బెండ్లి యై ద్రుపదపురంబున నున్నవా రని ధృతరాష్ట్రునకుం జెప్పిన నతం డిట్లనియె. 14

ఆ. యజ్ఞసేనుకూఁతు నభిజాత నాతని, యజ్ఞవేది నుదిత యయినదాని
ననఘువిధి వివాహ యమయి పాండునందనుల్, మిగుల మిత్రబలసమృద్ధు లయిరి.

క. కొడుకులయభ్యుదయము విని, కడు సంతస మయ్యె నిపుడు కౌరవకుల మే
ర్పడ వెలిఁగె నెల్లరాజుల, నొడిచినభుజవీర్యమున మహోత్సాహమునన్. 16

వ. అని విదురునకుఁ బ్రియంబుగాఁ బలికి యంతఃపురంబునకుం జని యంతస్తాపం బేర్పడ కుండ నుండునంతఁ గర్ణదుర్యోధనులు ధృతరాష్ట్రుపాలికిం జని యిట్లనిరి.

క. రేయును బగలును విదురుఁడు, సీయొద్దన యునికిఁ జేసి నేరము పలుకన్
మాయిష్టం బెటిఁగింపఁగ, ధీయుత యెడఁ గంటి మిన్ని దివసంబులకున్. 18

క. విదురుఁడు పాండవహితుఁ డని, మొదలన యెటిఁగియును నతివిమోహంబున న
వ్విదురువచనంబ నిలుపుదు, హృదయంబున నతఁడు పెద్ద యిష్టుఁడు మాకున్.

వ. అనిన వారలకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 20

సీ. పలుకులఁ జెయ్వుఱఁ బాండవులకుఁ బ్రీతి, గలయట్ల యుండుదుఁ గాని నాదు
హృదయంబు విదురున కెన్నండు నెఱిఁగింప, నేను మీతలఁచినయివ్విధంబ
తలఁచుచు నుండుదు దైవసంపద గల, వారలఁ బాండవవరుల నేమి
సేయంగ నగు నెద్ది యెప్పుఁ డిష్టం బింక, ననిన విచిత్రవీర్యాత్మజునకు

ఆ. దుష్టచేష్టితుండు దుర్యోధనుం డిట్టు, లనియెఁ జిత్తగింపు మవనినాథ
పాండురాజసుతులఁ బాంచాలపతియొద్ద, నుండకుండఁ జేయు టుచిత మిపుడు.

వ. అది యెట్లనినం బుత్త్రమిత్రబాంధవబలసంపన్నుం డైనద్రుపదునొద్దఁ బాండవు లుండువా రైన వారలం గృష్ణబలదేవులు యదువృష్ణిభో జాంధకవర్గంబులతో వచ్చి కూడిన నెవ్వరు సాధింప నోపరు గావున నెడ సేయక ద్రుపదుండు పాండవుల విడుచునట్లుగా భేదింప మొండె వలను గలవారలం బంచి కాంతేయమాద్రేయులను దమలో విరక్తు లగునట్లుగాఁ జేయింప మొండె నతిలలిత ప్రమదాజనంబులఁ బ్రత్యేకంబ యేవురకుం బ్రయోగించి ద్రౌపదివలన విరక్తిఁ బుట్టింప మొండె నేవురకు నొక్కతియ యా లగుట కష్టం బని ద్రౌపదిఁ బాండవులయందు విగతస్నేహఁ గావింప మొండె నుపాంశుప్రయోగంబుల భీము వధియించి వారల బలహీనులం జేయుదము. 22

ఆ. గాడ్పుచూలు పిఱుఁదుఁగావంగ నర్జును, నోర్వ నమరు లైన నోప రాజి
నతఁడు నిహతుఁ డగుడు నశ్రమంబునఁ బార్థు,నొక్కరుండ కర్ణుఁడోర్వఁ గలఁడు.

వ. ఈయుపాయంబులలో నెయ్యది యుచితంబును నపగతదోషంబును నదీర్ఘసూత్రం
బును నగు నట్టిదానిం జెచ్చెర ననుష్ఠించునది యనినఁ గర్ణుం డిట్లనియె. 24

సీ. ఆర్యవృత్తుండు రాజాధమవర్జితుం, డభిమతసంబంధుఁ డయినవాఁడు
గుణవంతు లగు చున్నఁ గొడుకులు గలవాఁడు,పాంచాలుఁ డేల యప్పాండుసుతుల
వినయసంపన్నుల విడుచువాఁ డగు మఱి, పాండునందను లేక పత్నియంద
కర మనురక్తులు గావునఁ దమలోన, నేల భేదిల్లుదు రెన్నఁ డయ్యు
ఆ. నొక్కసతికిఁ బతులు నెకక్కండ్రు రగు టిది,సతులకోర్కి గాన యతివ కృష్ణ
సుందరాంగి వారియం దేల యపరక్త, యగు మనోముదంబుఁ దగులుఁ గాక.

వ. మఱి భీమసేనుండు దొల్లి మాచేసినయుపాంశువధల నేమి యయ్యె నింకను నట్ల
కావున నీయుపాయప్రయోగంబు లన్నియు నుడిగి యిప్పుడ పాండవులయందు వి
క్రమంబు ప్రయోగించుట కార్యంబు. 26

చ. ఘన మగువిక్రమంబునన కాడె జగత్త్రితయంబుఁ బాకశా
సనుఁడు జయించె భూతలము సర్వము ముక్త భరతుండు విక్రమం
బునన జయించె విక్రమము భూరియశఃప్రియు లైనరాజనం
దనులకు సర్వసాధనము ధర్మ్మవు శత్రునిబర్హణంబునన్. 27

వ. కావున చతురంగబలసాధనసన్నద్ధుల మయి యుద్ధంబునం బొంచాలు భంజించి
పాండవుల నొండుగడ నుండ నీక తోడ్కొని తెత్త మనినఁ గర్ణుపలుకు లాకర్ణించి
ధృతరాష్ట్రుం డిదియ కార్యం బగు నయినను మతిమంతులతో విచారించి చేయుద
మని భీష్మ ద్రోణ విదుర కృపాశ్వత్థామ సోమదత్తాదులం బిలువం బంచి యంత
యు నెఱింగించిన భీష్ముండు దుర్యోధనుం జూచి యిట్లనియె. 28

మత్తకోకిలము. ధీరు లౌధృతరాష్ట్రపాండు లతిప్రశస్తగుణుల్ ప్రసి
ద్ధోరుకీర్తులు నాకు నిద్దఱు నొక్కరూప తలంపఁగా
వీరు వా రనునట్టిబుద్ధివివేక మెన్నఁడు లేదు గాం
ధారిపుత్రశతంబునందుఁ బృథాతనూజులయందు మున్. 29

భీష్మద్రోణులు దుర్యోధనునకు బుద్ధి చెప్పుట.

వ. అప్పాండవులతో విగ్రహంబు సేయుట కెన్నఁడును నొడంబడఁ బితృపైతామహం
బయినరాజ్యంబునకు నీయట్ల వారు నర్హులు గావున వారికి నర్ధరాజ్యం బిచ్చిన నీకు
ను నీబాంధవులకును లోకంబులకును బ్రియం బగు నట్లు గానినాఁ డపకీర్తి య
గుఁ గీర్తి నిలుపుటయ కాదె జనులకు జన్మఫలంబు.

ఆ. కీర్తిలేనివానికిని జీవనంబు ని, ర్ధనకంబు సూవె కీ యవనినిఁ ద
నిత్య మయినధనము కీ నిర్మలకీర్తియ, యట్టికీర్తి వడయు కీ టశ్రమంబె. 31

క. ఇలఁ గీర్తి యెంతగాలము, గలిగి ప్రవర్తిల్లె నంతకాలంబును ని
ష్కల కాకె కీర్తిగలపు, ణ్యులు కీర్తివిహీనుఁ డొందుకైనుం బూజ్యుండే. 32

వ. కీర్తియు నపకీర్తియు జనులకు స్వర్గనరకనిమిత్తంబులు గావున నపకీర్తి పరిహరించి
పైతృకం బగురాజ్యంబు పాండవుల కిచ్చి వారితోడ బద్ధప్రణయుండ వయి కీర్తి
నిలుపు మనిన భీష్మపలుకులకు సంతోసిల్లి ద్రోణుండు దుర్యోధనున కిట్లనియె. 33

చ. బహుగుణవస్తుభూషణము కీ పథ్యము తథ్యము సాధుసమ్మతం
బహితబలప్రమాథి విపుకీలార్థయుతం బగుటఁ భవత్పితా
నుహువచనంబుఁ జేకొనుము కీ మానుగ వారలతోడ నీవు వి
గ్రహ మొసరింప నేమిటికిఁ కీ గౌరవసౌబలకర్ణశిక్షులన్. 34

మ. విలసద్ధర్మవిశుద్ధవృత్తులు వయోకీవృద్ధుల్ గుణాగ్రీయబు
ద్ధులు మధ్యస్థులు గార్యనిర్ణయసమకీర్థుల్ మానమాత్సర్యదూ
రులు నాఁ జాలినవారిపల్కులకు వైకీరుద్ధ్యంబు గావించున
జ్జులు భూనాథున కాప్తులుఁ సఖులు నై కీ శోషింతు రత్యంతమున్. 35

చ. తనరుచు వైవయుక్తిమెయి కీ ధర్మ్మవు సత్యముఁ దప్ప కున్నయ
య్యనఘులపైతృకం బయినకీయంశము మిన్నక వజ్రపాణి కై
సనుఁ గొనఁ బోలునయ్య కురుకీనందన పాండుతనూజు లున్న వా
రని విని వారికిం దగుప్రికీయం బొనరింపక యున్కి ధర్మ్మవే. 36

వ. వారితో విగ్రహించుట కార్యంబు గాదు కావునఁ బొండవదుర్విపదధృష్టద్యుమ్న
కుంతీద్రౌపదులకుఁ బ్రియపూర్వకంబున నుచితభూషణావళులు వేఱువేఱ యిచ్చి
పుచ్చి పాండవుల నిందులకుఁ దోడ్కొని వచ్చువారు గా దుశ్శాసనవికర్ణప్రభృ
తుల సమర్పింపు మనిన ద్రోణువచనంబు లవకర్ణించి కర్ణుం డిట్లనియె. 37

తే. ముదుసళుల్ దమ కిమ్ముగాఁ కీ జదివికొండ్రు
గాక పతులకు హిత మగుకీర్జ మేల
యొలసి చెప్పుదు రహితులఁ కీ గలపి కొనుట
ధర్మ్మ వని రిది నయవిరుద్ధంబు గాఁ డె. 38

వ. మంత్రులు దమబుద్ధిదోషంబున నెట్లునుం బలుకుదురు వారలసాధుత్వంబు నెఱుం
గ వలయు నెట్లనినఁ దొల్లి నితంతు వనుమగధరాజు వికలేంద్రియవర్గుం డయి
శ్వాసమాత్రంబు దక్కి రాజ్యతంత్రంబునం దసమర్థుం డై యున్న నాతనిమం
త్రి యేక ప్రధానుం డయి రాజ్యతంత్రం బెల్లఁ దనవశంబ యగుటంజేసి వాని
నవమానించి తదీయరాజ్యవిభవం బెల్లఁ జేకొనియె వాఁడును విక్రమహీనుం

డయి రాజ్యంబు గోల్పడియెం గావున మంత్రులు హితులపోలె నుండి యహితం
బాచరింతురు మీయిద్దఱపలుకులు మాకుం జూడ నహితంబు లనిన నలిగి వా
నికి ద్రోణుం డిట్లనియె. 39

క. ఉడుగక మే మహితముఁ బలి, కెడువారము నీవు హితవు గి క్రియగొనఁగాఁ బ
లెడువాఁడవు మాకంటెను, గడు హితుఁడవు నీవ కావె గి కౌరవ్యులకున్. 40

క. నీకఱపుల నిక్కఱకుల, మాకుల్యముఁ బొందు టేమి గి యాశ్చర్యము సౌ
మ్యాకృతులు గానివారల, వాకులు శిక్షలు నుపద్రగి వంబులు కావే. 41

వ. అను చున్న వారి నిద్దఱ వారించి విదురుండు ధృతరాష్ట్రున కిట్లనియె. 42

సీ. ధర్థాగవి త్తముల్ గి తథ్యవాదులు వయో, వృద్ధులు మధ్యస్థగి విమలమతులు
ద్రోణగాంగేయులు గి దురితవిదూరులు, ని న్నెద్ది గఱపిరి గి నెమ్మితోడ
దానిన చేయుట గి ధర్మ్మవు వారల, కంటె హితుల్ నీకుఁ గి గలరె యొరులు
దుర్యోధనుండును గి దుశ్శాసనుండును, గర్ణుండు శకునియుఁ గి గరము బాలు

ఆ. రెఱుఁగ రిదియు ధర్మ్ము గి విది యధర్మ్ం బని, యట్టివారిపలుకు గి లాదరించి
వినక పాండుసుతుల గి వేగ రావించి వా, రలకుఁ బ్రీతి సర్థగి రాజ్య మిమ్ము. 43

మ. తమకుం దార యజేయు లెవ్వరికి దోగి ర్దర్వంబునఁ దానిపై
శమితారాతిబలుండు వారలకుఁ బొంగి చాలప్రభుం డిప్డు సు
ట్టము దా నయ్యెఁ దదాత్మజుం డయినధృగి ష్టద్యుమ్నుఁడున్ వారితో
సమవీర్యం డొడఁగూడె నిష్టసఖుఁ డై గి సంబంధబంధంబునన్. 44

మ. బలదేవాచ్యుతసాత్యకుల్ దమకు నొగి ప్పన మిత్రులుం గూర్చుమం
త్రులుఁ గా దైవము మానుషంబుఁ గలనిగి త్యుల్ నీకు దుర్యోధనా
దులకంటెం గడు భక్తు లెంతయు వినీగి తుల్ వీరు లప్పాండుపు
త్రులు నీపుత్రుల కారె వారిఁ దగునే గి దూరస్థులం జేయఁగన్. 45

ఉ. ఆహవభూమిలోనఁ బరగి మార్థము పార్థుఁడు నైరివాహినీ
వ్యూహము ప్రచ్చుచోట మఘగి వుండును వానికి మార్కొనంగ ను
త్సాహము సేయఁ డన్న లఘుగి సారు లధీరు లసాహసుల్ నిరు
త్సాహులు దోగి హు లై యెదిరి గి చత్తురో మందురో మానవేశ్వరా. 46

ఉ. ఆయతబాహుఁ డాతనికి గి నగ్రజుఁ డగ్రణి పోరులందు నా
గాయుతసత్త్వుఁ డుద్ధతయుగి గాంతకృతాంతనిభుండు భీముఁ డ
వ్వాయుజసవ్యసాచుల నగి వార్యబలోన్నతిఁ బోలు చున్న మా
ద్రేయు లజేయు లెవ్వరికి గి దేనసముల్ సమరాంతరంబునన్. 47

క. తమ్ములయట్టుల తనకు వ, శమ్మయి ధర్మ్మవును ధృతియు గి సత్యముఁ గారు
ణ్యమ్మును నొప్పఁగఁ బేర్మి ని, జమ్ముగ మనుధర్మ్జున కగి సాధ్యము గలదే. 48

వ. వారలబలపరాక్రమంబు లెల్ల వారికి దృష్టపూర్వంబుల యట్టివారితోడ విగ్రహం

బుసేయుమర్భద్దులుం గలరె నీపుణ్యమ్మున నమ్మహాత్ములు జననీసహితంబు లక్క
యింటబ్రదికిరి నీయందుఁ బురోచనుండు దగ్ధుం డయినదుర్యశఃపంకంబుఁ బాండ
వానుగ్రహాజలంబులఁ జేసి కడిగి కొనుము దుర్యోధనాపరాధంబున నఖిలమహీప్ర
జకు నపాయం బగు నని తొల్లియు నీకుం జెప్పితి నట్లు గా కుండ రక్షింపు మనిన
విని ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియె. 49

క. నీవును భీష్ముఁడు ద్రోణుఁడు, భూవినుతవిశుద్ధధర్మబుద్ధుల రగుటన్
మీవచనమున కనర్థము, గావింపఁగ నంతకార్యగతిమూఢుఁడనే. 50

వ. మీపంచినవిధంబున నప్పాండవుల కర్ధరాజ్యం బిచ్చెద నని భీష్మవిదురద్రోణాదు
లయినబాంధవప్రధానులయు దుర్యోధనాదు లయినపుత్త్రులయు సమక్షంబున
నిశ్చయించి యప్పుడ పాండవులం దోడ్తెర విదురుం బంచిన నాతండును ధృత
రాష్ట్రశాసనంబున ద్రుపదపురంబునకుం జని పుత్త్రభ్రాతృపరివృతుం డైయు
న్నద్రుపదుని వాసుదేవసహితు లై యున్న పాండవులనుం గాంచి ధృతరాష్ట్రుండు
పు త్తెంచినవివిధరత్నభూషణాదుల వేఱువేఱ యిచ్చి తానును వారిచేతఁ బ్రతి
పూజితుం డై కేశవపాండవసమక్షంబున విదురుండు ద్రుపదున కిట్లనియె. 51

మ. అభిజాతుండవు ధర్మశీలుఁడవు నీకేయం డైనసంబంధ మిం
దభిరమ్యం బనురూప మిష్ట మని సౌహార్దంబునఁ జాహ్నవీ
ప్రభవుండుఁ ధృతరాష్ట్రుఁడుం గృపుఁడుఁ గుంభద్రోణ్యవుండుఁ యశో
విభవాలంకృత సంతసంబు వడి రుక్మిర్వీవంద్య లిష్టంబునన్. 52

ఉ. తల్లియుఁ గన్న యేవురు నుకేదా త్తమతుల్ దమయొద్ద వాసినం
దల్లడ మంది యందఱును కేదద్దయు దుఃఖితచిత్తు లై రి నీ
యల్లురఁ బొండుపుత్త్రులఁ బ్రకేయంబునఁ జూడఁగఁ గోరు చున్నవా
రెల్లజనంబులుం గురుకులేశ్వరుఁ డాదిగ బంధువర్గమున్. 53

క. ఉరుగుణయుతు లగుకొడుకుల, గురుకులము వెలుంగ నయినకోడలిఁ గృష్ణం
బరమపతివ్రత గొంతిని, గరుణను రాఁ బనిచె రాజు కేగజపురమునకున్. 54

వ. నీచేత ననుజ్ఞాతు లై కాని వీరలు రా నేరరు గావున వీరలం బు త్తెంచునది యనిన
విదురునకు ద్రుపదుం డిట్లనియె. 55

చ. రవినిభ తేజుఁ డై నధృతకేరాష్ట్రుఁడు పంపఁగ నీవు కార్యగౌ
రవమున వచ్చినప్పుడ తికేరంబుగ వీరికి నిష్టసిద్ధి దా
నవు టది యేమి సందియమె కేయంబుజనాభుఁడు నీవుఁ బాండవ
ప్రవరుల కెల్లప్రొద్దును శుకేభంబ తలంతురు కాదె నెమ్మితోన్. 56

క. నీవును ద్రోణుండును వసు, దేవతనూజుండు భీష్మకేధృతరాష్ట్రులు స
ద్భావమున నెన్ది సేయం, గా వగచితి రది హితంబ కేకాకొం డగునే. 57

వ. అనిన వాసుదేవుం డిట్లనియె. 58

క. ఎవ్వరును నేమి సేయుదు, రివ్విదురుఁడు పాండవులకు నే హిత మొనరింపఁ
నెవ్వగ నొండు దలంపకుఁ, డివ్వీరుల కగు నభీష్ట మిదియు మొదలుగాన్. 59

వ. అనిన నందఱకు ధర్మనందనుం డిట్లనియె. 60

క. కురుముఖ్యులు ధృతరాష్ట్రవి, దురభీష్ములు గురులు మాకు నే ద్రుపదప్రభుఁడుఁ
గురుఁడు మురాంతకుఁడు జగ,ద్గురుఁ డిందఱమతమునను నగ్గు శుభయుక్తుల్.

పాండవులు హస్తిపురంబునకు వచ్చుట.

వ. అని యుధిష్ఠిరుండు వారియనుమతంబునఁ దమ్ములుం దానును హస్తిపురంబున
కుఁ బోవ నిశ్చయించి ద్రుపదు వీడ్కొని ప్రయాణోన్ముఖుం డయ్యె నిట్లు విదు
రుండు పాండవులఁ బొంచాలిని గుంతీదేవినిం దోడ్కొని వాసుదేవధృష్టద్యుమ్న
లపరిమితసేనాసమన్వితు లై తోడ రాఁగా వచ్చునంత వారలరాక విని ధృతరా
ష్ట్రుండు వికర్ణ చిత్రసేన ద్రోణ కృపాచార్యుల నెదురు పుత్తెంచినం దత్తెన్న
సమేతు లయి మహోత్సవంబుతోఁ బాండవులు గజపురప్రవేశంబు సేయునప్పు 62
డు వారలం జూచి.

సీ. పురజను లెల్లను నగర మనురక్తు లై, ధర్మస్వరూపుఁ డీధర్మతనయుఁ
డనుజులుఁ దానును జనుదెంచెఁ బొండుభూ, జనపతి జీవించి మనలఁ గావఁ
బ్రీతితోఁ దా నిప్పు డే తెంచె మే లయ్యె, నిమ్మహాత్ములకు వై రివమ్ముఁ బురుష
కారంబుఁ గలుగంగ ధారుణీరాజ్యంబు, వాయునే యాపదల్ వాయుఁ గాక

ఆ. దానహోమజపవిధానముల్ మన కివి, గలవయేని ధరణివలయరాజ్య
మింద యుండి ధర్మనందనుఁ డొనరించు, చుండుఁ గావుతమ యఖండితముగ.

వ. అని పౌరులెల్ల దీవించు చుండఁ బౌరవకులనందను లయినపాండునందనులు వచ్చి
భీష్మధృతరాష్ట్రాదికురువృద్ధులకు మ్రొక్కి సకలజనానురాగం బొనరించుచు దుర్యో
ధనాదులతోఁ గలసి యెప్పటియట్ల రాజవిద్యావినోదంబుల నేనుసంవత్సరంబు
లుండునంత నొక్కనాఁడు ధృతరాష్ట్రుండు భీష్మవిదుర ద్రోణ దుర్యోధనాదులస 64
మక్షంబునఁ బాండవుల కిట్లనియె.

ఆ. సర్వలోకకర్మసాక్షి యీకృష్ణుండు, సాక్షిగాఁగ మీకు నే సకలవృద్ధ
రాజులొద్ద నర్ధరాజ్య మిచ్చితిఁ బొండు, రాజువిభవ మెల్ల నే రమణఁ గొనుఁడు. 66

వ. అని ధర్మరాజు నభిషిక్తుం జేసి.

క. నెమ్మిఁ జని ఖాండవప్ర, స్థమ్ము నివాసమ్ముఁ జేసి నే తద్దయు ననురా
గమ్మెసఁగ నుండుఁ డందుఁ ది, రమ్ముగ నని పనిచెఁ బొండుఁ రాజాత్మజులన్.

వ. పాండవులును ధృతరాష్ట్రశాసనంబునను భీష్మాదులయనుమతంబునను వాసుదేవ
సహితు లయి ఖాండవప్రస్థమ్మునకుం జని రంత. 68

విశ్వకర్మ యింద్రప్రస్థపట్టణమును నిర్మించుట.

క. హరి యింద్రుఁ దలఁచె నింద్రుఁడు, గర మనురాగమున విశ్వకర్మను బనిచెఁ

సురపురమున కెన యగుపుర, మరుదుగ నిర్మింపు మూర్వీకనని కడుఁబ్రీతిన్. 69

సీ. ద్వైపాయనుండును ధౌమ్యుండు నాదిగా, భూసురుల్ సూత్రవిధానమమరఁ
జేసి శాంతికవిధుల్ సేయంగ సుప్రశ, స్తం బైనరమ్యదేశంబునందు;
వాసవాదిష్టుఁడై వసుధకు నేతెంచి, పేర్మితో సవ్విశ్వకర్మ పురము
నిర్మించె నదియును నిరుపమలీలలఁ, దనరి యింద్రప్రస్థమనఁగ నింద్రు
ఆ. పురముతోఁ గుబేరుపురముతో వరుణుని, పురముతోడ నీశుపురముతోడ
సురగపురముతోడ సురవిలాసంబుల, సరి యనంగ నొప్పెఁ ధరణిమీఁద. 70

ఉ. ఇమ్ముగ విశ్వకర్మ రచియించినకాంచనహర్మ్యతుంగశృం
గమ్ములరశ్మిరేఖలు ప్రకాశము లై కడుఁ బర్వి తత్సమీ
పమ్మునఁ బొలుచున్నఘనపంక్తులయం దచిరద్యుతిప్రతా
నమ్ములఁ గ్రేణి సేయుచు నహీనారతమున్ విలసిల్లుఁ దత్పురిన్. 71

చ. అలఘుతరంబు లై తుహినహారిసుధారుచి నిందురోచిరా
కులశశికాంతవేదిపృథుకకుంజగళజ్జలనిర్ఝరంబులన్
విలసితజాహ్నవీవిమలవీచివిలోలలసత్పతాకలం
బొలు పగుఁ దత్పురీభవనకేతుల్ హిమశైలముఁ బోలి యున్నతిన్. 72

చ. వసనిధిలోనిరత్నములు నీ వాసుకిమూర్ధజరత్నసంఘముల్
గొనఁగ నవశ్యమున్ జనులకున్ సమకూరదు గాన నెప్పుడుం
గొనుఁడు పరార్థ్యరత్నములు నీ గోరినవానిన యిత్తు మన్నెఱుం
గునఁ బచరింతు రంగడులఁ నీ గోమటు లప్పరి సిద్ధరత్నముల్. 73

సీ. వలరాజుసచివులనీవడువున బెడఁ గగు, కర్కశస్తనములఁ నీ గరమువాఁడి
చూడ్కుల నతిరాగనీసురుచిరాధరముల, మదవిలాసాలసనీమందగతుల
వక్రాలకంబుల నీ వలుఁదపిఱుందుల, దర్పగద్గదభాషితములఁజేసి
జనులచిత్తములకు నీ సంక్షోభ మొనరించు, కామినీజనములు నీ గలిగి సకల

తే. కామసంభోగములసదేనీకాంతగృహముఁ,బోలి పొలిచియు ధర్మార్థములకునిదియ
యాస్పదం బనా వర్ణత్రనీయానురుద్ధు, లై నజనుల కెంతయు నొప్పనీ నప్పురంబు.

క. శరనిధినినాదనిభ మగు, పురఘోషముఁ గీడ్పటించి నీపొలు పగుఁ గర మ
ప్పరి బ్రహ్మపురిమహీసుర, వరవేదాధ్యయనరవ మనీవార్యం బగుచున్. 75

చ. పరిఘజలంబులం దమలనీపంకరుహోత్పలకైరవాదిసుం
దరకుసుమంబులున్ ఘనపనీథంబున నుజ్జ్వలతారకానిరం
తరకుసుమంబులున్ వెలయుఁ నీ దత్పురవప్రమునాదవీథికా
శిరముల కొప్ప నర్చనలు నీ సేసినపువ్వులయవ్విధంబునన్. 76

చ. తమము నడంచుచున్ వెలుఁగుతనీత్పురగోపురశాతకుంభకుం
భములవిచిత్రసన్మణిగనీభ స్తివితానములన్ విచిత్రవ

ర్ణము లగునాత్మవాహముల నిమ్మక పల్మఱుఁజూచి యన్యవా
హము లని సంశయప్రణిహితాత్ముఁ డగుక హరిదశ్వుఁ డెప్పుడున్. 77

చ. సరళ తమాల తాల హరి చందన చంపక నారికేళ కే
సర కదలీ లవంగ పనస క్రము కార్జున కేతకీ లతా
గరు ఘనసార సాల సహకారమహీరుహరాజరాజిసుం
దరనవనందనావళులఁ దత్పరబాహ్యము లొప్పుఁ జూడఁగన్. 78

మ. అనిలం బప్పరిఁ బొరచిత్తముల కగిత్యానంద మొందంగ నం
దిని యన్నేటితరంగలం బెనఁగుచుక దివ్యద్రుమాకీర్ణనం
దనసందోహముఁ దూఱుచుక వికచకేతక్యాదినానాలతాం
తనవామోదముఁ బొందుచుక సుడియు నిత్యంబుం గరం బిష్ట మై. 79

వ. ఇట్టియింద్రప్రస్థపురంబున నింద్రవిలాసంబుతో వ్యాసవాసుదేవానుమతుం డై ధ
ర్మతనయుండు ధౌమ్యపురస్సరమహీసురప్రవరవేదఘోషంబులు సకలజనాశీర్వా
దనాదంబులు మృదుమధురమంగళసంగీతరవంబులు వివిధతూర్యధ్వనులు నతిస
మృద్ధంబు లై యెసంగ వర్ణచతుష్టయంబునుం బోనియనుజవర్గంబుతో శుభము
హూర్తంబునం బురప్రవేశంబు సేసి సర్వప్రకృతిజనానురాగకరుం డయి. 80

చ. అనుజులు నల్వురుం దనకు నిసత్యనురాగమున విధేయు లై
తనరుచు నుండ వేదవిహితం బగుయజ్ఞమపోలె సర్వసా
వనశుభమూర్తి యై భువనవంద్యుఁడు ధర్మపరుండు ధర్మనం
దనుఁడు ధరాధిరాజ్యము ముదంబునఁ జేయుచు నుండెఁ బేర్మితోన్. 81

సీ. అనఘు వేదాధ్యయనాసక్తు నారభ్య, మాణమహోధ్వరు మనుచరిత్రు
సర్వవర్ణాశ్రమసంరక్షణక్షము, సత్యసంధాను నజాతశత్రు
భరతవంశోత్తముఁ బ్రభు ధర్మనందను, రాజుఁగాఁ బడసి సురాజ్ఞి యయ్యె
వసుధ యధిష్ఠానవతి యయ్యె మఱిలక్ష్మి, బంధుమంతం బయ్యెఁ బరమధర్మ
ఆ: మన్న రేంద్రునందు నాపూర్ణతరశర, దిందవాతపంబునందుఁ బ్రతి
సమమ కా సమస్తజనులచిత్తంబు లా,నందరసభరంబు నొందఁ దాల్చె. 82

క. ధరణిప్రజ ధర్మసుతు ను, స్థిరనిర్మలధర్మచరితఁ జేసి రుజాత
స్కరపరరాష్ట్రవిబాధలఁ, బొరయక సంతతసమృద్ధిఁ బొందె విభూతిన్. 83

క. తనరిరి తద్దేశంబున, ననవరతము యజనయాజనాధ్యయనాధ్యా
పనదానములుఁ బ్రతిగ్రహ, మును ననుషట్కర్మములను నిభూసురవంశ్యుల్. 84

క. పంబి యజనాధ్యయనదా, నంబుల వర్తిల్లె బ్రాహ్మణప్రియ మయి ధ
ర్మం బయి క్షత్రియవైశ్యకు, లం బవిరతపుణ్యకర్మనిలాలస మగుచున్. 85

క. పరమద్విజశుశ్రూషా, పరు లయి శూద్రాదు లవనిఁ బరఁగిరి ధర్మ
స్థిరమతు లయి ధర్మజుధ, ర్మరాజ్య మభివృద్ధిఁ బొందె నిమహామాస్పద మై. 86

వ. అంత. 87

క. నారదుఁడు వచ్చుఁ దద్వచ, నారంభుల రగుఁడు మీర కేలని కఱపి మహో
దారుఁడు వారల వీడ్కొని, నారాయణుఁ డరిగెఁ దత్క్షణమ తనపురికిన్. 88

వ. పాండవులును బరాక్రమప్రణయవశీకృతాఖిలరాజన్యులయి సుఖం బుండునంత
నొక్కనాఁడు. 89

తరలము. ప్రవిమలాగమతత్త్వవేది తపఃప్రభాసి జగత్త్రయా
శివకరుండు హితోపదేశము సేయఁగాఁ గడు వేడ్కతోఁ
దివిజవంద్యుఁడు ప్రీతితోఁ జనుదెంచె నారదుఁ డంబుజో
ద్భవతనూజుఁడు భానుతేజుఁడు పాండవేయులపాలికిన్. 90

మానిని. తమ్ములుఁ దానును ధర్మతనూజుఁడుఁ దత్క్షణసంభృతసంభ్రముఁ డై
యమ్మునినాథవరేణ్యునకుఁ వినయమ్మున మ్రొక్కి సమున్నతపీ
ఠమ్మున నుంచి యథావిధిపూజ లొసఁగడంబడఁ జేసి మునీశ్వర నె
య్యమ్మునసీ విట వచ్చుటఁజేసి కృతార్థుల మైతిమి యిందఱమున్. 91

వ. మాపుణ్యంబున భవద్దర్శనంబు సంభవించె నని పరమభక్తిం బొంచాలి మ్రొ
క్కించిన నందఱ, నాశీర్వచనంబుల నభినందించి నారదుండు ద్రౌపదిం బోవం
బనిచి యేవురకు నేకాంతంబ యిట్లనియె. 92

సీ. సర్వధర్మజ్ఞుల సురర్షిశపూజ్యుల, ననోన్యనిత్యసాహార్దయుతుల
రగణితగుణయుక్తిఁ బొగడంగఁ దగువార, లిట్టిమీ రేపుర కిపుడు ద్రుపద
సుతయొక్కతియ ధర్మమతి ధర్మపత్ని యై, నది యీక్రమంబులోకాగమంబు
లందు విరుద్ధ మీసుందరికారణం, బున మీకు విప్రీతి పుట్ట కుండ

ఆ. నుండవలయుఁ బ్రియసహోదరుల్ దొల్లి సుం,దోపసుందులొక్కయువతి కడరి
విగ్రహించి యసురవీరులు దమలోనఁ, బొడిచి మృత్యునిలయమునకుఁ జనిరి.

క. అనిన నది యెట్టు లని యమ, తనయుఁడు గడు వేడ్కతోడఁ దన్నడిగిన నా
తనికిఁ దదీయానుజులకు, ననసన్నిభుఁ డమ్మునీంద్రుఁ డిట్లని చెప్పెన్. 94

సుందోపసుందోపాఖ్యానము.

వ. తొల్లి దితిపుత్త్రుం డై నహిరణ్యకశిపువంశంబున నికుంభుం డనువానికి సుందోప
సుందు లన నిద్దఱు గొడుకులు పుట్టి నియతాత్ములయి తపంబునన కాని సర్వం
బునుం బడయం గా దని యేకనిశ్చయు లై వింధ్యాచలంబున కరిగి నిగృహీ
తేంద్రియు లై నిదాఘకాలం బెల్లఁ బంచాగ్నిమధ్యంబున నిలిచి వానకాలం
బును శీతకాలంబును జలాశయంబుల వసియించి మఱియు వాయుభక్షులు
నేకపాదస్థితులు నూర్ధ్వబాహులు నధోముఖులును నై పెద్దగాలంబు దపం
బు సేసిన, 95

సీ. వారిదాకృణతపోవహ్ని దాహంబున, వింధ్యాద్రిదరుల నావిర్భవించి
యత్యుచ్చ మయి ధూమ వ్యాకాశ మెల్లను, గప్పిన నమరులు గరము వెఱచి
రత్నంబులను వధూరత్నంబులను జేసి, తత్తపోవిఘ్ను విధాననిరతు
లయి ప్రబోధింపంగ నలవి గా కున్నఁ దో, యజగర్భపాలికి నరిగి యసుర
ఆ. వరులతపముఁ జెఱుపవలయు నావుడుఁ గమ, లాసనుండు త్రిభువనార్చితుండు
సురహితంబుపొంచె సుందోపసుందుల, కడకు వచ్చె వరము, కరుణ నీఁగ. 96

వ. ఇట్లు పితామహుండు సుందోపసుందులతపంబునకు మెచ్చి సన్నిహితుం డయి మీ కిష్టం బైనవరం బిచ్చెద వేఁడుం డనిన వారలు వారిజాసనునకు ముకుళిత కరకమలు లయి దేవా మాయిష్టంబు దయ సేయ మీ కిష్టంబేని మాకుఁ గామ రూపత్వంబును గామగమనంబును సకలమాయావిత్వంబును నన్యులచేత నవ ధ్యత్వంబును నమరత్వంబునుం బ్రసాదింపుం డనిన. 97

ఆ. కమలభవుఁడు వారికమరత్వ మొకొ్కండు, దక్కఁ గోర్కెలెల్ల నకృజముగఁ
గరుణ నిచ్చె నిట్లు సరసిజగర్భుచే, వరము వడసి యసురవరులు వెఱిగి. 98

క. అనుపమరాజ్యవిభూతిం, దనరి జగద్విజయకాంక్షు లై దైత్యులకు ముదం
బొనరఁగ నకాలకౌముది, యనునుత్సవ మొప్పఁ జేసి రగణితబలు లై. 99

క. సురగరుడోరగకిన్నర, పురములు వడిఁ జూఱ గొనుచు భూలోకమునం
బరఁగినరాజర్షిమహీ, సురవరులను బాధసేయుచును గర్వమునన్. 100

క. ద్విజవరవినిర్మితము లగు, యజనస్వాధ్యాయకవ్యహవ్యతపోదా
నజపంబులఁ బితృదేవత, లజస్రమును దృప్తు లగుదు రని కడునలుకన్. 101

వ. పుణ్యవంతులనిత్యనై మిత్తికకర్మంబులకు విఘ్నంబులు సేయుచు సింహవ్యాఘ్రగజ రూపధరులై వనంబుల మునిపల్లియలు సొచ్చి మునులకుఁ బ్రాణభయంబు సే యుచున్న వారలక్రూరకర్మంబులకు వెఱచి వేల్పులు మునులును బురాణమునిపా లికిం జని కృతాంజలు లయి జగంబులకు సుందోపసుందులు సేయునుపద్రవం బులు సెప్పిన విని విశ్వగురుండు విస్మితుం డయి వార లన్యులచేత వధ్యులు గారు పరస్పరయుద్ధంబునఁ బంచత్వంబుఁ బొందవలయు నని విచారించి విశ్వకర్మ రా వించి రూపలావణ్యవతి నొక్కయువతి సృజియింపు మని పంచినఁ బ్రసాదం బని మ్రొక్కి యప్పుడు. 102

పృథ్వి. తిలాణిమణికోటిసంఘటితదివ్యదేహంబుతో
దిలోత్తమ యనంగ నొక్కయువతీలలామంబు ను
త్పలాక్షి సృజియించె సర్వగుణాభాసిరూపక్రియా
కలావిదుఁడు విశ్వకర్మ దనకాశలం బేర్పడన్. 103

వ. అదియును సురేంద్రప్రముఖసురబృందపరివృతుం డై యున్నపరమేష్ఠికిం బరమ భక్తిం బ్రణమిల్లి పని యేమి యని ముందట నిలిచిన నరవిందసంభవుం డాసుం

దరిం జూచి సుందోపసుందు లనుదైత్యులు దర్పితు లయి జగంబుల కహితంబు లు సేయుచు వింధ్యకందరంబున నున్న వారు వార లిద్దఱు నీకారణంబున నొండొ రులతోఁ బొడిచి దండధరపురంబున కరుగునట్లుగాఁ జేయు మని పంచిన వల్లె యని.

సీ. అబ్జజు వీడ్కొని యది దేవసభకుఁ బ్ర, దక్షిణం బొనరింపఁ దత్ప్రణంబ
త్ప్రదూ ప్రసౌందర్యదర్శనలోలుఁ డై, యజుఁడు నాలుగుదిక్కులేలంచుఁ దనకుఁ
గావించుకొనియె ముఖంబులు మఱి రెండు, గన్నులఁ జూచినం గాదు తృప్తి
యని సురేంద్రుండు సహస్రాక్షుఁడయ్యె న, య్యమరులు గామమోహాంధు లైరి

ఆ. ముదిత యిట్లు సర్వమోహినియై మర్త్య, భువనమునకు మెఱుఁగువోలె నొప్పి
యరుగుదెంచె సుందరాంగి వింధ్యాచల, విపినదేశమెల్ల వెలుఁగు చుండ. 105

క. అమ్ముదితఁ జూచి యన్నయుఁ, దమ్ముఁడు నొక్కట మనోజతాపితు లై రా
గమ్మున ననోన్యస్నే, హమ్ములు సెడి దృష్టి నిలిపి రయ్యవతిపయిన్. 106

క. ఘను లయ్వురువురు నేకా, సన భోజన యాన నిలయ శయనక్రియలం
దనరెడువా రేకస్త్రీ, వినిహితకాము లయి రపుడు విధినియమమునన్. 107

క. ఇది నావల్లభ యిది నా, హృదయేశ్వరి యనుచుఁ గోరి యిరువురు మదనో
న్మదు లయి పరిగ్రహించిరి, తదీయకమనీయసవ్యదక్షిణకరముల్. 108

వ. ఇట్లు పట్టుకొని. 109

క. సుందరి మాయిద్దఱిలో, నం దెవ్వరి వలతు సెప్పవే మా యనవుడుఁ బూ
ర్ణేందుముఖి చూచి మిాలో, నం దెవ్వఁడు వ్రేడిచి యొడిచె నతనిన వలతున్.

సుందోపసుందు లొండొరులతోఁ బోరి చచ్చుట.

క. అనవుడు నిద్దఱుఁ దమలోఁ, బొనరియ యొండొరులతోడ భూభుజు లలుకన్
ఘనవజ్రకరులు దాఁకిరి, తనరఁగ నటఁ గొండ గొండఁ దాఁకినభంగిన్. 111

క. విపరీతగతిని సుందుఁడు, నుపసుందుఁడుఁ దాఁకి పొడిచి రొండొరుతోడం
గుపితాత్మ లయి తిలోత్తమ, నెపమున దృఢముష్టిఘాతనిర్ఘాతములన్. 112

క. అన్యోన్యప్రియభాషణు, లన్యోన్యహితైషు లసుర లన్యులపోలెన్
మన్యుపరిప్రేరితు లై, యన్యోన్యాభిహతిఁ జనిరి యమపురమునకున్. 113

క. ఇంతులనిమిత్తమున ధృతి, మంతులుఁ బొందుదురు భేదమతి గావున మీ
రింతయు నెఱిఁగి యొండులు, చింతింపక సమయ మిపుడు సేయుఁడు బుద్ధిన్.

సీ. అనిన నారదమహామునిపల్కు సేకొని, దమలో నొడంబడి విమలబుద్ధి
నేపురయందును ద్రౌపది ప్రీతితో, నొక్కొక్కయింటఁ దా నొక్కయేఁడు
క్రమమున నుండను గమలాక్షి యెవ్వరి, యింటఁ దా నుండె నయ్యింటివలనఁ
బెఱివారు సన కుండ నెఱుఁగక చనిరేని, వెలయఁగ బండ్రెండునెలలు తీర్థ

ఆ. సేవ సేయుచును విశేషవ్రతంబులు, ధీరవృత్తిఁ జలుపువారుగాను

సన్నుసీంద్రునొద్ద సమయంబు సేసిరి, రాజనుతులు పాండురాజసుతులు. 115

వ. ఇట్లు హితోపదేశంబు సేసి నారదుం డరిగినం బొండవులు దమచేసినసమయస్థితిం
దప్పక సలుపుచు సుఖం బుండఁగొండొకకాలంబునకొక్కనాఁడొక్కబ్రాహ్మణుం
డు మ్రుచ్చులచేతఁ దనహోమధేనువులం గోల్పడి వచ్చి యాక్రోశించిన నశ్రుతపూ
ర్వం బయినయయ్యాక్రోశంబు విని విస్మితుం డయి విజయుండు విప్రుల కయినబా
ధ దీర్పక యుపేక్షించుట పాతకం బని యప్పడ యవ్విప్రురావించి యిది యేమి
గారణం బని యడిగిన విప్రుం డిట్లనియె. 116

క. యమతనయుధర్మరాజ్యము, తమరాజ్యము యని మహాముదంబున విప్రో
త్తము లున్నచోట నే బ, న్ననువడి గోల్పడితి గోధనము మ్రుచ్చులచేన్.

సీ. వదలక మ్రుచ్చుల వధియించి నాహోమ, ధేనులఁ గ్రమ్మఱఁ దెచ్చి యిమ్ము
జననుత వానివత్సములు నిన్నటఁగోలె,నుడుగక యఱచుచు నున్నయవియుఁ
బలుకుల కెడ లేదు బాణాసనము గొని, చనుదెమ్ము నాతోడ జంట సనిన
ద్రౌపదీసహితుఁ డై ధర్మరా జాయుధా, గారంబునం దున్నఁ గార్ముకంబుఁ
ఆ. బుచ్చికొనఁగఁ దనకుఁ బోలమి యెఱిఁగియు, విప్రునార్తరవము వినఁగ నోప
కర్జునుండు నిజశరాసనగ్రహణార్థ, మాయుధాలయమున కరిగె నపుడు. 118

క. ధరణీసురవరులకుఁ గడు, సెరగై నెడ నెఱిఁగి యెడయుఁ జేయుదురె మహా
పురుషు లని నరుఁడు విలు గొని, యరిగెను మ్రుచ్చులపిఱుంద నవ్విప్రునినన్.

వ. ఇట్లరిగి యర్జునుం డతివీరు లయినచోరుల వధియించి బ్రాహ్మణునకు గోధనంబు
నిచ్చి క్రమ్మఱి వచ్చి ధర్మజునకు మ్రొక్కి లోకంబులమర్యాదలు విచారించి రక్షిం
చు నున్నమనయందు మర్యాదాభంగం బైన నింతకంటె దుర్యశం బొం డెద్దియు
లేదు గావున నాకు ద్వాదశమాసిక వ్రతంబు సలుప వలయు నని పోవ సమకట్టి
యున్న నర్జునునకు యుధిష్ఠిరుం డిట్లనియె. 120

ఆ. క్రూరకర్మ లయ్య గోబ్రాహ్మణుల కగు, బాధ లుడుచుజనులఁ బాపచయము
లెట్టియెడలఁ బొంద విం(వి)ద్రనందన నీకు, సమయభంగభీతిఁ జనఁగ నేల. 121

వ. అదియునుంగాక తస్కరవధోపేక్షలవలన నశ్వమేధభ్రూణహత్యాలఫలం బగు నని
వినంబడుఁ దస్కరుల వధియించి బ్రాహ్మణులకు హితంబు సేసినవాఁడవు నీకు సమ
యలంఘనప్రాయశ్చిత్తంబు సేయనేల యనిన నర్జునుం డిట్లనియె. 122

క. భూజనపరివాదం బ, వ్యాజంబునఁ బరిహరింప వలయును మనకున్
వ్యాజమున ధర్మలోపం, బౌజిజయా పరిహరింతురయ్య మహాత్ముల్. 123

అర్జునుండు తీర్థయాత్రకుం జనుట.

వ. కావున వ్రతదానంబు నా కనుగ్రహింప వలయు నని మ్రొక్కి యర్జునుం డగ్రజు
వీడ్కొని గురుజనానుమతుం డై యఖలవేదవేదాంగపారగు లైనబ్రాహ్మణులు

ననేకశాస్త్రవిదు లయి వివిధకథాకథనదక్షు లయినపౌరాణికులును దనకు సహాయులు గా నరిగి సకలతీర్థసేవ సేయుచు నయ్యెతీర్థంబులందు. 124

ఆ. ధరణిసురుల గురులఁ బరమయోగుల మహా, భాగ్యవంతు లయినభాగవతుల
రాజవంశకరుఁడు పూజించుచును వారి, వలనఁ బుణ్యకథలు వెలయ వినుచు.

క. గంగాధరపింగజటా, సంగమమంగళవిశాలసలిలతరంగ
గంగానది సేవించెను, గంగాద్వారమున విగతకల్మషుఁ డగుచున్. 126

వ. అందు నిత్యంబును గంగాస్నానంబు సేసి తత్తీరంబున హోమంబు సేయుచు వాసవసుతుండు మహీసురవరసహితుం డయి కొన్నిదివసంబులకు వసియించి యొక్కనాఁడు ప్రభాతంబ విధిపూర్వకంబునం గృతాభిషేకుం డయి దేవర్షిపితృతర్పణంబులు సేసి. 127

సీ. వేల్పంగ సమకట్టి వెలువడ నున్న న, య్యింద్రనందను రుచిరేంద్రనీల
సుందరశ్యామాంగు సురరాజకరికరా, కారమహాబాహుఁ గన్గొఁ జూచి
నలినాక్షి యం దొక్కనాగకన్యక కామ, పరవశ యై వానిఁ బట్టి తిగిచి
కొని నాగపురమునకొనరంగఁ జని రమ్య, హర్మ్యంబునందు నెయ్యమున నునిచె

ఆ. నందు నగ్ని తొంటియట్టు లభ్యర్చితం, బయి వెలుంగు చున్న నర్జునుండు
హోమకార్య మొప్పనొనరించి యప్పు డ,య్యింతిఁజూచి నగుచునిట్టు లనియె.

క. తామరసనేత్ర నీపే, రే మని యెవ్వరితనూజ వి స్తృల మహా
వ్యామోహిత వై తనవుడుఁ, గోమలి సురరాజపుత్రకున కిట్లనియెన్. 129

వ. ఏ నులూచి యనునాగకన్యక నైరావతకులసంభవుం డయినకౌరవ్యకూఁతుర నిన్నుం జూచి మనోజబాణబాధిత నయితి నామనోరథంబు సలుపుము. 130

క. నీగుణములు దొల్లియు నా, గీగీతములందు విని తగిలి యిపుడు మనో
రాగమునఁ జూడఁ గంటిని, భాగీరథియందు నిన్నుఁ బరహితచరితా. 131

వ. అనిన దాని కర్జునుం డిట్లనియె. 132

మధ్యాక్కర. ద్వాదశమాసిక వ్రతము సలుపుదుఁ దరుణి మాయన్న
యాదేశమునఁజేసి సర్వతీర్థము లాడుచు బ్రహ్మ
వాదులసంగతి బ్రహ్మచర్యసువ్రతుఁడ నై యుండి
నీదుమనోరథ మెట్లు సలుపంగ నేర్తు నే నిపుడు. 133

వ. అనిన నవనతానన యయి నాగకన్యక యర్జునుం జూచి ద్రుపదరాజపుత్రియందు మీఁదటిసమయంబును భవత్తీర్థగమనవ్రతనిమిత్తంబును నెఱుంగనిదానఁ గాను సర్వతీర్థసేవనంబును సర్వవ్రతంబులు సలుపుటయును సర్వదానధర్మక్రియలును బ్రాణదానంబుతో సమానంబులు గావు నామనోరథంబు విఫలం బయిన మనోజ్ఞానలంబునం బ్రాణపరిత్యాగం బగుం గావున నన్ను రక్షింపుము దీన నీకు వ్రతభంగంబు గా దనిన నర్జునుండు దానిమనోరథంబు సలిపి యారాత్రి నాగభు

వనంబున వసియించి నాగకన్యకయం దిరావంతుం డనుకొడుకుం బడసి నాగలో
కంబు వెలువడి యాదితోడ్యదయంబుతోడన గంగాద్వారంబునకు వచ్చి తద్వృత్తాం
తం బంతయుఁ దనసహాయు లయినవిప్రులకుం జెప్పి వారలకు హృదయానందం
బు సేయుచు. 134

క. విత తయశుఁ డరిగి హిమప, ర్వతపార్శ్వంబున నగ స్త్యకేవటమును నత్యు
న్నతభృగుతుంగముఁ జూచుచు, ధృతి నేఁగి హిరణ్యబిందుతీర్థంబునకున్. 135

వ. అందును గోదాన భూదాన హిరణ్యదానంబు లాదిగాఁ బెక్కుదానంబులు సేసి
యజ్ఞార్థంబుగా భూసురో త్తములకు గోసహస్రంబు లిచ్చి ప్రాగ్దేశంబున కరిగి నై
మిశారణ్యంబునందు జగన్నాథు నారాయణు నారాధించి యుత్పలినియుఁ గౌశికి
యు నందయు నపరనందయు గయయు గంగయు గంగాసాగరసంగమంబును
జూచుచు. 136

క. ఏలావనరమ్యము లగు, వేలావనములను బవనకేవిచలద్వీచీ
లాలితసముద్రవిద్రుమ, మూలాపులినస్థలముల కే మసలుచు లీలన్. 137

వ. కళింగవిషయంబు సొచ్చునంతఁ దోడిబ్రాహ్మణులు కళింగద్వారంబునఁ గ్రమ్మటి
యు త్తరదేశంబులకుం జనిన నందుఁ గతిపయబ్రాహ్మణసహాయుం డయి పార్థుం డరి
గి పూర్వసముద్రతీరంబునఁ బురుషో త్తమదేవరకు నమస్కరించి మహేంద్రపర్వ
తంబు సూచుచు. 138

సీ. దక్షిణగంగ నాఁ కేదద్దయు నొప్పిన, గోదావరియు జగకేదాది యైన
భీమేశ్వరంబును కే బెడఁగగు చున్నశ్రీ, పర్వతంబును జూచి కేయుర్వీలోన
ననఘు మై శిష్టాగ్రకేహారభూయిష్ఠ మై, ధరణీసురో త్తమాకేధ్వరవిధాన
పుణ్యసమృద్ధ మై కే పొలుచువేఁగీదేశ, విభవంబుఁ జూచుచు కే విభుఁడు దక్షి
తే. ణాంబురాశితీరంబున కే కరిగి దురిత, హరి యైనకావేరీమకేహాసముద్ర
సంగమంబున భూసురేకేశ్వరుల కభిమ, తార్థదానంబుఁ జేసి కృకేతార్థుఁ డగుచు.

వ. పదుమూఁ డగుమాసంబున మణిపూరుపురంబునకుం జని యం దున్నరాజుఁ జిత్ర
వాహనుం గని వానిచేతం బూజితుం డయి తత్పుత్త్రిఁ జిత్రాంగద యనుదాని
వివాహంబు గా నపేక్షించిన నయ్యర్జునునభిప్రాయం బాప్తులవలన నెఱింగి చిత్ర
వాహనుం డర్జునున కిట్లనియె. 140

క. ధన్యుండ నై తి నీ కీ, కన్యక నీఁ గాంచి యైనఁ కే గల తెఱఁగు జగ
న్మాన్య మొఱిఁగింప వలయు న, నన్యమనస్కుండ వయి దకేర్య విను మనఘా.

క. మాకులమునందుఁ దొల్లి ప్ర, భాకరుఁ డనురాజవరుఁ డకేపత్యము దనకుఁ
లేకున్న నుమేశ్వరునకుఁ, బ్రాకటముగ భక్తితోఁ దకేపం బొనరించెన్. 142

వ. పరమేశ్వరుండును వానికిం గరుణించి నీకు నొక్కపుత్త్రుం డుద్భవిల్లు నీకులంబున
వారి కెల్ల సంతానం బిట్ల యగు నని వరం బిచ్చిన నది మొదలుగా మావంశంబున

వారి కెల్ల నొక్కొ-క్క-పుత్త్రుండు జన్మించుచు వచ్చిన నిప్పుడు నాకు నిక్క-న్యక
వుట్టె నేను దీనిం బుత్త్రికాకరణంబున వర్థించితి. 143

తే. ఇందుఁ బుట్టినసుతుఁడు మాకికిందువంశ్య, వంశనిస్తారకుండు గావేవలయు నిదియ
యీలతాంగికి నుంకు విట్లేఁగనోపు, దేనిఁ బెండిలియగుము యీయేయింతిఁ బ్రీతి.

అర్జునుండు చిత్రాంగదను వివాహం బగుట.

వ. అనిన నర్జునుండు చిత్రవాహనువచనంబున కొడంబడి చిత్రాంగద వివాహం బై.

ఉ. అంగజరాజ్యలక్ష్మి పొడ వై నది యొక్కొ-క యనంగ నొప్పు చి
త్రాంగదయందుఁ బార్థుఁడు మహాప్రణయప్రవణాంతరంగుఁ డై
యంగజభోగసంగమున నమ్మణిపూరుపురి సమస్తలో
కాంగణరంగసంగతవిహారయశోంగదుఁ డుండె లీలతోన్. 146

వ. ఇట్లుండి యొక్క-నాఁడు తపోధనబ్రాహ్మణసమేతుం డై తత్సమీపంబున సముద్ర
తీరతీర్థంబులు సూచుచుం జని సౌభద్రం బనుతీర్థంబుఁ గని యందు స్నానంబు
సేయ సమకట్టిన నర్జునుం జూచి యందులమును లిట్లనిరి. 147

తరలము. ఇది సారంగ నసాధ్య మెవ్వరి కికింపువంశవరేణ్య వి
న్మదియ కా దివి యేనుతీర్థము కీలసముద్రతటంబునన్
విదితముల్ దురితాపహంబులు కీవీని నెన్నఁడు నాడ నో
డుదురు సన్మను లిందుఁ గోల్లొనకేడుల్ గొనుఁ వడిఁ జొచ్చినన్. 148

వ. సౌభద్ర పౌలోమ కారంధమ ప్రసన్న భారద్వాజంబు లనునామంబుల దక్షిణస
ముద్రతీరంబునం బ్రసిద్ధంబు లయినయిప్పంచతీర్థంబు లిప్పుడు నూఱేండ్లంగోలె
నుగ్రగ్రాహగృహీతంబు లయి దుర్జనగృహీతంబు లయినరాజులవిభవంబులుం
బోలె సాధుజనవర్జితంబు లయి యుండు ననిన విని విజయుం డశేషతీర్థసేవార్థి
నయి వచ్చిన నాకు నీతీర్థంబు లాడ కునికి పొరుషంబు గా దని యందు. 149

క. సాహసికుం డై నరుఁ డవ, గాహము సేయుటయు జలము కీ గ్రక్కదల మహా
గ్రాహము బీభత్సు బృహా, ద్బాహుబలుం బట్టికొనియెఁ గీ బలి తెంచి వడిన్. 150

ఆ. దాని నశ్రమమునఁ గీ దజ్జలాశయము వె, ల్వడఁగ వైచె నరుఁడు కీ బాహుశక్తి
నదియుఁ దత్క్షణంబ కీ యభినవయౌవనో, ద్భాసమానదివ్యకీభామ యయ్యె. 151

ఉ. ఆలలితాంగిఁ జూచి నరుఁ కీ డద్భుత మంది మృగాయతాక్షి యి
ట్లీల జలేచరత్వమున కీ నిజ్జలధిన్ వసియించి తిప్పు డి
ట్లీల సురూపభామ వయి కీ తెందులదానవు నీవు నావుడున్
బాలిక పాండుపుత్త్రునకుఁ కీ బార్థువ కిట్లనియెం బ్రియంబునన్. 152

వ. ఏను వంద యనునప్సరసఁ గుబేరుననుంగ నాసఖులు సౌరభేయియు సమీచియు
బుద్బుదయు లతయు ననువారలు నలువురు నాయట్ల యి తీర్థంబులం దున్నవా
రలు వారిని శాపవిముక్తులం జేసి రక్షింపు మనిన దానికి నర్జునుం డిట్లనియె.

క. వనజాక్షి యేమికారణ, మున నుగ్రగ్రాహరూపమములు దాల్చితి రీ
రని యడిగిన వేడుక నా, తని కది యిట్లనుచుఁ జెప్పెఁ దద్విధ మెల్లన్. 154

వ. వినవయ్య యే మేపురము నఖిలలోకపాలపురంబులు సూచుచు భూలోకంబునకు వచ్చి యొక్కవనంబునం దుగ్రతపంబు సేయు చున్న వాని నత్యంతశాంతు నేకాంతచారి నగ్నికల్పు నొక్కబ్రాహ్మణుం గని వానితపంబునకు విఘ్నంబుసేయసమకట్టి.

క. వేడుక నమ్మునిముందటఁ, బొడితి మాడితిమి పెక్కుగేపరిహాసంబుల్
రూడిగఁ బలికితి మెట్లుం, జూడఁడు మావలను నీరగేసుం డన నుండెన్. 156

క. ధృతిహీనులచిత్తముల, భ్రమితివలయం దేల తగులు గే నత్యంతదృఢ
వ్రతులమనంబులు వారల, మతులఁ దృణస్త్రైణములు సగేమంబుల కావే. 157

వ. ఏము రాగకారణవికారంబులు గావించిన నవి దనకుం గోపకారణంబు లయిన నతి కుపితుం డయి బ్రాహ్మణుండు మమ్మేపురను మహోగ్రాహంబులు గా శపియించిన నమ్మునివరునకు ముకుళితహస్తల మై యిట్లంటిమి. 158

చ. అలుగుదురయ్య విప్రులు మగేహాపురుషుల్ పరుషాపరాధముల్
దలిగెడువారు ధర్మ్మవులు గే దప్పక సల్పెడువారు సత్యముల్
వలికెడువారు వారల కగేపాయము డెందములం దలంచుమా
ర్ఖులకు విధాతృచెయ్యున నగేగుఁ దురితంబులు దుర్యశంబులున్. 159

వ. మాచేసినయజ్ఞానంబు సహించి మాకు శాపమోక్షంబుఁ బ్రసాదింపు మనిన నవ్విప్రుండును గరుణించి యెవ్వం డేని మాచేత గృహీతుం డయి మీయున్న జలాశయంబు మిమ్ము వెలువరించు నాతండ మీకు శాపమోక్షకారణుం డగు ననిన. 160

సీ. అట్టిమహాబాహుఁగడత్యంతబలుఁ డెవ్వఁడగునొక్కొయనుచు నే గే మరుగు డెంచు
వారము త్రైలోక్యగే వర్తి నంబుజభవ, ప్రభవు నారదుఁ గని గే భక్తితోడ
మ్రొక్కిన మమ్ము నగేమ్ముని సూచి యిట్లేల, వగఁ బొంది కందినగేవార లనియు
నడిగి మావృత్తాంత గే మంతయు మాచేత,విని విప్రులకయు గే విధికృతంబుఁ

ఆ. గ్రమ్మఠింప లావె గే కావున దక్షిణ, జలధితీరమునఁ బ్రగేశస్తపంచ
తీర్థములకు నేఁగి గే ధృతి నందునూఁతేఁడు, లుండుఁ డట్లు మీర గే లుండునంత.

క. జననుతుఁడు పాండుతనయుఁడు, ధనంజయుఁ డశేషతీర్థగేదర్శనకాంక్షుం
జనుదెంచి మీకు దయ న, మ్మునిచెప్పినయట్ల శాపగేమోక్షము సేయున్. 162

వ. అనిన నన్నారదువచనంబున భవదాగమనంబు ప్రతీక్షించుచు నిప్పంచతీర్థంబుల నుండి నేఁడు నీకారణంబునం గృతార్థల మయితి మనిన నర్జునుండును గరుణాయత్తచిత్తుం డయి వంచెప్పినయన్నలువురకు శాపమోక్షణంబు సేసిన నమరకన్యక లతిహర్షంబున నమరేంద్రనందను దీవించి దేవలోకంబున కరిగి రదిమొదలుగా నిప్పంచతీర్థంబులు నారీతీర్థంబులు నాఁ బరఁగె నర్జునుండును గ్రమ్మఠి మణిపూరు

పురంబునకు వచ్చి రాజ్యలీల సుఖం బుండి చిత్రాంగదయందు బభ్రువాహనుం డ
నుపుత్త్రుం బడసి చిత్రవాహనునకు వంశకరుంగా నిచ్చి వాని వీడ్కొని గోకర్ణం
బుఁ జూచుచుఁ బశ్చిమసముద్రపార్శ్వంబునఁ బ్రభాసం బనుతీర్థంబునకుఁ జని
యందులకు ద్వారావతిపురంబు కుఱంగలి యని విని. 163

సీ. అందుల కేఁగి యే నినీవరశ్యాము, నరవిందనాభు నంబురుహనేత్రు
సన్మిత్రుఁ జూచి నాజన్మంబు సఫలంబు, సేయుదు నఘములు వాయుపొంచె
నదియునుం గాక ముఁ గదుఁ డనువానిచే, వింటిఁ దిలో త్తమకంచె రూప
వతి యట్టె సద్గుణాన్వితయట్టె నా కట్టి, భద్రేభగమన సుభద్రఁ జూచు

ఆ. వేడుకయును గలదు విష్ణుభట్టారకు, దయ నభీష్టసిద్ధి దనరు ననియుఁ
దద్ద సంతసిల్లి తద్ద్వారకాపురి, కరుగ నిశ్చయించె నర్జునుండు. 164

వ. మఱియు నప్పురంబున నన్యులు ద న్నెఱుంగకుండ నుండను యాదవులు యతుల
కతిభక్తు లనియును గృతకయతివేషధరుం డయి. 165

క. పరమబ్రహ్మణ్యు జగ, ద్గురు గరుడధ్వజు ననంతగుణు నేకాగ్ర
స్థిరమతి యై నిజహృదయాం, తరసుస్థితుఁ జేసి భక్తిఁ దలఁచుచు నుండెన్. 166

క. నరునునికి నెఱిఁగి కృష్ణుఁడు, దిరముగ దయతోఁ బ్రభాసతీర్థమునకు నొ
క్కరుఁడ చనుదెంచె సర్వే, శ్వరుఁ డొప్పుడు భక్తులకుఁ బ్రసన్నుఁడ కాఁడే.

అర్జునుఁడు ద్వారకానగరంబునకుఁ జనుట.

వ. ఇట్లు దనకడకు వచ్చినయాదిదేవునకు దేవకీనందనునకు నతిసంభ్రమంబున నమ
స్కరించి పురందరనందనుం డానందజలభరితనయనుం డయి యిట్లనియె. 168

ఉ. ద్వాదశమాసిక వ్రతము ధర్మవిధిం జలుపంగ నేఁగి గం
గాదిమహానదీహిమవదాదిమహాగిరిదర్శనంబు మీ
పాదపయోజదర్శనముఁ బన్నుగఁ జేయుటఁ జేసి పూర్వసం
పాదితసర్వపాపములు వాసె భృశంబుగ నాకు నచ్యుతా. 169

వ. అనిన విని నగుచు నబ్జనాభుం డర్జును నతిస్నేహంబునం గౌఁగిలించుకొని మెల్ల
వారికుశలంబును నడిగి యాతనితీర్థాభిగమననిమిత్తంబును విని సుభద్రయందు బ
ద్ధానురాగుం డగుట నుపలక్షించి ద్వారకాపురంబునకుఁ దోడ్కొని యరిగి. 170

ఉ. భ్రాజితశాతకుంభగృహపంక్తులఁ బుష్పితవల్లివేల్లితో
ర్వీజవనావృతిన్ విమలవిద్రుమవజ్రవిచిత్రవేదికా
రాజిఁ గరంబు రమ్య మగురైవతకాచలకందరంబునఁ
రాజకులైకసుందరుఁ బురందరనందను నుంచె లీలతోన్. 171

క. శ్రీపతి గడు నెయ్యంబున, నాపోవక పార్థునొద్ద నారాత్రి ప్రియా
లాపములఁ దగిలి యుండెను, దీపమణుల్ వెలుఁగ భువనదీపుఁడు దానున్. 172

వ. ఇట్లు పరమపురుషు లయిననరనారాయణులుఁ దమపూర్వజన్మసహవాసంబునయ
ట్లప్పుడు పరమానందంబునఁ బరస్పరప్రియమధురసంభాషణంబుల నొక్కట
నుండి యారాత్రి సలిపి రంతఁ బ్రభాతంబ వాసుదేవుండు వాసవనందను నంద
యుండఁ బంచి కాంచనరథారూఢుం డయి పురంబునకుం జని పౌరజనప్రధాన
సమక్షంబున రైవతకమహోత్సవంబు ఘోషింపం బంచిన. 173

చ. పొలుపుగఁ బూసి కట్టి తొడిగి భూరివిభూతి ప్రకాశితంబు గాఁ
గలయఁగఁ దత్పురీజనులు గి కాంస్యమృదంగముకుంద వేణుకా
హళపటహధ్వనుల్ సెలఁగ గి నాటలుఁ బాటలు నొప్ప నెల్లవా
రలుఁ జని చేసి రర్చనలు గి రైవతకాద్రికి నుత్సవంబుతోన్. 174

చ. గురుకుచయుగ్మముల్ గదలఁ గి గ్రొమ్ముఁగులందులపుష్పముల్ పయిం
దొరఁగ నిదాఘబిందువితతు లెదర్క మదిరామదంబునం
బరవశ లయ్యు నిం పెసఁగఁ గి బాడుచుఁ దాళము గూడ మెట్టుచుం
దరుణియ లొప్ప నాడిరి ముదంబునఁ దమ్ముఁ జనాలి మెచ్చఁగన్. 175

సీ. సారణ సత్య కాకుక్కార విదూరథ, సాంబ సంకర్షణ గి శంబరారి
భాను సుషే ణోగ్ర గి సేన శైనే యాని, రుద్ధ హార్దిక్య గ గి దోద్ధవాది
యాదవు లధిక ప్రగి మోదు లై యొక్కటఁ, దరుణులుఁ దారును గి గరిక రేణు
హయశిబికారూఢు గి లయి తదుత్సవమున, కరిగిరి మతి జగద్గురుఁడు కృష్ణుఁ
ఆ. డింద్రలీలతో ను గి పేంద్రుండు రుక్మిణీ, దేవి మొదలు గాఁగ గి దేవు లెల్ల
నొప్పి తోడ రాఁగ గి నప్పర్వతమునకుఁ, జనియె సకలజనులు గి దనకు నెరఁగ. 176

వ. ఇ ట్లరిగి జనార్దనుండు ధనంజయుం దలంచి తత్సమీపగతుం డయి యాతనికి
నప్పర్వతరమణీయప్రదేశంబులం జూపుచు విహరించి యిద్దఱు నొక్కవిమలమ
ణివేదికయం దభిమతసంభాషణంబుల నుండునంత. 177

చ. క్వణదణుకింకిణీకలిత గి కాంచనకాంచికలాపమండిత
స్వణికలనూపురంబులు సగి మధ్వని నొప్పఁగ భక్తిఁ బాదచా
రిణి యయి కన్యకాజనపరీత సుభద్ర తదద్రిపూజన
ప్రణతులు సేసె నింద్రసుతుఁ గి బార్థు నిజేశ్వరుఁగాఁ దలంచుచున్. 178

ఉ. దాని సుభద్రఁగా నెఱిఁగి గి తత్క్షణజాతమనోజసంచల
న్మానసుఁ డై నయవ్విజయు గి మానుగఁ జూచి ముసీంద్ర నీకుఁ జ
న్నే నలినాక్షులందు మది గి నిల్పఁగ నంచును మందహాస గ
ర్భాననుఁ డై రథాంగధరుఁ గి డాతని కిట్లనియెం బ్రియంబునన్. 179

వ. నీవును సుభద్రయందు బద్ధస్నేహుండ వగుట తొల్లియు నే నెఱుంగుదు నోడ కుం
డుము నీకోర్కి వసుదేవదేవకీదేవులకుం జెప్పి సఫలంబు సేయుదు నని యర్జునునకు
హృదయానందంబు గాఁ బలికి యప్పుడ వడి గలచారుల రావించి ద్వారవతీయం

దర్జునుండున్నవాఁ డనుకుశలవార్త ధర్మజున కెఱిఁగింప నింద్రప్రస్థపురంబునకుం
బుచ్చి యున్నంత నచ్చటికి వచ్చి బలదేవాదియాదవులతిభక్తు లై యతియ కా
వగచి యర్జునునకు నమస్కరించి యాతనివలన సర్వతీర్థంబులుఁ దత్సేవాఫలంబు
లును విని సంతసిల్లి యివ్వర్షాకాలం బిందయుండి చాతుర్మాస్యంబు సేసి మమ్ముం
గృతార్థులం జేయుం డని ప్రార్థించి పార్థుం దోడ్కొని చని వానికి నన్నపానాది
విధులం బరిచరింప సుభద్రం బంచి కన్యాగారంబునందు నివాసంబు సేసిన.180

—•●◆ అర్జునుండు యతిరూపంబున సుభద్రకడ నుండుట. ◆●•—

క. అందు ధృతిమందరుండు పు, రందరనందనుఁడు దనకు నే రమ్యగుణశ్రీ
సుందరి సుభద్ర నెయ్యం, బొందఁగఁ బరిచర్య సేయు నే చుండఁగ నుండెన్. 181

క. ధీరుఁడు యతిరూపంబున, నారఁగ నిం దున్నయాతఁ డే డర్జునుఁ డని స
త్కారు క్మిణులకుఁ జెప్పెము, రారాతి రహస్యమున నతనంతప్రీతిన్. 182

చ. అలయక నాఁటినాఁటికి లతాంగి యపూర్వము లైనభోజనం
బులు గడుభక్తిఁ బెట్టుచు నపూర్వము లైనవపుర్విలాసయు
క్తులు వెలయించుచుఁ ముదముతోఁ బెనిచెఁ మఱునాఁడునాఁటి క
గ్గల మగు చుండ నెయ్యమును నే గామవికారము సవ్యసాచికిన్. 183

వ. మఱియును. 184

సీ. హరినీలకుంతలుం డనియును హరినీల, సమవర్ణుఁ డనియు నాజానులంబి
తాయతస్థిరబాహుఁ డనియు నారక్తాంత, నలినదళాకారనయనుఁ డనియు
నుత్తుంగఘనవిశాలోరస్కుఁ డనియును, గవ్వడి యనియును గరము వేడ్క
వివ్వచ్చు నెప్పుడు నే వినియెడునది దన, వినినట్ల యతిఁ జూచి నే వీఁడు విజయుఁ
ఆ. డొకొ్కయనుచు సంశయాపేతచిత్త లై, యుండి యుండ నోప కొక్కనాఁడు
భోజనావసానమున నున్న యమ్మని, కిందువదన ప్రీతి నిట్టు లనియె. 185

వ. మునీంద్రా నీయాడనితీర్థంబులుం జూడనిపురంబులు నెఱుంగనిరాజకులంబును లే
దని విచారింతు. 186

సీ. అమరావతికి నేన యనఁగ నివ్వసుమతిఁ, బరఁగు నింద్రప్రస్థపురవరంబు
సూచితిరే పాండుసుతు లందు సుఖమున్న, వారె మాయత్త యంభోరుహాక్షి
కుంతీమహాదేవి కుశలయే యమ్మహా, వీరుఁ డర్జునుఁడు జిష్ణుతారి దీర్ఘ
గమనోద్యతుం డయ్యెఁ గ్రమ్మఱి వచ్చెనే, యెఱుఁగుదు రేని నాకెఱుఁగఁ జెప్పుఁ
ఆ. డనిన నేన చూవె యయ్యర్జునుండ నీ, యొద్ద నివ్విధమున నున్న వాఁడఁ
దరుణి నీకు నాకు ధరణీధరుం డను, జలజభవుఁడు సేసె సంగమంబు. 187

వ. బ్రాహ్మంబు మొదలుగాఁ గలయెనిమిదివివాహంబులయందును గాంధర్వరాక్షసం

బులు క్షత్త్రియులకు నుత్తమవివాహంబులు గావున నిది గాంధర్వవివాహంబు
న కవసరం బనిన సుభద్ర లజ్జావనతవదన యయి. 188

తే. నన్ను నీ నర్హ్తా లెల్ల నింగీదున్న వారు,వార యెఱిఁగి చేయుదురు వివాహ మనుచు
వనజనేత్ర కన్యాపురంగీబునకుఁ జనియె, నరిగెఁ దనల తాగృహమున గీకర్జునుండు.

వ. అయ్యిరువురయన్యోన్యప్రణయంబులు దనదివ్యజ్ఞానంబున దివ్యపురుషుండు పురు
షో త్తముం డెఱిఁగి యర్జునునకు భోజనవిధు లమర్ప రుక్మిణీదేవిం బంచి యొక్క-
నాఁడు దేవకీ వసుదేవ ప్రద్యుమ్న సాంబ సంకర్షణ సారణ సాత్యకులకు నర్జును
స్థితియును నాతనియందు సుభద్రనెయ్యంబును నెఱిఁగించి తమతొల్లింటివిచారం
బున కనుగుణం బగుటకు సంతసిల్లి బలదేవాదు లెఱుంగకుండ సుభద్రార్జునుల
వివాహంబు సేయ సమకట్టి తమనిశ్చయం బయ్యిరువురకుం జెప్పి పశుపతిపూజా
వ్యాజంబున నఖిలయాదవభోజాంధకవృష్ణివరులతో నంతర్ద్వీపంబునకుం జని. 190

క. అం దమరబృందవంద్యున, కిందుకళాభరణునకు నుగీమేశ్వరునకు నా
నందం బొందఁగ నందఱి, నందకధరుఁ డుత్సవం బొగీనర్పఁగ బంచెన్. 191

క. తగఁగ వివాహం బెన్నం, డగునొకొ యెన్నండు సంగగీమావాప్తియు మా
కగు నొకొ యని యెదఁ గోరుచు, నొగినిట నుండిరి సుభద్రగీయును విజయుండున్.

క. హరిఁ దలఁచె సుభద్ర పురం, దరు దలఁచె ధనంజయుండు గీ దడయక వా ర
య్యిరువురఁ బెండిలి సేయఁగ, వరదులు తద్ద్వారవతికి గీ వచ్చిరి ప్రీతిన్. 193

అర్జునుఁడు సుభద్రను వివాహం బగుట.

వ. ఇట్లు వాసుదేవుండు వసుదేవాక్రూరసారణసాంబసాత్యకిసహితుం డై యంతర్ద్వీ
పంబుననుండి వచ్చినయనంతరంబ యమరావతినుండి యమరసిద్ధమునిగణపరివృ
తుం డై యమరేంద్రుండు వచ్చె నంత బృహస్పతి యిచ్చినలగ్నంబున నగ్నియ
మ వరుణ వాయు ధన దాదిసురవరులు నత్రి భృగు నారద వసిష్ఠ వామదేవ ప్ర
భృతిమహామునులును సదస్యులుగాఁ గశ్యపప్రజాపతి హోమకర్తగా నరుంధతి
యు శచియు సత్యభామయు రుక్మిణియు నప్సరోగణంబులతోడం బురంధ్రీకార్యం
బులు సేయ సుభద్రార్జునులవివాహం బతిరమ్యం బయ్యె నంత. 194

తరువోజ. అనిమిషప్రభుఁడు నిజాత్మజు ననఘు గీ నర్జునుఁ బ్రీతితో గీ నభిషిక్తుఁ జేసి
మనుజేంద్రుఁ గాంచన గీమణిమయోత్తుంగ గీమకుటవిభూషణగీమస్తకుఁ జేసి.
యనుపమకేయూరగీహారాదిభూషగీణాభిశోభితుఁ జేసి గీ యప్పు డానంద
జనితాంబుకణికార్ద్ర గీచటుస్సహస్ర గీజలరుహంబులుదాల్చె గీ సమ్మదం బెసఁగ.

మాలిని. నరునకు దయ ని ట్లగీనందమొందించి యింద్రుం
డరిగె దివికి దివ్యగీనంతరత్నాంశుజాల

స్ఫురితసురవిమానంబుల్ నభోభాగ మెల్లఁ
నెరసి వెలుఁగు చుండఁ గ నిర్జరశ్రేణితోడన్. 196

వ. ఇట్లు నారాయణుండు నిజారంభంబు సఫలం బగుటకు సంతోసిల్లి సంప్రాప్తమనో
రథుం డయినయప్పార్థుం గౌఁగిలించుకొని యతీణబాణతూణీరబాణాసనసనా
థం బయి పవనజవనహయంబులం బూనినయక్కాంచనరథం బెక్కి సుభద్రం
దోడ్కొని యింద్రప్రస్థపురంబున కరుగు మని పంచి యంతర్ద్వీపంబున కరిగిన.

క. హరి పంచినమార్గంబునఁ, గురువిభుఁడు సుభద్రఁ దోడుకొకొని చనునెడఁ ద
త్పురపరిరక్షకు లతిభీ, కరులు పృథుశ్రవసుఁ డాదిగాఁ గలవీరుల్. 198

ఉ. వీరుఁడు వీఁడు పాండవుఁడు గ వృష్ణికులో త్తము లైనసీరిదై
త్యారు లెఱుంగ కుండఁగ మగాహారథుఁ డై తరుణిఁ సుభద్ర నం
భోరుహనేత్రఁ దోడ్కొనుచుఁ గ బోయెడి నీతనిఁ బోవ నిచ్చినఁ
ధీరుఁడు మాధవుండు బలగేదవుఁడు నల్గుదు రంచు నడ్డమై. 199

క. వీకఁ బఱతెంచి నలుగడఁ, చాకినఁ గడు నలిగి ఘోరగతరశరహతి న
మ్మాఁకలు విరియఁగ నర్జును, డాఁకరమున నేసెఁ గ్రుఁగ డయి రణభూమిన్.

చ. హరితనయుండు పార్థుఁడు రయంబున నందఱి నాహవక్రియా
విరతులఁ జేసి యప్పరముగవీథుల వేదుల రమ్యహర్మ్యశై గో
పురములఁ దద్గిరీంద్రమణిగభూముల భూరితటాకపంకజా
కరనవనందనావళులఁ గ గాండమయంబులఁ జేసె నీసునన్. 201

క. అమరేంద్రసుతుఁడు దనకుం, గమలాక్షి సుభద్ర రథముఁ గ గడపఁగ ననిలో
నమితయదుసైన్యముల న, శ్రమమున నోడించి లబ్ధగజయుఁ డయి యరిగెన్.

వ. అట సభాపాలుండు ప్రబలజలధరధ్వానగంభీరభేరీధ్వని నర్జునుపరాక్రమం బెఱిం
గించిన విని యంతర్ద్వీపంబున నున్న బలదేవాదియాదవు లందఱు నాహుణంబ
పురంబునకు వచ్చి సభాసీను లయి. 203

క. యాదవుల నాదరింపక, యాదవిఁ దోడ్కొని కిరీటి గ యరిగెను గంభీ
రోదధిఁ గరముల నీఁదం, గా దనక కడంగె నధిక గరోద్ధతుఁ డై. 204

మత్తకోకిలము. ఏల పార్థుపరాక్రమంబు సగహింప నాతని నాహవ
వ్యాలు నిప్పడ పట్టి తెత్తము గ వాతధూతదవానల
జ్వాలకుఁ వనరాశివేల కగసంఖ్యయాదవసేనకుఁ
దీలపోవక చక్కఁ నయ్యెడుగధీరు లెవ్వరు పోరిలోన్. 205

వ. అని విజృంభించి విలయసమయసముద్ధూతవారాశియుం బోలె ఘూర్ణిల్లు చున్న
యాదవవీరుల వారించి వాసుదేవుం జూచి బలదేవుం డిట్లనియె: 206

క. నీ వెఱుఁగ కుండ గర్వము, తో విజయుం డాసుభద్రఁ దోడ్కొ-ని బలిమిం
బోవఁగ నంతసమర్థుఁడె, నావుడుఁ గృష్ణుండు రామునకు ని ట్లనియెన్. 207

సీ. భరతకులాగ్రణి కిఁ పాండవసింహంబు, సర్వధర్మజ్ఞుఁ డాకిసవ్యసాచి
దనమేనమఱఁదలి కిఁ ధవళాక్షిఁ దోడ్కొ-ని, చనియె నాతని కది కిఁ చనదె చెపుఁడ
యస్పార్థపిఱుఁదమీ కిఁ రరుగంగ వాఁ డంత, యశ్రమసాధ్యుఁడె కిఁ యాహవమున
నఖిలా స్త్రవిదుఁడు ద్రోకిణాచార్యశిష్యుండు, జితకాశి యని వానిఁ కిఁ జెప్ప వినరె

ఆ. వలవ దుడుగుఁ డనిన కిఁ వామనుపలు కను, వేలఁ గడవ దయ్యె కిఁ వృష్ణిభోజ
యాదవాంబురాశి కిఁ యట ధనంజయుఁ డవి, జేయుఁ డభిమతార్థకిసిద్ధిఁ బొంది.

అర్జునుఁడు సుభద్రాసహితుం డై యింద్రప్రస్థపురంబునకుఁ జనుట.

వ. ఇంద్రప్రస్థపురంబున కభిముఖుం డై యానర్తకదేశంబులకుం జని యందుముం
దర ముకుందప్రేషితు లయినదాశార్హవీరులతో నగణ్యారణ్యంబులు గడచుచుఁ బు
ణ్యతీర్థంబులు సూచుచు నానాజనపదంబుల విహరించుచు వచ్చి యింద్రప్రస్థపు
రసమీపంబున. 209

ఆ. ఘనభుజుండు నరుఁడు కిఁ దనతొట్టుపట్టుల, విశ్రమించి భువనకివిశ్రుతుండు
మతిఁ దలంచి యాత్మకిహిత మగునట్లుగా, నిష్టమున సుభద్ర కిఁ కిట్టు లనియె. 210

వ. ఇవ్విధంబునఁ జనునప్పుడు నిన్నుఁ జూచి ద్రుపదరాజపుత్రి యప్రియంబులు వలు
కునో యప్పరమపతివ్రతపలుకు నిక్కువం బగుం గావున నీ వేకతంబ గోపాలబా
లికలతో ముందర నరిగి యక్కొమలిం గను మని పనిచిన సుభద్రయు నిజేశ్వ
రుపంచినమార్గంబున నింద్రప్రస్థపురంబునకుం బోయి కుంతీదేవికి ద్రౌపదికి
మ్రొక్కిన. 211

తే. పంకజాక్షి నీపతి ప్రతికిపక్షవీర, విజయుఁ డయ్యెడు నీవును కిఁ వీరపుత్ర
జనని వగు మని దీవించె కిఁ సంతసంబు, తోడ వసుదేవపుత్రి నాకిద్రుపదపుత్రి.

వ. ఇట్లు ద్రౌపదిచేత దీవనలు సేకొని కుంతీదేవియొద్ద సుభద్ర యున్నంత నట నర్జునుం
డును నసంఖ్యాతదాశార్హసైన్యసమేతుం డై యనేకబ్రాహ్మణాశీర్వాదంబు లెసఁగ
నింద్రప్రస్థపురంబుం బ్రవేశంబు సేసి ధౌమ్యునకు ధర్మరాజునకు భీమునకుఁ గుంతీ
దేవికి మ్రొక్కి తనకు మ్రొక్కినకవలం గౌఁగిలించుకొని పరమానురాగంబున
నుండు నంత. 213

క. చెలియలు మఱఁదియును ని, మ్ముల నింద్రప్రస్థనగరకిమున నభిమతబం
ధులయొద్ద నున్న వా రని, జలశయనుఁడు విని కరంబు కిఁ సంతుష్టుం డై. 214

సీ. బలదేవసాత్యకికిఁ ప్రద్యుమ్నవసుదేవు, లాదిగా బెరసినకిఁయాదవాగ్ర
గణ్యులుఁ దాను నకిగణ్యమహావస్తు, వాహనంబులు గొని కిఁ వాసుదేవుఁ
డనుజకు నరణ మీ కిఁ నర్థితోఁ జనుదెంచె, హరిరాక యెఱిఁగి ధకిరాత్మజుండు
గరము గారవమునఁ కిఁ గవలను గృష్ణున, కెదురు పుత్తెంచిన కిఁ నింద్రలీల

ఆ. నిందువంశవిభుఁ డుగ్రేసేంద్రుఁ డింద్రప్రస్థ, పురము సొచ్చె నతివిభూతి మెఱసి
యనుజవరులతోడ నంతఁబ్రత్యుద్గతుం, డై యుధిష్ఠిరుండు హర్ష మెసఁగ. 215

వ. వసుదేవాదియాదవవృద్ధుల కెల్ల మ్రొక్కి బలదేవసాత్యకిసారణప్రద్యుమ్నా
దుల నుచితప్రియపూర్వకంబున సత్కృతులం జేసిన. 216

ఉ. ఆనకదుందుభిప్రభృతియాదవులుం గురుముఖ్యులుఁ ముదం
గానకదుందుభుల్ సెలఁగ సత్యనురాగముతోఁ నిరంతర
శ్రీనుతు లొప్ప నుత్సవము సేసిరి సప్తదినంబు లిష్టస
మ్మానములఁ మహీసురసమాజసవిూహితపూజనంబులన్. 217

వ. అంత. 218

క. నిరుపమపరార్థ్యరుచిసుం, దరరత్నావళుల శోభితము లగువానిఁ
వరదుఁడు సహస్రసంఖ్యా, భరణంబులఁ బార్థునకు సుభద్రకు నిచ్చెన్. 219

వ. మఱియును. 220

సీ. అవిరళక్షరితదానార్ద్రగండస్థల, గజసహస్రంబును గనకరత్న
రచిత మై తురగసారథిసహితం బైన, రథసహస్రంబును రవ్యభూష
ణాలంకృతస్త్రీసహస్రంబుఁ గాంచన, శిబికాసహస్రంబుఁ జిత్రలలిత
గతి నొప్ప నేనూఱుగాడిదలను సింధు, బాహ్లికకాంభోజపారసీక

ఆ. జాత మైనతురగశతసహస్రము లఱి, గోధనంబు నధిక ఘోరవీర
దర్పయుక్తు లైనదశలక్షదాశార్హ, వరుల నరణ మిచ్చె వామనుండు. 221

క. క్రమమునను గొంతిదేవిని, యమనందను భీముఁ గవల నాద్యాపది ను
త్తమరత్నాభరణాదుల, నమరఁగ వేర్వేఱ నెయ్యుఁ గడయి పూజించెన్. 222

వ. మఱియు బలదేవాదియాదవముఖ్యు లెల్ల సుభద్రార్జునులం బూజించి పాండవుల
చేతం బ్రతిపూజితు లై ద్వారవతికిం జని రుపేంద్రుం డింద్రనందనుతోడియిష్టవినో
దంబుల నింద్రప్రస్థపురంబున నుండె నంత. 223

ఉ. ధన్యుల కాసుభద్రకు శతక్రతుపుత్త్రున కుద్భవించె స
మ్మాన్యయశుండు పుత్త్రుఁ డభిమన్యుఁడు వైన్యనిభుం డనన్యసా
మాన్యపరాక్రమప్రబలుఁడమన్యుఁడు పుణ్యచరిత్రుఁ డన్యరా
జన్యభయంకరుండు రణశౌర్యుఁడు పాండవవంశకర్త యై. 224

చ. సుతజననోత్సవంబున విశుద్ధయశుండు యుధిష్ఠిరుండు సం
భృతహృదయ ప్రమోదుఁ డయి సెంపున నిచ్చె సువర్ణభూషణ
ప్రతతులు గోధనాయుతము బ్రాహ్మణముఖ్యులకుఁ నిరంతర
వ్రతులకు వేదవేదులకు వారిజసంభవునట్టివారికిన్. 225

వ. ఇట్లుదయించినయభిమన్యుండు దల్లిదండ్రులకు సకలజనులకు నానందం బొనరిం
చుచు ధౌమ్యనిర్మితజాతకర్మచౌలోపనయనుం డయి పెరుఁగుచు. 226

మత్తకోకిలము. ఆదిఁగోలెను గృష్ణుఁజే డయ నీ నాహృతుం డంబు ధౌమ్యుతోఁ
వేద మంగయుతంబుగాఁ జదివినె ధనంజయుతోఁ ధను
ర్వేద మిమ్ముగ నభ్యసించెఁ బ్రవీరవైరిపతాకినీ
భేదమార్గము లెల్ల నేర్చెను నభేద్యవిక్రమసంపదన్. 227

వ. అంత ద్రుపదరాజనందనయుం గ్రమంబునఁ బాండురాజనందనులవలనఁ బ్రతివిం
ధ్య శ్రుతసోమ శ్రుతకీర్తి శతానీక శ్రుతసేను లనువారిఁ బంచోపపాండవు లను
సుపుత్రులం బడసిన. 228

క. సుతవంతు లయి విశుద్ధ, శ్రుతనయవంతు లయి పాండునృసుతు లతులగుణా
న్వితులు జగజ్జననుతవి, శ్రుతులు మహారాజ్యలీల నిసుఖ మున్నంతన్. 229

చ. ఉరుతరదావపావకశిఖోత్కలితశ్వసనంబులుక సితే
తరగతితీవ్రతిగ్మకరధామసహస్రములుక బహుప్రవా
హరహితనిమ్నగాతతులు నై కడుదీర్ఘము లై నిదాఘువా
సరములు సర్వజీవుల కసహ్యము లయ్యెను దారుణంబు లై. 230

వ. అట్టిఘర్మదివసంబులు సహింప నోప కర్జునుం డొక్కనాఁడు కృష్ణున కిట్లనియె.

చ. జలరుహనాభ రమ్యగిరినీసానువనంబుల వేఁట లాడుచుక
సలుపుద మీనిదాఘుదివసంబుల నీవును నేను నున్నిష
న్నలినరజస్సుగంధియమునానాహ్రదతుంగతరంగసంగతా
నిలశిశిరస్థలాంతరవినిర్మితనిర్మలహర్మ్యశేఖలన్. 232

వ. అని పురందరనందనుండు గోవిందుననుమతంబు వడసి మిత్రామాత్యభృత్యస
మేతు లయి యిద్దఱు నరిగి యథార్హప్రదేశంబుల విహరించుచు నొక్కనాఁడు
ఖాండవవనసమీపంబున నొక్కచందనలతాభవనచంద్రకాంతవేదికయందు మం
దశీతలసురభిమారుతం బనుభవించుచు నిష్టకథావినోదంబుల నుండునంత. 233

మాలిని. అసితపథుఁడు విప్రుం డై మహాశ్రాంతలీలఁ
మస్మణకపిలకేశశ్మశ్రులొప్పంగఁ దేజం
బెసఁగ ముదమునో నయ్యిద్దఱికడాయ వచ్చెక
వసునిభు లగువారికి నీవాసవిక వాసుదేవున్. 234

వ. వార లవ్విప్రు నతిభక్తిం బూజించిన వారలకు నవ్విప్రుం డిట్లనియె. 235

క. ఏ నమితభోజనుండ న, హీనాగ్నిబలుండ నాకు నినిష్టాన్నము న
మ్లానముగఁ బెట్టుఁ డోపుదు, రేనిం ధృష్టుండ నగుదు నే న ట్లయినన్. 236

వ. అనిన నీ కెద్ది భోజనం బిష్టంబు దానిన పెట్టెద మడుగు మనిన వారికి నవ్విప్రుం
డిట్లనియె. 237

ఆ. అగ్ని నేను నాకు నాహార మయ్యింద్రు, ఖాండవంబు దీనిఁ గాల్పఁ గడఁగి
యెగవఁబడితి మంద రింద్రుపంచినమహా, దారుణాంబుధరశతంబుచేత. 238

వ. తక్షకుం డనుపన్న గేంద్రుం డింద్రున కిష్టసఖుం డయి ఖాండవంబునం దుండుటం జేసి దీని నమృతంబు రక్షించున ట్లతిప్రయత్నంబున నింద్రుండు రక్షించుకొని యుండు నది నిమిత్తంబుగా సర్వసత్త్వంబులు నిందు సుఖం బుండు మీరు మహాసత్త్వుల రక్షలాస్త్రవిదుల రమకేంద్రుండు గావించువిఘాతంబులు మీయస్త్రబలంబున వారింప నోపుదు రేనును దీని ననాకులంబున నుపయోగించి కృతార్థుండ నగుదు. 239

క. అని యగ్ని దేవుఁ డయ్యా, ర్జునదామోదరుల శౌర్యశోభితులఁ బ్రియం
బునఁ బ్రార్థించెను బలసూ, దనరక్షితఖాండవప్రదాహోత్సుకుఁడై. 240

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 241

ఆ. ఏమికారణమున నీ నింద్రుఖాండవ మగ్ని, దేవుఁ డట్లు గాల్పఁ దివిరె దీని
విప్రముఖ్య నాకు వినఁగ వేడుక యయ్యె, నెఱుఁగఁ జెప్పుమయ్య యిద్ధచరిత.

శ్వేతకి యనురాజర్షి వృత్తాంతము.

వ. జనమేజయునకు వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి శ్వేతకి యనురాజర్షి ఘృత సంపూర్ణదక్షిణానేకాధ్వరుం డయి శతవార్షిక సత్రయాగంబు సేయ సమకట్టి ఋత్విజులం బ్రార్థించిన ఋత్విజులు నేము నిరంతరక్లేశంబున కోపము నీ వనవరత యజనశీలుండవు నీకు నీశ్వరుండ యాజకత్వంబు సేయ నోపుం గాని యెఱు లోప రని విసివి పలికిన నాతండును గైలాసంబున కరిగి కైలాసవాసు నిఖిలలోకవంద్యు నింద శేఖరు నీశ్వరు నుద్దేశించి యుగ్రతపంబు సేసినఁ బరమేశ్వరుండు ప్రత్యక్షుం బయి వాని కిట్లనియె. 243

క. శ్వేతకి నీతపమున కే, ప్రీతాత్ముఁడ నయితి నీకుఁ బ్రియ మెయ్యది వి
ఖ్యాతముగ నిత్తు దానిన, యాతతమతి వేఁడు మనిన నన్నరపతియున్. 244

వ. దేవా నీప్రసాదంబున శతవార్షికసత్రయాగంబు సేసెద నాకు నీవు ఋత్విజుం డవు గావలయు ననినం గరుణించి యాజకత్వంబు బ్రాహ్మణులకు విధిదృష్టం బగుటంజేసి నొరులకుఁ దాని జేయం గాదు గావున నింక నీవు బ్రహ్మచర్యంబునఁ బండ్రెండేండ్లు నిరంతరహుతవసుధారంజేసి హుతాశనుఁ దృప్తుం జేయు మనిన వాఁడును బరమేశ్వరుపంచినవిధంబున నగ్నితర్పణంబు సేసిన సంతుష్టుం డై యీశ్వరుండు వానిపాలికి వచ్చి యప్పుడ దుర్వాసు రావించి. 245

క. ఈతఁ డనవరతయజన, ప్రీతుం డీతనికి దురితభీతునకు మనఁ
ప్రీతిగ నార్త్విజ్యమ్ము మ, హాతేజోధికుఁడ చేయు మని దయఁ బంచెన్. 246

వ. శ్వేతకియుఁ దనకు దుర్వాసుండు ఋషిగణంబులతో ఋత్విజుండుగా నభిపుతం బయిన సత్రయాగంబు సేసె న ట్లా శ్వేతకి చేసిననిరంతరహుతవసుధారాకారణం బున నగ్ని దేవుండు దన కగ్నిమాంద్యంబును దేజోహీనతయు దప్పియు నై నఁబితా

మహుపాలికిం జని తనశరీరస్థితి సెప్పినఁ బితామహుండును దాని నపరిమిత
ఘృతోపయోగంబున నయినమహావ్యాధిఁగా నెఱింగి యగ్ని దేవున కిట్లనియె.247

క. ఈవ్యాధి యొంటఁ దీఱదు, దివ్యౌషధయుక్త మైనఁగాదివిజవనంబున్
హవ్యాశన భక్షింపు మ, హావ్యాధిశమంబు దానఁ గనుఁ నీ కనినన్. 248

క. చని ఖాండవంబుఁ గాల్పఁగ, మొనసి మహాహస్తియూథగములఁ బోనిఘనా
ఘనములచే బాధితుఁ డయి, వనజజుకడ కరిగి హవ్యవహుఁ డిట్లనియెన్. 249

వ. ఏను మీయానతిచ్చినవిధంబున ఖాండవం బుపయోగింపం బోయి తద్రక్షకులు
గావించువిఘాతంబులు వారింప నేరక యేడుమాఱులు విఫలప్రయత్నుండ నైతి
నింక నెట్టి యుపాయం బెవ్విధంబున ఖాండవభక్షణం దొరకొను నని దుఃఖించిన
వానిం జూచి కమలభవుం డప్పుడు దలంచి నరనారాయణు లనునాదిమునులు
నరలోకంబున దేవహితార్థం బర్జునవాసుదేవు లయి జన్మించి యాఖాండవవసమీ
పంబున విహరింతురు వారు భవత్ప్రార్థితు లై తమయస్త్రబలంబున నఖిలవి
ఘ్నంబుల నపనయించి నిరాకులంబున నీకు ఖాండవోపయోగంబు ప్రసాదింతు
రనిన నగ్ని దేవుండు గరంబు సంతసిల్లి కమలజువచనం బవలంబంబుగాఁ బెద్దకా
లం బుండి తద్వచనమార్గంబున నప్పుడు కృష్ణార్జునులం గని ఖాండవదహనార్థంబు
ప్రార్థించిన నగ్ని దేవున కర్జునుం డిట్లనియె. 250

—•••— అగ్ని దేవుండు కృష్ణార్జునులకుఁ జక్రకార్ముకాదు లొసంగుట. —•••—

సీ. వారణహస్తానుకారంబు లగువారి, ధారలు గురియు దుఃకర్వారఘోర
తరవారివాహప్రకరములు వారింప, సురనివహంబుతోఁ గి సురగణేశు
నైన నోర్వను శక్తఁ గాని మహాదివ్య, శరసంచయము నా కఁ పరిమితంబు
గల దట్టిసాయకావలికి నా దగుభుజ, బలశీఘ్రసంధానములకుఁ దగిన

ఆ. ధనువు సర్వవహనఘనరథాశ్వములుఁ గృష్ణునకు నాయుధములుఁ ననఘుయిపుడు
లేమిఁ జేసి చూవె యీమహాకార్యంబు, గడఁగ కున్న వార మెడయుఁ జేసి.

వ. అనిన నగ్ని దేవుం డప్పుడ వరుణుం దలంచి వానిం దనకు సన్నిహితుం జేసికొని
తొల్లి సోముం డిచ్చినబ్రహ్మనిర్మితకార్ముకంబు నక్షయబాణతూణీరంబులును
గంధర్వజహయంబులం బూనినరథంబు నియ్యతిరథుం డయినయర్జునున కిమ్ము మ
ఱి చక్రంబును గదయును వాసుదేవున కిమ్మని పంచిన. 252

మ. అమరాహీంద్ర వియచ్చరాదుల కజేయం బప్రధృష్యం బభే
ద్యము వజ్రస్థిర మన్యసాధనభిదాఖేదకుంబు నై సర్వలో
కమనోజ్ఞం బయి దివ్య మై వెలుఁగునఁగ్గాండీవ మక్షచాపర
త్నము నిచ్చెన్ వరుణుండు పార్థునకు నుగ్రద్యద్విక్రమోద్భాసికిన్. 253

వ. మఱియుఁ బ్రతిపక్షసంక్షయకరంబు లయినయక్షయ్యశరధులును వివిధాయుధభ
రితం బై సింహలాంగూలలాలితగోలాంగూలధ్వజవిరాజమానం బై మహాంబుధర

ధ్వానబంధురం బై మనోవాయువేగసితవాహవాహ్యమానం బై రణితరమణీయ
మణికింకిణీకలాపాలంకృతం బై సకలదిగ్విజయాధిష్ఠానం బై యొప్పు చున్నదివ్యర
థంబు నర్జునున కిచ్చి సహస్రకరసహస్రదుస్సహామహాగ్నిపటలభాసురం బగుచు దేవ
దైత్య దానవ యక్ష రాక్షస పిశా చోరగ ప్రశమనం బయి వెలుంగు చున్నసుద
ర్శనం బనుచక్రంబును గౌమోదకి యనుగదయును నారాయణున కిచ్చె నట్లు
సంప్రాప్తదివ్యచాపరథాయుధు లయి యున్ననరనారాయణులం జూచి యగ్ని
దేవుం డి ట్లనియె. 254

క. ఘనభుజ యిది గాండీవం, బనఁ బరఁగినధనువు దీని కే నస్త్రావలి వె
ల్చిన తాఁకి భగ్న మగు న, త్యనుపమవజ్రాభిహతశిలావలివ్రాలెన్. 255

క. ఈరథ మప్రతిహతము స, మీరజవ్రాపేతహయసమేతము దీనిఁ
భూరిబలుఁ డొక్కఁ సోముఁడు, ధీరుం డయి తొల్లి యెల్ల దిక్కుల నొడిచెన్. 256

క. ఈచక్రము మధుసూదన, నీచేత విముక్త మగుచు నే నీరిపులఁ ద్రియా
మాచరులఁ జంపి క్రమ్మఱ, నీచేతికి వచ్చు దేవనిర్మితశక్తిన్. 257

కృష్ణార్జును లగ్నిహోత్రునిచే ఖాండవంబు దహింపఁ జేయుట.

వ. అని తత్ప్రభావప్రకారంబు చెప్పినఁ గృష్ణార్జునులు సంతసిల్లి సన్నద్ధు లయి రథం
బెక్కి యగ్ని దేవుం జూచి సురాసురపరివృతుం డయి సురపతి వచ్చినను జయింతు
మింక శంకింపక ఖాండవదహనార్థం బుపక్రమింపు మనిన నగ్ని దేవుండు హర్షించి
తైజసం బయినతనరూపంబు ధరియించి. 258

చ. పెడిలి సువర్ణపర్వతము నే పెక్కుదెఱంగుల వ్రయ్యునట్లు ల
ప్పుడు వివిధప్రకారముల నే భూరిశిఖావలి ఖాండవంబున
ల్దడఁ గడుఁ బర్వఁగాఁ బెఱిగి నే కాల్పఁ దొడంగె హుతాశనుండు సే
డ్పడఁగ వనంబులోనిమృగపక్షిభుజంగమభూతసంఘముల్. 259

వ. అంత. 260

సీ. చక్రధరుం డయ్యు నే జలరుహనాభుండు, గాండీవధరుఁ డయ్యుఁ నే బాండవుండు
నుండి రవ్వనమున నే నుభయపార్శ్వంబులఁ, దొల్లింటియట్టుల నే వెల్లు రేఁగి
యనలంబు నార్పంగ నే నార్చుచుఁ బఱ తెంచి, వనరక్షకులు పార్థునేసునిశితా స్త్ర
ధారల నపగతనిద్రు లై యరిగిరి, యమసదనంబున నే కమితబలులు

ఆ. శిఖియు నుగ్రదీర్ఘజిహ్వాలు సాఁచి యు, ద్ధురసమీరణంబు నే తోడు సేసి
కొని యుగాంతకాలకుపితానలాకారుఁ, డయ్యె ఖాండవమున నే కద్భుతముగ.

మ. ఘనధూమధ్వజదహ్యమానలవలీ నే కర్పూర తకోలచం
దన కాలాగరు సల్లకీ తరులయున్నద్ధూమధూపానువా
సన నొప్పెఁ సురభీకృతంబు లగుచున్ నే సంక్రీడమానామృతా
శనవిద్యాధరసద్విమానవితతుల్ నే సావిత్రవర్తంబునన్. 262

చ. జ్వలనశిఖాలియు విజయుసద్విశిఖాలియుఁ జుట్టు ముట్టినం
దలరి భయాకులంబు లగుతద్వనజీవులయార్తనాద మం
దులియుచు నొక్కపెట్టదివి నుద్గత మయ్యె నమందమందరా
చలపరివర్తనప్రసభసంక్షుభితార్ణవఘోషఘోర మై. 263

క. నెగయుడు నెగసి పిఱుందం, దగిలెడుమిడుఁగులచేత దగ్ధచ్ఛద మై
గగనమునఁ బఱవ నోపక, ఖగనివహము వహ్నియందఁ గడువడిఁ బడియెన్. 264

క. తనతేజోజ్వాలము వ, ర్వినఁ దగ్ధము లగుననేకవిధదేహులదే
హనికాయంబుల బహువిధ, తనువులు గలవాఁడపోలెఁ దహనుం డొప్పెన్. 265

చ. అమితకృశానుదగ్ధ మగునయ్యమకేంద్రవనంబులోనియు
త్తమసలిలాశయావళులతప్తజలంబులయం దజేతజీ
వము లయి తేలు చుండె వరవారిచరంబులు వారిపక్షులుం
గమరె నశేషలోకనదకైకరవపంక్తులు శైవలంబులున్. 266

క. అలుగులపడి ఖాండవమునఁ, గలయాశీవిషమహోరగము లెల్ల విషా
గ్నులు గ్రక్కుచు నత్యుగ్ర, నలబహులజ్వాలలందు నాశము వొందెన్. 267

వ. అంత దేవతలెల్ల మహావహ్నిశిఖాహతికి వెఱచి దేవేంద్రుపాలికిం బోయి ఖాండ
వంబున కైనయకాండప్రళయంబు సేసిన యుదరిపడి యింద్రుండు దక్షకరక్ష
ణాపేక్ష నసేకధారాధరనివహంబుతో నతిత్వరితగతి ఖాండవంబునకు వచ్చి హు
తాశనుమీఁద మహావారిధారలు గురియించిన. 268

క. ఆవారిధార లెల్ల మ, హావహ్నిశిఖాహతంబు లయి శుష్కము లై
లా వటి నడుమున యడఁగుటఁ, బొవకుపయి నొక్కచినుకుఁ బడ దయ్యె వడిన్.

క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నలుగడలఁ బడ నవారితవృష్టుల్
గుఱుకొని కురియఁగఁ బంచెను, మఱియును నయ్యనలుమీఁదఁ మఘవుం డలుకన్.

క. పాండుసుతుఁ డంత నానా, కాండసహస్రముల నేసి ఘనముగఁ జేసెన్
ఖాండవగృహము నఖండా, ఖండలధారలకుఁ దూఱఁ గాకుండంగన్. 271

తే. దాని వెల్వడ నేరక తద్వనంబు, జీవు లెల్లను బొవకశిఖలఁ జేసి
దగ్ధు లగుచున్నఁ దక్షకతనయుఁ డశ్వ, సేనుఁ డనుభుజంగమ మగ్నిశిఖల కపుడు.

ఆ. వెఱచి తల్లిఁ దోఁకఁ గనిపించుకొని దివిఁ, బఱచువానిఁ జూచి పార్థుఁ డలిగి
వానితల్లిశిరముతోన తత్పుచ్ఛంబు, దునిసి యగ్నిశిఖలఁ దొరఁగ నేసె. 273

వ. వెండియు నశ్వసేను నేయ సమకట్టినయప్పార్థునకుఁ దత్క్షణంబ మోహాని యను
మాయ గావించి యమరేంద్రుఁ డశ్వసేను విడిపించి యందుఁ దక్షకుండు దగ్ధుం
డయ్యెన కా వగచి కడు నలిగి. 274

ఇంద్రుండు కృష్ణార్జునులతోఁ బోరుట.

ఉ. ఆసరుమీఁద ఘోరనిశితాశని వైచె నఖండచండరుం

ధూనిలజర్జరీకృతమహాజలధారలతో నిరంతరా
నూనపయోధర ప్రకర మ్ముద్ధత మై హరిదంతరంబులఁ
భానుపథంబు నొక్క మొగిఁ బర్వి భయంకరలీలఁ గప్పఁగన్. 275

ఉ. అన్నవవారివాహనివహమ్ములఁ జూచి భయప్రపన్నుఁ డై
యున్నహుతాశనుఁ విజయుఁ డోడకు మంచును మారుతాస్త్ర మ
త్యున్నతచిత్తుఁ డేసె నదిరియఁ విరియించె రయంబుతో సము
త్పన్నసమీరణాహతి నపారపయోదకదంబకంబులన్. 276

వ. అంత. 277

సీ. బలవైరి గృష్ణువైఁ బార్థువైఁ గడు నల్గి, పంచినఁ గలయంగఁ బన్ని కడఁగి
సుర గరు డోరగా సురసిద్ధ గంధర్వ, లార్చుచుఁ దాఁకి యుగ్రాహవంబు
సేసిన నమరులఁ జెచ్చెరఁ బార్థుండు, భంజించెఁ దనదివ్యబాణశక్తిఁ
జక్రధరుండును జక్రబలంబున, గరు డోర గాసుర ఖచరవరులఁ
ఆ. దత్క్షణంబ విగతదర్పులఁ జేసె న,య్యిద్దఱకు సురాసురేశు లెల్ల
భీతు లగుట సూచి ప్రీతుఁ డై విస్మిత, హృదయుఁ డయ్యె సురగణేశ్వరుండు.

వ. మఱియును వారలబలపరాక్రమంబు లెఱుంగ వేఁడి శక్రుండు శిలావర్షంబుఁ గురియించిన. 279

క. నిశితశరవర్షమున ను, గ్రశిలావర్షమ్ముఁ జిత్రగతి నస్త్రకలా
కుశలుఁడు నరుఁ డస్త్రమమునఁ, బ్రశాంతిఁ బొందించె నమరపాలకుమోలన్.

క. కొడుకుభుజవిక్రమమునకుఁ, గడు సంతసపడియుఁ దృప్తి గాక చలంబే
ర్పడఁగ హుతాశను నార్పం, గడఁగి మహోద్రభంగిఁ గౌశికుఁడు వడిన్. 281

చ. అరుమగ దివ్యరత్ననివహంబులఁ జేసి వెలుంగు చున్న మం
దరశిఖరంబు నెత్తికొని తద్దహనార్చి లడంగునట్లుగాఁ
దెరలఁగ నైచినం దపనతేజుఁడు పాండుసుతుండు దానిజ
ర్జరితము సేసె వజ్రమయశాతశిలీముఖ చండధారలన్. 282

క. ధరణీధరుచక్రమునకుఁ, బురుహూతతనూజబాణములకనిలో నె
వ్వరు మూర్కొన నోపరు సుర, గరుడోరగసిద్ధసాధ్యగణములలోనన్. 283

వ. అంత నొక్కయశరీరవాణి పాకశాసనున కిట్లనియె. 284

క. పరమబుషు లయినతొల్లిటి, నరనారాయణులు కృష్ణనామంబుల ను
ర్వర నుదయించిరి నీ క, య్యిరువుర పేర్మియును వింతయే దివిజేంద్రా. 285

చ. అలఘులు కృష్ణపార్థులు మహాత్ములు యాదవకౌరవాన్వయం
బులు వెలిఁగించు చున్ననృపపూజ్యులు వీరల నీకు నోర్వఁగా
నలవియె వీరు దొల్లియు సురాసురయుద్ధమునాఁడు దైత్యుల
వెలయఁగ నోర్చి యున్నరణవీరులు గావుట నీ వెఱుంగవే. 286

వ. నీకు నిష్టసఖుం డయినతఁడుకుం డిం దుండక ముంద రరిగి కురుక్షేత్రంబున ఖాండవ
ప్రళయంబునకుఁ దప్పె ఖాండవం బగ్ని చేత దగ్ధం బగు నని తొల్లిబ్రహ్మవచనంబు
గలుగుటంజేసి యిది హుతాశనున కశనం బయ్యె నింక దీనికి వగవం బని లే దనిన
దాని విని సురపతి సురగణంబులతో మరలిన. 287

క. బలయుతులు మనుజసింహులు, నలిఁ గృష్ణార్జునులు సింహనాదముల వియ
త్తలమును దిక్కులు బధిరం, బులుగాఁ జేసిరి త్రిలోకములు భయ మందన్.

వ. అట్టియవసరంబున నముచి యనుదనుజుననుజుండు మయుం డనువాఁడు ఖాండ
వంబు వెలువెడ నేరక తక్షకుగృహంబునఁ బరిభ్రమించు చున్నంతఁ దన్నగ్ని చుట్టు
ముట్టిన నచ్యుతుండును జంప వచ్చిన నతిభీతుం డయి యర్జునుమఱువు సొచ్చిన.

క. శరణాగతరక్షణత, త్పరుఁడు ధనంజయుఁడు మయునిఁ బ్రాణము గాచెం
గరుణను శరణాగతు లగు, పురుషుల రక్షించుకంటెఁ బుణ్యము గలదే. 290

తే. మయుఁడు నశ్వసేనుండును మందపాల, సుతులు నలుగురు శార్ఙ్గకులతులదావ
దాహభీతి కయ్యార్వ్వురుఁ దప్పి రన్య, జీవులెల్ల నం దపగతజీవు లైరి. 291

మందపాలోపాఖ్యానము.

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 292

క. మయభుజగమోక్షణము ని, ర్ణయముగ నెఱిఁగితి నెఱుంగ నీనాకర్థిత్వం
బయినది నలుగురు శార్ఙ్గకు, లయుమోక్షణ మెట్లు నిర్ణయజ్ఞాననిధీ. 293

వ. అనియడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 294

క. జనపాల మందపాలుం, డనుమునిముఖ్యుండు దొల్లి నీయత్యుగ్రతపం
బొనరించె బ్రహ్మచర్యం, బున దివ్యసహస్రవర్ష నీములు నైష్ఠికుఁ డై. 295

క. అమ్మని యోగాభ్యాసవ, శమ్మున దేహంబు విడిచి నీచని పుణ్యులలో
కమ్ములు సారఁ గానక వడిఁ, ద్రిమ్మరి దేవతలఁ గాంచి నీధృతి నిట్లనియెన్. 296

వ. నాకుఁ బుణ్యలోకంబులు లేకుండ నే నేమిదుష్కృతంబు సేసితి ననిన నమ్మునీం
ద్రునకు దేవత లిట్లనిరి. 297

క. ఎంతతపం బొనరించియు, సంతానము లేనివారు నీసద్గతిఁ బొందం
గాంతురె నీతప మేటికి, సంతానము వడయు మరిగి నీసన్మునినాథా. 298

వ. అనిన విని మందపాలుండు మర్త్యలోకంబునకు వచ్చి నాకుం జెచ్చెరం బెక్కండ్రు
పుత్త్రుల నెవ్విధంబునం బడయ నగునో యని చింతించి పక్షులయందు వేగంబ
యపత్యంబు పెద్ద యగుటం జూచి శార్ఙ్గకుం డై జరిత యనులావుక పెంటియం
దు రమియించి జరితారి సారిసృక్వస్తంబమిత్ర ద్రోణు లనువారల నలువురఁ గొ
డుకులం బరమబ్రహ్మవిదులం బడసి వారల ఖాండవంబునం బెట్టి తనపూర్వభా

ర్య యైనలపితయుం దానును విహరించు వాఁడు ఖాండవదహనోద్యతుం డై వ
చ్చు చున్నయగ్నిభట్టారకుం గని యగ్నిసూక్తంబుల నిట్లని స్తుతియించె. 299

క. నీ వఖిలధర్మమూర్తివి, నావీర్యప్రభువు లయినకీనలువురు సుతులక్
లావుకలఁ గరుణఁ గావుము, పావక భువనోపకారకపర్యాప్తమతీ. 300

వ. అనిన నమ్మందపాలుప్రార్థనంజేసి యానలువురు శార్ఙ్గకులను నగ్నిదేవుండు రక్షిం
చువాఁ డయ్యె నంత నిట.

క. తనయుల నజాతపక్షుల, ననలశిఖాభీతిచంచకలాత్మల నెటయుం
జన నేరనిబాలకులను, జనని నిరీక్షించి శోకకసంతాపిత యై. 302

క. వీరలఁ దోడ్కొని పోవఁగ, నేరను బాలకులఁ బెట్టి కి నిర్దయబుద్ధిన్
వీరలతండ్రిక్రియం జన, నేరను విధికృతము గడవ కి నేరఁగ లావే. 303

చ. ఇదిప్రళయాగ్నివ్రోలె దెస కి లెల్లను గప్పఁగ విస్ఫులింగముల్
వడలక వాయుసారథిజవంబునఁ దా నిట వచ్చె నేమి సే
యుదు సుతులార యీబిలము కి నొయ్యన పోయి చొరుండు దీనిఁ గ
ప్పెద ఘనపాంసుజాలముల కి భీమశిఖావళి దాఁక కుండఁగన్. 304

చ. కొడుకుల బ్రహ్మవిత్తములఁ కి గోరినయట్టుల వీరి నల్వురం
బడసితి నిమ్మహాత్ముల నకి పాయము నొందకయుండఁ బెంచుచున్
నడపు మటంచు నన్ను మునికి నాథుఁడు మీఁ జనకుండు పంచి యి
ప్పుడ యెటయేనిఁ బోయె హుతకి భుక్ప్రళయంబు దలంప కక్కటా. 305

వ. అని దుఃఖిత యై యున్నతల్లిం జూచి యగ్రతనయుం డైనజరితారి యిట్లనియె.

తే. బిలము సొచ్చితిమేని నం కి డెలుకసంపు, నింద యుండితి మేనిఁ దా కి నేర్చు నగ్ని
యెలుకచేఁ జచ్చుకంటె నీకి జ్వలనశిఖలఁ, గ్రాఁగి పుణ్యాలోకంబులఁ కి గాంతుమేము.

వ. మఱియు మాంసపిండంబుల మయి యున్నమాకు బిలప్రవేశంబున మూషకభ
యంబు నియతం బింద యుండిన నగ్నిభయంబు సంశయితం బెట్లనిన. 308

క. జ్వలనంబు వాయువశమునఁ, దొలఁగుడు జీవనము మాకు కి దొరకొనుఁ గృచ్ఛ్రం
బుల సంశయయుతకార్యం, బులు గర్తవ్యములు నియతకిములు వర్జ్యమ్ములో.

వ. కావున నీవు మెచ్చినచోటికిఁ బోవ నోపము మావలనిమోహంబు విడిచి యరుగు
మేము దహనక్లేశంబునంబొందినను నీవు జీవించి పుత్త్రులం బడయ నోపుదువు నీపు
ణ్యవశంబున మాకు నగ్నిభయంబు దొలంగెనేని నీవు మాయొద్దకు వచ్చి యెప్ప
టియట్ల రక్షిం తని కొడుకు లెల్ల మ్రొక్కినం జూచి జరితయు బాష్పపూరిత
నయన యై యాసన్నతరుదహనమహోత్సాహుం డయి వచ్చుహవ్యవాహనుం
జూచి ప్రాణభయంబున గగనంబున కెగసి చనె నంత. 310

క. నలువురు నాలుగువేద, మ్ములమంత్రంబులను బ్రహ్మకిముఖములు వ్రోలెక్
వెలయంగ సంస్తుతించుచు, నలఘులు మాకభయ మభయకిమని రయ్యనలున్.

వ. అగ్నిదేవుం డప్పుడు మందపాలుప్రార్థనం దలంచి యన్నలువురు శార్ఙ్గకులు నున్న వృక్షుంబు భక్షింపక పరిహరించిన జరితయు దానిం జూచి సంతసిల్లి కొడుకులయొద్దకు వచ్చి సుఖం బుండె నంత నక్కడ మందపాలుండు పురందరువనంబు దహనుచేత దగ్ధం బగుట యెఱింగి యం దున్నజరితను బుత్త్రులం దలంచి యతిదుఃఖితుండయి లపిత కిట్లనియె. 312

క. తరుణుల నజాతపక్షులఁ, జరణంబులు లేనివారి శార్ఙ్గేయుల న
ల్వుర నొక్కతె యెట దోడ్కొని, యరుగంగా నేర్చు జరిత శీయాపద గడవన్.

క. మఱచునొకొమఱవకుండియు, నెఱుఁగకయుండునొకొ యనలుఁ డెఱిఁగియు నెడనే
మఱునొకొ పుత్త్రులఁ గావక, గుఱుకొని నమ్మంగఁ దగునె శీక్రూరాత్మకులన్.

వ. అనిన విని లపిత యిట్లనియె. 315

క. నాయొద్దన ప్రార్థించిన, వాయుసఖుం డపుడు నీకు శీవరదుం డయి శార్ఙ్గేయుల నలువురఁ గాతును, ధీయుత యని పలికె మఱచి శీతే మునినాథా. 316

వ. ఆలికి నెయ్యుండ వయి దానియోగక్షేమంబులు దలంచి తది పులుఁగెటయేనియు బఱచుఁ గా కేమి యయ్యెడు వగవకుండు మనిన మందపాలుండు మందస్మితవదనుం డగుచు వసిష్ఠునట్టిపురుషుఁడైన నరుంధతియట్టిభార్య యైనను నిర్మిమిత్తంబున స్త్రీవిషయంబునందు సంశయింప కుండ దిది స్త్రీలకు నై జంబయని పలికి ఖాండవంబునకు వచ్చి పుత్త్రసహిత యయి యున్నజరితం జూచి సంతుష్టుం డై నిజేచ్ఛ నరిగె నగ్నిదేవుండు నిట్లు నిర్విఘ్నంబున ఖాండవౌషధం బుపయోగించి విగతరోగుం డయి కృష్ణార్జునుల దీవించి చనియె నంత. 317

ఇంద్రుం డర్జునునకు నాగ్నేయవారుణ
వాయవ్యాదిదివ్యబాణంబు లిచ్చుట.

క. అతిమానుష మత్యద్భుత, మతిదుష్కర మయిన కేశవార్జునకృతి గో
పతి సూచి మెచ్చి సురపరి, వృతుఁ డయి జను దెంచెఁ గృష్ణశీవిజయులకడకున్. 318

క. అనఘులు నరనారాయణు, లన నాదియుగంబునఁ సుశీరాసురపతు ల
య్యిను నపుడు మనుజు లగుటను,వినయంబున మ్రొక్కి రమరశీవిభునకుఁ బ్రీతిన్.

వ. ఇంద్రుండు నుపేంద్రార్జునుల నతిస్నేహంబునఁ గౌఁగిలించుకొని యర్జునునకు నాగ్నేయవారుణవాయవ్యాదిదివ్యబాణంబు లిచ్చి వీని కెప్పుడు నిష్టసఖుండ వయియుండు మని కృష్ణుం బ్రార్థించి దివ్యవిమానారూఢుం డయి దివిజాప్సరోగణసేవితుం డయి దివంబునకరిగె నిట వాసుదేవార్జునులు మయుం దోడ్కొని మగిడియిం ద్రప్రస్థపురంబునకు వచ్చి ధర్మరాజునకు మ్రొక్కి ఖాండవదహనప్రకారంబు సెప్పి మయుం జూపి సుఖం బుండి రని. 320

క. జనమేజయజనపాలున, కనఘచరిత్రునకుఁ బ్రీతుఁ శీడయి వైశంపా

యనుఁ డాదిపర్వకథ లె, ల్లను నిమ్ముగఁ జెప్పె నని వికాసమహేంద్రా. 321

క. అభిమానమహార్ణవ హరి, నిభవిభవవిభాసమాన నిరవద్య రవి
ప్రభ రాజమనోహర వై, రిభయంకరశౌర్య నృపవరేణ్యశరణ్యా. 322

మత్తకోకిలము. రాజభూషణ నిత్యసత్య సరస్వతీవిలసన్ముఖా
భోజ రాజమనోజ భూజనపూజ్యమానమహోయశో
రాజహంసపయోజినీవనరమ్యదిఙ్ముఖ విక్రమో
ద్భాజితాహిత విష్ణుసన్నిభ నీ విష్ణువర్ధనభూపతీ. 323

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బై నశ్రీమహాభారతంబునం దాదిపర్వంబున విదురాగమనంబును గృష్ణసందర్శనంబును రాజ్యార్థలాభంబును ఖాండవప్రస్థనివాసంబును సుందోపసుందోపాఖ్యానంబును నారదువచనంబున ద్రౌపదియందు సమయక్రియయు నర్జునతీర్థాభిగమనంబును నులూపీసమాగమంబును జిత్రాంగదయందు బభ్రువాహనుజన్మంబును ద్వారకాగమనంబును వాసుదేవానుమతుం డయి యర్జునుండు సుభద్ర వివాహం బగుటయు సుభద్రాహరణంబును హరణహారికయు నభిమన్యుసంభవంబును గాండీవదివ్యరథాశ్వలాభంబును ఖాండవదహనంబును నగ్నిభయంబువలన మయభుజంగమోక్షణంబును మందపాలోపాఖ్యానంబును నన్నది సర్వంబును నష్టమాశ్వాసము. 324

శ్రీమహాభారతమునందలియాదిపర్వము

సమాప్తము.

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సభాపర్వము—ప్రథమాశ్వాసము.

దయితోరస్థనల విమ
లాదిత్యాత్మజ నిరంతరానందమతీ
కోదండపార్థ నిఖిలధ
రాదేవస్తుత్య రాజరాజనరేంద్రా.

మయుం డొక్కసభను నిర్మించి ధర్మజున కిచ్చుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములనులకుం జెప్పె నట్లు ధర్మతనయునొద్ద వాసు
దేవసహితుం డయి యున్నయర్జునున కతిప్రీతం గృతాంజలి యయి మయుం
డిట్లనియె. 2

క. ఘనముగఁ బ్రాణము రక్షిం, చినయుపకారికిఁ బ్రియంబు సేయుదు నన నే
ర్తునె యైనను నీకుఁ బ్రియం, బనఘా చేయంగ నిష్టమైనది నాకున్. 3

వ. ఏను దానవవిశ్వకర్మ ననేకవిధశిల్పకలాకుశలుండ మీకిష్టం బయినదాని నిర్మిం
చెదం బనుపుం డనిన నర్జునుం డచ్యుతుమొగంబు సూచి యితని నెద్దియేని
నొక్కయపూర్వం బయినదాని నిర్మింప నియోగింపు మనినఁ గృష్ణుండు పెద్ద
యుం బ్రొద్దు విచారించి మయున కిట్లనియె. 4

చ. కురుపతికిఁ యుధిష్ఠిరునకుఁ సకలక్షితిపాలసేవ్యను
స్థిరవిభవాభిరామున కతిప్రమదంబుగ రత్నరాజినుం
దర మగుదాని నొక్కసభ ధాత్రి కపూర్వముగా నొనర్చి చె
చ్చెరఁ గొని రమ్ము నీ దయినశిల్పకలాకుశలత్వ మేర్పడన్. 5

వ. అనిన వాసుదేవునకు మయుం డిట్లనియె. 6

ఉ. ఇమ్మనుజేంద్రుఁ డింద్రదనుజేంద్రులకంటె మహావిలాససౌ
ఖ్యమ్ములఁ బెద్ద యిద్ధరణిఁ గావున నీతనిపేర్మికిం దగఁ
నెమ్మి నొనర్చెదఁ సభ మణిప్రభ నొప్పఁగ దేవతావిమా
నమ్ములు నిట్టివే యని జనమ్ములు దానిన మెచ్చి చూడఁగన్. 7

వ. తొల్లి వృషపర్వుం డనుదానవేంద్రున కొక్కసభ నిర్మింప సమకట్టి వివిధరత్న మయంబు లయినయుపకరణంబు లొడఁగూర్చి బిందుసరం బనుకొలన సంగ్ర హించినవాఁడ నయ్యుపకరణంబుల దాని విచిత్రంబుగా రచియించి తెచ్చి ధర్మ రాజున కిచ్చెద మటీయును భౌమాదిత్యుం డనురాజర్షిచేత నిహితం బయి సకలశత్రుఘాతిని యైనదాని భీమసేనున కొక్కగదను దారుణం బయినదివ్య ఘోషంబు గలుగుదేవదత్తం బనుశంఖం బర్జునునకును నిచ్చెద నని చెప్పి ధర్మ రాజుచేత సత్కృతుం డై మయుం డరిగె నంత నారాయణుండును బాండవుల పీడొక్కని పితృదర్శనలాలసుం డై ద్వారవతీపురంబున కరిగె నట మయుండును బూర్వోత్తరదిశాభిముఖుం డై పోయి కైలాసంబునుత్తరంబున మైనాకశైల మునందు హిరణ్యశృంగంబున. 8

సీ. ఎం దేని సర్వభూతేశుండు సృజియించె, సచరాచరము లైనజగము లెల్ల
గంగఁ బ్రత్యక్షంబు గావింప నెం దేనిఁ, గృతవాసుఁ డయ్యె భగీరథుండు
నలినసంభవ నరనారాయణస్థాణు, వాసవప్రభృతిగీర్వాణముఖ్య
లెం దేనిఁ గ్రతువు లనేకయుగంబులఁ, జేసిరి రత్నవిచిత్రవితత

ఆ. చైత్యములు మహావిశాలహిరణ్మయ, యూపతతులు నోలి నొప్పుచుండ
నట్టిబిందుసరమునం దున్నవివిధర, త్నోపకరణచయము లొనరఁ గొనియె. 9

క. దేవబ్రాహ్మణులకు నా, నావిధపూజనలఁ దర్పణము సేసి ధరి
త్రీవనిత కపూర్వశ్రీఁ, గావింపఁ దొడంగె మయుఁడు గడు రమ్యముగాన్. 10

క. విమలమణిమయము లగుదూ, లములం గంబముల గోడలను వేదులఁ గు
ట్టిమములఁ జుట్టినప్రాకా, రములను గర మొప్పు చుండ రచియించె సభన్. 11

సీ. సురుచిరహరినీలకిరణజలంబులఁ, బద్మరాగారుణపద్మములను
రాజతరాజీవరాజహంసావళి, నిర్మలసౌవర్ణకూర్మములను
గమనీయవైదూర్యకుముదంబులను వజ్ర, మీనమౌక్తికనవఫేనములను
మరకతశైవలోత్కరముల విలసిల్లఁ, గొల నని సన్మణిస్థలము సూచి

ఆ. పలుఁగురాలకుడ్యకములరుచుల్ గప్పిన, జలము లున్న యెడలు వెలయఁ జూచి
యననుపస్థలంబు లని జను లెఱుఁగక, యుండునట్లుగా మయుండు సేసె. 12

వ. మఱియు సకలజనమనోహరంబు లైననానావిధయంత్రంబులును ననవరతకుసుమ ఫలభరితంబు లైనతరువనంబులును వికచకమలకుముదాభిరామంబు లైనజలా శయంబులును వివిధవిచిత్రపతాకావిలంబితతోరణవిటంకప్రదేశంబులునుం గ లిగి దశకిష్కుసహస్రప్రమాణవృత్తాయతంబును సహస్రకరప్రభాప్రసరవిభూతి యును వివిధరత్నవిభవాభిశోభితంబునుం గా నపూర్వసభాభవనంబుఁ బదునా లుగునెలలు నిర్మించి దాని నెనిమిదివేల రాక్షసకింకరుల మహాకాయుల మహాబ వసత్త్వసంపన్నుల నంతరిక్షచరులం బనిచి మోపించికొని వచ్చి ధర్మరాజున కిచ్చి

గదయును శంఖంబును భీమార్జునుల కిచ్చి ధర్మరాజుచేత సత్కృతుం డయి మ
యుం డరిగిన. 13

ఉ. వీరుఁడు ధర్మజుండు పదివేవురు విప్రుల కొప్పఁ బాయసా
హారము భక్తిఁ బెట్టి మఱి యందఱకుం జెఱు వేయిసేసి వి
స్తారయశుండు ధేనువుల ధర్మవిధిఁ మణిముద్రికాద్యలం
కారదుకూలపుష్పఫలగంధయుతంబుగ నిచ్చి లీలతోన్. 14

వ. అనుజసహితుం డయి దైవజ్ఞదత్తశుభముహూర్తంబున ధౌమ్యాధిభూసురాశీ
ర్వాదపుణ్యాహనాదంబు లెసంగ సభాప్రవేశంబు సేసె నంత. 15

ఉ. మంచిగ భూరిభూసురసమాజము నెల్లను భక్తితోడఁ బూ
జించి యభీష్టదానములు సేసి ధనార్థులఁ దన్పి దిక్కులం
నించె యశంబు బంధులకు నెయ్యురకుఁ హృదయప్రియంబు గా
వించె విభూతి యేర్పడఁ బవిత్రుఁడు ధర్మసుతుండు నెమ్మితోన్. 16

వ. తదనంతరంబ. 17

మ. మదమాతంగ తురంగ కాంచన లస న్మాణిక్య గాణిక్య సం
పద లోలిం గొని వచ్చి యిచ్చి ముద మొప్పం గాంచి సేవించి ర
య్యుదయాస్తాచలసేతుశీతనగమధ్యోర్వీపతుల్ సంతతా
భ్యుదయుఁ ధర్మజుఁ దత్సభాస్థితు జగత్పూర్ణప్రతాపోదయున్. 18

వ. మఱియును. 19

సీ. సుబల మార్కండేయ శునక మాంజాయన, మాండవ్య శాండిల్య మందపాల
బకదాల్భ్య వైభ్యక భాలుకి జతుకర్ణ, గౌతమ కౌశిక కణ్వ కుత్స
సావర్ణి పర్ణాద సత్య గోపతి గోప, వేష మైత్రేయ పవిత్రపాణి
ఘటజాను కాత్రేయ కఠ కలాప సుమిత్ర, హారీత తి త్తిరి యాజ్ఞవల్క్య

ఆ. వాయుభక్షు భార్గవ వ్యాస జైమిని, శుక సుమంతు పైల సుప్రతాదు
లయినమునులు నేము నరిగితి మెంతయు, రమ్య మయినధర్మరాజసభకు. 20

వ. అమ్మహామునుల నెల్ల నతిభక్తిం బూజించి ధర్మతనయుండు వారలవలన ధర్మక
థలు వినుచుఁ దమ్ములుం దానును సుఖం బుండునంత నొక్కనాఁడు. 21

నారదుఁడు పాండవులయొద్దకు వచ్చుట.

ఉ. నీరజమిత్రుఁ డేల ధరణీగతుఁ డయ్యెఁనొకొ్క యంచు వి
స్మేరమనస్కు లై జనులు మెచ్చి నిజద్యుతి సూచు చుండఁగా
నారదుఁ డేఁగుదెంచె గగనంబున నుండి సురేంద్రమందిర
స్ఫారవిలాసహాసి యగుపార్థగృహంబునకుం బ్రియంబునన్. 22

క. తనపిఱుఁద ధర్మసంభో, ధనవాంఛను వచ్చు దేవగోతాఖచరమహా
మునివరులఁ దపనమార్గం, బునఁ గ్రమ్మఱఁ బంచె బ్రహ్మగోపుత్త్రుఁడు సెమ్మిన్. 23

వ. పర్వత పారిజాత రైవత సుముఖు లనుమహాములతో నిట్లు వచ్చిన నారదమ
హాముని కిం బ్రత్యుద్గతుం డయి ధర్మరాజు దమ్ములుం దానును నమస్కరించి
తోడ్కొని తెచ్చి యున్న తాసనంబున నునిచి యడుగులు గడిగి యర్ఘ్యపాద్యాది
విధులం బూజించిన వారలమశలం బడిగి నారదుండు రాజనీతివిషయంబుల నయ్యు
ధిష్ఠిరు నిట్లని యడిగె. 24

నారదుఁడు ధర్మరాజును రాజనీతివిషయములం గొన్నిటినడుగుట.

సీ. మీవంశమున నరగోదేవోత్తముల రైన, సద్ధర్మమార్గంబు గలుపు దయ్యె
ధర్మవిముండ వై గి ధర్మార్థకామంబు, లొండొంటి బాధింప గకుండ నుచిత
కాలవిభక్తముల్ గఁగాఁ జేసి సేవింతె, ధర్మువునంద చిత్తంబు నిలిపి
యిమ్ముల నపరరాత్రమ్ములం దెప్పుడుఁ, జింతింతె నిజబుద్ధిఁ గ జేయఁ దగిన
ఆ. రాజకృత్యములఁ దిరంబుగా నిఖలని, యోగవృత్తులందు గయోగ్యు లయిన
వారిఁ గరము గారగవమ్మునఁ బంచితె, నీవు వారి దయినగనే ర్పెఱింగి. 25

క. అనఘుల శాస్త్రవిధిజ్ఞుల, ననురక్తులఁ బితృపితామగహాక్రమమున వ
చ్చినవిప్రుల మంత్రులఁ గా, నొనరించితె కార్యసంప్రగయోగముపొంచెన్. 26

క. రాజునకు విజయమూలము, రాజితమంత్రంబు సుస్థిగరంబున దాని
రాజాన్వయ రక్షింతె ధ, రాజనులకుఁ గర్ణగోచగరము గా కుండన్. 27

క. ధీరుఁడు ధర్మాధర్మవి, శారదుఁడు బహుశ్రుతుండు గసమచిత్తుఁడు వా
ణీరమణీశ్రితవదనస, రోరుహుఁ డనఁ జనునె నీపురగోహితుఁ డధిపా. 28

క. జననుత నీయజ్ఞములం, దనవరతనియుక్తుఁ డయినగయాజ్ఞికుఁడు ప్రయో
గనిపుణుఁ డై యేమఱు కుం, డునె నిజకృత్యముల నెప్పుగడును సమబుద్ధిన్. 29

క. నానావిధరణవిజయ ము, హానిపుణు లవార్యవీర్య గలనఁ దగువారిన్
సేనాధ్యక్షులఁ జేసితె, నీనమ్మినవారి మానగనీయుల హితులన్. 30

చ. కడుఁ జనువాఁడు నై పురుషగకారియు దక్షుఁడు నై నమంత్రి వెం
పడరఁగ రాజపుత్త్రుల మగహాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్షు మేర్పడఁగ గనుండఁడుగా ధన మెట్టివారికిం
గడుకొని చేయ కుండునె జగగన్నత గర్వము దుర్విమోహమున్. 31

క. క్షితినాథ శాస్త్రదృష్టి, ప్రతిభను దివ్యాంతరిక్షగభౌమోత్పాత
ప్రతికారు లగుచు సన్మా, నితు లయి వర్తింతురయ్య గనీదై వజ్ఞుల్. 32

క. అనిశము సేవింతురె ని, న్ననఘా యష్టాంగ మైనగయాయుర్వేదం
బున దక్షు లైనవైద్యులు, ఘనముగ ననురక్తులై జగద్ధితబుద్ధిన్. 33

క. సారమతిఁజేసి మానస, శారీరరుజావళులకు నే సతతంబుఁ బ్రతీ
కారములు సేయు చుండుఁ దె, యారఁగ వృద్ధోపసేవ నే నౌషధసేవన్. 34

క. ఉపధాశుద్ధులఁ బాప, వ్యపగతబుద్ధుల వినీతివర్తుల సముల్క
సుపరీక్షఁ నియోగించి తె, నిపుణుల నర్థార్జనాదినృపకార్యములన్. 35

ఉ. ఉత్తమమధ్యమాధమనియోగ్యుల బుద్ధి నెఱింగి వారి న
య్యుత్తమమధ్యమాధమనియోగములఁ నియమించి తే నరేం
ద్రోత్తమ భృత్యకోటికి ననూనముగాఁ దగుజీవితంబు లా
యత్తము సేసి యిత్తె దయ నే నయ్యయికాలము దప్ప కుండఁగన్. 36

క. తమతమకనియెడుతఱి జీ, తము గానక నవయుభటులనేదార్ఢ్యవిషా
దము లేలినవాని కవ, శ్యము నెగ్గొనరించు నతఁడు నే శక్రుం డైనన్. 37

క. కులపుత్రు లైనసద్భళ, త్యులకును సత్కార మర్థినేతోఁ జేయుఁ దె వా
రలు నీప్రస్తవమున ని, మ్ములఁ గృతము దలంచి ప్రాణనేములు విడుతు రనిన్. 38

క. అనఘా నీప్రస్తవమున, ననినీల్గిన వీరభటులనేయనుపోష్యుల నె
ల్లను బ్రోతె భోజనాచ్ఛా, దనముల వారలకు నెమ్మి నే దఱుఁగక యుండన్. 39

క. ధనలుబ్ధుల మ్రుచ్చులఁ గూ, ర్చనివారలఁ బగఱిపలనినేవారల ధృతి చా
లనివారల దుర్జనులం, బనుపవుగా రాచకార్యనేభారము దాల్పన్. 40

క. చోరభయవర్జితముగా, ధారుణి వాలింతె యధికనే ధనలోభమునం
జోరుల రక్షింపరుగా, వారలచే ధనము గొని భనేవద్భృత్యవరుల్. 41

క. ధరణీనాథ భవద్భుజ, పరిపాలిత యైనవసుధఁ నే బరిపూర్ణము లై
కర మొప్పుచున్నె చెఱువులు, ధరణి కవగ్రహభయంబు నే దనుకకయుండన్.

క. హీను లగుకర్షకులకును, భూనుత ధాన్యంబుబీజనేములు వణిజులకుఁ
మానుగ శతైకవృద్ధి న, నూనముగా ఋణము లిత్తె నే యుత్తమబుద్ధిన్. 43

క. పంగుల మూకాంధుల వికి, లాంగులను నబాంధవుల దనేయం బ్రోతె భయా
ర్తుం గడిఁదిశత్రు నైనను, సంగరరంగమునఁ గాతె నే శరణం బనినన్. 44

క. కృత మెఱిఁగి కర్త నుత్తమ, మతులసభల సంస్తుతించి నే మఱువక తగు స
త్కృతి సేయుదె కృత మెఱిఁగెడు, పతియె జగజ్జనుల నెల్లఁ నే బరిపాలించున్. 45

సీ. ఆయంబునందు నానేలవభాగ మొండె మూఁ, డవభాగ మొండె నం నే దర్థ మొండెఁ
గాని మిక్కిలి సేయఁ నే గాదు వ్యయం బని, యవధరించి తె బుద్ధి నే నవనినాథ
యాయుధాగారధనేనాధ్యక్షములయందు, వరవాజివారణానేవళులయందు
బండారములయందుఁ నే బరమవిశ్వాసుల, భక్తుల దక్షులఁ నే బంచితయ్య

ఆ. గురుల వృద్ధశిల్పినేవరవణిగ్బాంధవ, జనుల నాశ్రితులను నే సాధుజనులఁ
గరుణఁ బేదఱికము నే వెరయ కుండఁగఁ బ్రోతె, సకలజనులు నిన్ను నే సంస్తుతింప.

క. వలయునమాత్యులఁ జుట్టం, బులు మూలబలంబు రాజపుత్త్రులు విద్వాం
సులు బలసి యుండ నిచ్చలుఁ, గొలు వుండుఁ దె లోక మెల్లఁ గొనియాడంగన్.

క. పరికించుచు బాహ్యాభ్యం, తరజనములవలన సంతతము నిజరహా
పరుఁడ వయి పరమహితుల, చరితము వీక్షింతె నిపుణచరనేత్రములన్. 48

క. వెలయఁగ విద్వజ్జనము, ఖ్యులతోడ నశేషధర్మకుశలుఁడ వయి యి
మ్ముల లోకవ్యవహార, మ్ములు దయఁ బరికింతె నిత్యమును సమబుద్ధిన్. 49

ఆ. వార్తయందు జగము వర్తిల్లు చున్నది, యదియు లేనినాఁడ యఖిలజనులు
సంధకారమగ్న లగుదురు గావున, వార్త నిర్వహింప వలయుఁ బతికి. 50

ఆ. దారసంగ్రహంబు ధరణీశ రతిపుత్త్ర, ఫలము శీలవృత్తఫలము శ్రుతము
దత్తభుక్త ఫలముధనము వేదము లగ్ని, హోత్రఫలము లనియునొగి నెఱుంగు.

చ. బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహ లగు చుండ నొప్పునె భవత్పరిరక్ష్యము లై నదుర్గముల్. 52

చ. వదలక బుద్ధి నంతరరివర్గము నోర్చి జితేంద్రియుండ వై
మొదలన దేశకాలబలమ్ము మఱి దైవబలంబుఁ గల్గి భూ
విదితబలుండ వై యహితవీరుల నోర్వఁగ నుత్సహిం తె దు
ర్మదమలినాంధచిత్తులఁ బ్రమత్తుల నింద్రియనిర్జితాత్ములన్. 53

తే. కడిఁదిరిపుల్ల పైఁ బోవంగఁ గడఁగియున్న, నీకు ముందరఁ జని రిపునృపులయందుఁ
దగిలి సామాద్యుపాయంబులొగినసంప్ర, యోగమునఁ జేసి వర్తిల్లుచున్నె చెపుమ.

వ. మఱియు నాస్తిక్యం బనృతంబు ప్రమాదం బాలస్యం బనర్థజ్ఞులతోడిచింతనంబు
క్రోధంబు దీర్ఘచింత దీర్ఘసూత్రత యెఱుక గలవారి నెఱుంగమి యర్థంబులయం
దనర్థకచింత నిశ్చితకార్యంబులు సేయమి మంత్రంబుల రక్షింపమి శుభంబులఁ బ్ర
యోగింపమి విషయంబులం దగులుట యనం బరఁగినపదునాలుగురాజదోషం
బులఁ బరిహరిం తె యని యడిగిన నారదునకు ధర్మరా జిట్లనియె. 55

తే. నాయథాశక్తిఁ జేసి యన్యాయపథముఁ, బరిహరించి మహాత్ములచరితలందు
బుద్ధి నిలిపి మాయుపదేశమునశుభంబు, లయినవానిననుష్ఠింతుఁ బ్రియముతోడ.

వ. అని కృతాంజలి యయి మునీంద్రా యీత్రిలోకంబులయందును మీచూడనివి
లే వెండే నిట్టిసభ సూచి యెఱుంగుదు రే యని మయనిర్మితం బయినసభ సూ
పినం జూచి విస్మితుం డయి నారదుండు ధర్మరాజున కిట్లనియె. 57

క. భూనాథ యిది యపూర్వ మ, మానుషము విచిత్రరత్నమయ మిట్టిసభన్
మానవలోకేశ్వరులం, దే నెన్నఁడుఁ జూచి వినియు నెఱుఁగ ధరిత్రిన్. 58

క. సురప యమ వరుణ యక్షే, శ్వర కమలాసనులదివ్యసభ లెల్ల నరే
శ్వర చూచితి నవి దీనికి, సరిగా వత్యంతవిభవసౌందర్యములన్. 59

వ. అనిన విని యవి యెట్టివి వాని విన వలతు నాన తిం డని లోకపాలసభావిభవవ్ర
వణప్రభూతకుతూహలచేతస్కుం డై యడిగిన ధర్మరాజునకు నారదుం డిట్లనియె.

ఇంద్రసభావర్ణనము.

క. శతమఖసభ శుభరత్నం, చితకాంచనరచిత మతివిచిత్రము లోక
త్రితయాఖిలలక్ష్మీసం, శ్రిత మలవియె దానిం బొగడ శేషున కయినన్. 61

వ. అదియును నూఱుయోజనంబుల వెడల్పును నూటయేఁబదియోజనంబులనిడుపును
నేనుయోజనంబులతనర్పునుం గలిగి వైహాయసం బయి కామగమనం బయి
వ్యపేతశీతాతపం బయి సకలకాలకుసుమఫలభరితపాదపవనసంకీర్ణసరోవరవిరాజి
తం బయి తపఃప్రభావంబున నమరేంద్రుచేత నిర్మితం బయి కరం బొప్పు చుండు
నట్టిసభయందు. 62

చ. అతులవిభూతితో మణిమయాభరణద్యుతు లొప్పఁగా శత
క్రతుఁడు శచీసమేతుఁ డయి కాంచనచారువిమానమాలికా
గతదివిజోత్తముల్ గొలువఁ గాఁ గొలువుండు వరాప్సరోంగనా
యతవిలసత్కటాక్షకుసుమార్చితసుందరవక్త్రచంద్రుఁ డై. 63

వ. మఱియును. 64

సీ. వదలక యేలినవానిప్రస్తవమునఁ, బోరిలో నీల్గినవీరభటులుఁ
దమకులధర్మముల్ దప్పక సలిపిన, గృహమేధులును జగన్మహితకీర్తిఁ
బరఁగినధన్యులుఁ బరహితవ్రతు లైన, పురుషులు రుగ్జరామరణశోక
భయబుభుక్షూర్తిపిపాసావ్యపేతు లై, కొలుతురు సురరాజు నొలసి యర్థ

ఆ. ధర్మకామములు సదక్షిణక్రతువులు, శ్రీవిలాసములు విశేషయజ్ఞ
వాహమంత్రతతులు వచ్చి సేవింతురు, మూర్తిమంతు లగుచు ముదముతోడ. 65

వ. మఱియు శుక్రబృహస్పతులు నగ్నీషోములు నాశ్వినులును విశ్వదేవతలును ధాత
యు విధాతయు హరిశ్చంద్రుం డనురాజర్షియు సురేంద్రసభ నుండుదురు. 66

యమసభావర్ణనము.

క. ధర్మసభ లోకధర్మా, ధర్మవివేకాస్పదంబు తేజసము లస
ద్ధర్మమణితతుల దానిఁ, నిర్మించెను విశ్వకర్మ నిపుణత యొప్పన్. 67

వ. అది శతయోజనవిస్తారాయామరమణీయంబును గామగామియును సూర్యతేజోని
భశుభతేజంబును సర్వసుఖసంపాదనంబు నయి చూడ నొప్పు చుండు నట్టిసభ
యం దగస్తిమతంగాదిసిద్ధమునులును బితృదేవతలును గాలకింకరులును మూర్తి
మంతు లైనకాలచక్రక్రతుదక్షిణాదిగ్దేవతలును గృతవీర్య జనమేజయ జనక బ్ర
హ్మదత్త పృషదశ్వ శంతను వైన్య భూరిద్యు మ్నేంద్రద్యుమ్న మన్మథ మధుకం

తోపరిచరులును మాజనకుం డయినపాండుమహారాజును నాదిగాఁ గలయనేకరాజ
ఋషులచేత ననవరతంబు సేవితుం డయి యమరాజు సమస్తజీవులశుభాశుభక
ర్మంబు లారయు చుండు. 68

వరుణసభావర్ణనము.

క. వరుణుసభ సర్వలోకో, త్తర ముజ్జ్వలమణిమయము సితప్రభ మతిసుం
దర మం దుండును వరుణుఁడు, వరుణానీసహితుఁ డై ధ్రువం బగుమహిమన్.

వ. అది యమరాజుసభయంతియవిస్తారాయామరామణీయకంబును గామగామిత్వం
బునుం గలిగి విలసిల్లు జలస్తంభంబుసేసి జలంబులలో నుండి విశ్వకర్మ దాని రమ
ణీయంబుగా రచియించె. 70

సీ. అందు సుఖాసీనుఁ డై నయవ్వరుణేంద్రు, నంబుధుల్ నాల్గును నధికభక్తిఁ
గాళింది నర్మద గంగ గోదావరి, విదిశ విపాశ గావేరి కృష్ణ
వేణి సరస్వతి పెన్న యైరావతి, యనఁగఁ బ్రసిద్ధంబు లయిననదులు
సరసీ తటాక నిర్ఝర దీర్ఘికాదులు, దిక్కులు నధికధాత్రీధరములు

ఆ. వసుమతియును దేహవంతంబు లై వచ్చి, మకర కూర్మశింశుమార సింహ
శరభ సామజాదిజలచరస్థలచర, తతులతోడ సంతతంబుఁ గొలుచు. 71

వ. మఱియు వాసుక్యైరావతాదినాగరాజులును బ్రహ్లాద విరోచన బలి నరక నముచి
విప్రచిత్తి కాలకేయ కైటభ ఘటోదర దశగ్రీవ విశ్వరూప విరూపాక్షాదు
లయినదైత్యదానవవరులును వరుణు సేవించు చుండుదురు. 72

కుబేరసభావర్ణనము.

క. ధనదుసభ యింద్రసభతో, నెన యగుచు మహావిభూతి నెంతయు నొప్పుం
దనదివ్యశక్తినాతం, డొనరంగ నిర్మించె దాని ననుత్తమమణులన్. 73

వ. అదియును నూఱుయోజనంబులనిడుపును డెబ్బదియోజనంబుల వెడల్పునుం గలిగి
సితప్రభం బయి గగనచరం బయి కనకమయతరులతాలంకృతం బయి తటిల్ల
తావిచిత్రశరదంబు ననుకరించు చుండు. 74

క. అందుఁ గుబేరుఁడు పరమా, నందంబున నుండు ధర్మనందన వినుస
న్నందారపారిజాతక, నందనమందానిలాభినందితుఁ డగుచున్. 75

వ. అతని ననవరతంబును నరకిన్నరనాము లైనగంధర్వులును వరాహకర్ణ గజకర్ణ
మాణిభద్ర హేమనేత్రవిభీషణ పింగళక ప్రవాళకాదు లయినయక్షులును నల
కూబరుండును నూర్వశీ తిలోత్తమా ఘృతాచీ మేనకా రంభా ప్రభృతు లయిన
యప్సరసలును సేవింతు రే నెప్పుడు ననేక దేవర్షిగణంబులతో నరిగి చూచు
చుండుదు. 76

ఉ. వానికి నెయ్యుఁ డై యమరవంద్యపదాంబుజుఁ డంబికాబృహ
త్పీనపయోధరాగ్రపరిపీడితవక్షుఁడు భూషణీకృతా

హీనుఁ డశేషలోకగురుఁ డీశ్వరుఁ డెప్పుడు నంద యుండు నా
నానిశితాయుధాయుతసనాథమహాద్భుతభూతకోటితోన్. 77

బ్రహ్మసభావర్ణనము.

వ. ఏను దొల్లి మనుష్యలోకంబునం గొండొకకాలం బున్న నాకడకు సూర్యుండు వచ్చి పితామహసభ వర్ణించినఁ దద్దర్శనకుతూహలుండ నయి యాదిత్యతోడన యరిగి యక్కమలగర్భసభం జూచితి. 78

చ. దళితవిరోధి యిట్టి దనిఁ దానితెఱం గెఱుఁగంగ బ్రహ్మకుం
గొలఁదియె తా నవాఙ్మనసగోచర మద్భుతరూప మావియ
త్తల మనుకంబ మొక్కటియ తాల్పఁగ సుస్థిర మై నిజప్రభా
వలి వెలిఁగించు చుండు శశివారిజమిత్రులమండలంబులన్. 79

వ. అం దనేకవిధజీవరాసుల సృజియించుచు నధికతపస్వులతపఃఫలంబులు విధించుచు విశ్వకర్త లైనమ న్వత్రి మరీచి భృగు భరద్వాజ దక్ష వసిష్ఠ వాలఖిల్య పుల స్త్య పులహ క్రతు కశ్యప గౌత మాంగిరఃప్రచేతసులును జంద్రాదిత్యగ్రహనక్షత్రగ ణంబులును వసు రుద్ర సిద్ధ సాధ్యులును బ్రజావంతు లైనపంచాశత్సహస్ర మునులును నూర్ధ్వరేతసు లయినయష్టాశీతిసహస్రమునులును నాశ్వినులును విశ్వదే వతలును విశ్వకర్మయుం బితృదేవతలునుం దన్నుం బరిషేవించి యుండ ధర్మార్థ కా మమోక్షంబులును శబ్దస్పర్శ రూప రస గంధంబులును దమ శ్శమ దమంబులు ను ధృతి స్మృతి మేధా బుద్ధి క్షమా కీర్తులును సంకల్ప వికల్ప ప్రణవంబులు ను క్షణ లవ త్రుటి కాష్ఠా ముహూర్తాహోరాత్ర పక్ష మాస ఋతు సంవ త్సర యుగాత్మకం బైనకాలచక్రంబును ఋ గ్యజు స్సా మాథర్వణవేదవేదాం గంబులును బురాణేతిహాసంబులును బహుప్రకారభాషలును సమస్తవిద్యలును మూర్తిమంతంబు లైకొలువ సరస్వతీసమేతుం డై పరమానందంబునం బరమే ష్ఠి పద్మాసనంబున నుండు నని లోకపాలురసభలను బ్రహ్మసభయును వర్ణించిన నారదునకు ధర్మరా జిట్లనియె.

హరిశ్చంద్రమాహాత్మ్యము.

మధ్యాక్కర. పరమధర్మాత్మకుఁ డయినపాండుభూపతిఁదొట్టి సకల
ధరణీశు లెల్ల యమునసభ నుండంగఁ దా నేమిపుణ్య
చరితఁ బ్రవర్తిల్లె నయ్య దేవేంద్రసభ హరిశ్చంద్రుఁ
డురుతరమహిమతో దేవపూజ్యఁ డై యుండంగఁ గనియె. 81

వ. అని యడిగినధర్మరాజునకుహరిశ్చంద్రమహిమాతిశయంబునారదుండిట్లనిచెప్పె.

ఉ. * దీపితసత్యసంధుఁడు ధృతిస్మృతిధర్మపరాయణుం డయో
ధ్యాపురనాయకుండు జలజాప్తకులై కవిభూషణుండు వి

---

* ఈపద్యము పెక్కుప్రతులందుఁ గానుపింపకున్నది.

ద్వాపరమార్థవేది శరకృదబ్జసముజ్జ్వలకీర్తిచంద్రికా
స్నాపితసర్వలోకుఁడు ద్రిశంకునరేంద్రసుపుత్రుఁ డున్నతిన్. 83

సీ. జయశీలుఁ డయి హరిశ్చంద్రుండు దొల్లి స, ప్తద్వీపములఁ దనకుబాహుశక్తిఁ
జేసి జయించి నిశ్శేషితశత్రుఁ డై, ధారుణిలోఁ గలకధరణిపతుల
నిజశాసనంబున కనిలిపి నిత్యం బై న, మహిమతో సకలసామ్రాజ్య మొప్ప
రాజసూయంబు తకరంబుగా నొనరించి, తనరి యథోచితకదక్షిణలకు

ఆ. నేనుమడుఁగు లర్థ కమిచ్చి యాజకులఁ బూ, జించి భక్తితో విశిష్టవిప్ర
జనుల నభిమతార్థకసంప్రదానంబులఁ, దృప్తి సేసె వంశకదీపకుండు. 84

క. ఉరుతరధనసంతర్పిత, ధరణీసురు లతని నతిముకదంబున దీవిం
చిరి రాజులందు లోకో, త్తరతేజోధర్మయుక్తిఁ కదనరు మటంచున్. 85

వ. వాఁడును బ్రాహ్మణవచనంబునంజేసి యెల్లరాజులకు నధికుం డయి రాజసూయ
మహాయజ్ఞకరణంబునంజేసి దేవేంద్రసాలోక్యంబు వడసె నట్టిహరిశ్చంద్రుమ
హిమాతిశయంబు రాజసూయనిమిత్తంబున నయినదిగా నెఱింగి రాజలోకంబు
తో వైవస్వతసభ నుండుమీ జనకుండు పాండురాజు నాతో నిట్లనియె. 86

క. జనపతులు రాజసూయం, బొనరించినవారు శక్రకనొద్దను సురపూ
జన లొందు చుందురు కో, రినకోర్కులు వడయుచును హకరిశ్చంద్రుక్రియన్. 87

చ. గొనకొని మర్త్యలోకమునకకుం జని సన్ముని నాథ యిందు నా
యునికియు రాజసూయమఖ కమున్నతిఁ జేసినధన్య లింద్రునం
దునికియు నాతనూజున కకనూనయశోనిధి యైనధర్మనం
దనునకుఁ జెప్పి వాని నుచితస్థితిఁ బన్నుఁడు దానిఁ జేయఁగన్. 88

చ. అనుపమశక్తిమంతులు మకదాత్మజు లేవురు దేవతావరం
బున నుదయించి యున్నకృతకపుణ్యులు వారలలోన నగ్రజుం
డనఘుఁడు రాజసూయము మకహామతిఁ జేయఁగ నోపు శత్రుసూ
దనుఁ డయి సార్వభౌముఁ డయి కతమ్ములబాహుబలంబు పెంపునన్. 89

వ. అట్లేని నాకు నస్మత్పితృపితామహనివహంబుతోడ నాకాధిపలోకసుఖావాప్తి యగు
నని న న్పాండురాజువచనంబులు నీ కెఱింగించువేడుక నిట వచ్చితి. 90

క. న్యాయమున రాజసూయము, సేయుము నీపితృగణంబుఁ కజెచ్చెర నధిక
శ్రీయుత సురగణపూజ్యులఁ, జేయుము శక్రసభ నుండఁ కజేయుము వారిన్.

వ. దిగ్విజయోపార్జితంబు లయినధనంబుల బ్రాహ్మణసంతర్పణంబును ధర్మమార్గం
బునం జాతుర్వర్ణ్యరక్షణంబునుం జేసి సామ్రాజ్యంబుం బ్రకాశింపుము మఱి
రాజసూయంబు బహువిఘ్నంబు బ్రహ్మరాక్షసులు దానిరంధ్రంబ రోయు చుం
డుదు రదియును నిర్విఘ్నంబున సమాప్తం బయ్యెనేని నిఖిలప్రజాప్రళయ

కారణం బయినరణం బగు నని చెప్పి నారదుం డరిగినఁ దమ్ములం జూచి ధర్మతన
యుండు ధౌమ్యద్వైపాయనసుహృద్బాంధవమంత్రిసమక్షంబున ని ట్లనియె. 92

{ధర్మరాజు నారదవచనప్రబోధితుం డై రాజసూయయజ్ఞంబు సేయుటకు నాలోచించుట.}

క. పితృసంకల్పము సేయఁగ, సుతుల కవశ్యమును వలయు నే సుతజన్మఫలం
బతిముదమునఁ బితృవరులకు, హిత మొనరించుటయ కాదె యెంతయు భక్తిన్.

క. పరలోకనిలయు లగుమీ, గురులకు దీనన హితం బొగఁగూ లోకభయం
కరసంగరమును గాలాం, తరమున నగు నని విరించితనయుఁడు సెప్పెన్. 94

క. పితృగణహితార్థముగ స, త్క్రతు వొనరింపంగ బుద్ధి గలదు ప్రజాసం
హృతి దత్క్రతువున నగు నని, మతి నాశంకయును గలదు మానుగ నాకున్.

వ. ఏమి సేయుదు నని డోలాయమానమానసుం డయి యున్నధర్మరాజునకు ధౌమ్య
ప్రభృతు లిట్లనిరి. 96

ఉ. చేయుము రాజసూయ మెడ నే సేయక దాననచేసి దోషముల్
వాయు నిలేశ భూప్రజకుఁ బార్థివు లెల్ల భవత్ప్రతాపని
ర్జేయులు సర్వసంపదలు నే సేకొనఁగాఁ దతి యయ్యెఁ గౌరవా
మ్నాయలలామ నీ కెనయె మానవనాథులు మానుషంబునన్. 97

వ. అనిన వారలవచనంబుల కనుగుణంబుగా ననుజానుమతుం డయి ధర్మరాజు రాజ
సూయంబు సేయ సమకట్టి దీని నిర్విఘ్నంబున నిర్వహించుట కనాదినిధనుం
డాదిపురుషుండు పురుషోత్తముండు పుండరీకాక్షుం డజుం డయ్యాను జగద్ధితంబుగా
మన్వంబున జనియించినయమ్మహాత్ముండు వాసుదేవుండ యోపుంగాని యన్యుల
కశక్యం బని యప్పుడ యాప్తచరులం బిలువం బనిచి. 98

క. అనిలజవాశ్వంబులఁ బూ, న్చినయరదం బెక్కి ధారుణీధరు మధుసూ
దనుఁ దోడ్తెం డని ముదమునఁ, బనిచి తదాగమనకాంక్షఁ బార్థివుఁ డుండెన్.

కృష్ణుఁడింద్రప్రస్థపురంబునకు వచ్చుట.

వ. అయ్యుధిష్ఠిరునందేశంబున దాశార్హుండును దద్దర్శనోత్సుకుం డయి ద్వారవతి
గదలి యతిత్వరితగతిం జని నిరంతరప్రయాణంబుల నింద్రప్రస్థపురంబునకు వచ్చి.

ఉ. కుంతికి ధర్మనందనునకుఁ బ్రియంబున మ్రొక్కి భీము ధీ
మంతునిఁ గౌఁగిలించుకొని నే మధ్యమపాండవు మాద్రిపుత్త్రులఁ
సంతతభక్తినమ్రులఁ బ్రసాదనమోత్కటదృష్టిఁ జూచి తా
నెంతయుఁ బ్రీతి నెత్తికొనియేఁ మహి నెత్తినపుణ్యఁ డున్నతిన్. 101

క. పరమాసనమున నునిచి య, పరిమితహర్షంబుతోఁ సపర్యావిధులన్
గురుఁ బూజించినవిధమునఁ, గురువృషభుఁ డశేషలోకగురుఁ బూజించెన్. 102

క. ఏమఱక జనులయోగ, క్షేమంబుల నడపు చున్న కృష్ణునియోగ
క్షేమంబు లడిగి యపుడు ము, హూమదమున ధర్మసుతుఁడు హరి కిట్లనియెన్.
క. ధ్యేయుఁడవు సకలలోక, స్థేయుండవు నమ్మిలకు విధేయుఁడవు నయో
పాయజ్ఞుఁడ విజ్ఞగముల, నీయెఱుఁగనియవియుఁ గలవె నీరజనాభా. 104
వ. అయినను నాయర్థిత్వంబునంజేసి నీ కెఱింగించెద. 105
సీ. పాండుమహీపతి కపనిఁజేసి నారద, ముని వచ్చి వీ రెల్ల కి వినుచు నుండ
రాజసూయంబు తీరంబుగాఁ జేసి నీ, పిత్రపితామహులకు హితము సేయు
మని పంచె నన్ను నెయ్యమునన్ నా కట్టి,బలము సామర్థ్యంబుఁగలుగు కొఱిగి
పంచెనో తత్క్రతుప్రారంభమున కొడం, బడితి వీ రిందఱుఁ గడఁగి దీని
ఆ. నిత్యసత్యవచననిపుణనిర్మలబుద్ధి, నిర్ణయించి పనుప నీనియోగ
కాంక్ష నున్నవాఁడఁ గమలాక్ష యనిన ధ, ర్మాత్మజునకు నిట్టులనియెఁ జక్రి.
క. కురువృషభ సర్వగుణముల, సురుచిర తేజమున రాజసూయాఖ్యమహా
ధ్వరమునకు నీవ యర్హుఁడ, వరిసూదనశౌర్య లయినయనుజులబలిమిన్. 107
వ. తొల్లి జమదగ్నిసుతుం డయిన రామునిచేత ధాత్రి యపగతక్షత్రం బయిన నంత
నుండి యైలవంశంబున్ను నిక్ష్వాకువంశంబును దక్కఁ దక్కినక్షత్రియవంశంబు
లెల్లం గృత్రిమంబులు గాని విమలమకుటార్హంబులు గావీ రెండువంశంబులవలన
నేకోత్తరశతవంశంబు లయ్యె మఱి యయాతిభోజవంశంబులవలనం జతుర్దశవం
శంబు లయ్యె నిట్టిసకలక్షత్రంబు నెల్ల జయించి జరాసంధుం డున్నవాఁడు
వానిసామర్థ్యంబు చెప్ప నశక్యంబు. 108
క. అతిదర్పోద్ధతుఁడు మహా, ద్భుతభూరిబలుండు చేదిభూపతి సేనా
పతి యయి శిశుపాలుఁడు సం, తతమును నాతనిన కొలుచుఁ దద్దయు భక్తిన్.
క. అమితభుజవీర్యులు మా, యామోఘులు హంసడిభకులు లనువార లని
జ్ఞేయులు పరస్పరస్నే, హాయత్తసుచిత్తులతనియాప్తులధీశా. 110
వ. అయ్యిద్దఱును గౌశికచిత్రసేను లనునామంబులతో మహాసేనాన్వితులై వానికి
వామదక్షిణభుజంబులుంబోలె సర్వసాధనసమర్థులయి వర్తిల్లుదురు మఱి
వరుణునంతియబలవంతుండు పశ్చిమదిఙ్నాథుడు భగదత్తుం డనువాఁడు పాండు
రాజసఖుం డగుటంజేసి నీకు మనంబున భక్తుం డయ్యును భయంబున జరాసంధు
నకు వాక్కర్మంబులం బని సేయుచుండుఁ జేదిపతులలోనఁ బురుషోత్తముండును
వంగ పుండ్ర కిరాతపతులలోనఁ బౌండ్రకవాసుదేవుండును మదీయనామంబులు
దాల్చి జరాసంధుం గొలుతురు ప్రాగ్దక్షిణదిగ్భాగములరాజులు పురుజితుండును
గరూశ కరభ నరక సంకర్షణ సూపహిత మురదంతవక్త్ర సాల్వేయ యవనులును
వానిన సేవింతు రుదీచ్యులయినయష్టాదశక్షత్రకులంబులవారును సర్వపాంచాల

శూరసేన పుష్కర పులింద కళింగ కుంతి మత్స్య దేశంబులరాజులెల్లను దద్భ
యంబునఁ దమతమదేశంబుల విడిచి యున్నవారలు మఱియును. 111

ఉ. ఘోరరణంబులోన నధికుం గృతబంధుజనాపకారు నే
దారుణలీలఁ గంసు నతికేదర్పితుఁ జంపుటఁజేసి యమ్మహా
క్రూరుఁడు గంసుభార్య దనకోకూఁతురు గావున దానిసంతత
ప్రేరణ నా కుపద్రవముఁ గ బెక్కువిధంబులఁ జేసె నీసునన్. 112

క. భూమీశ హంసడిభకులు, నామగధాధీశ్వరుండు గ నమ్ములవ్వీరు ను
ద్దామభుజవీర్యసంపద, తో మూఁడుజగములు నోపుగదురు సాధింపన్. 113

వ. ఆజరాసంధుండును నాయుధనిహతులు గానిహంసడిభకులతో వచ్చి మథురపై
విడిసిన నతివీరు లయినయదువృష్ణి భో జాంధకవరు లష్టాదశసహస్రరథవ్రాతంబు
లతో నేమును సమకట్టి మహాయుద్ధంబు సేయుచునుపాయంబున హంసుండు సమ
రనిహతుం డయ్యె నని డిభకునకుం జెప్పం బంచిన నప్పలుకులు నిక్కువంబ కా
వగచి. 114

చ. అనవరతంబు నిష్టుఁ డగుగహంసుఁడు లేనిజగంబులోనిజీ
వన మది యేల నా కనుచు గ వారినిమగ్నశరీరుఁ డ్రో తుణం
బున డిభకుండు మృత్యుగతిఁ గ బొందె ఘనంబుగ దాని నక్కడ
విని మృతుఁ డయ్యె హంసుఁ డతికోవీరుఁడు దద్గతసౌహృదంబునన్ 115

వ. అట్లు కౌశికచిత్రసేనులు పరలోకగతు లయిన నసహాయుం డ్రై జరాసంధుండు
మగిడి మగధపురంబునకుం జనియె నేమును వానితోడివై రంబు బలవంతం బై న
నమ్మథుర నుండ నొల్లక కుశస్థలంబునకు వచ్చి రైవతకపర్వతంబున ఘనంబు
గా దుర్గంబు నిర్మించికొని భవదాశ్రయంబున సుఖం బున్నవారము. 116

చ. ఖలుఁడు బృహద్రథాత్మజుఁడు గ గర్వితుఁ డ్రై మహిలోనిరాజులం
బెలుకుఱఁ బట్టి తెచ్చి చెఱఁ గ బెట్టి గిరివ్రజ మన్పురంబులోఁ
జొలవక నిత్య మొక్కొకని గ సూనరివ్రోలె వధించి నేమమ్ము
బలిమియు నేర్పడం గడఁగి గ భైరవపూజ యొనర్చు నుగ్రుఁ డ్రై. 117

క. ధరణీశ వాని జంపుడు, నురుతరసామ్రాజ్యవిభవ గ మున్నతితో సు
స్థిర మగు నీకును మఱి భా, సురముగ సమకూరు రాజగసూయము సేయన్.

సీ. రఘుణంబున భగీగరథుఁడు జయంబున, నయోధ్యవనాశ్వుండు గ నత్యుదగ్ర
బాహుబలంబున గ భరతుండు దపమునఁ, గార్తవీర్యుండును గ గరముబుద్ధి
నమ్మరుత్తుండును గ నఖిలసామ్రాజ్యంబుఁ, బడసిరి తొల్లి భూగపాల యిప్పు
డిన్నిగుణంబులు గ నెన్నంగఁ గలపు నీ, కిదియేమి దుర్లభ గ మిద్దురాత్మ
ఆ. డెంత బలియుఁ డయ్యు గ నెంతగర్వితుఁ డయ్యుఁ, దనకతోరదుష్పగతాపమునను

విగతవిభవుఁ డగు వికేవేకవిహీనుల, కైనలక్ష్మి సుచిర కీ మగునె యెందు. 119

భీమసేనార్జునులు ధర్మరాజున కుత్సాహంబు గల్గించుట.

వ. అనిన విని భీమసేనుండు ధర్మరాజున కిట్లనియె. 120

క. ఆరంభరహితుఁ బొందునె, యారయ సంపదలు హీనుఁ కీడయ్యును బురుషుం
డారంభశీలుఁ డయి యక్ష, తారంభుల నోర్చు నెంతకీయధికుల నయినన్. 121

క. కడు నధికుతోడఁ దొడరినఁ, బొడిచిన నొడిచినను బురుషుకీపురుషగుణం బే
ర్పడుఁగాక హీను నొడుచుట, కడిందియె పౌరుషము దానఁ కీ గలుగునె చెపుమా. 122

క. ఈహరికరుణయు నర్జును, సాహాయ్యముఁ గలుగ నీప్రకీసాదమున జగ
ద్ద్రోహు జరాసంధు మహా, సాహసు వధియింతు నుగ్రకీసంగ్రామమునన్. 123

తే. అనఘ యేము మువ్వురమునూఁకీడగ్గ లట్లు,నీమహాయజ్ఞ కార్యంబుకీనిర్వహింతు
మాజరాసంధపశువున కీ నఖిలశాత్ర,వాహుతులఁ జేసి తృప్తుల కీ మగుచు బలిమి. 124

వ. అనిన భీమసేనువిక్రమవచనంబుల కనుగుణంబుగా నర్జునుం డి ట్లనియె. 125

ఉ. భూభుజులక్ జయింపుము విభూతి నొనర్పుము రాజసూయముక్
నాభుజవీర్యవిక్రమగుకీణంబులకుం దగు చున్నయీాధను
ర్లాభము దివ్యబాణకీలాభము శోభిత మైనయీాసభా
లాభము నొండుపాట సఫకీలత్వముఁ బొందునె కౌరవేశ్వరా. 126

క. కులరూపగుణద్రవ్యం, బులు విక్రమవంతునందు కీ భూవిదితము లై
నిలుచు నవిక్రమునకు నవి, గలిగియు లేనిక్రియ నప్రకీకాశంబు లగున్. 127

వ. మఱియు రాజసూయార్థంబుగాఁ బరాక్రమంబున జరాసంధు వధియించి నిఖల
క్షత్రియనిగ్రహణమోక్షణంబు సేయునంతకంకె మిక్కిలియశోధర్మంబు లొం
డెవ్వి యనిన భీమార్జునులపలుకులకు సంతసిల్లి నారాయణుం డి ట్లనియె. 128

క. వెలయ విధిదృష్టనయమున, వలయుఁ బరాక్రమము సేయ కీవసుధేశ్వర య
గ్గల మగుబుద్ధియుఁ గడఁకయుఁ, గలపురుషుల కిదియ చూవె కీకర్తవ్య మిలన్. 129

వ. కావున మేము మువ్వురముఁ గ్రమంబునం బరాక్రమించి యాజరాసంధు డాసి
నదీప్రవాహంబులు వృథోన్మూలనంబు సేయునట్లు క్రమంబున వాని నిర్మూలితుం
జేసెద మద్దురాత్ముండు భూతంబులయం దంతరాత్మయుంబోలెఁ దనయంతరం
బెఱుంగక యేకాంతశీలుఁ డై సుఖం బనుభవించుటంజేసి వానియంతికంబున
కరుగుట యశ్రమం బనిన నారాయణునకు ధర్మరా జిట్లనియె. 130

క. దనుజాహిత నీ కాహవ, మున నెదిరి మహోగ్రదహనకీమునఁ బడియును గా
లనిమిడుతఖ్రాలె నతికో, పనుఁడు జరాసంధుఁ డిట్లు కీ బ్రదుకఁగ నేర్చున్. 131

క. అట్టియతిదారుణత్వము, నట్టియజేయభుజవిక్రకీమాధిక్యము వాఁ
డిట్టిక్రియఁ బడసె నాతని, పుట్టినవిధ మెట్లు చెప్ప కీపొలుపుగ నాకున్. 132

వ. అని యడిగినధర్మరాజునకుఁ గృష్ణుండిట్లనియె. 133

సీ. అతిసమర్థుండు బృహద్రథుం డనువాఁడు, మగధాధినాథుఁ డుర్వీసురేంద్రదూరుఁ
డష్టౌహణీక్షితికయంబుబలంబునఁ, బరుల నోడించినబలిమివాఁడు
కాశిరా జనువానిఁగాదిలికూఁతులఁ, గవలవారల నతికాంతిమతుల
నమరంగఁ బెండ్లియై సమమైనప్రీతి న, య్యిరువురయందు భోగేచ్ఛ సలిపి

తే. యం దపత్యంబు వడయుదు నని తలంచి,విప్రమునిదేవపూజల వివిధవిధులఁ
బుత్రకామేష్టులను నొండుపుణ్యకర్మ, యుక్తులను జేసి పడయంగ నోప కలసి.

వ. పుత్త్రుఁడు లేనివిభవంబు లన్నియు నేల యని నిర్వేదించి పత్నీద్వయసమేతుం
డయి వనంబున కరిగి. 135

ఉ. ఆవిపినాంతరంబున నిరంతరనిష్ఠ ననంతమోక్షకాం
క్షావిధి నొక్కబాలసహకారమహీజముక్రింద నుజ్జ్వల
త్కావకతేజుఁ డై తపము నేవాయక చేయుచు నున్నధన్యుఁ గా
క్షీవతుఁ గాంచె గౌతము నకల్మషమానసుఁ జండకౌశికున్. 136

క. ధరణీశ్వరుఁ డమ్మునివరుఁ, బురాతనమునిఁ నిరాశుఁ బుణ్యాత్మ నిరం
తరకృతనియమసపర్యా, వరివస్యుం డగుచు భక్తి వడలక కొలిచెన్. 137

వ. ఇట్లుపాస్యమానుం డయి చండకౌశికుండు బృహద్రథునకు మెచ్చి నీ కిష్టంబు
చెప్పు మిచ్చెద ననిన వినయవినమితోత్తమాంగుం డయి వాఁ డిట్లనియె. 138

ఉ. సంతత మైనసర్వసుఖసంపద గల్గియు దానికిం దగఁ
సంతతి లేమిఁ జేసి యది నేసర్వము హేయమకాఁ దలంచి ని
శ్చింతుఁడ నై ధృతిం దపము నే సేయఁగ వచ్చితిఁ బుత్రజన్మ మై
నంతన యేను మీదయఁ గృతార్థతఁ బొందుదు సన్మునీశ్వరా. 139

వ. అనినం గరుణించి మునివరుండు పరమధ్యానముకుళితనయనుం డై యున్నంత.

క. పవనవిధూతము శుకచం, చువిలూనముఁ గాక యొక్కచూతఫలం బ
య్యవనిజముననుండి ముని, ప్రవరుపృథూత్సంగతలముపై వడిఁ బడియెన్. 141

వ. దానిం బుచ్చికొని యభిమంత్రించి చండకౌశికుండు బృహద్రథున కిచ్చి యీఫలం
బువలన నీ కొక్కపుత్త్రుం డుద్భవిల్లు నని చెప్పిన నాతండును గృతార్థుం డై
క్రమ్మతి నిజపురంబునకు వచ్చి తనయిద్దఱుభార్యలకు నప్పండు సమంబుగా
విభాగించి పెట్టినం దత్ఫలోపభోగంబున నయ్యిద్దఱు గర్భిణు లయినఁ బదియగు
మాసంబున నొక్కనాఁటిరాత్రియందు వారలకు. 142

క. ఒకొక్కకన్నును జెవియును, జెక్కును జను బొడ్డు మూఁపుఁ జేలు వగుచేయున్
బ్రక్కయుఁ గుఱువును గాలును,నక్కజముగ మనుజశకలమై యుదయించెన్.

క. అవ్వానిసిప్రయ్యలు గని, యవ్వుదితలు వెఱచి వీని కీ నాత్మజుఁ డని నె
య్యవ్వున నెట్టులు సూపుదు, మి మ్మనుజేశ్వరున కనుచు నెంతయులజ్జన్. 144

వ. వీని నెవ్వరును నెఱుంగ కుండ వెలుపల వైచి రండని తమదాదులం బంచిన నప్పుడు వార లారెండుప్రయ్యలుం గొనిపోయి రాజగృహద్వారతోరణసమీపం బునఁ జదుకంబునొద్ద నొక్కచోట వైచి పోయిన నచ్చదుకంబున నుండెడురా క్షసి జర యనునది వాని బలియకా వగచి పఱతెంచి.

ఆ. ఎత్తికొని చనంగ నీని మ్మగునట్లుగా, మెదలు చున్నప్రయ్య లీ లదిమి రెంటిఁ
గూడఁబెట్టి నవియుఁగూడి యొండొంటితోఁ,జక్కనంటి రెండునొక్కఁ డయ్యె.

క. ఆరాక్షసి కెత్తికొనఁ, భారముగా వజ్రకఠినబంధురతనుఁ డై
ధీరుఁడు బాలకుఁ డేడ్చె మ, హారవమున దానిచేతు లాడక యుండన్. 147

వ. అబ్బాలకురోదనధ్వని విని యంతిపురంబున నున్నముదుసలియవ్వ లెల్లం బఱ తెంచి మహాహార్షంబుతో వాని నెత్తికొని రట్టిసంభ్రమం బెఱింగి బృహద్రథుండు వచ్చి తేజోధికుం డయి తామ్రతలముష్టిం దనముఖపద్మంబునం బెట్టికొని దిక్కు లు సెలంగ నేడ్చు చున్నకొడుకుం జూచి కృతార్థీకృతలోచనుం డయ్యె నట్టియ వసరంబున నారాక్షసి గామరూపిణి గావున మనుష్యస్త్రీరూపధారిణి యయి య మ్మగధరాజున్న కిట్లనియె.

తే. ఏను జర యనురాక్షసి నీ నిప్పరమున,చదుకమును బాయ కుండుదు నీ సంతతంబు
నీకు నిష్టంబు సేయంగ నెమ్మితోడఁ, గోరు చుండుదు నది సమకూరె నేఁడు.

వ. నీయిద్దఱుదేవులకు నుద్భవిల్లినయిమ్మనుష్యశకలంబులు రెండును నీచాదులు దెచ్చి యిచ్చదుకంబు నొద్ద వైచి పోయిన నేను వానిం గూడఁ బట్టుదు నప్పుడ వజ్రఘనఘటితశరీరుం డై యిక్కమారుండు మేరుగిరిశృంగంబునుంబోలె నా కెత్తికొన నశక్యుం డయ్యె వీని నొప్పగొను మనిన విని బృహద్రథుండు ముదిత హృదయుం డయి దాని కిట్లనియె.

ఉ. ఇచ్చకు వచ్చుపూజనల నీ నెంతయు సంతస మంది తొల్లి నా
కిచ్చె మునీశ్వరుండు దయ నీ నిత్తనయుఁ డటి యిప్డు నెమ్మితో
నిచ్చితి వీవు రాక్షసివె యిక్కుల మెల్లను నుద్ధరింపఁగా
వచ్చినపుణ్యదేవతవు నీ వారిరుహాయతచారులోచనా.

వ. అని దాని నతిప్రీతిం బూజించి కొడుకు నెత్తికొని దేవీద్వయంబునకు నిచ్చి జర యనురాక్షసిచేత సంధింపంబడినవాఁడు గావున జరాసంధుం డనుపే రిడి పురం బట్టశోభనంబు సేయించి యారాక్షసి కేఁటఁట మహోత్సవంబు సేయించుచుం గొడుకు నతిగారవంబునం బెంచిన.

క. ఈహితవిధానముల లో, కాహితదుస్సహనతేజుఁ డయి వాఁడు మహో
త్సాహముతో వర్ధిల్లె ఘృ, తాహుతులఁ బ్రవృద్ధి నొందు నగ్నియపోలెన్. 153

జరాసంధునియొద్దకుఁ జండకౌశికుండు వచ్చుట.

వ. ఇట్లు జరాసంధుండు వెరుఁగుచున్నఁ గొండొకకాలంబునకు నొక్కనాఁడు చండ
కౌశికుం డందులకు వచ్చిన నతిముదంబుతోఁ బుత్ర కళత్ర మిత్ర భృత్యామా
త్యసహితుం డయి బృహద్రథుం డెదురువోయి యమ్మునీంద్రునకు నమస్కరించి
తోడ్కొని వచ్చి యుచితాసనంబున నునిచి యడుగులు గడిగి యర్ఘ్యపా
ద్యాదివిధులం బూజించి తనరాజ్యంబుతోడ సర్వస్వంబును నివేదించి కొడుకుం
జూపినం జూచి సంతసిల్లి మునివరుం డిట్లనియె. 154

క. జర యనురాక్షసి నీకుం, గర ముపకారంబుసేసె ఘనముగ దీనిన్
ధరణీశ యే నెఱింగితి, నిరుపమనిరతిశయయోగనిష్ఠితబుద్ధిన్. 155

వ. ఇక్కుమారుండు గుమారునంతియశక్తిసంపన్నుండయి త్రిపురాంతకు నంతకహా
రుం బరమేశ్వరుం దనకు సన్నిహితుం జేయు నెంతబలవంతు లయ్యును వైరివీరులు
వీనిం దాఁకి యగ్నిఁ దాఁకినశలభంబులుంబోలె నడంగుదురు గరుడునిగతి నన్యవి
హగంబు లనుగమింప నోపనియట్లు మానవులు వీనివీర్యంబు ననుగమింప నోప
రు తేజస్వులలోన నాదిత్యుండు వెలుంగునట్లు వీఁడు మూర్ధాభిషిక్తులలోన మిగిలి
వెలుంగు నదీరయంబులు మహాపర్వతంబుల భేదింప నోపనియట్లు దివ్యాస్త్రంబు
లు వీని దేహంబు భేదింప నోపవు సముద్రంబు నదులం జొరొనునట్లు వీఁడు పర
మహీపతులసంపదలు సేరొను నని జరాసంధుసామర్థ్యంబు సెప్పి చండకౌశికుం
డరిగిన. 156

క. తనయుని నభినవయౌవను, ననుపము నభిషిక్తుఁ జేసి యవనీభర మా
తనిఁ బూన్చి సభార్యుం డయి, యనఘు తపోవనమునకు బృహద్రథుఁ డరిగెన్.

వ. ఆజరాసంధుండును నాయుధనిహతులు గానిహింసడిభకులు దనకు సహాయులుగా
నపరాజితం బయినపరాక్రమంబునం బరచక్రపతుల భంజించుచు. 158

చ. అయనవిహీనుఁ డౌసవితృకనట్లు విఖండితపటుతిద్వయుం
డయినఖగేంద్రునట్లు మఱి హింసుఁడు నాడిభకుండు నంతక
ప్రియగతు లైన నిద్దు గతగర్వమునన్ మగధేశ్వరుండు ని
శ్చయమతి నున్నవాఁడు నిజసంప్రియకాలవిశంకితాత్ముఁ డై. 159

ఉ. అమ్మగధేశు నుగ్రబలు నాయుధయుద్ధమునన్ జయింపఁగా
నిమ్మహి నోప రెవ్వరు నుమేశ్వరుఁ డట్టివరమ్ము వానికిన్
నెమ్మిన యిచ్చెఁ గావున వినీతుఁడు వాయుసుతుండు మల్లయు
ద్ధమ్మున నోర్చు నాతని నుదగ్రమహాభుజశక్తి యేర్పడన్. 160

క. బలిమిమెయిఁ బార్థురతోఁ, బలమును బవనసుతుబాహుఁబలమును నాని
ర్మలనీతిబలము నీకుం, గలుగ నసాధ్యంబు గలదె కౌరవనాథా. 161

చ. తడయక యేఁగి నీతిబలఁదర్పము లొప్పఁగ వాని డాసి క
వ్వడియును నేను భీముఁడు నఁవశ్యముఁ బోర బృహద్రథాత్మజుం
గడిఁదిరిపుఁ జయింతుము జగన్నుత న న్నెద నమ్ము దేని ని
ల్లడ యిము భీము నర్జును నఁలంఘ్యబలాఢ్యుల నావశంబునన్. 162

వ. అని నిశ్చయించి పలికిన నారాయణుని విజయశ్రీవిభాసితముఖు లైనభీమార్జునులం
జూచి సంతుష్టాంతరంగుం డయి ధర్మతనయుం డిట్లనియె. 163

చ. ప్రియహితసత్యవాక్య యరిభీషణ కృష్ణ భవన్ని యోగసం
శ్రయమున నున్నమా కధికశత్రుజయం బగు టేమి పెద్ద ని
శ్చయముగ నింక మోక్షితుల సర్వమహీశులు నిమ్మహోధ్వర
క్రియయును సిద్ధిఁ బొందెన యఁకిల్బిషకీర్తి వెలుంగు చుండఁగన్. 164

క. ధరణీధర సర్వగుణా, కర కరుణానిరత సర్వకాకార్యకధురం
ధర నినుఁ బడసినమాకును, హరివిక్రమ పడయ రానియవియుం గలవే. 165

వ. అని సంతోసిల్లి మఱియు నాత్మగతంబున. 166

క. నయనములు నాకుఁ బవనత, నయవిజయులు మనము కమలనాభుఁడు వీరిం
బ్రియహితులఁ బాసి నిమిషం, బయినను నెట్లుండ నేర్తు నవిచేష్టుఁడ నై. 167

వ. అయినను నాహృదయంబు గరంబు హృద్యం బగుచున్నయది కృష్ణార్జునులం దలం
చినవాఁడికి శ్రీవిజయంబు లగు ననిన నమ్మహాత్ములఁ దనకు సహాయులఁగాఁ బడసినభీ
మసేనునకు శ్రీవిజయంబు లగుట యేమిసందేహం బని నిశ్చయించి మీకుఁ గార్య
సిద్ధి యయ్యెడు మరుగుం డని పంచిన. 168

క. ఘోరరిపుఁ జంప నరిగెడు, వీరుల వార్ష్ణేయపాండవేయుల సింహా
కారులఁ జూచి మనంబున, ధీరుఁడు ముద మొంది నయ్యుధిష్ఠిరుఁ డంతన్. 169

కృష్ణభీమపార్థులు జరాసంధుఁ జంపఁ బోవుట.

వ. కృష్ణభీమపార్థులు కృతకస్నాతకు లయి చని యేకపర్వత ప్రభవంబు లైనకాల
కూట శోణ గండకీ సదానీరంబు లనునేఱుల లంఘించి సరయూనదియునుం బూ
ర్వకోసలమిథిలదేశంబులును గంగయుం గడచి పూర్వాభిముఖు లయి నిత్యప్ర
యాణంబుల నమ్మగధదేశంబు సొచ్చి గోరథం బనుపర్వతం బెక్కి. 170

చ. ఉరుతరహర్మ్యమాలికల నొప్పుగిరివ్రజ మన్పురంబుఁ గాం
చిరి నవసౌరభప్రసవచిత్రవనావళి గల్గుదాని నె

వ్వారికి దురాసదంబు లగు వజ్రమయోన్నతవప్రచారుగో
పురములదాని నయ్యలకఁ బోలెడుదాని మహార్థసంపదన్. 171

వ. కని దానియపూర్వరామణీయకసమృద్ధి కచ్చెరుపడి యచ్యుతుండు భీమార్జునుల కిట్లనియె. 172

క. గోరథమును బుషభము వై, హారము బుపిగిరియుఁ జైత్యకాద్రియు ననఁగా
భూరిగిరు లేను దీనికి, శూరభటులువ్రాలెఁ గాచి చిట్టును నుండున్. 173

వ. దానసచేసి యిప్పురంబు గిరివ్రజంబు నాఁ బరఁగె నిందుఁ దొల్లి గౌతముం డాశ్రీ
నరియనుశూద్రయందుఁ గాఱీవాదుల సృజియించె నట్టిగౌతమాను గ్రహంబునను
నీదుర్గబలంబుననుంజేసి యిమ్మాగధుల నెవ్వరును జయింప నోపరనుచుఁ దద్ద్వారం
నం బురంబు సొర నొల్లక చైత్యకగిరిశృంగంబున కరిగి యం దున్నమూఁడుభేరు
లం జూపి తొల్లింటిమాగధులు మానుషాదం బనుబుషభంబు వధియించి దాని
చర్మంబున వీసి నిర్మించి రివి యిప్పురంబు వింతవారు చొచ్చునప్పు డమ్మునిశక్తిం
జేసి మ్రోయు ననిన. 174

ఉ. దారుణవజ్రచారుభుజదండములన్ బలవద్విచారగం
భీరులు ధీరులాకృతుల భేరులు మూఁటిని వ్రచ్చి చైత్యక
స్థారనితంబదేశమును భగ్నము సేసి గిరివ్రజంబు న
ద్వారమునందుఁ జొచ్చి రతిగర్వితులాయదుకారవోత్తముల్. 175

క. ఘోరాకారులు మాలా, కారగృహంబులకు గంధికగృహంబులకుం
దా రరిగిమువ్వురు బలా, త్కారంబునఁ గొనిరి పుష్పగంధము లొప్పన్. 176

వ. అందు మాల్యాలంకృతమాళులుఁ జందనాగరురూషితహస్తులు విస్మయమాన
మాగధనిరీక్ష్యమాణులు నయి రాజమార్గంబు గదియం జని యనవరతంబు
ను బ్రాహ్మణులకు సుప్రవేశం బగు చున్నజరాసంధుమందిరంబు గోవాసంబు
హివవత్సింహంబులు సొచ్చునట్లు యాదవపాండవసింహంబులు సొచ్చిన. 177

జరాసంధుఁడు కృష్ణభీమసేనార్జునుల కెదురువచ్చుట.

ఆ. అర్ధరాత్ర మయిన నభ్యాగతద్విజ, స్నాతకులకు నెదురు కొసని కరంబు
భక్తిఁ బూజ లిచ్చు పరమవ్రతుం డప్పు, డెదురు వచ్చి వారి కిట్ట మెసఁగ.

క. ధీయుతుఁ డయి మధుపర్కము, సేయఁగ సమకట్టి దానిఁ జేకొనని మహో
పాయులగర్వంబు నభి, ప్రాయంబు నెఱింగి మగధపతి యిట్లనియెన్. 179

తే. స్నాతకుల రేనిఁబూవులుఁ జందనంబుఁ, జను నె బలిమిమైఁగొనితాల్పుఁ జైత్యకాద్రి
తటముమీరిట్లువ్రచ్చిదోర్దర్పమెసఁగఁ, జలుకనద్వారమునఁబ్రోలు సొరఁగఁజన్నె.

వ. మఱియు నాకాంక్షించినమధుపర్కంబు ప్రతిగ్రహింప నొల్లమి యిది యేమి మీర
లు వేషధారుల కా వలయు మీవేషంబున బ్రాహ్మణత్వంబును మహాసత్త్వదీర్ఘ

బాహుపృథులవక్షోలక్షణంబుల క్షత్త్రియత్వంబును బ్రకాశించు చున్నవా
రనిన వానికి నారాయణుం డిట్లనియె. 181

క. స్నాతకులు పుణ్యకర్మ, నాతను లగు చున్న బ్రాహ్మణక్షత్త్రియవి
ట్జాతులయందును క్షత్త్రియ, జాతిస్నాతకుల మేను గ జనవినుతమతిన్. 182

వ. ద్వారంబున మిత్రనివాసంబును నద్వారంబున నమిత్రనివాసంబును జొచ్చుట
యిది బాహువీర్యసంపన్న లయినక్షత్త్రియులకుం గర్తవ్యంబు మతి గంధమా
ల్యంబులయందు లక్ష్మి యుండుం గావున బలాత్కారంబున గంధమాల్యంబులు
గొంటిమి నీయందుల మాకు నొండుకార్యంబు గలుగుటంజేసి నీయిచ్చునర్ఘ్యం బు
గొన నొల్ల మనిన జరాసంధుం డిట్లనియె. 183

ఆ. మీరు నాకు నేను గ మీకు నెన్నండు ము, న్నహితమాచరించి గానదియు లేదు
మీకు నేల నే నగమిత్రుండ నైతి ని, రాగసుండ సద్గుణాన్వితుండ. 184

క. సురమునివరులకు వసుధా, మరులకు భక్తుండ నుత్తగమక్షత్త్రకులా
చరితుండ ననిన నవనీ, ధరుఁ డమ్మగధేశ్వరునకుఁ గ దా ని ట్లనియెన్. 185

క. కులరక్షార్థ మఖిలనృప, కులోద్వాహనియోగమున నగకుంఠితశత్రు
ప్రళయవిధాయుల మయి యిం, దులకుఁ వచ్చితిమి దుష్టగదూషణబుద్ధిన్. 186

సీ. కడఁగి యత్యుత్తమక్షత్త్రియచరితంబు, నందు వర్తిల్లుదు గ నంటి జనుల
కెవ్వరి కెన్నండు గ నెగ్గొనరింప నే, నంటి సత్క్షత్త్రియు గ లవని నొరులు
నీయట్లు క్రూరు లై గ నృపతులఁ జెఱఁ బెట్టి, పశువధించుచుఁ బశుగపతి నుమేశు
వరదుఁ బూజించినగవారును గలరె ము, న్నింతకు నగ్గలం గ బెద్ది యెగ్గు

ఆ. కారణంబు లేక గ దారుణం బగుసాధు, హింస సేయుకుజనుఁ గ డొల్లవారి
క ప్రియుండ కాక గ యప్రియులక్షణం, బొండు గలడె తలఁప గ నుత్తములకు. 187

వ. నిర్దయుం డై సవర్ణుండు నిర్దోషులై నసవర్ణుల వధియించునంతకంటె మిక్కి లిపాతకం
బొం డెద్ది నీయట్టిపాపకర్మ ను పేక్షించిన నఖిలధర్మరక్షణక్షముల మైనమమ్ముఁ ద
ప్పాపంబు వొందు నని పాపభయంబున నిన్ను నిగ్రహింప వచ్చితిమి నాకంటె
నధికుం డై నక్షత్త్రియుండు లేఁ డని గర్వించి యెరుల నవమానింప వలవదు. 188

క. అవినీతు లయి మహోత్కుల, కవమానము సేసి మును జగయద్రథ దంభో
ద్భవ కార్తవీర్య లనువా, రవజితు లయి రొరులచే మగహాఁటు లయ్యున్. 189

తరలము. అతులవిక్రమసంపదక్ రణగయజ్ఞదీక్షితు లై రిపు
ప్రతతి నోర్చినవీరు లుగ్రతగపంబు సేసినవారు స
ద్గతికిఁ బోదురు గాక యి ట్లపగకారదారుణవృత్తి ను
ద్ధతిని భైరవపూజ సేసిన గ దాన సద్గతి గల్గునే. 190

తరలము. చెడకు నావచనంబు సేయుము నీ చెచ్చెరఁ ధరణీశులఁ
విడిచి పుచ్చుము నేను గృష్ణుఁడ నీ వీఁడు భీముఁడు వాఁడు గ
వ్వడి భవదృతదారుణం బనునీవహ్ని యార్పఁగ నున్నయి
కడిఁదివీరులు వీర లిద్దఱు నీ గర్వితుల్ గురుసింహముల్. 191

క. కడుఁ గ్రూరుఁడ వయి నృపతుల, విడువనినాఁ డాజిఁ బొండనీవేయులు నీయు
కడఁచి భుజశక్తి యేర్పడ, విడిపింతురు గడిమి నిఖలనీవిషయాధిపులన్. 192

వ. అనిన విని జరాసంధుండు సటాసముత్పాటనకుపితకుంజరవై రియుంబోలెఁ గడు
నలిగి పటుకుటిలభ్రుకుటిఘటితనిటలుం డగుచుఁ బురుషోత్తమున కిట్లనియె. 193

క. అమితపరాక్రమమున నా, క్రమించి పరనృపుల నోర్చి నీ గర్వించుట దో
సమె యిది సత్క్షత్రియధ, ర్మము యే నెప్పుడుఁ బరాక్రమవ్రతుఁడ నిలన్. 194

క. దేవార్థముగాఁ దెచ్చిన, యీవసుధాధిపుల నేల నీ యే విడుతుఁ బ్రతా
పావజితరిపుఁడఁ గావున, నీవెఱుఁగవె తొల్లి ధారుణీధర నన్నన్. 195

సీ. సమకట్టి సైన్యంబు నీ సైన్యంబుతోఁ గొండెఁ, దొడరి మీమువ్వురఁ దోడఁ గొండె
నిద్దఱితోఁ గొండె నీ నెక్కటి యొక్కని, తోఁ గొండెఁ బొడిచెద నీ దోర్బలమున
నేయాయుధంబున నీ నెమ్మెయిఁ బోరంగ, నిష్ట మయ్యెడి యుత్సనీహింపుఁ డనిన
నొక్కనితోఁ బల్వు నీ రుద్ధతు లయి పూని, యుద్ధంబు సేయుట నీ యుచిత మగునె

ఆ. యధిక బాహుబలుల నీ మయినమీమువ్వుర, యందు నొక్కరుని మనీహాబలాఢ్యుఁ
గోరికొనుము వాఁడు నీ ఘోరాజిలోఁ నిన్ను, మొనసి మల్లయుద్ధనీమున జయించు. 196

క. అనినమురవై రిపలుకులు, విని బార్హద్రథుఁడు భూరినీవీర్య మరున్నం
దనుఁ గోరికొనియె నీతం, డని నెన యగు నాకు ననుచు నీ నతిదర్పితుఁ డై. 197

వ. ఇట్లు జరాసంధుండు భీమసేనుతోఁ మల్లయుద్ధంబు సేయ నిశ్చయించి తనతనయు
సహదేవుని రాజ్యంబున కభిషిక్తుం జేసి పురోహితకృతస్వస్త్యయనుం డై. 198

ఆ. బలియుఁ డపుడు వెండ్రునీకలు పాచి ముడిచి గం, ఱెసఁగఁ దాల్చి వీరనీరసికవృత్తి
నుద్ధతుండు మల్లనీయుద్ధప్రసాధనం, బమర నిలిచె వేడ్క నీ నమితబలుఁడు. 199

వ. భీమసేనుండును వానికి నక్కజంబుగా మల్లయుద్ధసన్నద్ధుం డయి ప్రతిభటించి
నిలిచె నంత. 200

భీమసేనజరాసంధులమల్లయుద్ధము.

మ. సమసత్త్వాతిశయుల్ వృకోదరజరానీసంధుల్ మహోద్యత్పరా
క్రమ మొప్పం గడు నల్గి యొండొరులఁ జుట్టుల్కొం దాఁకి రన్యోన్యదు
ర్దమదోర్దండపటుప్రహారజనితనీధ్వానంబు బ్రహ్మాండభాం
డము నిండన్ లయకాలదండధరచండోడుతో భమో నా జనుల్. 201

క. కర్షితరిపు లనోన్యా, కర్షణసంకర్షణాపనీకర్షణముల సా
మర్షు లయి పెనఁగి రాహవ, హర్షంబునఁ బవనసుతబృహద్రథపుత్త్రుల్. 202

క. వ్యాయామకర్కశస్థిర, కాయులయుద్ధము భయానకంబయ్యె మహో
గ్రాయసపరిఘాయితకరి, నాయతభుజదండదారుణాఘాతములన్. 203

చ. అతులబలుల్ పరస్పరజయార్థులు పార్థివపుంగవుల్ మరు
త్సుతమగధేశ్వరుల్ సమరశూరులు దారుణలీల బోరి రూ
ర్జితభుజదర్ప మేర్పడగ సింహగజేంద్రములట్లు వజ్రప
రత్వములయట్లు ఘోరతరవాసవవృత్రులయట్లు నిద్దఱున్. 204

వ. ఇట్లు కార్తికమాసంబునం బ్రథమదివసంబునం దొడంగి భీమజరాసంధు లెడ
యుడుగక యొండొరులం బట్టియు విడిచియుఁ దాచియుం ద్రోచియు మహాయు
ద్ధంబు సేయుచుం ద్రయోదశినాఁడిద్దఱుం గిట్టి మల్లయుద్ధకౌశలం బేర్పడం బెనం
గునెడఁ జతుర్దశినాఁటిరాత్రియందు జరాసంధునతిశ్రాంతభావం బుపలక్షించి
యధోక్షజుండు భీమున కిట్లనియె. 205

చ. విరహితసత్త్వుఁ డయ్యెఁ బ్రతివీరుఁడు వీని నశేషధారుణీ
శ్వరనికరాపరాద్ధు నతిసాహసికున్ వధియించి నీభుజ
స్థిరత యెలర్ప నయ్యనిలదేవుబలంబును నీబలంబు భా
సురముగ మాకుఁ జూపుము విశుద్ధయశోనిధి మారుతాత్మజా. 206

వ. అని ప్రబోధించిన నమ్మనిలతనయుం డనిలదేవునిం దలంచి తత్ప్రసాదంబున నధికస
త్త్వసమేతుం డై. 207

ఉ. ఆతనిఁ బట్టి యెత్తి నిహతాహితపీరుఁడు వానిముక్కునన్
వాతను గర్ణరంధ్రముల వారక శోణితధార లొల్కఁగా
వాతసుతుండు వీఁచె శతవారము లుద్ధతచండవాతసం
ఘాతవివర్తమానతృణఖండసముం డగు చుండ మాగధున్. 208

క. వెఱచఱవఁ బట్టికొని వడిఁ, జఱచి జరాసంధుసంధిసంధులయెమ్ముల్
వీఱిచి వధియించి యార్చెను, వఱలఁగ భీముండు భువనవలయం బద్రువన్.

చ. అవనితలంబు వ్రస్సెనొ హిమవాచలశృంగము వ్రయ్య లయ్యెనో
శ్రవణవిదారణం బయినశబ్దము దా నిది యేమియొక్కొ భై
రవ మయి విన్చె నంచును బురంబునవారు భయంబు వొంది రం
దువిదలగర్భముల్ గలఁగె నొనుక్కుడఁగెఁ మగధేశుసైన్యముల్. 210

వ. ఇట్లు భీమసేనుండు జరాసంధుఁ జంపి వాని వధియించుట జగద్విదితంబుగాఁ దదీ
యగృహద్వారతోరణసమీపంబునం దత్కళేబరంబు వైచిన నది సర్వజనభయం
కరం బయి యుండె నంత నాదిత్యోదయంబున. 211

సీ. గరుడధ్వజుం డప్డు కరుణాసమేతుఁ డై, యమ్మాగధుల కెల్ల నభయ మిచ్చి
మొగి జరాసంధుచే నిగృహీతు లయి యున్న, పృథివీపతుల విడిపింపి చెఱలు
మోక్షితు లైనసగర్వక్షత్రియులచేత, సంశుద్ధరత్నపుంజములఁజేసి

పూజితుం డయి తనతేజంబు వెలుఁగంగ, సహదేవు నజ్జరాసంధతనయు
ఆ. నోడ కుండు మని తగుదున్నతరాజ్యంబు, నందు నిలిపి హృదయహారివివిధ
రత్నరాజిసుందరం బైనమగధేశు, రథముఁ దేరఁ బనిచె రమణతోడ. 212
వ. తొల్లి తారకాసురసంగ్రామంబున నింద్రారూఢం బయినదాని నింద్రువలన
వసు వనురాజు వడసె వానివలన బృహద్రథుండు వడసె నని తద్దివ్యరథ
ప్రభావంబు సెప్పుచు భీమార్జునసమేతుం డయి యారథం బెక్కి చక్రధరుం డఖి
లరాజచక్రంబుతో నింద్రప్రస్థగమనోన్ముఖుం డయి గరుడునిం దలంచుడుఁ
దత్క్షణంబ. 213
క. అనలప్రభాభిశోభిత, ఘనతరతనుదీప్తి లొప్పఁగా వచ్చి వడిన్
వినతాతనయుఁడు వినయా, వనతోరుశిరస్కుఁ డయ్యె వనజాక్షునకున్. 214
వ. ఇట్లు వచ్చినవైనతేయు నతిప్రీతిం దద్దివ్యరథసారథ్యంబునందు నియోగించి మనో
వాయువేగంబునం గృష్ణభీమవిజయు లింద్రప్రస్థపురంబు ప్రవేశించి రంత. 215
మ. జనసంత్రాసకరున్ బలోద్ధతు జరాసంధున్ మదాంధున్ రణం
బున భంజించెఁ బ్రభంజనాత్మజుఁడు భూభుగ్వీరులం దన్నిరో
ధననిర్ముక్తులఁ జేసె నింకఁ జతురంతక్ష్మోణికిన్ ధర్మనం
దనసామ్రాజ్యము పూజ్య మయ్యె ననిమోదం బంది రుర్వీజనుల్. 216
క. ఆయుధనిహతుఁడు గాని య, జేయు జరాసంధు భీమసేనుఁడు విజయ
శ్రీ యెసఁగ నోర్చెఁ గాక, త్యాయతభుజశక్తి నొరుల కేకలవిమై యంచున్. 217
క. పురజను లాశ్చర్యంబునఁ, గర మనురాగమునఁ బరమకౌతుకమునఁ జూ
చిరి బోరన వచ్చి వృకో, దరచామోదరసురేంద్రసుతనయులఁ బ్రీతిన్. 218
వ. కృష్ణభీమవిజయు లిట్లు విజయవిభాసితు లయి వచ్చి ధర్మరాజునకు మ్రొక్కి
జరాసంధుబంధనంబువలనం దమచేత మోక్షితు లైనమహీపతుల నెల్లం జూపిన.
క. సవినయనతోత్తమాంగుల, నవనీశుల నండజను యథార్హప్రియగౌ
రవమునఁ బూజించి కురు, ప్రవరుఁడు దద్దేశములకుఁ బరువడిఁ బంచెన్. 220
వ. నారాయణుండును ధర్మరాజు వీడ్కొని తద్దివ్యరథారూఢుం డయి ద్వారవతీ
పురంబున కరిగె నంత. 221
చ. భరతకులైకభూషణుఁడు భాసురతేజుఁడు ధర్మనందనుం
డనుభుజవిక్రమంబున జయోన్నతిఁ బోల్పఁగ వీరు లోకపా
లుర యని భీముఁ బార్థు నకులున్ సహదేవునిఁ బంచెఁ దూర్పు ను
త్తరమును బశ్చిమంబు మఱి దక్షిణముం వరుసన్ జయింపఁగన్. 222
వ. ఇట్లు పంచిన నలువురు నపారచతురంగబలసమేతు లై నాలుగుసముద్రంబులపై
నడచునపూర్వసముద్రంబులుంబోలె నాలుగుదిక్కులపై నడచి రనిన విని జనమే
జయుండు వైశంపాయనున కిట్లనియె. 223

క. నరనుతు లయ్యెదిక్కు ల, కరిగి మహీపతులచేత నరి గొని ధనముల్
దెరలఁగఁ దెచ్చినమార్గముఁ, బరువడి నెఱిఁగింపు నాకుఁ బరమమునీంద్రా. 224

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 225

అర్జునుం డుత్తరదిగ్విజయంబు సేయుట.

సీ. అగ్నిదత్తం బైనయద్దివ్యరథ మెక్కి, గాండీవధరుఁ డతిఘోర్మసమయ
ఘర్మాంశుఁడునుబోలెఁ గౌబేరదిగ్విజ, యార్థ ముగ్రప్రతాపాగ్ని వెలుఁగఁ
జని పులిందావనీశ్వరు నోర్చి ప్రతివింధ్యుఁ, డనువాని నోడించి యశ్రమమున
మఱి యఖిలద్వీపమండలేశుల నెల్ల, వశవిధేయులఁ జేసి వారు దన్ను
ఆ. భక్తిఁ గొలిచి రాఁగఁ బ్రాగ్జ్యోతిషంబుపై, విడిసెఁ దత్పురమునఁవిభుఁ డనంత
బలముతోడఁ బన్ని భగదత్తుఁ డెదిరెంచి, విజయుఁ దాఁకె సమరవిజయకాంక్షఁ.

వ. ఇట్లు శబరసాగరానూపవాసు లైనయోధవీరులతోఁ బన్ని భగదత్తుండు పా
ర్థుతో నెనిమిదిదివసంబులు మహాయుద్ధంబు సేసి తదీయబాణభగ్నరథుం డై
పార్థున కిట్లనియె. 227

క. ఏ నింద్రసఖుఁడ నీవును, భూనాథ సురాధినాథపుత్త్రుండవు నీ
తో ననిసేయుట యుచితమె, యే నోడితిఁ జెప్ప మెద్ది నీయిష్టము నీకున్. 228

వ. దానిన చేయుదు ననిన విని భగదత్తునకుఁ బార్థుం డిట్లనియె. 229

క. కురువిభుఁడు రాజసూయా, ధ్వర మొనరింపం గడంగె ధర్మజుఁడు నిరం
తరధర్మశీలుఁ డాతని, కరి వెట్టుము రమ్ము ప్రీతి నమ్ముఖమునకున్. 230

వ. అని యాభగదత్తుచేత నపరిమితధనరాసులు గొని ధనదదిశాభిముఖుం డయి ధనం
జయుం డరిగి. 231

క. అతులచతురంగసేనా, యుతుఁ డంతర్గిరిబహిర్గిరోపగిరులభూ
పతులఁ గని నోర్చి శౌర్యో, న్నతిఁ గొనియెను వారిచేత నానాధనముల్. 232

వ. మఱియు నులూకదేశాధిపతి యగుబృహద్బలుఁ బరాజితుం జేసి యుత్తరోలూ
క వామదేవ మోదాపుర సుదామ సుసంకులంబు లనుదేశంబులరాజుల జయిం
చి దేవప్రస్థంబున సేనాబిందు నోడించి విష్వగశ్వుం డనురాజు విక్రమం బడం
చి పార్వతేయులగర్వం బుడిపి బర్బర శబర తురుష్కపతుల వశగతులం జేసి
మాళవ పౌండ్రకాశ్మీర త్రిగర్త లోహిత సుధన్వ గాంధార కాంభోజ కోసలప
తులచేత విచిత్రవస్తువాహాననివహంబులు గొని చిత్రాయుధరక్షితం బైన
సింహపురంబు మథించి సింహాసనాసీను లయినవనచరదస్యుల వశ్యులం జేసి శ్వేత
పర్వతం బతిక్రమించి యట చని కాంభోజకటకుం డనురాజుచేతం బూజితుం
డై హాటకదేశంబున మానసం బనుకొలన ఋషికుల్యంబును జూచి యందుల
రాజులచేత నపరిమితపదార్థంబులం దిత్తిరికల్మాషమండూకాఖ్య మయూరసవర్ణం

బు లైనహాయంబులం *(బర్వతనిభంబు లైనయిభంబులం గొని హేమకూటపర్వ
తంబు గడచి గంధర్వనగరంబులు గెలిచి శతసహస్రయోజనాయతం బయి శుద్ధ
సువర్ణమయం బయి తేజోరాశి యయినసుమేరుమహీధరంబు నాలోకించి జంబూ
మహావృక్షంబును జంబూమహానదియునుం జూచి తత్తీరంబున మేరువునకుం బ్రద
క్షిణంబుగాఁ జని గంధమాధనపర్వతం బతిక్రమించి తద్దిశాధిపతు లైనసిద్ధవిద్యా
ధరగంధర్వులచేత నానావిచిత్రవస్తువాహనంబులు గొని) యుత్తరకురుదేశంబున
హరివాసం బనుపురంబుపై విడిసిన. 233

సీ. తద్ద్వారపాలకుల్ గీ దారుణాకారు ల, పారబలాఢ్యులు గీ పార్థుకడకుఁ
జనుదెంచి సురరాజగీసన్నిభు నాతనిఁ, జూచి యచ్చెరువడి గీ శూరు లెందు
నీయట్టిశే కురుగీనృపవీర పర్యాప్త, మయ్యె నీవిజయవీగీర్యాతిశయము
వసుమతీనాథు లెగీవ్వరు నిట్లు బలిమిమై, నిట వచ్చిశే తొల్లి గీ యేయుగముల
ఆ. నున్నతప్రతాప గీ యుత్తరకురుభూము, లండ్రు జనులు వీని గీ నవని చరుల
కివి యగోచరంబు గీ లిందు సాధించి యె,ద్దియును గొనఁగ లేదు గీ తివిరి నీకు. 234

వ. అయినను నీవచనంబు సేయం గలవారము మమ్ముఁ బనుపు మనిన వారికి నర్జునుం
డిట్లనియె. 235

తే. రాజసూయాధ్వరము ధర్మ్మగీరాజు సేయ, నుత్సహించినవాఁడు తగీదుత్సవమున
కిండు మీయందుఁ గలవస్తు గీ వెద్దియైన, నమ్మహీనాథుసామ్రాజ్య గీ మతిశయిల్ల. 236

వ. అనిన నయ్యుత్తరకురుభూములరాజు లెల్ల నర్జునున కతిప్రీతచిత్తు లయి యమూ
ల్యంబు లైనయపరిమితదివ్యరత్నాభరణంబులు దెచ్చి యిచ్చిన. 237

తరలము. తరణిసన్నిభ ధర్మ్మపుత్త్రునగీదార తేజము పర్వ భా
స్వరసుసంపదఁ బొకశాసనగీశాసనంబున నిట్టు లు
త్తరకురూత్తముఁ దొట్టి యుత్తరగీధారుణీశులు వశ్యు లై
కరధనంబులు దెచ్చి యిచ్చిరి గీ గౌరవంబున ధన్యు లై. 238

భీమసేనుండు పూర్వదిగ్విజయంబు సేయుట.

వ. అట భీమసేనుండునుం బరచక్రమర్దనం బయినబలచక్రంబుతోఁ బూర్వదిక్కున
కుం జని పాంచాలపతిచేత సత్కృతుం డయి విదేహరాజు జనకుం డనువాని జ
యించి దశార్ణపతి యయినసుధన్వతో మహాయుద్ధంబు సేసి తత్పరాక్రమంబునకు
మెచ్చి వానిం దనకు సేనాపతిం జేసికొని యశ్వమేధేశ్వరుం డయినరోచమాను
ననుజసహితు నిహతుం జేసి చేదివిషయంబునకుం జనిన. 239

చ. అతని నతిప్రతాపు ననిగీలాత్మజుఁ గానఁగ వచ్చి చేదిభూ

---

* కుండలీకరణముగల యీపాఠము నేఁ జూచినంతవఱకుఁ బ్రతులందుఁ గనుపట్టినదికాదు. మఱియు నిందులకు మూలము సంస్కృతమునసైత ముదీచ్యకోశములందు లేనిదై దాక్షిణాత్యకోశములందే కను పట్టుచున్నవి. కావున నిది కవిరచించినదో యిటీవల దాక్షిణాత్యకోశానుసారముగా నిందుఁ బ్రక్షిప్త మైనదో తెలియరాకున్నది.

పతి శిశుపాలుఁ డెంతయును భక్తిపరుం డయి రాజసూయ ము
న్నతి నొనరింప నున్న యమనందనుయత్న మెఱింగి రత్నభో
ధితధనరాసు లిచ్చెఁ గడుఁ బ్రీతిసమన్వితుఁ డై ముదంబునన్. 240

వ. భీమసేనుండును శిశుపాలుపురంబునం గొన్నిదినంబు లుండి పూర్వదిక్కున కరిగి పులిందపురంబున సుకుమార సుమిత్రులం గుమారవిషయంబున శ్రేణిమంతునిం గోసలదేశంబున బృహద్బలు నయోధ్యాపురంబున దీర్ఘయజ్ఞునిఁ గాశీరాజును సుపార్శ్వుని రాజపతి యైనసుధన్వుని మత్స్యమలదపతులను గర్ణాటదక్షిణమల్లులను మర్దించి వారిచేత నపరిమితధనంబులు గొని మగధపతి యయినజరాసంధ తనయు సహదేవు నాశ్వాసించి హిమవత్పర్వతపార్శ్వంబున జలోద్భవం బను దేశంబును భల్లాటదేశంబును జయించి నింద్రపర్వతసమీపంబునం గిరాతపతు ల నేడ్వురను శర్మక వర్మకులను జంద్ర సేనసము ద్రసేనులను గర్ణవత్స పతులను బుం ద్రపతినిం బౌండ్రక వాసుదేవుని వశగతులం జేసి. 241

ఉత్సాహము. అతులశౌర్యుఁ డనిలతనయుఁ డమితవాహినీపదా
హతి ధరిత్రి దలర నిట్టు లరిగి పూర్వదిజ్మహీ
పతులచేత రత్నరజతభర్మతతులఁ గొనియె భూ
సుతయశుండు వేఱువేఱ నూఱుగోట్లసంఖ్యలన్. 242

—•—◆— సహదేవుండు దక్షిణదిగ్విజయంబు సేయుట. —◆—•—

వ. మఱియు సహదేవుండు దక్షిణదిక్కున కరిగి సుమిత్ర శూరసేన దంతవక్త్ర యవ నులను గోశృంగగిరినివాసులను జయించి కుంతిభోజుచేతం బ్రియపూర్వకంబున సత్కృతుం డయి. 243

ఆ. జలజనాభుపగతు నంభకుం డనువాని, భూరిబలునిపుత్రుఁ బోరిలోన
నొడిచి వానిచేత నుత్తమగజహయ, రత్నతతులు గొని పరాక్రమమున.

ఉ. నర్మదాసమీపంబున నవంతిపతుల విందానువిందుల మందదర్పులం జేసి చని
మాహిష్మతీపురంబుపయి విడిసిన. 245

క. వీరుఁడు తత్పురవిభుఁ డు, గ్రారివిమర్దనుఁడు నీలుఁ డనువాఁడు మహా
దారుణబలుఁ డై సమర, ప్రారంభాత్యగ్రుఁ డయ్యెఁ బాండవుతోడన్. 246

వ. అంత. 247

క. దరికొని దహనుం డెగసెను, వరుసను సహదేవుసకలవాహిని మాద్య
త్కరులపయిఁ దురగములపయి, వరరథములపయిఁ బదాతివర్గములపయిన్. 248

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 249

ఆ. కడఁగి యనలుఁ డేమికారణంబున సహ, దేవుసేనపయి నతిప్రచండ
శిఖలు గప్పె దీనిఁ జెప్ప మేర్పడ నాకు, ననఘ వినఁగ వేడ్క యైనయదియు.

వ. అనిన వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి నీలువంశంబున నిషధుం డనురాజు రా

జ్యంబున జాతవేదుండు వేదాధ్యయనంబు సేయుచు విప్రుం డయి మాహిష్మతీపు రంబుననుండి ప్రమాదవశంబునం బారదారికుం డయిన నెటింగి రాజనియోగులు వానిం బట్టికొనిపోయి రాజసమక్షంబున శాస్త్రవిహితదండంబు దండింపంబోయిన.

క. అవమానదుఃఖితుం డయి, పావయుచు రోషానలంబుఁ బోఁడిమి వెలుఁగం
బవనసఖుఁ డుగ్రకణములు, నెవయఁగఁ దనపొడవు సూపె నిషధునిమోలిన్.

వ. వాఁడును గడుభీతుం డయి యగ్నిదేవునకు నమస్కరించి మహాపురుషా నాయజ్ఞా నంబు సహింప వలయు నని ముకుళితకరకమలుం డయిన వానికి వైశ్వానరుండు ప్రసన్నుం డయి నీకోరినవరం బిచ్చెద వేఁడు మనిన వాఁ డిట్లనియె. 253

తే. ఇప్పురంబు జయింపంగ నెవ్వరేని, వత్తురుద్ధతు లయి శత్రునేవరులు వారు
దర్ప మేది నీచేత నిగ్రహ్యు లై వి, హీను లవునట్లుగా వర మిమ్ము నాకు. 254

వ. అనిన నారాజునకు నగ్నిదేవుం డభిమతం బయినవరం బిచ్చి మఱి నీవు నాకుం బ్రతిప్రియంబు సేయు మిప్పురంబునింతు లెంతయు మనోజరాగిణులు గావున వీరలసైన్యరిణీవృత్తి యెల్లకాలంబు సహింప వలయు నని యడిగిన నాఁటంగొలె మాహిష్మతీపురంబు స్త్రీలకు సైన్యరిణీత్వంబు నిర్దోషం బయ్యె నగ్నిదేవుండును నప్పురంబుపై వచ్చినవారల నెల్ల దగ్ధసైన్యులం జేయుచు దాని రక్షించుచుండుం జేసి పరరాష్ట్రపతు లగ్నిభయంబున నప్పురంబు పరిహరింతు రది గారణంబుగా నట్లు సహదేవుసైన్యం బెల్ల నగ్నిపరీతంబు లయినం జూచి సహదేవుండు శుచి యై వార్చి దర్భశయంబున శయనించి యగ్నిసూక్తంబులం బరి యించుచు నగ్నిభట్టారకు నిట్లని స్తుతియించె. 255

సీ. నీతదర్థంబు లై నిఖిలవేదంబులు, వర్తిల్లు లోకపావనము లగుచుఁ
బావనంబులలోనఁ బావనుండవు నీవ, యజ్ఞంబులును నీవ హవ్యవాహ
ధర్మనిత్యుం డైనధర్మజుకావించు, క్రతువు భవత్ప్రీతికరము గాదె
దానికి విఘ్నంబు దలఁచుట ధర్మమె, వరద వైశ్వానర వాయుమిత్ర
ఆ. యనిన నగ్నిదేవుఁ డతనికి సంప్రీతుఁ, డయి తదీయసేన కగ్నిభయముఁ
బాచె దాని నెటిఁగి భక్తుం డై నీలుండు, గౌరవేంద్రుననుజుఁ గాన వచ్చి.

క. దేవప్రభావుఁ డగుసహ, దేవునకు హయద్వీపేంద్ర దివ్యాంబరనా
నావిధరత్నమయాభర, ణావలి లలిఁ దెచ్చియిచ్చె నధికప్రీతిన్. 257

వ. ఇట్లు మాహిష్మతీపురంబు సాధించి నీలుచేత నరిగొని సహదేవుండు దక్షిణదిక్కున కరిగి సౌరాష్ట్రదేశంబున నుండి రుక్మి భీష్మక శూర్పాకర దండక పతులచేత దూత ముఖంబున నసంఖ్యాతధనంబులు గొని సాగరద్వీపనివాసు లై ననిపాదులం బురుషాదుల నేకపాదులం గాలముఖులం గర్ణప్రావరణుల నరరాక్షసయోనుల రామశైల కోలశైల తామరద్వీప సంజయంతీపురనివాసులను వశగతులం జేసి. తాళవన పాండ్య కేరళ, కాళింగ ద్రవిడ యవన కిరాటకభూ

పాలకుల నొడిచి దక్షిణ, వేలావనభూములందుఁ * విడిసి కడంకన్. 259

చ. కురువిభురాజసూయమునకుఁ ధన మిచ్చిరి రాజులెల్ల నా
దరమునఁ బ్రీతిసేయునది దానును దప్పక యంచు లంక క
చ్చెరువుగఁ బుచ్చె దూతలఁ బ్రసిద్ధిగ నంత విభీషణుండు సె
చ్చెర సహదేవుశాసనము ఁ చేకొని సేసెఁ గరంబు నెమ్మితోన్. 260

మ. పరఁగఁ దక్షిణదిఙ్మహీపతులచేఁ బాలస్త్యచే నిట్లు దు
ర్ధరశక్తిఁ సహదేవుఁ డర్థములు రత్నవ్రాతముల్ చందనా
గురుకాష్ఠాదులు గప్పముల్ గొనియెఁ బెక్కుల్ పేర్మితో నుర్వరా
మరలక్ష్మీకరుఁ డైనధర్మసుతుసామ్రాజ్యంబు పూజ్యంబుగన్. 261

నకులుఁడు పశ్చిమదిగ్విజయంబు సేయుట.

క. నకులుఁడు పశ్చిమదిక్కున, కకుటిలశౌర్యంబు మెఱయ ఁ నరిగి యరాతి
ప్రకరభయానకసేనా, ధికుఁ డయి నిజతేజ మెల్ల ఁదిక్కుల వెలుఁగన్. 262

ఉ. యోధులసింహనాదము మఱిదోత్కటవారణబృంహితంబు వే
గాధికవాజిహేషితమఁ ఘోరవముఁ రథనేమిఘోషముఁ
బాధితకర్ణరంధ్ర మయ ఁ పర్వి దిగంతము లెల్ల మ్రోయ నం
భోధిరవంబె పోలెఁ గురుఁ పుంగవునచ్చతురంగవాహినిన్. 263

వ. ఇట్లు రౌద్రాకారంబున మాద్రేయుండు మహాసేనాన్వితుం డయి యరిగి మహా
సేనారక్షితం బైనరోహితకవిషయంబున మత్తమయూరకాదిశూద్రులతోఁ గ

---

* ఒకానొకప్రతియందు నిచ్చటఁ గనఁబడు పాఠము.

'విడిసెఁ గడంకన్.

వ. ఇట్లు సేతుబంధనసమీపంబున విడిసి సహదేవుండు ఘటోత్కచుం దలంచుడు వాఁడును దత్క్షణంబ వచ్చి దండప్రణామంబు సేసి ముకుళితహస్తుం డయి పని యేమి యనుటయు నీవు విభీషణుకడకుం జని యుపాయనంబు గొని రమ్మని పంచిన వాఁడును గగనమార్గంబున లంకకుం జని రాక్షసేంద్రుండగువిభీషణుం గాంచి శ్రీకృష్ణసహాయుం డగుధర్మరాజు రాజసూయారంభంబును దత్కారణంబున భీమార్జుననకులసహదేవులు దిగ్విజయార్థం బరుగుటయు వారలలోన దక్షిణదిశకుం జనుదెంచినసహదేవు శాసనంబునం దాను దూత యై వచ్చుటయుఁ దనపేరు భీమసేనపుత్త్రుం డయినఘటోత్కచుం డగుటయు విన్నవించి.

చ. కురువిభురాజసూయమునకుఁ ధన మిచ్చిరి రాజులెల్ల నా
దరమునఁ బ్రీతిసేయునది దానును దప్పక యంచు లంక క
చ్చెరువుగఁ బుచ్చె దూతఁగఁ బ్రసిద్ధిగ నన్నవిభీషణుండు చె
చ్చెరసహదేవుశాసనము చేకొని యప్డు గరంబు నెమ్మితోన్.

క. పంచశతరాక్షసులచేఁ, గాంచనమయరమ్యయూపఘనవరరత్నో
దంచితభూషాంబరములు, చంచద్గతి నొసఁగి పనిచెఁ సహదేవునకున్.'

ఈపాఠమునకుఁగూడ మూల ముదీచ్యసంస్కృతకోశములందు లేదు. దాక్షిణాత్యకోశములందే యున్నది. దానిం జూచి యిది యందుఁ బ్రక్షిప్త మైనదని తోఁచెడి.

య్యంబు చేసి మరు మాళవ బర్బర కర్పర శైరీషక దాశార్ణదేశంబులరాజుల జయించి పుష్కరారణ్యనివాసు లైనయాభీరగణంబులను సరస్వతీసింధుకూలాశ్రి తు లైనగ్రామణీయులను బంచనదామరపర్వతనివాసులను వశగతులం జేసికొని వాసుదేవునకు నిజాగమనం బెఱింగించి పుచ్చి. 264

సీ. శాకలమునయందు శల్య మద్రేశ్వరుఁ, దమమేనమామ నుత్తమగుణాఢ్యుఁ
గానంగ నరిగి సత్కారపూర్వకముగా, వస్తువాహనములు వానిచేతఁ
గొని పశ్చిమాంబుధికుక్షినివాసులఁ, బరమదారుణుల బర్బర కిరాత
వీరుల నోడించి వి భుఁ డిట్లు వరుణేంద్ర, పాలిత దిఙ్మహీపతులచేత
ఆ. బలిమిఁ గొనినధనము పదివేలు లొట్టియల్, పెఱిగి రాఁగ వైరిభీకరుండు
వచ్చె నకులుఁ డధికవాహినీపదహతిఁ, దల్లడిల్లు చుండ ధరణితలము. 265

వ. ఇట్లు భీమార్జుననకులసహదేవులు పరాక్రమంబున దిగ్విజయంబు సేసి చతురుదధి పరీతమహీతలంబునం గలరాజులచేత నసంఖ్యాతధనవస్తువాహననివహంబులు గొని వచ్చి వేఱువేఱ ధర్మరాజునకుం జూపి యిచ్చిన. 266

క. ఉరుగుణవిశుద్ధరత్నో, త్కరనానాధనసమృద్ధిఁ గడు నధికుం డై
కురువృషభుఁడు గీడ్పఱిచెను, వరుణధనేశ్వరుల విభవవైభవయుక్తిన్. 267

రాజసూయము సేయు మని ధర్మజున కతనియాప్తులు సెప్పుట.

వ. మఱియు ధర్మోపార్జితరక్షిత ప్రవర్ధితం బయినమహాధనవర్గంబు పాత్ర ప్రతిపాదనం బున నియోగింప సమకట్టి రాజసూయారంభనివేశితబుద్ధి యై యున్నయయ్యుధి ష్ఠిరునభిప్రాయంబున కనుగుణంబుగా నాప్తమంత్రు లిట్లనిరి. 268

సీ. కురువీర నీధర్మపరిపాలనంబున, నీగుణసంపద నీవిశుద్ధ
చారిత్రమునఁ జేసి ధారుణీప్రజ కెల్ల, నభివృద్ధి యయ్యె నెయ్యంబుతోడ
రాజవంచకులయు రాజవల్లభులయుఁ, దస్కరులయుబాధ దఱిఁగె రుజయుఁ
వహ్నియు భయమును వఱపును గఱవును, నాదిగాఁ గలయెగ్గులడఁగెఁబుడమి
ఆ. నర్థు లోలిఁ బెరిఁగె నవనీశు తెల్ల నీ, యనుజవీర్యవిజితు లయి త్వదీయ
శాసనస్థు లయిరి జగతీశ యిదియ నీ, యజ్ఞకార్యమునకు నవసరంబు. 269

వ. మఱియు నపరిమితపరార్థ్యరత్నరజతసువర్ణపరిపూర్ణం బయి మహామేరుశై లం బు సన్నిహితం బైనయట్లు యక్షేశ్వరునక్షయనిధులు ప్రత్యక్షం బైనయట్లు భాండాగారంబు సమృద్ధం బైనయది ఘృతలవణతైలతండులధాన్యాదిసమ స్త వస్తువిస్తృతం బయి కోష్ఠాగారంబు సకలసంకల్పసిద్ధికరం బై కల్పద్రుమంబు ననుకరించు చున్నయది వేదంబు లన్నియు మూర్తిమంతంబు లయినయట్లు మహా యాజ్ఞికు లయినమహీసురవరులు నీయభ్యుదయం బభినందించుచున్న వారు గావున రాజసూయాధ్వరం బెడ సేయక చేయు మని పలుకు చున్నయవసరంబున. 270

క. ద్వారవతినుండి జగదా, ధారుఁడు కృష్ణుండు వచ్చి ధర్మజు ధర్మ

స్రారంభనిత్యు ను త్తమ, భూరిధనంబులను రత్నరాములఁ బూజించెన్. 271

వ. ధర్మరాజును జగదర్చితుం డయినయచ్యుతు నర్ఘ్యాదివిధులం బూజించి తమ్ముల
యు ధౌమ్యద్వైపాయనాదులయు ఋత్విజులయు నాప్తమంత్రులయు సమక్షం
బున నధోక్షజున కిట్లనియె. 272

మత్తకోకిలము. ధారుణీధర ధర్మతత్త్వనిధాన దానవదర్పసం
హార వారిజనాభ బంధుజనానురంజనకారి నీ
కారణంబునఁజేసి మాకు జగంబునం గలభూపతుల్
భూరివిక్రమవశ్యు లైరి విభుత్వ మేర్పడు చుండఁగాన్. 273

క. క్షితిపతులవలన సముపా, ర్జిత మైనధనంబుకొలఁది సెప్పఁగ వాచ
స్పతికి నశక్యము దీనిం, బ్రతిపాదింపంగ వలయుఁ బాత్రవశమునన్. 274

వ. దేవముఖం బయినయగ్ని దేవుముఖంబున విధ్యుక్తంబుగా వేల్చి దేవతర్పణంబును
యథోచితదక్షిణల నభీష్టదానంబుల మహీదేవతర్పణంబునుం జేయవలయుం గావు
న నీ కిష్టం బయినయజ్ఞంబు చేయించి నాకును లోకంబులకుం బ్రియంబు సేయు
మొండె నన్ను రాజసూయాధ్వరవిధానంబునందు నియోగించి యనుగ్రహింపు
మనిన యుధిష్ఠిరునకు నారాయణుం డిట్లనియె. 275

ఉ. పూజ్యుఁడ వెల్లవంశములభూపతులందును ధర్మనిర్మల
ప్రాజ్యవిభూతి నద్దివిజపాలకునట్టిఁడ నీక యొప్పె సా
మ్రాజ్యము ద్వైవసంపదయు మానుషసంపద వేర్మఁ గావునన్
యాజ్యుఁడ విష్ణు నీవ భరతాన్వయభూషణ ధర్మనందనా. 276

క. పంపం దగుఁ దగ దని శం, కింపక నీ కిష్ట మయినకృత్యముల నియో
గింపుము నన్ను భవద్గుణ, సంపత్ప్రవణుల సమస్తజనుల జనేశా. 277

చ. అనిన నుపేంద్రవాక్య మనుతనయ్యమృతంబునఁజేసి ధర్మనం
దనుఁడు ముదంబు నొంది విదితంబుగ నాకు మనోరథంబు లె
ల్లను సమకూరె నిప్డు సఫలత్వము వొందె ధనాగమంబు లం
చును నెడ నిశ్చయించె మధుసూదనదేవుననుగ్రహంబునన్. 278

ధర్మరాజు రాజసూయంబు సేయ నారంభించుట.

వ. ఇట్లు నారాయణదేవుచేత ననుజ్ఞాతుం డయి తమ్ములయు ధౌమ్యద్వైపాయనా
దులయు ననుమతంబున ధర్మరాజు రాజసూయంబు సేయ నుపక్రమించి సహదే
వుం జూచి నీవు ధౌమ్యోపదిష్టంబు లయినయజ్ఞోపకరణద్రవ్యంబులు దేర నింద్ర
సేనప్రముఖులను నర్జునసారథి యయిన రుక్మను సమర్పించి యజ్ఞాయతనంబున
నానాదేశాగతు లైనరాజులకు సన్నివేశంబులు సేయించి నిఖిలమహీతలంబునం
గలబ్రాహ్మణక్షత్త్రియాదుల నెల్ల రావింపు మని పంచిన నతండును దదాజ్ఞానం
తరంబున నింద్రసేనాదుల ననేకశిల్పివరుల నియోగించి. 279

సీ. శాస్త్రోపదిష్టప్రశస్తప్రమాణల, క్షణముల యజ్ఞోపకరణతతుల
యజ్ఞాయతనమున కనతిరమణీయంబు, లయి యుండ నొనరించి కయందు సర్వ
సంభారములు నించి కసకలదిక్కుల హరి, ప్రస్థంబుచుట్టు నకోపారభూరి
బహువిధాగారముల్ క ప్రమదవనంబుల, బావుల దీర్ఘి కావలుల వెలసి

ఆ. నాజ్యతైలతండుకలాదినానావస్తు, పూరితంబు లయి విభూతి దనర
జననుతుండు సేసె క సహదేవుఁ డపరభూ,తలముఁ బోలి యొప్పెఁ కదత్పురంబు.

వ. మఱియు సహదేవానుశాసనంబునం బుత్రమిత్రభ్రాతృసమేతు లై విరాట్ద్రుపద శిశుపాలగాంధారరాజులును బ్రాగ్జ్యోతిషంబున భగదత్తుఁడును శక సాల్వ బృహద్బల చంద్రసేన సముద్రసేన కుంతిభోజ పౌండ్రకవాసుదేవులును వసుదేవ బలదేవ ప్రద్యుమ్న శూరసేనాదియదు వృష్ణి భోజాంధకవరులును నంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజ గౌడాంధ్ర సింహళ కేరళ కుంతల ద్రవిడ మరు యవన పతులును బార్వతేయులును సాగరానూపవాసులును నాదిగాఁ జతుస్సముద్ర ముద్రితవసుంధరాచక్రంబునం గల రాజచక్రంబును సమగ్రవేదవేదాంగవిదు లైనయగ్రజన్ములును స్వకర్మనిరతు లయినవైశ్యశూద్రులును వచ్చి యథా పరికల్పితసన్నివేశంబుల నుండి రంత ధర్మపుత్రుండు భీష్ముఁడులం దోడ్కొనితేర గజపురంబునకు నకులుం బంచిన. 281

క. అనుపమధనరాసులు గొను, చును ననురాగమున రాజకసూయమఖాలో
కనకౌతూహలపరు లయి, చను దెంచిరి భీష్ముఁ దొట్టి కసద్బంధుజనుల్. 282

వ. ఇట్లు వచ్చినభీష్మ ధృతరాష్ట్ర విదుర ద్రోణ కృపాశ్వత్థామ సోమదత్త కర్ణ భూరిశ్రవ శ్శల్య శకుని సైంధవ దుర్యోధన దుశ్శాసన వికర్ణాదుల నెల్లం బ్రియసత్కారంబులం బూజించి వారలతో ధర్మరా జిట్లనియె. 283

ఆ. మీయను గ్రహమునఁ క జేయంగఁ గడఁగితి, నిమ్మహాధ్వరంబు క నెమ్మితోడ
దీని నిందఱును నకీనూనంబుగాఁ బూని, పెంపు మెఱసి నిర్వకహింప వలయు.

వ. అని వారలయనుగ్రహంబు వడసి హిరణ్యరజతరత్నదక్షిణాదానవిషయంబులందుఁ గృపాచార్యునిఁ గృతాకృతపరిజ్ఞానంబునందు భీష్మద్రోణులను సకలవస్తువ్యయంబునందు విదురుని నానాదేశాగతు లై నరాజులు దెచ్చి యిచ్చినయుపాయనంబులు నై కొనదుర్యోధనునిభక్ష్యభోజ్యాదివినియోగంబునందు దుశ్శాసనునినియోగించి.

క. ప్రాజ్ఞుఁడు విశేషధర్మవి, ధిజ్ఞుఁడు ధర్మజుఁడు యజ్ఞకదీక్షితుఁ డయి వి
ప్రజ్ఞాతిపరివృతుం డయి, యజ్ఞాయతనమున కరిగె క నధికవిభవోన్ 286

ఉ. సమ్మద మంది చూచిరి భృకశంబుగ భూజను లెల్ల బ్రహ్మతే
జమ్మును రాజతేజమును క సద్బహుభూషణరత్నరాజితే
జమ్మును విస్తరించుచు నికజద్యుతి యొప్పఁగ మూర్తి మొఱుఁ V.R NARLA
ర్మమ్మునుబోలె నున్నగుణకమండితు దీక్షితు ధర్మనందనున్ D. P. R. I.
Acc. No. 287

V. R. NARLA MEMORIAL LIBRARY

క. బ్రహ్మవిదు లయినయఖిల, బ్రాహ్మణస త్తములచేతఁ బరివేష్టితుఁ డై
బ్రహ్మణ్యుఁ డొప్పెఁ గురుపతి, బ్రహ్మర్షి పరీతుఁ డయినఁ బ్రహ్మయపోలెన్. 288

క. వేదనినాదము నాశీ, ర్వాదనినాదము ననేకవాదిత్రమహా
నాదంబుఁ జెలంగె నన్యని, నాదంబు జనంబులకు వినంబడ కుండన్. 289

వ. అంత ననంతవేదమూ ర్తు లైనపైలధౌమ్యులు హోతలుగా యాజ్ఞవల్క్యుం డధ్వర్యుండు గా ద్వైపాయనుండు బ్రహ్మగా సుసామం డుద్గాత గా వీరలపుత్ర శిష్యగణంబులు క్రమంబున మైత్రావరుణుండును నచ్ఛావాకుండును గ్రావస్తుతుం డును బ్రతిప్రస్థాతయు నేష్టయు నున్నేతయు బ్రాహ్మణాచ్ఛంసియు నాగ్నీధ్రుం డును బోతయుఁ బ్రస్తోతయుఁ బ్రతిహ ర్తయు బ్రహ్మణ్యులుగా నారదాదిమహా మునులును భీష్మాదిరాజవరులును సదస్యులుగా సర్వక్రియాసమగ్రం బయి షడంగసమృద్ధం బయి సంపూర్ణదక్షిణాసనాథం బయి సకలధనధాన్యసమ న్వితం బయి జగన్నాథరక్షితం బయి సకలజనానందకరం బయి రాజసూయం బతి రమణీయం బయిన. 290

సీ. అమ్మహామఖమునం దగ్నిముఖంబున, విపులమంత్రాహుతివితతిఁ జేసి
సకలదేవతలును సంపూర్ణదక్షిణా, దానోత్సవంబుల ధరణిసురులు
సముచితసత్కారశతసహస్రంబుల, నఖలరాజన్యులు సభిమతాన్న
దానంబు పెంపున ధరణీజనంబులుఁ, దద్దయుఁ దృప్తు లై ధర్మచరితు

ఆ. ననఘు ధర్మతనయు ననుజసమన్వితు, సంస్తుతించి రధికసమ్మదమున
నని కురుప్రభునకు నట్లు వైశంపాయ, నోక్త మైనకథ రసోత్కటముగ. 291

క. భూరిగుణరత్నభూషణ, నారాయణమూ ర్తి రాజనారాయణ కం
ఠీరవవిక్రమ శారద, నీరదనీహారహారనిభశుభకీ ర్తీ. 292

అంబురుహవృత్తము. రాజకులో త్తమ రాజమనోహర రాజసూరిసభాంతర
భ్రాజితసద్గుణ పార్థివశేఖర పార్థసన్నిభ బాంధవాం
భోజవనద్యుమణీ మణికాంచనపుంజభూషితభూమరు
ద్రాజసమాజ పరాక్రమరాఘువ రాజరాజనరేశ్వరా. 293

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బయినశ్రీమహాభారతంబు నందు సభాపర్వంబున ధర్మరాజునకు సభాప్రాప్తియుఁ గింకరదర్శనంబును నారదు వలన లోకపాలురసభాశ్రవణంబు రాజసూయమహాధ్వరారంభంబును జరా సంధవధయు గిరివ్రజనిరుద్ధు లయినరాజులం గృష్ణుండు విడిపించుటయు దిగ్విజ యంబును రాజసూయంబు నన్నది ప్రథమాశ్వాసము. 294

శ్రీ

హరిహరహిరణ్యగర్భేభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సభాపర్వము-ద్వితీయాశ్వాసము.

రమణీప్రియ ధర్మవి
శారద వీరావతార గీ సౌజన్యగుణా
ధార భువనైకసుందర
వీర శ్రీరమ్య బుధవిధేయవిధానా.

ధర్మజుండు కృష్ణున కర్ఘ్యం బిచ్చుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములకుం జెప్పె నట్లు రాజసూయమహోత్స
వంబునొప్పను ధర్మరాజుధర్మనిత్యతయును స్తుతియించి నారదుం డాసదంబున
సకలరాజసమూహంబును రాజలోకంబులో మనుష్యసామాన్యం డయి యున్న
జగన్నాన్యజనార్దనుం జూచి తొల్లి బ్రహ్మాదిసురగణప్రార్థితుం డయి యఖిలమహీ
భారావతరణార్థంబు నారాయణుండు యదువంశంబున నుదయించుటయు నయ్య
యిక్షత్రియకులంబుల సురదైత్యదానవయక్షరాక్షసగంధర్వాదులయంశావతా
రంబులుం దలంచి భవిష్యద్భారతరణంబునకు సంహృష్టహృదయుం డయి యుం
డునంత. 2

క. శాంతనవుఁడు భీష్ముండు ప్ర, శాంతుఁడు దత్కృతువు సూచి గీ సంతుష్టుం డై
యంతకతనూజునకు ధృతి, మంతున కత్యంతధర్మగీమతి కిట్లనియెన్. 3

మత్తకోకిలము. స్నాతకుండును ఋత్విజుండును గీ సద్గురుండును నిష్టుఁడుర్
భూత లేశుఁడు సంయుజుండును గీ బూజనీయులు వీరిలోఁ
బ్రీతి నెవ్వఁడు సద్గుణంబులఁ గీ బెద్ద యట్టిమహాత్ము వి
ఖ్యాతుఁ బూజితుఁ జేయు మొక్కనిఁ గీ గౌరవాన్వయవర్ధనా. 4

వ. అనిన నట్టివాఁ డెవ్వండు నా కెటెంగింపు మనిన ధర్మరాజునకు భీష్ముం డిట్లనియె.5

[illegible]రంబు గీ రుచిరాంశుతతిఁ జేసి, యర్కుండు వెలిఁగించుగీనట్లు లమ్మృత
[illegible]దగీచంద్రికఁ జేసి శీ, తాంశుఁ డానందించుగీనట్లు సకల
[illegible]నగీసదమలమ్యతిఁ జేసి, తనరంగఁ దేజంబుఁ గీ దనుపుఁ గాన

చేయుచు నున్నసకేశ్వవ్యుండు పుండరీ, కాక్షుండు గృష్ణుఁడకినాదినిధనుఁ

ఆ. డబ్జనాభుఁ డుండకి నర్ఘ్యంబునకు నిందు, నర్హా లొరులు గలరెకి యజ్ఞపురుషు
నఖిలలోకపూజ్యకి నచ్యుతుఁబూజింపు, మధిప యదియ చూవెకి యజ్ఞఫలము.

వ. అనిన భీష్మవచనంబున నప్పుడు సహదేవ్రోపనీతం బయినయర్ఘ్యం బర్హణీయుం డయినవాసుదేవునకు శాస్త్రదృష్టవిధానంబున ధర్మతనయుం డిచ్చిన దానిం జూచి సహింపక శిశుపాలుం డుపాలంభనపరుం డయి యధోక్షజు నాక్షేపించుచు ధర్మ రాజున కిట్లనియె. 7

శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట.

మ. అవనీనాథు లనేకు లుండఁగ విశిష్టారాధ్యు లార్యుల్ మహీ
దివిజుల్ పూజ్యులు పల్వ రుండఁగ ధరిత్రీనాథ గాంగేయుదు
ర్వ్యవసాయంబునఁ గృష్ణుఁ గష్టచరితుఁకి వార్ణేయుఁ బూజించి నీ
యవివేకం బెఱిగించి తిందఱకు దాకిశార్హుండు పూజార్హుఁడే. 8

చ. కడుకొని ధర్మతత్త్వ మెఱుఁగఁగ నశక్యము ధర్మబాహ్యు ని
న్నొడఁబడ నిష్టుఁ డై కఱపికి యుత్తము లుండఁగ వాసుదేవుఁ డ
జ్ఞడునకుఁ బూజ యిమ్మని విచారవిదూరుఁడు భీష్ముఁ డెంతయుఁ
వెఱఁగుఁదనంబునం బనిచెకి వృద్ధులబుద్ధులు సంచలింపవే. 9

చ. ఇతనికిఁ గూర్మ రేని ధనకిమిత్తు రభీష్టము లైనకార్యముల్
మతి నొనరింతు రిష్టుఁ డని కిమంతురుగాక మహాత్ము లైనభూ
పతులయు విప్రముఖ్యులసకిభక్త విధిదృష్టవిశిష్టపూజనా
యతికి ననర్హా నర్హుఁ డని కియచ్యుతు నర్చితుఁ జేయఁ బాడియే. 10

సీ. ఈతని వృద్ధని కి యెఱిఁగి పూజించితే, వసుదేవుఁ డుండంగ కి వసుమతీశ
ఋత్విజుం డని విచారించి పూజించితే, ద్వైపాయనుం డుండ కి ధర్మయుక్తి
యాచార్యుఁడనివినకియమునఁబూజించితే,కృతమతుల్ ద్రోణుండుఁకిగృపుఁడునుండ
భూనాథుఁ డనియెడుకిబుద్ధిఁ బూజించితే, యాదవుల్ రాజులే కి యవనిమీఁదఁ

ఆ. బూజనీయు లైనకిపురుషులలోపల, నెవ్వఁ డయ్యెఁ గృష్ణుఁ కి డిట్టు లేల
పూజ్యు లయినవారిఁ కి బూజింప నొల్లక, భీష్ముపలుకుఁ జేసి కి బేల వయితి. 11

చ. పురుషవిశేషవిత్తముఁడు కిపూజ్యుఁడు రాజులలోన నీయుధి
ష్ఠిరుఁ డని నీగుణాళి ప్రకటించి మనంబులలోన ధారుణీ
శ్వరులు భవన్నఖంబునకు కి వచ్చిన నిందతి కివ్విధంబునం
బరఁగ నవజ్ఞ సేయు టిది కిపాడియె ధర్మ్మవె ధర్మ్మనందనా. 12

క. నీ వెఱుఁగక యిచ్చిన నిది, నావిషయమె యని మనంబుకినం గ...
జ్ఞావిరహితుఁ డయి యర్ఘ్యము,గోవిందుఁడు గొనియెఁ దనకుఁ...

క. చనఁ బేడికి దారక్రియ, యును జెవిటికి మధురగీతికియును జీక...

ప్రతిములు రామకేశవులు పన్నగ నేగిరి చేదిధారుణీ
పతిపురి కొక్కనాఁ డఖిలబాంధవ మంత్రి సుహృత్సమేతు లై. 55

వ. సాత్వతియు నబ్బాలు బలదేవుచేతికి నెత్తికొన నిచ్చి తదనంతరంబ నారాయణు చేతికి నిచ్చిన. 56

క. అక్కొడుకు నబ్జనాభుం, డక్కజముగ నెత్తికొనుడు నందఱుఁ జూడ్కి
గ్రక్కున నొక్కట నడఁగెను, మిక్కిలిచేతులును వానిమిక్కిలికన్నుల్. 57

వ. దానిం జూచి సాత్వతి యద్భుతచిత్త యై యశరీరిపలుకు లప్పుడు దలంచి తన పుత్త్రునకు మురవైరివలన మరణం బగుట యెఱింగి యిట్లనియె. 58

క. కుపథప్రవృత్తుఁ డయి వీఁ, డపనయమున నీ కనిష్టుఁ డయినను గరుణా
నిపుణుఁడ వై నీమఱఁదికి, నపరాధశతంబు సైఁపు మయ్య యుపేంద్రా. 59

వ. అని వీనితల్లి దొల్లి జగద్వల్లభుం డైనజనార్దనుం బ్రార్థించి తత్ప్రసాదంబు నడయుటంజేసి శతాపరాధంబులు నిండునంతకు వీఁ డన్యులచేత నప్రతిహతుండు గృష్ణునిచేత నిహతుం డగు నదిగారణంబుగా. 60

చ. ఇతనికి నిట్లు నన్నుఁక మెగ్గులు వల్కఁగఁ బోలెఁ గాక యు
ద్ధతమతి నన్య లీతనివిరోధంబునఁ బల్కఁ బడీయచాపని
ర్గతచటులోగ్రమార్గణనికాయపయోధి మునుంగ కిట్లు ద
ర్పితు లయిపోవ నేర్తురె గభీరపరాక్రమ మారుతాత్మజా. 61

వ. అని పలుకు చున్న భీష్మభీముల నతిక్రమించి శిశుపాలుండు జనార్దనున కభిముఖుం డయి యిట్లనియె. 62

మ. అనమాన్యుఁ సభలోన మాన్యుఁ డని సోహార్దంబునం గౌరవ
స్థవిరప్రేరణ నిన్నుఁ బొండుతనయుల్ హితప్పంగఁ బూజించి ర
య్యవివేకాస్పదు లై నపాండవులు మోహాంధుండు భీష్ముండుఁ గే
శవ నీవుం గడఁగుండు నాకు నెదు రై సంగ్రామరంగంబునన్. 63

వ. అని శిశుపాలుండు గర్వించి పలికినవిని చక్రధరుం డఖిలరాజచక్రంబువిన నిట్లనియె.

సీ. ప్రాగ్జ్యోతిషంబునభగదత్తుపయి నేము, వ్రాయిన నీతఁ డన్యాయవృత్తి
నిటు బాలవృద్ధుల కెల్ల భయంబుగా, ద్వారకాపురిఁ గాల్చె వీరు లైన
భోజరాజన్యులు పొలఁతులతోడ నై, వతకాద్రిఁ క్రీడాభిరతిఁ బ్రమత్తు
లై యున్నవారల నదయుఁ డై వధియించె, దేవాభుఁ డగువసుదేవుచేయు

ఆ. నశ్వమేధమునకు నభ్యర్చితం బైన, హయము నపహరించి యజ్ఞమునకు
విఘ్ను మాచరించె వీఁ డతిపాపుఁ డై, బభ్రుభార్యఁ దనకు భార్యఁ జేసె. 65

వ. మఱియు వాగ్విషయంబు లయినయపకారంబు లనేకంబులు సేసె మాయత్త నన్నుం బ్రార్థించుటంజేసి యిద్దురాత్ముండు సేసినయపరాధశతంబు సహించితి నిప్పుడు మీ రిందఱు నెఱుంగ నాయం దకారణవ్యతిక్రమం బుపక్రమించి యత్యం

తశత్రుం డయ్యె ననిన విని శిశుపాలుం డతిపరుషవచనుం డగుచుఁ బురుషో త్త
మున కిట్లనియె. 66

క. నీకూ ర్మియు నీయలుకయు, నా కవి యేమిటికి దుర్గుణప్రియ మొదలఁ
నా కిచ్చినయక్కఁన్యకఁ, జేకొని నీ కిట్లు వలుక నే సిగ్గును లేదే. 67

చక్రాయుధముచే శిశుపాలుండు చచ్చుట.

చ. అని శిశుపాలుఁ డొండొకట నే నప్రియముల్ హరిఁ బల్కఁ జున్నచో
ననలశిఖాలి దూల దనుఁజాంతకచక్రము రాజచక్ర మె
ల్లను భయ మంద మూర్ధవికలంబుగ నప్పుడు సేసెఁ జేదినం
దనుతనువ్రఁ బృహత్ప్రధిరథారలు బో రని మీఁది కొల్కఁగాన్. 68

ఉ. ప్రల్లద మేది యిట్లు శిశుపాలుఁడు వజ్రహతాద్రితుల్యుఁ డై
త్రెళ్లుడు వాని వైనపృథుదేహము వెల్వడి తేజ మంబరం
బెల్ల వెలుంగ వచ్చి పరమేశ్వరుదేహము సొచ్చె విస్మయో
త్ఫుల్లవిశాలనేత్ర లయి భూపతు లెల్లను జూచు చుండఁగాన్. 69

క. ఘనజాలము లేకయుఁ బెలు, చన పిడుగులతోడివృష్టి నే చైద్యునిపాతం
బునఁ గురిసె సముద్రమహా, ద్రినికాయముతో ధరిత్రి నే దిర్దిరఁ దిరిగెన్. 70

క. జయజయనినాదమున న, వ్యయు నంబుజనాభు భువనవంద్యు నుపేంద్రుం
బ్రియమునఁ బొగడుజనంబుల, దయినమహాధ్వనియుఁ జెలఁగె నతితుములంబై.

వ. అంత ననంతశయనుండు శిశుపాలు సంస్కరింపం బంచి వానికొడుకుం జేది
రాజ్యంబున కభిషిక్తుం జేసె నట్లు ప్రశాంతవిఘ్నం బయి సుధారంభం బయి
ప్రభూతభక్ష్యాన్నధనదానసనాథం బయి జగన్నాథరక్షితం బయి రాజసూయ
మహాధ్వరంబు సమాప్తప్రయోగం బయిన. 72

ఉ. దేవగురుద్విజప్రకరతృప్తికరుఁ వరరాజసూయ య
జ్ఞావభృథాభిషేకవిమలాంగు విశుద్ధయశోనిధిఁ జగ
త్పావను ధర్మనందను సభాస్థితుఁ జూచి ముదంబు సెంది రిం
ద్రావరజాదిమిత్ర లసహత్వముఁ బొందిరి ధార్తరాష్ట్రులున్. 73

వ. ఇట్లు మహావిభూతితో నున్నధర్మరాజునొద్దకు వచ్చి నానాదేశాగతు లయినరాజు
లిట్లనిరి. 74

మాలిని. జగదభిమతసామ్రాజ్యంబుతో నొప్పనీయ
త్యగణితగుణయుక్తం బై నధర్మప్రవృత్తిఁ
మిగిలి వెలిఁగె నాజాతిమోఘవంశంబు విద్వ
ద్గగనతపన సర్వక్షత్రవంశంబులందున్. 75

వ. ఏము భవదీయరాజసూయోత్సవదర్శనంబునను భవత్కృతసత్కారగౌరవంబు
ననుం జేసి కృతార్థుల మయితిమి మామాదేశంబులకుం బోయెద మని చెప్పి

వీడ్కొని రప్పుడు ధర్మరాజువచనంబున భీష్మధృతరాష్ట్రుల భీమసేనుండును యజ్ఞసేను నర్జునుండును సపుత్రకు లయిన శల్యసుబలుల నకులుండును గృపద్రోణాశ్వత్థామల సహదేవుండును విరాటభగదత్తుల ధృష్టద్యుమ్నుండును బార్వతేయు లైనరాజుల సౌభద్రద్రౌపదేయులును ననిచి రంత. 76

క. సతతధనదానములఁ బూ, జితు లయి తృప్తు లయి గుణవిశిష్టమహీడే
వతవరులు ధర్మసుతు మా, నితగుణు దీవించి చనిరి నిజగృహములకున్. 77

వ. నారాయణుండును బొండునందనుల నందఱిం గ్రమంబున వీడ్కొని ద్వారవతికిం బోవుచుండి ధర్మరాజున కిట్లనియె. 78

తే. సకలభూతసంఘుంబు పర్జన్యఁ బట్టి,సమితి బహుఫలవృక్షంబు నెనమరు లింద్ర
ననిశమును నుపజీవించుకైనట్లు బంధు, జనులు ని న్నుపజీవింప నే మనుము పే ర్మి. 79

వ. మఱియు నప్రమత్తుండ వయి నిఖిలప్రజారక్షణంబు సేయు మనినఁ గృష్ణునకు ధర్మరా జిట్లనియె. 80

ఉ. నీకరుణం గరంబు రమణీయతరం బయి సర్వవిఘ్నదూ
రీకృత మై సమాప్తి నొనరెన్ ధరణీధర యిమ్ముఖంబు భూ
లోకములోన నేను నృపలోకనమస్కృతిఁ గీర్తిఁ బర్వితి
నాకులమున వెలింగె సుగుణంబుల కాస్పద మై పవిత్ర మై. 81

క. ద్వారవతినుండియును నిట, యూరసి యుండునది దానవాంతక లోకా
ధార సమీపస్థుండవ, దూరంబున నుండియుం జతుర్భుజ మాకున్. 82

వ. నిన్నుం బాసి నిమిషం బయిన నిర్వహింప నేర మని ధర్మరా జెట్టకేనియు గరుడగమనుగమనంబున కొడంబడియె నంత. 83

చ. అనిలజవాశ్వయుక్త మయి హాటకరత్నవిచిత్రతార్క్ష్యకే
తన మయి మేఘనాద మయి దారుకసారథి యైనదివ్యకాం
చనరథ మెక్కి యాఋణమ యి సాత్వతకుంజరుఁ డేఁగె భక్తి నా
తని ననిచె యుధిష్ఠిరుఁడు నిదమ్ములు దానును బాదచారి యై. 84

క. తగిలి విలోచనగోచర, మగునంతకు దృష్టి నిలిపి నియట హృదయం బి
మ్ముగఁ జొనిపి యెట్టకేనియు, మగిడిరి హరి ననిచి దీనమతిఁ బొండుసుతుల్. 85

పాండవసభావమహిమకు దుర్యోధనుండు లజ్జితుం డగుట.

వ. అట దుర్యోధనుండు శకునియుం దానును సభావిభవంబుఁ జూచువేడుక నందుఁ గొన్నిదినంబు లుండి యొక్కనాఁడు దానియపూర్వరమణీయతకు విస్మితుండగుచు నయ్యయిప్రదేశంబులం గ్రమ్మరువాఁడు వివృతం బైనద్వారదేశంబు సంవృతంబుగా వగచి చొర నొల్లక సంవృతం బైనదాని వివృతంబుగా వగచి చొరం బోయి లలాటఘట్టితగృహద్వారుండయి సమప్రదేశం బున్నతంబుగా వగచి యొక్క సమకట్టి నీలాశ్మరశిస్థగితం బైనవిమలమణిస్థలంబు జలాశయంబుగా వగచి

పరిధానం బెగఁద్రోచికొని స్ఫటికదీప్తిజాలపరివృతం బై నజలాశయంబు స్థలంబు గా
వగచి కట్టినపుట్టంబు దడియం జొచ్చి క్రమ్మటిన వానిం జూచి పాంచాలియుఁ బాం
డుకుమారులును నగి రంత. 86

ఆ. దాని నెఱిఁగి ధర్మతనయుండు ధృతరాష్ట్ర, తనయునకు సమీరతనయుచేత
దివ్యవస్త్రములును దివ్యభూషణములు, నిచ్చి పుచ్చెఁ బ్రీతి నేర్పడంగ. 87

వ. దుర్యోధనుం డట్లు సభాప్రలంభంబునకు లజ్జితుం డయి పాండవుల వీడ్కొని
గజపురంబున కరిగి ధర్మరాజురాజసూయంబు దన కసూయాజననం బగుటయు
సకలజనమనోనయనోత్సవం బయినతత్సభాలక్ష్మి దనమనోనయనంబుల కగ్నిజ్వాల
యుంబోలె మహాదాహంబు సేయుటయు సంతప్తుం డై నిదాఘదాహంబున నింకి
తఱుఁగునల్పజలాశయంబునుంబోలెఁ దద్దయుం దఱిఁగి. 88

క. కందు గలపసిఁడి గాఁచినఁ, గంది వివర్ణ మయినట్లు నీకారవుకాయం
బొందఁగ వివర్ణ మయి కడు, వండె మనస్తాపహవ్యవహదాహమునన్. 89

క. అనసీరాజ్యవ్యాపా, రవిహీనుం డయి సుహృద్వినోరంజనుఁ డై కా
రవపాంసనుండు పాప, వ్యవసాయమునందు బుద్ధి నిడదలక నిలిచెన్. 90

వ. ఇట్లు సకలసుఖోపభోగవిముఖుం డయి యెవ్వరితోడం బలుక కున్నదుర్యోధనుం
జూచి శకుని యిట్లనియె. 91

ఆ. ఇన్నిదినము లయ్యె నేటికి నాతోడ, నిభపురేశ పలుక నిట్టు లేల
నీముఖంబు దీర్ఘనిశ్వాసధూమసం, హతులఁ జేసి కలుష మయినయదియు. 92

క. నా కెఱిఁగింపుము దీని న, నేకాగ్రతఁ బొంద నేల యే నుండఁగ న
వ్యాకులభవత్సంతాపని, రాకృతులు ధరిత్రిలోనిరాజులు నీకున్. 93

వ. ఇంత సంతాపింప నేల యనిన నాశకునికి దుర్యోధనుం డిట్లనియె. 94

దుర్యోధనుని దురాలోచనము.

ఉ. నీవును జూచి తట్టిసభ నేని వినంబడ దేయుగంబులక్
భూవలయంబులో నది యపూర్వము సర్వమనోజ్ఞ మిష్టభో
గావహ మేక్రియం బడసె నయ్య మహాత్ముఁడు దాన నేమి సం
భావితభాగ్యుఁ డయ్యెను బ్రభాకరతేజుఁడు ధర్మజుం డిలన్. 95

చ. కడుభయ మంది వానికిఁ దగిఁగ మఱి వైశ్యులపోలె వశ్యు లై
పుడమి నతిప్రసిద్ధు లగుభూపతు లెల్ల మహాధనావళుల్
దడయక తెచ్చి యిచ్చి కరదానము సేయుటఁ బార్థివత్వ మే
ర్పడియెఁ బృథాగ్రపుత్రునకుఁ బాండవతేజము పర్వ నెల్లచోన్. 96

ఉ. యాదవుచేతిచక్రము భయంకర మై శిశుపాలమస్తక
చ్ఛేదము సేసినం గడుఁ బ్రసిద్ధులు శూరులు నై నరాజు ల

య్యాదవుముందటఁ జయజఁయధ్వను లిచ్చిరి గాని వానిశౌ
ర్యోదయవృత్తికిఁ బెదురఁ జోపర యెవ్వరు విక్రమింపఁగన్. 97

చ. అతులపరాక్రమార్జితము లైనధనంబులపేర్మిఁజేసి యు
న్నత మగు చున్నపాండునరనాథతనూజులలక్ష్మి నా కస
మ్మత మయి సూ వెలింగె విను మీమాతుల మానధనాఢ్యుఁ డైనభూ
పతి సహిం‌యింప నోపునె సపత్నులవృద్ధియు నాత్మహానియున్. 98

వ. ఏమి సేయుదము పాండవులలక్ష్మి యెవ్విధంబున మన కపహరించి కొన నగు ననిన
దుర్యోధనునకు శకుని యిట్లనియె. 99

క. దీనికి ధృతరాష్ట్రునను, జ్ఞానము వడయుడును మనకు సమకూరు ధరి
త్రీనాథ భవదభిప్రా, యానుగుణైశ్వర్య మతిశయంబుగఁ బ్రీతిన్. 100

వ. అని యప్పుడ శకుని దుర్యోధనుం దోడ్కొ‌ని ధృతరాష్ట్రునొద్దకుం జని యాతని
శరీరకార్శ్యవైవర్ణ్యంబులు చెప్పిన విని యుదరిపడి ధృతరాష్ట్రుండు గొడుకునొడ
లంటి చూచి కడు దుఃఖితుం డయి యిట్లనియె. 101

సీ. కారవైశ్వర్యంబు గౌరవంబున సమ, ర్పిత మయ్యె నీయంద పేర్మితోడ
ననుజులు మిత్రులు ననుచరులును నీకుఁ, బ్రీతుల కాని యప్రియులు లేరు
వివిధోపభోగముల్ దివిజేశునకుఁ గల, యట్టుల కలవు నీ కనుభవింప
సకలభూపతులుఁ బాయక భక్తియుక్తులై, యొలసి నీపనులు సేయుదురు పేర్మి

ఆ. నేమిగొఱంత యయ్యె నిట్లు డయ్యను దను, చ్ఛాయ దటఁగి యుండ సకలధరణి
రాజ్యభోగసుఖప రాఙ్ముఖత్వముఁ బొంద, నేల నీకుఁ గురుకు లేశ్వరుండ. 102

వ. అనిన విని ధృతరాష్ట్రునకు దుర్యోధనుం డిట్లనియె. 103

క. పాండవులవిభవ మది యా, ఖండలువిభవంబుకంటెఁ గడు మిక్కిలి యై
యొండొండ పెరిఁగి దిక్కులు, నిండెఁ దదీయప్రతాప నిర్మలరుచితోన్. 104

క. సామాన్యమె యుత్తరకురు, భూములు మొదలుగ సమస్తభూములు విజయ
శ్రీమహిమను సాధించెఁ బ్రీ, ధామపరాక్రముఁడు శక్రతనయుఁడు బలిమిన్.

తే. సఖ్యసంబంధములఁ జేసి చక్రధరుఁడు, ద్రుపదుఁడును దక్కఁ దక్కిన నృపతు లెల్ల
నరియుఁ బెట్టనివారు లే రఖిలజలధి, వలయితక్ష్మోణిలోఁ బాండవులకుఁ బ్రీతి.

తే. శైలకాననద్వీపవిశాల మయిన, వసుమతీచక్ర మంతయు వారివశమ
యేను నొకరాజసుతుఁడ నై యెట్లు దీనిఁ, జూడ నోపుమఁ బ్రాభవశూన్యనట్లు.

తే. నన్ను రత్నపరిగ్రహణంబునందుఁ, బాండవుండు నియోగించెఁ బార్థివేంద్ర
సర్వరత్నాకరైకప్రశస్తరత్న, పుంజముల కాస్పదము ధర్మపుత్త్రగృహము.

తే. యజ్ఞదీక్షితుఁ డయినధర్మాత్మజునకు, గౌడకాంభోజపతు లనేకప్రకార
వర్ణకంబళములు శుకవర్ణవాహ, నివహములుఁ దెచ్చి యిచ్చిరి నెమ్మితోడ.

ఉ. సాగరసారవారిరుహశోక్తికమాక్తికవిద్రుమద్రుమై

లాగురుచందనంబులు ప్రియంబున నిచ్చిరి తెచ్చి యున్నత
శ్రీగుణయుక్తమై బరఁగుసింహళ కేరళ చోళ పాండ్యదే
శాగతరాజపుత్రులు మహాగుణశాలి కజాతవైరికిన్. 110

ఉ. మండితసూర్యరశ్మిరుచిమన్మణిహారచయంబుతోఁ గట
స్యందిసుగంధిదానజలసంపద నొప్పెడువాని దేవకీ
నందనుఁ డిచ్చెఁ బ్రీతిఁ బదునాలుగువేలు గజంబులక్ జనా
నందనకీర్తి యైనయమనాథతనూజున కిష్టమిత్రుఁ డై. 111

క. హరియును గిరీటియును నొం, డొరుల కభీష్టములు సలుపు రీచుండుదు రం ద
య్యిరువురు నేకాత్ములు జన, శరణ్యు లుత్తములు నిత్యసాంగత్యమునన్. 112

వ. మఱియు నయ్యుధిష్ఠిరున కనురక్తుం డయి విరాటుండు రెండువేలు గజంబుల నిచ్చె ద్రుపదుండు వేయి గజంబులను బదివేలు హయంబులను బదునాలుగువేలు విలాసినీజనంబులం బదివేలు దాసీగృహస్థుల నిచ్చెఁ గురు కుకు రోలూక కేకయ కాశ్మీర కాంభోజ గాంధార మద్ర ద్రవిడ మగధ మాళవ కళిం గాంగ వంగ బంగాళ గౌడాంధ్ర కేరళ కోస లాదిమహీపతులునుం బ్రాగ్జ్యోతిషంబున భగదత్తుండును మరుకచ్ఛనివాసులును జేదిపతులును నాజానేయ బాహ్లీక హూణ పారసీయదేశంబులం గలహయంబులం బర్వతనిభంబు లైనయిభంబులను దివ్యాంబరాభరణభూషితంబు లయినయోషిత్సహస్రంబులను నపరిమితంబు లయినయజావి గో మహిషంబులను హిరణ్య రత్న రజత కంబళాంబరాదుల నిచ్చిరి మఱియు మేరుమందరమధ్యకీచకవనవాసు లయినకుళింద పారద బర్బర తురుష్కతంకణ పరతంకణాధిపతులును వశగతు లై హిమశైల రామశైల కురుదేశజంబు లైనకౌసుమక్షౌద్రపాత్రంబులును దివ్యౌషధంబులను నింద్రనీలేంద్రగోపపికచంద్రమయూరకీరవర్ణతురంగంబులను సౌవర్ణ కీటజపట్ట జాండజశయ్యలను నిశితధీర్ఘనిస్త్రింశంబులను మణికాంచనరచితగజదంతమయశిబికాసనంబులను నిచ్చిరి వాసవసఖుం డయినగంధర్వపతి చిత్రరథుం డనువాఁడు నన్నూఱు గంధర్వహయంబుల నిచ్చెఁ దుంబురుం డనుగంధర్వుండు నూఱుహయంబుల నిచ్చె. 113

ఉ. భావిపురాతనాద్యతనసార్థివలక్ష్ములు పాండవేయుల
క్ష్మానిభంబుతోడ నుపగమింప సమంబులు గా వశేషరా
జావళిలోన నత్యధికు లై నసపత్నులపేర్మిఁ జూచి యో
జూవె సహింప నోపక కృశోదర వివర్ణుఁడ నై తి నెంతయున్. 114

ఆ. ఒక్కలక్షభూసురోత్తముల్ గుడిచిన, మొనసి తనకుఁ దాన సామయుశంఖ
మొక్కనిమిష మేని నిడుగక మ్రోసెన, య్యధ్వరోత్సవంబు నన్నినాళ్లు.

సీ. జన్నంబు సూడంగ సకలభూములనుండి, వచ్చినరాజన్యవరుల నవని
సురులను వైశ్యుల శూద్రుల నాత్మీయ, బంధు సుహృద్వర భట నియోగ

జనులను బేదల కీ సాధుల నిత్యంబుఁ, దాన పరీక్షించి కీ తగ వెఱిఁగి
యన్నంబు దయఁ బెట్టి కీయందఱుఁ గుడిచినఁ, దనుమధ్య యర్ధరాత్రంబునపుడు

ఆ. గాని కుడువ దట్టి కీకమలాక్షి ద్రౌపది, యదియుఁ గాక యమ్మ కీహాధ్వరమున
నధముఁ డయ్యుఁ గడుఁ బ్రీయంబున నభ్యర్చ్చి, తుండకాని వంచి కీతుండు లేఁడు.

క. ధరణి హరిశ్చంద్రుఁడు భా, సురయశుఁ డయి చేసె రాజ కీసూయం బదియుఁ
సరి గా దనియే వగతును, సురుచిరవిభవమునఁ బొండు కీసుతుయజ్ఞముతోన్. 117

వ. అట్టి రాజసూయాధ్వరంబున నవభృథసమయంబునందు బ్రహ్మర్షి రాజర్షి లోకపా
లపరివృతుం డయినమ హేంద్రుండునుంబోలె నున్న ధర్మ్మతనయు నారద పారాశ
ర్యాదిమహాముని సమేతుం డయి ధౌమ్యుం డ శేషతీర్థజలంబుల నభిషిక్తుం జేసిన.

సీ. అభిషిక్తుఁ డయినయ కీయ్యమరాజసుతునకు, సాత్యకి మా క్తిక కీచ్ఛత్ర మొప్పఁ
బట్టె భీముండును కీ బార్థుండు మణిహేమ, దండచామరయుగ కీధారు లయిరి
కమలనాభుండును కీ గవలును ద్రుపదేశ, పుత్త్రుండు వేర్వేఱ కీ భూమిపతుల
మూర్ధాభిషిక్తుల కీ మొక్కిఁంచు చుండిరి, దర్పంబు వెలయంగ కీ దానిఁ జూచి

ఆ. యేను మొదలుగా మ కీహీపతు లెల్లను, దీ ప్తి దఱిఁగి యుండఁ కీ దివిరి మమ్ము
నగిరి కృష్ణపాండు కీనందనుల్ ద్రౌపదీ, సాత్యకులుఁ గరంబు కీ సంతసమున. 119

వ. మఱియు నయ్యుధిష్ఠిరుండు. 120

సీ. అనఘుఁ డై యెనుబది కీయెనిమిదివేవురు, బ్రాహ్మణప్రవరుల కీ బ్రహ్మవిదుల
వెలయంగ నల్లిండ్ల కీ నిలిపి ప్రత్యేకంబ, ముప్పంద్రు దాసుల కీ నొప్ప నిచ్చి
ముదముతో రక్షించుఁ కీ బదివేవు రుత్తమ, భూసురు లతనియ కీగ్రాసనమునఁ
గలధౌతమయపాత్ర కీములఁ బ్రతిదినమును, గుడువను గట్టను కీ దొడువఁ బూయ

ఆ. నుభవింపఁ గలుగు కీటది యేమి పురుషార్థ, మయ్య కష్టపురుష కీనట్లు లోరుల
పే ర్మి జూచు చుండఁ కీ బెద్దయు నే నోప, ననినఁ బతికి నిట్టు కీ లనియె శకుని. 121

క. భానుప్రభ లగుపాండుమ, హీనాథాత్మజులలక్ష్మి కీ యెల్లను నీకుఁ
నే నపహరించి యిత్తు ధ, రానుత మాయాదురోదకీరవ్యాజమునన్. 122

వ. ధర్మ్మతనయుండు జూదంబునకుఁ బ్రియుండుగాని యందులయుక్కివం బెఱుంగం
డే నక్షవిద్యయం దతిదక్షుండ నాతని నశ్రమంబున నోడించి తదీయరాజ్య
విభూతి నీ కిచ్చెద వగవ కుండు మని పలికిన శకునిపలుకులకు సంతసిల్లి దుర్యో
ధనుండు దండ్రిపాదంబులపయిం బడి మ్రొక్కి యాశకునిమతంబున కొడంబడ
వలయు ననినఁ గొడుకునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 123

క. ధీరమతి విదురతోడ వి, చారింతము వాఁడు నయవికీశారదుఁడు గళా
పారగుఁడు దీర్ఘదర్శి య, పారహితారంభుఁ డుభయకీపక్షంబులకున్. 124

వ. సురపతిగురుం డై నబృహస్పతి సేసిననీతిశాస్త్రరహస్యంబులందు మాకంటె విదు

రుం డెంతయు విశారదుం డాతనిబుద్ధిబలంబుననుఁ నాపగేయుబాహుబలంబు
ననుంజేసి యీరాజ్యతంత్రంబు వర్తిల్లుచున్నయది గావున నవ్విదురానుమతంబున
నెగడుట లగ్గ ననిన దుర్యోధనుం డిట్లనియె. 125

తే. పాండుపుత్త్రుల కెప్పుడుఁ గీ బత్తుపాతి, విదురుఁ డని చెప్పఁ దొల్లియు గీ విందు దీని
నెటిఁగి వారించుఁ గా కతఁ గీ డేల శకుని, కైతవంబున కొడఁబడుఁ గీ గారవేంద్ర.

తే. దీని కొడఁబడు మొడఁబడఁగీవేని నేఁడ, యీక్షణమ సర్వభక్షుచే గీ భక్షితుండ
నగుదుఁ దెల్లమే నల్లైనఁగీవగపు దక్కఁ, విదురుఁడును నీవు నుండుఁడుగీముదముతోడ.

క. అని కడు నడలుగఁ బలికిన, విని ధృతరాష్ట్రుండు దుఃఖగీవివశాత్మకుఁ డ
య్యును నెద నది యుచితము గా, దని వగచుచు నాత్మజునకు గీనాహ్లాదముగాన్.

వ. అప్పుడు వేవురు శిల్పాచార్యుల రావించి కనకఖచిత స్తంభసహస్రంబులను విచిత్ర
ద్వారశతంబులను వివిధరత్నరుచిరప్రదేశంబులనుంజేసి రమ్యంబుగా నొక్కసభ
నిర్మింపం బనిచి యొక్కనాఁ డేకాంతంబ విదురునకు శకునిదుర్యోధనులయభిప్రా
యంబు చెప్పిన విని విదురుండు విస్మితుం డై కలిద్వాపరసమీపం బగుటయు
జూదం బఖిలప్రజాక్షయకరం బగుటయు నెఱిఁగి ధృతరాష్ట్రున కిట్లనియె. 129

విదురుఁడు ధృతరాష్ట్రునితో జూద మాడఁ దగ దని చెప్పుట.

ఆ. ఇట్టికార్యమునకు గీ నే నవశ్యంబును, నొడబడంగ నోప గీనుక్కవమున
సుతులతోడఁ నేల గీ సుతులకు భేదంబు, సేయఁ గడఁగి తిదియుఁ గీ జెట్ట యనక.

తే. ఒలసి నీపుత్త్రు లెల్ల నొంగీడొరులతోడ, నెట్లొడంబడి యుండుదు గీ రట్ల చేయ
వలయుఁదమలోనజూదంబుగీవాదునగుటఁ,గలహమూలంబయెట్టిశాంగీతులకునైన.

వ. నీనేర్చువిధంబున శకునిదుర్యోధనులదుర్వ్యవసాయం బుడిగించి యిక్కురువంశంబు
రక్షింపు మనిన విదురునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 132

ఉ. పుత్త్రుల కేల భేద మగు గీ భూనుత యేనును నీవు జాహ్నవీ
పుత్త్రుఁడు నుండఁగా నహితగీమున భయమున దొరకొన్నె నాకు నా
పుత్త్రులకుం బ్రసాదకృతగీబుద్ధులు వేల్పులు గాన దీనికిన్
మిత్త్రనిధీ యొడంబడుము గీ మిన్నక సంశయ మంద నేటికిన్. 133

వ. వడి గలతురంగంబులం బూనినరథం బెక్కి యింద్రప్రస్థపురంబునకుం జని
యిందులకు ధర్మనందనుం దోడ్కొని రమ్మని విదురుం బంచిన నాతండును నాప
గేయున కంతయు నెఱిఁగించి యిది యపకర్మం బను చుండె నిట ధృతరాష్ట్రుండు
దననిర్మింపంబంచినసభ దుర్యోధనునకుం జూపి యాతని కేకాంతంబున నిట్లనియె.

క. జూద మిది యేల దీనను, భేదము మీలోనఁ బుట్టుఁ గీ బెలుచన యుష్మ
ద్భేదమునఁజేసి యెగ్గు, త్వాదిల్లు ధరిత్రిఁ బ్రజకు గీ భయజననం బై. 135

ఉ. ఇమ్మహి నీవుఁ బాండవులు నెప్పటియట్లు పరస్పరానురా
గమ్మున నేలు చున్కి యిది కార్యము పాండవలక్ష్మి నీ కస
హ్యమ్మున నేల వంచనఁ బరార్థపరిగ్రహబుద్ధిఁ జేసి పా
పమ్ముగుఁ బాపకారులకుఁ బాయు నవశ్యము నర్థధర్మముల్. 136

వ. ధర్మార్థధర్మవిదుండై నవిదురున కిది సమ్మతంబు గాదు ధర్మజుధనసంపదకంటె నేను
మడుంగులు నీకు ధనసంపద గలదు వానిచేసినయజ్ఞంబుకంటె విశేషంబుగా దక్షిణా
లిచ్చి నీ కిష్టం బయినయజ్ఞంబు సేయుము నీకును భూలోకంబునం గలరాజులె
ల్లం దమసర్వస్వమ్ములుఁ దెచ్చి యిత్తు రనిన విని దుర్యోధనుండు దండ్రి కిట్లనియె.

క. ఇమ్ముల ధర్మజుతో జూ, దమ్మాడఁగఁ గాన్ప నాకు ధరణీశ్వర యి
జ్ఞమ్మదియ సమస్తైశ్వ, ర్యమ్ములు వడయఁగ నుపాయ మభిమతబుద్ధిన్. 138

క. మీ రిందుల కందకుఁ జను, దేరఁగ నే నంద యుండి తీతిని సభ నూడ్చ
ధారుణి నట్టియపూర్వస, భారచనలు వినఁగఁ జూడఁ బడ వెవ్వరిచేన్. 139

వ. నిర్మలస్ఫటికశిలానిర్మితం బై శశిప్రకాశం బై వివిధరత్నప్రభాభాసురం బైన
యాసభావిభవంబు సూచువేడుక నందుఁ గ్రుమ్మరువాఁడ హరినీలబద్ధస్నిగ్ధమణిస్థ
లంబునందు జలబుద్ధిం జేసిఁ బరిధానోత్కర్షణంబు సేసి విమలశిలాతలబుద్ధి నుద
కపరిపూర్ణం బయినవాపి సొచ్చి కట్టినపుట్టంబు దడియం ద్రెళ్లిన నన్నుం జూచి
వృకోదరుండు నగియె దాని నంతయు నెఱింగి ధర్మరాజచోదితు లయినకింకరులు
నాకుం బరిధానంబులు దెచ్చి యిచ్చిరి మఱియు వివృతద్వారంబుఁ గవాటఘటితం
బని చొర నొల్లక కవాటఘటితంబు వివృతంబుగా వగచి చొరం బోయి తత్కవా
టస్ఫటికశిలాఘట్టితలలాటుండ నై ననన్నుం జూచి యనేకసహస్రవిలాసినీపరివృత
యయి యున్నద్రౌపది నగియె నంత నకులసహదేవులు పఱతెంచి యిదె వాకిలి
యిట వచ్చునది యని నన్నుం దోడ్కొని పోయి రట్టిసభాప్రలంభంబు నాకు
హృదయశల్యం బయి యున్నయది. 140

క. పెద్దలు హీనతఁ బొందిరి, తద్దయు హీనులు సమృద్ధిఁ గ్రమ్మిరి నియమం
బెద్ది విధియోగమున కసు, హృద్దరోన్నతులు సూచి యెట్లు సహింతున్. 141

క. పరమసుఖోపాయంబునఁ, బరసంపద నేకొనంగఁ బడునేని నరే
శ్వర యంతకంటె మిక్కిలి, పురుషార్థం బెద్ది యొండు భూనాథులకున్. 142

క. నముచి యనుదనుజుఁ డుగ్రత, పము సేయుచు నున్న వాని బలమథనుఁ డధ
ర్మమున వధియించె రిపుప, క్షము నెమ్మెయినైనఁ జెఱుపఁ గావలయు నిలన్.

ఆ. అల్పుఁ డయ్యు మనుజుఁ డతిపరాక్రమమున, పేర్మిఁ దరతరంబ పెరుఁగుచున్న
వాఁడు మ్రాని మొదలి వలి్మక మామ్రానిఁ, జెఱుచునట్లు గడఁగి చెఱుచుఁ బగర.

తే. అహితవృద్ధియుఁ బేక్షితంబగుడునల్ప, మగుమహావ్యాధియును బోలె నదియసాధ్య
మయియుఁ బేక్షకు నిర్మూలితాత్మఁ జేయుఁ, గాన పాండవశ్రీ యుపేక్ష్యంబుగాదు.

వ. దాని నెవ్విధంబున నయిన నపహరింప వలయు నట్లు గానినాఁడు నాహృదయ
తాపంబున కుపశమనంబు గా దనిన దుర్యోధనునకు శకుని యి ట్లనియె. 146

సీ. నాగరథాశ్వసంఘాహ మొనర్పక, యొడ్డనంబులు దీర్ప కుభయసైన్య
వీరులకరముల వివిధాయుధంబుల, ననోన్యసంఘట్టనారవంబు
లెసఁగంగ సంగ్రామ మేర్పడఁ జేయక,యక్షముల్ దొలిచి యే నశ్రమమునఁ
బ్రతిపక్షతతులసంహారపదలు జయించి నీ, కిచ్చెద వగవంగ నేల ధర్మ
ఆ. రాజుఁ బ్రీతితోడ రావించి యతనితోఁ, గడఁగు జూద మాడఁ గౌరవేంద్ర
యొండుపాటఁ బాండవోన్నతి వేల్పుల, కయిన నపహరింప నలవి గాదు. 147

వ. అనిన ధృతరాష్ట్రుండు దాని కొడంబడ నొల్లక యేను విదురుశాసనంబున వర్తిల్లు
చున్నవాఁడ నాతం డర్థానర్థవిదుండు సకలకార్యసమర్థుండు జూదంబున విగ్రహం
బగు ననియె బలవంతులతోడివిగ్రహంబు పరిహరించుట లగ్గు నావచనంబు
ధర్మోపేతంబు దీని నతిక్రమించి యనుతాపంబు సేయక యిప్పుడు జూదం బుడిగి
యెప్పటియట్ల యుండుట కార్యం బనిన విని దుర్యోధనుం డతని కి ట్లనియె. 148

క. తనకార్య మెరుమతంబున, నొనరింపఁగ నగునె నేర నియొరునిమతంబుం
దనమతము నొక్కఁడు గ నో, పునె చెచ్చెర నిశ్చయింపఁ బోలునె దానిన్.

ఆ. విదురుమతము పాండవేయహితార్థంబు, వానిబుద్ధి నెగడ వలవ దన్య
పక్షపాతబుద్ధిఁ బరఁగుచు నుండెడు, నట్టివాని నాప్తుఁ డనఁగ నగునె. 150

వ. జూదం బన్నది పురాణంబులయందును వినంబడు దీన దోషంబు లేదు సుహృ
ద్ఘాతంబున దేవసాయుజ్యంబు వడయుదురు గాన దీనిం బ్రవర్తింప శకుని కాన
తిచ్చి యిమ్ములకు ధర్మనందను రావింప వలయు ననిన ధృతరాష్ట్రుండు పెద్దయుం
బ్రొద్దు చింతించి యెట్టకేనియు దాని కొడంబడి విదురుం బిలిపించి వాని కిట్లనియె.

చ. అనుపమరత్నకాంచనచయాంచిత మీసభ దీని ధర్మనం
దనుఁ డనఘుండు దానుఁ దనగోత్రుల నిందుల కేఁగుదెంచి చూ
చినఁ గడు సంతసం బగు విశిష్టజనస్తుత నీవు వానిఁ దో
డ్కొని చనుదెమ్ము భూసురసఖుఁ బుధబంధుజనానురంజనున్. 152

వ. ఇట్టివిచిత్రరత్నసభావేదికాతలంబున నతండును దుర్యోధనుతోడం బ్రొద్దువోక
సుహృద్ఘాతంబుఁ బ్రవర్తించు ననిన విని విదురుండు విషణ్ణహృదయుం డయి
మాయామరోదరంబు దుస్సహంబుగాఁ జింతించి దీని నుడిగిన నుభయపక్షంబులకు
ల గ్గగు నని పెక్కుమాఱులు వారించి.

విదురుఁడు ధర్మరాజుం దోడ్కొని వచ్చుట.

క. అవిలంఘనీయ మీదు, ర్వ్యవసాయం బనుచు సత్యవచనుఁడు ధర్మా
ర్థవిదుం డప్పుడు ధృతరా, ష్ట్రవిధాతృనియోగమున కొడంబడి యంతన్. 154

క. ఇంద్రప్రస్థపురంబున, కింద్రగురుప్రతిభుఁ డరిగి యింద్రసమానుం
జంద్రయశు ననుజసహితు నృ, పేంద్రుని ధర్మసుతుఁ గాంచె నెంతయుఁ బ్రీతిన్.

వ. అతనిచేత నభ్యర్చితుం డయి కుశలం బడిగి నిజాగమనప్రయోజనం బెఱిఁగించిన విని విదురునకు ధర్మతనయుం డిట్లనియె. 156

సీ. పుత్రవత్సలుఁడు విచిత్రవీర్యాత్మజుఁ, డార్యుండు ధృతరాష్ట్రుఁ డాదరించి
నిన్ను నియోగించె నన్నుఁ దోడ్కొని తేర, నీవును వచ్చితి నెమ్మితోడ
లాలితాపూర్వసభాలోకనంబున, యందు జూదంబు కార్యంబె చెపుము
జూదంబుకతమున భేదంబు గా కుండ, నేరదు మాలోన నీనియోగ

ఆ. మనఘ మాకలంఘ్యమయినట్లు ధృతరాష్ట్ర, పనుపుసేయ నీకుఁ బాడి యదియ
యనుచు విధినియుక్తుఁడయి యప్డ విదురుతో, నేఁగ నిశ్చయించెనిందుకులుఁడు.

క. అనుజులు ద్రుపదాత్మజయును, ననుచరముఖ్యులును ధౌమ్యుఁ డాదిగ విద్వ
జ్జనులును దోఁ జనుదేరఁగ, ననసన్నిభతేజుఁ డరిగె నిభపురమునకున్. 158

వ. అందు దుర్యోధనదుశ్శాసనాదిపుత్రశతంబుతో భీష్మశకుని సైంధవ కర్ణ గౌతమ ద్రోణాశ్వత్థామ సోమదత్తసమేతుం డయి యున్న ధృతరాష్ట్రునకు భానుమతీ ప్రభృతిస్నుషాపరివృత యయి తారకాపరివృత యయి యున్నరోహిణియుంబోలె నున్న గాంధారీదేవికిఁ గురువృద్ధజనులకు నతివినయంబున ననుజసహితుం డయి ధర్మతనయుండు మ్రొక్కె నంత ద్రుపదరాజనందనయు గాంధారికి మ్రొక్కినకోకమలిం జూచి గాంధారికోడం డ్రెల్లను విస్మిత లయి యిట్లనిరి. 159

తే. అఖిలలావణ్యపుంజంబునబ్జభవుఁడు, మెలఁతఁగా దీనియందు నిర్మించెనొక్కొ
కానినాఁ డిట్టికాంతి యేకాంతలందు, నేల లేదని సామర్షహృదయ లయిరి.

వ. ఇట్లు పాండవకౌరవు లతిప్రణయగౌరవంబున నద్దివసంబు సలిపి రంతఁ బ్రభాతంబ.

ఉ. ఆధృతరాష్ట్రు చేసినయనర్ఘమణిప్రకరావబద్ధళో
భాధృతి నొప్పుచున్న సభ పార్థివముఖ్యుఁడు ధర్మజుండు దు
ర్యోధనుఁ డర్థిఁ జూపఁగ సహోదరవీరులుఁ దాను జూచి ల
క్ష్మీధరమూర్తి యెంతయును మెచ్చె మనంబునఁ దద్విభూతికిన్. 162

వ. అయ్యా పూర్వసభామణికుట్టిమంబున నందఱు సుఖాసీను లయి యిష్టసంభాషణాది క్రీడావసరంబున నున్నంత దుర్యోధనుండు యుధిష్ఠిరున కిట్లనియె. 163

క. అనఘ సుహృద్ధ్యాతం బిం, దొనరింతము పొ్రద్దు వ్రొక్కఁ యును నగు జూదం
బునకుం బ్రియుఁడవు దక్షుఁడ, వన విందుము నిన్నుఁ బ్రీతి నక్షజ్ఞులచేన్. 164

వ. అనిన వానికి ధర్మతనయుం డిట్లనియె. 165

తే. క్షత్రనీతిక్రమంబులుఁగావు సూవె, నికృతియును జూదమును ధర్మనిత్య లైన
వారి కీరెండు వర్జింప వలయు నెఁదుఁ, బాపవృత్తంబు జూదంబు పార్థివులకు.

ఆ. కుటిలమార్గు లయిన కుత్సితకితవుల, తోడఁ గడఁగి జూద కే మాడఁ జనదు
దానఁజేసి యర్థ ధర్మవివర్జితు, లగుదు రెట్టివారు కే జగములోన. 167

వ. మఱియు మామామ్యాతంబున జయించుట మహాపాతకం బనియును ధర్మద్యూ
తంబున జయించుట ధర్మయుద్ధంబున జయించుఁనంతియపుణ్యం బనియును నసితుం
డయిన దేవలుండు సెప్పె ననిన నయ్యుధిష్ఠిరునకు శకుని యిట్లనియె. 168

క. ద్యూతకలాకుశలుం డగు, నాతఁడు లోకజ్ఞుఁడును మహామతియును వి
ఖ్యాతుఁడు నగు సత్క్షత్రియ, నీతివిదుఁడు దగునె దాని కే నిందింపంగన్. 169

క. బలహీను లయినవారలు, బలవంతుల నొడుచునపుడు కే బహుమాయల న
చ్చలమునఁ జేయుట యెందును, గలయదియ జయంబ కాదె కే కర్తవ్య మిలన్.

వ. జూదంబున కీ ఖ్యాడుదేని నుడుగు మనిన నాతనికి ధర్మరా జిట్లనియె. 171

ధర్మరాజు శకునితో జూదం బాడుట.

క. బలవద్ద్యూతార్థముగాఁ, బిలువంబడి మగుడ నగునె కే వెక్కులు పలుకుల్
వలుకంగ నేల యని య, త్యలఘుఁడు ధర్మజుఁడు జూద కే మాడఁ గడంగెన్.

వ. ఇట్లు జూదంబున నయ్యెడుదోసం బెఱింగియు దైవానుశాసనంబున ధర్మజుండు
దాని కభిముఖుం డయి చందనకర్పూరవారిపరిషిక్తం బయినద్యూతరంగంబు
నందు ముందర గంధపుష్పార్చితంబు లయినయభిమతాక్షంబు లమర్చికొని యున్న
సౌబల వినింశతి చిత్రసేన వికర్ణులం జూచి వీరిలో నెవ్వఁడు నాతో జూదం బాడెడు
వాఁ డనిన నాతనికి దుర్యోధనుం డిట్లనియె. 173

తే. అనఘ మామామ శకుని నా కే కై కడంగి, జూద మాడెడి నీతోడఁ గాదు నాక
యీతఁ డొడ్డినధనరాసు కే లెవ్వి యైనఁ, బోఁడిగా నీకు నీఁ గలకేవాఁడ నేను.

వ. అని తనచేతియనర్ఘ్యరత్నకటకంబు లొడ్డిన నన్యులకయి యన్యులు జూదం
బాడుట యెంతయు విషమం బనుచు ధర్మతనయుండు సాగరావర్తసంభవంబు
లయినపరార్థ్యమణిహారంబు లొడ్డె నిట్లు సుహృద్ద్యూతంబు ప్రవర్తిల్లు నది యైన
నచ్చోటికి వచ్చి భీష్మధృతరాష్ట్ర విదుర కృప ద్రోణాశ్వత్థామలు విచితోచ్చాస
నస్థు లయి దానిం జూచుచుం బ్రహృష్టహృదయు లయి యుండి రంత. 175

తే. అభిమతాక్షముల్ దొల్చి మాకేయావిదుండు
సుబలరాజాత్మజుఁడు ధర్మసుతు జయించె
నొడుతు నే నింక నని వెండికేయును గడంగె
శకునితో జూద మాడ నా కే శశికులుండు. 176

వ. ఇట్లు యుధిష్ఠిరుండు బద్ధమత్సరుం డయి పెఱిగి యొడ్డుచు నిష్క-సహస్రభరితా
నేకాయుతకుండమండితంబు లయినసువర్ణభాండాగారంబులును వజ్రవైడూర్య
మరకత మాక్తిక నీల ప్రవాళ పద్మరాగాదివివిధశుద్ధవిపులరత్నపరిపూర్ణంబు లైన
రత్నభాండాగారంబులుం బ్రత్యేకంబ పంచద్రోణకాంచనసంచితంబు లయిన

చతుశ్శతనిధులును మణికింకిణీజాలాలంకృతంబు లయినయసంఖ్యాతజాతరూప
వరూథయూథంబులుం గనకకక్ష్యాకుథసనాథంబు లయినమదాంధగంధసింధుర
సందోహంబులుం బరార్థ్యరత్నభూషణభూషితంబు లయినయోషిత్సహస్రంబు
లును ననుదినాతిథిజనభోజనపాత్రహస్తు లయినశతసహస్రపరిచారకులను నర్జు
నకుఁ జిత్రరథుం డిచ్చినగంధర్వహయంబులం దొట్టి దుగ్ధపానశాలితండులఖాదనం
బునం బెరుఁగు చున్న జాత్యశ్వాసేకాయుతంబులు న జావి గో మహిష ఖర రా స
భనివహంబులు నొక్కొక్కయొడ్డునన యొడ్డి యోటువడినం జూచి విదురుండు
ధృతరాష్ట్రునకు రహస్యంబున ని ట్లనియె. 177

క. ఖలుఁ డీదుర్యోధనుఁ డె, గ్గులతోడన యుద్భవిల్లె నీగోమాయురుతం
బులు వించె దుర్నిమి త్తం, బులు పెక్కులు వుట్టె వీనిఁ బుట్టినవేళన్. 178

వ. తొల్లి యెన్నండును బాపంబుం బొరయని భీమసేన ప్రతీప శంతనులకులంబు
దుర్యోధనుకారణంబునం బాపభూయిష్ఠంబు గా నున్న యది యొక్కనికారణం
బునఁ గులంబున కెగ్గు నేని వాని దూషించి కులంబు రక్షించుట ధర్మం బని శు
క్రుండు సెప్పెఁ గులరక్షణార్థం బంధకయాదవవృష్ణివీరులు కృష్ణునియోగించి కుల
దూషకుం డైనకంసుని వధింపించిరి గావున. 179

మత్తకోకిలము. వాసవాత్మజుఁ బంపు మిప్పుడ నీ వాఁడు ధర్మవిదుండు నీ
శాసనంబున నిగ్రహించు వికారదూరు సుయోధనున్
భూసతీశ్వర దీన నీకులకున్ మహీప్రజకున్ గత
శ్వాసవృత్తి సుఖంబు వొందుఁ బ్రథానవిగ్రహ మేటికిన్. 180

ఉ. ఇమ్మనుజాధమున్ గుణవిహీను బహిష్కృతుఁ జేసి ధర్మమా
ర్గమ్మునఁ గౌరవాన్వయముఁ గావుము పాండుతనూజులం బ్రతా
పమ్మెసఁగంగ నేలు మిది పథ్యము సు మ్మొకనక్క నిచ్చి సిం
హమ్ముల విల్చికో లుఱుదె యన్యులె వారలు కౌరవేశ్వరా. 181

మధ్యాక్కర. అంగారములు గొనువేడ్కఁ బుష్పఫలావళీలలిత
తుంగద్రుమప్రకరంబుఁ గరుణావిదూరుఁ డై కాల్చు
నంగారకారుఁ బోలంగ సమకట్టె నర్థలోభంబు
నం గురుకులహానికరుఁ డయి ధారుణీనాథ నీసుతుఁడు. 182

ఆ. అధికదర్పయుక్తుఁ డై బలీవర్దంబు, నగముదరి విదారణంబు సేయఁ
గాలు ద్రవ్వునట్లు గడుబలాఢ్యులతోడ, నేచి వీఁడు విగ్రహింపఁ దొడఁగె. 183

వ. ఇంక నయిన నుపేక్షింపక యీదుష్టదుర్వ్యాతంబు వారింపు మనినఁ బుత్రస్నేహం
బున నెద్దియుం జేయునది నేరక ధృతరాష్ట్రుండు మిన్న కుండె నంత విదురుండు దు
ర్యోధనున కభిముఖుం డై యి ట్లనియె. 184

క. న్యాయంబు విడిచి సొబలు, మాయాదూ్యతమునఁ బాపగమతి వై భరతా
మ్నాయు లగుపాండవేయుల, శ్రీ యిమ్మెయిఁ గొనిన నిన్ను గీసీ యనరె యెురుల్.
క. ధృతిమంతుల భుజవిక్రమ, జితశత్రులఁ బాండవేయగీసింహులను మదో
ద్ధతిమైఁ బరాజితులఁ జే, సితి వారల కిట్లు నికృతి గీ సేయుట లగ్గే. 186
వ. అనిన విని విదురుఁడు దుర్యోధనుం డిట్లనియె. 187
సీ. పరులగుణంబుల గీ పలుమాఱుఁ గీ ర్తింతు, పఱుంబ పలుకుదు గీ పాండవులకు
ధా ర్తరాష్ట్రుల సంతగీతంబు నిందింతువు, కుడిచినచోటికిఁ గీ గూర్చ వెపుడు
నుత్సంగతలమున గీ ను గ్రవిషోరగం, బున్నట్లు నీవు మాగీయొద్ద నునికి
పరులసంపద సుఖోగీపాయబలంబునఁ, గొనుట భూపతులకు గీ గుణము కాదె
ఆ. యడుగకయును గర్జగీమది యిష్టుఁ డై చెప్పఁ, నతని కాడఁ దగినగీయదియ మమ్ము
నిట్టు లట్టు లనఁగ గీ నేల నీయిమ్ముల, నుండు బుద్ధి సెప్పఁ గీకుండు మాకు. 188
వ. అనిన విదురుం డిట్లనియె. 189
క. చెడఁ గఱపువార చెలులుం, గడుకొని నీయట్టివారిగీకర్జంబులు సె
ప్పెడువారుఁ గాక నీకుఁ, మడవక మాయట్టివారిగీమాటలు గొఱయే. 190
తే. ప్రియము వలికెడువారిన గీ పెద్దమెత్తు, రప్రియంబును బథ్యంబు గీ నై నపలుకు
వినఁగ నొల్లరు గావున గీ వేడ్క దానిఁ, బలుక రెవ్వరు ను త్తమగీప్రతిభ లయ్యు. 191
తే. మొదల నప్రియ మయ్యును గీ దుదిఁ గరంబు
పథ్య మగుపల్కు ప్రియులందు గీ బలిమి నై నఁ
బలుక వలయు మో మోడక గీ యొలసి యట్టి
వాఁడు దగుసహాయుండు భూగీవల్లభునకు. 192
వ. ఏను సపుత్త్రకుం డై నవైచిత్రవీర్యకార్యంబునకు హితుండ నై నెగడుదు నట్టిన
న్నన్యథాబుద్ధి నొల్లక పలికితి పాండవులతోడివిగ్రహంబు లగ్గు గా దని చెప్పి విదు
రుండు విగతవచనుం డై యుండె నంత శకుని ధర్మనందనున కి ట్లనియె. 193
ఉ. ఎల్లధనంబు నోటు వడి గీ తిందుకు లేశ్వర యింక నొడ్డఁగా
మెల్లము నాకుఁ జూపు మని గీ ముందట సారెలు ద్రోచి యాడఁగా
నొల్లక యున్న సొబలున గీ కున్నతచిత్తుఁడు ధారుణీతలం
బెల్లను నొడ్డి యోటు వడిగీయెఁ బలవద్వ్యసనాభిభూతుఁ డై. 194
వ. ఇట్లు దేవభోగబ్రాహ్మణవృత్తులు దక్కఁ దక్కినమహీతలంబును బ్రాహ్మణులు
దక్క సర్వప్రకృతిజనులను రాజపుత్త్రుల నొడ్డి యోటువడి వెండియు. 195
సీ. తమ్ముల సత్యంతగీధర్మసమేతుల, నాయతబాహుల గీ నాజిజయుల
నాదిత్యతేజుల గీ నాదిభూపాలక, చరితుల నభిమానగీసత్యరతుల
సహదేవ నకుల వాగీసవసుత భీములఁ, గ్రమమున నలువురఁ గీ గారవేంద్రుఁ
డొకొక్కయొడ్డున గీ నొడ్డి తన్నును నొడ్డి, యుక్కివంబున నప్పు గీ డోటువడిన

ఆ. నతనిఁ జూచి శకుని కి యనియె ని ట్లిల ని, న్నొడ్డి తధిప నీకు కి నొండుధనము
గలదు మఱచి తెట్లు కి కమలాక్షి పాంచాల, కన్య నీకు ధనము కి గాదె యనిన.

చ. అలయక వెండియుం గడఁగి కి యక్షరతుం డయి ద్రౌపదిఁ మహో
త్పలదళచారునేత్రఁ గులకి భామఁ బణంబుగఁ జేసి యొడ్డి సౌ
బలఖలుచేత నోటు వడి కి పాండుసుతుం డుడిగెఁ ధనంబు ల
గ్గలముగ నొడ్డ లేమి గతకి గర్వమునం గడు దీనవక్త్రుఁ డై. 197

సీ. ఆతనిఁ జూచి ద్రోణాచార్యకృపభీష్ము, లవిరళస్వేదాంగు కి లగుచు వృద్ధ
జనులును దారు నిశ్శబ్దనిరంతర, ముఖు లైరి విదురుండు కి మొగము వాయ
నిడి తల వాంచి త కి న్నెఱుఁగక దుఃఖితుం, డై యుండెఁ దక్కిన కి యాసదస్య
లందఱుఁ బ్రబలబాకి ష్పాంబుధారాకులి, తాత్ము లై రత్యుచ్చ కి మై పయోధి

ఆ. పటురవాభ మై సకి భాక్షోభ మయ్యె దు, చ్ఛ్వాసనుండుఁ గర్ణ కి సైంధవులును
నధికహర్షవికసికి తాస్యంబు లొప్ప నొం, డొరులఁ జూచి నగుచు కి నుండి రపుడు.

వ. ధృతరాష్ట్రుండును నిది యేమి సభాక్షోభం బెవ్వ రెవ్వ రేవ స్తువు లొడ్డి రని విదురు
నడుగు చుండె నట్టియవసరంబున దుర్యోధనుండు పాండవులం దనకు దాసులంగా
నొడిచినవాఁ డై పెఱిగి. 199

క. వరవుల్లఁ గలసి తనయులు, పరువడిఁ దుడువంగఁ గృష్ణ కి బనుచువగ భా
సురరాజ్యదర్ప మొప్ప వి, దురుఁ జెచ్చెర బంచె దానిఁ కి దోడ్కొని తేరన్. 200

క. దాని సహింపక విదురుం, డానరపతి కిట్టు లనియె కి నజ్ఞానులు నీ
తో నెన లే రొరు లిట్లు మ, హానిష్ఠురవృత్తిఁ బనుప కి నగునే నన్నన్. 201

క. మదమలినమనస్కుఁ డరుం, తుదుఁడు నృశంసుఁ డనఁ బరఁగు కి దుర్జనునకు సం
పద లెడ లయ్యును నాతని, మొదలిటిసంపదలతోఁ సకి మూలంబు చెడున్. 202

క. అవనీతలసామ్రాజ్యో, త్సవమునకును యోగ్య యైన కి సతి ద్రౌపది పాం
డవధర్మపత్ని నీ కం, తవమానము సేయ నేమి కి యనపాశ్రయమే. 203

తే. ఏల యాశీవిషంబుల కి నెఱిఁగి యెఱిఁగి, మూర్ఖ వై యలిగించెదు కి మొనసి యొరుల
ధనము నికృతిమై గొను టిది కి ధర్మ్యవగు నె, శకునిమతమునఁ బొపంబు కి జను నెచేయ.

వ. జూదంబున నెగ్గు వుట్టు దీన నయ్యెడుఫలంబు వేణుఫలంబునుంబోలె సహమూల
వినాశంబునకు నిమి త్తం బగు ననిన దుర్యోధనుండు విదురుం దూల నొదరి ప్ర
తికామి యనువానిం బిలిచి యీవిదురుం డెప్పుడు నరిష్టంబ కాని పలుకండు పాం
డవులకు వెఱచు నీవు వోయి ద్రౌపదిం దోడ్కొని రమ్మని పంచిన. 205

ప్రాతికామి ద్రౌపదిని సభకుఁ దోడ్కొని వచ్చుట.

ఆ. అవనినాథుచేత కి నాజ్ఞాపితుం డయి, సూతనందనుండు కి ప్రాతికామి
పాండవాగ్రమహిషి కి పాలికిఁ జని భక్తి, వినతుఁ డగుచు నిట్టు కి లనియె సతికి.

తరువ్రోజ. ధనసంపదలు నిజ్ఞధరణిరాజ్యంబుఁ ్ఞ దనయులం దమ్ములఁ్ఞదన్నను నిన్నుఁ
దనర జూదం బాడి ్ఞ ధా ర్తరాష్ట్రులకు ్ఞ ధర్మతనూజుండు ్ఞ దా నోటువడియె
వనజాక్షి కారవ్ఞవరుపని నిన్న ్ఞ వడిఁ దోడుకొని పోవ ్ఞ వచ్చితి నిపుడ
చనుదెమ్ము కారవేఁశ్వరుకడ కనిన ్ఞ జలజాయతాక్షి పాంఞ్చాలి యిట్లనియె. 207

ఆ. ఏయుగంబునందు ్ఞ నెట్టిదుష్కృతవుండు, భార్య నొడ్డి యోటుఞ్వడినభ ర్త
గలఁడె యిది వినంగఁ్ఞగడు నపూర్వంబయ్యె,నిట్లు సేయునొక్కాఁయిందుకులుఁడు.

తే. మున్నుదనోనటువడి మఱిఞ్ఞనన్ను నోటు,వడియెనో తన్ను మునోనటుఞ్వడి విభుండు
గ్రన్నఁ దనోనటువడియెనోఞ్ఞయన్న నాకు,నెఱుఁగఁ జెప్పుము దీని నీఞ్ వెఱుఁగుదేని.

వ. ఎఱుంగవేని నక్కిఁతవునడిగి వచ్చి మఱి నన్నుం దోడ్కొఁని పోవ నగునేనిం దోడ్కొఁ
ని పో మ్మనినం బ్రాతికామి క్రమ్మఱి వచ్చి పాంచాలిపలుకులు ధర్మరాజునకుం
జెప్పిన దురోదరపరాజయదుఃఖితచేతస్కుఁ డగుటంజేసి యతఁడు వానికి నవ ర్త
ప్రతివచనుం డైనఁ బ్రాతికామికి దుర్యోధనుం డిట్లనియె. 210

క. సందిగ్ధ మయినయర్థము, నిందఱసన్నిధిన యడిగి ఞ్ తిందయెఱుంగఁ
సుందరిఁ బాంచాలేంద్రసు, తం దోడ్కొఁని రమ్ము పొమ్ము ఞ్ తడయక యనినన్.

వ. వాఁడును ద్రౌపదిపాలికిం బోయి దేవీ నీయడిగినయర్థంబ నిర్ణయించువా రయి
సభ్యులు నిన్ను రాఁ బంచిరి ర మ్మనిన దుర్యోధనుదుశ్చేష్టితంబునకు ధర్మరాజు
నమ్మతంబునకు వెఱచి యకోఁమలి ప్రాతికామిపిఱుంద నేకవస్త్రయు నధోనీ
వియు నవిరళగళితనయనోదకబిందుసందోహపరిపీడ్యమానపీన స్తన పరిధానాంత
రయు నగుచు సభకుం జనుదెంచి కురువృద్ధునమీపంబున నున్నంత ద్రౌపదిం జూ
డ నోపక లజ్జితులయి దుఃఖాయమానమానసులయి తలలు వాంచి యున్న పాం
డవులనై లక్ష్యం బుపలక్షించి సంతసిల్లి దుర్యోధనుండు దుశ్శాసనుం బిల్చి ప్రాతి
కామి వృకోదరునకు వెఱచు నీవు వ్రోయి ద్రౌపదిం దోడ్కొఁని ర మ్మని పంచిన.

ఆ. నిర్దయాత్ముఁ బాపనిరతు దుశ్శాసనుఁ, బనుచు నెఱిఁగి కృష్ణ ్ఞ పంకజాక్షి
గడుభయంబు నొంది ్ఞ గాంధారియొద్దకు, నరిగె వడఁకి వడఁకి ్ఞ యతిరయమున.

చ. తడయక కారవానుజుఁడు ్ఞ దానిపిఱుందన పాఱి యింక నె
క్కడ కరుగంగఁ బోలుఁ జులుఞ్కం జను డెమ్మిట సౌబలుండు ని
న్నొడిచె దురోదరంబునఁ గుఞ్రూత్తమునర్థమ వైతి నిన్ననుం
బుడమిని దమ్ముఁ గోల్పడిరి ్ఞ పొ త్తి భవత్పతు లైనపాండవుల్. 214

వ. అనుచు డాయ వచ్చిన నేను రజస్వలను ముట్టు కుండు మేకవస్త్రను నయి యున్న
దాన మఱి గురుబంధుజనాధిష్ఠితం బైనసభకు నెట్లు రా నేర్తు ననిన నీ వేకవస్త్ర
వై తే నేమి విగతవస్త్ర వై తే నేమి ని న్నెట్లుం దోడ్కొఁని పోదు నని బలాత్కా
రంబున. 215

ఉ. ఆవనజాననం గురుకుఁలాపశదుండు గడంగి రాజసూ
యావభృథంబునందు వసుఁధామరమంత్రపవిత్రవారిధా
రావళిఁజేసి పావనము ఁ లైనశిరోజములం దెమల్చి పా
పావహుఁడీడ్చి తెచ్చె సభ ఁ కందఱు సంభ్రమ మంది చూడఁగన్. 216

వ. ఇట్లు వాతావధూతం బైనపతాకయుంబోలె దుశ్శాసనాపకృష్ట యై ద్రౌపది వికీ
ర్ణకేశయు వివర్ణవదనయు నై కర్ణదుర్యోధనశకునిసైంధవాదిదుష్టభూయిష్ఠం బైన
సభకు వచ్చి కోపలజ్జాపరవశ యయి. 217

చ. అనుపమదైవయోగహతుఁ ఁ డయ్యు నవశ్యము ధర్మసంపదం
దనరునకాని ధర్మజుఁడు ఁ ధన్యుఁడు ధర్మపథంబు తప్పఁ ద్రౌ
క్కునె కురువృద్ధులార భృశఁకోపనుఁ డీతఁడు నన్ను నేల దు
ర్జనుఁ డిట యీడ్చి తెచ్చె నవిఁచారపరుం డయి దుర్మదంబునన్. 218

చ. ఇది యుచితంబు గా దనక ఁ యిక్కురుముఖ్యులు సూచు చుండ దు
ర్మదుఁ డయి వీఁడు నన్ను నవఁమానితఁ జేసెడి సర్వధర్మసం
విదు లన నున్నయీభరతఁవీరులవంశము నేఁడధర్మసం
పద నతినింద్య మయ్యె ననిఁ ఁ భామిని గృష్ణుఁ దలంచె భీత యై. 219

వ. ఇట్లు జగత్త్రయవిజయభుజవీర్యసనాథు లైననాథులు గలిగియు ననాథయుం బోలెఁ
బొంచాలరాజపుత్త్రిభయార్త యై యార్తజనశరణ్యం డైనజగన్నాథు జనార్దనుం
దలంచుచుఁ గపటద్యూతమధుమదోన్మత్తుం డయినధర్మపుత్త్రునిమిత్తంబున ను
ద్ధతం బయినపాండవపరాజయదహనంబుఁ దనరూక్షగటాక్షవీక్షణవచనంబులం
బ్రవర్తించు చున్నదానిఁ జూచి దుగిఖితుం డైభీమసేనుండు ధర్మరాజున కిట్లనియె.

క. ధనకనకరత్నవరవా, హనధరణీరాజ్యములును ఁ నాయుధములు మ
మ్మును నోటు నడుట యుచితమ, యినసన్నిభ వీని కెల్ల ఁ నీశుఁడ వగుటన్. 221

క. ద్రుపదతనూజం బణముగఁ, గపటద్యూతమున జేయఁ ఁ గాఁ దగునె జనా
ధిప యిది దుష్టద్యూతము, నెపమునఁ బరిభూత యయ్యె ఁ నిష్కరుణులచేన్. 222

వ. శకునికైతవం బెఱింగియుం బొపద్యూతంబుఁ బ్రవర్తించి యధర్మప్రవృత్తుండ వ
యితి కావున భవద్బాహుదాహంబు సేయ వలయు నని కోపించి పలికినం బవనత
నయునకు నర్జునుం డి ట్లనియె. 223

సీ. ధర్మతనూజుండు ఁ ధర్మువు దప్పిన, ధరణీతలం బెల్లఁ ఁ దల్లడిల్లుఁ
దగిలి సుహృద్ద్యూతఁధర్మయుద్ధములకుఁ, బరులచేఁ బిలువంగఁ ఁ బడి విభుండు
గడఁగక విముఖుండు ఁ గాఁ జన దని శుభ, క్షత్రధర్మంబు లోఁకంబులందు
నిలిపెఁ దా నిది పతిఁనేరమియే దైవ, వైపరీత్యం బైన ఁ వనరఁ దగునె

ఆ. గురుల ధర్మపరులఁ ఁ గోపించి ధీరులు, తిక్రమింతురే తఁదీయచిత్త
ధర్మగౌరవం బఁధార్మికు లగుచున్న, పరులచేతఁ జెఱుపఁ ఁ బడిరె నిట్లు 224

V.R. NARLA MEMORIAL LIBRARY
V. NARLA
D.P.R.I.
Acc. No.

వ. అనుచు దుర్గిఖితు లగు చున్న పాండవులను దుశ్శాసనాపకృష్ట యై సభాంతరంబున
నున్న ద్రౌపదిం జూచి వికర్ణుం డన్యాయశ్రవణవికర్ణ లైమిన్నకున్న సభ్యులకిట్లనియె.

క. సమచిత్తవృత్తు లగుబు, ద్ధిమంతులకు నిపుడు ద్రౌపదీప్రశ్నవిచా
రము సేయవలయు నవిచా, రమునఁ బ్రవర్తిల్లు టది నరకహేతు వగున్. 226

వ. ఇక్కురువృద్ధు లై నభీష్మధృతరాష్ట్రవిదురాదులును నాచార్యు లయిన ద్రోణకృపా
దులుం బలుకరైరి యున్నసభాసదు లెల్లం గామక్రోధాదులు దక్కి విచారించి
చెప్పుం డనిన నెవ్వరుం బలుక కున్న నే నిందు ధర్మనిర్ణయంబు సేసెద నెల్లవా
రును వినుండు జూదంబును వేఁటయుఁ బానంబును బహుభక్షణాసక్తియు ననునా
లుగుదుర్వ్యసనంబులం దగిలినపురుషుండు ధర్మవుం దప్పి వర్తిల్లు నట్టివానికృత్యం
బులు సేకొనం దగవు కితవాహూతుం డై వ్యసనవర్తి యయి పరాజితుం డయిన
పాండవాగ్రజుండు పాండవుల కందఱకు సాధారణధనం బయిన పాంచాలీ బణం
బుఁ జేసెం గావున ద్రౌపది యధర్మవిజిత యక్కొమలి నేకవస్త్ర నిట దోడ్కొని
తెచ్చుట యన్యాయం బనిన వికర్ణుపలుకుల కొడంబడక కర్ణుండు వాని కిట్లనియె.

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మవు, బేల నీకుఁ జెప్ప నేల వలసెఁ
జిఱుతవాని కింత తఱుసంటిపలుకులు, సన్నె వృద్ధజనము లున్నచోట. 228

వ. నీవు ద్రౌపది నధర్మవిజిత యని పలికితి సభాసదు లెల్ల నెఱుంగ ధర్మజుండు దన
సర్వస్వమ్ము నొడ్డి యోటువడినప్పు డిది వానికి వెలి గాదు గావున ధర్మవిజితయ యి
ట్లు గానినాఁ డప్పాండవు లిందఱును దీని విజితఁగా నేల యొడంబడుదురు మఱియేక
వస్త్ర యై యున్నదీని సభకుం దోడ్కొని వచ్చుట ధర్మవు గా దంటి భార్యకు నై వ
విహితుం డయినభర్త యొక్కరుండ యిది యనేకభర్తృక గావున బంధకి యనం
బడు నిట్టిదాని విగతవస్త్రం జేసి తెచ్చిన ధర్మవిరోధంబు లేదని కర్ణుండు వికర్ణువచ
నంబులకుం బ్రత్యాఖ్యానంబు సేసిన విని దుర్యోధనుండు దుశ్శాసనుం బిలిచి యి
ప్పాండవులయ ద్రౌపదియ వస్త్రంబు లపహరింపు మని పంచిన దాని నెఱింగి.

క. కితవవ్యవసాయపరా, జితు లగుటం జేసి బలిమి నే సెడి పాండునుతుల్
ధృతిఁ దమపయిపుట్టము లా, యతకీర్తులు మున్న పెట్టి నే యాసభ నున్నన్ .230

దుశ్శాసనుండు ద్రౌపది గట్టినపుట్టం బొలుచుట.

సీ. ఇది సేయఁ గా దని మది విచారింపక, సద్గర్హితుండు దుశ్శాసనుండు
నెట్టన ద్రౌపది గట్టినపుట్టంబు, సభలోన విడ్చి నాశంక లేక
యుఱుగక యొలువంగఁ బడియు మున్న పసీత, మైనతద్వస్త్రంబు నట్టివలువ
లితాంగిజఘనమండలమునఁ బాయక, యొప్పుచు నున్న నయ్యువిదఁ జూచి

ఆ. సభ్య లెల్ల నుదితసమ్ముదు లయిరి దు, శ్శాసనుండు వస్త్రచయము పర్వ
తోపమాన మయిన నొలువంగ నోపక, యుడిగె లజ్జఁ బొంది యుక్కుదక్కి.

వ. ఇట్లు భీమసేనుండు ద్రుపదరాజనందనకు దుశ్శాసనుండు సేసిన యవమానంబు సూచి కోపరక్తాంతనయనుం డగుచు నంతకాకారంబున దంతసందష్టదారుణము ఖుం డయి యెల్లవారును విన నిట్లనియె. 232

మ. కురువృద్ధుల్ గురువృద్ధబాంధవు లనేకుల్ సూచు చుండ్ మదో
ద్ధురుఁ డై ద్రౌపది నిట్లు సేసినఖలున్ దుశ్శాసనున్ లోకభీ
కరలీలన్ వధియించి తద్విపులవక్షశ్శైలరక్తౌఘుని
ష్ఠుర మూర్వీపతి సూచు చుండ నని నాకస్వాదింతు నుగ్రాకృతిన్. 233

వ. ఇట్లు సేయనై తినేనిఁ బితృపితామహులగతికిం దప్పినవాఁడ నగుదు ననిన నతని యతిమానుషం బయినమహావ్యవసాయంబున కద్భుతం బంది ధిక్కృబ్దముఖరితము ఖు లగుచు సభాజనులు తమలో సపుత్రకుం డయినధృతరాష్ట్రునిందించుచు ద్రు పదరాజపుత్రివాక్యంబులు విచారింపక వృద్ధరాజు లుపేక్షించి రనుచుండి రంత నుద్యతబాహుం డయి విదురుం డెల్లవారిని వారించి యి ట్లనియె. 234

క. సుమతులు పాంచాలీప్ర, శ్నము నర్థము నేర్పడఁ విచారింపుఁడు పా
పము వొందు ధర్మసందే, హము దీర్పనినాఁడు సభ్యుఁ డగుసజ్జనులన్. 235

మత్తకోకిలము. ఈవికర్ణుఁడు బాలుఁ డయ్యును నేర్పరించి యథావిధిఁ
దేవమంత్రియపోలె ధర్మ్మవుఁ డెల్ల నీతనిబుద్ధి మీ
రేవగింపక చేకొనుం డిదిఁ యెల్లయందును ధర్మ్మస
ద్భావ మొక్కని కేర్పరింపఁగ బ్రహ్మకై ను బోలునే. 236

ఆ. సభకు వచ్చి ధర్మ్మసందేహ మడిగిన, నెఱిఁగి చెప్పకుండి రేని సభ్యు
లనృతదోషఫలముఁ నం దర్ధ మొందుదు, రనిరి ధర్మ్మవేదు లై నమునులు. 237

ఆ. ధర్మ్మ మెఱిఁగి దానిఁ దా నొండుగా లాభ, లోభపక్షపాతలోలబుద్ధి
సభల నెవ్వఁ డేని సభ్యుఁ డై పలుకువాఁ, డనృతదోషఫలముఁ ననుభవించు.

వ. ఈయర్థం బితిహాసంబులయందు వినంబడుఁ దొల్లి ప్రహ్లాదునికొడుకు విరోచనుం డును నంగిరసుఁ డనువిప్రునికొడుకు సుధన్వుండును నొక్కకన్యాప్రతిగ్రహనిమి త్తంబున నెల్లసుగుణంబుల నేన పెద్ద నేన పెద్ద నని తమలో వివాదంబు సేసి ప్ర హ్లాదుపాలికిం జని రందు సుధన్వుండు ప్రహ్లాదున కి ట్లనియె. 239

తే. నీవు ధర్మ్మవిమండవు వి మావివాద, మెఱిఁగి తీర్పు గుణశ్రేష్ఠుఁ డితఁడొ నేనొ
చెప్పు మన్యథాబుద్ధి వై చెప్పి తేని, మఘువుకులిశంబు ప్రచ్చు నీమ స్తకంబు.

వ. అనినం బ్రహ్లాదుండు భయంపడి కశ్యపుకడకుం జని విరోచనసుధన్వులు తన్ను వి వాదనిర్ణయం బడిగినవిధంబును జెప్పిన విని వానికిం గశ్యపుం డి ట్లనియె. 241

తే. సాక్షియును ధర్మ్మదర్శియు సాక్ష్యవిధులు, దప్పఁగాదు తప్పినను నధర్మ్మయు క్తి
వరుణపాశసహస్రంబు వానిఁగట్టి, పాయు నేఁటి నొక్కఁడాయతముగ.

వ. ధర్మం బధర్మవిద్ధం బయి సభకు వచ్చిన దానిం దీర్పనిసభ్య లధర్మవిద్ధు లగుదు రు మఱి సభ్యులు కామకోపంబులు విడిచి యధర్మంబు నాపనినాఁ డయ్యధర్మం బునం దొక్కపాదంబు సభ్యుల నొక్కపాదంబు భూపతిఁ దక్కినయది గర్తనుంబొం దు సమంజసు లైనసభ్యులచేత విధ్యుక్తం బయ్యెనేని నధర్మంబు కర్తనుం బొందుఁ గావున ధర్మంబు దప్పక చెప్పవలయు ననినం బ్రహ్లాదుండు ధర్మమతి యై విచా రించి తనకొడుకుకంటె గుణశ్రేష్ఠుఁడుగా సుధన్వుం జెప్పినఁ బుత్రస్నేహంబు వి డిచి ధర్మువు దప్పక చెప్పి తని ప్రహ్లాదుం బ్రశంసించి సుధన్వుం డరిగెఁ గావున మీరును ద్రౌపదిప్రశ్నంబునందు ధర్మబుద్ధి సేయుం డని విదురుండు వలికిన దు ర్యోధనుభయంబున సభ్య లెవ్వరుం బలుక రయిరి ద్రౌపదియు నట్లు సకలక్ష త్రియసమక్షంబున దుశ్శాసనుచేతం బరిభవింపంబడి దుఃఖిత యయి. 243

సీ. అవ్విధంబున నొప్పి కీయాస్వయంవరమునాఁ, డఖిలభూపతులచే కీనట్లు సూడఁ
బడి పాండవులధర్మకీపత్ని నై గోవిందు, చెలియల నై వీనికీచేత నిట్లు
పరిభూత నగుచు సకీభామధ్యమున మహీ, పతులచేఁ జూడంగఁ కీబడితి నింత
వడుదునె యిపుడు నాకీపలుకుల కెవ్వరుఁ, బ్రతివచనం బేల కీపలుక వైరి

ఆ. ధన్యులార యే నదాసినే కీదాసినే, నెఱుఁగఁ జెప్పి పనుపుఁ కీడ్లదాని
ననుచు వనరు చున్న కీనాపగాసుతుఁడు శాం,తనవుఁ డిట్టు లనియె కీదానిఁజూచి. 245

వ. అవ్వా నీప్రశ్నంబునకు నుత్తరం బయ్యధిష్ఠిరుండు సెప్ప వలయుఁ గానినాఁడు ధర్మసూక్ష్మత యెవ్వరికిని నెఱుంగ గహనంబు దీనిఫలంబు వేగంబ యిక్కురుకు లపాంసను లనుభవింతు రని పలుకు చున్నయవసరంబున నక్కోమలిం జూచి నగుచు.

తే. తరుణి యేవురకంటె నొకీక్కరుఁడ భర్త, యగుట లగ్గు జూదంబునకీనాలి నోటు
వడనివానిఁగాఁ దగుభర్తకీబడయు మింక, ననుచురాధేయుఁ డుల్లసకీమాడె నంత. 247

ఉ. అమ్ముదితక విభీతహరికీణాక్షిఁ గలాపవిభాసికేశభా
రమ్మున నొప్పుదానిఁ దనకీరమ్యపృథూరుతలంబు నెక్కఁగా
రమ్మని సన్నసేసె ధృతకీరాష్ట్రసుతాగ్రజుఁ డప్డు దాని దూ
రమ్మునఁ జూచి కౌరవకుకీరంగమృగేంద్రుఁడు భీముఁ డల్కతోన్. 247

క. లయసమయదండధరని, ర్దయుఁ డై ధరణీశు లెల్లఁ కీదనపలుకులు వి
స్మయసంభ్రమభయసంభృతు, లయి వినుచుండంగ నిట్టుకీలనియెన్ సభలోన్.

ఉ. ధారుణిరాజ్యసంపదమకీదంబునఁ గోమలిఁ గృష్ణఁ జూచి రం
భోరు నిజోరుదేశమున కీనుండఁగఁ బిల్చినయిద్దురాత్ము దు
ర్వారమదీయబాహుపరికీనర్తితచండగదాభిభూతభ
గ్నోరుతరోరుఁ జేయుదు సుకీయోధను నుగ్రరణాంతరంబునన్. 249

వ. అని సర్వజనభయానకకోపావేశవివశుం డయి యాయుధంబు లున్నవలనికి దృష్టు లు సలుపుచు నగ్నిజు మొగంబు సూచుచున్న భీమసేనునతికౌద్యోగంబు సూచి భీష్మవిదురద్రోణాదు లిది కోపంబున కవసరంబు గా దని యాతనిం బ్రశాంత చిత్తుం జేసి రంత. 250

క. ధృతరాష్ట్రునగ్నిహోత్రా, యతనంబున నటచె వఱలు కీలగ్నులు శాంత
ద్యుతు లయ్యెఁ గౌరవస్త్రీ, తతిహృదయము లధికశోకతప్తము లయ్యెన్. 251

క. క్రూరాత్మకు లై దుష్పద, వీరతు లగు ధార్తరాష్ట్రకవీరులశయ్యా
గారముల నెగసె నెంతయు, ఘోరంబుగఁ గాకఘూకకేకాకారంబుల్. 252

క. అట్టిమహోత్పాతంబులు, వుట్టినఁ గృప విదుర కలశభూ శాంతనవుల్
నెట్టన ధృతరాష్ట్రజులకుఁ, బుట్టె నరిష్ట మని రిష్టకేమునఁ దమలోనన్. 253

వ. అంత నంతయు నెఱింగి గాంధారి విదురుం దోడ్కొని ధృతరాష్ట్రుకడకుం బోయి పాండవపరాజయంబును ద్రౌపదిపరిభవంబును దుర్నిమిత్తోత్పత్తియుం జెప్పిన వి ని ధృతరాష్ట్రుండు దుర్యోధనుం బిలిచి యిట్లనియె. 254

చ. పరమపతివ్రతన్ సభఁ దపస్వినిఁ బాండవధర్మపత్ని ధా
ర్మరత నయోనిజం బ్రకృతిమానవభామినిఁ గాఁ దలంచి దె
ప్పరములు వల్కఁగాఁదగునె బాల్యము దక్కవు దుష్టభావనం
బెరిఁగితి నీనిమిత్తమునఁ బెద్దయు దుఃఖితు లైరి పాండవుల్. 255

వ. వారలవలన నీదురాగ్రహం బుడుగు మని కొడుకును భంగించి సకలబాంధవహి తంబు సేయం దలంచి ద్రౌపదిని రావించి శాంతవచనంబుల నిట్లనియె. 256

ధృతరాష్ట్రుండు ద్రౌపది గోరినవరంబు లిచ్చుట.

క. సుందరి నాకోడండ్రిర, యం దభ్యర్చితవు నీవ కేయతిముదమున నీ
కొం దగఁ బ్రియంబు సేసెద, నిందుముఖీ వేఁడు మొద్ది కేయిష్టము నీకున్. 257

వ. అనినం బాంచాలి యిట్లనియె. 258

ఆ. కరుణతోడ నాకు కే వరము ప్రసాదింప, బుద్ధియేని లోకపూజితుండు
మనునిభుండు ధర్మతనయుండు దాస్యంబు, వలనఁ బాయ వలయు కే వసుమతీశ.

వ. అట్లయినం గురుకుమారులు గురువృద్ధజనలాలితుం డై పెరిఁగిన ప్రతివింధ్యు దాస పుత్త్రుం డన కుండుదు రిదియ నాయిష్టం బనిన నిచ్చితి నింక రెండవవరంబు వేఁ డు మనిన ద్రౌపది యిట్లనియె. 260

క. నెమ్మిన ధర్మజనలువురు, దమ్ములుఁ దమయాయుధముల కే తమవర్మవరూ
థమ్ములయుఁ దోడ సకలహి, తమ్ముగఁ బాయంగ వలయు కే దాస్యమువలనన్.

వ. అనిన ధృతరాష్ట్రుండు నీకోరినవరం బిచ్చితి నింక మూఁడవవరంబు వేఁడు మనిన ద్రౌపది యిట్లనియె. 262

ఆ. వైశ్యసతికి నొక్కఁ డవరము సత్క్షత్త్రియ, సతికి రెండు శూద్రసతికి మూఁడు
విప్రసతికి నూఱు వేఁడఁ జన్వారములు, గాన యింక వేఁడఁ గాదు నాకు.

వ. అనిన ధృతరాష్ట్రుండు గోడలిగుణంబులకు ధర్మం బెఱుంగుటకు సంతసిల్లి యనుజ
సహితుం డయినయుధిష్ఠిరు రావించి నీవు సర్వసంపదలు స్వరాజ్యంబును నొప్ప
గొని యెప్పటియట్ల యింద్రప్రస్థపురంబున కరిగి సుఖం బుండుము నీకు ల
గ్గయ్యెడు మని వెండియు. 264

తే. నీవు నిత్యంబు వృద్ధోపసేవఁ జేసి, యెఱుఁగు దెల్లధర్మంబుల నెఱుక లేక
కడఁగి నీ కెగ్గు సేసె నాకొడుకు దీని, మఱచునది నీకు నే నొండ్లఁ గఱపనేల.

క. మనమున వేరమిఁ దలఁపమి,యును సక్కమచిత్తుఁ డగుటయును గుణములు కై
కొని దోషంబులు విడుచుట,యును ను త్తముఁ డయినపురుషునకును త్తమగుణముల్.

వ. ఏను బుద్ధి లేక జూదం బుపేక్షించితి నల్పబుద్ధిసత్త్వం డయినవృద్ధు నన్నును
మాతల్లి యయినగాంధారినిం దలంచి దుర్యోధనాదులు సేసినదుర్నయంబులు సే
కొన కుండునది సర్వశాస్త్రవిదుం డయినవిదురుండు మంత్రి గా సర్వధర్మవిదుండ
వైననీవు రక్షకుండవుగా నిక్కురుకులంబునకు ల గ్గగు నని ధర్మరాజుఁ బొండు
రాజురాజ్యంబునందు సమర్పించిన. 267

తరలము. తరుణి ద్రౌపది యిట్లు పాండవధార్తరాష్ట్రుల దైనభీ
కరపరస్పరకోపవేగము నగ్గినఁ బాచి విపత్తిసా
గరనిమగ్నుల నుద్ధరించెఁ బ్రకాశకీర్తుల ధీరులం
బురుషసింహములఁ నిజేశులఁ గాఁ బూని తద్దయుఁ బ్రీతితోన్. 268

సీ. దాని నంతయు భీమసేనుండు విని రాజ్య, సంప్రాప్తి పాండవసత్తములకు
సతికారణంబున ధృతి నయ్యె ననునింత, కంటెను గష్టంబు గలదె యొండు
పేర్మి నపత్యంబుఁ గర్భంబు విద్యయు, ననునివి తేజంబులట్టి తగిన
బురుషున కెందును నిరతంబు మిక్కిలి, తేజంబు ధర్మంబు దీని విడిచి

ఆ. యలుక గాఁడె పురుషుఁ డనికోపఘూర్ణిత, రక్తనేత్రుఁ డై పరాక్రమమున
శత్రువరుల నుగ్రసంగరంబునఁ జంపి, కుతలరాజ్య మెల్లఁ గొందు ననుచు.

వ. మృగమధ్యంబున నున్నసింహంబునుంబోలె ననుజమధ్యంబున నున్నయాతనిం గ
రతలంబున వారించి ధర్మరాజు ధృతరాష్ట్రునాసనంబునం దమ్ములుం దానును
ద్రౌపదీసహితంబు గాంచనరథారూఢు లై యింద్రప్రస్థపురంబున కరిగిన నిట
దుశ్శాసనుచేత నంతవృత్తాంతంబును విని దుర్యోధనుండు కర్ణ శకుని సైంధవు
లతో విచారించి ధృతరాష్ట్రునిపాలికిం జని యిట్లనియె. 270

క. అహితుల నెల్లవిధంబుల, విహతులఁగాఁ జేయునది వివేక మని మరు
న్మహితుండు జెప్పె నిది మును, బృహస్పతి సురేశ్వరునకుఁ బ్రియహితబుద్ధిన్.

వ. అప్పాండవుల కెంతలగ్గు సేసియు హితుల మయ్యెదమె యాశీవిషంబుల నలిగించి కంఠసమీపంబున విడుచునట్లు వారల విడిచి పుచ్చి కర్జంబు దప్పితిమి. 272

ఉ. భూవిదిత ప్రతాపపరిభూతవిపక్షుఁడు సవ్యసాచి గాం
డీవము గొన్న భీముఁడు వకోదర గద గొన్నఁ గవల్ కృపాణచ
ర్మావరణాదిభాసితమహాభుజవిక్రము లైన వారలఁ
లావె రణంబులో మన కరిలంఘ్యబలాఢ్యుల నింక నోర్వఁగాన్. 273

వ. కావున వారల ననుద్యూతంబునఁ బరాజితులం గావించి విరళదేశనిర్వాసితులం జేయుట కార్యం బనిన విని ధృతరాష్ట్రుం డొడంబడి యప్పుడ యనుద్యూతార్థంబు ధర్మనందనుం దోడితేరం బ్రాతికామిం బంచిన బిత్తనియోగంబును విధినియోగం బు నతిక్రమింప నగునే యని. 274

క. నృపవరుఁ డనుజులుఁ దానును, ద్రుపదతనూజయుఁ బ్రియంబుగతో నరిగిరి హ
స్తిపురంబునకు నశేష, స్వపక్షజనహృదయములకు నే సంతాపముగాన్. 275

వ. అం దెప్పటియట్ల ధృతరాష్ట్రనిర్మితసభాసీను లైయున్నంత నభిమతాప్తుం డైన శకునికితవుండు ధర్మరాజున కిట్లనియె. 276

క. ధనసంపద రాజ్యంబున, దినకరతేజుండు మిమ్ము నే ధృతరాష్ట్రుఁడు పెం
పునఁ బూజించెం గావునఁ, జన దింకను వాని నొడ్డి నే సరి గ్రీడింపన్. 277

వ. ఇది యపూర్వం బై-నపణంబు దీని నొడ్డి యోటువడినవార లజినవల్కలంబులు గట్టి వన్యమూలఫలాశను లై బ్రహ్మచర్యంబునం బండ్రెండేండ్లు వనవాసంబు సేసి పదు మూఁడగునేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబు సేసియుం దెఱుంగంబడికేని వెండి యుం బండ్రెండేండ్లు వనవాసంబు నొక్కయేఁ డజ్ఞాతవాసంబుఁ జేయువా రి ట్లోపుదేని జూదం బాడుద మనిన యనుద్యూతార్థం బాహూతుండ నై మగుడ నగునే యని. 278

ధర్మరాజు శకునితో రెండవమాఱు జూదం బాడుట.

క. ధర్మసుతుఁ డొడ్డి శకుని క, ధర్మస్థితి నోటువడియె నే దైవముచెయిదిఁ
ని ర్మిత మయినశుభాశుభ, కర్మఫలం బెట్లు దేహి కిగడవఁగ నేర్చున్. 279

వ. అంత ననుద్యూతపరాజితు లయినపాండవులు దమరాజ్యోపభోగంబులు విడిచి విప్రసుహృద్బాంధవజనానుగమ్యమానులయి వనంబునకుం బోవ సమకట్టి భీష్మ ధృతరాష్ట్ర విదుర కృప ద్రోణాచార్యుల నామంత్రించిన విదురుం డిట్లనియె.

క. వనవాసపరిక్లేశం, బున కోపదు కుంతిదేవి కిభోజాత్మజ గా
వున నాగృహమున నుండెడు, ననవరతము భక్తితోఁ మకిదభ్యర్చిత యై. 281

సీ. ధర్మజుఁడవు నీవు కిపే ర్మిఁ బరాక్రమ, ధనుఁడు భీముం డింద్రకితనయుఁ డఖిల
యుద్ధవిశారదుం కిడిద్ధయశోనిధి, నకులుఁ డర్థాఢ్యుండు కి ప్రకటబుద్ధి
నెంతయు సంయమకివంతుండు సహదేవుఁ, డధాత్మవిద్య నాకిరాధ్యుఁ డెందు

ననఘుండు ధౌమ్యుండు నీ వినుతార్థధర్మంబు, లందు విచక్షణ నీ సుందరాంగి
ఆ. ద్రుపదతనయ యిట్లు నీ విపులగుణాళి న, న్యోన్యహితుల రగుట నీ నన్యు లుర్వి
నాదరింపఁ గాక నీ భేదింప నోపెడు, వారు గలరె మిమ్ము నీ ధీరమతుల. 282
వ. మఱియుఁ గృష్ణద్వైపాయనుచేత శిక్షితులరు నారదుచేత రక్షితులరు మీకుం
బురోహితుండు ధౌమ్యుండు దైవమానుషసంపన్నులరు బలపరాక్రమంబునం
జేసి రాజులను ధర్మచరితంబునంజేసి ఋషులను మహత్త్వంబునంజేసి కుబేరవా
వాదులను జయించినవారలరు మిమ్ము భూమియు గాడ్పునుం జంద్రాదిత్యులు నె
ల్లకాలము రక్షించుచు నుండెడు మెల్లకార్యంబులయందును నప్రమత్తుల రయి
వర్తిల్లునది భవత్పునర్దర్శన మయ్యెడు మరుగుం డని కఱపిన గురువృద్ధానుమతం
బునం దమతల్లిచరణంబులకు మ్రొక్కినం గొడుకుల. 283
సీ. అధికలజ్జావనీతాస్యుల నపగతా, భరణాంబరుల ధర్మనీపరుల నజిన
వల్కలధారుల నీ వరమునివేషులఁ, బొండుకుమారుల నీ భానునిభులఁ
జూచి దుఃఖిత యయి నీ సుతులార యిట్టిదు, ర్వ్యసనోపహతు లై ననీవారి మిమ్ముఁ
జూడక ముందర నీ సురలోకమున కేఁగి, పాండుభూపతి పుణ్యనీభాగి యయ్యె
తే. భక్తిఁ బతితోన పోవఁ దనీపంబు సేసె, మాద్రి యే నేల పోవక నీ మందభాగ్య
నయితి నని విలాపించుచు నీ నపుడు గుంతి, యేడ్చె దుఃఖితు లగుచుండ నీ నెల్లవారు. 285
వ. మఱియును.
మత్తకోకిలము. వీర లిట్టు లనాథు లై మునినీవృత్తి నుండెడువారె హా
ద్వారకాపురనాథ కేశవ నీ దైత్యభేది భవత్పదాం
భోరుహాశ్రితు లైనవీరలఁ నీ బూని కావక యుండఁగా
ధారుణీధర నీకు ధర్మువె నీ ధర్మనిర్మలమానసా. 286
తరలము. అమితసత్త్వులు ధర్మమూర్తులనీహార్వతిప్రతిముల్ రిపు
ద్రుమహుతాశను లాపగేయుఁడు నీ ద్రోణుఁడుఁ విదురుండు గా
తమునఁడు నుండఁగ ధర్మమార్గము నీ దప్పఁ బాడియె పాండవో
త్తములు రాష్ట్రనిరాసయోగ్యులె నీ ధార్తరాష్ట్రులవంచనన్. 287
క. అన్న సహదేవ నీవును, నన్నలతో నరిగె దయ్య నీ యట యడవుల కీ
వున్నను సుతు లందఱు నిం, దున్నట్టుల నాకుఁ జిత్త నీ మూఁఅడి యుండున్. 288
వ. అనుచు శోకాక్రాంత యయు కుంతీదేవి దనకు వినయవినమితోత్తమాంగ య
యినపాంచాలిం జూచి బాష్పజలంబు లురుల ని ట్లనియె. 289
క. ధవళాక్షి నీకతంబున, బవిత్ర మై ద్రుపదకులముఁ నీ బొండుకులంబుఁ
భువనముల వెలిఁగె నీ వు, ద్భవ మాటను జొచ్చుటను శుభస్థితితోడన్. 290
ఆ. పురుషవృషభు లయిననీపురుషులతోడన, యరిగి పరమభక్తిఁ నీ బరిచరింపఁ
బోవఁ గనుట నీవు నీ పుణ్యంబుసేసితి, వంచుఁ బ్రీతిఁ గాఁగినీలించుకొనియె. 291

వ. అని యిట్లు కోడలిం గొడుకులను దీవించి కుంతీదేవి విదురుగృహంబున నుండెనంత.

ఆ. పతులపిఱుఁద మందఁగతి ముక్తకేశి యై, పోవుదాని ద్రుపదపుత్త్రిఁ జూచి
యెంతఁ గారవేంద్రనంతిపురంబున, వారలెల్లఁ దలలు వాంచి రడలి. 293

ఆ. ధర్మతనయుపిఱుఁదఁ దమ్ములునలువురు, నరుగు చుండి తత్సభాంతరమున
జనులు వినుచు నుండ సంభృతక్రోధు లై, పలికి రధికపరుషభాషణముల.

క. * సాహసమున మద్బాహుగ, దాహతి దుర్యోధనాదు లగురిపుల జగ
ద్ద్రోహులఁ జంపుదు నత్యు, గ్రాహవమున హరిహరాదు లడ్డం బైనన్. 295

మ. కనకోర్వీధరసానుసారరుచిమద్దాండీవనిర్ముక్తప
త్త్రినిపీతారుణవారిశేషముఁ బతత్త్రివ్రాతముల్ ద్రావున
య్యని నాతోడఁ జతుర్దశాబ్దమున మాఁ డై పోరుకర్ణాదిదు
ర్జనసంఘంబుల మార్తురం దునుముదుఁ సంగ్రామరంగంబునన్. 296

క. మాయాద్యూతంబున ని, ర్జేయులఁగా మమ్ము నిట్లు సేసినఖలు న
న్యాయపరు శకుని నస్త్ర, త్యాయకజితహస్తుఁ జేసి చంపుదు మాజిన్. 297

వ. అని భీమార్జునకులసహదేవులు విజృంభించి కృతప్రతిజ్ఞు లై రట్లు పాండవులు పరి
త్యక్తవిభవు లయి నిజాయుధంబులు ధరించి గజపురంబు వెలువడి రంత. 298

సీ. ధృతరాష్ట్రవిభునిమందిరమున నఱచుచుఁ, బఱచె గోమాయువుల్ సపట్టపగల
యప్రదక్షిణముగా నయ్యె నుల్కాపాత,మపమేఘు లై యున్నయంబరమున
విద్యుత్సహస్రముల్ విలసిల్లె మఱి రాహు, పర్వంబు గాకయ భానుఁ బట్టె
భూకంప మయ్యె నప్పుడు సభాంతరమున, నరులెల్ల వినుచుండ నారదుండు

ఆ. పలికె నద్భుతముగఁ బదునాలుగవయేఁడు, భారతాజి యగు నపారవీరు
లయినపాండవులు జయం బందుదురు భీము, మఘువసుతులవిక్రమమున ననుచు.

వ. ధృతరాష్ట్రుండును దాని నంతయు విని కొడుకులదుర్నయంబుల నింక నెట్టియరి
ష్టంబులు వుట్టెడునో యని వగచుచు విదురుం బిలిచి ధౌమ్యద్రౌపదీసహితు
లయినపాండవు లెట్లు వ్రాయి రని యడిగిన నతనికి విదురుం డిట్లనియె. 300

విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ బాండవు లడవికిఁ బోయినరీతి సెప్పుట.

సీ. వదనసరోజంబు వస్త్రాంతమునఁ గప్పి, కొని యేఁగె ధర్మనందనుఁడు మఱియు
భీమబాహులు రెండుఁ బెద్దలుగాఁ జూచి, ఘనసత్త్వఁ డమ్మహత్తనయుఁ డరిగె
నిసుము చల్లుచు నమరేంద్రపుత్త్రుఁడు వ్రాయె, భూరేణులిప్తశరీరుఁ డగుచు
నకులుండు సనియె మానక లజ్జఁ జేసి య, ధోవక్త్రుఁ డై సహదేవుఁ డరిగె

ఆ. వివృతకేశభరము వ్రేలంగ ద్రౌపది, సనియె కౌద్రయామ్యసామగాన

---

* ఈపద్యము వెనుక.—ఆ. 'దుష్టచిత్తుఁ డయిన•కష్టు దుర్యోధను, శిరము దన్ను వాఁడ•ధరణిఁ గూల్చి, హీనుఁ డైనదుస్స•సేనుని వధియించి, వేఁడిరక్త మాను•వాఁడఁ గడఁగి.' అనుపద్య మచ్చుప్రతు లందుమాత్రము కనంబడునున్నది.

ముఖరితాస్యుఁ డగుచుఁ బ్రాలధ్యాయ్యుం డేఁగె, సకలజనులు శోకజలధిఁ దేల.

వ. అనిన నక్లేల వార లరిగి రని యడిగిన విదురుం డిట్లనియె. 302

క. నీకొడుకునికృతిఁ జేసి య, పాకృతరాజ్యుఁ డయి ధర్మపతి నిజరూపున్
లోకనజనదాహభయ, వ్యాకులుఁ డై చనియె దృష్టి వారించి వడిన్. 303

క. సమరమున బాహుబలద, ర్పము మెఱయం గంటి ననుచు బాహు లతివిశా
లములుగఁ జేయుచు నరిగెను, సమీరజుఁ డరాతిభీతిజనకుం డై. 304

క. వెఱచఁబవ నింతకంటెం, దఱుచుగ బాణంబు లేసి తడయక పగఱం
జెఱుతు నని యిసుము చల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయోన్నతుఁ డరిగెన్.

వ. మఱి దుఃఖానుభవంబున కనుచితం బైనతనసుందరరూపంబు సూచి జనులు దుఃఖింప కుండ ధూళిధూసరితశరీరుం డై నకులుం డరిగె దీనం బైనతనయానం బు సూచినవారికి నెల్ల నెగ్గు నని యవనతవదనుం డయి సహదేవుం డరిగె.

చ. తడిసినయేకవస్త్రపరిధానముతోడ విముక్తకేశి యై
తొడరుచు దుఃఖభావమున ద్రౌపది వ్రాయె మహాహవంబునం
బడినని జేశమిత్రసుతబంధుజనంబులశోకవేదనం
గడుకొని యిట్లు లేఁగుదురు కారవభామిను లవ్విధంబునన్. 307

క. భారతరణహతు లగుకురు, వీరులపరలోకవిధులు సూచించి క్రియా
పారగుఁడు ధౌమ్యుఁ డరిగె వి, చారజ్ఞుఁడు కౌంతేయాగ్ర్యసామోద్గీతిన్. 308

వ. అనిన విని ధృతరాష్ట్రుండు దుఃఖితుం డయి. 309

తరలము. సమరశూరులు పాండవుల్ జితశత్రు లున్నతచిత్తు లు
త్తములు వారలతోడివైరము ధర్మయుక్తిఁ గరం బయు
క్తము ప్రజాక్షయకారణం బని తద్దయుఁ భయ మందుచున్
వివమునుఁ జై పడి యుండె హా యని వెచ్చ నూర్చుచు విన్న నై. 310

వ. ఇట్లు వగచు చున్నధృతరాష్ట్రునకు సంజయుం డిట్లనియె. 311

సీ. పాండుకుమారులఁ బరమధార్మికు లని, వగవక రాష్ట్రంబు వలనఁ బాపి
వసుపూర్ణ మైనయిద్ధసుమతి నేకొంటి, వసుధేశ నీ కింక వగవ నేల
కలశజ విదుర గంధారీసుత ప్రభృతులు, వారింప వారింప వశముగాక
కర్ణ గాంధారుల కపకారి యయ్యె నీయాత్మజుండు
ఆ. వగవ కధికు లయినవారితో వైరంబు, సేసికొంటి కరము చెట్ట యనక
నీవు నీసుతుండు నేర్తురు గా కొరు, లేమిసేయ నేర్తు రిందుకులుఁడ. 312

వ. అని సంజయుండు వలికిన విని విదురుండు ధృతరాష్ట్రున కిట్లనియె. 313

తరలము. వగవ నేటికి నింక నైనను వారలం బిలిపించి యీ
జగతి నెప్పటియట్ల యేలుచు సంతసంబున నుండఁగా
జగదధీశ్వర పంపు వంచన చన్నె యన్యులసంపదల్

మిగిలి చేకొన నిట్లు సేసిన నీ మెత్తురే మది నుత్తముల్. 314

ఆ. అనిన విదురుపలుకు నీ లాధృతరాష్ట్రుండు, వినియు విననియట్లు నీ విపినవాస
గతులఁ బొండుసుతులఁ నీ గ్రమ్మతెంపక యుపే,క్షించెఁ భార్యావిహితకిల్బిషమున.

వ. మఱియు ద్రోణుండు పాండవులకు నెయ్యుం డయ్యును దొల్లి యాజ్యోపయాజుల వరంబున నగ్నికుండంబున నుద్భవిల్లినద్రుపదాత్మజుండు ధృష్టద్యుమ్నుండు పాండవసంబంధి యయి ప్రతివీరుం డగుట నాతనితోఁ దనకు సమరం బగు నని యెఱింగి పాండవానుగమనంబు సేయక గజపురంబున ధృతరాష్ట్రునొద్దన యుండె నిట్లింద్రప్రస్థపురంబున నిరువదిమూఁ డేఁడులు రాజ్యంబు సేసి పాండవులు పాపద్యూతపరాజితు లయి. 316

క. వీరు లగుపాండుసుతులు మ, హారణ్యనివాసనిరతు నీ లయి ధరణీభృం
దారకసహస్రములతో, సామరతుల్ సనిరి నిత్యనీసత్యవ్రతు లై. 317

క. అని యిట్లు సభాపర్వం, బునకథ జనమేజయునకు నీ మొగి వైశంపా
యనుచెప్పినవిధ మంతయు, మనునిభశుభచరిత నిత్యనీమహిమాతిశయా. 318

రథోద్ధతము. హారహీరధవనీళాంశునిర్మలో, దారకీర్తిరణనీదర్ప సద్గుణా
వైరివీర నిరనీవద్యమన్మథా, కారధీర పరనీగండభైరవా. 319

క. కరుణావతార ధరణీ, సురవరసురభూజరాజ నీ సుందర నయబం
ధుర ధర్మధురంధర మం, దరధైర్య సుహృన్నిధాన నీ దానవినోదీ. 320

ఉత్సాహము. రాజవంశవార్ధిచంద్ర నీ రాజదేవ నిత్యల
క్ష్మీజయాభిరామ ధర్మనీశీల మిత్రవిద్వదం
భోజవనపయోజమిత్ర నీ భూరికీర్తికౌముదీ
రాజితత్రిలోక నిఖిలనీరాజనిత్యపూజితా. 321

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునందు సభాపర్వంబున నర్ఘ్యాభిహరణంబును శిశుపాలవధయును రాజసూయవిభూతికి దుఃఖితుం డై సభాస్ఖలితుం డై యున్నదుర్యోధనుం జూచి ద్రౌపదీభీమసేనులు నగుటయు రాజసూయవిభూతి సూచి సహింపక దుర్యోధనుండు జూదం బొనర్చుటయు నందు శకునికైతవంబున ధర్మరాజపరాజయంబును ద్యూతదుఃఖార్ణవమగ్నులయినపాండవులం బొంచాలి యుద్ధరించుటయుఁ బునర్ద్యూతపరాజితు లయి పాండవులు వనవాసగతు లగుటయు నన్నది సర్వంబును ద్వితీయాశ్వాసము. 322

శ్రీమదాంధ్రమహాభారతము నందలి

సభాపర్వము సమాప్తము.

శుద్ధపత్రిక.

ఈశుద్ధపత్రికయం దీ *గుఱుతుగలవియెల్లఁ బండితకృతపాఠభేదములేకాని దోషములుకావు. మొదటఁ దప్పులు గలచోనెల్ల నప్పటికి దొరకినయొక వ్రాఁతప్రతిని గొని సవరించి తక్కినచో నచ్చుప్రతులపాఠముల నట్లే యునిచినాఁడను. పిదప వ్రాఁతప్రతులు కొన్నిలభింపఁగా నచ్చుప్రతులందలియొప్పులనుసైత మావ్రాఁతప్రతులపాఠములతోఁ బోల్చిచూడఁగా నందుఁబెక్కులు పండితులసొంత కవనములని తెలియనయ్యెను. లక్ష్యలక్ష్యణంబులఁ గొన్ని యపూర్వవిశేషంబులును గానవచ్చుటచే మఱికొన్ని మాఱుపాటులను జేయవలసివచ్చెను. ఇవియ యీశుద్ధపత్రిక యింతవిపుల మగుటకుం గారణములు.

పుట	పద్యము లేక గద్యము	పంక్తి	తప్పు.	ఒప్పు.
3*	4	20	విహితశ్రముఁడు	విజితశ్రముఁడు
* 3	15	19	నేసినఁ దత్ఫలంబు	నేసినతత్ఫలంబు
4	27	17	యున్న యక్కథకు	యున్న నక్కథకు
* 9	43	20	బదునొక్క పర్వముల	బదునొకఁడుపర్వముల
*18	114	20	దివస మతిక్రమింప	దివస మతిక్రమిల్ల
20	128	18,19	యస్తికుఁడు	యాస్తీకుఁడు
,,	*	—	పాదనఁ జేసిజేసె	పాదనఁజేసి చేసె
24	158	14	యస్తికుఁడు	యాస్తీకుఁడు
*26	11	29	నంతియ లోఁతును	నంతియపాఁతును
30	38	4	నెగసెన్	నెసఁగెన్
* ,,	42	14	జని వారలకున్	జన వారలకున్
32	68	28	కనకవ్రతతీవితతులు। పెన	కనకవ్రతతీవితతులఁ। బెన
*35	97	30	కథన	క్రథన
*41	152	18	వడవడ వడంకి	నడునడ నడుంగి
44	175	1	అలుకసె నాపలుకు	అలుకనినాపలుకు
,	180	23	* అటఁ దొల్లి	అట తొల్లి
* ,,	183	33	గొను టుఱువుగాదె	గొను టుఱుదె నాకు
*45	185	5	శుభదక్షత	శుభదక్షిణు
* ,,	186	7	బునసైన బ్రదుక నగుఁ గా। క	బున బ్రదుకఁగ నగునేనియు। న [రత్న
50	235	23	ధరి। త్రీజననుతచారిత్రవి। రాజితగుణరత్న	ధరి। త్రీజననుతరుచిరాజివి। రాజితగుణ
*56	33-వ గద్యమునకు 34-వ పద్యమునకునునడుమ 'అంత' అని యుండవలెను.			
*57	44	11	కృష్ణుఁ డయి పుట్టి	కృష్ణుండు లీల మెయి
63	87	25	పేర్మిఁజేసి	పేర్మిఁజేసి
*67	127	21	కతిప్రియపూర్వకంబుగా	కతిప్రియపూర్వకంబున
*71	159	4	డుగ్రమయూఖసాక్షిగ సమున్నత	డుగ్రమయూఖసాక్ష్యముగ నున్నత
*73	179	11	నున్నయునికికి నీకును	నున్ననీ కున్నయునికిన

*అట, ఇట, ఎట, యీమూఁడును గళ లగునవ్యయములుగాన అటక్-అటకు, ఇటక్-ఇటకు, ఎటక్-ఎటకు, ఎటకేనియు, నిత్యాదులను అట, ఇట, ఎట, ఎటయేనియు నని దిద్దుకొనునది.

BCT

AOUA105B109

BC

మనము హ్యాండ్‌షేవ్ పుస్తకాం పరిశీలింపబడెక

పుస్తకం సంఖ్యా	AOUA105B109
పుస్తకం పేరు	శ్రీమద్రాంధ్రమహాభారతము01
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	313
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO CI BCI
లేని పేజీలు	NO
తయారు చేసినది	Vethura
పేజీలు బదలీచినది	Vethura
స్కాన్ చేసినది	Eje
పరీక్ష చేసినది	ANUSHA
పేజీలు సరిచూచినది	
ప్రైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good